శ్రీమదాంధ్ర మాఘము

(శిశుపాలవధ మహాకావ్యము)

"కవితావిశారద" "న్యాయవాది"

శ్రీ బుద్ధవరపు మహాదేవశాస్త్రి ప్రణీతము.

MAHADEVA PUBLICATIONS,
మహాదేవ ప్రచురణలు,
S.O. రామచంద్రపురము,
తూ॥గోదావరిజిల్లా A.P.

శ్రీరస్తు. శుభమస్తు. అవిఘ్నమస్తు.

శ్రీ మహాంధ్ర మాఘము

(శిశుపాలవధ మహాకావ్యము)

"కవితావిశారద" "న్యాయవాది"

శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతము.

MAHADEVA PUBLICATIONS,
మహాదేవ ప్రచురణలు,
S. O. రామచంద్రపురము,
తూర్పుగోదావరిజిల్లా A. P.

మూల్యము : రు. 10–00. పోస్టేజి అదనము.

* * *

మహాదేవ ప్రచురణలు,
రత్నంపేట,
రామచంద్రపురం S. O.
తూర్పుగోదావరిజిల్లా.

* * *

ప్రథమ ముద్రణము 500 ప్రతులు.
మార్చి 1974.

* * *

ప్రాప్తిస్థానము :

1. మహాదేవ ప్రచురణలు,
Mahadeva Publications,
రామచంద్రపురం, తూర్పుగోదావరిజిల్లా, A. P.

2. విజ్ఞాన ప్రచార నిలయము,
కొత్తపేట, తూర్పుగోదావరిజిల్లా.

Hahnemann Printing Press,
Kothapeta, East Godavari Dist. (A. P.)

"క వి తా వి శా ర ద"

శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్యులు, B. A., B. L. వకీలు.

జననము : విరోధినామ సంవత్సర చైత్ర బహుళ ద్వాదశీ
శుక్రవారము (26-4-1889).

నిర్యాణము : కీలకనామ సంవత్సర ఆశ్వయుజ బహుళ విదియ
సోమవారము (7-10-1968).



కృ తి స మ ర్ప ణ

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య జగద్గురు శ్రీమచ్ఛంకర
భగవత్పాద ప్రతిష్ఠాపిత శ్రీ కాంచీకామకోటి పీఠాధిప 1008
శ్రీమచ్చంద్రశేఖ రేంద్రసరస్వతీ భగవత్పాదుల
పాదారవిందములయందు
సమర్పితము.

ఇట్లు
బు ద్ధ వ ర పు మ హా దే వుఁ డు.

తొలి పలుకు

కూచిమంచి సోమసుందరకవి స్వగ్రామము తూర్పుగోదావరిజిల్లా పలివెల. వెంకమాంబ వీరి ధర్మపత్ని. ఈ పుణ్యదంపతుల సంతానము - సాంబశివరావు, దుర్గాంబ, పార్వతమ్మ, గౌరమ్మ, శంకరమ్మ, సూరమ్మ, మహాదేవుఁడు, సదాశివుఁడు. సోమసుందరకవి రచించిన కీర్తనలు, శతకములు ప్రజాదరణను బొందినవి. అట్లే, సాంబశివకవి విరచితమైన ఆంధ్ర కుమారసంభవము పేరెన్నికగాంచినది.

అట్టి విద్వత్కవి కుటుంబములో మహదేవుడుగారు విరోధినామ సంవత్సర చైత్ర బహుళ ద్వాదశీ శుక్రవారము (26-4-1889) నాఁడు జన్మించిరి. బుద్ధవరపు శంకరమ్మగారు సంతానము లేనందున సోదరులగు మహాదేవుఁడుగారిని దత్తపుత్రునిగ స్వీకరించిరి.

మహాదేవుఁడుగారు నాజనకులగు శ్రీ నాగభూషణరావుగారికి మేనమామ. మహాదేవుఁడు గారియొద్ద రామచంద్రపురములో నుండి (1931-34) నేను హైస్కూలు చదువు పూర్తి చేసినాను. ఆసమయముననే వారు మాఘకావ్య రచన ప్రారంభించి 1938 లో పూర్తి చేసిరి. తదుపరి సూతసంహిత, చంపూరామాయణము, కువలయానందము, ఖండకావ్య సంపుటి యిత్యాది రచనలనుగూడ గావించిరి.

మహాదేవుఁడుగారు తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురమునందు పేరెన్నిక గల న్యాయవాది. వీరికి చిన్నవయస్సునందు కృష్ణవేణమ్మతో వివాహము జరిగెను. ఆమె కొలఁది సంవత్సరములు కాఁపురము చేసి స్వర్గస్థురాలయ్యెను. తదుపరి మహాదేవుఁడుగారు కూరపాటి సుబ్బారావుగారి పెద్ద కుమార్తెయగు మంగాయమ్మను వివాహమాడిరి. వివాహమైన కొలఁది నెలలలో మంగాయమ్మగారు ఆటలలో పడిపోవుటవల్ల (తుంటివద్ద) కాలు విరిగెను. ఆమెకు సంతానము కలుగదని ఆరోజులలో వైద్యనిపుణులు చెప్పుటవల్ల మహాదేవుఁడుగారి దత్తత తల్లియు, సోదరియు నగు శంకరమ్మగారును, అన్నయగు సాంబశివరావుగారును వంశాభివృద్ధికొఱకు మరియొక వివాహము చేసికొనక తప్పదని ఆయనను బలవంత పెట్టిరి. వారి ఆజ్ఞను ధిక్కరింపఁజాలక సత్తిరాజు బయ్యేశ్వరరావుగారి కుమార్తెయగు హనుమాయమ్మను వివాహమాడిరి. మహాదేవుఁడుగారు ఇరువురి భార్యలను సమానముగనే చూచుకొనెడివారు. అందుచే మంగాయమ్మగారికి వెంకాయమ్మ, కృష్ణవేణి, సుందరకృష్ణరావు, శంకరమ్మ, భాస్కరరావు, సీత, సుబ్బారావు, సత్యనారాయణ అనెడివారలు, హనుమాయమ్మగారికి శంకరమ్మ, నరసింహరావు, సూర్యనారాయణ, రామబయ్యేశ్వరరావు అనెడి వారలు జనించిరి. మగపిల్లలందరు విద్యావంతులై పెద్ద ఉద్యోగములను చేసికొనుచున్నారు. చి॥ సౌ॥ సీత మద్రాసులో ఫిలాసఫీ M. A. ప్యాసై, Ph. D. చేయుచున్నది. మహాదేవుఁడుగారి కొమార్తెలందఱుకూడ విద్యావతులైరి. వారిని దగిన వరులకిచ్చి వివాహము చేసిరి. అల్లుళ్ళందరు పెద్ద ఉద్యోగములు చేసికొనుచున్నారు.

మహాదేవుఁడుగారు వృత్తిచే న్యాయవాది, ప్రవృత్తిచే సారస్వతోపాసకుఁడు. నిరతాన్న ప్రదాత. విద్యార్థులపాలిటి కల్పతరువు. పెక్కుమంది వీరియింట భుజించి, చదువుకొని నేఁడున్నతోద్యోగములలో నున్నారు. వీరికి భారతీయ తీర్థపీఠమువారు "కవితా విశారద" అను బిరుదము నొసంగి గౌరవించిరి. అట్టి మహానుభావుఁడు ఇహపరముల కనుకూలమైన యున్నత జీవిత మనుభవించి తమ 79వ యేఁట కీలక ఆశ్వయుజ బహుళ విదియ సోమవారమునాఁడు (7–10–1968) బంధు మిత్రులను దుఃఖసాగరమున ముంచి అస్తమించిరి.

మహాదేవుఁడుగారి సతీమణి మంగాయమ్మగారును సంస్కృతాంధ్రగ్రంథములను పఠించిన విజ్ఞానవతి. ఇతరుల యనేక గ్రంథముల నచ్చొత్తించుటకు కారకులైన మహాదేవుఁడుగారు స్వవిషయమున నశ్రద్ధ యొనర్చిరి. వీరి కుమారులు ఉద్యోగములు చేసికొనుచు దూరదేశముల నున్నందున యీ గ్రంథమును నచ్చొత్తించు భారమును మంగాయమ్మగారు నాపైని నిడిరి. నాకున్న పాండిత్యమా స్వల్పము. బాధ్యతయా అనల్పము. "కవితాభూషణ" "విద్వత్కవిశేఖర" బ్రహ్మశ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు సహజముగా దయామయులు. వీరికి మహాదేవుఁడుగారిమీద ఎంతో గౌరవము. అందువలన నేను అర్థించిన వెంటనే యీగ్రంథమును పరిష్కరించు బాధ్యతను స్వీకరించిరి. అంతేగాదు, నా మంద బుద్ధిచే ఏకాదశాశ్వాసము ఎటనో పోయినది. దానిని వీరుపూరించిరి. వారు చేసిన కృషి అమూల్యము - అసాధారణము.

ఇదేసమయమున ఆవిడి గ్రామ వాస్తవ్యులు "సహజపాండిత్య" శ్రీ గరిమెళ్ళ అచ్యుత సత్య శేషగిరి సోమయాజి శర్మగారితో పరిచయ మేర్పడినది. కోరినవెంటనే వారు అచ్చు తప్పులను సరిచూచుట మాత్రమేగాక మహాదేవుఁడుగారి పేరుతో చక్రబంధమును గూడ రచించిరి. గ్రంథమున కనువైన ఉపోద్ఘాతములను శ్రీ శాస్త్రిగారు, శ్రీ శర్మగారును చేకూర్చిరి. అచ్చుతప్పులు వీరిని తప్పించుకొనినవి యింకనూ దొరలియుండవచ్చును. సహృదయులు వానిని తెలిపినచో ద్వితీయ ముద్రణలో సరిచేయగలమని మనవి.

ఈ మహాకావ్యమును సాహితీ ప్రపంచమున కందించిన మంగాయమ్మగారికి, శ్రీ శాస్త్రిగారికి నా కృతజ్ఞతాపూర్వక నమస్కారములు. శ్రీ శర్మకు హృదయపూర్వక ఆశీస్సులు.

విద్యావంతురాలైన మంగాయమ్మగారు, ప్రాజ్ఞులైన వారి కుమారులు మహాదేవుఁడుగారు రచించిన తదితర గ్రంథములనుగూడ నచ్చొత్తించి త్వరలో సాహితీప్రియుల కరకమలముల కందించఁగలరని ఆశించుచున్నాను.

విజ్ఞాన ప్రచార నిలయము,
కొత్తపేట,
1-3-1974.

బుధజన విధేయుఁడు :
వేమవరపు వేంకటరమణశర్మ.

"కవితా భూషణ," "విద్వత్కవి శేఖర"
బ్రహ్మశ్రీ పెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారి
స మీ క్ష

శ్రీ గురు మూర్తయే నమః

ఇదిమహాకవి మాఘుఁడు సంస్కృతమున రచించిన "శిశుపాలవధ" కావ్యమునకు "ఆంధ్ర మాఘము" అనుపేర శ్రీబుద్ధవరపు మహాదేవామాత్యుని యాంధ్రీకరణము. ఈ మహాదేవకవి తొలుదొల్తనే శాస్త్రకావ్య మనఁబడు నీమాఘకావ్యము నాంధ్రీకరించుటలో సిద్ధహస్తుఁ డయినప్పుడు సూతసంహిత, చంపూరామాయణము వంటి సరళములగు సంస్కృత కావ్యములను దెలిఁగించుట లెక్క యేమి? అనువాదమునఁ గల క్లేశము స్వతంత్రరచన మందుండదు. నుడికారపు సొంపులో నేభాష కాభాష కొక ప్రత్యేకత యుండును. కాన మూలమందలి యందచందము లనువాదమునఁ బ్రతిబింబింపఁ జేయవలెనన్నచో నుభయ భాషలందు నసమాన విశారదత్వ మావశ్యకము గదా! అట్టిశక్తిగలదు కావుననే మహాదేవకవి మాఘుని సారస్వతమును దెలిఁగింప నడుము కట్టెను.

ఈకావ్యము నొకరిద్దఱు ప్రాచీనాంధ్రకవులు పరివర్తన మొనరించి రనియు, అందును అద్యతనపూర్వుఁడగు గోపీనాథము వేంకటకవి రచించిన ఆంధ్రమాఘకావ్యము ముద్రితమును నైనది యని వినుకలి మాత్రమే కలదు. ఈయాంధ్రీకర్తయు దానిని జూచిన ట్లగపడదు.

ఆంధ్రీకరణమునఁ గల విశేషములను దెలిసి కొనుటకు ముందుగా మాఘమహాకవిని, అతని కవితా శిల్పమును గూర్చి తెలిసి కోవలసి యున్నది. అంతియ కాదు. అనన్య సాధ్యమగు నాసంస్కృతకావ్యమునఁ గల వైశిష్ట్యము నంతయు సర్వంకషముగా వెల్లడించిన వ్యాఖ్యాతృ శిరోమణి మల్లినాథసూరి సామర్థ్యమును మనకుఁ దెలియవలసినదే. కాన మాఘకావ్య ప్రచుర ప్రచారముతో నారంభించి మాఘ మల్లినాథ మహాదేవకవులను గూర్చి వరుసగా వివరించుట ప్రథమ కర్తవ్యము.

భారతవర్షమున నందును దెలుఁగునాఁట సంస్కృతాంధ్ర సాహిత్య సంపర్క మున్న ప్రతివ్యక్తియును "పంచకావ్యములు" అని పేరైనను వినియే యుండును. నిన్నమొన్నటిదాఁక కవి యైన వాఁడు ముందు సంస్కృత మేకొంచెమేని యభ్యసింపక తెనుఁగు కవిత్వమునకు శ్రీకారము చుట్టినాఁడు కాఁడు. ఏనాఁటివాఁడో కాని ప్రాచీనుఁ డగు "శేషప్ప" యను నరసింహ శతక కర్త "గణ యతి ప్రాస లక్షణము చూడఁగ లేదు పంచకావ్యశ్లోక పఠనలేదు, అమర కాండత్రయం బరయఁ జూడఁగలేదు శాస్త్రీయ గ్రంథముల్ చదువలేదు, నీకటాక్షంబున నే రతించితిఁ గాని ...." యని చేసిన విన్నపము వలనఁ దొల్లి తెలుఁగునాఁట సంస్కృతపంచ కావ్యములు, అమరకోశము మొదలగు సంస్కృత కోశ గ్రంథ పాఠము సర్వసామాన్య మని తెల్లియు చున్నది. ఆపంచకావ్యములలో నైదవదియే యీమాఘకావ్యము.

కవి యీకావ్యమునకుఁ బెట్టిన పేరు "శిశుపాలవధ" యని, కాని భారవికృత మగు కిరాతార్జునీయమునకు "భారవి" యనియు, మురారి కృతమగు అనర్ఘరాఘవనాటకమునకు "మురారి" యనియు, కవినామమును బట్టి పేరు గలిగినట్లే మాఘకవి నామమునుబట్టి యీ శిశుపాలవధము "మాఘము" అనిపేరొందినది. "తేషామేవ కృతిం కరోమి వివృతిమ్ మాఘస్య సర్వంకషామ్" అనిమల్లినాథసూరి ప్రయోగము. "మాఘే మేఘేగతం వయః" అనియునాతఁడే యనినట్లుజనశ్రుతియుఁ గలదు. నవసర్గే గతే మాఘే నవశబ్దో నవిద్యతే" యని పండితసూక్తి.

పశ్చిమ భారతమున పంచకావ్యము లను వ్యవహారము లేదేమో కాని కాళిదాసత్రయ మనఁబడురఘువంశ, కుమారసంభవ,మేఘసందేశములనుకావ్యములకు "లఘుత్రయి"యనియు కిరాతార్జునీయ, శిశుపాలవధ, నైషధీయ చరితములకు "బృహత్త్రయి" యనియు, ఈ షట్కావ్యములును సంస్కృతము నేర్చుకొను విద్యార్థుల పఠన పాఠముల నున్నవనియు, అందు బృహత్త్రయిలో మాఘకావ్యము నిఖిల మహాకావ్య లక్షణములతో, అతి ప్రసన్న గంభీరార్థ నిబిడమై, అత్యుపయుక్త వ్యాకరణ ప్రయోగ ప్రాచుర్యము వలనఁ బాఠకునకు వ్యుత్పత్తి నిగలిగించున దగుటచే నాకావ్యముల కెల్ల నాయకమణివలె నున్న దనియు, శిశుపాలవధోపోద్ఘాతమునఁ గలదు. అది ప్రత్యక్షరము వాస్తవము.

మాఘ మహాకవి

అట్టి మహాకావ్యకర్త యగు మాఘకవి గుజరాతు, మార్వారదేశముల సరిహద్దున "భినమాల్" యని నేఁడు చెప్పఁబడు "భిన్నమాలవ" యను గ్రామమున జన్మించె నని నేఁటిచారిత్రకుల నిర్ణయము. కాని యాతని కాలము విషయమై స్థిరమగు నిర్ణయము కష్టసాధ్యమైనది. ఈ యాంధ్రీకర్త కావ్యముఖమునఁ గూర్చిన "మాఘుని జీవితము" అను లఘుకావ్యమునందును మాఘుని కాలము సూచింపఁ బడలేదు.

మాఘుని జీవితమును దెలుపు గ్రంథములు మూఁడున్నవి. (1) బల్లాల పండిత కృతమగు "భోజ ప్రబంధము" (2) జైనమేరుతుంగాచార్య కృతమగు "ప్రబంధ చింతామణి" (3) ప్రభాచంద్రుని "ప్రభావక చరిత్రము" అనునవి. వీనియందు మాఘుఁడెప్పటి వాఁడో తెలుపఁ బడలేదు. మూఁడవ దగు ప్రభావక చరిత్రమున "బహుశ్రుత మునీశేభ్యః ప్రాగ్గ్రంథేభ్య శ్చ కానిచిత్ ఉపశ్రుత్యేతివృత్తాని వర్ణయిష్యే కియంత్యపి" అను శ్లోకము ననుసరించిన తక్కిన రెండు గ్రంథములుగూడ జనశ్రుతుల యాధారముననే రూపొందిన వేమో యనిపించుచున్నది.

పై మూఁడిటియందును మాఘుఁడు భోజునికి సమకాలికుఁ డని కలదు. ప్రాచీన లేఖమాలలో జెప్పఁబడిన భోజుని శాసనమువలన "భోజుఁడు క్రీస్తుశకము 996-1051 సంవత్సరముల నడుమవాఁ డని కొందఱును, 1010 - 1050 సంవత్సరముల నడిమివాఁ డని కొందఱును నిర్ణయించినా" రని బ్రహ్మశ్రీ పల్లాది సూర్యనారాయణ శాస్త్రులవారి "సంస్కృతకవి జీవితములు" అను గ్రంథమునఁ గలదు. దానిని బట్టిమాఘుఁడు పదిపదునొకండు శతాబ్దులలోనివాఁ డని తెలియుచున్నది.

కాని "కాశ్మీరీయుఁ డగు శ్రీ ఆనందవర్ధనాచార్యులు తన ధ్వన్యాలోకము రెండవ యుద్యోతమున "త్రాసాకులః పరిపతన్ (మాఘ 5-26) రమ్యా ఇతి ప్రాప్తవతీ" (మాఘ - 3-53) అను శిశుపాలవధమందలి శ్లోకముల నుదాహరించుటచేఁదొమ్మిదవ శతాబ్ది యుత్తర

భాగము వాఁడైన ఆనందవర్ధనునికంటె మాఘుఁడు పూర్వుఁడని తెలియుచున్నది యని యొక మతము చూపి,

జర్మను దేశీయుఁడగు ప్రో॥ యాకోబి (Prof. Jacobi) పండితుని నిర్ణయానుసారము "మాఘుఁడు క్రీ. శ. ఆఱవ శతాబ్ది కిటీవలివాఁడు మాత్రము కానేరఁడు" అనెడి నిర్ణయమే సమంజసము" అని సంస్కృత మాఘకావ్యోపోద్ఘాత కర్తయగు దుర్గాప్రసాద పండితుఁడు నిర్ణయించెను.

దీనిని బట్టి మాఘుని కాలము క్రీస్తుశకము పది పదునొకండు శతాబ్దులు కావనియు, ఆనందవర్ధను లుండెడి నవమ శతాబ్దికి పూర్వమే యనియు స్పష్టమగుచున్నది. ఇఁక తొమ్మిదవ శతాబ్దికి పూర్వ మనునది, యెనిమిదవది గాని యేడవదిగాని, లేక యాకోబి పండితుఁడు చెప్పిన యాఱవ శతాబ్దిగాని కావచ్చునుగదా! ఇట్లు విభిన్నములైన నిర్ణయములను చూచియే కావచ్చును, ఆంధ్రీకర్త మహాదేవకవి తన లఘుకావ్యమున మాఘుని కాలము మాట స్మరింపలేదేమో యనిపించుచున్నది.

మాఘుని జీవిత మన్ననో మహావిభవముతో నారంభమై మహావిషాదముతో ముగిసినట్లు కనఁబడుచున్నది. ఈకావ్యము తుదిని గల కవివంశవర్ణనమునందు — [ఘూర్జర దేశమున] శ్రీవర్మలుఁ డనెడి రాజునకు సుప్రభదేవుఁ డనువాఁడు ప్రధానామాత్యుఁడుగా నుండెడివాఁ డనియు, నాతని కొడుకు దత్తకుఁ డనియు, దత్తకుని కొడుకు మాఘకవి యనియు నతఁడే యీశిశుపాలవధ కావ్యకర్త యనియు మాత్రమే కలదు. కాని భోజప్రబంధాదులందు భోజునకు మాఘుఁడు సహాధ్యాయుఁడు, మిత్రుఁడు అనియును మహాభోగియే కాక, మహాత్యాగి యనియును, మహావిద్వాంసుఁడు, మహాకవియనియు, అమితత్యాగమువలన తుదకు దారిద్ర్యమునఁ బడి యర్థులకు లే దనలేక ప్రాణత్యాగము చేసె ననియుఁ గలదు. మహాదేవకవి యీ యితివృత్తమునే స్వీకరించి కరుణరసభరితముగా 92 పద్యములలో ధారాళమగు శయ్యలో మాఘకవిచరిత్ర మను పేర రచించుటచే, మరల చర్విత చర్వణముగా వ్రాయ నావశ్యకత లే దని ప్రకృతమున నావిషయము విరమింపఁబడుచున్నది.

ఇఁక మాఘుని సకల శాస్త్ర పాండిత్యమును నేరీతి తనకావ్యమునఁ బ్రదర్శించెనో వ్యాకరణాంశములను నాకు వదలి, తక్కిన వానినెల్ల చిరంజీవి గరిమెళ్ళ అచ్యుత సత్య శేషగిరి సోమయాజి శర్మ తన రచించిన భూమికయందు వివరముగా వ్రాసి యున్నాఁడు. నేను జూపిన వ్యాకరణ విశేషములనే కాక యాయా శాస్త్రసంప్రదాయములతో పాటు వ్యాకరణ విషయముల నాతఁ డందందు స్పృశింపక విడువలేదు. వివిదిషువులగు విద్యార్థులు మాఘుని బహుశాస్త్ర వైదుష్య మాభూమికయం దరయుదురుగాక!

మాఘుఁడు సకలశాస్త్రవేత్త యయ్యును ప్రత్యేకము వ్యాకరణ శాస్త్రరహస్యములను తన కవితయందు ప్రదర్శింప వేడుక గలవాఁ డనునది నిస్సంశయము. ఈకావ్యమందలి 1679 శ్లోకములలోను బంధ యమక చిత్ర కవిత్వ పూర్ణమగు పందొమ్మిదవ సర్గమునందుఁ గూడ వ్యాకరణ విచిత్రమగు పదప్రయోగము లేని శ్లోకమే లేదనిపింపఁ దక్కిన సర్గముల మాట చెప్పుట యెందులకు?

విక్రమశకము 1827 సంవత్సరమున లిఖితమైన యొక శిశుపాలవధ పుస్తక సమాప్తి యందు "ఇతి శ్రీ భిన్నమాలవ వాస్తవ్య దత్తకసూనో ర్మహావైయాకరణస్య మాఘస్య కృతౌ శిశుపాలవధే" అని యున్నట్లు నిర్ణయసాగర ముద్రితయ ప్రతి యుపోద్ఘాతమున దుర్గాప్రసాదపండితునివాక్యము మాఘుని వ్యాకరణ పాండిత్యమును ధ్రువపఱచుచున్నది. వ్యాకరణలక్ష్యములకొఱకే యవతరించిన భట్టికావ్యమువలెఁ గాక, అప్రయత్నముగా తమకుఁ దామై వచ్చి చొచ్చినరీతిని ధారాళ మగు శయ్యలోఁ గనఁబడు విశిష్ట వ్యాకరణ పదప్రయోగములే మాఘుని మహావైయాకరణునిగా వశ్యవాక్కగు మహాకవిగాఁ జాటుచున్నవి.

"తావ ద్భా భారవే ర్భాతి యావ న్మాఘస్య నోదయః
ఉదితే తు పున ర్మాఘే భారవే ర్భా రవే రివ."

అను చాటూక్తివలన మాఘుఁడు భారవిని మించిన మహాకవి యనిపించును. కాని భారవికి తరువాతవాఁ డగుటచేతను, అతని కావ్యమును బెక్కుతావుల ననుకరించుటచేతను మాఘుఁడు భారవికి శిష్యప్రాయుఁ డనిపించును. కొన్ని యంశములందు భారవి నతిక్రమించినను గురువును మించిన శిష్యుఁ డనియే యనవచ్చును గాని తారతమ్య పరీక్ష యనుచితము కాకపోదు.

'యాకోబీ' పండితుని నిర్ణయానుసారము భారవి క్రీ. శ. 520 సంవత్సరముల నాఁటివాఁ డని "సంస్కృత కవిజీవిత" గ్రంథమున నుండుటచే మాఘుఁడు భారవికిఁ దరువాతవాఁ డగుట ధ్రువపడుచున్నది. మఱియు భారవికృతమగు కిరాతార్జునీయము నెదుటనుంచుకొనియే మాఘుఁడు శిశుపాలవధము రచించినట్లు బహిరంగముగాఁ గనఁబడును. భారవి "శ్రియః కురూణామ్" అని కిరాతార్జునీయమునకు శ్రీకారము చుట్టినాఁడు. మాఘుఁడును "శ్రియః పతిః" అని తన కావ్యారంభమున శ్రీకారము చుట్టెను. భారవి ప్రతిసర్గాంత శ్లోకమునను "లక్ష్మీ" శబ్దము మానక ప్రయోగించెను. మాఘుఁడు తనకావ్యము ప్రతిసర్గాంతమునను "శ్రీ" శబ్దమును ఘటించుచునే వచ్చెను. కిరాతార్జునీయము పదునైదవ సర్గమంతయు యమక బంధ చిత్ర కవితామయము కాఁగా, శిశుపాలవధము పందొమ్మిదవ సర్గ మట్లే ప్రతిబింబించినట్లున్నది. వ్యాసుని యాదేశమున నర్జునుని వెంబడించిన గుహ్యకుని ముఖమున వెలసిన యింద్రకీల పర్వత వర్ణనమునకు సరిగా దారుకుఁ డను శ్రీ కృష్ణసారథి ముఖమున నిందు రైవతకాద్రివర్ణనము వెలసినది. ఋతువర్ణనము, నప్సరఃకాంతలు తమప్రియులతోఁ గూడి చేసిన జలక్రీడా, పుష్పాపచయ, మధుపాన, సురతాదుల వర్ణనలు భారవి చేసినట్లే దీనియందు శ్రీకృష్ణుఁడును యాదవులును తమతమ ప్రియురాండ్రతో జలక్రీడాదులు చేసినట్లు మాఘుఁడు వర్ణించినాఁడు. అంతియే కాదు, మహాకావ్యమున నుండవలసిన వర్ణనములెన్నియో కిరాతార్జునీయచ్ఛాయనే యిందుఁ గనఁబడును.

మహాపండితుఁడు, మహాకవి యగు మాఘు నంతటివాఁడు పరుల పాదచ్ఛాయల నరుగు నంతటి యస్వతంత్రుఁడా? యందురేమో! కాదు. కాదు. అందులకై కొంచెము లోఁతుగా నరయ వలసియున్నది. ఆకాలమున వర్ణనప్రధానము లగు ప్రబంధములకు ప్రభువులయుఁ బ్రజలయు నాదరణము హెచ్చుగా నుండెడిది. కావుననే యతివృత్తమునకంటె వర్ణనములందుఁ [illegible] దృష్టి కేంద్రీకృతమై యుండెడిది. కథ కావలసినచోఁ బురాణేతిహాసములు పెక్కు-

లుండనే యున్నవి అనుతలంపుతోఁ గథను నిమిత్తమాత్రము చేసికొని వర్ణనములందుఁ దమ ప్రతిభా వ్యుత్పత్తులను కవులు ప్రదర్శించుచు వచ్చిన ట్లగనడును. కిరాతార్జునీయ గాథ భారతమున 5 అధ్యాయములందుఁ గలదు. దానిని గొని భారవి 18 సర్గములలో 1040 శ్లోకములలో వర్ణనల కనువుగా మార్చుకొనుచుఁ జెప్పెను. అట్లే మాఘుఁడును భారతమున 17 అధ్యాయములలోని గాధను స్వీకరించి 20 సర్గములలో 1679 శ్లోకములతోఁ జెప్పెను. ఈ రెంటను కథ రేఖామాత్రముగాను వర్ణన చమత్కారము పరిపూర్ణముగాను గనఁబడును. ఈక్రమము నైషధీయచరితము నకును సంక్రమించినది. అది యాకాలప్రభావ మనుకొనినచో భారవి మాఘులఁ గూర్చి తారతమ్య చర్చ యనావశ్యక మనిపించును. మాఘుని "ఘంటామాఘుఁ" డను బిరుద ముతోఁ బిలుచుటకాతని "ఉదయతివితతోర్ధ్వరశ్మిరజ్జౌ" (మాఘ. 4–20) అను శ్లోకవర్ణనా నైపుణ్యమువలననే కలిగినట్లు వల్లభ దేవుఁడు తన సందేహ విషౌషధి వ్యాఖ్యయందు పేర్కొనెను.

"సంచారిణీ దీపశిఖేవ రాత్రౌ" అను రఘు వంశమందలి శ్లోకము బట్టి "దీపశిఖా కాళిదాసు" అను బిరుదము కాళిదాసునకు వచ్చినట్లే శిశుపాలవధ కావ్యము నాల్గవ సర్గమందలి యిరువదియవ శ్లోకవర్ణనమునకు నానందపరవశులగు రసజ్ఞులు మాఘుని" ఘంటా మాఘుఁ డను బిరుదమునఁ బిలువఁ జొచ్చిరి యని పండితలోకమున ప్రసిద్ధి. కవితారంగమున మాఘుఁడు ఘంటలు దాల్చి వీరవిహార మొనర్చిన మహాదిగ్గజము కాదని యెవరనఁగలరు? కాని యాబిరుదమునకు హేతువు మల్లినాథసూరి యనినట్లు "పూర్వా పునర్వర్ణనా" అనునదియే. ఈ ఘంటలు సంఘటించిన యాశ్లోకమునకు మహాదేవకవి యాంధ్రీకరణమును చూతము.

గీ. పైకి వెల్వడు కాంతులే పగ్గములుగ
నస్తమించుచు నుదయించు చక్క శకలు
పార్శ్వముల వ్రేలు గంటల భాతి మెఱయ
నద్రి దిగ్దంతి లీలల ననుకరించు,

అని ఇందు వర్ణ్యము రైవతకాద్రి, తమతమ కిరణములు కొండ మీఁదిభాగమునకుఁ బ్రసరించు చుండ — అస్తమించుచున్న సూర్యుఁడొక పార్శ్వమునను ఉదయించుచున్న చంద్రుఁడొక పార్శ్వమునను వ్రేలుచుండఁగా — నడుమ నున్న కొండ — కుక్షిస్థానమునకు సూటిగా ఇరుప్రక్కల వ్రేలాడుచుండు రెండు ఘంటలతోఁ గూడిన మహాదిగ్గజము వలె నున్నది అని భావము. ఇట్టి మనోహర మగు భావనపై – కావ్యమునకు జీవిత వైభవ మనఁ బడునట్టి వ్యంగ్యమును దీనియందుఁ గలదని మల్లినాథ సూరి "తథా సూర్యాచంద్రమసౌ అస్యగిరేః కుక్షి సమాన కక్షాం విభ్రత ఇతి మహదౌన్నత్యం వ్యజ్యతే" అనెను. (సూర్యచంద్రులీకొండకు కుక్షిసమ ప్రదేశమున నున్నారనుట వలన నాకొండ యొక్క మహౌన్నత్యము ధ్వనించుచున్నది అని).

ఈ సర్గమున 68 పద్యములు గలవు. ఆద్యంతము పర్వతవర్ణనమే. అన్నిటిలో నీపద్యమందలి వర్ణనమే రసజ్ఞచిత్తాకర్షకమై "ఘంటామాఘుఁ" డను బిరుదమునకు హేతువైనదన్న మాట.

కవిస్వరూప నిరూపణమున రాజశేఖరుఁడు తన కావ్యమీమాంస యందు "ప్రతిభయు

వ్యుత్పత్తియును సమముగాఁ గలవాఁడు కవి" యనిచెప్పి, ప్రతిభ యన నవనవోన్మేషము గల బుద్ధివిశేషము, వ్యుత్పత్తి యన బహుజ్ఞత్వము అని కొందఱనిరి. ఉచితానుచిత వివేకము తనమతము అనెను. అట్టి ప్రతిభా వ్యుత్పత్తులు గల కవులు శాస్త్రకవి, కావ్యకవి, ఉభయకవి యని మూఁడు విధములని వారివారి స్వరూపముల నిరూపించి, అటు శాస్త్రమునందును, ఇటు కవిత్వమునందును గొప్పవాఁడగునో ఉభయకవి శ్రేష్ఠుఁడని విపులముగా చర్చించి విభూపించినాఁడు.

దాని ననుసరించి సిదానముగాఁ బరిశీలించినచో మాఘుఁడు ఉభయకవి కోటిలోనికి వచ్చును. కావ్యకవి యెట్లయ్యెనో పిదప చూడవచ్చును. శాస్త్రకవి యెట్లయ్యెనో తొలుత సంయుదము. ఇతర శాస్త్రము లర్థాశ్రయములు వ్యాకరణ మన్ననో శబ్దాశ్రయము కాన చూడఁగనే కనిపించునది.

మహావైయాకరణులు మాఘుని ప్రయోగ వైచిత్రి నెట్లు విమర్శించి ప్రదర్శించిరో మచ్చునకు కొన్ని చూపఁబడును.

ఇందలి ప్రథమసర్గము ప్రథమశ్లోకమున నొక ప్రయోగ వైచిత్రి. "వసన్ దదర్శ" అను పదప్రయోగమును గూర్చి "ధాతు సంబంధే ప్రత్యయాః" అను పాణినీయ సూత్రము వృత్తి యందు -ధాత్వర్థానాంసంబంధే యత్రకాలే ప్రత్యయా ఉక్తాః, సుః విజంత తతోన్యత్రాపిస్యుః వాచ్యక్రియాయాః ప్రాధాన్యాత్ తదను రోధేన గుణభూత క్రియావాచిభ్యః ప్రత్యయాః "వసన్ దదర్శ భూతేలట్" అని సిద్ధాంతకౌముది యందు చర్చింపఁబడెను.

ఈశ్లోకమున వసుదేవుని యింటనుండిన శ్రీకృష్ణుఁ డొకనాఁడు మింటినుండి దిగివచ్చు నారదుని చూచెను. అను విషయము ప్రకృతము. ఆసందర్భమున వసుదేవ సద్మమున 'వసన్ దదర్శ' అని ప్రయుక్తమైనది. 'వసన్' అనునది వసధాతువుపై వర్తమానార్థమున శతృప్రత్యయము రాఁగా నైన రూపము. 'దదర్శ' అనునది దృశ్ధాతు భూతార్థక లిడంతక్రియ. వసించుట అను వ్యాపారము గూడ దర్శన క్రియ వలెనే అతీతము (జరిగి పోయినది) అయినను, గుణభూతము అనఁగా అప్రధానమైనది కావున వర్తమానార్థమున రాఁవగిన శతృప్రత్యయము భూతార్థమున వచ్చినది. 'వసన్ దదర్శ' అనఁగా ఉషిత్వా దదర్శ - నివసించిచూచెను. అనియే కాని, వసన్ - ఇప్పుడు వసించుచున్నవాఁడై దదర్శ- మున్నెప్పుడో చూచెను అను నర్థ మిచటఁ జెప్పరాదు. వసన దర్శన క్రియలు రెండును కృష్ణ కర్తృకములే. రెండును అతీతములే- (జరిగిపోయినవే—) అట్టియెడ వసధాతువునకు వర్తమానార్థకమగు శతృప్రత్యయము వచ్చుటకంటె వైచిత్రి యేమున్నది?

కావ్యవాఙ్మయమున "న భూతో న భవిష్యతి" యనఁదగిన ప్రయోగ విశేష మొకటి గలదు. అదియును ఆర్థిక విషయమే. ప్రథమ సర్గము 51 శ్లోకము. "పురీ మతస్కంద లునీహి నందనం" ఇత్యాది. దీనియందలి "అవస్కంద, లునీహి, ముషాణ, హర," యను నాలుగు లోడంత క్రియాపదముల యర్థనిర్ణయము వ్యాకరణ, తర్క, మీమాంసాది శాస్త్రములకు మంధాయమానమై మాఘుని మహావైయాకరణునిగాఁ జేసినది. అతని కవితామార్మికతకును నవనికషాయమాణ మైనది. ఆవిషయము చిIIగరిమెళ్ళ— శర్మ యీకావ్యమునకు వ్రాసిన 'భూమిక' యందు విపులీకరింపఁబడినది. అట చూడవచ్చును.

2సర్గము, 1శ్లోకము:-ఇందు కారకవైచిత్రి. 'మురంద్విషత్' అనురూపమును నిర్దేశించు చున్నవాఁడు అని తెనుఁగు భాషాపరిపాటిని కర్మవాచకమునకు ద్వితీయ న్యాయమే అనిపించును. కాని సంస్కృతమున నట్లుకాదు. ద్విష్ ధాతువునకు కర్మవాచకమగుమురశబ్దమునకు 'కర్మణి ద్వితీయా' అను సామాన్యశాస్త్రముచే ద్వితీయప్రాప్తించెను. కాని'ద్విష' ధాతువుకంటె 'ద్విషో మిత్రే' అనుసూత్రము చేత "శతృ"ప్రత్యయమురాఁగా ద్విషత్ అనురూపము సిద్ధించినది కాన కృదంతమగుటచే"కర్తృ కర్మణోః కృతి" అనుసూత్రముచేకృద్యోగమున కర్మవాచక ద్వితీయను బాధించి షష్ఠి వచ్చి 'మురస్య ద్విషత్' అనికావలసియున్నది. శతృప్రత్యయము కృత్తయ్యును 'నలోకావ్యయనిష్ఠా ఖలర్థతృనామ్' అనుసూత్రముచే అషష్ఠి బాధితము కాఁగా మరల "కర్మణి ద్వితీయా" అనుసూత్రముచే "మురంద్విషత్"అని ఒక్కరూపమే కావలసివచ్చినది. కాని"ద్విష శ్శతుర్వా" అను వార్తికముచే శత్రంతమగు 'ద్విషత్' అనుదానితో యోగము కలుగుటచే షష్ఠి నిషేధము వికల్పముగా బాధితమై, మురస్య ద్విషత్, మురంద్విషత్అను రెండు పక్షములును ప్రాప్తించు నని శాస్త్రము. ఈ రహస్యమునుజూపుటకే మాఘకవి ద్విషన్మురమ్అని ప్రయోగించెను.

అభిచైద్యం:- 'లక్షణే నాభిప్రతీ' అనుసూత్రమున అవ్యయీభావ సమాసమైనను కావచ్చును. లేక 'అభిరభాగే' అను సూత్రమున కర్మప్రవచనీయ సంజ్ఞగల అభితోయోగమున ద్వితీయ వచ్చెనని యైనను చెప్పవచ్చునని వ్యాఖ్య.

2స, 4శ్లో. 'ఏకాకినో ఽపిపరితఃపౌరుషేయ ఇవావృతాః" ఏకాకినః పౌరుషేయః అనురెండును తద్ధితాంతములు. అసహాయుఁ డను వర్థమున ఏక శబ్దముపై వచ్చిన ఆకిని ప్రత్యయముచే ఏకాకినః అనియైనది. "ఏకా దాకిని చ్చాసహాయే" అని పాణినీయము. అట్లే పౌరుషేయః "అనునది సర్వ పురుషాభ్యాం ణఢఞౌ" అను సూత్రముచే పురుషశబ్దములకు ఢఞ్ప్రత్యయము చేరఁగా సిద్ధించినరూపము. పురుషా ద్వధ వికార సమూహ తేనకృతేషు (భాష్యకార ప్రయోగాత్తేనే త్యవ్యద్వంద్వ మధ్యేనివేశః) అనువార్తికముచే"సమూహము' అను నర్థమున వచ్చినది అప్రత్యయము అని చెప్పి 'ఏకాకినోపి పరితః' ఇత్యాది మాఘుని యీప్రయోగమే కౌముదియందు దుదాహరింపఁబడెను. దీనిచే మాఘుని ప్రామాణికత విశద మగుచున్నది.

2-23లో ఇంధనౌఘ ధక్ (కట్టెలగుంపును కాల్చునది) ఇదియొక కృదంత విశేషము. ఇంధనౌఘమును దహించునది అను నర్థమున "దహ భస్మీకరణే" అనుధాతువుపై క్విప్-ప్రత్యయము చేరఁగా 'దహ్' అనియైనది. దహ్+క్విప్-అని యుండ "దాతే ర్ధాతో ర్ఘః" అను సూత్రముచే ఘత్వము రాఁగా దఘ్ అని అయి, ఏకాచో బశో భష్ ఝషంతస్య స్ధ్వోః' అను సూత్రముచే దకారమునకు భష్భావము రాఁగా 'ధఘ్' అనియు, 'ఝలాం జ శోంతే' అను సూత్రముచే జశ్త్వము వచ్చి ధగ్ అనియు 'వావసానే' అనుసూత్రముచే చర్త్వమురాఁగా 'ధక్' అనియు (వికల్ప) రూపము సిద్ధించెను.

2-24లో— మహాభాష్యస్వరూపము బ్రకృతమున ఘటింపఁ బడినది. ఉద్ధవుఁ డను చున్నాఁడు. కృష్ణుని వాక్యము అల్పాక్షరము అర్థగంభీరమును కాన పాణినీయ సూత్రమువంటి దన్నమాట. ఆ కృష్ణునివాక్యమునకు నావాక్యములు భాష్యమువంటివి. అనఁగా కృష్ణ

వాక్యములకే వివరణ మని భావము. 'సూత్రస్థం పద మాదాయ వాక్యైః సూత్రానుసారిభిః స్వపదాని చ వర్ణ్యంతే భాష్యం భాష్యవిదో విదుః' అను భాష్య లక్షణమునకు లక్ష్యముగా చెప్పఁబడెను.

2–41లో 'అలప్యాల మిదం .... అల మ్రేయసే' అని "అలం' అను నవ్యయము రెండు చోట్లఁ గలదు. మొదటిది ప్రతిషేధార్థకము. రెండవది 'సమర్థము' అనునర్థము గలది. మొదటి 'అలం' నకు అలప్య అనుదానితో సంబంధము. ఆ+లప్‌అనుధాతువునకు 'అలం ఖల్వోః ప్రతిషేధయోః ప్రాచాం క్త్వా' (అలం ఖలు అను ప్రతిషేధార్థకావ్యయము లుపపదములుగా నున్నపుడు ధాతువునకు క్త్వాప్రత్యయము వచ్చును. అనునర్థముగల) సూత్రముచే క్త్వాప్రత్యయము రాఁబోవ (ఆ+లప్ + క్త్వా అనియుండ అన్నమాట) "సమాసే ఽనఞ్ పూర్వే క్త్వోల్యప్" అనుసూత్రముచే క్త్వాప్రత్యయమును బాధించి, ఆ+లప్+య=ఆలప్య అనియై 'ఆలప్య అలం' అని ప్రయోగార్హ మైనది.

ఇఁక రెండవదియగు 'సమర్థము' అను నర్థము గల 'అలం' ఉపపదముగా నున్నపుడు పూర్వపదమగు "శ్రేయః "శబ్దమునకు నమః; స్వస్తి, స్వాహా, స్వధాలంవషడ్యోగాచ్చ" అనుసూత్రముచే చతుర్థీ కారకము వచ్చి 'శ్రేయసే' అని యైనది. శ్రేయసే అలం అనఁగా క్షేమానకు సమర్థము అని భావము.

ఇంకొకవిశేషము. మీఁది 'సమాసే' అనుసూత్రమున సమాసమున క్త్వాప్రత్యయమునకు ల్యబాదేశమునఞ్ పూర్వకమైనధాతువునకురాదని యున్న యంశమునకు-ఈసర్గమందలి 52శ్లోకమునఅకృత్వా హేలయా"అనిప్రయోగించి మాఘుఁడే చూపెను. ఇచట కృఞ్‌ధాతువు సమాసగతమైనను అది నఞ్‌తో సంబంధము కల దగుటచే ల్యప్పు రాక క్త్వాంతముగానే నిలిచి పోయినది.

2–45— మాజీవన్ యః పరావజ్ఞా దుఃఖదగ్ధోపి జీవతి తస్యాజననిరేవాస్తు జననీ క్లేశకారిణః అనఁగా శత్రు కృతావమానముచే తప్తుఁ డయ్యును నెవఁడు (మాజీవన్=) నీచజీవియై జీవించి యుండునో తల్లికి కేవలము క్లేశకారి యగు నానీచుఁడు (అజననిః) పుట్టకుండుట మేలు అని భావము. ఇందు "మాఙ్యాక్రోశే ఇతి వాచ్యం' అను వార్తికముచే మాఙ్ ఉపపదముగా నుండ- నిందార్థమున (జీవ) ధాతువునకు శతృప్రత్యయము వచ్చి 'మాజీవన్' అని యగుట యొకటి 'ఆక్రోశే న ఞ్యనిః అనుదానిచే నఞ్‌పూర్వక 'జని' ధాతువుపై నిందార్థమున 'అని' ప్రత్యయము (నికృష్టజన్మము అనునర్థమున) వచ్చి 'అజననిః అను రూపము నొందు టొకటి విశేషములు.

ఈప్రయోగ విశేషములను కౌముదియు గురుబాల ప్రబోధికయుప్రమాణముగా స్వీకరించినవి.

2–2లో 'కథం' అనునర్థమున 'కథంకారమ్' అనిప్రయుక్తమైనది. 'అన్య, థైవం, కథ, మిత్థం సు, సిద్ధాప్రయోగశ్చేత్' ఇతి సూత్రేణ అనర్థకాదేవ కరోతేః (కథంపూర్వాత్) ణముల్, ఉదా: అన్యథాకారమ్, ఏవంకారమ్‌కథంకారమ్ అనిసిద్ధాంత కౌముది. ఇందనుప్రయుక్తమైన 'కారమ్' అను ణములంత 'కృత ధాతు రూపమున్న కర్థము వేఱుగా లేక కథమ్ అనుదానికి చేరిన దన్నమాట. ఇదొక వ్యాకరణ విశేషమే కదా!

2–63 'అస్మాకదంతి సాన్నిధ్యాత్' అను సమాసమందలిఅస్మాక శబ్దమపురూపమైనది. యుష్మ దస్మచ్ఛబ్దములపై ఛప్రత్యయము రాఁగా యుష్మదీయః, అస్మదీయః, అనియు ఖఞ్

ప్రత్యయము రాఁగా—"యౌష్మాకీణః" "ఆస్మాకీనః" అనియు నగును. వీని కేలోకమున ప్రచుర ప్రయోగము. కాని "అణ్" ప్రత్యయము రాఁగా నైన 'ఆస్మాకః' అను తద్ధితాంతమున కవిరళ ప్రయోగము. అట్టి నిగూఢమైన యీపదమును మాఘునివంటి పదశాస్త్రవేత్త గాని ప్రయోగింపఁగలఁడా?

2-65 "యజతాం పాండవః స్వర్గ మవత్వింద్రః తప త్వినః వయంహనామ ద్విషతః సర్వః స్వార్థం సమీహతే" అను శ్లోకమున యజతాం, అవతు, తపతు, హనామ అను నాలుగు క్రియాపదములు లోడంతము లగుట మాత్రమే కాదు. యజించుఁగాక, రక్షించుఁగాక—ఇత్యాది విధ్యాద్యర్థమే కాక, ఆయాయి పనుల కుచితకాలము వచ్చినప్పుడు జరుగును అను నర్థ విశేషమునఁ బ్రయుక్తము లైనవి. అంతియ కాని యీపనులన్నియు నేకకాలమున జరుగు నను నర్థము కాదు. ఇదియొక ప్రయోగ చమత్కారము. ఈయర్థ మెట్లు వచ్చుననఁగా 'ప్రైషాతిసర్గప్రాప్త కాలేషు కృత్యాశ్చ' అను సూత్రమున కృత్యప్రత్యయముల కర్థము నిర్ణయించుచుతుది చకారముచే లోడంతరూపమునకుఁ గూడ "ప్రాప్తకాలమున "ననునర్థమందు ప్రయోగము సాధు వని సిద్ధించినది. ఆరహస్యమును మాఘుఁడిందు వెల్లడించెను. ఇట్టిదే యీసర్గమందలి 66శ్లోకమునఁ గలదు. 'శస్త్రైః సంపత్ ప్రాప్యతాం' అని కర్మార్థక లోడంతముగాఁ బ్రయుక్తము అచటఁగూడ నుచిత మగు కాలము ప్రాప్తించినపుడే శస్త్రములచే సంపద పొందఁబడుగాక అను నర్థము సిద్ధించుచున్నది.

2-76శ్లోకము రెండవపాదము రెండవ ఖండమున "ఖలూక్త్వాఖలు వాచికమ్" అని కలదు. ఇందు రెండు చిత్రమగు విషయములు "ఉక్త్వాఖలు" అనఁగా "వచింపరానిది" యని యర్థము. ఇందు రెండు 'ఖలు' అనుపదము లున్నవి. మొదటి 'ఖలు' అనునది ప్రతిషేధార్థకము. "వాచికంఖలు" అనునప్పటి "ఖలు" కేవలము వాక్యాలంకారము. అనఁగా అర్థరహితమైనది అన్న మాట. ఈరెండర్థములకును "నిషేధవాక్యాలంకార జిజ్ఞాసానునయే ఖలు" అను నమరనిఘంటువు గలదు. "ఉక్త్వా" అను క్త్వార్థకమునకు వాచ్యం అను నర్థ మెట్లన్నయెడ "అలం ఖల్వోః ప్రతిషేధయోః ప్రాచాం క్త్వా" అను సూత్రముచే ప్రతిషేధార్థకము లైన "అలంఖలు" అనివానితో యోగ మున్నపుడు ధాతువునకు క్త్వాప్రత్యయము రావలెను. కావున "వాచ్యం" అను కృదంతమునకు మాఱుగా "ఉక్త్వా" అని క్త్వాంతరూపము వచ్చినదే కాని "వాచ్యం" అనియే అర్థము. ఉక్త్వాఖలు = న వాచ్యం నవాచ్యం ఖల్విత్యర్థః ఆద్యః "ఖలు' ప్రతిషేధార్థః, అన్యః వాక్యాలంకారః "నిషేధ" ఇత్యాది నా ఉభయత్రాపి అమరః, "అలం ఖల్వోః - ఇత్యాది సూత్రేణ క్త్వాప్రత్యయః" అను మల్లినాథసూరి వచనముల ననుసరించియే ముందు వివరింపఁబడినది. ఇంకొక శంక, 'ఖలూక్త్వాఖలు వాచికమ్' అనునది శ్లోకమున నాల్గవపాదము. అట్టి యెడ పాదాదిని ఖలు అనునది ప్రయోగింపఁదగునా? "న పాదాదౌ ఖల్వాదయః" అనికావ్యాలంకార సూత్రవృత్తియందు వామనుఁడు పాదాదిని "ఖలు' మున్నగునవి యుండరాదని నిషేధించినాఁడుగాదా! అని—

దానికి మల్లినాథుఁడు "వామనుని నిషేధము ఉద్వేజ కాభిప్రాయమైనచో దుష్టము కాని నఞర్థ "ఖలు శబ్దముద్వేజకము కాదు. కావున పాదాదిని నఞ్ ప్రయోగమువలె "నాహం జానామి" ఇత్యాదులవలె దూష్యము కాదనెను. అనఁగా కేవల [నిరర్థక] వాక్యాలంకారములగు 'ఖలు' మున్నగునవి పాదాదినుండరాదు. కాని నఞర్థనకారమువలె నిషేధార్థముగల ఖలు శబ్దమువంటి అర్థవంతము లగు నవ్యయములు పాదాదిని బ్రయోగింపవచ్చు" నని సమర్థించెను.

వాక్యములకే వివరణ మని భావము. 'సూత్రస్థం పద మాదాయ వాక్యైః సూత్రాను సారిభిః స్వపదాని చ వర్ణ్యంతే భాష్యం భాష్యవిదో విదుః' అను భాష్య లక్షణమునకు లక్ష్యముగా చెప్పఁబడెను.

2-40లో 'అలభ్యాలమిదం .... అల మశ్రేయసే' అని "అలం' అను నవ్యయము రెండు చోట్లఁ గలదు. మొదటిది ప్రతిషేధార్థకము. రెండవది 'సమర్థము' అనునర్థము గలది. మొదటి 'అలం' నకు అలభ్య అనుదానితో సంబంధము. ఆ + లభ్ అనుధాతువునకు 'అలం ఖల్వోః ప్రతిషేధయోః ప్రాచాం క్త్వా' (అలం ఖలు అను ప్రతిషేధార్థకావ్యయము లుపపదములుగా నున్నపుడు ధాతువునకు క్త్వాప్రత్యయము వచ్చును. అనునర్థముగల) సూత్రముచే క్త్వాప్రత్యయము రాఁబోవ (ఆ + లభ్ + క్త్వా అనియుండ నున్నమాట) "సమాసే౽నఞ్ పూర్వే క్త్వోల్యప్" అనుసూత్రముచే క్త్వాప్రత్యయమును బాధించి, ఆ + లభ్ + య = అలభ్య అనియై 'అలభ్య అలం' అని ప్రయోగార్హ మైనది.

ఇఁక రెండవదియగు 'సమర్థము' అను నర్థము గల 'అలం' ఉపపదముగా నున్నపుడు పూర్వపదమగు "అశ్రేయః "శబ్దమునకు నమః, స్వస్తి, స్వాహా, స్వధాలంవషడ్యోగాచ్చ" అనుసూత్రముచే చతుర్థీ కారకము వచ్చి 'అశ్రేయసే' అని యైనది. అశ్రేయసే అలం అనఁగా కీడొనర్ప సమర్థము అని భావము.

ఇంకొకవిశేషము. మీఁది 'సమాసే' అనుసూత్రమున సమాసమున క్త్వాప్రత్యయమునకు ల్యబాదేశమునఞ్ పూర్వకమైనధాతువునకురాదని యున్న యంశమునకు-ఈసర్గమందలి 52శ్లోకమునఅకృత్వా హేలయా"అనిప్రయోగించి మాఘుఁడే చూపెను. ఇచట కృఞ్ ధాతువు సమాసగత మైనను అది నఞ్‌తో సంబంధము కల దగుటచే ల్యప్పు రాక క్త్వాంతముగానే నిలిచి పోయినది.

2-45— మాజీవన్ యః పరావజ్ఞా దుఃఖదగ్ధో౽పి జీవతి తస్యాజననిరే వాస్తు జననీ క్లేశకారిణః అనఁగా శత్రు కృతావమానముచే తప్తుఁ డయ్యును నెవఁడు (మాజీవన్ =) నీచ జీవియై జీవించి యుండునో తల్లికి కేవలము క్లేశకారి యగు నానీచుఁడు (అజననిః) పుట్టపం డుట మేలు అని భావము. ఇందు "మాఙ్యాక్రోశే ఇతి వాచ్యం' అను వార్తికముచే మాఙ్ ఉపపదముగా నుండ- నిందార్థమున (జీవ) ధాతువునకు శతృప్రత్యయము వచ్చి 'మాజీవన్' అని యగుట యొకటి 'ఆక్రోశే న ఞ్యనిః అనుదానిచే నఞ్ పూర్వక 'జని' ధాతువుపై నిందార్థమున 'అని' ప్రత్యయము (నికృష్టజన్మము అనునర్థమున) వచ్చి 'అజననిః అను రూపము నొందు టొకటి విశేషములు,

ఈప్రయోగ విశేషములను కౌముదియు గురుబాల ప్రబోధికయుప్రమాణముగా స్వీకరించినవి.

2- 2లో 'కథం' అనునర్థమున 'కథంకారమ్' అనిప్రయుక్త మైనది. 'అన్య, థైవం, కథ, మిత్థం సు, సిద్ధాప్రయోగశ్చేత్' ఇతి సూత్రేణ అనర్థకాదేవ కరోతేః (కథంపూర్వాత్) ణముల్, ఉదా: అన్యథాకారమ్, ఏవంకారమ్‌కథంకారమ్ అనిసిద్ధాంత కౌముది. ఇందప్రయుక్తమైన 'కారమ్' అను ణములంత 'కృత ధాతు రూపమున కర్థము వేఱుగా లేక కథమ్ అనుదానికి చేరిన దన్నమాట. ఇదొక వ్యాకరణ విశేషమే కదా!

2—63 'అస్మాక దంతి సాన్నిధ్యాత్' అను సమాసమందలిఅస్మాక శబ్దముపురూపమైనది. యుష్మ దస్మచ్ఛబ్దములపై ఛప్రత్యయము రాఁగా యుష్మదీయః, అస్మదీయః, అనియు ఖఞ్

ప్రత్యయము రాఁగా—"యౌష్మాకీణః" "అస్మాకీనః" అనియు నగును. వీనికే లోకమున ప్రచుర ప్రయోగము. కాని "అణ్" ప్రత్యయము రాఁగా నైన 'ఆస్మాకః" అనుతద్ధితాంతమునకు విరళ ప్రయోగము. అట్టి నిగూఢమైన యీపదమును మాఘునివంటి పదశాస్త్రవేత్త గాని ప్రయోగింపఁగలఁడా?

2-65 "యజతాం పాండవః స్వర్గ మవత్వింద్రః తపత్వినః వయంహనామ ద్విషతః సర్వః స్వార్థం సమీహతే" అను శ్లోకమున యజతాం, అవతు, తపతు, హనామ అను నాలుగు క్రియాపదములు లోడంతము లగుట మాత్రమే కాదు. యజించుఁగాక, రక్షించుఁగాక—ఇత్యాది విధ్యాద్యర్థమే కాక, ఆయాయి పనుల కుచితకాలము వచ్చినప్పుడు జరుగును అను నర్థ విశేష మునఁ బ్రయుక్తము లైనవి. అంతియ కాని యీపనులన్నియు నేకకాలమున జరుగు నను నర్థము కాదు. ఇదియొక ప్రయోగ చమత్కారము. ఈయర్థ మెట్లు వచ్చుననఁగా 'ప్రైషాతి సర్గప్రాప్త కాలేషు కృత్యాశ్చ' అను సూత్రమున కృత్యప్రత్యయముల కర్థము నిర్ణయించుచుతుది చకారముచే లోడంతరూపమునకుఁ గూడ "ప్రాప్తకాలమున "ననునర్థమందుప్రయోగము సాధు వని సిద్ధించినది. ఆరహస్యమును మాఘుఁడిందు వెల్లడించెను. ఇట్టిదే యీసర్గమందలి 66శ్లోకమునఁ గలదు. 'శస్త్రైః సంపత్ ప్రాప్యతాం' అని కర్మార్థక లోడంతముగాఁ బ్రయుక్తము అచటఁగూడ నుచిత మగు కాలము ప్రాప్తించినపుడే శస్త్రములచే సంపద పొందఁబడుగాక అను నర్థము సిద్ధించుచున్నది.

2-76శ్లోకము రెండవపాదము రెండవ ఖండమున"ఖలూక్త్వాఖలు వాచికమ్"అని కలదు. ఇందు రెండు చిత్రమగు విషయములు "ఉక్త్వాఖలు" అనఁగా "వచింపరానిది" యని యర్థము. ఇందు రెండు 'ఖలు' అనుపదము లున్నవి. మొదటి'ఖలు' అనునది ప్రతిషేధార్థకము. "వాచికంఖలు" అనునప్పటి"ఖలు" కేవలమువాక్యాలంకారము. అనఁగా అర్థరహితమైనది అన్న మాట. ఈరెండర్థములకును "నిషేధవాక్యాలంకార జిజ్ఞాసానునయే ఖలు" అను నమరనిఘంటువు గలదు. "ఉక్త్వా" అనుక్త్వార్థకమునకు వాచ్యం అను నర్థ మె ట్లన్నయెడ "అలం ఖల్వోః ప్రతిషేధయోః ప్రాచాంక్త్వా" అను సూత్రముచే ప్రతిషేధార్థకము లైన"అలంఖలు"అనివానితో యోగ మున్నపుడు ధాతువునకు క్త్వాప్రత్యయము రావలెను. కావున "వాచ్యం" అను కృదంతమునకు మాఱుగా "ఉక్త్వా" అని క్త్వాంతరూపము వచ్చినదే కాని"వాచ్యం" అనియే అర్థము. ఉక్త్వాఖలు=న వాచ్యం నవాచ్యం ఖల్విత్యర్థః అద్యః "ఖలు' ప్రతిషేధార్థః, అన్యః వాక్యాలంకారః "నిషేధ" ఇత్యాది నా ఉభయత్రాపి అమరః, "అలం ఖల్వోః - ఇత్యాది సూత్రేణ క్త్వాప్రత్యయః" అను మల్లినాథసూరి వచనముల ననుసరించియే ముందు వివరింపఁబడినది. ఇంకొక శంక, 'ఖలూక్త్వాఖలు వాచికమ్' అనునది శ్లోకమున నాల్గవపాదము. అట్టి యెడ పాదాదిని ఖలు అనునది ప్రయోగింపఁదగునా? "న పాదాదౌ ఖల్వాదయః" అనికావ్యాలంకార సూత్రవృత్తియందు వామనుఁడు పాదాదిని "ఖలు' మున్నగునవి యుండరాదని నిషేధించినాఁడుగాదా! అని—

దానికి మల్లినాథుఁడు "వామనుని నిషేధము ఉద్వేజ కాభిప్రాయమైనచో దుష్టము కాని నఞర్థ "ఖలు శబ్దముద్వేజకము కాదు. కావున పాదాదిని నఞ్ ప్రయోగమువలె "నాహం జానామి" ఇత్యాదులవలె దూష్యము కాదనెను. అనఁగా కేవల [నిరర్థక] వాక్యాలంకారములగు 'ఖలు' మున్నగునవి పాదాదినుండరాదు. కాని నఞర్థనకారమువలె నిషేధార్థముగల ఖలు శబ్దమువంటి అర్థవంతము లగు నవ్యయములు పాదాదిని బ్రయోగింపవచ్చు" నని సమర్థించెను.

ఇట్టిదే 7-62శ్లోకము రెండవపాదము "ఇవ నితాంతం నతిమద్భిరంస భాగైః" అని యుండ— 'న పాదాదౌ ఖల్వాదయ' ఇతివామనీయ నిషేధేఽపి ఇవ శబ్దస్య పాదాదౌప్రయోగః "కపే రౌద్దండ్యాత్" అని వ్యాఖ్యయందు నిరాకరింపఁబడినది. మఱియు — 16-44 లో "స్మాహ చలయతి భువం మరుతి" అని పాదారంభముననే 'స్మ' శబ్దము తోడి ఉక్తార్థము కలదు. అచట ఆహస్మ = ఉవాచ, "లటఃస్మే' ఇతి భూతార్థే లట్;" యద్యపి"న పాదాదౌఖల్వాదయః ఇతివామనః కథంప్రౌఢ్యాస్మశబ్దస్య పాదాదౌప్రయోగః"అనివ్యాఖ్యయం దాక్షేపింపఁబడెను. కాని (7-22, 16-44) ఈరెండు తావులందలి "ఇవ, స్మ" అను నవ్యయము లర్థవంతములేకాని నిరర్థకములు కావు. అందు ఇవశబ్దము "సవాయదే వైవంసామ్యే" అనుఅమరోక్తిచే సామ్యార్థమున ప్రయుక్తము. స్మ శబ్దము "తు, హి, చ, స్మ, హ, వై, పాదపూరణే" అను నమరోక్తిచే సహజముగా నిరర్థకమే యయ్యును, "ఆహస్మ'అను నీతావున ఆహస్మ(= ఉవాచ) అనునెడ మాత్రము "లటఃస్మే" అను పాణినీయ సూత్రస్థమగు స్మ శబ్దము వర్తమానార్థముగల 'ఆహ' అనుదానిని భూతార్థముగ పరిణమింపఁ జేయుటలో నర్థవంత మగు చున్నది. కావున నీరెండు తావులందు వామనీయ నిషేధము తగుల దనిపించుచున్నది.

'న, అపి' మున్నగు నవ్యయము లర్థవంతము లగుటచే "నాహంజానామి, అపి ప్రసన్నేన మహర్షిణా త్వం" ఇత్యాది ప్రయోగములు పాదాది నుండుటచే దుష్టములు కావట్లె మాఘప్రయుక్తములగు "ఇవ, స్మ" యను నీరెండవ్యయములును పాదాదిపైనను అర్థవంతము లగుటవలన సాధువు లగుచుండ మల్లినాథసూరి యేల యాక్షేపించెనో దురూహముగా నున్నది.

నఞర్థ నకారమువలె నిషేధార్థము గలది కావున ఖలు శబ్దము పాదాదిని ప్రయోగింప వచ్చునని వెనుక సమర్థించియు, అర్థవంతములగు"ఇవ, స్మ" అవ్యయముల పాదాది ప్రయోగములను నిరాకరించుటకు ఖల్వాదు లేదెని గణముండి దానియందివి లేవనియుఁ దెలియకున్నది. 2-74లో "మ్రదీయసీ," 77లో'స్థేయసీ,' 89లో 'ప్రథీయసీ', 100లో 'క్షోదీయసీ' మున్నగు నవి తద్ధితాంతములు. (ఈయసున్ అనునది తద్ధితప్రత్యయము). "మృదు, పృథు' అనుపదములకు ఈయసున్ ప్రత్యయము రాఁగా 'రఋతో హలాదేః' అనుసూత్రముచే ఋకారమునకు రకారాదేశము రాఁగా మ్రదీయసీ' ప్రథీయసీ, అనియైనవి. స్థిర శబ్దమునకు "ఈయసున్" చేరగా— 'ప్రియస్థిర ...' ఇత్యాది సూత్రముచే 'స్థ' అనునది ఆదేశమై స్థ + ఈయస్ = స్థేయస్-[ఉగిత్వాత్ జీప్ వచ్చి] స్థేయసీ అని యైనది. అట్లే క్షుద్ర + ఈయసున్ అనియుండ స్థూల దూర — ఇత్యాది సూత్రముచే యణాదిపదమునకు (ర అనుదానికన్నమాట)లోపము రాఁగా "క్షుద్" అని యుండ పూర్వమునకు గుణము వచ్చి, క్షోద్ + ఈయస్ = క్షోదీయస్ అని రూపసిద్ధి కల్గెను.

3-25లో :- "సాహాయకమ్, యోపధా ద్గురూపోత్తమా ద్వుఞ్" అనుసూత్రముచేసాహాయకమ్ సాధువు అని మల్లినాథసూరి సహాయాద్వా అను వార్తికముచే వుఞ్ ప్రత్యయము రాఁగా 'సాహాయకమ్ పక్షే సాహాయ్యమ్' అని యగును అనికౌముది. "ఈవార్తికము భాష్యమునలేదు." అని శేఖరకారుఁడనెనని బాలమనోరమ.

ఇట్లే కృదంతములును:—78.లో దురుదాహరః. ఈషద్దుస్సులలోనిదుస్ పూర్వమందుండుటచే ఉదాహార్యః అనునర్థమునఖల్ప్రత్యయమురాఁగా—ఉదాహరః అనియైనది(దుర్ + ఉదాహరః 2-75 లో 'విశేషవిద్వాన్' విశేషజ్ఞుఁ డను నర్థమున ప్రౌఢప్రయోగము. "తవవిద్వానపి

ణావకారణం" రఘు. (8-76)."ఆనందం బ్రహ్మణో విద్వాన్నబిభేతి కుతశ్చనేతి" (ఆనంద వల్లి). అంతేకాని పండితుఁడను నర్థము కాదు. 107 లో మందర క్షుబ్ధ క్షుభిత = మంథాద్రి రూప మంథనదండేన క్షుభితః, సాగరః అని వ్యాఖ్య. క్షుబ్ధము = కవ్వము అను నర్థమున "క్షుబ్ధ ధ్వాంత.. మంథమనః" ఇత్యాది సూత్రముచే నిపతిత రూపము. "క్షుబ్ధాన్యష్టా అనిట్కాని నిపాత్యంతే సముదాయేన మంథనాదిషు." అనికౌముది. "మంథాది ష్వేతే రూఢాఃఅవయవార్థాభి నివేశో నకర్తవ్యః" అని బాలమనోరమ. వీని కవయవార్థము లేకుండ కవ్వము మున్నగు నర్థములందు నిపాతములు. 3-51 చిక్రంసా :— (మీఁది కుఱుకుట) క్రమేః సన్నంతాత్ అప్రత్యయాది త్యకారప్రత్యయే టాప్. అని వ్యాఖ్య. "క్రము" పాదవిక్షేపే అను ధాతువుపై ఇచ్ఛార్థమున సన్ ప్రత్యయము. అభ్యాసము. ద్విత్వము. సన్ప్రత్యయ పరకత్వమున అభ్యాసమునకు ఇకారము, క్రమ్ + స-క + క్రిమ్ + స-చ + క్రిమ్ + స-చి + క్రమ్ + స- ఆకారాంత మగుటచే స్త్రీత్వవివక్షయందు టాప్-చిక్రంసా-అని రూపసిద్ధి.

ఈరీతిగా నెన్నియనిచెప్పఁగలము? అడు గడుగున నేదియో శబ్దవైచిత్రితప్పక యుండుఁగల దనిన నతిశయోక్తి కానేరదు. తిజంత వైచిత్రి తుదను సూచింపబడును. ఇతరము అగు విశేషములు కొన్నిచూపెదను.

3-65లో "ప్రజా ఇవాంగా దరవింద నాభేః" అని అరవింద నాభస్య అనుటకు మాఱుగా ప్రయుక్తము. పరిశీలింప నిట బహువ్రీహి సమాసాంత మున నాభి శబ్దమునకు అచ్ప్రత్యయ ప్రాప్తిలేదు. అయినను "పద్మనాభో మధు రిపుః" అని అమరనిఘంటు ప్రభృతులందు అకారాంతముగాఁ గనబడుచున్న దని అ ప్రత్యన్వవపూర్వా త్సామలోమ్నః అని సామలోమ శబ్దములపై విధించినఅప్రత్యయమును(పై సూత్రమును విభజించి అచ్ అను వేఱు సూత్రముగా పఠించి) నాభి శబ్దమునకు సంఘటించి సాధుత్వమును కొందఱమ రవ్యాఖ్యాతలు సాంధించిరి. ఈయోగవిభాగముఅనఁగా సూత్రమునేకదేశమును విభజించుట యసామాన్యము. కావున నదియిట న్యాయము కాదని ముకుటుఁడను నొక అమరవ్యాఖ్యాత ఈ మాఘకావ్య శ్లోకము నెత్తిచూపి 'పద్మనాభి' అనియే యుండ నగు నని నిర్ణయించెను. మాఘుని ప్రయోగ మనిన అంతటి ప్రమాణ మన్న మాట.

5-46లో 'కంఠే గుణః' కంఠవలయము ఆభరణ విశేషము అను నర్థమునఁ బ్రయుక్తము. ఇచట కంఠ శబ్ద సప్తమీ విభక్తి సమాసావస్థయందు లోపము లేకుండుట వైచిత్రి. "అమూర్ధమస్తకా త్స్వాంగా దకామే" అనుసూత్రముచే విభక్తికి లుగభావము.

5-64లో "మేదస్వీ" అని ప్రయుక్తము, మేదస్,మనస్,తేజస్ మున్నగు అస్అనుభాగము తుదినిగల శబ్దములకును మాయా, మేధా, స్రజ్ అను శబ్దములకును మతుబర్థమున "విని" ప్రత్యయము వచ్చునని భావము.

6-7లో అనునాయికా = [భావిని] అనునయించుస్త్రీ యని యర్థము. "కుపిత స్త్రీః అను నేష్యంతీ" అని వ్యాఖ్య. "అను' పూర్వక నీఞ్ ధాతువుమీఁద 'తుమున్ ణ్వులౌ క్రియాయాం క్రియార్థాయాం' ఇతి భవిష్యదర్థే ణ్వుల్ప్రత్యయః అని వ్యాఖ్య. ఇట్టి రహస్యము దెలిసి సరసముగా ప్రయోగింప నేర్చినవాఁడు మాఘకవి. 6-9లో రజితములు = ఆకర్షింపఁబడినవి- "రంజే ర్ణౌ మృగరమణే" అను దానిచే ఉపధా నకార లోపము. తవర్ణకము ఇడాగమము వచ్చి (రంజ్- రజ్ + ఇ + త) రజిత అనియయ్యెను.

6-47 'సరజ సారుణ కేసర చారుభిః' అని సరజన శబ్దము బహువ్రీహిగా విశేషణముగాఁ గనఁబడు చున్నది. దీనిని గూర్చి మల్లినాథసూరి ప్రకరణమున చూడఁదగును.

గ్రంథ మాద్యంతము నిట్టి విచిత్ర ప్రయోగముల కాటప ట్టయి యుండుటచే స్థాలీపులాకముగా కొన్నిమాత్రమే కృత్తద్ధిత సమాసములలో చూపఁగలిగితిని. సంస్కృతకవితకు (తిజంత) క్రియాపద ప్రయోగము నికషాయమాణ మని యందురు. అందీతఁ డెంత దాఁక సిద్ధహస్తు డయ్యెనో యని చూడ నెంచిన నదిమాత్రము తక్కువగా నున్నదా? కావున అందును కొన్నియే ప్రదర్శింప యత్నింతును.

దుఃఖా కరోతి (2-11). దుఃఖ మనుభవింపఁజేయుచున్నది- దుఃఖ శబ్దముతోడి నామధాతువు కృఞ్ధాత్వనుప్రయోగ కాలమున "దుఃఖాత్ప్రాతిలోమ్యే" అనుదానిచే 'డాచ్' ప్రత్యయము రాఁగా అకారము మాత్రము మిగిలి—దుఃఖ + అ + కరోతి = దుఃఖాకరోతి అనియైనది.

"విదాంకుర్వంతు' [2-111] "విదజ్ఞానే" యనుధాతుసంబంధి లోడంత నిపాతరూపము "విదాంకుర్వంత్వి త్యన్యతరస్యామ్" అని కౌముది.

2-115 వైరాయితారః- ఇది ఋకారాంత ప్రథమా బహువచనాంత మగు (సుబంత) రూపము వలె నున్నది. కాని శబ్దవైర... కరణే ఏభ్యః కర్మభ్యః కరోత్యర్థే క్యఙ్ స్యాత్. తతః కర్తరి లుట్ అనెడి వ్యాఖ్యవలన — ద్వేషింపఁగలరు అను భవిష్య దర్థమునఁ బ్రయుక్తమైన క్యఙంత నామధాతువు వలని రూపము.

3-59. అధ్యూషుషః—'అధి' పూర్వకమగు 'వస'ధాతువుపై క్వసుప్రత్యయము చేరగానైన షష్ఠీ విభక్త్యంతమగు సుబంతరూపము. 'భాషాయాం సదవసశ్రువః' అను సూత్రముచే "వస" ధాతువునకు భూతసామాన్యమునందు వికల్పముగా లిట్టును, దానికి క్వసు ప్రత్యయమును రాఁగా – వస్ + క్వస్ అనియుండును. ఈ క్వసుప్రత్యయము లిట్టునకాదేశముకావున, అభ్యాసహలాదిశేషములువచ్చి వస్ + వస్ = క్వసుః- వ + వస్ + క్వసు అనియుండ— క్వసు ప్రత్యయము కిత్తుకావున 'వచి స్వపి యజాదీనాంకితి' అను సూత్రముచే వసధాతువునకు సంప్రసారణ పూర్వరూపములు రాఁగా- ఉ + ఉస్ = ఊస్ అనియగును. తరువాత —"శాసి వసి ఘసీనాం చ' అనుదానిచే షత్వము రాఁగా ఊష్ + వస్ అని యుండును. "వసోస్సంప్రసారణమ్" అను సూత్రముచే క్వసుప్రత్యయ సంబంధి వకారమునకుఁ గూడ సంప్రసారణము వచ్చి, ఊష్ + ఉస్ = ఊషుస్ అని యగును—తుదిసకారమునకు షత్వము- (ఊషుష్) షష్ఠీ ప్రత్యయమగు "ఙస్" పరముకాఁగా — ఊషుష్ + అస్ "ఊషుషః —అధి + ఊషుషః = అధ్యూషుషః- అను రూపము సిద్ధించును, ఇంత ప్రక్రియావిశేషము గలదు. కావుననే కౌముదీ కారుఁడు, "అధ్యూషుషోయామభవజ్జనస్య" ఇతిమాఘః అనియీశ్లోకభాగమునే యుదాహరించెను. మఱియు నిందొక కారకవైచిత్రి కలదు. 'ఊషుషః' అనుపదము వస ధాతుజన్యమే కాన్, యస్యాం = ఏద్వారకయందు, అధ్యూషుషః = వసించుచున్న, జనస్య = జనులకుఅనునర్థమున -యస్యాం అగు సప్తమికి మాఱుగా'ఉపాన్వధ్యాఙ్వసః' అనుసూత్రముచే ఉప, అను, అవ, అధి,ఆఙ్

అను నుపసర్గములు పూర్వమునఁ గల వసధాతువుయొక్క యాధారము కర్మకారకముగా మాఱును. కాన ఇచట వసధాతువునకు 'అధి' పూర్వమున నుండుటచే వసించుట కాధారమైన ద్వారక కర్మత్వము నొందుటచే ద్వారక యనెడి యర్థము చెప్పు యచ్ఛబ్దమునకు సప్తమి రాక "కర్మణి ద్వితీయా" అను సూత్రముచే "యాం" అని ద్వితీయా విభక్తి వచ్చినది. ఇట్టిదే ఆఙ్ పూర్వకవసధాతువు — "శామావసద్దశరథః" అని చంపూరామాయణమునఁ గలదు.

9-11 లో. "న్యమిమీలయత్" అని కలదు. నిపూర్వకమగు మీలధాతువు యొక్క ణిజంత రూపము. అ + మీల + మీల + (ఇ + అ =) య + త్ —అని యుండ "ణౌచఙ్యుపధాయాహ్రస్వః" అను సూత్రముచే "అ + మీ + మిల + యత్" అని ఉపధాహ్రస్వము నిత్యముగా ప్రాప్తింపఁగా "భ్రాజభాస, భాషదీప జీవమీల, పీడామన్యతరస్యాం" అను సూత్రముచే ఉపధాహ్రస్వము వికల్పముగా వచ్చుటచే న్యమీమిలయత్ న్యమిమీలయత్ అని రెండు రూపములు సిద్ధించును. అందు హ్రస్వపక్షమున లఘుపరకమగును. కాన సన్వద్భావము కలిగి అభ్యాసదీర్ఘము రాఁగా — "అమీమిలయత్" అగును. ఉత్తరఖండమున హ్రస్వము, పూర్వఖండమున దీర్ఘము. హ్రస్వము రానిపక్షమున లఘుపరకత్వమును, సన్వద్భావమును లేకపోవుటచేత అభ్యాసదీర్ఘము వచ్చి అమిమీలయత్ అగును. ఉత్తరఖండమున దీర్ఘమును, పూర్వఖండమున హ్రస్వమును వచ్చినవి.

9-2లో అమిమీత, 9-10 లో నిరకాసయత్ 9-25 నమస్కయత, 9-34 ఉదశిశ్వయత్, (= ఉచ్ఛ్వాసయతిస్మ) యనియర్థము. 10-52 అధాసీత్, 10-53 పర్యకూజి (భావేలుఙిరూపమ్) 10 - 62 శిశింజే—(భావేలిట్) 11-11 రిరంసయిషతి (రసయితుంఇచ్ఛతి = ఆస్వాదింపఁగోరుచున్నాఁడు), 11-39 జగద-"గదవ్యక్తాయాంవాచి" అను ధాతువుపై లిట్టునందు -ఉత్తమపురుషైకవచనమున "ణలుత్తమోవా" అను సూత్రముచే వికల్పముగా ణిత్వము లేకపోవుటచే వృద్ధిరాక 'జగద' యను రూపము గూడ బొందును. (జగాద, జగద).

'బహు జగద పురస్తాత్తస్యమత్తాకిలాహం' అను నీమాఘశ్లోక పాదమునే కౌముదీకారుఁ డుదాహరించెను. ఇట్లే 'చకార' యనుకృఞ్ధాతు లిడంతోత్తమ పురుషైకవచనరూపము - వికల్పముగా 'జగద' వలెనే వృద్ధిరాని పక్షపు రూపము 'చకర అని. "చకర చకిల చాటు ప్రౌఢయోషిద్వ దస్య" అనియు నిందే ప్రయుక్తము. 'హినస్తి' (11-56), భినత్తి (11-58), అన్వయాసిషుః (12-3) "ఆరోహయతే" (12-5) ఆఙ్ పూర్వకమగు రుహ ధాతువు లడంత రూపము "రుహ బీజజన్మని ప్రాదుర్భావేచ" అనిపరస్మైపదముగాపఠిత మగునీధాతువునకాత్మనేపదత్వము కలుగుటలో క్రియాఫలము కర్తృగామి యెట్లయ్యెనో మల్లినాథసూరి సర్వంకషయందును, ఘంటాపథమందును విపులముగాచర్చించి నాఁడు. సిద్ధాంత కౌముదియందునుఇట్టిప్రయోగము స్వీకరింపఁబడి "ణే రణౌయత్కర్మ...." ఇత్యాది సూత్రవివరణమునను వ్యాఖ్యలందును "ఆరోహయతే హస్తీ" అని "కరేణు రారోహ యతే నిషా దినం" అను నీశ్లోకపాదమునకు సరిపడునది గ్రహించి విపులముగా చర్చింపఁబడినది. 'చచాయిరే' (12-51) = దదృశుః [చూచిరి] అనివ్యాఖ్య. 'చాయృ' ధాతువునకు పూజానిశామనములు అర్థములుగాఁ జెప్పబడెను.

నిశామనము అన దర్శన మనుటకు "నిరీక్షణ నిశామనే" ఇతి దర్శన పర్యాయేషు భట్టమల్లిః అనియు వ్యాఖ్య. "శ్మశ్రూయమాణః" (12-54). శ్మశ్రు శబ్దముకంటె — "కర్తుః క్యజ్ సలోపశ్చ" ఉపమానా త్కర్తుః సుబంతా దాచారే క్యజ్ వా స్యాత్ సాంతస్య తు కర్తృవాచకస్య లోపో వా స్యాత్. [కజో, జిత్వా దాత్మనేప దమ్] అనుమాత్రము చేత "శ్మశ్రు + య + మ్ + అన—" అని యుండ— "అకృ త్సార్వధాతుకయోః" అను సూత్రము చే— దీర్ఘము వచ్చి 'శ్మశ్రూయమాణము" అని రూపసిద్ధి.

ఈరీతిగా నసాధారణ తిఙంత (క్రియాపద) రూపములను ప్రయోగించుటలో మాఘుని నేర్పు నిరుపమముగదా। 17-31 "బబృంహిరే గజపతయో మహానకాః, ప్రదధ్వను ర్జయతురగా జిహేషిరే" అను శ్లోకమున "బబృంహుః" అని పరస్మైపదము నాత్మనేపదముగా "బబృంహిరే" అని ప్రయోగించుటచింత్యము. అని-అతఏవభట్టమల్లః "హ్రేషతే హేషతే ఽశ్వానాం, హస్తినాం బృంహతీతిచ" ఇతి అని మల్లినాథసూరి వ్యాఖ్యయందాక్షేపించినాఁడు. పాణినీయ ధాతుపాఠమున "బృహి" ధాతువు పరస్మైపదముగానే యున్నది. మహా వైయాకరణుఁడగు మాఘుఁడు తెలియకయేయిట్లుప్రయోగించెనాఃయనిపందేహము. మల్లినాథసూరి సర్వజ్ఞుఁడుగదా। అమరకోశము నాట్యవర్గమున నధికపాఠముగా కొన్నిప్రతులలో "పుష్పసాధారణేకాలేపికః కూజతిపంచమం హ్రైషతం హేషతే వాజీ నిషాదం బృంహతేగజః" అనునెడ "బృంహతే" అనిఆత్మనేపదముగా నున్న సంగతి యెఱుఁగని వాఁడా? ఈ ప్రయోగమును చింత్యమే యగునా? స్థూలదృష్టితో సూరి యట్లనినను, ఎచటనేని ఆత్మనేపద మనుట కాధారము లేకపోవదేమో అనిపించుచున్నది.

మఱియు (17-21) లో ఇట్లే వ్యత్యస్తముగా "అదంశయన్" అని కనఁబడఁగా దంశి ధాతువు ఆత్మనేపదము. అది పరస్మైపదముగానిట ప్రయుక్తమైనది. అని సంవర్మయతి వం నహ్యత్యాత్మనేపక్షీత్యమీ సందంశతే దంశయతే సంనాహే పదపంచకమ్ అను భట్టమల్ల సూక్తిని జూపి—"కేచిత్తు చురాది షూభయపదిషు పఠంతి" అని సమాహిత మొనర్చిన మల్లినాథ సూరి ధాతుపాఠము అసంపూర్ణము కావుననేదో యొకగణమున "బృహి" ధాతువు కూడ నుభయపదిగా పఠితమై యుండుననని దీనికిని సాధుత్వమేల చెప్పలేదో దురూహముగా నున్నది.

మాఘుఁడు శబ్దసంస్కారమునెడ మాత్రమేకాదు. అర్థానుగుణ శబ్దసృష్టియందును మిగుల స్వతంత్రుఁ డనిపించును. మగఁడు, భర్త— అనునర్థమున 10-42 లో వివోఢ 10-68 లో "అభిరుచితుఁడు" 8-68 లో "అభిమతుఁడు" 7-17 లో 'అనుపముఁడు' 9-73 లో 'పరిణాయకుఁడు' (పరిణేత) 10-45 లో 'ఉపయంత' 10-59 లో 'ఇష్టతముఁడు' 11-65 లో 'పాణిగ్రాహకుఁడు' 11-57 లో 'రతిబంధువు' 10-28 లో 'చిత్తనాథుఁడు' అనియు— అగ్ని యను నర్థమున ప్రసిద్ధమగు సప్తార్చిశ్శబ్దమే కాక, 20-53 లో 'సప్తరుచి' 20-59 లో 'అయుగ్మార్చి' అనియు మన్మథుఁడు అనునర్థమున 'మనసిశయుఁడు' అనియు, స్తనము అను నర్థమున 8-59 లో 'ఉరసిరుహము' అనియు 10-56 లో ఉరసిజము అనియు తలవెంట్రుకలు అనునర్థమున 8-60 లో "శిరసిజములు" 7-62 లో 'శిరోజాతములు' అనియు— 'తుమ్మెద' అనునర్థమున 6-7 లో 'మధుకృత్తు' అనియు— భవిష్యత్తునందు ఓదార్వఁగల స్త్రీ యను నర్థమున 6-7 లో అనునాయికా అనియు, స్త్రీ అనునర్థమున 10-42 లో 'నతభ్రువు' అనియు, ఎడఁబాయుచున్న స్త్రీ అనునర్థమున 6-62 లో 'వియువతి' అనియు- చక్రవాకము అనునర్థమున 9-15 లో

'హరిహేతిహూతి' యనియు- గుఱ్ఱము అనునర్థమున 12-14 లో 'ముద్గభుక్కు' అనియు, నక్క అనునర్థమున 18-75 లో 'దీప్తజిహ్వ' అనియు, సారథికి 12-18 లో 'ప్రజేత' యనియు, కృష్ణపర్యాయములుగా 13-13 లో వసుదేవజన్మ 13-37 లో పిప్రియరథాంగుఁడు 7-28 లో రథచరణధరుఁడు అనియు- 'ఇల్లు' నకు- 13-62 లో "అయనము" అనియు- సరస్సుకు 8-20 లో అంభోధి యనియు, ఉపదంశమునకు 10-10 లో 'విదంశము' అనియు-చంద్రకాంత ప్రతిమకు 9-35 లో 'ఇందు మణిదారువధువు' అనియు, అవయవార్థమును బట్టి, శాస్త్ర సమ్మతముగా కవి సృష్టించిన ట్లగపడును. ఇట్టి యపూర్వ పదముల కేవోనిఘంటువులో కవి ప్రయోగములో ఆధారములుగా నుండక మానవు.

అంతేకాని ఆలంకారికులు చెప్పిన అప్రయుక్త నేయార్థ దోషములలో నొకటి కావచ్చునని యల్పజ్ఞులమగు నస్మదాదుల బుద్ధికిఁ దోఁచినను ప్రకటించుట సాహసమే యగును. సంస్కృత సారస్వత మనంతము గదా! ఇట్టివి దుష్టములే యగునేని మల్లినాథ సూరి యెత్తి చూపక విడుచునా ?

మాఘుని యర్థగాంభీర్యాది విషయమున దృష్టి మరలింతము. "ఉపమా కాళిదాసస్య భారవే రర్థగౌరవమ్, దండినః పదలాలిత్యం మాఘే సంతి త్రియో గుణాః" అను చాటూక్తిచే ఉపమాలంకారాధిక్యము, అర్థగౌరవము, పదలాలిత్యము కలవని సుప్రసిద్ధము. కావుననే వసుచరిత్రమున "నిఖిల గుణంబులు నేర్చె నెవ్వఁడు" అని కవితాకన్య జనకులలో మాఘుని రామరాజభూషణుఁడు భూషించినాఁడు పాదపూరణార్థ మంగీకృతములైన "తు, హి, చ, స్మ, హ, వై" యను నవ్యయములు కూడ నిందు అర్థవంతములే కాని నిరర్థకములుగా లేవనినట్లే సూచింపఁబడి యున్నవి.

ఓజః ప్రసాద మాధుర్యాది గుణపూర్ణమై, ధ్వన్యలంకార, రసభావాములతో నిబిడమైన మాఘ మహాకవి కవితను సర్వజ్ఞుఁడగు మల్లినాథసూరి యంతవాఁడు జోహారులు చేయ నితరులు విమర్శింపఁ గలరా? సకల లక్షణ సంపన్న మనినఁ జాలును. ఈ విషయమున రసజ్ఞులగు సహృదయులే ప్రమాణము.

అలంకార విషయమున కాళిదాసున కుపమాప్రీతివలె మహాకవి మాఘున కర్థాంతరన్యాస ప్రీతి యెక్కువ యన్న ట్లగపడును. కాని యాతని కవిత్వమున నన్నియలంకారములను గనఁబడును. ప్రథమ సర్గమున 19 విధములగు నలంకారములు గలవు. అందు ఉపమలు 9. అతిశయోక్తులు 7. అర్థాంతరన్యాసములు 6. తరువాత ఉత్ప్రేక్ష, కావ్యలింగము లెక్కలోనికి వచ్చును శ్లేష, వ్యతిరేకాపహ్నవ, రూపక, విషమ, సమాసోక్తి, నిదర్శనాధిక, విభావనా, విరోధాభావ, విరోధ, పరివృత్తి, సముచ్చయాదులు క్రమముగా విరళములనవచ్చును. లోకజ్ఞతలో సాటిలేనివాఁడు మాఘుఁడని యర్థాంతరన్యాసాధిక్యము వెల్లడించును. అర్థాంతరన్యాసాధికత వేఁతే చెప్పఁబడును.

ఇందలి రసవిశేషములు ఆంధ్రీకరణ ప్రకరణమున స్పృశింపఁబడును. ఆంధ్రీకరణమున మాఘుని హృదయమును విప్పి చెప్పె యీ యాంధ్రీకర్తకే కాక యావత్ప్రపంచమునకును శాశ్వత మహోపకర్త యగు మల్లినాథ సూరిని స్మరించుటయు ముఖ్యమే కదా!

మ ల్లి నా థ సూ రి

మహాకవి కాళిదాసు రచించిన రఘువంశ కుమారసంభవ మేఘసందేశము లనెడి

కావ్యత్రయమునకు "సంజీవని" యను వ్యాఖ్యానమును, భారవికృత మగు కిరాతార్జునీయమునకు 'ఘంటాపథము' అను వ్యాఖ్యానమును మాఘకవి కృతమగు శిశుపాలవధమునకు "సర్వంకష" యను వ్యాఖ్యానమును 'శ్రీహర్ష' కృతమగు నైషధీయచరితమునకు "జీవాతు" వను వ్యాఖ్యానమును క్రమవృద్ధి గలుగ రచియించి, పాఠక్రమమును సోపానపంక్తి వలెఁ దీర్చి దిద్దిన మహామనీషి మల్లినాథ మహామహోపాధ్యాయుఁడు. సంస్కృతభాష నభ్యసించెడి విద్యార్థులకు పఠనపాఠనములం దాక్రమమే నాఁటినుండి చిరకాలముగా నిలిచిపోయినది. అంతియ కాని కవులను బట్టి కాని కావ్యములను బట్టి కాని యాక్రమము రాలేదు.

మల్లినాథ సూరి వేద వేదాంగములే కాదు. శాస్త్రములే కాదు, కళలే కాదు, విద్యలే కాదు, సర్వమును నేర్చిన మహావిద్వాంసుఁడు అని యాయన వ్యాఖ్యలవలన విశదమగును. ముందుగా తన యర్హతను దెలుపుటకై వ్యాఖ్యానముఖమున—

"వాణీం కాణభుజీ మజీగణ, దవాశాసీ చ్చ వైయాసకీ
మంత స్తంత్ర మరంస్త; పన్నగగవీ గుంఫేషు చాజాగరీత్
వాచా మాచకల ద్రహస్య మఖిలం య శ్చాక్షపాదస్ఫురాం
లోకే భూ ద్యదుపజ్ఞమేవ విదుషాం సౌజన్యజన్యం యశః."

అనెను. కాణాద గౌతమ తర్కశాస్త్రములను, వేదాంతశాస్త్ర వజ్రకవచము లగు వ్యాసకృత బ్రహ్మసూత్రములను, పాతంజలాంతమగు పాణినీయమును క్షుణ్ణముగాఁ జదివి శిష్యసంఘములకు బోధించి సార్థక మహామహోపాధ్యాయ బిరుదాంకితుఁ డైన సూరి మల్లినాథుఁ డని స్పష్టమగుచున్నది—

కాళిదాసత్రయ వ్యాఖ్యారంభములందు—

"మల్లినాథకవి స్సోఽయం మందాత్మానుజిఘృక్షయా
వ్యాచష్టే కాళిదాసస్య కావ్యత్రయ మనామయమ్."

మందబుద్ధుల ననుగ్రహింపఁ గోరి సర్వశాస్త్రజ్ఞుఁ డైన మల్లినాథసూరి కాళిదాసకృత కావ్యత్రయము నిరాకుల మగునట్లు వ్యాఖ్యానించుచున్నాఁడు. అనెను. ఆకావ్యముల కేమి యాకులత గలిగె నందురేమో యని—

"భారతీ కాళిదాసస్య కువ్యాఖ్యా విషమూర్ఛితా
ఏషా సంజీవినీ వ్యాఖ్యా తా మద్యోజ్జీవయిష్యతి"

కాళిదాసునివాణి ఇంతకు మున్ను పెక్కురు చేసిన దుర్వ్యాఖ్య లనెడి విషముచే మూర్ఛితయై పడియున్నది యని చెప్పి- నా యీసంజీవిని యనెడి వ్యాఖ్య యావాణిని నుజ్జీవింపఁజేయును" అని అన్నట్లే చేసి చూపినాఁడు. ఇట్లు చెప్పుట యహంకార మనుకొందు రేమో యని—

"కాళిదాసగిరాం సారం కాళిదాసః సరస్వతీ,
చతుర్ముఖోఽథవా సాక్షా ద్వేత్తి నాన్యే తు మాదృశః"

కాళిదాసుని వాక్కులలోని సారమును కాళిదాసు, సరస్వతి, బ్రహ్మ యను మువ్వురే సాక్షాత్తుగా తెలిసినవా రనిన మావంటి యితరులు తెలియని వారే యని వేఱ చెప్ప వలయునా? అని సవినయముగా కాళిదాసుని మహత్త్వ ముగ్గడించి యాతని కావ్యముల కుజ్జీవకమగు వ్యాఖ్యలను రచించెను.

పిదప బృహత్త్రయి యనఁబడు కిరాతార్జునీయ, శిశుపాలవధ, నైషధములకు వరుసగా ఘంటాపథము, సర్వంకష, జీవాతువు అను వ్యాఖ్యలను రచించి కృతార్థుఁ డైనాఁడు.

అందు నారికేళపాకమున వెలసిన భారవికృత కిరాతార్జునీయమును వ్యాఖ్యానింపఁ బూని

"నారికేళఫల సంమితం వచో, భారవే స్సపది త ద్విభజ్యతే
స్వాదయంతు రసగర్భనిర్భరం, సార మస్య రసికా యథేప్సితం" --అనెను.

భారవి పలుకులు నారికేళఫల సమానములు. కావున వానిని నేను పగులఁ గొట్టుచున్నాను. రసములతో నిండియున్న యావాక్కులలోని సారమును రసికు లాస్వాదింతురుగాక అని భారవి గొప్పదనమును జెప్పె.

నానానిబంధ విషమైక పదై ర్నితాంతం, సాశంక చంక్రమణ ఖిన్నధియాం మశంకం
కర్తుం ప్రవేశ మిహ భారవి కావ్యబంధే ఘంటా పథం కమపి నూతన మాతనిష్యే॥

అనేకములగు వ్యాఖ్యలయందలి యెగుడు దిగుడు పదముల సంచారమువలన మిగుల ఖేద మంది'యున్న బుద్ధులు గలవారికి భారవి కవితయందు నిస్సంశయముగా బుద్ధిప్రసారము కలుగునట్లు రాచబాట యనఁ దగిన ఘంటాపథమును క్రొత్తగా రచించుచున్నాను। అని తన ప్రతిజ్ఞాప్రకారము సర్వమును అనఁగా మూలమందలి చిన్న పెద్ద పదములలో నేయొకటియు విడువక, మూలములో లేని యెట్టి పదమును స్వీకరింపక శాఖాచంక్రమముగా నిరపేక్షము లగు విషయములను దడవక యన్వయ ముఖమున వ్యాఖ్యానించెను.

ప్రకృష్ట మగు సర్వంకషను గూర్చి తరువాతఁ దెలిపెదను. ఆఱవది యగు శ్రీహర్షుని నైషధమునకు వ్యాఖ్య చేయఁబూను నాఁటికి యామహనీయుఁడు మిగుల వృద్ధయినాఁడనియు, వ్రాలిపోయిన కనుబొమ్మలను దారములచే మీఁదికి నెగఁ గట్టికొని, తాటాకుల ప్రతులను తడవి తడవి చదువుకొనుచు శిష్యులచేఁ జదివించుకొనుచు వ్యాఖ్యానించి వాఁడనియు పండితలోకమున నొకవదంతి గలదు.

అది నిజ మగునో కాదో కాని సర్వంకష యంత జీవాతువు విపులీకరింపఁ బడలేదు కాని యాయన వేసిన సోపానమార్గముల వరుసగా నెక్కి వచ్చినవానికి నాజీవాతు సాహాయ్యమాత్రమున నైషధము సుసాధము కాకపోవ దని యామహనీయుని తలంపై యుండు నని కొందఱతలంపు.

తక్కినకావ్యములకు మల్లినాథునినాఁటి కెట్టి దుర్గతి పట్టినదో నైషధమునకును నట్టి దుర్గతియే పట్టియున్న దని సమంజస మగువ్యాఖ్య యిప్పుడు తాను రచించి శ్రీహర్షవాణిని బ్రకాశింపఁజేసెద, ననినట్లు.

"శ్రీమల్లినాథ విదుషా విదుషాం మతేన, తే నైవ నైషధ కథామృత కావ్యబంధః,
వ్యాఖ్యాస్యతే ఽద్య రస భావ గుణార్థ దోష సద్వ్య న్యలంకృతి రహస్యవిదాం ముదేఽస్తు"

"క్షుద్రవ్యాఖ్యా విషార్తానాం శ్రీహర్ష కవిరాడ్గిరామ్.
ఉజ్జీవనాయ జీవాతు ర్టీయా దేష మయా కృతః"

అనఁగా రస భావ గు ణార్థ దోష ధ్వ న్యలంకారముల రహస్యముల నెఱిఁగిన వారి సంతసమునకై నైషధకథారూప మగు నమృతకావ్యము మల్లినాథపండితుఁ డిపుడు వ్యాఖ్యానించు చున్నవాఁడు.

ఇంతకు మున్ను నీచములైన వ్యాఖ్య లనెడి విషముచే పీడితమగుచున్న శ్రీహర్ష కవిరాజరాజు వాక్కులను మరల సుజ్జీవింపఁజేయుటకై జీవాతు వనెడి యీవ్యాఖ్య చేయుచున్నాను. అని 'జీవాతుర్జీవనౌషధమ్।' అను జీవాతుశబ్ద మర్థవంత మొనర్చెను.

పాఠప్రవచనముల మిగుల వ్యాప్తి గల మీఁది యాఱుకావ్యములకు నద్దములవంటి వ్యాఖ్యలు రచించి సంస్కృత సారస్వతామృత పిపాసువులకు శాశ్వత మహోపకార మొనర్చిన మల్లినాథసూరి కేవలము భారతీయులకే కాక ఖండఖండాంతరస్థులగు ప్రాజ్ఞలోకమునకును బ్రణమ్యుఁ డైనవాఁడు. అట్టివాఁడు అంతవాఁడు మనఆంధ్రుఁ డగుట మన భాగ్యము గాదా?

“మాఘకావ్యమున కెనిమిది టీకలు గలవు. అందు మల్లినాథకృత సర్వంకష కాశ్మీరమునఁ దక్క యావద్భారతమున ప్రచారము గలది. తక్కిన టీకలవలెఁ గాక సర్వాంగ పరిపూర్ణ మయినది.” అని శిశుపాల వధకా వ్యోపోద్ఘాతమునఁ గలదు. సంజీవినీ ఘంటాపథ వ్యాఖ్యలందు వలెనే గణేశ, శారదా ప్రార్థనానంతరము, తనపాండిత్యమును దెలుపు శ్లోకమును, అన్యూనాతిరిక్తముగా మూలానుసార మన్వయక్రమమున వ్యాఖ్యానింతు నను ప్రతిజ్ఞావాక్యమును చెప్పి మాఘకావ్యప్రశస్తి ధ్వనించునట్లు:-

“యే శబ్దార్థ పరీక్షణ ప్రణయినో యే వా గుణాలంక్రియా
శిక్షాకౌతుకినో విహర్తుమనసో యే చ ధ్వనే రధ్వని
క్షుభ్య ద్భావతరంగితే రససుధాపూరే మిమంక్షంతి యే
తేషా మేవ కృతే కరోమి వివృతిం మాఘస్య సర్వంకషామ్” అనెను.

శబ్దార్థముల పరిపూర్ణ వివరణమును, ఓజః ప్రసాద మాధు ర్యాది గుణముల విశేషమును, అలంకార వైశిష్ట్యమును కావ్యమునకు ప్రాణభూత మగు ధ్వనివైవిధ్యమును, భావతరంగములతో నిబిడ మైన రసమను నమృతప్రవాహ స్వరూపమును సర్వంకషముగా నిందుఁ దెలుపఁబడు నని ప్రతిజ్ఞ చేసి యట్లే సాంతముగ వ్యాఖ్యానించెను.

మఱియు మాఘుని ధన్యతను తనధన్యతను గూర్చి యిట్లనెను:
“నే తాస్మిన్ యదునందనః స భగవాన్ వీరః ప్రధానో రసః
శృంగారాదిభి రంగవాన్ విజయతే పూర్ణా పున ర్వర్ణనా
ఇంద్రప్రస్థగమా ద్యుపాయ విషయ శ్చైద్యావసాదః ఫలం
ధన్యో మాఘకవి ర్వయం సుకృతిన స్తత్సూక్తి సంసేవనాత్”

ఈకావ్యమందు నాయకుఁడు కృష్ణభగవానుఁడు. శృంగారా ద్యంగరసములతోఁడి వీరరసము ప్రధానరసము. ఇందలి ప్రతివర్ణనమును పరిపూర్ణము. ప్రధానవిషయము ఇంద్రప్రస్థ ప్రయాణాదికము. ఫలము శిశుపాలుని వధించుట. ఈవిధముగాఁ జతుర్విధ పురుషార్థ సాధక మయ్యు, బహిరంగముగా సామాన్య కావ్యమువలె రచింప నేర్చిన మాఘకవి ధన్యుఁడు. అతనిసూక్తులను సేవించు భాగ్యము కలుగుటచేత మేము ధన్యులము [“వయంతు, కృతినః” అను పాఠమున కృతికుశలఇత్యపి అనుటవలన మాఘుఁడు ధన్యుఁడు మేము నేర్పరులము అని యసంగతార్థ మగుటచే — “వయం సుకృతినః” అని పాఠమైయుండనోపు నని ఆపాఠము స్వీకరింపఁబడినది. ‘‘సుకృతీ పుణ్యవాన్ ధన్యః’’ అని— అమరకోశము.]

ఈసర్వంకష ఆయన వ్యాఖ్యానరూప తపస్సునకు ఫలశ్రుతి. వ్యాఖ్యానించునపుడు

గ్రంథకారుని పక్షమునే సమర్థింప విశ్వయత్నము చేయును. కాని యేయుపాయమునకును లోఁగని ప్రమాద మేరవంత కనఁబడినను మల్లినాథసూరి బహిర్గత మొనర్ప వెనుదీయని దోషజ్ఞుఁడు కాని దోషైకదృక్కు మాత్రము కాఁడు.

"వసన్ దదర్శ'' పురీమవస్కందా" "ఖ లూ క్త్వా ఖలు వాచకమ్." మున్నగు స్థలములందు గ్రంథకర్తను సంపూర్ణముగా సమర్థించినాఁడు. ఇంకను ''సరజసమ్" అనుపదసమర్థనమును అట్టిదే. 'స' పూర్వరజః శబ్దముతోడి సమాసము టజంతముగా నిపాతము. అవ్యయీభావమే కాని బహువ్రీహికా సేర దని "న సరజస మి త్యనవ్యయీభావే'' అని వామనుఁడు కంఠతః నిషేధించి చెప్పినను, అచతు రేత్యాది సూత్రమున అవ్యయీభావమే యగు నని సిద్ధాంతకౌముదియం దున్నను "సరజ సారుణ కేసర చారుభిః'' (6-47.) అను చెడను, ''సరజసమకరంద నిర్భరాసు" (7-42) అను తావునను బహువ్రీహ్యర్థమునఁ గనరాఁగా ''ఇది సాకల్యార్థమున అవ్యయీభావసమాసము. అచతు రేత్యాది సూత్రముచే నిపతింపఁబడినది. ఆకారణమున సరజస్క మని బహువ్రీహ్యర్థము లక్ష్యము. ఈయర్థమున మహాకవి ప్రయోగ బాహుళ్యము కలదు. కాన ముఖ్యార్థముగానైనను స్వీకరింపవచ్చును. అవ్యయీభావము మహాకవిప్రయోగములందు ప్రాయికముగా గనఁబడుచున్నది. అనుపక్ష మాశ్రయించి క్వాచిత్కమగు బహువ్రీహ్యర్థమును సాధువే యగుచున్నది. అని సమర్థించెను.

సహ రజసా సరజసం, అచతురేత్యాదినా సాకల్యార్థే అవ్యయీభావే సమాసాంతో నిపాతితః,బహువ్రీహ్యర్థే లక్షణయాతు సరజస్క ఇత్యర్థః అతఏవ 'నసరజస మి త్యనవ్యయీభావే.' ఇతి వామనః అథవా మహాకవిప్రయోగ ప్రాచుర్యదర్శనా దవ్యయీభావదర్శనం ప్రాయిక మితి పక్షాశ్రయణాత్ బహువ్రీహ్యర్థోపి సాధురేవ। అనివ్యాఖ్య.

ఈరీతిగా ఇచట సమర్థించియు-

"కస్తూరికామృగ విమర్ద సుగంధి రేతి.........వాయుః'' 4-61.

కస్తూరికా మృగాణాం విమర్దేన సంఘర్షణేన సుగంధిః శోభన గంధః (వాయుః) యద్యపి గంధస్యేత్వే తదేకాంతగ్రహణం కర్తవ్య మిత్యుక్తం, తథాపి నిరంకుశాః కవయః, ఇ త్యపర్యనుయోగః, అని వ్యాఖ్యానించెను. అనఁగా గంధస్యేదుత్పూతి సు సుర భిభ్యఃఅను సూత్రముచే సుశబ్దమునకు పరమం దున్న గంధశబ్దము నకు ఇత్వముచేయ 'సుగంధి' యగును. కాని అగంధము ఏకాంతము-నైసర్గికమయిననే ఇత్వము చేయవలె ననువార్తికముచే ఈసుగంధము ఏకదేశమందువలెనే అపిభక్తమై వాయువునందు కనఁబకుట లేదు. అయినను కవి యిట్లునిరంకుశముగా ప్రయోగించెనని మల్లినాథుఁ డీప్రయోగమును నిరసించెను.

ఇచటనే కాదు. రఘువంశము 4 సర్గము 45 శ్లోక మందలి ''గజదాన సుగంధినా" అనుదాని వ్యాఖ్యయందు గజానాం, దానేన మదేన, సుగంధినా సురభిగంధినా,—గంధస్యే త్యాదినా ఇకారాదేశః సమాసాంతః- యద్యపి గంధస్యేత్వే త దేకాంతగ్రహణం కర్తవ్యం ఇతినైసర్గిక గంధవివక్షాయా మేవ ఇకారాదేశః, తథాపి నిరంకుశాః కవయః, తథా చ మాఘకావ్యే "వపు రయుకృద గుచ్ఛసుగంధయః స్పతతగా స్తతగా నగిరోశిభిః" "ఇతి. నైషధేచ, అపాం హిత్వప్తాయ నవారిధారా స్వాదు స్సుగంధిః స్వదతే తుషారా ఇతి"నకర్మధార యాన్మత్వర్థీయ ఇతి నిషేధాత్ ఇని ప్రత్యయాంతోపి జఘన్య ఏవ"అని అప్రయోగమునేకాదు

మాఘమందలి మఱొక ప్రయోగమును నైషధప్రయోగమును గూడ నిరసించెను.

6-20 లో నిభృతాక్షరం— లక్షణయా స్థిరనాదం యథాత థేత్యర్థః అథవా సర్వః శబ్దో వర్ణాత్మక ఏవ.వ్యంజక విశేషాభావా దస్ఫుట ఇతి మత మాశ్రిత్య సర్వపఠీనాః కవయ ఇతి'

అనఁగా:- నిభృత = స్థిరమైన, అక్షరం = లక్షణచే ధ్వని గలది యని యర్థము చెప్పవలెను. తుమ్మెదల కక్షరోచ్చారణము లేదు కాన. లేదా, సకలశబ్దములు వర్ణాత్మకములే. వ్యంజక విశేషము అనఁగా ఆయక్షరములను స్పష్టపఱచు. సాధనము లేదు కాన అస్ఫుటోచ్చారణము లేకపోవదు- అను మతమూఁది చెప్పవలెను. కవులు సర్వ పఠీనులు గదా! అనెను.

6. స. 43 శ్లో. నాల్గవపాదము అతిక్లిష్టము, అతిసూక్ష్మము నగు నర్థము గలది. "నమహతా మహతాః క్వచ నారయః" అని. న, మహతాం, అహతాః, క్వ, చ, న, అరయః అవి పద విభాగము. "మహతాం అరయః = గొప్పవారి శత్రువులు, క్వచ = ఎక్కడనుగూడ, అహతాః = కొట్టఁబడనివారు, నఇతిన = కానివారన్నమాటలేదు అనఁగా- సర్వత్ర కొట్టఁబడిన వారు తప్పక యగుదురు అనిభావము. క్లిష్టతమమగు నీభావమును సుగమ మగునట్లు మల్లినాథసూరి '' అత్ర ద్వితీయ నిషేధ ప్రాపితస్య హననస్య తృతీయేన నిషేధః, పునః క్వ ఇతి క్వశబ్దసామర్థ్యాత్ ప్రకృతార్థ పర్యవసానమ్. అనెను" ఈశ్లోకమున నాలుగు నిషేదములు గలవు. "అహతాః" అను సమాసఘటిత నఞ్ శబ్దరూపమగు 'అ.' మొదటి నిషేధము. నమహతామ్ అనునప్పటి 'న' రెండవ నిషేధము. నారయః అనునప్పటి "న" మూఁడవ నిషేధము. క్వ = అనునది నాల్గవ నిషేధము. నహతాః, అనునప్పటి మొదటి నిషేధము హననములేమిని చెప్పు చున్నది. రెండవ నిషేధము మరల హననమును జెప్పు చున్నది. మూఁడవ నిషేధము అట్లు కలిగిన హననమును లేకుండఁజేయుచున్నది. కాన మరల హననమునకు అభావముకల్గినది. నాల్గవ నిషేదము (క్వ) హననము లేకపోవుటను బాధించుటచేత- హననము ధ్రువమని తాత్పర్యము. ఇది నారికేళ పాకమునకును నుదాహరణ మగుచున్నది.

6-48. లేఁత యెండకు నెఱ్ఱవాఱి నీటియం దున్న పద్మము మదపాటల మగు స్త్రీముఖమును ననుకరించు చుండుటచే నాపద్మమును చూచిన యెవనికి నుత్సుకత్వము కలిగింపదు? అనఁగా ప్రతియువకునకు ప్రియాముఖ దర్శనోత్సుకత్వము కలుగు నని భావము. రంగరాజను నొక వ్యాఖ్యాత 'ఈవర్ణనమున స్త్రీముఖసాదృశ్యము వలన కమలము తన కాధారమైన నీటియందు పురుషున కుత్కంఠ కలిగించునది' అనెనఁట. ఆవ్యాఖ్య కాకి నల్లగా నున్నది కాన మేడ తెల్లగా నున్నది యనిన ట్లసంగతముగా నున్నది అని యాక్షేపించెను.

"ఏతేన స్త్రీముఖ సాదృశ్యా త్కమలం స్వాధారాంభసి పుంసః ఉత్సుకతా మాలంభయ" దితి రంగరాజవ్యాఖ్యానం "కాకస్య కార్ష్ణ్యా ద్ధవళః ప్రాసాద" ఇతివ దసంగతం మంతవ్యం" అని సహేతుకముగా నుపాలంభించెను.

గ్రంథకారుని యందుఁగాని యితరవ్యాఖ్యాతలందుఁగాని యెట్టిలోపము కనఁబడినను ఎత్తిచూపుటకు మల్లినాథుఁడు మొగమోట పడని ధీరుఁడు.

10-8. శ్లో. ఇందలి భావము చాల సుకుమారముగా నున్నది—. మధుపానము చేయు చున్న కాముకులు కలువలపరిమళమును నాసికలచేతను, మద్యరసమును ముఖములచేతను,

ఒక్కమాఱుగ వ్రాసినారు అనికలదు. దీనిపై మల్లినాథుఁడు- "గంధమును రసమును వేర్వే ఱింద్రియములచే క్రమముగా గ్రహింపఁ దగినవైనను, ఆరెండింద్రియము లేకకాలమున గంధరసములతో సంబంధము గలిగౌటచే ఒక్కమాఱుగా గ్రహించినవి" అని భావము.

కాని యిది కుదురునా అను శంకించుకొని మనస్సు మిక్కిలి వేగముగా సంచరించుట వలన ఒక్కమాఱుగా రెండు పనులును జరిగి నట్లు తోఁచును. సుసూక్ష్మముగా పరిశీలించెడి అణుపరిమాణ వాదులు "నూఱు తామర రేకుల దొంతరపై బాణము గ్రుచ్చి నపుడు రేకుల నన్నిటి నేకకాలమున భేదించి నట్లగపడినను మన మూహింపలేని వ్యవధానము గ్రుచ్చుకొనుట యందున్నట్లే, ఆరెండింద్రియముల గ్రహణ క్రియయందును సుసూక్ష్మవ్యవధాన ముండితీఱు' నందురు. మధ్యమపరిణామవాదులు నిజముగా (యౌగపద్యమున) ఒక్క మాఱుగనే జరిగి యుండు నందురు. కవు లన్ననో స్వాతంత్ర్యపథీనులు. అనఁగా వారి కేమార్గ మప్పటికి రుచించునో దానిని స్వీకరింతురు. కావున ఈవిచార మింతతో చాలింతము. అని మల్లినాథుఁడు సుకుమారముగా మూదలించి విడిచినాఁడు. "భిన్నేంద్రియ గ్రాహ్యావపి గంధరసౌ యుగపత్ స్వేంద్రియ సంబంధా ద్యుగపదేవ గృహీతా విత్యర్థః. అత్ర మనసః ఆశుసంచారా ద్యౌగపద్యాభిమానః శతపత్రశరవ్యతిభేద వ దిత్యణు పరిమాణ వాదినః. వాస్తవమేవ యౌగపద్య మితి మధ్యమ పరిమాణ వాదినః. సార్వపథీనాస్తు కవయః ఇత్యల మతిపల్లవితేన. ఇతి.

మల్లినాథుని సూక్ష్మేక్షిక కింతకంటె దృష్టాంత మేమికావలెను? ఇట్టిదే యాన్వికమగు నింకొక సూక్ష్మవిచారణమున నిటు మాఘునకు నటు భారవికిని మూదలింపు.

10-33 సతుల తనువుల సొరును సొరునిండు, జవ్వనపుఁ గల్మి కల్మిని శంబరారి, సంపదయు దానిఁ బ్రియసంగ సమయ భూష। యైన మదమును గైసేసి యాదరగించె. 10-33: అనుపద్యమున సతుల దేహములను సొరును, ఆసొరును నిండు జవ్వనమును—ఆజవ్వనమును, మదన నంపత్తియు, ఆమదనసంపదను మదమును, ఆమదమును ప్రియునితోడికూటమియును (వరుసగా) అలంకరించినవి. అనిచెప్పఁదగియుండ మహాకవులకుండెడి యుద్వేగము వలన "ప్రియసంగసమయ భూష మగు మదమును" అని విశేషణముగాఁ బ్రయుక్త మైనది. ఇట్లే భారవియు "శుచి భూషయతి'' యను శ్లోకమున శరీరమునకు శుచియగు శాస్త్రమును, ఆశాస్త్రమునునకు ప్రశాంతియును, అప్రశాంతికి పరాక్రమమును, ఆపరాక్రమమునకు నీతియును ఆనీతికి కార్యసిద్ధియును వరుసగా నలంకారము లగును అనిచెప్పవలసి యుండ అపరాక్రమమునకు నీతిచే నాపాదింపఁబడు కార్యసిద్ధి భూషణమగును. "స నయాపాదికసిద్ధి భూషణః" అని విశేషణముగా ప్రయోగించెను. అని నిశ్శంకముగా సర్వంకషయందు మూదలించిన సమదృష్టి మల్లినాథుఁడు.

"బబృహిరే" అను బృహిధాతువుయొక్క ఆత్మనేపదిత్వమును, పాదాదిని ''ఇవ, స్మ" శబ్దప్రయోగములను కవే రౌద్ధండ్యా దిత్యాదిగా సూరిచే నిరాకృతములైన వానికి మాఘునిప్రశస్తిగల వెనుకటి ప్రకరణమున నాయల్పబుద్ధికిఁ దోఁచిన యుపపత్తుల నేవో చూపితిని.

అంతమాత్రమున మల్లినాథుని సామాన్యునిగా నెవరేని తలంచిరేని యాగురుధిక్కార దోషమునకు నేను బాత్రుఁడను గావలసి వచ్చును. కావున న న్నన్యథా తలంపవలదని

విద్వల్లోకమును గోరెదను.

ధన్యో మాఘకవి – ర్వయం సుకృతిన స్తత్సూక్తి సంసేవనాత్॥ అనిన మల్లినాథసూరి వలెనే–మాఘ మల్లినాధుల వలన మహాదేవకవియు, అముప్పూర సూక్తి సేవనలవలన నేనును ధన్యుఁడను అనుకొనుచు నీప్రస్తావమింతటితో ముగించి మహాదేవకవి యాంధ్రీకరణమును గూర్చి కొలఁదిగా సమీక్షింతును.

మహాదేవామాత్యకవి

“అట్టి సకలశాస్త్ర నిష్ణాతుఁడును వశ్యవాక్కును మహాకవియు నైన మాఘుఁడు సంస్కృతమున రచించిన శిశుపాలవధకావ్యమును దెలిఁగించిన కవిచంద్రులలో ఈమహాదేవకవి యొకరు” అని మున్నే తెలిపియుంటిని. మూల మగు సంస్కృత కావ్యమందలి భావమును జక్కఁగ గ్రహించి జీర్ణ మొనర్చుకొని తెనుఁగుఁదన ముట్టిపడ మరల ఛందోబంధమున సరళమగు శయ్యలో నద్దములోవలెఁ బ్రతిబింబింపఁ జేయుట యనిన సులభము కాని పని. మూల గ్రంథకర్తకంటె యథాతథముగా భాషాంతరీకరించు వానిదే కష్టము.

“ఉ. ఈసరసోక్తికావ్య మొకఁ డిమ్ముల సంస్కృతభాష నచ్చుగాఁ
జేసిన నట్ల వీఁడు మఱి చేయుట యేటిది యంచుఁ జెప్పఁగా
జేసి యనాదరం బిరక చేయకుఁడీ విలుకాఁడు తూఁటుగా
నేసిన, నందె పాఱ మఱి యేసినవానిద సూటి గావునన్”

అని యైదు వందల యేండ్లనాఁడే కొఱవి గోపరాజు తన “సింహాసనద్వాత్రింశికయం“ద నుభవపూర్వకముగాఁ జెప్పినాఁడు. అట్లగుచో నాంధ్రకవు లీక్లేశమున కేల సిద్ధపడిరి? సంస్కృతము నసే యాయానంద మనుభవింప లేక పోయిరా అని యందు రేమో యని యాతఁడే

చ. తెలుఁగున కెల్లఁ దల్లి యగుఁ దెల్లము సంస్కృతభాష యందులోఁ
బలుకు లెఱుంగుచోఁ “బదవిభాగము, నన్వయ, మర్థ” మంచు నీ
మలకలకంటె నందుల సమర్థము తేటతెనుంగ యొప్పు నా
కొలఁది ప్రియంబు గాదె చెఱకుల్ దినుకంటె రసంబు గ్రోలినన్

అనెను. “సంస్కృతము తెలుఁగునకుఁ దల్లియే యగును. దాని రసమునే తెనుఁగున ననాయాసముగా నాస్వాదింప”వచ్చు నని యాంధ్రీకృత కావ్యములే మిన్న అని చక్కఁగ నిర్ధరించెను.

సరే అది యటుండ నిండు. శ్రీమహాదేవకవి బి. ఏ., బి. ఎల్. ప్యా సయి యుత్తమ న్యాయవాదిగా ప్రసిద్ధి కెక్కిన లౌకికవ్యాపార మగ్నుఁడు గదా! ఆయన కీకవిత్వలోలత యెట్లు కల్గెను? దానికై సంస్కృతాంధ్రములం దెంత పరిశ్రమింపవలెను? పరిశ్రమించినను కవిత్వబీజము సహజముగ నుండవలదా? యని నచో— అది వారి వంశానుగతికమే కాని యాయననాఁడే కలిగిన విశేషము కాదు. ఈయన దత్తుఁ డగుటచే బుద్ధవరపు వంశమువాఁ డయ్యెను. కాని తండ్రి తాతల నాఁటి నుండియుఁ గవిత్వమునకు నిలయ మైన కూచిమంచి వారి వంశమున జన్మించినవాఁడు. జనకుఁ డగు సోమసుందర కవియు, నన్న యగు సాంబశివకవియుఁ జక్కని సంస్కృతాంధ్ర సాహిత్యసంపన్నులై పెక్కు కావ్యములు రచించి ప్రసిద్ధి కెక్కినవారు. జన్మవంశ వాసనాగత మయి నదియే

కాని మహాదేవకవి కవిత బలాదాకృష్యమాణ కాదు. కావుననే యాంధ్రీకరణమట్లు లేక యీకావ్యము స్వతంత్ర మట్లగపడుచున్నది.

నిలువ నిమిషమైన నవకాశము లభింపని పత్నీద్వయ సంతతి సంతతులు— సమానులం దుత్తమశ్లోకుఁ డనిపించుకొన్న లౌకికవ్యాపార మగు న్యాయవాదివృత్తి— తన్ను రేయింబవలు విడువకున్నను, నానువంశికమగు కవితాశక్తిని బ్రదర్శింప నవకాశ మెట్లు కలిగెనో? కలుగుఁగాక! మఱొక సామాన్య కావ్యము గాక మాఘకావ్యమువంటి శాస్త్రకావ్యమును దెలిఁగించుట మహాదేవకవి కెట్లు సాధ్య మయ్యెనో అనిపించును. జీవితాంతము నీయొక్క కావ్యరచనముతోఁ గూర్చుండెనా? ఇది గాక సూతసంహిత, చంపూరామాయణమును, కువలయానందమును గూడఁ దెనిఁగించెనే! లక్ష్మీ కటాక్షముతోపాటు సరస్వతీ కటాక్షమును సంపూర్ణముగా నీమహాదేవామాత్యునకు జన్మాంతర సుకృత విశేషమువలన వశంవదములై యుండనోపు.

ఈయన రచించిన సూతసంహితా, చంపూరామాయణాదులఁ గూర్చియుఁ వీరి తండ్రిగారగు కూచిమంచి సోమసుందరకవి యొక్కయు, నన్న యగు సాంబశివకవి యొక్కయు పాండిత్య కవిత్వముల విశేషములఁగూర్చి చిరంజీవి గరిమెళ్ల అ. స. శే. సోమయాజి శర్మ యేత త్కావ్య భూమికయందు వివరించి యుండుటచే యావిషయమును చర్వితచర్వణము చేయక నాసమీక్షయందు మాఘుని వ్యాకరణ రహస్య విశేషములను నాశక్తికొలఁది కొన్నిటిని మాత్రమే యెత్తి చూపి రస భావ గుణాలంకారాదుల మాటయెత్త నైతిని. దానికి హేతు వేమన:— మాఘుని సంస్కృత శ్లోకముల నుదాహరించినచో వానికిఁ దెనుఁగున వ్యాఖ్యానింపక తప్పదు. ఆంధ్రీకరణము మూలమునకుఁ బ్రతిబింబమే కావున ఆంధ్రపద్యముల నుదాహరించుచు వివరించినచో మహాదేవకవి నైపుణ్యమును మాఘుని హృదయమును గూడ వెల్లడి యగునుగదా యని రస భావ గుణాలంకారాది కావ్యలక్షణ విమర్శ మిచటికిఁ దేఁబడినది. ఏకక్రియ ద్వ్యర్థకరి యగు నని తలంపు.

మల్లినాథసూరి తనవ్యాఖ్య యగు సర్వంకష యారంభమున "నేతాస్మి యదునందనః స భగవాన్– వీరః ప్రధానో రసః, శృంగారాదిభి రంగవాన్ విజయతే పూర్ణా పున ర్వర్ణనా" అనిన సూక్తి చొప్పున నిందు— నాయకుఁడు శ్రీకృష్ణుఁడు, శృంగారాదు లగు నితర రసము లంగములుగాఁ గల వీరముఅంగి (ప్రధాన) రసము. అష్టాదశవర్ణములలో నేయొకటి రెండో దక్క మిగిలిన వర్ణనములు పరిపూర్ణములై యున్నవి. నాయకుఁడు శ్రీకృష్ణుఁడు మొదటిసర్గము మొదటిపద్యముననే "సిరిమోహించిన వన్నెలాఁడు" అని ప్రత్యక్ష మగును. ప్రతినాయకుఁ డగు శిశుపాలుని దౌష్ట్యమును నారదుఁడు విపులముగా వచింప విని ఆసర్గము తుదిని–

ఆరీతిన్ ముని చెప్పి మి న్నొరసి పూర్ణేందుద్యుతిన్ వెల్గ నోం
కారంబున్ బ్రకటించి చైద్యునెడ నల్కం గొన్న యాశౌరి–

అనుపద్యమున శిశుపాలునిసంహరింతు నని ప్రతిన పూను నాహరియే కనఁబడును. తుట్టతుదిని ప్రతిజ్ఞానుసారము శిశుపాలుని వధింప, వానితేజోంశ మొకటి కృష్ణునిలోఁ జొచ్చుటతో కావ్యము ముగియును.

"నయతి వృత్తం ఫలం ప్రాప్నోతి చ నాయకః" ఇతివృత్తము నాశ్రయించుచు లేక నడిపించుచు ఫలమును బొందువాఁడు నాయకుఁ డను లక్షణము చొప్పున శిశుపాలవధరూప

పైనఫలము శ్రీకృష్ణునియందే విశ్రమించుచున్నది. కాన నాయకుఁడు శ్రీకృష్ణుఁడే యగుచున్నాఁడు.

శ్రీమన్నారాయణుని యవతారములలోఁ గొన్ని యైశ్వర్య (నియంతృత్వ) ప్రదర్శకములు. కొన్ని ధర్మప్రదర్శకములు, కొన్ని కీర్తి, కొన్ని సౌందర్యము, కొన్ని జ్ఞానము, కొన్ని వైరాగ్యమును బ్రదర్శించునవి. ఈ షడ్విధలక్షణములే కాక మాధుర్యమునకుఁ గూడ మహాసముద్రమై నిఖిలశక్తి యుక్తమై సమస్తావతారములను నంతర్భూతములఁ గావించుకొన్నది శ్రీకృష్ణావతారము. మఱియు భగవంతునకు అంశావతారము, అంశాంశావతారము, ఆవేశావతారము, కళావతారము, పరిపూర్ణావతారము, పరిపూర్ణతమావతారము అని యాఱు విధములుగా నింకొకయవతార విభాగము చేయఁబడి, యావిభాగమున........ చతుర్వ్యూహాత్మక మైనట్టియు, నవరసముల కాటప ట్టయినట్టియు వీర్యాతిశయాస్పద మైనట్టియు, శ్రీరామ నృసింహ, నర నారాయణాదులు పరిపూర్ణావతారములు. అసంఖ్యేయ బ్రహ్మాండాధిపతియై, సర్వతేజస్సులను తన తేజస్సులో లీనము చేసికొని, జ్ఞాన ఘన మైన శ్రీకృష్ణపరమాత్మ "పరిపూర్ణతమావతారము" అని గర్గసంహితాదుల ననుసరించి మాగురువర్యులు బ్రహ్మశ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రులవారు రచించిన "ఆస్తిక్యము" అను గ్రంథము, 71, 72, 73, పుటలందుఁ గలదు.

కావున నాయకుఁడు శ్రీకృష్ణుఁ డనఁగానే మహానాయక సకలలక్షణ పరిపూర్ణుఁ డని మరలఁ జెప్పనక్కఱ లేదుగదా!

"క. కులము మహాభాగ్యము, నుజ్జ్వలత యుదారత మహోవిశాలత ధర్మాకలనయు వైదగ్ధియు నన నిల నాయక గుణము లమరు" అని నరస భూపాలీయమున నాయకగుణము లేడు అనిచెప్పఁబడినది. కాని దానికి మూలమగు ప్రతాపరుద్రీయమున "ధార్మికత్వాదయో గుణాః" అని ఆదిపద ముచే మహామహత్వము, పాండిత్యము మున్నగు గుణములును సూచితము లగుచున్నవి. అని దశరూపకమున నిరువది రెండుగా నిరూపింపఁ బడినది. అది విషయాంతరము.

ఇందు మొదటిపద్యమున వస్తునిర్దేశముగా శ్రీకృష్ణుఁడు గ్రహింపఁబడెను. అందలి విశేషణములను బట్టి నాయకగుణములు పెక్కు ధ్వనితము లగుచున్నవి.

"సిరి మోహించిన వన్నెలాఁడు భువనశ్రేణీభరంబున్ నిజో
దర మధ్యంబునఁ దాల్చి సర్వజగతీ త్రాణార్థమై దేహముల్
వరియింపం గల జాణ శౌరి వసుదేవ ప్రాజ్య హర్మ్యాంతర
స్ఫురదావాసుఁడు గాంచె నింగి డిగు నంభోజాత జాతాత్మజున్"
"శ్రియఃపతిః శ్రీమతి శాసితుం జగ జ్జగన్నివాసో వసుదేవసద్మని
వసన్ దద ర్శావతరంత మంబరా ద్ధిరణ్యగర్భాంగ భువం మునిం హరిః"

అను శ్లోక మాపద్యమునకు మూలము.

మహాదేవకవి యాంధ్రీకరణము మక్కికి మక్కిగా వెలువడినది కాదు. పెక్కుతావులందు కాకను పోవదు. అదృష్టితోడనే చూడవలసియున్నది. తెలుఁగుజాతీయమున కనుకూలముగా మూలమునఁ గనఁబడిన తావులందుఁ దెలుఁగుజాతీయమునకే ప్రాధాన్యమిచ్చును.

అదియును సార్వత్రికము కాదు. స్వేచ్ఛానువాదమున మూలానుసారిగా నుండును. మచ్చున కీపద్యమును విమర్శించి చూతము. మూలమున 'శ్రియఃపతిః' అనుదానికి "సిరి మోహించిన వన్నెలాఁడు" అని యాంధ్రీకరణము. 'శ్రియః పతిః' అనఁగా లక్ష్మికి పతి యనిమాత్రమే యర్థము. 'పాతే ర్డతిః'॥ అనెడి ఉణాదిసూత్రముచే పతి యనఁగా రక్షకుఁ డని యర్థము. మహాదేవకవి యంతమాత్రమున తృప్తిపడక శ్రీశబ్దము మాని తెనిఁగించుచున్నట్లు స్ఫురింప తద్భవమగు "సిరి' శబ్దమును గ్రహించి "సిరిమోహించిన వన్నెలాఁడు" అనుట వలన నాయక గుణము లైన మహాభాగ్యము, ఉజ్జ్వలత, వైదగ్ధి యనుగుణములు వ్యక్తము లగుచున్నవి. సిరి మోహించిన వన్నెలాఁడు అను కూర్పులో తానై సిరిని మోహించిన రసికుఁ డనియే కాక, సిరియే తా నయి మోహించిన రసికుఁ డనియు సొగసైన వ్యంగ్యముకూడ గుర్తింపనై యున్నది. 'జగన్నివాసః' అను పదమునకు 'జగతా మాధారభూతః, కుక్షిస్థాఖిల భువన ఇతి యావత్' అను మల్లినాథసూరి వ్యాఖ్య ననుసరించి "నిజోదర మధ్యంబున భువన శ్రేణీభరంబును దాల్చి" యని వివరణ పూర్వకముగాఁ దెనిఁగింపఁబడినది. "జగత్ శాసితుం" అను దాని యాధారమున 'సర్వజగతీ త్రాణార్థమై దేహముల్ వరియింపంగల జాణ' అను పెంపకమున నొక విశేషము లేకపోలేదు. 'జగత్ శాసితుం' జగత్తును శాసించుటకు అనఁగా దుష్టశిక్షణ శిష్టరక్షణములు చేయుట యగును. కాన ఆరెండు కార్యములకు నరదేహమే కాక తిర్యగ్దేహములనుగూడఁ జెక్కు ధరించు నలవాటు గలవాఁ డని స్ఫురింపఁజేయుట మెచ్చఁదగినది. ఈవిశేషణమువలన మహోవిశాలత, ప్రతాపాతిశయము, రక్షణదీక్ష మున్నగు నాయకగుణములు స్ఫురించుచున్నవి. 'వసుదేవ సద్మని వసన్' యను దానికి వసుదేవ ప్రాజ్య హర్మ్యాంతర స్ఫుర దావాసుఁడు అని తెనిఁగించుటలో కులీనతమాత్రమే కాక గృహమను నర్థముగల సద్మశబ్దమును మాని, హర్మ్యాది ధనినాం వాసః అను నమరసూక్తిచే లక్ష్మీయుక్తమగు సౌధము అనియు ప్రాజ్యము అనుటవలన ఆసౌధము గూడ నమిత మగు ధనధాన్యాదులతో నిండియున్న దనియు మాత్రమే కాక, నింగినుండి దిగి వచ్చు నారదుని జూచుటలో గృహమం దుండి చూచె ననుటకన్న ఎత్తుగా నుండు మేడపై నుండి చూచె ననుటలోని యౌచిత్యము మనసున నిడుకొని మహాదేవకవి యంతగాఁ బెంచిన ట్లగపడుచున్నది. అంతియే కాదు 'శ్రీమతి' యనుదానిలోని మతుప్ప్రత్యయము ప్రశంసార్థమున (అధిక మగు శ్రీ గలది యనునర్థమున) వచ్చినది. కాని కేవలము అస్త్యర్థమాత్రమున వచ్చినది కాదనియే ప్రాజ్యశబ్దము ప్రయుక్తము. ఈరీతిగా సవిమర్శదృష్టితో మహాదేవకవి యాంధ్రీకరణము సాగిన దని మచ్చున కీపద్యము చూపఁబడినది. ఆలంకారికులు చెప్పిన నాయక గుణములతో నిండియున్న దనియుఁ దెల్పుటకై యింత విపులీకరింపఁబడినది. కాని యిట్లు ప్రతిపద్యమును వివరింపఁబూనిన గ్రంథవిస్తరమగును గాన నీమార్గము విడిచి రసవిషయమై యరయుదము.

మహానాయక గుణ పరిపూర్ణుఁడు కృష్ణుఁడు నాయకుఁడు. ప్రధానరసము వీరము అని ముందు తెల్పియుంటిమి. వీరరసమునకు స్థాయిభావము ఉత్సాహము గదా! ఆయుత్సాహము కృష్ణునందు నారదుని ప్రబోధవాక్య జనితముగాఁ బ్రథమాశ్వాసమున నంకురించి, ద్వితీయాశ్వాసమున ఉద్ధవ బలరాముల వాకోవాక్యములలోఁ జక్కఁగా పల్లవితమై, క్రమముగా ఇంద్రప్రస్థ

ప్రయాణరూపమున కోరకితమైనది. ప్రయాణకాలమున వర్ణిత మైన శృంగారరూపమైన అంగరసముచే భంగ మొందక క్రమవృద్ధి నందినది. ఈయుత్సాహ మంతయు శిశుపాలుని వధించువేళకు ప్రత్యక్షమైన క్రోధమున కుద్బోధక మైనది. కావునఁ గృష్ణుని హృదయమునఁ గలిగిన యుత్సాహము విజాతీయమగు శృంగార రసముచే స్థూణా ఖననన్యాయమున దృఢపడె ననియే తెలియఁదగును.

గీ. "గరిమ నదు లెన్ని గలిసినఁ గప్పుకొనుచు, జలధి గనుపట్టు రీతి సంచారిభావ సంచయము లెన్ని గలిసిన మించనీక, తాన కనుపట్టు భావంబు స్థాయి దలఁప" అని నరసభూపాలీయము. దీని కాధారమగు దశరూపకమున

"సజాతీయై ర్విజాతీయై రతిరస్కృత మూర్తిమాన్
యావ ద్రసం, వర్తమానః స్థాయీ భావ ఉదాహృతః"

అని కలదు. సజాతీయ విజాతీయ భావములచే భంగ మొందక రసస్ఫూర్తి పర్యంతము సహృదయ హృదయముల నిలుచునట్టి భావమే స్థాయి యనఁబడు" ననిలక్షణము.

మూఁడవ యాశ్వాసము నారంభమున

క. "ధనదుని దిశ విడిచి యగస్త్యుని మార్గము చేర తపనుచొప్పున యుద్ధా భినివేశ ముడిగి హరి య్యొయ్యన నింద్రప్రస్థనగరి - కరుగఁగ వెడలెన్" అను పద్యము మూలమునకుఁ బ్రతిబింబము. సూర్యుఁ డుత్తరాయణము (ఉత్తరదిక్సంచారము) మాని దక్షిణదిక్కునకు వెడలినట్లే యుద్ధాభినివేశము మాని హరి యింద్రప్రస్థమునకు వెడలెను. అనుటచే బలరా మోద్ధవుల వాక్యములవలనఁ గలిగిన యుద్ధోత్సాహము తొలఁగినట్లు కనిపించునే కాని కృష్ణుని హృదయమున శత్రువునెడఁ గలిగిన క్రోధము స్తంభించియే యున్న దని "అనేన హరేః క్రోధః కార్యవశా దంత స్తంభితో, న త్వేకాంతతో నివృత్త ఇతి సూచితమ్" అని మల్లినాథసూరి వాక్యము.

కృష్ణుని ప్రయాణ సన్నాహమున కృష్ణుని వేషధారణము శృంగారరసమున కర్హ మనిపించినను వీరమునకు సరిపడనిదిమాత్రము కాదు. ఛత్ర చామర కిరీ టాంగదా సర్వాభరణ ధారణమును, యౌవనమునఁ బిక్కటిల్లిన కుచములు గల కాంత లిరుప్రక్క నున్నా రనుటయు శృంగారరస సంబంధమైనను, శత్రుసంహార సాధనములగు శంఖ చక్ర గదా ఖడ్గ ధనురాదులు స్వయముగా వచ్చుట, వానిని కృష్ణుఁడు స్వీకరించుట- అంతర్గత క్రోధమైన మనస్సున స్మరించుటయే కారణము. చూ (14 మొదలు 21)

ఈయాభరణములను నాయుధములను దాల్చి శ్రీకృష్ణుఁడు

గీ. ఇష్టసిద్ధిని సాధించి యెల్ల దిశల కడ్డులేకచరించుచు నరుగు పుష్య మనురథమ్ము మహారథుం డయ్యు హరి వ సించెఁ బుష్యస్థితేందుని చెలువు గాంచి"

అని మహారథుఁ డయ్యును పుష్యరథము నెక్కె నని మహాదేవకని తెనుఁగు. మూలమున "మహారథః పుష్యరథం రథాంగీ" -మహారథుఁ డగు హరి పుష్యరథము నెక్కె "నని మాత్రమే యుండ.... మహారథుఁ డయ్యును పుష్యరథము నెక్కె ననెడి యనువాదమున చక్కని స్వారస్యము బయలుపడుచున్నది. అమరకోశమున "యానే చక్రిణి యుద్ధార్థే శతాంగః స్యందనో రథః, అసౌ పుష్యరథ శ్చక్రయానం న సమరాయ యత్" అని

యుద్ధార్థమగు చక్రయానము. "శతాంగ స్యందన రథ పద వాచ్యమగు ననియు" యుద్ధార్థమునకుఁ గానట్టి చక్రయానము "పుష్యరథము" అనఁబడుననియు నుండుటవలన హరి యెక్కినరథము యుద్ధార్థముకానిదే కాని హరిమాత్రము మహారథుఁ డనుటవలన 'ఆత్మానం సారథిం చాశ్వాన్ రక్షన్ యుద్ధ్యేత యో నరః, స మహారథసంజ్ఞః స్యాత్.........'ఇత్యాది సూక్తివలన యుద్ధమున నతినిపుణుఁ డని తెలియుచున్నది. మూలమున "మహారథ" విశేషణము సామాన్యముగా కనిపించుచున్నది. ఆవిశేషణమునే హరికి నంతర్గతముగా నుత్సాహబీజ మున్నట్లు వ్యక్తము కావలె నని మహాదేవకవి "మహారథుఁ డయ్యును- అనఁగా హృదయ గత మగు వీరరస స్థాయిభావ మైన యుత్సాహ మంతర్గతముగా నున్నను దానిని బయలు పఱుపక, యుద్ధేతరసమయములం దెక్కెడు సామాన్యరథ మెక్కి వెడలె నని అప్యర్థక మగు "అయ్యును" అను నవ్యయము నధికముగాఁ జేర్చి, తన విమర్శనపాటవమును వెల్లడించెను. ఇట్టి సజాతీయభావము లెన్ని పైఁబడినను కృష్ణుని మనస్సునందలి స్థాయిభావమైన యుత్సాహము తిరస్కృతము కాలేదు. కావున నది యంతయు వీరరసవిషయమే యయ్యెను.

ఇట్లే యుద్ధవీరమునకు విజాతీయ మగు శృంగారముచేతను నతిరస్కృతము కావలె నని యెంచియే మాఘమహాకవి అంగరసములలోఁ బ్రధానముగా శృంగారరసమును విభావానుభావ సంచారిభావ పరిపుష్టము నొనర్చి సప్తమాష్టమ నవమ దశమాశ్వాసముల నాల్గింటను సాంగోపాంగముగా వర్ణించెను. ఆవిషయ మంతయును చెక్కుచెదరకుండ మహాదేవకవి తెనిఁగించుటలో నెంతయు నైపుణ్యము ప్రకటించుట ముదావహము.

శృంగార రసము

శృంగారమునకు స్థాయిభావము రతి. ఈరతి యనునది నాయికానాయకుల కొండొరులపైఁ గలుగు ననురాగ రూప బీజము. (కాని సురతము కాదు.) దానికి నాయికానాయకు లిరువురును ఆలంబనము. కావున వారు ఆలంబన విభావము లగుదురు. ప్రచ్ఛన్నముగా నున్న యారతిని యుక్తవయస్సు, ఆభరణాదికము, చేష్టలు, మలయానిల, చంద్రాదులు (తటస్థములు) ఉద్దీపింపఁజేయునవి కాన వానిని ఉద్దీపనవిభావములు అనిరి. ఈకావ్యమునఁ గలుగు నాలంబ నోద్దీపనవిభావములను సందర్భోచితముగాఁ దెలుపుచు నేయేనాయికా నాయకు లిందు గ్రహింపఁబడిరో యరయుదము.

"క. అంత సహజ మధురాకృతు, లింతులు హరియించు చెల్లహృదయములు వనా
భ్యంతర భూములఁ బద మిడు, నంత విలాసములు వారియందుఁ బద మిడెన్"

అనుపద్యమున నాయికలు ముందుగా శృంగారచేష్టలచే నాయకుల హృదయములను హరించి రని కలదు. ఉద్దీపనవిభావములలోని వగు చేష్ట లిందుఁ జెప్పఁబడె నన్నమాట.

గీ. చెలువ యొకరిత యిటు నట్టు మెలఁగె నఖర, పాళిరుచు లింద్రచాప కల్పన మొనర్ప
వలయములు మ్రోయ మృదుబాహువల్లి సారె, సారెకు నితంబమున నుండి జాఱుచుండ. 7.4

ఈపద్యమున నాయికయొక్క గుణములు అనఁగా రూప యౌవనాదులు గమ్యమానములు. మ్రోయుచున్న వలయములు ఆభరణములు. నఖకాంతు లింద్రచాపములవలె మెఱయుచుండఁగా, నితంబమునఁజేర్చిన బాహువల్లి జాఱుచుండఁగా, నిటునటు తిరుగుటమొదలగునవి శృంగార చేష్టలు. తటస్థము లనఁబడు వసంత, మలయానిల, శుక, పిక, కేకి, భృంగాదులు ముందుగానే వర్ణింపఁబడినవి. కావున ఉద్దీపనవిభావములు పుష్కలముగా వర్ణితము లయ్యె నన్నమాట.

యుద్ధార్థమగు చక్రయానము· "శతాంగ స్యందన రథ పద వాచ్యమగు ననియు" యుద్ధార్థమునకుఁ గానట్టి చక్రయానము "పుష్యరథము" అనఁబడుననియు నుండుటవలన హరి యెక్కినరథము యుద్ధార్థముకానిదే కాని హరిమాత్రము మహారథుఁ డనుటవలన 'ఆత్మానం సారథిం చాశ్వాన్ రక్షన్ యుద్ధ్యేత యో నరః, స మహారథసంజ్ఞః స్యాత్.........' ఇత్యాది సూక్తివలన యుద్ధమున నతినిపుణుఁ డని తెలియుచున్నది. మూలమున "మహారథ" విశేషణము సామాన్యముగా కనిపించుచున్నది. ఆవిశేషణమునే హరికి నంతర్గతముగా నుత్సాహబీజ మున్నట్లు వ్యక్తము కావలె నని మహాదేవకవి "మహారథుఁ డయ్యును— అనఁగా హృదయగత మగు వీరరస స్థాయిభావ మైన యుత్సాహ మంతర్గతముగా నున్నను దానిని బయలు పఱుపక, యుద్ధేతరసమయములం దెక్కెడు సామాన్యరథ మెక్కి వెడలె నని అప్యర్థక మగు "అయ్యును" అను నవ్యయము నధికముగాఁ జేర్చి, తన విమర్శనపాటవమును వెల్లడించెను. ఇట్టి సజాతీయభావము లెన్ని పైఁబడినను కృష్ణుని మనస్సునందలి స్థాయిభావమైన యుత్సాహము తిరస్కృతము కాలేదు. కావున నది యంతయు వీరరసవిషయమే యయ్యెను.

ఇట్లే యుద్ధవీరమునకు విజాతీయ మగు శృంగారముచేతను నతిరస్కృతము కావలె నని యెంచియే మాఘమహాకవి అంగరసములలోఁ బ్రధానముగా శృంగారరసమును విభావానుభావ సంచారిభావ పరిపుష్టము నొనర్చి సప్త మాష్టమ నవమ దశమాశ్వాసముల నాల్గింటను సాంగోపాంగముగా వర్ణించెను. ఆవిషయ మంతయును చెక్కు చెదరకుండ మహాదేవకవి తెనిఁగించుటలో నెంతయు నైపుణ్యము ప్రకటించుట ముదావహము.

శృంగార రసము

శృంగారమునకు స్థాయిభావము రతి. ఈరతి యనునది నాయికానాయకుల కొండొరులపైఁ గలుగు ననురాగ రూప బీజము. (కాని సురతము కాదు.) దానికి నాయికానాయకు లిరువురును ఆలంబనము. కావున వారు ఆలంబన విభావము లగుదురు. ప్రచ్ఛన్నముగా నున్న యారతిని యుక్తవయస్సు, ఆభరణాదికము, చేష్టలు, మలయానిల, చంద్రాదులు (తటస్థములు) ఉద్దీపింపఁజేయునవి కాన వానిని ఉద్దీపనవిభావములు అనిరి. ఈకావ్యమునఁ గలుగు నాలంబనోద్దీపనవిభావములను సందర్భోచితముగాఁ దెలుపుచు నేయేనాయికా నాయకు లిందు గ్రహింపఁబడిరో యరయుదము.

"క. అంత సహజ మధురాకృతు, లింతులు హరియించు చెల్ల హృదయములు వనా
భ్యంతర భూములఁ బద మిడు, నంత విలాసములు వారియందుఁ బద మిడెన్"

అనుపద్యమున నాయికలు ముందుగా శృంగారచేష్టలచే నాయకుల హృదయములను హరించి రని కలదు. ఉద్దీపనవిభావములలోని వగు చేష్ట లిందుఁ జెప్పఁబడె నన్నమాట.

గీ. చెలువ యొకరితె యిటు నట్టు మెలఁగె నఖర, పాళిరుచు లింద్రచాప కల్పన మొనర్ప
వలయములు మ్రోయ మృదుబాహువల్లి సారె, సారెకు నితంబమున నుండి జాఱుచుండ. 7.4

ఈపద్యమున నాయికయొక్క గుణములు అనఁగా రూప యౌవనాదులు గమ్యమానములు. మ్రోయుచున్న వలయములు ఆభరణములు. నఖకాంతు లింద్రచాపములవలె మెఱయుచుండఁగా, నితంబమునఁజేర్చిన బాహువల్లి జాఱుచుండఁగా, నిటునటు తిరుగుటమొదలగునవి శృంగార చేష్టలు. తటస్థము లనఁబడు వసంత, మలయానిల, శుక, పిక, కేకి, భృంగాదులు ముందుగానే వర్ణింపఁబడినవి. కావున ఉద్దీపనవిభావములు పుష్కలముగా వర్ణితము లయ్యె నన్నమాట.

రసమునకు నాయికానాయకు లాలంబనవిభావము లగుట ఘటమునకు మృత్తువలె సమవాయికారణ మనినారు. అందు నాయికలలో శృంగారనాయిక లెనిమిదివిధములుగాఁ జెప్పబడిరి. ఈప్రకరణమున నేయేశృంగారనాయిక లిందు వర్ణింపఁబడిరో చూతము.

ఈ7 అశ్వాసము 7, 8 పద్యములందు ఖండితనాయిక చెప్పఁబడుచున్నది. ఖండిత యనునది యష్టవిధశృంగారనాయికలలో నొకతె. 'విభుఁ డన్యసతిఁ బొందివేకువ రాఁ గుందు నబల ఖండిత...అని నరసభూపాలీయమున నున్నది. కాని "జ్ఞాతే న్యాసంగవికృతేః ఖండి తేర్ష్యాకషాయితా" అను దశరూపక లక్షణము సమంజసముగా నున్నది.

ఈ7, 8 సీసపద్యములలోని భావము మూలమం దైదు శ్లోకములలోనిది. మహాదేవకవి యాభావము నంతయును వ్యాఖ్యాన మొనర్చినట్లు రెండు సీసపద్యములలోఁ జక్కఁగా వర్ణించెను.

వీని యనంతర పద్యముల రెంటను "స్వాధీనపతిక" యను శృంగారనాయిక వర్ణింపఁ బడెను. "వరుఁడు కైవసమైన వనిత స్వాధీనపతిక...అని తల్లక్షణమున కనుగుణముగా మూలమును, మూలమునకుఁ బ్రతిబింబముగాఁ జిన్నచిన్న మాటలలో నాంధ్రీకరణమును నెంతయు సొగసుగా నున్నవి. వనవిహారమున నాయికకంటె నాయకుఁడు వేగముగా నడచు చుండఁ గాంచి చెలికత్తె నిందింపఁగా, నాయకుఁ డాఁగి, నాయికను దనముందు నడిపించుచుఁ దా నామె ననుసరించి నడచెను.

గీ. వెన్కఁబడి యుండ నెచ్చెలివేగ మేఁగఁ, దగునె? ముందటి కేఁగ నోమగలరాజ!
కుచ నితంబ భరమ్మునఁ గోమలాంగి, కడు వెతంబడు టీవెఱుంగనిదె చెపుమ? (9)

గీ. అని యొక వయస్య నిందింప నతివ వచ్చు, నందమక నాఁగి యామె ముం దడుగులిడుచు
నడుచుచుండంగ వెన్కనాతఁడును మెల్ల, నడుచు నడుగులఁ బడమిఁ గొల్చెడుననంగ.

తరువాతపద్యమునఁ గలహాంతరిత వర్ణింపఁబడెను.

గీ....అల్క నధిపుఁ దెగడి యనుశయముఁ జెందు సతి కలహాంతరిత... అని లక్షణమునకు

గీ. వాఁడు నను వీడి యవమానపఱచినాఁడు, నావెతకుఁ గుల్కుచుందువు నీవు మెచ్చ
నతని పక్ష కిదే యేన యరుగుదాన, ననుచు నల్కనుబలె నాడె నబల చెలికి.

అనుపద్యము లక్ష్యముగా సరిపడినది. ప్రౌఢ యగు కలహాంతరిత కానఁ దప్పు చెలికత్తెపై మోపి తా నయి యనునయింప వెడలుచున్న దని భావము.

తరువాతి 6 పద్యములందు స్వాధీనపతికయే వర్ణింపబడెను. నాయిక స్వాధీనపతిక యైనప్పుడు సాధారణముగా నాయకుఁడు అనుకూలుఁడుగా నుండును. కొన్నియెడల భేదింపను వచ్చును. (దక్షిణ ధృష్ట, శఠులలో నేయొకఁడో కావచ్చును.) ఇచట నాయికా నాయకులు కలసి సంచరించునపుడు నాయకుని ముందటను వెనుకను, పార్శ్వభాగములందును నాయిక యనుసరించు విలాసము వైదర్భీరీతిలో, ప్రసాదగుణము మెఱయ ద్రాక్షాపాకమున వర్ణిత మయ్యెను. (చూ. 11 పద్యము మొదలు 16 ప. దాఁక).

పిదప పుష్పాపచయము:— (పూవులు కోయుట) దీనియందు శృంగారము పొంగి పొరల మధురభావములతో వర్ణింపఁబడెను.

ఆ. క్రొత్త పెండ్లియైన కోమలి మో మెత్తి, ప్రియుఁడు బల్మి ముద్దు పెట్టుకొనియెఁ,
బూల గోయు వ్యాజమున నెఱుఁగని యటు, లటు చరించె జాణయగు వయస్య.

అనుపద్యమున నాయిక, స్వీయ, నవోఢ, ముగ్ధ. ముగ్ధ కావున సిగ్గుచేఁ దన సన్నిధి నైన యెడ దొలఁగి పోవునేమో యని చెలికత్తె పూవులు గోయునెపమున దూరమున కరిగినది. తొలఁగుటయే తడవుగా నాయకుఁ డాముద్దరాలి మొగ మెత్తి ముద్దిడుకొనెను నాయిక ప్రౌఢయైనచో చెలికత్తె చెంగట నైనను నాయకుని యుత్కంఠ కార్యరూప మొంద వచ్చును. కావుననే "క్రొత్త పెండ్లియైన కోమలి" అని ప్రయుక్తము. "అభినవోఢవధూ" అని మూలమున నున్నపదమునకుఁ దెలుఁగుఁదన ముట్టిపడ "క్రొత్త పెండ్లియైన కోమలి" యను నాంధ్రీకరణము మెచ్చఁదగినది.

29 సీసమాలికలో:- ఒకచెలి తనతోడ విహరించుచు పతి యొక్కెడఁ గొంతసేపు డాఁగి యుండి, మరల వచ్చి యాచెలి యెదుటనుండి చనుచుండఁగా, వానిని జూచియును, నాచెలి వానిని జూడనట్లే పయ్యెదఁ జాఱఁగా... నెత్తైన కొమ్మ నున్న పువ్వులు కోయు నెపమున మొగము మీఁది కెత్తి యాతని చూడక యాలసించుచుండెను. అంత నెచ్చెలులు "నీపతి యదే యెదుట నున్నాఁ" డని పల్కఁ దెలియనటు నటించి, పూలుకోయుట మాని తొట్రుపాటుతో జాఱిన కట్టుపుట్టము సవరించుకొనుచు, "భయ సంభ్రమములతో భావజు నానచేఁ దమి హెచ్చఁ గిలికించిత మ్మొనర్చె" న దని కలదు. ఇందలి భావసౌందర్యము వర్ణనాతీతము. మూలమున నాలుశ్లోకములం దున్న భావమును మహాదేవకవి 12 సీసపాదములును 4 గీతపాదములు గల యొకమాలికయందు వ్యాఖ్యా నానపేక్షముగాఁ దెనిఁగించెను.

మూలమున "కృత భయపరితోష సంనిపాతం" అను విశేషణము గలదు. దానికి భర్తృసందర్శనముచే భయము సంతోషము నొక్కమాఱు కలిగి యొండొంటితో సంకీర్ణము లైనవి అనిభావము. "అదియే కిలికించితము" అని వ్యాఖ్య చేయఁబడెను. కాని మూలమున "కిలికించితము" అనుపేరు చెప్పఁబడక "కృత భయపరితోష సంనిపాతం కిమపి రసేన రసాంతరం భజంతీ" అని ధ్వనింపఁ జేయఁబడెను. కిలికించిత లక్షణము:- అళు కలుక ముదము నశ్రువుఁ గలిసినఁ గిలికించితము...అని నరసభూపాలీయమునఁ గలదు. ప్రియ సంగమమువలన భయక్రోధ హర్ష బాష్పాదుల సాంకర్యము కిలికించితము- అనెడి లక్షణమునకు మూలమున స్వశబ్దముచే వాచ్యము గాక వ్యంగ్య మగుచుండఁగా మహాదేవకవి వ్యాఖ్యానమందుఁ బ్రతిపదముగా నీయఁబడిన దనియో, స్పష్టప్రతిపత్తికొఱకో, కాని "తమి హెచ్చఁ గిలికించిత మ్మొనర్చె" అని స్వశబ్ద వాచ్య మొనర్చెను. ఆలంకారికు లిట్టిది స్వశబ్ద వాచ్యత్వ మని నిరసింతురు. "వ్యభిచారి రస స్థాయి భావానాం శబ్ద వాచ్యతా,...రసే దోషా స్స్యు రీదృశాః" అని శాస్త్రసిద్ధాంతము.

ఆ పుష్పాపచయ క్రీడయందు నాయికా నాయకులు తమహృదయములఁ గల వలపు ప్రకటింపఁ గోరి యొండొరుల మేనులందు నఖక్షతము లొనర్చుకొనువారు. ఆగోటినొక్కులను మాఘుఁడు మిగులఁ జమత్కారముగాఁ జెప్పెను. ఆగోటినొక్కులు కామినీ కాముకుల హృద్గత మగు కోరికను దెలుపుటకై వ్రాసిన మన్మథ లేఖలయందలి యక్షరము లనెను. ఆయక్షరములు చిగురాకులపై వ్రాసినచో పఠింప శక్యము కాని వగు నని పులకించిన దేహములందు వ్రాసిరఁట. అంతమాత్రముననే ఆయక్షరములయందలి యర్థము స్ఫుట మగుచున్నదఁట. అట్టి మదనలేఖలను బ్రేయసీ ప్రియులు పరస్పరము పంపిరఁట! ఏమి కల్పనము! నారికేళపాక మనఁగా ఇదియే కదా!

"కిసలయశకలే ష్వలేఖనీయాః, పులకిని కేవల మంగకే నిధేయాః
నఖపద లిపయోఽపి దీపితార్థాః, ప్రణిదధిరే దయితై రనంగలేఖాః"

అనిమూలము —

చ. కిసలయ ఖండపాళుల లిఖింపఁ "బఠింప నశక్య" మంచు నొ,య్య సపులకాంగ కంబుల నఖాంకలిపిన్ లిఖితంబు లయ్యు నా, రసిననె ప్రస్ఫుటార్థ మయి రాజిలు మన్మథ లేఖలన్ బ్రియం, బెసఁగ ఘటించుకొందు రితరేతరమున్ బ్రియులున్ బ్రియల్ దగన్.— అని రచింపఁ దగియున్నమ మహాదేవకవి సందేహము లేకుండునట్లు

సీ. తునిసిన చిగురాకులను లిఖించినఁ బఠింపఁగ నసాధ్యమ్ములై పరఁగు ననియుఁ
గేవలమ్మును బులకించిన యంగక, మందఁ గూర్పఁగ ననువౌ నటంచుఁ
గ్రొవ్వాఁడి గోళ్ల నొక్కులె యక్కరములుగా, బమ్మెరగొన వ్రాయఁబడిన వయ్యు
నారసి నంతన యాకళింపఁగ వ్యక్త, మగునట్టి యర్థము అమరు ననియు
నైన మన్మథలేఖ లేయాఁక లేక, యమ్మహీధర వనుల విహారకేళి
వళత నెసలారు యువతీ యువకులచేతఁ బ్రణిహితము లయ్యె నితరేతరమును బ్రీతి.

అని తెనుఁగుఁదనము మెఱయ ననువదించుట మెచ్చఁ దగినది.

ఈరీతిగాఁ బుష్పాపచయకేళియందు రాసిక్యము బహుముఖముల వెల్లడియగునట్లు వర్ణించి, జలక్రీడకు వారి నందఱ నభిముఖులఁ జేసెను. వారు జలక్రీడకు నెండలో వచ్చునపుడు సూర్యకిరణ స్పర్శము విచిత్రముగా వర్ణింపఁబడెను. జలపక్షులను గాని పద్మ కువలయాది జలపుష్పములను గాని వర్ణించునపుడు ప్రకృత యాదవకాంతల విలాసము లావణ్యమును విడిచి లేనే లేవు. పిదప జలకేళి యారంభమున

ఆ. చలికిఁ దలఁకి కలికి సరసియొడ్డునఁ గూరు, చుండు టరసి నవ్వు చువిదఁ కరయు:
గము విదల్చి విలసనముఁ గనువాంఛ మ్యగండు నీట నిలిచి యుండి తడిపె.

ఈపద్యము తెనుఁగుననే తొలుత మొలచినట్లు లేదా? అనువాదమున కీపద్యము మచ్చుతునుక యనవచ్చును. రమ్యమైన భావముతోఁ బ్రసాద గుణభరితమై ద్రాక్షాపాకమున మిలమిలలాడి పోవుచున్నది.

పిదప మగువలు సరసిలో దిగునప్పటి శృంగారచేష్టలును, వారివారి ప్రియులతో సరిసమానముగా జలయంత్రములు పూని యుదకములతోఁ జల్లులాటయును మనోహరముగా వర్ణింపఁబడినది.

మహాదేవకవి మూలమందలి యెట్టి పశిష్టవ్యాకరణ ప్రయోగమునైనను నచ్చతెలుఁగు పదములతోఁ దెలుపఁ గుతూహలి యయ్యు నీక్రిందిపద్యమందలి "అస్మాక, అనపాయిని" యను శబ్దములను మూలమునుండి గ్రహింపక మానలేఁ డయ్యెను.

"ఆస్మాకీ యువతిదృశా మసౌ తనోతి, చ్ఛాయైవ శ్రియ మనపాయినీం కిమేభిః" ఇత్యాది మూలశ్లోకమునకు

క. యువతుల చూడ్కుల కనపాయి విభాపాదకము లయ్యు, నిదె యాస్మాక
చ్ఛవు లవి స్వగుణము గప్పిన, రవరవ మన్నుఁగాటుకలఁ గరంచె జలంబుల్.

అని యాంధ్రీకరణము. మూలమున స్త్రీలింగము లగు ఛాయా, శ్రీశబ్దములకు విశేషణములు గావునను వ్యస్తములు గావునను వానికి విశేషణములగు 'అస్మాక, అనపాయి'

శబ్దములు ఈకారాంత స్త్రీలింగములై "ఆస్మాకీ, అనపాయినీ" అను రూపము లొందినవి. తెలుఁగున నా రెండుతావులందును గర్మధారయముగాఁ జూపనెంచ--- ఆస్మాకీ చ సా విభా-- అనపాయినీ చ సా ఛవిః-- అను విగ్రహవాక్యములను బట్టి "పుంవత్కర్మధారయ జాతీయ దేశీయేషు" అను పాణినీయముచే ఆరెండువిశేషణములను పుంవద్భావము నొంది 'ఆస్మాకచ్ఛవి' యని "అనపాయివిభా" అని యగు నని యావ్యాకరణవిశేషము చూప నెంచి మహాదేవకవి కర్మధారయ సమాసముగాఁ బ్రయోగించెను. ఇట్టి విశిష్ట ప్రయోగము అందందు లేకపోలేదు.

మాఘునకు వక్రోక్తియే కావ్యజీవిత మనిన కుంతకుఁడు గురు వేమో యనిపించును. జలకేళి మాని సరసినుండి తడియాఱని యంగకములతో తీరమునకు వచ్చిన కాంతలఁ గూర్చి

గీ. బొట్టునీరు లేఁగెఁ బోయెను బూలదండ, లంబరము కావులను బాసె, నంగరాగ
మరిగె స్వేదిలంబు వోయిన యార్తినిబలె, జారుతర రూపలుగ జేసె స్మరుఁడు స్త్రీల.

గీ. అంబుసేచన జాత శీతార్తిని బలె, శీతపవన కంపిత మౌచు నూతనాంశు
కమ్ము నవయౌవనోష్మ కర్కశము లైన, కామినీకుచతటములఁ గౌఁగిలించె.

గీ. అంగముల నంటఁ దమ్మంటినట్టి లవణి, మంబు రూ పొంది నట్టుల యంబు లురల
నలపై నాడనేర్చిన వలువకొంగు, లడర జెలిపిందు ప్రియులతో వెడలె సరసి.

ఇందు మొదటిపద్యమున తిలక, కుసుమమాలి, కాంగరాగములు స్నానముచేఁ బోయినను కట్టుపుట్టముల కావిరంగు జలసంపర్కమున దిగిపోయినను, దేహగతమగు కామవిలాసములచే మగల మనసుల నాకర్షించుచున్నా రని భావము. రెండవ పద్యమున తడిసిన కట్టుబట్ట చల్లగాలికిఁ గదలుచుండ స్త్రీలు తమకుచములు కప్పువడునట్లు వయ్యెదగాఁ దాల్చి రని భావము. మూఁడవపద్యమున తడిసిన వగుటచే నంగముల నంటి నీటిబిందువులు రాలుచుండగాఁ నీటిపైఁ దేలియాడు కొంగులు గల కట్టుపుట్టములతో వనితలు తమ ప్రియులతో సరసులనుండి వెడలి వచ్చిరని భావము, ఈమూడువిధము లగు భావములకును మూఁడు విధములగు విచిత్ర కల్పనలు.

సరసిలో దిగిరి. క్రీడించిరి. ఒడ్డునకు వచ్చిరి. అని మూఁడు వాక్యములలోఁ జెప్పఁ దగిన విషయమున కీకల్పనము ఈవక్రోక్తి యెందులకు? అనేఁకు రసికుల కిది విసువు పుట్టింప వచ్చును. కాని భావుకుల కట్లుండదు కావుననే మహాకవు లిట్టి వక్రోక్తి మానఁజాలరు,

అది య టుండుగాక. పిదప సూర్యాస్తమయ చంద్రోదయ వర్ణనములు. నాయికల యలంకరణ వర్ణనము. ఆవర్ణనమున వాసకసజ్జికా నాయికల వైవిధ్యము తెలుపఁబడినది. "ప్రియాగమవేళ గృహముఁ దనువు, సవరించు నింతి వాసకసజ్జ..." అని శృంగార నాయిక లలో నొకనాయిక.

ఉత్సాహ :- ప్రియుఁడు గీము చేరు నని యెఱింగి మేటి జాణలే
యయినఁ జారునేత్ర అలరులందుఁ బూఁతలందు మే
లయిన చేలలందు "నిదియె యదియె యోగ్య" మంచు ని
శ్చయము చేయఁజాల రవియు జానుమీఱి యొప్పినన్. (9-50)

గీ. అతివ కౌఁగిలిసుఖమున కంతరమ్ము, గలుగు నను భీతిచే మెయిగంధ మలఁద
దనవలేపనమే దేహమునకుఁదగున్ను, గరము నిజహృదయేశు సంగమములందు. (9-51)

గీ॥ ఆస్యకమలోద్గత మ్మగు ననిలములను, నాసికారంధ్రమునఁ జొరన్ దనదు పాణి
పల్లవతలంబునను వీచి భామ మోము, తావి గుర్తించి మెల్ల సంతసము గాంచె (9-52)

ఇట్టి స్వభావసిద్ధమును నౌచిత్యపూర్ణము నగు నీభావము తెనుఁగు పద్యమున మిగుల మంజులముగా మెఱయుచున్నది.

పిదప నొక కలహాంతరిత — (అల్క నధిపుఁ దెగడి, యనుశయముఁ జెందు సతి యన్న మాట) పశ్చాత్తప్తయై దూతిని నాయకునికడ కంపుచు— ననుఁ జుల్కన సేయని గతి, మన మున దయఁ జూచు రీతిని మానిని! ప్రియుచెంతను జేరి కుశల మడుగుము, మఱియుఁ దప్పు చేసిన ప్రియు ననాదరము చేసిన యట్టినేనె యాతనిని విడువలేక వెడలితినా, "ఇంతేని యళిమాన మొదవని దానవే నీవు" అని యందు వేమొ? "పొలఁతీ నాథుఁ దిరస్కరించి యటుపైఁ బావంగ లేనైతిగా యలుకన్ ధైర్యముతోడ నాతనిపయిన్ హా" యన్న నీతోడనే వలుకన్ రానిది యెందుసుం గఱదోకో పద్మాక్షిరో! సాహసంబిలుసో, దాననునేను నీతెగువఁ జేయంజాల విక్కంబుగన్" అను మాటలవలన నాయిక తనచెలికత్తె బోధించిన విధమున నాయకునిపై మానము వహింపఁజాలక, యాతఁడు వెడలి పోయిన పిదపఁ బశ్చాత్తాపము నొందుచున్న దని తెలియుచున్నది అంతియ కాదు. వానికడ కేఁగి తప్పులు పట్టకమ్మ యతని నేరంబు లమనన మరయకుంటి మంచు నిశ్చయ మొనరించి దూతి నంపిన దఁట.

'విరహోత్క' యైన నాయికయొక్క దూతి యొకతె, నాయకుని జేరి నాయికయొక్క విరహవేదన నిట్లు చెప్పుచున్నది.

"ఎవఁడు మన్మథుసత్కీర్తి హరించె నతని, యెడఁ బ్రసన్నత వహియించు నిది" యటంచు, నీయెడల నీమ చేఁబలె నీరజాక్షి, నక్కటా! మారుఁ డదయుఁడై ప్రుక్కఁజేసె, అకట యిందీవరాక్షి శోణాధరంబు, కరము వెచ్చని యూర్పులఁ గంది యిగుర, నపుడ వేసిన తమలంపుటాకు కెంపు, రసము వసమర్థమై పోయె ద్రవము గూర్ప, మఱియు-ఎంత పదనైనవో కావి కంతుశరము? అంతరము లేక కర్కశ మగు పయోధ, రములమండల మావరణముగ దాఁగి, వట్టి చెలి మానసంబు చెండాడివైచె. చెడును విష మయి విపరీతసేవవలన, నమృత మైనను వర్వమ్ము వనుట తెల్లము, అమృతజనితంబ యైన హిమాంశు వెల్గు, అతివ దహియించు విరహమునఁ గదఁగి' అని. సంస్కృతమందు గాఢపాకమున గూఢభావనిబిడ మగు మహాకవి వాక్కును మహాదేవకవి తేటతెల్లమగు తెలుఁగుపలుకులలో నన్వయక్లేశ మెంతయు లేనిరీతి విస్పష్టముగాఁ బలికెను.

నవోఢ యనఁ గ్రొత్త పెండ్లికూఁతురన్నమాట. సామాన్యముగా నది ముగ్ధ యయియే యుండును. ఆమె మౌగ్ధ్య మీక్రింది పద్యమునఁ జూడఁదగును.

గీ॥ తనదు వెనుకనుండి దయితుని గురుబింబ, మంతరమునఁ దాల్చి నద్ద మధిక
భరముగల్గి మిగులవడఁకు నవోఢ క, రానమండి యెట్లయైనఁ బడదు".

ఒకనాఁ డద్దమున తనరూపు చూచుకొనుచుండ వెనుకవైపున నాయకుఁడు వచ్చి నిలుచుండెను. అంత నతని ప్రతిబింబము బాల కళిముఖముగా నద్దమునందుఁ గనఁబడఁగా భయకంపములను బొందినది. కాని చేతినుండి యద్దము మాత్రము జాఱలేదు. అద్దములోని ప్రియుని ఛాయ గురుబింబమగుటచే (అవదమునకు పెద్దనీడ యనియు పూజ్యమైన నీడయనియు

నర్థము అగుటచే) భర్తయం దామెకుఁ గల పూజ్యభావమున చేతులు వణఁకుచున్నను, అద్దము బరువెక్కినను ఆమె యాయద్దమును విడువలేదు అని భావము. అంధ్రీకరణము మూలమునకుఁ బ్రతిబింబముగానే యున్నది. కాని యందలిసొగ సేమియు దిగజాఱలేదు. ఈభావము నవోఢ యొక్క ముగ్ధాత్వమును జెప్పక చెప్పుచున్నది.

ప్రణయమును కోపమును శబల మైనయెడ ప్రణయకోప మగు నను నర్థమును జెప్పకయే ఈక్రింది నాయికానాయకుల చేష్టలచేత ఆపదము వ్యాఖ్యానింపఁబడిన సొగసు గాంచఁదగును.

గీ॥ వెలఁది యీసునఁ బతిని మున్ వెడలఁగొట్టెఁ, గదలి వాఁడేఁగుచోఁ గృతకముగఁ దుమ్మె.
దాని కలఁగూ పెఱింగి యాతఁడును నిలిచె, నపశకునశంక వగచుచు నాఁగినట్లు.

పతి చేసిన తప్పిదమునకు నాయిక యీర్ష్య నొంది వానిని వెడలఁగొట్టినది. అతఁడు వెడలుచుండఁగా రానితుమ్ము తుమ్మినది. వరుఁడును "అది దొంగతుమ్ము" అని గ్రహించియు, అపశకున శంకచేత వెడలకున్నట్లు వెడలక నిలిచెనఁట. ఎంత సుకుమారమైన కోప ప్రసాదములు! ఈభావము కంచెను మహాదేవకవి రచన యెంతయో ప్రసన్నముగ నున్నది.

మధుపాన వర్ణనము :— మద మనెడి సంచారిభావ ద్యోతనార్థము కవులు కావ్యములందీమధుపానవర్ణన మొనర్చుచుందురు. "మదము మదిరాదికృత స, మ్మదమోహ వ్యతికరంబు" అని నరసభూపాలీయము. మద్యా ద్యుపయోగజన్మా ఉల్లాసాఖ్యః శయన, హసితాదిహేతు, శ్చిత్తవృత్తి విశేషో మదః ("మద్యపానాదులవలనఁ గలుగునదియు, శయన హసితాదులను గలిగించునదియు నగు నుల్లాసరూప మగు చిత్తవృత్తి విశేషము") అని యొకరును, "సంమోహానందసందోహో మదో మద్యోపయోగజః" (మద్యమును సేవించుటచేఁ గలుగు సంమోహానందముల కలయికయే మదము) అని యొకరును జెప్పుచున్నాడు.

ఇందు మదకరమగు నీమద్యపానము 33 పద్యములలో వర్ణింపఁ బడినది, మధుపానము వలని మదము (క్లైవు) చే నాయికలకు నాయకులయెడఁ గలుగు సందేహములును, కోపములును తొలఁగిపోయి ప్రేమమున నుభయులును సుఖింతు రనుభావ మీక్రింది పద్యమున ప్రస్ఫుటమగుచున్నది.

ఉ. లాలనసేసి సంధియములన్ దగ మానిచి చెప్ప వాల్ప కా
కాలములోనఁ గోపము వికావికలై చనఁ దోలి యాకృతిన్
దాలిచినట్టి ప్రేమఁ గడుఁ ద్రావఁగఁజేసిరి మద్యసారమున్
గ్రోలు నెపంబు వెట్టి తమకొమ్మలఁ దప్పికదీఱఁ గాముకుల్. (10-2)

ఆమధువు గ్రోలునప్పటి ప్రేయసీప్రియుల విలాసములు పరిపరివిధముల నుండు నని కవులు వర్ణింతురు.

గీ॥ ప్రియతమా దత్త మద్యమ్ము ప్రీతిఁ గ్రోలు, ప్రియున కెంతయు రసవంత మయి రహించు
టరుదె?....

ప్రియురాలు కొంచెము ద్రావి ప్రియున కిచ్చినమద్య మెంతయు రసవంతముగా నున్నదఁట. చేతితో నిచ్చినమాత్రనే యంత రుచ్య మయ్యెనే? ముఖముతో నిచ్చినఁ జెప్పన దేమి యన్నట్లు

ఉ. ఏయది మున్ను త్రావినదియేనియు నామధువే యపూర్వమౌ
కాయముఖోలెఁ గ్రొత్తరుచి దాల్చి ప్రియున్ దనియించె నంతటన్

చ్రోయవి గ్రోలివేళఁ బెదవిన్ జనియించిన తీపి దావిలోఁ
బాయక లీనమై కలయఁబాయుట యెన్నఁగ ముఖ్యహేతు వౌ. (10-7)

అను పద్యమున విశదీకరింపఁబడినది. మూలమునకు వన్నె వెట్టిన యనువాదమును, అనువాదమునకుఁ దోవఁజూపిన మూలమును పరస్పర భూష్యభూషణములై మెఱయుచున్నవి.

క్రమముగా మదము (కైపు) హెచ్చి ధాతువునం దణఁగియున్న యర్థవిశేషములను ఉపసర్గము బయలుపఱచునట్లు కామినుల యంగములం దణఁగి యుండిన విలాసములను బయలుపఱచెను. అది వ్యాకరణ శాస్త్రరహస్యము మూలానుసార మాంధ్రీకృతమై యెంతయు మనోహరముగా నున్నది.

క. ధాతు విలీనార్థములకు, ద్యోతక ముపసర్గ మైనయోజ వధూటీ
గ్రా తాంగ లీన లీలా, ద్యోతక మయి మధుమదంబు దోఁచెన్ బెలుచన్.

అను పద్యమువలన మహాదేవకవికిఁ గల శబ్దశాస్త్రపరిచితి ప్రకటమగుచున్నది.

మధుపానానంతరమువ మదముచే నితరకామినులవలెఁ బూర్ణముగా సిగ్గును వదలలేక యొక ముగ్ధ తల వంచియే కనుఱెప్పలు మాత్రము కొంచె మెగనెత్తి పతిముఖమును జూచు చుండె నఁట.

ఈరీతిగాఁ గొందఱు నాయికలకు సిగ్గు పోవుచుండఁ గొందఱు వదలలే దనినట్లు వర్ణింపఁబడెను. మఱియు వలపరించు కాంతలకును, పొలయలుక గన్న కామినులకును సాన్నిహిత్యము సహాయకారి యయ్యెనఁట. అట్లే

చ. "అలుకను మాన్పఁజాలి రతి కాస జనింపఁగఁజేసి, సోగక
న్నులకును రాగవంవవల మాల్కొనఁ జూపుచు, వేగవేగ స
ల్లలితము గాఁగ మానసములన్ గరఁగించి విజాధినాథులం
బలె మదిరామదం బసితవారిజనేత్రల కయ్యె నయ్యెడన్".

అని మధుపాన ప్రసంగము పూర్తియైన పిదప.

సు ర త వ ర్ణ న ము

సురతలీలఁ జెప్పఁ దలఁచి ముందుగా బాహ్యరతి విషయములైన వివిధములగు కౌఁగిళ్ళు, పులకములు, అధరపానము, కుచగ్రహణము, వస్త్రస్రంసనము మున్నగు చేష్టలు వర్ణితము లయ్యెను. పిదప అభ్యంతర సురతక్రియ అగు పురుషాయిత, మణితాది వివిధ క్రియలు వర్ణితము లయ్యెను.

మత్తకోకిల. జారిపల్కులు సీత్కృతంబులుఁ "జాలు న" న్దను పల్కులన్
వేలు దెల్పెడి మూత్కులన్ రతి మీఱు పావురపల్కులన్
తేలఁ జేయుల భౌమ్యు లోలిఁ జలింప మ్రోసెడి మ్రోఁతలన్
బాల కయ్యెను గామసూత్రపు భవ్యలక్ష్యము లయ్యెడన్.

అని యిట్లు కామశాస్త్రగత సూత్రములకు లక్ష్యములుగా మాఘమహాకవి వర్ణించిన శృంగార విలాసము లన్నియు మహాదేవకవి ప్రతిభావిశేషమున గ్రహించి, తన యనువాదమున ప్రతిఫలింపఁజేసెను.

పిదప సురతవేగ సూచకముగా చెదరిన వస్త్రమాల్యాభరణాదులు సురతావసానమున

లజ్జాభరమువలనఁ గలుగు విభ్రమములు, నఖక్షత దంతక్ష తాంకములును వర్ణితము లైనను బునారతమును, రాత్రి యెల్ల జాగరణమును గూడ వర్ణించి కాని కవి యూఱట నందలేదు.

చ. బడలిక దీఱఁగాఁ బ్రథమ భావజకేఁ ళ్యవసాన మైన య
య్యెడలఁ బ్రియుల్ తమిన్ సతుల కిచ్చెడు బిగ్గకవుంగిలింతలే
పడఁతుల కాత్మలందు సుమబాణవికారము రేఁచిపెట్టి దం
దడిగ ద్వితీయ మైన సురతంబునకున్ మొద లయ్యె వెండియున్. (10-88)

మ. మివులన్ లేఁతచివుళ్లతో విరులతో మెత్తందనం బొప్పి మే
లవుసెజ్జల్ విలసిల్లుచున్న నెడ మావం తేని లేకుండఁ గ్రొం
బువువిల్కాని దురంబునన్ గెరలు పువ్వుంబోండ్ల కాళయ్యలం
దవురా! యొక్కక్షణంబునున్ క్షణద తానై పండుకో నీ దయో! (10-89)

అని వీరరసమున కంగమైన శృంగార మిట్లు సాంగోపాంగముగా వర్ణింపఁబడిన యీ మహాకావ్యమువంటి దింకొకటి లే దేమో యనిపించుచున్నది. కావుననే మల్లినాథసూరి క్షుభ్య ద్భావతరంగిత మగు రససుధాపూరముగా నీకావ్యమును బేర్కొనెను.

తక్కిన యంగరసములైన హాస్య, రౌద్ర, బీభ, త్సాద్భుత, భయాన కాదు లగు రసములు స్పృశింపఁబడినవే. కాని యింత విపులముగా విభా, వానుభావ, సాత్త్విక, వ్యభిచా ర్యాదులు పరిపూర్ణముగాఁ జెప్పఁబడినాట్లు కన్పట్టదు.

హా స్య ము.

చ. వింతగ నవ్వి రొక్కవతి ప్రేక్షకు లెల్లఁ గరేణు భీతయై
గంతులు వైచుచున్ బఱచు గర్దభి వీఁపున జీనువాసి, యొ
క్కంతిపురంపు టింతి గళితాంబర మైన నితంబబింబ మొ
క్కింతయు మాటికో నెఱుఁగకే యిలఁ గూలుట గాంచి యెంతయున్. (7-7)

యాదవసేనల ప్రయాణమున నొక యంతఃపురకాంత యొక యాఁడుకంచరగాడిద నెక్కి బయలుదేఱఁగా అగర్దభి యేనుఁగునకు భయపడి గంతులు వేయుచుఁ బరుగెత్తఁగా, దాని వీఁపున నున్న యాకాంత పిఱుఁదులనుండి జాఱిన కట్టుబట్టను సవరించుకొననైనను లేక దిస్సమొలతోఁ గ్రిందఁ బడఁగా నామెను జూచిన వా రెల్ల గొల్లుమని నవ్విరఁట. ఈహాస్యము కొంచెముగా నవధులు దాఁటిన దనిపించుచున్నది.

రౌ ద్ర ర స ము.

ధర్మజుని యాగమున శ్రీకృష్ణున కర్ఘ్య మి మ్మన్న భీష్ముని, కృష్ణుని శిశుపాలుఁడు నిందింప విని భీష్ముఁడు

ఉ. ఈసభ నచ్యుతార్చనము నేను విధించుట కెవ్వఁ డోర్వలేఁ
డాసభికుండు వింట గొనయమ్మును నెక్కిడి డాయ రావలెన్
రోసము పీస మున్నమదరుల్ తలఁగాచికొనుండు నేలపై
వేసిన యీమదంఘ్రి నిదె పెట్టెద నౌదల నింద డారయన్.

అని పల్కినపల్కులందును, అపల్కుల కులికిన శిశుపాలపక్షపు రాజులచేష్టలందును శిశు పాలుని దూత కృష్ణుఁడున్న సభకు వచ్చి భీష్ముని గృష్ణుని నిందింప వినిన పాండవపక్షపు రాజులయు కృష్ణునిపక్షపురాజుల చేష్టలందును రౌద్రము మూర్తమైనట్లు వర్ణింపఁబడినది.

కరుణరస మొక్కటిదక్క, బీభత్సాద్భుత భయానక రసములు యుద్ధరంగమున విపులముగా వర్ణింపఁబడినవి. శాంతమును రసమే యను పక్షమున ప్రథము సర్గమునందు వర్ణింపఁబడిన నారదుని యాకారమందు వ్యక్తమగుచున్నది. కావుననే శిశుపాలవధ కావ్యము రససుధాపూర మైనది.

గు ణ ము లు.

ఇందు ఓజస్సు నామమాత్రము గాని ప్రసాద మాధుర్యము లను రెండు గుణములు పరిపూర్ణములు.

రీతులఁ బరికింప గౌడీరీతి దక్కఁ దక్కిన పాంచాలియు నన్నిటిని మించి వైదర్భియు సర్వత్ర గనఁబడును. గ్రంథవిస్తరభీతిచే వానిని బరికించుభారము పాఠకులకే వదలి, ప్రబంధమున కుండవలసిన యష్టాదశవర్ణనలఁ గూర్చి కొంచెము సూచించెదను.

"నగ రార్ణవ శై లర్తు చంద్రా ర్కోదయ వర్ణనైః
ఉద్యాన సలిలక్రీడా మధుపాన రతోత్సవైః
విప్రలంభై ర్వివాహైశ్చ కుమారోదయ వర్ణనైః
మంత్రద్యూత (దూత్య. పా.) ప్రయా ణాజి నాయ కాభ్యుదయైరపి.
అలంకృత మసంక్షిప్తం రసభావ నిరంతరం
... ...
కావ్యం కల్పాంతరస్థాయి జాయేత సదలంకృతి
న్యూన మ ప్యత్ర యైఃకశ్చి దంగైః కావ్యం న దుష్యతి".

అని కావ్యాదర్శమున దండ్యాచార్యుఁడు చెప్పిన కావ్యవర్ణనములలో వివాహ కుమారోదయ వర్ణనములవంటి వేయొకటి రెండో తక్కఁ దక్కిన యావద్వర్ణనలతో నీమాఘకావ్యము నిండి యున్నది.

అట్టికావ్యము నంతయు యథామూలముగా నాంధ్రీకరింపఁ బూని కృతార్థత గన్న మహాదేవామాత్యుని ప్రతిభా వ్యుత్పత్తులఁ గూర్చి యెంత వ్రాసినను బూర్ణము కా దని యందందు సూచించి యున్నాను. ఛందోవిషయమునను సంస్కృతాంధ్ర భాషా విషయము లందును గల విశేషములు భూమికయందు గరిమెళ్ల...శర్మ చూపి యుండుటచే వానిని బునరుక్తముగా నేను జెప్పమానితిని. దైవానుగ్రహమున కీ॥ శే॥ మహాదేవామాత్యుని సూతసంహితయు, చంపూరామాయణమును గూడ నచిరకాలమున ముద్రితమై వెలువడుఁగాక యని నాకోరిక.

మా ఘు ని అ ర్థాం త ర న్యా సా లం కా ర ము.

"ఉపమా కాళిదాసస్య భారవే రర్థగౌరవమ్,
దండినః పదలాలిత్యం మాఘే సంతి త్రయో గుణాః"

అనెడి సూక్తిచే కాళిదాసువలె ఉపమాలంకారవిశేషమును, భారవివలె నర్థగౌరవమును, దండివలె పదలాలిత్యమును గలుగ మాఘుఁడు కావ్యరచన మొనర్పఁగలఁ డనియే కాని కేవలము అర్థాంతరన్యాసములనే హెచ్చుగాఁ గూర్చు నను వాడుక లేకున్నను ఆధునిక విమర్శకులు కొందఱు మాఘుని యర్థాంతరన్యాసములం దొక ప్రత్యేకత కల దనినారు,

కాని ఆప్రత్యేకత వారు వివరింపలేదు. ఆదృష్టితోఁ బరీక్షించిన నందలి కొంత విశేషమైనను కనబడునుగదా యని యత్నము.

శిశుపాలవధ కావ్యమున మొత్తము 1679 శ్లోకములు గలవు. అందు రమారమి 80 శ్లోకములందు మాత్రము అర్థాంతరన్యాసము కనఁబడును. అంతమాత్రమున నంత ప్రసిద్ధికలుగదు. కాని వానియందు చమత్కారమో లోకజ్ఞతయో లేక రెండునో యుండవలె నని యాశించతము.

తర్కన్యాయ సిద్ధము అగు నలంకారములలో అర్థాంతరన్యాస మొకటి. సామాన్యముచే విశేషము గాని, విశేషముచే సామాన్యము గాని, కార్యముచే కారణము గాని, కారణముచే కార్యము గాని యెచట సమర్థింపఁబడునో అచట అర్థాంతరన్యాస ముండు నని చతుర్విధముగా లాక్షణికుల విభాషము.

1 ఆశ్వాసము- 14 పద్యము. ఇందు ఆదిపురుషుఁ డగు కృష్ణుఁడు తనయింటికి అతిథియై వచ్చిన నారదుని యథావిధిగా పూజించెను. అనునది ప్రస్తుత మగు నర్థ విశేషము. కృష్ణుఁడు జగదాది పురుషుఁడు. అట్టివాఁడు నారదునివంటి యొకతపస్విని పూజించుట యేమి అను నర్థమునందలి యసంగతిని సమర్థించుటకై- "అందఱకును బూజ్యులైన మహానుభావు లెంతయో పుణ్యము చేసికొన్నవారి యిండ్లకుఁ గాని రారు." అను లోకసామాన్య మగు నర్థముచే సమర్థింపఁబడినది. కావున ఈపద్యమున అలంకార మర్థాంతరన్యాసము. లోకమున గృహమునకు వచ్చిన అతిథులను పూజింపవలెను అను సామాన్యవిధి ప్రకారము కృష్ణుఁడు నారదుని పూజించె నని తెలియుచున్నది.

1. ఆ. 17. లో. "వచ్చిన నారదునకు కృష్ణుఁ డర్ఘ్యాదుల నొసఁగి తృప్తిపఱచె" ననునది ప్రస్తుత మగు నర్థము. నారదుని సంతృప్తి కృష్ణున కావశ్యక కృత్యము. మహాత్ముల యాశ యేమన- ఆర్యజనులను తమవారిగాఁ జేసికొను యత్నమే. అను సామాన్యవాక్యముచే నారదుని పూజ్యభావమును, కృష్ణుని పూజ్య పూజాపరత్వమును వెల్లడి యగుచున్నవి.

1. ఆ. 67. లో:- తన్నుఁ జంపుటకే భగవంతుఁడు రామాకారముతో నరుఁడై పుట్టె నని తెలిసియు, రావణుఁడు సీతను విడనాఁడ డయ్యెను. ఏ మన లోకములో అభిమానధనులు తాము పట్టినది మంచిదైనను చెడ్డదైనను విడువరు. ఆకారణముచేత సీతను విడువలేదు. అను కార్యము సమర్థింపఁ బడినది. కావున నిందు కారణముచేత కార్యము సమర్థింపఁబడిన యర్థాతరన్యాస విశేషము.

1. ఆ. 72. లో శిశుపాలుఁడు వెనుకటి జన్మములందువలెనే జయేచ్ఛచే లోకుల నిప్పుడును బాధించుచున్నాఁడు. అనునది ప్రకృతార్థము. ప్రాణి యెన్నిజన్మము లెత్తినను ప్రకృతి (అనఁగా స్వభావము) మాత్రము విడువదు. అను లోకసామాన్యార్థముచే సమర్థింపఁ బడెను. కాన నర్థాంతరన్యాసాలంకారము. అం దొకవిశేష మే మన- ప్రాణికి వెనుకటి జన్మమునందలి స్వభావము విడువదు. అను నది ప్రత్యక్షము కాని విషయము. దానికై పతివ్రత జన్మాంతరమునఁగూడ తనపతిలోకములనే పొందు ననెడి శాస్త్రసిద్ధ మగు ప్రసిద్ధోపమానము చెప్పఁబడుటచే నట్లే జన్మాంతరమునను ప్రకృతి ప్రాణిని విడువ దను శాస్త్రప్రత్యక్ష మగు సామాన్యార్థముచే సమర్థింపఁబడినది. కాన అర్థాంతరన్యాసమయ్యెను.

1. ఆ. 73. లో. శిశుపాలుఁడు దైవముచే తిరస్కరించెను. కాన వానిని నీవే యవశ్యము చంపవలెను. అనునది ప్రస్తుత మగు నర్థము. దుష్టవర్తనముచే పాపము పండిన వానిని ఉత్తములగు శూరులు విడువక చంపివేయఁదగుదు రను సామాన్య మగు నర్థముచే ప్రస్తుతార్థము సమర్థింపఁబడెను. కాన అర్థాంతరన్యాసము.

ఇచట నీయలంకారమున, పాపాత్ముఁడు కావున శిశుపాలుఁ డెట్లును చచ్చును. నీవు నిమిత్తమాత్రుఁడ వైననే చాలును. అనుభావమే పైరీతిని చమత్కరింపఁబడినది. కాన అలంకారత్వము కలిగినది.

ఈరీతిగా ఉపమోత్ప్రేక్షాద్యలంకారములు యంతరాంతరములం దీయలంకారము గంభీరార్థముతో చమత్కృతిజనకమై గ్రంథ మంతటను గనఁబడును.

వాని నన్నిటిని వరుసగా వివరింపఁబూనుట గ్రంథవిస్తరహేతు వగు నని వాని వాని సంఖ్యలతో (వ్యాఖ్యయందు మల్లినాథసూరి చెప్పినవాని ననుసరించి) చూపెదను.

(2) ఆశ్వాసము 13, 57, 72-పద్యములలోఁ గలదు (అందు 72లో సామాన్యము విశేషముచే సమర్థింపఁబడినది).
(3) ఆశ్వాసము. 29, 31, 37. (ఇందు 31 లో శ్లేషోత్థాపితము.)
(4) ఆ. 77, 63. (5) ఆ. 6, 14, 19, 27, 41, 42, 44, 47, 56, 57.
(6) ఆ. 43. (7) ఆ. 1, 23, 29, 32, 39, 41, 44, 47.
(8) ఆ. 7, 10, 12, 18, 20, 22, 28, 46, 54, 55, 57, 58, 60.
(9) ఆ. 5, 6, 12, 16, 23, 29, 33, 43, 44, 57, 68.
(10) ఆ. 18, 21, 28, 79.
(11) ఆ. 25, 33, 35, 57, 59, 64. (64. పద్యము మూలమందుఁ గల 'హీ' శబ్దప్రయోగమునకు భోజుఁడు 3 లక్షలు బహూకరించె నఁట.)
(12) ఆ. 32. (13) ఆ. 17. (15) ఆ. 1, 22, 50, 51, 53, 94, 98.
(17) ఆ. 15. (18) ఆ. 22, 63, 65; (19) ఆ. 113.

మొత్తము రమారమి 80-పద్యములం దీయర్థాంతరన్యాసము గనఁబడుచున్నది.

అలంకార నిర్ణయము రత్నపరీక్ష వంటిది. వ్యాకరణముచే శబ్దనిర్ణయము చేసినట్లు, అలంకారశాస్త్రముచే కొన్ని కొన్ని తావులందు "ఇద మిత్థ" మ్మని అలంకారము నిర్ణయించుట కష్ట మగును. మచ్చునకు ఈకావ్యము ప్రథమాశ్వాసము 12 పద్యమునందు "క్రిందికి వచ్చుచున్న రవిరీతి" అను దాని మూలమున 'పతత్పతంగ ప్రతిమః' అని కలదు. మల్లినాథుఁడా శ్లోకవ్యాఖ్యయందు- "పతత్పతంగప్రతిమ ఇత్యత్ర పతంగస్య పతనాసంభవా దియ మభూతోపమేతి ఆచార్య దండి ప్రభృతయో బభణుః, అతఏవ అప్రసిద్ధస్య ఉపమాన త్వాయోగా దుత్ప్రేక్షేత్యాధుని కాలంకారాః" అనెను.

"ఆకాశమునుండి క్రిందపడుచున్న సూర్యునివలె నాకసమునుండి నారదుఁడు భూమికి దిగుచుండెను" అనుటవలన సూర్యపతన మభూతము (ఎన్నఁడును జరుగనిది) కాన "అభూతోపమ" అని ఆచార్య దండి ప్రభృతు లనిరి. అప్రసిద్ధమున కుపమానత్వము కలుగదు. కాన ఉత్ప్రేక్ష యని నవీనాలంకారికు లనిరి. అవి నిర్ధరింపలేక మతద్వయమును చూపి విడిచిపెట్టెను.

మల్లినాథుఁ డిట్టి విచారణ మీకావ్యవ్యాఖ్యయందే కాక యితరగ్రంథముల వ్యాఖ్యలందును చేయవలసివచ్చినది. కావున నీప్రసంగము నింతతో ముగించుచు దిక్ప్రదర్శనముగా నాయొనర్చిన యీసమీక్షయందేవేని లోపము లున్నచో నాసాహసమును మన్నింప సహృదయులగు విద్వత్ప్రకాండుల వేడుచున్నాను.

స్వ వి ష య ము.

కొత్తపేట వాస్తవ్యులును, సుప్రసిద్ధ హోమ్యోపతి డాక్టరులును మాత్రమే కాక అనేకము లైన హోమ్యోపతి వైద్యగ్రంథములను ఆంగ్లమునుండి సులభ మగు తెలుఁగు భాషలోనికి పరివర్తన మొనర్చి యావదాంధ్రమున ప్రఖ్యాతు లైన నామిత్రులు శ్రీయుత వేమవరపు వేంకట రమణ శర్మగారు, తమ సన్నిహిత బంధువు లగు శ్రీ బుద్ధవరపు మహాదేవ కవిగారు- కవితావిశారద బిరుదాంకితులు- మాఘ మహాకవి కృతమగు సంస్కృత శిశుపాలవధ కావ్యము నాంధ్రీకరించి, ముద్రింప యత్నించుచు కీర్తిశేషు లైనా రనియు, వారి ధర్మపత్ని శ్రీమతి మంగాయమ్మగా రది ముద్రిత మైనచో కనులార చూడఁగోరుచున్నా రనియుఁ, దెలిపి చిత్తుప్రతిగా నున్న యాకావ్యము సరిచూచి పెట్టుఁ డని మైత్రీపురస్సరముగా ఆ భారము నామీఁద మోపినారు. మిత్రుల వాక్యమును త్రోసిపుచ్చ లేక యీ మహాసాహసకృత్యమునకుఁ బూనక తప్పినది కాదు. శ్రీమతి మంగాయమ్మగారి ఆజ్ఞాప్రకారము శ్రీ వేంకటరమణశర్మగారు తమ హానెమాన్ ప్రింటింగ్ ప్రెస్సు నందు మిక్కిలి శ్రద్ధతో గ్రంథ మంతయు ముద్రించి, రూపకల్పనము చేసినట్లే నాచేత సమీక్షను, గరిమెళ్ల అచ్యుత సత్య శేషగిరి సోమయాజి శర్మ చే భూమికను వ్రాయించి, వానికిని రూపకల్పనము చేసినారు.

చిత్తుప్రతి సవరణలోను, ముద్రణకాలమున అచ్చుసవరణలోను, నాకంటెను రాత్రిం దివము శ్రద్ధ వహించి నాబరు వంతయు వహించిన చి॥ గరిమెళ్ల అచ్యుత సత్యశేషగిరిసోమయాజి శర్మ నాకంటె వయసున చిన్నవాఁ డగుటచే నతనిని హృదయపూర్వకముగా ఆశీర్వదించుచు శ్రీ వేంకటరమణ శర్మ గారికిని, శ్రీమతి బుద్ధవరపు మంగాయమ్మ గారికిని, వారి వారి పుత్ర పుత్రికా పరంపరకును నిరంతర శుభాభ్యుదయములు గలుగున ట్లాశాసించుచున్నాను.

ఇట్లు
విద్వజ్జన విధేయుఁడు,
వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి.

కొమానపల్లి,
కోనసీమ,
26—1—1974.

భూమిక

శ్రీ రామచన్ద్రాయ నమః

కం. శ్రీమహిళావరు హరు నజు
ద్వైమాతురుఁ గొలిచి బుధ కవరకవ్యాంధ్ర
శ్రీమాఘకావ్యమునకున్
భూమిక రచియింతు సుకవి బుధజన కరుణన్.

కం. "హాటకగర్భ వధూటీ, లాటన చలితాంఘ్రి నూపు-రారావశ్రీ
పాటచ్చరములు తేనియ, తేటలు మాకూచిమంచి తిమ్మయ మాటల్".

అని సమకాలికకవులచే మన్ననలు వడసి వాసవదత్తాపరిణయము, సేతుఖండము, గౌరీ కల్యాణము మొదలగు కృతులు రచించిన వక్కలంక వీరభద్రకవికి సహపాఠియై దెందులూరి లింగనారాధ్యునొద్ద సకలవిద్యలను గఱచి, పరసకవితాసామ్రాజ్య పట్టభద్రుఁడై (1) రుక్మిణీ పరిణయము, (2) రాజశేఖరవిలాసము, (3) సింహాచల మహాత్మ్యము, (4) సర్పపుర మహాత్మ్యము, (5) శివలీలావిలాసము, (6) రసికజనమనోఽభిరామము, (7) సారంగధర చరిత్రము, (8) సాగరసంగమహాత్మ్యము, (9) కుక్కుటేశ్వరశతకము, (10) సర్వలక్షణసార సంగ్రహము, (11) అచ్చతెలుఁగు రామాయణము, (12) అచ్చతెనుఁగు నీలాసుందరీ పరిణయము మొదలగు మన్ననగుల ప్రబంధములను రచించి, తనకృతులను జీవితమును బీఠికాపుర కుక్కుటేశ్వరునకే యంకితము గావించి, యప్పటి పిఠాపురప్రభువగు రావునీలాద్రి మాధవనృపాలునిచేఁ బూజితుఁడై "కవిసార్వభౌమ" బిరుదము నంది, చరమదశలో సన్న్యసించి కుక్కుటేశ్వర స్వామి సన్నిధిలో శివసాయుజ్యమొందిన కూచిమంచి తిమ్మకవి పేరెఱుంగనివా రాంధ్రభాషా పరిచితులలో నరుదు. ఆమహానుభావుఁ డేశుభముహూర్తమునఁ దనకృతులకు శ్రీకారము చుట్టినాఁడో గాని వారివంశమున నేఁటికిని కవితానర్తకి నృత్యమొనర్చుచునే యున్నది.

-: కూచిమంచి కవి పరంపర :-

ఈకవి తమ్ముఁడగు కూచిమంచి జగ్గకవి సుభద్రాపరిణయము, జానకీపరిణయము, సోమదేవరాజీయము, ద్విపదరాధాకృష్ణ చరిత్రము, చంద్రరేఖావిలాపము మొదలగు కృతులను రచించినాఁడు. జగ్గకవి మనుమఁడగు కూచిమంచి వేంకటరాయఁడు సుకవిమనోరంజనమను ఛందోలక్షణగ్రంథమును రచించినాఁడు. ఈవంశములోనే కూచిమంచి సోమసుందరకవి జనించినాఁడు. వీరు కౌండిన్యసగోత్రులు. తూర్పుగోదావరి యందలి పలివెల గ్రామము వీరి నివాసభూమి. వీరిపూర్వులలోఁ దిమ్మకవియే కాక, తక్కినవారు గూడ భగవద్భక్తులు, పండితులునై నట్లు

సీ. నిజసుతాయిత భవా-నీకుఁ డుగ్రజపాల, పేర్చరా జేవంశ-నిభవకర్త
యను వసుధీశివై-కొల్పెకుల్ పేరరాట్, పృథురాజు లేకులా-బ్ధిని జనించి

రష్టది జ్ఞాగగ్ర-యాయి సీతారామ, శాస్త్రి యేయన్వయ-జలధిఁ గలిగె
నృపతి సత్కృతి నిరా-దృతి తిమ్మకవిసార్వ, భౌముఁ దేసంతతి-హార్ధిఁ బొడమె
తే॥ నే యఖిజనార్థి గోపాల-కృష్ణమంత్రి, గలిగె సంతతి విచ్ఛేద-విలయ జలధి
మగ్న గోపాలపుర సుసం-స్థాన భూస, ముద్ధరణ దంష్ట్రిమూర్తి సముజ్జ్వలహరి.

అను కుమారసంభ వావతారికాపద్యములను బట్టి తెలియుచున్నది. కుమారసంభ వావతారికయందు వీరివంశక్రమమి ట్లీయఁబడినది.

కూచిమంచిభైరవార్యునకు సుందరరాముఁడు భూపామాత్యుఁడును జనించిరి. సుందరరామునకు భూపతియు, రాజప్పయు నుదయించిరి. భూపతికి సరరాజు, రామనయుఁ బుట్టిరి. సరరాజునకు సోమన పుట్టెను. సోమనకు సత్యనారాయణ పుట్టెను. రామనకు సుబ్బరాయుఁడు, సరరాజు, భూపతి, నరసామాత్యుఁడు నను నల్వుర పుత్త్రులు గల్గిరి. రాజప్పకు వేంకటరామదీక్షితుఁడు, పుల్లయామాత్యుఁడు గల్గిరి. వారిలో వేంకటరామదీక్షితునకు రాజప్ప, వీరరాజు జన్మించిరి. రాజప్పకు గోపాలకృష్ణమంత్రి సుతుఁడయ్యెను. వానికి వేంకటరావు పుట్టెను. వీరరాజునకు సూర్యనారాయణ యుదయించెను. పుల్లయామాత్యునకుఁ దనయర్థాంగియగు వెంగమాంబిక యందు సోమసుందరుఁడు జన్మించెను. ఈ సోమసుందరునిగూర్చి కుమారసంభవము నందిట్లు చెప్పఁబడినది.

సీ. తన పరిథమార్ణి తా-ర్థమునఁ గొన్న ధరాంశ, ముల సస్యపూర్తి వి-పులిత కొనసంగెఁ
దాఁ దరందా రైన-తటి బహుద్విజుల చేల్, మాన్యంపుఁ బట్టాల- మలయఁ జేసెఁ
జేనఁ బెరఁటఁ బండు- శ్రేష్ఠార్థతతినెల్లఁ, బుడికె నెప్పటికప్డె- భూసురులకుఁ
బ్రస్థానములు మూఁడు- రసనాగ్రి మందుంచి, బ్రహ్మంబు కరబద-రం బొనర్చె
తే. విమలమతి దేశకాలపా-త్రముల నరసి, విధివిహిత సర్వదానముల్- పేర్మి సలిపె
ధరణి నుతి కెక్క- సప్తసం-తతులు నిలిపె, నట్టి కృతిపతి కెవ్వరీ- డఖిల జగతి.
క. చేయని సద్దానము, వి, చ్చేయని తీర్థమ్ము వఠన-నేయని గీర్వా
ణీ యాంధ్రగ్రంథము లే, దా యనఘున కంద్రు తజ్ఞ- లగు విబుధవరుల్.

ఈ సోమసుందరయ్య పండితుఁడు, కవి. శ్రీ కొప్పులింగేశ్వరస్వామి భక్తుఁడు. ఈయిన కవిత్వము ధారాళమై భక్తిరసము పెల్లుబుకుచుండును. ఈయన నాలుగు కృతులు రచించినారు.

-: శ్రీ కొప్పులింగేశ్వర శతకము :-

మ. మరుకేశిన్ ముసు వేశ్య కిచ్చిన భవ-న్మాల్యంబె పూజారి దా
నరగన్ భూపతి కివ్వ నందొక శిరో-జంబున్నఁ జర్చింపఁగాఁ
బరఁగన్ వాఁడది స్వామిదే యని వచిం-పన్ వాని రక్షింప నీ
శిరమం దప్పుఁడు కొప్పు దాల్చితటయో- శ్రీ కొప్పులింగేశ్వరా!
మ. అరమేనన్ జవరాలు పెన్జడలలో- నవ్వేలుపుం జాలు వ
ల్వ రహిన్ బెబ్బులితోలు చందురుని న-వ్వంజాలు మైడాలు చే
నరుదౌ ముమ్మొనవాలు వెండిమల చె-ల్వౌ ప్రోలు గ్రాలంగ బల్
సిరి మీఱన్ జగమేలు మేటి దొరవో- శ్రీ కొప్పులింగేశ్వరా!

దీనిని బలివెల దేవస్థానము వారు ప్రకటించిరి.

-: భ క్తి చిం తా మ ణి శ త క ము :-

మ. విలస ద్దార్ఢ్య తురంగ! రంగ దజహ-ద్విజ్ఞాన యోగాతి ని
ర్మల యోగి ప్రియసంగ! సంగర రిపు-ప్రాణాని లాహార కృ
ద్బలవద్బాణ భుజంగ! జంగమ పురీ- దాహ క్రియాచంగ! ప
ల్లవ పుష్పాంబుజ సంగిభృంగ! శివ! సాంబా! భక్తచింతామణీ.

శా. రిక్తాహారుఁ డొకండు పేర్మి శివరా-త్రి న్వేశ్యతోఁ గూడి సం
స క్తిం దత్కుచసీమ నీకు నొకపు-ష్పం బుంచి యర్చించినన్
ర క్తిం బ్రోచితి వౌర భక్తసులభ- ప్రఖ్యాతి నీయందె సు
వ్యక్తంబైనది గాని లేదెచట సాం-బా భక్తచింతామణీ.

దీనిని వావిళ్ళవారు ప్రకటించిరి.

-: శ్రీ కొ ప్పు లిం గే శ్వ ర ద ం డ క ము :-

ఇందు వేశ్యా నిర్ముక్తమగు మాల్యముచేఁ బూజించిన పూజారిని రక్షించుటకు శివుఁడు కొప్పును దాల్చిన కథ హృద్యముగా వర్ణింపఁ బడినది. ఇది యీ గ్రంథాంతమునఁ జేర్పఁబడినది.

-: శ్రీ మ దు మా కొ ప్పు లిం గే శ్వ ర కీ ర్త న లు :-

భక్తిని వేదాంతమును బోధించుచుఁ గొప్పులింగనిపై వ్రాయబడిన 108 కీర్తనల గ్రంథము.

17 వ కీ ర్త న.

1. శివయోగము దాఁ జేసిన వానికి! వివిధ కర్మములు వెయ్యేలా?
భవహర యనుచును బలికిన వానికిఁ! బరనిష్ఠలతోఁ బనియేలా? ॥శివ॥

2. క్షితిఁ దలిదండ్రుల సేవఁ జేసినను! నితర సురార్చన లిఁకనేలా?
పతి దైవంబని భావించిన సతి! కితరవ్రతంబుల కత లేలా? ॥శివ॥

3. అరయఁగ నమృతం బానిన వానికిఁ బరివరి మందుల పనియేలా?
పరతత్త్వార్థం బెఱిఁగిన జ్ఞానికి మఱి కర్మారంభము లేలా? ॥శివ॥

4. ప్రీతిగ శివు నర్చించిన వానికి ఖ్యాతపదవు లడుగఁగ నేలా?
చేతిలోన నవనీతము పెట్టుక నేతికొఱకుఁ జింతిల నేలా? ॥శివ॥

5. ఇలను గొప్పు లింగేశుని భక్తిని గొలిచిన సిరులకుఁ గొదు వేలా?
తలఁపున సుందరదాస రక్షకుఁడు గలిగిన బలు భాగ్యము లేలా? ॥శివ॥

కీర్తన—95. తోడిరాగము. (మంగళహారతి).

పార్వతీ మనోహరాయ బాలచన్ద్ర శేఖరాయ, సర్వలోక వన్దితాయ జయ సుమఙ్గళమ్.
భానుకోటి భాస్వరాయ పాలి తేన్ద్రిరేశ్వరాయ, దీనలోక బాన్ధవాయ దివ్య మఙ్గళమ్. ॥పార్వతీ॥
కాలగర్వ భఞ్జనాయ కలిజనైక రఞ్జనాయ, నీలనీల కన్ధరాయ నిత్య మఙ్గళమ్ ॥పార్వతీ॥
ఆగమాన్త సంస్తుతాయ యోగిహృదయసంస్థితాయ, భోగిరాజ కఙ్కణాయ భూరి మఙ్గళమ్॥పా॥
వినతభక్త రక్షణాయ విమతదైత్య శిక్షకాయ, మనసిజాఙ్గ దాహకాయ మహిత మఙ్గళమ్॥పా॥
అమల కొప్పులిఙ్గ నామ సుమహితాయ పలివెలపుర, విమలదివ్య మన్దిరాయ విజయమఙ్గళమ్॥పా
సోమసున్దరాన్తరఙ్గ కామితాఖిల ప్రదాయ, శ్రీమదిన్దు శేఖరాయ సిద్ధ మఙ్గళమ్॥ పార్వతీ॥
దీనిని గూడఁ బలివెల దేవస్థానమువారు ప్రకటించిరి.

వీరిశతకములు రామదాసు గారి దాశరథిశతకమును గీర్తనలు రామదాస కీర్తనలను దలంపునకుఁ దెచ్చును. దాశరథి శతకమును గీర్తనలను రచించి భద్రాద్రిరాముని సేవించి కంచర్లగోపన్న గారు రామదాసులై తరించినట్లే కొప్పులింగేశ్వర, భక్తచింతామణి శతకములు, కొప్పులింగేశ్వర దండకము, కొప్పులింగేశ్వర కీర్తనలు రచించి శ్రీ కొప్పులింగేశ్వర స్వామిని సేవించి సోమసుందరకవిగారు కొప్పులింగేశ్వరదాసులై తరించినారు. సోమసుందరకవి ధర్మపత్ని వేంకమాంబ. ఈ పుణ్యదంపతులకు సాంబశివుఁడు, సదాశివుఁడు, మహాదేవుఁడు నను మువ్వురు పుత్త్రులు జన్మించిరి. వీరిలో సాంబయ్యాగారు సాహిత్యనిష్ణాతులు. కవిత్వము నందు సిద్ధహస్తులు. వీరు కాళిదాసమహాకవి రచించిన కుమారసంభవ మహాకావ్యమును యథామాతృకముగా నాంధ్రీకరించిరి. మొదటి యెనిమిది సర్గములు గలపుస్తకము 1926 లోఁ బ్రకటింపఁ బడినది. తక్కిన తొమ్మిది సర్గములు నచ్చు కావలయును. వీరి యనువాదశైలి తెలియుటకుఁ గొన్నిపద్యములు.

శ్లో॥ త్వమేవ హవ్యం హోతాచ, భోజ్యమ్భోక్తా చ శాశ్వతః
వేద్యశ్చ వేదితా చాఽసి, ధ్యాతా ధ్యేయశ్చ యత్పరమ్ ॥ (2–15).

క. హోతయు హవ్యము నీవే, జ్ఞాతయు జ్ఞేయంబునున్ స-నాతన విభవా
ధ్యాతయుఁ బరమ ధ్యేయము, నోతంద్రీ నిత్యభో క్త-యును భోజ్యంబున్.

శ్లో॥ ప్రతిగ్రహీతుమ్ ప్రణయిప్రియత్వాత్, త్రిలోచన స్తా ముపచక్రమే చ:
సమ్మోహనం నామ చ పుష్పధన్వా, ధను ష్యమోఘం సమధత్త బాణమ్॥ (3–66).

శా. దానిం గై కొనఁ జూచె భక్తజనవా-త్సల్యంబునన్ శంభుఁ డా
లోనన్ సూనశరుండు వింటఁ దొడిగెన్- లోకత్రయీ జంతు సం
తానానూన మనోఽబ్ధిలీన ధృతిగో-త్రచ్ఛేద నావంధ్య వి
జ్ఞాన శ్రీజిత వజ్రిశస్త్రమగు నా- సమ్మోహనాఖ్యాస్త్రమున్.

శ్లో. క్రోధమ్ ప్రభో సంహర సంహరేతి, యావ ద్గిరః ఖే మరుతాం చరన్తి
తావ త్సవహ్ని ర్భవ నేత్ర జన్మా, భస్మావశేష మ్మదనం చకార. (3–72).

శా. ఏలా? మానుము మాను మాగ్రహము స్వా-మీ యంచుఁ బ్రార్థించు వా
క్యాళుల్ దేవముఖోధితంబులు దిపిన్- వ్యాపించు నాలోన నా
నీలగ్రీవ లలాట దృగ్జనిత వ-హ్నిజ్వాల నాభీలమా
లీలం గాలెను దుంటవిల్తుని మొదల్- వే భస్మశేషంబుగన్.

శ్లో. దివం యది ప్రార్థయసే వృథాశ్రమః, పితుః ప్రదేశా స్తవదేవ భూమయః.
అథోపయన్తార మలం సమాధినా, న రత్న మన్విష్యతి మృగ్యతే హి తత్. (5–45).

మ. అమరావాసము గోరుదే నది వృథా-యాసంబు దివ్యప్రదే
శము లౌనే కద నిన్నుగన్న యయ యీ- శైలాన్వయాంభోధిచం
ద్రము చో ట్లట్లునుగాక వేడెదొ వరున్ జాలున్ దపఃక్లేశముల్
నెమకంగాఁ బడుఁగాక తానె మణి యన్వేషించునే యొక్కనిన్.

శ్లో. వధూ ర్విధాత్రా ప్రతినన్ద్యతే స్మ, కల్యాణి వీరప్రసవా భవేతి
వాచస్పతిః సన్నపి సోఽష్టమూర్తౌ, త్వాశాస్య చిన్తాస్తిమితో బభూవ॥ (7–87).

చ. కనుమ సుమంగలీ సుతు న-ఖండ పరాక్రమ శాలి నంచు దీ
వన యిడెఁ బెండ్లికూఁతునకు- వారిజసంభవుఁ డష్టమూర్తి యం
దునఁ దగఁ జేర్కొనం జను మనోరథ మేమని యంచుఁ జింతలో
మునిఁగి విముగ్ధుఁ డయ్యెను వి-భుం డతఁ డయ్యును బల్కుఁ గల్కికిన్.

శ్లో. ఇతి విషమశరారేః సూనునా జిష్ణునాజౌ, త్రిభువన వరశల్యే ప్రోద్ధృతే దానవేన్ద్రే।
బలరిపు రథ నాక స్యాధిపత్యమ్ ప్రపద్య, వ్యజయత సురచూడా రత్నఘృష్టాగ్రపాదః॥

మంగళమహాశ్రీవృత్తము :-

ఈ రహిని జిష్ణుఁ డస-మేషు హరసూనువరుఁ, డేత్తైఱ సమిద్ధరణి నెంతే
నీ రస జగత్త్రితయ- హృద్వికట శల్యు నసు, రేంద్రుఁ బెకలింపఁగ వెసన్ జం
భారి మఱలంగఁ ద్రిద-శాలయ విభుత్వ పద, మంది కడు రాజిలె అసద్బృం
దారక శిరోమణి వి-తాన పరిదీప్త పద-, తామరస మంగళమహాశ్రీన్.

ఇట్లు మంగళమహాశ్రీతోఁ బ్రబంధమును ముగించినారు. ఇందుఁ బదునాఱవ యాశ్వాసమున వివిధవృత్తములను వాడి ఛందశ్శాస్త్ర పాటవమును, నామధాత్వాది ప్రయోగములచే వ్యాకరణపాండిత్యమును బ్రదర్శించినారు. వీరి కనర్ఘరాఘవము, లక్ష్మీసహస్రము వంటి యుత్తమ సాహిత్యగ్రంథములు జిహ్వాగ్రమున నుండెడివని వాడుక. అందువలననే కుమారసంభవము వంటి మహాకావ్యమును సుందరముగాఁ దెనిఁగింపఁ గలిగినారు. ఈ యాంధ్రకుమారసంభవకావ్యము వీరి తండ్రిగారగు సోమసుందరకవిగారి కంకితము గావింపఁ బడినది. ఈ సాంబకవిగారు కొత్తపేఁట, యమలాపురము మొదలగు గ్రామములయందలి యున్నతపాఠశాలలలో నాంధ్రోపాధ్యాయులుగాఁ బనిచేసినారు.

బుద్ధవరపు మహాదేవకవి.

వీరిలోఁ దృతీయపుత్త్రులగు మహాదేవుఁడు గారే ప్రస్తుత కృతికర్తలు. వీరు స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధి నామసంవత్సర చైత్రబహుళద్వాదశీ శుక్రవారము నాఁడుదయము పూర్వాభాద్రానక్షత్ర ద్వితీయచరణయుక్త మిధునలగ్నమున సూర్యోదయాది ఘ. ౧౦-౧౩. విఘడియల కనఁగా 24-9-1889 నాఁ డుదయము గ. 9-48 నిమిషములకు జన్మించిరి. వీరు న్యాయవిద్య [B. A., B. L.] యందుఁ బట్టభద్రులై న్యాయవాదులుగాఁ బనిచేసిరి. రామచంద్రపుర వాస్తవ్యులగు బుద్ధవరపు లక్ష్మీనరసింహము, శంకరమ్మ (మహాదేవుఁడుగారి సోదరి) దంపతులు వీరినిదత్తపుత్త్రులుగా స్వీకరించిరి. అప్పటినుండియు వీరు బుద్ధవరపు మహాదేవుఁడు గారైనారు.

వీరు బాల్యము నుండియు నాంగ్లవిద్యనే యభ్యసించి, తద్వృత్తియందే నిమగ్నులైనను వంశపారంపర్యముగా వచ్చు కవిత్వవిద్య వీరిని విడనాడలేదు. వీరు సంస్కృతాంధ్ర సాహిత్య గ్రంథములనే గాక, వ్యాకరణము, వేదాంతము మొదలగు శాస్త్రములలోఁ గూడఁ గృతశ్రములైనట్లు వీరి గ్రంథాలయము, వీరు రచించిన కృతులు ఋజువు పఱచుచున్నవి. వీరు (1) శిశుపాలవధము (2) సూతసంహిత (3) చంపూరామాయణము (4) కువలయానందము నను నాల్గుకృతులు రచించిరి. పఠన పాఠనములలో నున్న సంస్కృత పంచకావ్యములలో నొకటియై మాఘకవిచే రచింపఁబడిన శిశుపాలవధమున కాంధ్రానువాదము ప్రస్తుతకావ్యము.

దీనినిగూర్చి తెలుసుకొనుటకు ముందు మూలగ్రంథమును గూర్చియుఁ దత్కర్తయగు మాఘకవిని గూర్చియుఁ దెలుసుకొనుట ముఖ్యము.

మా ఘుఁ డు.

మాఘుని పితామహుఁడు సుప్రభదేవుఁడు. ఈతఁడు తత్కాలమున ఘూర్జరదేశము (గుజరాతు) ను బరిపాలించిన శ్రీవర్మలు నాస్థానములో నమాత్యపదవి నలంకరించినాఁడు. ఈతని పుత్త్రుఁడు దత్తకుఁడు. ఇతఁడు నిరంతర వితరణ శీలుఁడై సర్వాశ్రయుఁడని పేరొందినాఁడు. ఈ దత్తకుని సుతుఁడగు మాఘుఁడు శిశుపాలవధకర్త. ఈ విషయము మాఘకవి తనకావ్యము చివర నైదుశ్లోకములలో రచించిన కవివంశవర్ణనమును బట్టి తెలియుచున్నది. మాఘకవి చరిత్రము బల్లాలకవి రచించిన భోజచరిత్రము నందు, మేరుతుంగాచార్యుఁడు రచించిన ప్రబంధచింతామణి యందును, ప్రభాచంద్రుఁడు రచించిన ప్రభావక చరితమునందును విపులముగా వర్ణింపఁబడినది.

మాఘుని భార్య భోజునకు శిశుపాలవధకావ్యమును జూపుటయు, నందలి ప్రభాతవర్ణనములో నున్న 'కుముదవనమపశ్రి' (11-64) యను శ్లోకమును జదివి యందలి 'హి' యను నక్షరప్రయోగమునకు మెచ్చుకొని భోజుఁడామెకు మూఁడులక్షల రూప్యము లొసంగుటయు, దారిలో నాధనమును యాచకుల కామె పంచిపెట్టుటయు, నంత నిర్ధనుఁడైన మాఘుని యొద్ద కర్థులు వచ్చి యతని యవస్థను గాంచి వెడలుటయు, వారిని గాంచి లేదనలేక విలపించి మాఘుఁడు పరలోక గతుఁడగుటయు, భోజుఁ డతనికి నర్మదాతీరమున దహన సంస్కారములు గావించుటయు, మాఘపత్ని పతితో సహగమించుటయు ననునది బల్లాలకవి భోజచరిత్రములోఁ జెప్పఁబడినది.

మేరుతుంగాచార్యుని ప్రబంధచింతామణిలో మాఘుని పాండిత్యము విని భోజరాజు శ్రీమాలానగరము నుండి యాతని రప్పించి తన యాస్థానములో నుంచుకొనుటయు, నచ్చట శీతలబాధ సహింపలేక మాఘుఁడు భోజునిచే ననుజ్ఞాతుఁడై తిరిగి శ్రీమాలానగరమున కేఁగుటయుఁ, గతిపయదినంబుల భోజుఁడు తన మిత్రుని గాంచుటకై శ్రీమాలాపురమున కరుదెంచి మాఘుని వైభవముగాంచి సిగ్గిలి తన పురము చేరుటయు, దత్తకుఁడు తనపుత్త్రుఁడగు మాఘుని జాతకము విని దారిద్ర్యబాధ కలుగకుండ ధనమును భూస్థాపితమొనర్చి మాఘునకొసంగుటయు మాఘుఁడు తన నిరంతరదానధర్మముల వలన నిర్ధనుఁడై ధారానగరమున కేఁగి తన కావ్యమును భోజునకుఁజూపి కొంత ద్రవ్యమును దేవలసినదిగా భోజునొద్దకుఁ దన ధర్మపత్నిని బంపుటయుఁ జెప్పిన పిదపఁ దక్కినకథ భోజచరిత్రములో వలెనే వర్ణింపబడినఁది. ఈ ప్రబంధచింతామణి C. H. Tawney అను పండితునిచే నాంగ్లభాషలోని కనువదింపఁబడి The Asiatic Society, Calcutta వారిచేఁ బ్రకటింపఁబడినది.

ప్రభావకచరితము నందు

శ్లో. నృపః శ్రీవర్మలాతాఖ్యః శత్రుమర్మ భిదా క్షమః
తస్య సుప్రభదేవోఽస్తి మన్త్రీ మితతపాః కిల
తస్య పుత్త్రౌ వుభా వంసా వివ విశ్వమ్భరక్షమౌ
ఆద్యో దత్తః స్ఫురద్వృత్తో ద్వితీయశ్చ శుభఙ్కరః

శ్లో. తస్య శ్రీభోజభూపాల బాలమిత్రం కవీశ్వరః, శ్రీమాఘో నన్దనో బ్రాహ్మీస్యన్దనః శీలచన్దనః
ఇదం యుగీన లోకస్య సార సారస్వతాయితమ్, శిశుపాలవధం కావ్యమ్ ప్రశ స్తిర్యస్యశాశ్వతీ.

మొదలగు శ్లోకములలో మాఘచరిత్రమును బ్రభాచంద్రుఁడు వర్ణించినాఁడు.

మహాదేవుఁడుగారు భోజప్రబంధ, ప్రబంధచింతామణులలో వర్ణింపఁబడిన యితివృత్తమును గైకొని మృదుమధుర భణితిలో రసవత్తరముగా 92 పద్యములలో మాఘచరిత్రమును విస్తరించి సంతరించినారు. అందు భోజచరిత్రములోని యనువాద పద్యములకు మూలశ్లోకములాయాపుటల యధస్సూచికలో నీయఁబడినవి. సుప్రభదేవుని వర్ణించుచు మాఘకవి వంశవర్ణన శ్లోకములనే యనువదించినాడు.

"సర్వాధికారీ సుకృతాధికారః" అనునది మూలము. మ. "శుభకార్యవర్తి శీలుఁడ"నునది యనువాదము, 'కాలేమితం తథ్యముదర్క పథ్యమ్'మూలము చ. 'సమయ మెఱింగి' యనువాదము, 'సర్వేణ సర్వాశ్రియ ఇత్యనిన్ద్యమ్' మూలము. మ. 'పితృదత్తంబగు దత్తకాభిధకు' అనువాదము.

ఇందలిమాఘచరిత్రములో మాఘునిజననము. భోజునితో విద్యాభ్యాసము, దత్తకునకు జ్యోతిశ్శాస్త్రజ్ఞులు మాఘుని జాతకము చెప్పుట, మాఘభోజుల సమాగమము, మాఘునివితరణము మొదలగు ఘట్టములు హృద్యముగా వర్ణింపఁబడినవి. అందు

చ. కలి విటు కాలిపోవ నెటు గల్గును బిచ్చము పెట్టువాడు...

శా. పంచ ప్రాణము లారః బొం దెచటికో......

అను పద్యములందుఁ గరుణ రసము పెల్లుబుకు చున్నది. మాఘుఁ డింతటి వదాన్య శిఖామణి కాఁబట్టియే తరువాతికవులు దానమున శిబి, కర్ణ, దధీచి, జీమూతవాహనులతోఁ బాటు మాఘుని గూడ నుపమించుచు వచ్చిరి. 'కాశీమజిలీకథలు' పదునాకొండవ భాగమునందలి పాటలీపుత్రము కథలోఁ బుత్రకునితో సంభాషించుచుఁ బాటలికకుఁ గథలు చెప్పునవ్వ తనభర్త వృత్తాంతము నెఱింగించుచు "అప్పా యిప్పుడు నాపూర్వస్థితిని జెప్పిన నీకును విచారము రాక మానదు. నా భర్త పండితకంఠీరవుండని బిరుదు వహించిరి. ఇప్పుడున్న రాజుగారి తండ్రి యాయనను నందల మెక్కించి యూరేఁగించెడివారు. నాపతి యతివదాన్యుఁ డగుట మాఘకవివలె వచ్చిన సొమ్మంతయు వెంటనే యర్థిసాత్కృతము చేయుచుండువారు" అను సందర్భమున శ్రీమధిరసుబ్బన్నదీక్షితులు దానశీలుఁడగు నవ్వభర్తను మాఘమహాకవితోఁ బోల్చిరి. మాఘుఁడు తన సతీమణితో నాకలోకంబున కేఁగునపుడు.

సీ. సుర కార్యమునకుఁ జెచ్చెర వెన్నెముక నిచ్చు, నల్లదధీచి కే అందియాయ...మా.చ. 87.

అను పద్యము మాఘుని యవిరళ వితరణ గరిమను.

సీ. చరణ విన్యాసంబు సరణి తెల్పెదొ సుమీ, దాని నేర్పెను గవితకు నితండు....మా.చ. 90.

అను పద్యము మాఘుని కవితా పాండితీ పటిమను నిరూపించునవై కవిచరిత్ర పద్యములలో నెల్లి రత్నములై యొప్పారు చున్నవి. మహాదేవుఁడుగారు తమ యాంధ్రశిశుపాలవధకు మకుటాయమానముగా నీమాఘచరిత్రను రచించి ముందుగాఁ బొందుపఱచుట యెంతయు రమణీయముగా నున్నది.

-: మా ఘ క వి కు ల ము :-

మాఘకవి పూర్వు లమాత్యులుగా నుండుటచేతను, మాఘుఁడు సత్కులసంజాతుఁడని పెక్కురు వ్రాయుటచేతను, 'శ్రీమాలీ' యను బ్రాహ్మణజాతి, శ్రీమాలగ్రామమునఁ గలదని మణిప్రభాకారులు చెప్పుట చేతను వీరు బ్రాహ్మణులని తెలియుచున్నది. ఇఁక "శిశుపాలవధంబున శ్రియః పతిః శ్రీమతి" యని వణిజ్మ్రముండును." నను నప్పకవి వచనమున కాధార మాలోచనీయము.

-: మా ఘు ని ని వా స ము :-

ప్రాచీనప్రతులలో శిశుపాలవధ కావ్యాంతగద్యమున 'ఇతి శ్రీభిన్నమాలవవాస్తవ్య దత్తకసూనోర్మహావైయాకరణస్య మాఘస్య కృతౌ శిశుపాలవధే మహాకావ్యే' అని యుండుటయు, నాభిన్నమాలవ మనుగ్రామము గుజరాతు మారవాడ దేశప్రాంతము నందున్న భిన్నమాలా గ్రామమే యగుననియుఁ గొందఱు చెప్పుచున్నా రని మాఘకావ్యోపోద్ఘాతములో దుర్గాప్రసాద పండితులు వ్రాసినారు. భిన్నమాలవ మను గ్రామమే ప్రభావక చరితములోఁ జెప్పఁబడిన శ్రీమాలగ్రామము కావచ్చు ననియు, నీ శ్రీమాల నగరము గుజరాతునకు, రాజస్థానమునకు మధ్యనున్నదనియు, నిప్పుడు గూడ నచట 'శ్రీమాలీ' యను బ్రాహ్మణజాతి గలదనియుఁ జెప్పి, చిన్నది యగు రైవతకాద్రిని బరమోత్కృష్టముగా వర్ణించుటకు జన్మభూమిపైఁ గల ప్రేమయే కారణమనియు నందుచే గుజరాతులోని శ్రీమాలగ్రామమే మాఘకవి నివాసస్థాన మని మాఘకావ్యమునకు 'మణిప్రభ' యను హిందీవ్యాఖ్యానమును రచించిన పండిత శ్రీహర గోవింద శాస్త్రిగారు వక్కాణించుచున్నారు.

-: మా ఘు ని కా ల ము :-

ధారాధీశ్వరుఁడగు భోజరాజునకు సమకాలికుఁ డగుటచే మాఘకవి పదునొకొండవ శతాబ్దమునకుఁ జెందినవాఁడని కొందఱు దలంచుచున్నారు. కాని ధ్వన్యాలోకమును రచించిన యానందవర్ధనాచార్యులు ద్వితీయోద్ద్యోతమునందలి "అలఙ్కారాన్తరస్యాపి" యను కారికా వృత్తిలో "త్రాసాకులః పరిపతన్ పరితో నికేతాన్ (5-26) రమ్యా ఇతి ప్రాప్తవతీ పతాకాః" (3-53) అను శిశుపాలవధ శ్లోకముల నుదాహరించినారు. క్రీ. శ. 855—883 లోఁ గాశ్మీరమును బాలించిన యవంతివర్మ యాస్థానములో నానందవర్ధను లుండుటచే మాఘుఁడు 9వ శతాబ్దమునకుఁ బూర్వుఁడు. కావ్యాలంకార సూత్రములను రచించిన వామనుఁడు "సమ్భావ్య ధర్మ తదుత్కర్షకల్ప నాతిశయోక్తిః (4-3-10)" అను సూత్రవృత్తిలో "సమ్భావ్యస్య ధర్మస్య తదుత్కర్షస్య చ కల్పనాఽతిశయోక్తిః. యథా—ఉభౌ యది వ్యోమ్ని పృథక్ప్రవాహౌ (3-8)" అని మాఘశ్లోకము నుదాహరించినాఁడు. ధ్వన్యాలోక లోచనములో "యద్యపి చ ధ్వనిశబ్ద సఙ్కీర్తనేన కావ్యలక్షణ విధాయిభి ర్గుణవృత్తి రన్యో వా నకశ్చిత్ప్రకారః ప్రకాశితః తథా ప్యముఖ్యవృత్త్యా కావ్యేషు వ్యవహారం దర్శయతా ధ్వనిమార్గో మనాక్ స్పృష్టోఽపి న లక్షిత ఇతి పరికల్ప్యైవ ముక్తమ్. భాక్తమాహ స్తమన్యే ఇతి" అను పంక్తుల వ్యాఖ్యానములో "నను కేనైతదుక్తం ధ్వని ర్గుణవృత్తి రిత్యాశఙ్క్యాహ-యద్యపీతి। అన్యో వేతి। గుణాలఙ్కార ప్రకార ఇతియావత్। దర్శయతేతి। భట్టోద్భట వామనాదినా। భామహేనోక్తం శబ్దా శ్ఛన్దోఽభిధానార్థా ఇతి. అభిధానస్య శబ్దాద్భేదం వ్యాఖ్యాతుమ్ భట్టోద్భటో

విభాషే "శబ్దానా మభిధాన మభిదావ్యాపారో ముఖ్యోగుణవృత్తి శ్చ" ఇతి వామనోఽపి "సాదృశ్యాల్లక్షణా వక్రోక్తిరితి"-అను సందర్భమునను "అత్ర సత్యామపి వ్యంగ్యప్రతీతౌ వాచ్యస్యైవ చారుత్వ ముత్కర్షవదితి తస్యైవ ప్రాధాన్య వివక్షా" అను పంక్తిని వ్యాఖ్యానించుచు "తస్యైవేతి- వాచ్యస్యైవేతి యావత్. వామనాభిప్రాయే అయమాక్షేపః, భామహాభిప్రాయేణతు సమాసోక్తి రిత్యము మాశయం హృదయే గృహీత్వా సమాసోక్త్యాక్షేపయో ర్యుక్త్యేదమేక మేవోదాహరణం వ్యతరద్గ్రన్థకృత్" అని చెప్పి శ్రీమదాచార్యాభినవగుప్తపాదులు ధ్వన్యాలోకములో నానందవర్ధనులు వామనమతమును గూడఁ బర్యాలోచించినట్లు చెప్పుటచే వామనుఁడు 9వ శతాబ్దమునకుఁ బూర్వుఁడని తెలియుచున్నది. మఱియును గాశ్మీరప్రభువగు జయాపీడు నాస్థానములోను, రాష్ట్రకూటవంశుఁడగు గోవిందుని యాస్థానములోను వామనుఁడున్నట్లు చరిత్రకారులు చెప్పుచున్నారు. జయాపీడుని కాలము క్రీ. 779_819. గోవిందుని కాలము 794_813. కాఁబట్టి వామనుఁ డష్టమశతాబ్దాంతిమ భాగములో నున్నట్లు సిద్ధించుటచే మాఘుఁ డెట్టి పరిస్థితులలోను 8వ శతాబ్దమున కీవలివాఁడు కాఁడు. నిర్ణయసాగరప్రతికుపోద్ఘాతము వ్రాయుచు శ్రీదుర్గాప్రసాదపండితులు "ఉపమితి భవప్రపఞ్చకథా సమాప్తౌ (962) మితే గ్రన్థనిర్మాణ సంవత్సరే లిఖితః ఏతదేవావలమ్బ్య జార్మణ్య దేశవాసీ క్లాటపణ్డితః (Dr. F. Klatt) మాఘకవే రపి సత్తాం క్రిస్తాబ్దీయ దశమ శతకారమ్భే స్థిరీకరోతి. తద్దేశీయో. యాకోబీ పణ్డితస్తు (Prof. Jacobi). "We therefore cannot place Magha later than about the middle of the Sixth century" ఇతివదన్ క్రిస్తాబ్దీయ షష్ఠ శతకమధ్యభాగాన్నార్వాచీనో మాఘకవి రితి నిశ్చినోతి. యాకోబీ మతమేవ మమాపి సమ్మతమ్" అని క్లాట్, జాకోబీ పండితుల యభిప్రాయములను జూపి క్రీ. శ. 6వ శతాబ్ది మధ్యభాగము మాఘకవి కాలమన్న జాకోబీ యభిప్రాయమే తమకుఁగూడ సమ్మతమని వ్రాసిరి. మాఘకవి తన శిశుపాలవధలో "అనుత్సూత్రపదన్యాసా" అను శ్లోకములో జినేంద్రబుద్ధి రచించిన న్యాసగ్రంథమును స్మరించుటచే నాలవశతాబ్దముకంటెఁ బ్రాచీనుఁడు కాఁజాలఁడు.

ఇది యంతయు నిట్లుండ శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు తమ సంస్కృతకవి జీవితములో "వామన జయాదిత్యాభ్యామ్ పాణినిసూత్రాణాం వృత్తిర్నిర్మితా, తత్కాలః శా. 570 భవేదితి నిశ్చేతవ్యమ్. తస్యావృత్తే ర్జినేన్ద్రబుద్ధిః న్యాసాఖ్యం వ్యాఖ్యానం రచితవాన్. తత్కాలశ్చ శా. 620 భవేదితి బహూనామ్ భావనా. పాణినీయాభిమానినా తద్వృత్తిన్యాసాకర్షిత బుద్ధినా మల్లినాథసూరిణా న్యాసోద్ద్యోతనామకం వ్యాఖ్యానం నిర్మితమ్. సోఽయం సూరిః శిశుపాలవధ ద్వితీయసర్గ స్యాస్య—

శ్లో. అనుత్సూత్ర పద న్యాసా సద్వృత్తిః సన్నిబన్ధనా, శబ్దవిద్యేవ నో భాతి రాజనీతి రపస్పశా॥

అర్థం వివృణ్వన్ వృత్తిన్యాస శబ్దయోః "కాశికావృత్తిః తద్వ్యాఖ్యాన గ్రన్థవిశేష ఇతి శ్లేషార్థం లిఖితవాన్. న్యాసోద్ద్యోతరచనా గ్రన్థనిర్మాతృ స్మరణమే వాత్రకారణం నతు తద్వ్యాఖ్యయోః శిశుపాలవధస్య చ పౌర్వాపర్య విజ్ఞానమ్. చాటుకథా శ్రుత్వా దిఙ్నాగ కాళిదాసౌ సమకాలా వితి శ్రుత్వాపి మాఘన్యాసేఽయం వ్యాఖ్యాతా. కవి కాల నివాసాది చరితాంశ విజ్ఞాతా. వళభతీతి విదిత మేతత్. ఏవంత శ్లోకేఽస్మిన్ చారముకేవ పరవృత్తాన్త

జ్ఞానమ్ ప్రధానమ్. ఉపమానోపమేయయో రపస్పశే త్యేకం శ్లిష్ట విశేషణ మత్ర యథా సమ్యగస్త్వితి, న తథా పూర్వార్ధగత శ్లిష్ట విశేషణా నీతి విమృశతాం వేద్యమ్భవే దేవ.

తే నాత్ర వృత్తి న్యాస శబ్దౌ శ్లిష్టా వితి బుద్ధ్వా, తద్గ్రన్థాభ్యాం శిశుపాలవధః పర ఇతి యదుచ్యతే కైశ్చి త్పరిశోధకై స్తదనాలోచిత రమణీయమ్ భవేత్కిల. తథా చ హర దత్తేన మాఘకవిః స్మృతః పదమఞ్జర్యామ్. పదమఞ్జరీ వాక్యాని కాని చిద్గృహీతాని న్యాసే. అథ జినేన్ద్రబుద్ధేః న్యాసా చ్ఛిశుపాలవధః పూర్వ ఇత్యత్ర కా శఙ్కా?" అని వ్రాసినాడు. ఇది చింత్యము. పై శ్లోకవ్యాఖ్యానములో న్యాసశబ్దమునకు వృత్తివ్యాఖ్యాన గ్రంథవిశేషమని, వృత్తి శబ్దమునకుఁ గాశికాఖ్య సూత్రవ్యాఖ్యాన గ్రంథ విశేషమని, పస్పశ శబ్దమునకు శాస్త్రారమ్భ సమర్థకమగు నుపోద్ఘాత సందర్భ గ్రంథమనియు శబ్దవిద్యా పరముగా మల్లినాథసూరి యర్థము చెప్పినాఁడు. పాణినిమహర్షి రచించిన యష్టాధ్యాయికి వామనుఁడు, జయాదిత్యుఁడు ననునిద్దఱు పండితులు "కాశికావృత్తి" యనుపేరు గల వ్యాఖ్యానగ్రంథమును రచించిరి. అష్టాధ్యాయీ వ్యాఖ్యాన పరంపరలోఁ బతంజలిభగవానుని మహాభాష్యము తరువాత సంతతిగౌరవముగలగ్రంథము కాశికావృత్తి. ఇత్సింగ్ [i-Tsing] అను చీనా యాత్రికుఁడు క్రీ. 661 సంవత్సరమునకు ముందు జయాదిత్యుఁడు మరణించెనని వ్రాయుటచే నాఁటికి శతాబ్దము నందీ వ్యాఖ్యానగ్రంథము నిర్మింపఁబడినదని తెలియుచున్నది. ఈకాశికావృత్తిపై జినేంద్రబుద్ధి న్యాసమను వ్యాఖ్యానమును రచించెను. ప్రస్తుతము మన కుపలభ్యమానములగు కాశికా వ్యాఖ్యానములలోనికెల్ల నిదియేప్రాచీనమైనది. కాశికావృత్తికి హరదత్తుఁ డను పండితుఁడు పదమంజరి యనువ్యాఖ్యను రచించెను. ఈతఁడు పదమంజరిలో మాఘశ్లోకముల నుదాహరించినాఁడు. న్యాస పదమంజరులతోఁ గలిపి సంపూర్ణముగాఁ గాశికావృత్తిని ప్రాచ్యభారతీ గ్రంథమాల [Tara-Publications, Varanasi] వారు ప్రకటించినారు. పదమంజరీ వాక్యములను దన న్యాసములో జినేంద్రబుద్ధిగ్రహించినాఁడనియు, నందుచే హరదత్తుని కంటె న్యాసకారు డర్వాచీనుఁ డనియు మల్లాదివారి యభిప్రాయము. ఇది సరిగాదు న్యాసకారుని వాక్యములను హరదత్తుఁడే తనపదమంజరిలో గ్రహించినాఁడు. శ్రీజినేంద్రబుద్ధి.

శ్లో. జయన్తి తే సదాసన్తః సర్వథా యై రుపార్జితమ్
గుణానాం సుమహద్బృన్దం దోషాణాంచ విమార్జనమ్
అన్యతః సార మాదాయ కృతైషా కాశికా యథా
వృత్తి స్తస్యా యథాశక్తి క్రియతే పఞ్చికా తథా

అని తన న్యాసము నారంభించినాఁడు. దీనికిఁ గాశికా వివరణపంచిక యని నామాంతరము. హరదత్తుఁడు మంగళ మొనరించి పదమంజరిని బ్రారంభించుచు.

శ్లో. అవిచారిత రమణీయం, కామం వ్యాఖ్యాశత మ్భవతు వృత్తేః
హృదయఙ్గమా భవిష్యతి, గుణగృహ్యాణా మియం వ్యాఖ్యా.

అని చెప్పి తనకు ముందుఁ గాశికకు వ్యాఖ్యలున్న ట్లుటంకించినాఁడు. "క్ఙితిచ" (1-1-5) అను సూత్రవృత్తికి వ్యాఖ్యానము వ్రాయుచు

"ప్రక్రియా తర్క గహన ప్రవిష్టో హృష్టమానసః, హరదత్తహరిః స్వైరం విహరన్ కేన వార్యతే." అను శ్లోకములోఁ బూర్వగ్రంథములకంటెఁ దనగ్రంథమే పాండిత్యపూర్ణ

మైన దను తన యభిప్రాయమును వెల్లడించినాఁడు. పదమంజరిలో హరదత్తుఁడు కేచిత్తు, అన్యేతు, అపరే, యని న్యాసమతమునే చెప్పినాఁడు. ఉదాహరణమునకు:

మదోఽనుపసర్గే (3-3-67) అను సూత్రమునందు మదోఽనుపసర్గే॥ విద్యామద ఇతి. విద్యయా మదః. 'కర్తృకరణే' ఇత్యాదినా సమాసః. ఉన్మాద ఇది.॥ అత్రాపి 'కుగతిప్రాదయః' ఇతి 'వ్యధజపోరనుపసర్గే' ఇత్యత్రైవ మదిగ్రహణే కర్తవ్యే మదోఽనుపసర్గే ఇతి సూత్రప్రణయన మస్య విధే రనిత్యత్వ జ్ఞాపనార్థమ్, తేన మాద ఇతి సిద్ధమ్ భవతి. — అని న్యాసము.

అపర ఆహ- 'మదోఽనుపసర్గే' ఇతి సూత్ర ప్రణయన మస్య విధే రనిత్యత్వ జ్ఞాపనార్థమ్ తేన మాద ఇతి సిద్ధమ్, భవతి ఇతి. నా త్రాప్తభాషితమస్తి.- అని పదమంజరి.

ఈ యుదాహరణములో 'అపర ఆహ' అని చెప్పి 'నా త్రాప్తభాషిత మస్తి' అని హరదత్తుఁడు తన యసమ్మతి చూపినది న్యాసము. బహుషు బహువచనమ్ (1-4-21) అను వృత్తివ్యాఖ్యలో ఇహ కేషాఞ్చిత్ 'స్వార్థ ద్రవ్య లిఙ్గ సంఖ్యా కర్మాద్యాత్మకః పఞ్చకః ప్రాతిపదికార్థః' ఇతి దర్శనమ్. కేషాఞ్చిత్ 'స్వార్థ ద్రవ్య లిఙ్గాత్మక స్త్రికః ప్రాతిపదికార్థః' ఇతి. తత్రస్వార్థో విశేషణమ్, స్వరూప జాతి గుణ ద్రవ్యాణి... ... ... లిఙ్గం స్త్రీత్వాది, సంఖ్యైకత్వాది, కర్మాదయో వక్ష్యమాణాః కారక విశేషాః తత్ర పూర్వోక్తయో ర్దర్శనయో ర్ద్వితీయం దర్శనం తదిహ వృత్తికారే ణాశ్రితమ్- న్యాసము. ఇహ కేచిన్మన్యన్తే- స్వార్థ ద్రవ్య లిఙ్గ సంఖ్యా కర్మాద్యాత్మకః పఞ్చకః ప్రాతిపదికార్థ ఇతి- అదిత స్త్రిక ఇత్యన్యే. తత్ర శబ్ద ప్రవృత్తి నిమిత్తం స్వార్థః, స చానేకప్రకారః... ... లిఙ్గం స్త్రీత్వాది. సంఖ్యా ఏకత్వాది. కర్మాదయో వక్ష్యమాణాః కారక విశేషాః' తదిహ ద్వితీయం దర్శనం వృత్తికారే ణాశ్రితమ్- పదమఞ్జరి.

ఇట్లు పెక్కుచోట్ల న్యాస వాక్యములను హరదత్తుఁడు గ్రహించినాఁడు. ఇంత కంటెను స్పష్టముగా 'బిస్తాచ్చ' (5-1-31) అను సూత్రవ్యాఖ్యలో 'ద్విబిస్తమ్, ద్వైబిస్తికమ్. అను పదములను వ్యాఖ్యానించుచు- ద్విబిస్తమితి ద్వౌ బిస్తౌ పరిమాణ మస్యేతి ఠఞ్, తస్యలుక్. ద్వైబిస్తిక మితి ఉత్తర పదవృద్ధిః- అని న్యాసకారుఁడు చెప్పినాఁడు.

బిస్తాచ్చ॥ చకారే ణానుకృష్యత ఇతి. తేన చానుకృష్టముత్తరత్ర నానువర్తతే ఇత్యుత్తర త్రానువృత్త్యభావ ఇతి భావః- అనివాసి.

అపరిమాణ బిస్తాచిత కమ్బల్యేభ్యో న తద్ధిత లుకి (4-1-22) అను సూత్రగతవ్యాఖ్యలో

యద్యేవమ్, ఉన్మానమపి పరిమాణం న స్యాత్? కశ్చిదాహ- ఇష్ట మేవైతత్. ఉన్మానమపి నైవాత్ర పరిమాణ గ్రహణేన గృహ్యతే. ద్వాభ్యాం నిష్కాభ్యాం క్రీతా ప్రాగ్వతీయస్య ఠఞో 'ద్విత్రి పూర్వాన్నిష్కాత్' ఇతిలుక్, ద్వినిష్కా, త్రినిష్కేతి భవతీతి. అపర ఆహ- బిస్త కమ్బల్యో గ్రహణం జ్ఞాపకమ్, ఉన్మాన మప్యత్ర పరిమాణగ్రహణేన గృహ్యత ఇతి., తయో రున్మానవిశేషత్వాత్, "న్యాసకారస్తు" ద్వౌ బిస్తౌ పరిమాణమస్యేతి విగృహ్ణన్ బిస్తమ్ పరిమాణమ్ మన్యతే.- అని పదమంజరిలో బిస్తశబ్దమునకుఁ బరిమాణార్థమును జెప్పిన న్యాసకారుని నామనిర్దేశపూర్వకముగా హరదత్తమిశ్రుఁడు స్మరించినాఁడు. దీని వలనఁ బదమంజరీకారుఁడగు హరదత్తుని కంటె న్యాసకారుఁడగు జినేంద్రబుద్ధియే యతిప్రాచీనుఁ డని తేలినది.

మఱియు హర్షచరితము నందు బాణభట్టారకుఁడు 'ప్రసన్న వృత్తయో గృహీతవాక్యాః

కృతయుగ పదన్యాసాలోక ఇవ వ్యాకరణేఽపి' అను సందర్భమున వృత్తిని, న్యాసమును స్మరించినాఁడు. బాణభట్టు 606-647 లో రాజ్యము చేసిన హర్షవర్ధనుని యాస్థానము నందుండుటచే 7వ శతాబ్దమునకుఁ బూర్వమే న్యాసము వ్యాప్తిలోనికి వచ్చినట్లు తెలియుచున్నది. కాఁబట్టి 'అను త్సూత్రపదన్యాసా' యను శ్లోకమున కర్థము చెప్పుటలో మల్లినాథ వ్యాఖ్యానమే మన కుపాదేయము.

ప్రకృతము ననుసరింతము. 7వ శతాబ్దమునకుఁ బూర్వుఁడగు న్యాసకారుని కంటె నర్వాచీనుఁ డగుటచేతను, 8వ శతాబ్దములో నున్న కావ్యాలంకారసూత్రకర్త యగు వామనుని కంటెఁ బ్రాచీనుఁ డగుట చేతను, మాఘకవి 7వ శతాబ్దములో నున్నట్లు నిశ్చయింపవచ్చును. క్రీ. 625 కాలమునకుఁ జెందిన యొక వసంతగడ్ ప్రాంతశిలాలేఖనములో 'వర్మలాత' యను నామ ముల్లేఖింపబడినట్లు, నందుచే సప్తమశతక ప్రారంభము మాఘకవి కాలమనియు నాచార్య శ్రీరామచంద్రమిశ్రులు సంస్కృతసాహిత్యేతిహాసములో వ్రాసినారు.

శి శు పా ల వ ధ

సంస్కృతవాఙ్మయమున వందలకొలఁది మహాకావ్యములున్నను, రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, కిరాతార్జునీయము, శిశుపాలవధ యనునవి పంచకావ్యము లని ప్రసిద్ధి నొంది పఠనపాఠనములలో ననుస్యూతముగా వచ్చుచున్నవి. ఇందు మొదటి మూఁడుకావ్యములు మహాకవికాళిదాసుచే రచింపఁబడుటచేఁ గాళిదాసత్రయమనియుఁ దక్కిన రెండును భారవి, మాఘ, మహాకవులచే రచింపఁబడుటచే భారవి, మాఘము అనియు గ్రంథ కర్తల నామములతోఁ గూడఁ బిలువఁబడుచున్నవి. సాధారణముగా సంస్కృతసాహిత్యము నభ్యసించు విద్యార్థులు ముందుగా నీపంచకావ్యములను జదివినపిదప శ్రీహర్షవిరచితమగు నైషధకావ్యమును బఠింతురు. కొందఱు రఘువంశ, కుమారసంభవ, మేఘసందేశములను లఘుత్రయియనియుఁ, గిరాతార్జునీయ, శిశుపాలవధ, నైషధములను బృహత్త్రయి యనియు వ్యవహరించుచున్నారు. మాఘుని శిశుపాలవధ ప్రకృతము గావున దానిని గూర్చి విచారింతము.

శ్రీవిష్ణుపురాణములో:- "పున రప్యచ్యుత వినిపాత మాత్రమఖిలభూమణ్డలశ్లాఘ్య చేదిరాజకులే జన్మ అవ్యాహతైశ్వర్యం శిశుపాలత్వేఽ ప్యవాప. తత్ర త్వఖిలానామేవ స భగవన్నామ్నాం త్వఙ్కారకారణ మభవత్. తతశ్చ తత్కాలకృతానాం తేషా మశేషాణా మేవాచ్యుతనామ్నా మనవరత మనేకజన్మసు వర్ధితవిద్వే షానుబన్ధిచిత్తో వినిన్దన సన్తర్జ నాదిషూచ్చారణ మకరోత్. తచ్చ రూప ముత్ఫుల్లపద్మ దలామలాక్ష మత్యుజ్జ్వలపీతవస్త్రధా ర్యమలకిరీట కేయూరహారకటకాదిశోభిత ముదారచతుర్బాహు శఙ్ఖచక్రగదాధర మతిప్రరూఢ వైరానుభావా దటనభోజన స్నానాసన శయనాది ష్వశేషావస్థాన్తరేషు నాన్య త్రోపాయయా వస్యచేతసః. తత స్తమేవాక్రోశే షూచ్చారయం స్తమేవ హృదయేనధారయ న్నాత్మవధాయ యావద్భగవద్ధ స్త చక్రాంశుమాలోజ్జ్వల మక్షయతేజస్స్వరూపమ్ బ్రహ్మభూత మపగతద్వే షాదిదోషమ్ భగవ న్త మద్రాక్షీత్. తావచ్చ భగవచ్చక్రే ణాశువ్యాపాదిత స్తత్స్మరణదగ్ధాఖిల సఞ్చయో భగవ న్తముపనీత స్తస్మిన్నేవ లయ ముపయయౌ. (4-15)" అని శిశుపాలుని కథ సంక్షేపముగాఁ జెప్పఁబడినది. శ్రీమద్భాగవతమునందు దశమస్కంధో త్తరభాగములో 75వ యధ్యాయములో 54 శ్లోకములలో నీకథ చెప్పఁబడినది. శ్రీమన్మహాభారతమున సభాపర్వములో

33 మొదలు 45 వఱకుఁ బదమూఁ డధ్యాయములలో శిశుపాలవధ విస్తారముగా వర్ణింపఁబడినది. మాఘకవి భారతములోని యితివృత్తమును గైకొని తనకావ్యమును రచించినాఁడు. ఇతివృత్తము మాత్రమే కాదు. కొన్నిచోట్ల భారతశ్లోకములను, గొన్నిచోట్ల పదములనుగూడఁ దనకావ్యములో ననువదించినాఁడు.

శ్లో. అపరాధశతం క్షామ్యం, మయా హ్యస్య పితృష్వసః।
పుత్త్రస్య తే వధార్హస్య, మా త్వం శోకే మనః కృథాః॥ (భార)

శ్లో. సహిష్యే శతమాగాంసి, సూనో స్త ఇతి యత్త్వయా।
ప్రతీక్ష్యం తత్ప్రతిజ్ఞాయై, పితృష్వస్రే ప్రతిశ్రుతమ్॥ (శిశు).

శ్లో. రత్నైశ్చ బహుభిస్తత్ర ధర్మరాజ మవర్ధయత్
కథం ను మమ కౌరవ్యో రత్నదానై స్సమాప్నుయాత్.
యాని తత్ర మహీపేభ్యో లబ్ధం వా ధన ముత్తమమ్
తాని రత్నాని సర్వాణి విప్రాణామ్ ప్రదదౌ తదా. (భార).
మృగ్యమాణ మపి యద్దురాసదం, భూరిసార ముపనీయ తత్స్వయమ్.
ఆసనావసర కాంక్షిణో బహి, స్తస్య రత్న ముపదీకృతం నృపాః.
ఏక ఏవ వసు యద్దదౌ నృప, స్తత్సమాపక మతర్క్యత క్రతోః
త్యాగశాలిని తపస్సుతే యయు స్సర్వపార్థివధనా న్యపక్షయమ్. (శిశు).
ఆచార్య మృత్విజశ్చైవ సంయుజశ్చ యుధిష్ఠిర
స్నాతకశ్చ ప్రియప్రాహుః షడర్ఘ్యార్హాన్ నృపం తథా. (భార).
స్నాతకం గురుమభీష్ట మృత్విజం సంయుజా చ సహ మేదినీపతిమ్
అర్ఘ్యభాజ ఇతి కీర్తయన్తి షట్ తే చ తే యుగపదాగతా స్సదః. (శిశు)
అథవాఽభ్యర్చనీయోఽయం యుష్మాకమ్ మధుసూదనః
కింరాజభి రిహానీతై రవమానాయ భారత. (భార).
యది వార్చనీయతమ ఏష కిమపి భవతామ్ పృథాసుతాః
శౌరి, రవనిపతిభి ర్నిఖిలై రవమాననార్థమిహ కిం నిమన్త్రితైః. (శిశు)
అయుక్తా మాత్మనః పూజాం త్వమ్పున ర్బహు మన్యసే
హవిషః ప్రాప్య నిష్యన్దమ్ ప్రాశితా శ్వేవ నిర్జనే. (భార).
మృగవిద్విషా మివ యదిత్థ మజని మిషతా మ్పృథాసుతైః.
అస్య వదశువ ఇవాపచితిః పరిభావ ఏవ భవతామ్ భువోఽధిపాః. (శిశు).
చేతనారహితం కాష్ఠం యద్యనేన నిపాతితమ్.
పాదేన శకటమ్ భీష్మ తత్ర కిం? కృత మద్భుతమ్. (భార).
శకటవ్యధాప తరుభఙ్గ ధరణిధర ధారణాదికమ్
కర్మ యదయ మకరో త్తరలః స్థిరచేతసాంక ఇవ తేన విస్మయః, (శిశు)
పాదవత్తాతనం వా మే దహనం వా కటాగ్నినా
క్రియతాం మూర్ధ్ని వో న్యస్తమ్మయేదం సకలమ్ పదమ్ (భార).
విహితమ్ మయాద్య సదసీద మపమృషిత మచ్యుతార్చనమ్.
యస్య నమయతు స చాపమయం చరణః కృతః శిరసి సర్వభూభృతామ్ (శిశు)

శ్రీకృష్ణుఁడే యర్ఘ్యమున కర్హుఁడని ధర్మరాజునకు భీష్ముఁ డుపదేశించుచు శ్రీకృష్ణుని మాహాత్మ్యము వెల్లడించుటకై మధుకైటభసంహారము, వరాహ, నరసింహ, వామన, దత్తాత్రేయ, పరశురామ, రామ, శ్రీకృష్ణ కల్క్యవతారముల నుపన్యసించినట్లు భారతమున విపులముగావర్ణింపఁబడినది. అట్లే మాఘుఁడు తనకావ్యములో నర్ఘ్యమునకు శ్రీకృష్ణపరమాత్మయే యర్హుఁడని చెప్పు భీష్మునిచేఁ గ్రమముగా మధుకైటభసంహారము వరాహ ద్యవతారవర్ణనములతో శ్రీకృష్ణ స్తవము చేయించినాఁడు.

భా ర వి – మా ఘుఁ డు.

మాఘకవినాఁటికే భారవి కిరాతార్జునీయము లోకములో వన్నె కెక్కుటచే నాకావ్యము కన్నఁ దనకావ్యమే మిన్నయై యెక్కువ ప్రసిద్ధి నొందవలె నని స్పర్ధపూని మాఘకవి తన శిశుపాలవధ రచన సాగించినాఁడు. భారవి "శ్రియఃకురూణామ్" అని తన కావ్యమును శ్రీకారముతో మొదలుపెట్టఁగా మాఘుఁడు "శ్రియఃపతిః" అని తన కావ్యమును శ్రీకారముతో నారంభించినాఁడు. భారవి ధర్మరాజునకు వనేచరునిచే దుర్యోధనుని యౌన్నత్యమును జెప్పింపఁగా మాఘుఁడు శ్రీకృష్ణునకు నారదునిచే శిశుపాలుని యౌద్ధత్యమును జెప్పించినాఁడు. భారవి ప్రథమసర్గాంతమున, ద్వితీయసర్గములోను ద్రౌపదీ, భీమ, ధర్మరాజుల సంవాదములో రాజనీతిని వర్ణింపఁగా మాఘుఁడు ద్వితీయసర్గమున బలరామ శ్రీకృష్ణోద్ధవుల మంత్రాలోచనములో రాజనీతిని వర్ణించినాఁడు. మూఁడవసర్గములో భారవి యర్జునుని యాత్రను వర్ణింపఁగా మూఁడవసర్గములో మాఘుఁడు శ్రీకృష్ణుని ప్రస్థానము వర్ణించినాఁడు. భారవి 4వ సర్గములో శరదృతువర్ణనము, 5వ సర్గములో వివిధవృత్తములతో, యమకశ్లోకములతో హిమాలయమును వర్ణింప, మాఘుఁడు 4వ సర్గములో వివిధవృత్తములతో యమకశ్లోకములతో రైవతకాద్రిని వర్ణించి, 6వ సర్గములోఁ బూర్తిగా యమకశ్లోకములతో, విచిత్రవృత్తములతో షడృతువర్ణనము గావించినాఁడు. భారవి 7వ సర్గములో గంధర్వులయొక్కయు గణికాస్త్రీలయొక్కయు విలాసములు, నింద్రకీలాద్రిపై వారిసన్నివేశమును వర్ణింప, మాఘుఁడు 5వ సర్గములో రైవతకాద్రిపై శ్రీకృష్ణుని సేనానివేశమును వర్ణించినాఁడు. భారవి 8వ సర్గములో గంధర్వుల పుష్పాపచయము, జలక్రీడ వర్ణింప, మాఘుఁడు 7వ సర్గమున యాదవ యాదవాంగనల విలాసములు, పుష్పాపచయమును వర్ణించి 8వ సర్గమునఁ బూర్తిగా జలక్రీడను వర్ణించినాఁడు. భారవి 9వ సర్గమున సంధ్యావర్ణనము, చంద్రోదయవర్ణనము, గంధర్వుల పానగోష్ఠి సురత వర్ణనములు ప్రభాతవర్ణనము గావింప, మాఘుఁడు 9వ సర్గములో, సంధ్యా చంద్రోదయములు, దౌత్యము, 10వ సర్గమున యాదవుల పానగోష్ఠి సురతవర్ణనములు 11వ సర్గములోఁ బూర్తిగాఁ బ్రభాతవర్ణనము గావించినాఁడు. 13వ సర్గాంతమున శివుని దూతయగు వనేచరుఁడు వచ్చి శివప్రభావమును జెప్పుట యుపాలంభవాక్యములు పల్కుట 14వ సర్గప్రారంభములో నర్జునుఁడు దూతకు సమాధానము చెప్పుట భారవి వర్ణింప, 16వ సర్గములో శ్రీకృష్ణునొద్దకు శిశుపాలుని దూత వచ్చి నిందాస్తుతులు వచ్చునట్లు శ్లిష్టవాక్యములు పల్కుట, శ్రీకృష్ణుని కనుసన్నచే సాత్యకి దూతకు సమాధానము చెప్పుట, దూత శిశుపాలుని పరాక్రమము నుపన్యసించుటయు మాఘుఁడు మిక్కిలి చమత్కారముగా వర్ణించినాఁడు. 14వ సర్గములో దూతవాక్యములువిని మాయాకిరాతకుఁడగు శివుఁడు సేనలతో వచ్చుటయు,

నాసేనతో నర్జునుఁడు యుద్ధముచేయుటయు భారవి వర్ణింప, 17వ సర్గములో దూతవాక్యములు విని శ్రీకృష్ణపక్షమువారు సంక్షోభించుటయు, శ్రీకృష్ణుని సేన యుద్ధమునకేఁగుటయు వర్ణించి, 18వ సర్గమునఁ బూర్తిగా నుభయసేనల ఘోరయుద్ధమును మాఘుఁడు వర్ణించినాఁడు. భారవి 15వ సర్గములో నేకాక్షరి, నిరోష్ఠ్యము, గోమూత్రికా సర్వతోభద్రబంధములు మొదలగు చిత్రకవిత్వముతో యుద్ధమును వర్ణింప, మాఘుఁడు 19వ సర్గములో నేకాక్షరి, యతాలవ్యము, గోమూత్రికా, సర్వతోభద్ర, మురజ, చక్రబంధములు మొదలగు చిత్రకవిత్వము భారవికంటె నెక్కువగా వాడి యుద్ధమును వర్ణించినాఁడు. భారవి తన కావ్యములోఁ బ్రతిసర్గాంత శ్లోకము లోను "లక్ష్మి" శబ్దమును వాడఁగా, మాఘుఁడు తన కావ్యమునఁ బ్రతిసర్గాంత శ్లోకములోను "శ్రీ" శబ్దమును వాడి యంతకంటెఁ జమత్కారమును జూపినాఁడు. అందువలననే భారవికి 'లక్ష్మ్యంక' కావ్యమనియు, మాఘమునకు 'శ్ర్యంక'కావ్యమనియు వ్యవహారము వచ్చినది. భారవి తనకావ్యమున కితివృత్తము భారతమునుండి గైకొనఁగా, మాఘుఁడు కూడ భారతమునుండియే గైకొనినాఁడు. "అవివేకః పరమాపదామ్ పదమ్ (2-30)" అను భారవి వాక్యము లోని సొగసును గ్రహించి "స్ఫుట మాపదామ్ పద మనాత్మవేదితా (15-22)" యని మాఘుఁడు కూడ వాడుకొనినాఁడు. కొన్నిచోట్ల భారవి శ్లోకములకుఁ బ్రతిబింబశ్లోకములు గూడ రచించినాఁడు.

పృథుకదమ్బ కదమ్బక రాజితం, గ్రథిత మాల తమాల వనాకులమ్
లఘుతుషార తుషారజల శ్చ్యుతం, ధృత సదాన సదానన దన్తినమ్. (5-9) భారవి.
నవపలాశ పలాశవనమ్ పురః, స్ఫుటపరాగ పరాగత పఙ్కజమ్
మృదుల తాన్త లతాన్త మలోకయత్, స సురభిం సురభిం సుమనోభరైః. (6-2)
మాఘుఁడు.

భారత, భాగవతములలో శ్రీకృష్ణుఁడు సభలోనే శిశుపాలుని శిరమును సుదర్శన చక్రముతో ఖండించినట్లు చెప్పఁబడినను భారవి కావ్యములోని కిరాతార్జునయుద్ధమువలె వర్ణింపఁ దలఁచి శ్రీకృష్ణునకు, శిశుపాలునకు వెక్కటీకయ్యమును 20వ సర్గములో వర్ణించినాఁడు. భారవి తన కావ్యమును 18 సర్గములలో 1040 శ్లోకములలో రచింపఁగా, మాఘుఁడు తన కావ్యము 20 సర్గములలో 1673 శ్లోకములలో రచించినాఁడు. భారవివంటి మహాకవితోఁ బోటికి దిగఁబడి తానుగూడ "మహాకవి" యైనాఁడు "వరం విరోధోఽపి సమమ్ మహాత్మభిః" అను భారవికవి సూక్తి మాఘకవి యెడ సార్థకమైనది. అందువలననే ధనపాలుఁడు

మాఘేన విఘ్నితోత్సాహా, నోత్సహన్తే పదక్రమే,
స్మరన్తి భారవే రేవ, కవయః కపయో యథా.

మాఘమాసమునందు సూర్యుని తీవ్రమగు నెండను స్మరించుచుఁ గాళ్ళు కాలుటవలన నుత్సాహము లేక కోఁతులెట్లు తమపాదములను ముందువేయుట కుత్సహించుటలేదో యట్లే మాఘ కావ్య మతిక్లిష్టమగుటచే విఘ్నితోత్సాహులై భారవి కిరాతార్జునీయమును స్మరించుచు మాఘము నందలి పదక్రమమునందుఁ గవులు చొచ్చుటలేదని తిలకమంజరిలోఁ జెప్పినాఁడు.

ఈ శిశుపాలవధ కావ్యమునకు దుర్గాప్రసాదపండితులు చెప్పిన ప్రకారము (1) వల్లభ దేవకృత సందేహవిషౌషధి, (2) రంగరాజ కృతవ్యాఖ్య, (3) ఏకనాథ కృతవ్యాఖ్య, (4)

చారిత్రవర్ధన కృతవ్యాఖ్య, (5) మల్లినాథకృత సర్వంకష, (6) భరతమల్లికకృత సుబోధ, (7) దినకరమిశ్రకృత సుబోధిని, (8) గోపాలకృత హసంతి, అను 8 వ్యాఖ్యలున్నవి. వీనిలోనికెల్ల మల్లినాథ వ్యాఖ్యానమే సర్వాంగపరిపూర్ణమై ప్రామాణికమైనదై దేశములో నెల్లచోట్లఁ బ్రచారము గాంచినది. ఒక్క కాశ్మీరములో మాత్రము వల్లభదేవుని వ్యాఖ్యయే ప్రచారము నొందినది.

మ ల్లి నా థుఁ డు.

ఆంధ్రదేశమునఁ బుట్టి సంస్కృతములో నుద్దండపండితులై తమ యమూల్య గ్రంథ రత్నములచే గీర్వాణ సరస్వతి నలంకరించి, తమ విమలయశశ్చంద్రికల నాసేతుశీతాచలము వ్యాపింపఁజేసిన కపర్దిస్వామి, అన్నంభట్టు, జగన్నాథ పండితరాయలు, కవికళానిధి కృష్ణభట్టు, రామచంద్రబుధేంద్రుఁడు, నీలకంఠుఁడు మొదలగు కొలఁదిమంది పండితులలో మల్లినాథుఁ డగ్రగణ్యుఁడు. మల్లినాథుఁడు, పెద్దిభట్టు ననువా రిద్దఱును సోదరులనియు, వారిలోఁ బెద్దిభట్టార కుఁడు విద్వాంసుఁడై గ్రంథములను రచించి యన్నగారి యందలి భక్త్యతిశయముచేఁ దన గ్రంథములను మల్లినాథుని పేరుతో వెలయించెననియు జనశ్రుతి కలదు. మల్లినాథసూరి వంశజుఁడగు నారాయణ పండితుఁడు రచించిన పదయోజనమను చంపూరామాయణ వ్యాఖ్యానము లోనివిగా "కొలచె ల్మాన్వయాబ్ధిన్దు ర్మల్లినాథో మహాయశాః, శతావధాన విఖ్యాతో వీరరుద్రాభివర్ణితః. మల్లినాథాత్మజః శ్రీమాన్ కపర్దీ మన్త్రకోవిదః, అఖిల శ్రౌతకల్పస్య కారికావృత్తి మాతనోత్. కపర్దితనయో ధీమాన్ మల్లినాథోఽగ్రజః స్మృతః, ద్వితీయ స్తనయో ధీమాన్ పెద్దిభట్టో మహోదయః. మహోపాధ్యాయ ఆఖ్యాతః సర్వదేశేషు సత్కృతః, మాతులేయకశ్రీతా దివ్యే సర్వజ్ఞే నాభివర్ణితః. గణాధిప ప్రసాదేన ప్రోచే మన్త్ర వరాన్ బహూన్, నైషధ జ్యోతిషాదీనాం వ్యాఖ్యాతాఽభూజ్జగద్గురుః. పెద్దిభట్టసుతః శ్రీమాన్ కుమారస్వామి సంజ్ఞకః, ప్రతాపరుద్రీయాఖ్యాన వ్యాఖ్యాతా విద్వదగ్రిమః॥" అను శ్లోకములను శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు మీఁగడతఱకలను వ్యాసపంపుటిలో నుదాహరించినారు. ఈశ్లోకములు వ్యాఖ్యానము రచించినవాఁడు పెద్దిభట్టనియే చెప్పుచున్నవి. 'పెద్దిభట్ట గృహిణీ విరాజతే' అను శ్లోకములోఁ గూడ నీపేరే యున్నది. సాంప్రదాయికులు పెద్దిభట్ట వ్యాఖ్యానము అనియే నుడువుదురు. అయినను బెద్దిభట్టులవారు గ్రంథాంతగద్యములలో నన్నగారి పేరుంచుటచే మనము గూడ మల్లినాథునే గ్రంథకర్తగా వ్యవహరింతము. వీరి యింటిపేరు 'కోలాచల' యని ముద్రితప్రతులలోఁ గలదు. 'కొలచెల్మ' యని నారాయణ పండితుఁడు చెప్పుటచే నిదియే గ్రాహ్యము. వీరిది పండితవంశము. మల్లినాథుని తాత యగు మల్లినాథుఁడు శతావధానము లొనర్చి ప్రతాపరుద్రునిచేఁ గనకాభిషేక సత్కారమందినట్లు పై శ్లోకములలోనే కలదు. తండ్రియగు కపర్దిస్వామి గొప్పవిద్వాంసుఁడు. ఈతఁడు కల్పమునకుఁ జెందిన యాపస్తంబ శ్రౌత, శుల్బ, గృహ్య సూత్రములకు భాష్యములు నాపస్తంబ గృహ్యకారికలు, దర్శపూర్ణమాసభాష్యము, భారద్వాజ గృహ్యసూత్రభాష్యము, మొదలగునవి రచించినాఁడు. ఈతఁ డెక్కువగా నాపస్తంబకల్పమునకే భాష్యములను రచించుటచే వీరు కృష్ణయజుర్వేదశాఖకుఁ జెందినవా రనిచెప్పవచ్చును. ఈతని పుత్త్ర రత్నమే మన మాఘకావ్యవ్యాఖ్యాత యగు మల్లినాథుఁడు. ఈతనికిఁ బదవాక్యప్రమాణ పారావారపారీణుఁ డనియు, మహోపాధ్యాయుఁ డనియు బిరుదులు గలవు. పద మనఁగా

వ్యాకరణము. వాక్య మనఁగా మీమాంస. ప్రమాణ మనఁగాఁ దర్కము. ఈమూఁడు శాస్త్రములందును పారంగతులగు వారికే యీబిరుదము చెల్లును. "ఈక్షతేర్నాశబ్దమ్ (1-1-5)" అను వేదాంతసూత్రమున కుపోద్ఘాతభాష్యము వ్రాయుచు "తత్ర పదవాక్యప్రమాణజ్ఞే నాచార్యేణ వేదాన్తవాక్యానామ్ బ్రహ్మావగతిప్రదర్శనాయ వాక్యాభాస యుక్త్యాభాస ప్రతిపత్తయః పూర్వపక్షీకృత్య నిరాక్రియన్తే" అను సందర్భమున నీపదవాక్యప్రమాణజ్ఞ బిరుదము బాదరాయణ మహర్షులకు విశేషణముగా మొట్టమొదట శ్రీ శంకర భగవత్పాదాచార్యులచే వాడఁబడినది. సర్వశాస్త్రములయందును సిద్ధాంతస్థాపనము చేయఁగలవానికే మహోపాధ్యాయ బిరుదము చెల్లును. మల్లినాథుఁడు వైశేషిక, వేదాంత, మీమాంసా దర్శనములలోను, పాతంజల వ్యాకరణ మహాభాష్యములోను, న్యాయదర్శనములోను మహాపండితుఁడైనట్లు

"వాణీం కాణభుజీ మజీగణత్......"

అను శ్లోకములోఁ దానే చెప్పుకొనినాఁడు. ఈతనికి ముందుఁగల ప్రాచీనుల కువ్యాఖ్యలను ఖండించి, యన్వయరీతిని వ్యాఖ్యలను రచించుటచే నఖండ భారతమండలమున నీతని వ్యాఖ్యానములే పఠనపాఠనములలో మిక్కిలి ప్రచారమును గాంచినవి. అట్లు ప్రచారము నొందుటకుఁ గారణము

"ఇహాన్వయముఖేనైవ సర్వం వ్యాఖ్యాయతే మయా।
నామూలం లిఖ్యతే కించి న్నానపేక్షిత ముచ్యతే॥

అన్వయముఖముగానే వ్యాఖ్యానములను రచించుచున్నాను. మూలములోలేనిది వ్రాయను. అక్కరలేనిది చెప్పను. అని తన వ్యాఖ్యానములలోఁ బ్రతిజ్ఞచేసి చిట్టచివరవరకుఁ బాటించినాఁడు. "తత్రేహ నామాని తు 'నానపేక్షితముచ్యతే' ఇతి ప్రతిజ్ఞా భఙ్గభయా న్నలిఖ్యన్త ఇతి సర్వ మవదాతమ్" అనుచోటఁ బ్రతిజ్ఞోల్లంఘనము గావింపనట్లు తానే స్పష్టపఱచినాఁడు. ఈతఁడు వ్రాసిన వ్యాఖ్యానములలోనెల్ల మేఘసందేశ వ్యాఖ్యానము, మాఘకావ్యవ్యాఖ్యానము రెండే పెద్దవి. మాఘవ్యాఖ్యానమే మిక్కిలి పట్టుదలతో వ్రాసినట్లు

"యే శబ్దార్థపరీక్షణప్రవణయి నో..........మాఘస్య సర్వఙ్కషామ్॥"

అను శపథశ్లోకములో స్వయముగాఁ దెలిపినాఁడు. ఈతఁడు వృద్ధుఁడై శ్రీహర్షనైషధమునకు వ్యాఖ్య సంక్షేపముగా రచించుచుండఁగా నొకరు "నైషధమువంటి కావ్యమునకుఁ దొందరగా వ్యాఖ్య రచింపనేలా?" యని ప్రశ్నింపఁగా 'మాఘే మేఘే గతం వయః' అని యీతఁడు సమాధానము చెప్పినట్లు పెద్దలు నుడువుదురు. నిజమున కీతని వ్యాఖ్యలు లేనిచోఁ గావ్యములింత సులువుగా వర్థ మయ్యెడివిగావు. రసార్ణవసుధాకరము, సంగీతరత్నాకరవ్యాఖ్య, రత్నపాంచాలికా నాటకము రచించిన సర్వజ్ఞసింగభూపాలుఁ డీతనికిఁ గనకాభిషేకమును గావించినాఁడు. దీనికి "మాతులేయ క్రతౌ దివ్యే సర్వజ్ఞే నాభివర్షితః" అను నారాయణపండితుని వాక్యమే ప్రమాణము. ఈతఁడు సింగభూపాలుని కాలములో నున్నట్లు

కిం వాపసా చీకిరి పాకిరేణ, కిం దారుణా వంకరటింకరేణ।
సర్వజ్ఞభూపాల విలోకనార్థం వైదుష్య మేకం విదుషాం సహాయమ్॥

అని మల్లినాథునిచేఁ జెప్పఁబడినట్లు వేటూరివారిచే నుదాహరింపఁబడిన శ్లోకము గూడ నిరూపించుచున్నది. సింగభూపాలునకు సమకాలికుఁ డగుటచే నీతఁడు 14వ శతాబ్దమునకుఁ జెందినవాఁడు. మల్లినాథుఁడు కేవలము కావ్యములకే కాక, శాస్త్రగ్రంథములకుఁ గూడ వ్యాఖ్యలు రచించినాఁడు.

-: మల్లినాథుని కృతులు :-

కాళిదాసత్రియమునకు 'సంజీవినీ' వ్యాఖ్యలు (4) భారవి కిరాతార్జునీయమునకు "ఘంటాపథ" వ్యాఖ్య (5) మాఘుని శిశుపాలవధమునకు "సర్వంకషా" వ్యాఖ్య (6) శ్రీహర్షుని నైషధమునకు "జీవాతు" వ్యాఖ్య (7) భట్టికావ్యమునకు "సర్వపథీన" వ్యాఖ్య. ఇవి కావ్య వ్యాఖ్యానములు. శాస్త్రములందు వైశేషికదర్శనములో (8) శివాదిత్యుని "సప్తపదార్థీ"కి "నిష్కంటకా" వ్యాఖ్య, న్యాయదర్శనములో (9) వరదరాజు "తార్కికరక్షాసారసంగ్రహము" నకు "నిష్కంటకా" వ్యాఖ్య, మీమాంసాదర్శనములో (10) కుమారిలభట్టపాదుల "తంత్రి వార్తికము" నకు వ్యాఖ్య.

ఈతఁడు వ్యాకరణములో జినేంద్రబుద్ధి రచించిన న్యాసమునకు న్యాసోద్ద్యోతమను వ్యాఖ్యానము రచించినట్లు కొందఱు చెప్పుచున్నారు. ఈగ్రంథ మిపుడు కానరాదు. ఇవిగాక జ్యోతిషగ్రంథము, ఏకావళీవ్యాఖ్య, సర్వమంజరీ వ్యాఖ్య (పరిమళము) మొదలగు గ్రంథములు గూడ మల్లినాథుఁడు రచించినట్లు వేటూరివారు చెప్పుచున్నారు. అమరకోశటీక, ఉదారకావ్య వ్యాఖ్య, రఘువీరచరితము కూడ నీతఁడు రచించినట్లు పండితశివదత్త శర్మగారు చెప్పు చున్నారు. వీనిలో షట్కావ్యవ్యాఖ్యానములు, సప్తపదార్థీనిష్కంటక, తార్కికరక్షాసార సంగ్రహ నిష్కంటకలు ముద్రితములు. తక్కిన వచ్చు కావలయును. మల్లినాథుని గ్రంథ ములన్నియుఁ బ్రకటింపఁబడక పోవుట మన దురదృష్టము. ఈతని కుమారుఁడగు కుమారస్వామి సోమిపీథి విద్యానాథుని ప్రతాపరుద్రీయమునకు రత్నాపణమను వ్యాఖ్య రచించినాఁడు. ఈతఁడు రత్నాపణములోఁ బెద్దిభట్టు, తాను, మల్లినాథుని సుతులుగాఁ జేర్కొనినాఁడు.

మాఘుఁడు కేవలకవియే కాక, సర్వశాస్త్రముల యందలి రహస్యములను బాగుగా నెఱిఁగిన మహామనీషి. ఈతఁడు తన కావ్యములో నడుగడుగునఁ దన పాండిత్యమును బ్రద ర్శించుచునే వచ్చినాఁడు. క్షేమేంద్రుఁడు తన కవికంఠాభరణము నందలి పరిచయప్రాప్తి యను పంచమసంధిలో

శ్లో. "న చ పరిచయహీనః కేవలే కావ్యకష్టే, కుకవి రభినివిష్టః స్పష్టశబ్దప్రవిష్టః।
విబుధసదసి పృష్టః క్లిష్టధీర్వేత్తివక్తుం, నవ ఇవ నగరాన్తర్గహ్వరే కోఽప్యదృష్టః॥

అథ పరిచయ చారుత్వ మాహ:- తత్ర తర్క, వ్యాకరణ, భరత, చాణక్య, వాత్స్యాయన, భారత, రామాయణ, మోక్షోపా యాత్మజ్ఞాన, ధాతువాద, రత్నపరీక్ష, వైద్యక, జ్యోతిష, ధనుర్వేద, గజ, తురగ, పురుషలక్షణ, ద్యూ తేన్ద్రజాల ప్రకీర్ణేషు పరిచయః కవిసామ్రాజ్య వ్యఞ్జనః అని చెప్పి వివిధకావ్యముల నుండి తత్తచ్ఛాస్త్రపరిచయ శ్లోకముల నుదాహరించి తన్గ్రంథమును ముగించినాఁడు. మాఘకవి తనకావ్యములో సకలశాస్త్రములను నెట్లు పరిచయము చేసినాఁడో క్రమముగా మల్లినాథుని సర్వంకషాసహాయమునఁ బరిశీలింతము.

-: మాఘ మహాకవి సర్వతంత్ర స్వతంత్రత :-

వ్యాకరణశాస్త్ర పరిచయము :-

అనుత్సూత్ర పదన్యాసా, సద్వృత్తిః సన్నిబన్ధనా।
శబ్దవిద్యేవ నో భాతి, రాజనీతి రపస్పశా॥ (2-112)

కం. "వాని ననుత్సూత్ర పద న్యాసయు-" అని యాంధ్రమాఘము. ఈశ్లోక ముద్దవుఁడు

శ్రీకృష్ణునకు రాజనీతినుపదేశించు సందర్భములోనిది. నీతిశాస్త్రమునకు విరుద్ధమైన పదవ్యవహారము లేనిది, భృత్యామాత్యాదులకు మంచిజీవనము, పారితోషికములు గల్గించునది యయ్యును (స్పశులు) చారులు లేనిచో రాజనీతి, సూత్రాక్షరములచే నర్థమును బ్రతిపాదించు న్యాసమను వ్యాఖ్యానగ్రంథము గలదియుఁ గాశిక యను వృత్తిగ్రంథము గలదియు, వ్యాకరణ నిబంధన మగు మహాభాష్యము గలదియు నయ్యును పస్పశాహ్నికము లేని శబ్దవిద్య (వ్యాకరణశాస్త్రము) వలె శోభింపదని భావము. పతంజలి మహర్షులు రచించిన మహాభాష్యములోని మొదటి యాహ్నికమునకుఁ బస్పశాహ్నిక మని పేరు. "రక్షోహాగమ లఘ్వసన్దేహాః ప్రయోజనమ్" అని వ్యాకరణ శాస్త్రాధ్యయన ప్రయోజనములు విపులముగాఁ జర్చింపఁ బడుటచే మహాభాష్యములో నీ పస్పశాహ్నికమే ముఖ్యమైన దని భావము.

శ్లో. సంక్షిప్తస్యాప్యతోఽస్యైవ, వాక్యస్యార్థగరీయసః
సువిస్తరతరా వాచో భాష్యభూతా భవన్తు మే॥ (2-24).

సీ. విస్తృతం బైన వాగ్వితతి.........ఆ. మా. (2-23).

శ్రీకృష్ణునకు బలరాముఁడు నీతి నెఱిఁగించు సందర్భము. సంక్షిప్తములయ్యు నర్థగంభీరములై సూత్రప్రాయముగా శ్రీకృష్ణుఁడు పల్కిన పల్కులకు విస్తరములగు నావాక్యములు భాష్యభూతము అగు నని భావము.

అల్పాక్షర మసన్దిగ్ధం సారవ ద్విశ్వతోముఖమ్। అస్తోభ మనవద్యఞ్చ సూత్రం సూత్రవిదో విదుః.
అని సూత్రలక్షణము. శ్రీమద్వాచస్పతిమిశ్రులు భామతిలో.

లఘూని సూచితార్థాని, స్వల్పాక్షర పదానిచ।
సర్వతః సారభూతాని, సూత్రాణ్యాహు ర్మనీషిణః॥

అను సూత్రలక్షణ శ్లోకము నుదాహరించిరి.

సూత్రస్థమ్ పదమాదాయ, వాక్యైః సూత్రానుసారిభిః.
స్వపదాని చ వర్ణ్యన్తే భాష్యమ్ భాష్యవిదో విదుః॥

అనునది భాష్యలక్షణము. ఇందు భాష్యమనఁగా వ్యాకరణ మహాభాష్యమే యభిప్రేతమైనట్లు "విశమ్యతాః శేషగవీః 2-88" (అంత శేషుని యవతార మైన రాము వీరభాషణము... ఆ. మా. 2-80) అనుచోట శేషశబ్దమును వాడి కవి ధ్వనింపఁ జేసినాఁడు. ఆదిశేషుఁడే బలరాముఁడై పుట్టుటయు నతఁడే పతంజలియై పుట్టివ్యాకరణ భాష్యమును రచించుటచేతను "శేషగవీః" అని ప్రయుక్తమైనది. సాధారణముగా సంస్కృతములో ముందు సూత్రగ్రంథములు, వానిపై భాష్యములు, నాభాష్యములపై వార్తికములు పుట్టినవి. కాని వ్యాకరణశాస్త్రమునందు మాత్రము ముందు పాణినిసూత్రములు, వానికి వరరుచి వార్తికములు వ్రాయఁగా నాసూత్రవార్తికములపైఁ బతంజలి భాష్యము పుట్టినది. సంస్కృతములో సకలశాస్త్రములకు భాష్యములున్నను సూత్రవార్తికముల రెంటిని వ్యాఖ్యానించుటచేఁ బతంజలి భాష్యమునకే మహాభాష్య మనుపేరు రూఢమైనది.

శ్లో. సత్త్రపేవ చిర మప్రకృతత్వా, దప్రకాశిత మదిద్యుత దఙ్గే.
విభ్రమమ్ మధుమదః ప్రమదానాం, ధాతులీన ముపసర్గ ఇవార్థమ్॥

కం. ధాతు విలీ నార్థముంబు... ...ఆ. మా. (10-15)

ఈ శ్లోకము పానగోష్ఠిని వర్ణించు సందర్భము లోనిది. పాణినిచే రచింపఁబడిన దశగణిలోని భూవాదులకు ధాతువు అనిపేరు. "భూ-సత్తాయామ్" భూ ధాతువున కుండుట యని యర్థ మనియిట్లు ధాతుపాఠములో వాని కొక్క యర్థమే పేర్కొనినను "ధాతూనామనేకార్థ." అని చెప్పఁబడుటచే ధాతువులకుఁ బెక్కర్థములుండును. కాని యాయర్థము లుపసర్గ సంయోగము లేనిచో ద్యోతకములు గావు. ప్ర, పరా, అప, సమ్, అను, అవ, నిస్, నిర్, దుస్ దుర్, వి, ఆఙ్, ని, అధి, అపి, అతి, సు, ఉత్, అభి, ప్రతి, పరి, ఉప, యనునవి యుపసర్గములు. ఇవి ధాతువులతోఁ గూడి యనేకార్థము లొసఁగును. ప్రహారమనఁగా దెబ్బ. ఆహారమనఁగా భోజనము. సంహారమనఁగాఁ జంపుట. ఇట్లే విహార పరిహారాదులు. ఇచట ప్ర, ఆఙ్, సమ్, మొదలగు నుపసర్గములు చేరి వేఱువే అర్థములను బోధించుచున్నవి. ఈ యుపసర్గములు ధాతువులపైఁ జేరి యెట్లు ధాతులీనములైన యర్థములను ద్యోతక మొనర్చుచున్నవో యట్లే మధుపానమదము స్త్రీల యంగములలో నెల్లప్పుడు నప్రకాశితముగా నున్న లావణ్యమును బ్రకాశింపఁ జేసినదని భావము.

శ్లో. సఙ్జాతే నిగదితుం విభక్తిభి, ర్వ్యక్తిభిశ్చ నిఖిలాభి రాగమే.
తత్ర కర్మణి విపర్యణీనమ న్మన్త్ర మూహకుశలాః ప్రయోగిణః॥

ఉ. ఉన్నది యున్నటుల్... ... ...ఆ. మా. (14-23).

ధర్మజునిచే యాగమును జేయించు ఋత్విజు లందఱు నూహకుశలు లగుటచే లింగ, వచన, విభక్తి, విపరిణామమును జక్కఁగాఁ జేసి వేదమంత్రములు సరిగాఁ బఠించిరని భావము. సర్వలింగజ్ఞాపక పదముల తోడను, సర్వవిభక్త్యంత పదముల తోడను వేదములందు మంత్రములు చెప్పఁబడ లేదు. యజ్ఞమును జేయించు పురుషుఁడు వానిని యథావిధిగా విపరిణామ మొనర్పవలెను. వ్యాకరణము రానివాఁ డట్టి విపరిణామ మొనరింపలేఁడు గావున వ్యాకరణమును బఠింపవలెనని మహాభాష్యకారులు చెప్పినారు. ఏ యాగమునందు సకలాంగములు నుపదేశింపఁబడినవో దానికిఁ బ్రకృతి యనియు, నట్లు కానిదానికి వికృతియనియు సంజ్ఞలు. ప్రకృతివలె వికృతి నొనర్పవలె నని మీమాంసాసమయము. 'అగ్నయే త్వా జుష్టం నిర్వపామి' అని యగ్నియంత్రము. "సౌర్యం చరుం నిర్వపే ద్బ్రహ్మవర్చసకామః" అను సూర్యు నుద్దేశించి చేయు చరుద్రవ్యక యాగమునందు "సూర్యాయ త్వాం జుష్టం నిర్వపామి" అని విపరిణామమొనర్పవలెను. "అగ్నయే" అనుచోట "సూర్యాయ" అని చేయు విపరిణామమున కూహ మనిపేరు.

శ్లో. సంశయాయ దధతో స్సరూపతాం దూరభిన్నఫలయోః క్రియామ్ ప్రతి.
శబ్దశాసనవిదః సమాసయో ర్విగ్రహం వ్యవససుః స్వరేణ తే॥

తే. సంశయము గల్గు నటు... ... ...ఆ. మా. (14-24).

వ్యాకరణశాస్త్రమునందు నిపుణులగు ఋత్విజులు సారూప్యముచే సందేహమును గలిగించి వేఱుగా ఫలితముల నొసంగు సమాసములయొక్క విగ్రహమును స్వరోచ్చారణము చేతనే నిశ్చయించి రని భావము.

శ్లో. "దుష్టః శబ్దః స్వరతో వర్ణతో వా మిథ్యాప్రయుక్తో న తమర్థ మాహ.
స వాగ్వజ్రో యజమానం హినస్తి యథేన్ద్రశత్రుః స్వరతోఽపరాధాత్"

స్వరదోషమువలనఁ గాని, వర్ణదోషమువలనఁ గాని యన్యార్థమునిచ్చు దుష్టశబ్దము కోరిన యర్థమొసంగక వజ్రాయుధమై యాగము చేయు వానిని హింసించునని భావము.

పూర్వము తన పుత్త్రుఁడగు విశ్వరూపుఁ డనువానినింద్రుఁడు వధింపఁగా గోపించి త్వష్ట యను వాఁ డింద్రుని జంపెడు శక్తిగల పుత్త్రుని గోరి వృత్రాసురునకై యాగ మొనర్చెను. ఇంద్రుని జంపెడువాఁ డనునర్థము వచ్చునట్లు "స్వాహేన్ద్రశత్రుర్వర్ధస్వ" (తై. సం. 2-4-12) అను మంత్రము నుచ్చరించుచుఁ దత్పురుషసమాసముగా నందుఁ బ్రయోగింప వలసిన యంతోదాత్తస్వరమునకుఁ బదులు ప్రమాదవశమున నాద్యుదాత్త స్వరము పఠించుటచే బహువ్రీహ్యర్థము వచ్చి యింద్రుఁడే హింసకుఁడై పుట్టిన వృత్రాసురుని వధించెను. ఇట్లు స్వరము మారినంతనే యర్థము మారి యనర్థములు వచ్చునుగాన ధర్మజుని ఋత్విజులు స్వరమును సరిగా నుచ్చరించిరనిభావము.

శ్లో. పరితః ప్రమితాక్షరాఽపి సర్వం విషయమ్ ప్రాప్తవతీ గతా ప్రతిష్ఠామ్
న ఖలు ప్రతిహన్యతే కుతశ్చిత్ పరిభాషేవ గరీయసీ యదాజ్ఞా॥

ఆ. వె. అతని యావతి... ... ...ఆ. మా. (16-80).

శ్రీకృష్ణునొద్ద దూత శిశుపాలుని పరాక్రమమును వర్ణించు సందర్భము. మితాక్షరములు గలదైనను దేశమునందంతటను వ్యాపించి ప్రమాణముగలదై గౌరవమును గల్గిన శిశుపాలుని యాజ్ఞ; మితాక్షరములతోఁ గూడి శాస్త్రము నందంతటను వర్తించు పరిభాషవలె నొప్పుచున్నదని భావము. "ఇకో గుణవృద్ధీ" మొదలగు వానికి వ్యాకరణశాస్త్రమునఁ బరిభాష అని పేరు. పరిభాష యేకదేశమందున్నను సర్వశాస్త్రమును దీపమువలెఁ బ్రకాశింపఁజేయు నని భాష్యకారులవచనము.

శ్లో. నిపాతిత సుహృత్స్వామి, పితృవ్య భ్రాతృ మాతులమ్
పాణినీయ మివాలోకి ధీరై స్తత్సమరాజిరమ్॥

తే. అనుపమంబైన... ... ...ఆ. మా. (19-72).

వీరశయ్యను బొందిన మిత్రులు, ప్రభువులు, పితృసోదరులు, సోదరులు, మేనమామలు, గల యారణరంగము "సుహృద్దుర్హృదౌ" మొదలగు నిపాతన సూత్రములు గల పాణినివ్యాకరణమువలె నున్నదని భావము.

ప్రకృతి ప్రత్యయములచే సాధింపఁబడని శబ్దముల సాధుత్వమునకై రచింపఁబడు సూత్రములకు నిపాతన సూత్రము అనిపేరు. "సుహృద్దుర్హృదౌ మిత్రామిత్రయోః" (5-4-150) అను సూత్రములో హృదయ శబ్దమునకు హృద్భావము, "స్వామిన్నైశ్వర్యే" (5-2-126) అను సూత్రములో మత్వర్థీయ స్వామిశబ్దము, "పితృవ్య మాతుల మాతామహ పితామహాః" (4-2-36) అను సూత్రములో వ్యదుల్జంతములు "నప్తృనేష్టృ" ...... నిపతింపఁ బడుటచే నిట్లుచెప్పఁబడినది.

శుభేత రాచార విపక్త్రిమాపదః (1-73):- అను శ్లోకములో విపక్త్రిమ శబ్దము వాడఁబడినది. దురాచారముచేతఁ గాలపరిపాకముచేత వచ్చిన యాపద లనిభావము. 'వి' పూర్వక 'పచి' ధాతువునకు 'డ్వితః క్త్రిః' (3-3-82) అను సూత్రముచే క్త్రిప్రత్యయము "క్త్రేర్మమ్నిత్యమ్" (4-4-20) అను సూత్రముచే మప్ప్రత్యయము రాఁగా విపక్త్రిమమను

రూప మేర్పడును. "అన్యూనాఘూర్ణిత ప క్తిమాపదురువాధ్యుల్ (1-73)" అని తెనుఁగునఁ గూడ వాడఁబడినది.

రామోష్ఠబిమ్బచుమ్బన చుఞ్చునా (2-14):- అనుచోట "తేన వి త్త శ్చుఞ్చుప్ చణపౌ" (5-2-26) అను సూత్రముచే విధింపఁబడిన చుంచుప్రత్యయమును మాఘుఁడు వాడఁగా "వల్ల ధాధర బింబ చుంబన చణమగు" (2-14) అని చణప్రత్యయమును మహాదేవుఁడు గారు వాడిరి.

సరజస మకరన్ద నిర్భరాసు (7-42):- అచతుర విచతుర సుచతుర స్త్రీపుంస ధేన్వనడుహ ర్క్సామ వాఙ్మన సాక్షిభ్రువ దారగ వోర్వష్ఠీవ పదష్ఠీవ న క్తన్ది వన్దాత్రిన్ది వాహర్న్దివ సరజస నిఃశ్రేయస పురుషాయుష ద్వ్యాయుష త్ర్యాయుష, ర్గ్యజుష, జాతోక్ష మహోక్ష వృద్ధో క్షోపశున గోష్ఠశ్వాః (5-4-77)" అను సూత్రమునందజంతముగా నిపతింపఁ బడుటచే సరజసశబ్దము సాధువు. ఇది సాకల్యమున నవ్యయీభావము. "అవ్యయీభావే చాకాలే" (6-3-81) అను సూత్రముచే నవ్యయీభావమునందు" సహస్యసః సంజ్ఞాయామ్" (6-3-78) అను సూత్రముచే సహశబ్దమునకు సభావమువచ్చి యజంతనిపాతముచే "సరజస" మని యగును. రజోభిః పరాగైః సహ అను విగ్రహమున "తేన సహేతి తుల్యయోగే" (2-2-28) అను సూత్రముచే బహువ్రీహియందు "వోపసర్జనస్య" (6-3-82) అను సూత్రముచే సహ శబ్దమునకు సభావమువచ్చి బహువ్రీహి యగుటచే నజంతముకాక సరజః పఙ్కజమ్ అని యగును. "తత్రాఽవ్యయీభావః, సహరజసా సరజసమ్" అని భాష్యకారులు. ప్రౌఢమనోరమలో సరజః పఙ్కజ మితి-కథంతర్హి? "సరజస మపహాయ కేతకీనామ్ ప్రసవమ్" (కిరాత. 10-26) ఇత్యాది, "సరజస మకరన్ద నిర్భరాసు ప్రసవ విభూతిషు భూరుహాం విరక్తః" (మాఘ-7-42) ఇతిః ప్రమాద ఏవాయ మిత్యాహుః" అని భారవి మాఘప్రయోగములు ప్రమాదములే యని భట్టోజీదీక్షితులు. బృహచ్ఛబ్దేందుశేఖరములో సరజః పఙ్కజమితి- "సరజస మపహాయ కేతకీనామ్ ప్రసవ" మితి పుంలిఙ్గ పుష్పవాచి ప్రసవ విశేషణత్వేన ద్వితీయాన్తం సాధు. యది తు తద్వాచి ప్రసవశబ్దస్య నపుంసకత్వమేవ, తదా ప్రమాద ఇతి బోధ్యమ్. "సరజస మకరన్ద నిర్భరాస్వి"తి తు ప్రమాద ఏవేతి బోధ్యమ్" ప్రసవశబ్దమునకుఁ బుం స్త్వవివక్షయందు "సరజసమ్" అనునది ద్వితీయాంతముగా నన్వయించి భారవిప్రయోగమునకు సాధుత్వ పక్షము చూపి, మాఘప్రయోగము ప్రమాదమే యని భట్టనాగేశులు చెప్పిరి. సర్వంకషలో సహరజసా సరజసమ్. అవ్యయ మిత్యాదినా సాకల్యార్థేఽవ్యయీభావః. అచతుర ఇతి సమాసాన్త నిపాతః తేన సరజస్కా ఇతి బహువ్రీహ్యర్థోలక్ష్యః, ముఖ్యోవా. మహాకవి ప్రయోగ బాహుల్యాత్. అవ్యయీభావ దర్శనం తు ప్రాయిక మిత్యుక్తమ్ ప్రాక్. (అత ఏవ న సరజస మిత్యనవ్యయీ భావ ఇతి వామనః. అథ వా మహాకవిప్రయోగ దర్శనా దవ్యయీభావ దర్శనమ్ ప్రాయికమితి పక్షాశ్రయణా ద్బహువ్రీహ్యర్థోఽపి సాధురేవ (6-47)' మహాకవి ప్రయోగబాహుళ్యమువలన సరజసశబ్దమునకు లక్షణచే బహువ్రీహ్యర్థము కూడ సాధువే యని మల్లినాథుఁడు. "సరజసతా మవనేరపాం నిపాతః" (10-20) అని భారవి ప్రయోగము.

సరస్వతీకంఠాభరణము నందలి "స్త్రీపుంస ధేన్వనడుహ ర్గ్యజుష ర్క్సామ వాఙ్మన

పాక్షిభ్రువ దారగ వోర్వష్ఠీవ పదష్ఠీ వాహోరాత్రి రాత్రిందివ నక్తందివాహర్దివ సరజస పురుషాయుష ద్వ్యాయుష త్ర్యాయుష జాతోక్ష మహోక్ష వృద్ధో క్షోపశున గోష్ఠశ్వాః” (౫-4-92) అను శోజసూత్రమునకు హృదయహారిణి యను వ్యాఖ్యలో “సరజసమితి సాకల్యేఽవ్యయీభావః సరజస మభ్యవహరతి. బహువ్రీహిర్వా. సరజస మపహాయ కేతకీనామ్ ప్రసవమ్ ఇతి” అని సరజసమును బహువ్రీహిగాఁ గూడ నారాయణదండ నాథుఁడు పేర్కొనినాఁడు. ఆంధ్రమాఘములో నట్లే “సరజస సమరంద జాత ప్రసవ కుజముల” (7-32) అని వాడఁబడినది.

తవ వరద కరోతు సుప్రాత మహ్నామయం నాయకః [11-67]:- సుప్రాత సుశ్వ సుదివ శారికుక్ష చతురశ్రైణీపద అజపద ప్రోష్ఠపదాః [౫-4-120]. అను సూత్రమున బహువ్రీహ్యర్థమున సచ్ప్రత్యయాంతముగా నిపతింపఁబడుటచే సచ్ప్రత్యయాంతమై “టి” లోపము గలిగి సుప్రాత మని యేర్పడును. శోభనమైన ప్రాతః కాలము కలది సుప్రాతము. సుప్రభాత మని యర్థము. నీకు సుప్రాత మొనరించుఁ గాక నేఁడు. ఆ. మా. [11-67].

కూలంకషోఘః సరితః [12-60] - సర్వ కూ లాభ్ర కరీషేషు కషః [3-2-42] అను సూత్రముచేఁ గూలశబ్దమునకుఁ బరమగు “కష్” ధాతువునకు “ఖచ్” ప్రత్యయము వచ్చి “కూలమ్ కషతి” యను విగ్రహమున సుబ్లోపమై ముమాగమము వచ్చి కూలంకషమని యేర్పడును. కూలంకషోఘనదుల... ... ...ఆ మా. [12-60].

ఋక్సామ్యజుష మధ్యగీషత [14-21]:- “అచతుర” సూత్రములో ద్వంద్వైకవద్భావమున ‘అచ్’ ప్రత్యయాంతముగా ఋగ్యజుష శబ్దము నిపతింపఁబడినది. ఎలమి నధ్యయనించిరి ఋగ్యజుషము. ఆ. మా. [14-21].

తథాపి వాచాలతయా యునక్తి మామ్ [1-40]:- వాచో బహ్వ్యోఽస్య సన్తి యను విగ్రహమున “వాచ్” శబ్దమునకు ‘ఆలజాటచౌ బహుభాషిణి’ [౫-2-125] అను సూత్రముచే ‘ఆలచ్’ ప్రత్యయము రాఁగా ‘వాచాల’ యని యేర్పడి తల్ప్రత్యయము చేరఁగా ‘వాచాలత’ యని యగును. ఒక వాచాలత యుద్భవించి... ... ...ఆ. మా. [1-40].

ఇట్లే తక్కిన ప్రయోగముల ప్రక్రియ తెలుంగవలయును.

ఈ కావ్యములో మిక్కిలి విచిత్రప్రయోగములు గల శ్లోకము.

శ్లో॥ పురీమవస్కన్ద లునీహి నన్దనమ్ ముషాణ రత్నాని హరామరాఙ్గనాః,
విగృహ్య చక్రే నముచిద్విషా బలీ య ఇత్థమస్వాస్థ్య మహర్దివం దివః. (1-51)

శ్రీకృష్ణునకు నారదుఁడు రావణుఁ డొనర్చిన దుండగములను జెప్పు సందర్భము. బలవంతుఁడగు రావణుఁ డింద్రునితో విరోధించి యమరావతి నాక్రమించెను. నందనవనమును ఛేదించెను. రత్నములను దొంగిలించెను. అప్సరఃస్త్రీల నపహరించెను. ఈ విధముగాఁ బ్రతిదినము దాడిచేసి స్వర్గమున కస్వాస్థ్యము చేకూర్చెను. అని దీని భావము.

ఇందు అవస్కన్ద, లునీహి, ముషాణ, హర, యనునవి లోణ్మధ్యమపురుషములను బోధించు క్రియాపదములు. అనఁగా: అవస్కన్ద = అవరోధింపుము; లునీహి : ఛేదింపుము ముషాణ : దొంగిలింపుము; హర = అపహరింపుము; అని యర్థము. ప్రథమపురుష బోధక మగు రావణపదమునకు మధ్యమ పురుష క్రియలతో నన్వయము గుదురదు. ఇచట

మల్లినాథుఁడు 'బలీ' యను పదమున కన్వయించు నట్లు వరోధించెను, ఛేదించెను, దొంగి
లించెను, హరించెను; అనియన్ని క్రియల యందును పౌనఃపున్యార్థమునుజెప్పి "అత్రా'వస్కన్దే
త్యాదౌ 'క్రియాసమభిహారే లోట్, లోటో హిస్వౌ వా చ తధ్వమోః' ఇ త్యనువృత్తౌ 'సముచ్చ
యేఽన్యతరస్యామ్' ఇతి పకల్పేన కాలసామాన్యే లోట్. తస్య యథోపగ్రహం సర్వతి
జాదేశో హిస్వౌ చ. ప్రకరణాదినా త్వర్థ విశే షావసానమ్ 'అతో హేః' ఇతి యథాయోగ్యం
హిలుక్. పౌనఃపున్యమ్ భృశార్థో వా క్రియాసమభిహారః అవస్కన్దనాది క్రియావిశేషాణాం
సముచ్చయః క్రియాసమభిహారః. తత్సామాన్యస్య 'సముచ్చయే సామాన్య వచనస్య' ఇ
త్యనుప్రయోగః చక్రే ఇతి." "క్రియాసమభిహారే...., సముచ్చయే...." అను సూత్రముల
వలన సర్వకాల సామాన్యమగు లోట్టు ప్రయోగింపఁబడిన దనియు 'సముచ్చయే సామాన్య
వచనస్య' అను సూత్రము వలన నవస్కందాది క్రియాసమభిహారమునకుఁ 'చక్రే' యను
ననుప్రయోగము చేయఁబడిన దనియు వ్యాఖ్యాన మొనర్చినాఁడు.

సిద్ధాంత కౌముదిలోఁ బై సూత్రములకు వృత్తి వ్రాయుచు "ఏతేన పురీమవస్కన్ద....
ఇతివ్యాఖ్యాతమ్. అవస్కన్ద లవనాది రూపా భూతానద్యతనపరోక్షా ఏకకర్తృకా అస్వాస్థ్యక్రియేత్య
ర్థాత్. ఇహ పునఃపునశ్చస్కన్దేత్యాదిరర్థ ఇతి వ్యాఖ్యానమ్ భ్రమమూలకమేవ. ద్వితీయ
సూత్రే 'క్రియాసమభిహారే' ఇత్యస్యాననువృత్తేః. లోడన్తస్య ద్విత్వాపత్తేశ్చ. పురీమవ
స్కన్దేత్యాది మధ్యమ పురుషైకవచన మిత్యపి కేషాఞ్చి ద్భ్రమఏవ పురుషవచన సంజ్ఞే
ఇహ నేత్యుక్తత్వాత్." భూతానద్యతన పరోక్షమును బోధించు నవస్కంద లవనాదుల
కేక కర్తృక మగు నస్వాస్థ్యక్రియ తోడనే యన్వయము. ద్వితీయసూత్రమున 'క్రియా
సమభిహార'సూత్రానువృత్తి లేనందునను, (పునఃపునశ్చస్కన్ద) మాటిమాటికి నవరోధించె
నను నర్థము చెప్పిన వ్యాఖ్యానము భ్రమమూలకము. ఇచట 'పురీమవస్కన్ద' మొదలగు
వానికి మధ్యమపురుషైకవచనార్థము చెప్పుట కూడఁ గొందఱి భ్రమయే. ఇచటఁ బురుష
వచన సంజ్ఞలు పేర్కొనఁబడలేదని భట్టోజీదీక్షితులు మల్లినాథునివ్యాఖ్యను ఖండించినారు.
ఇచ్చటఁబాణినీయ సూత్రముల యర్థమును క్రమముగా విచారింపవలయును.

క్రియాసమభిహారే లోట్, లోటో హిస్వౌ వాచ తధ్వమోః (3–4–2): క్రియాసమభిహార
మనఁగాఁ బౌనఃపున్యము. పౌనఃపున్యార్థమును బోధింపవలసినపుడు 'లోట్టు' వచ్చును. ఆ
లోట్టునకు 'హి–స్వ' ప్రత్యయములు వచ్చును. ఇచ్చటఁ బురుషవచనవివక్ష లేక యన్ని
కాలము లందును బరస్మైపదమున 'హి' ప్రత్యయము, నాత్మనేపదమున 'స్వ' ప్రత్యయము
వచ్చును. 'త–ధ్వమ్' ప్రత్యయముల విషయమున లోట్టునకు 'హి—స్వ' ప్రత్యయములు
వచ్చును. పక్షమున, త – ధ్వమ్ ప్రత్యయములు వచ్చును. సముచ్చయేఽన్యతర
స్యామ్ (3-4-3): అనేక క్రియా సముచ్చయమునందు గూడఁ బై రీతిని లోట్టునకు హి —
స్వ ప్రత్యయములు వచ్చును. ఇచట ఛన్దోఽధీష్వ వ్యాకరణమధీష్వ నిరుక్తమధీష్వే
త్యేవాయ మధీతే అనఁగా ఛందో వ్యాకరణ నిరుక్తములను మాటిమాటికి నధ్యయనము
చేయుచున్నాఁ డనిభావము.

యథావి ధ్యనుప్రయోగః పూర్వస్మిన్ (3-4-4): ఈ లోడ్విధానమునందు లోడంతముగా
నేధాతువు ప్రయోగింపఁబడినదో యాధాతువునే యనుప్రయోగ ధాతువుగాఁ బ్రయోగింపవల

యును. అనఁగా 'లునీహిలునీ హీత్యేవాయం లునాతి' యని ప్రయోగింపవలయును గాని 'లునీహి లునీహి త్యేవాయం ఛినత్తి' యని లోట్ప్రయుక్తధాతువునకు భిన్నధాతువును బ్రయోగింపరాదు.

సముచ్చయే సామాన్యవచనస్య (3-4-5): సముచ్చయమునందు లోడ్విధిలో సామాన్యార్థకమగు ధాతువు ననుప్రయోగింపవలయును 'ఓదనమ్భుంక్ష్వ, సక్తూన్ పిబ, ధానాః ఖాదేత్యేవాయ మభ్యవహరతి' అని సముచ్చయమునందుఁ బ్రయోగింపవలయును.

'క్రియాసమభిహారే ద్వే వాచ్యే' అను వార్తికమువలన క్రియాసమభిహారధాతువునకు ద్విత్వము వచ్చును. అనఁగాఁ బై మాఘశ్లోకములో "అవస్కన్ద అవస్కన్ద; లునీహి లునీహి" యని ద్విర్వచన మున్నపుడే పౌనఃపున్యార్థమును జెప్పవలయునుగాని లేకపోవుటవలనఁ జెప్పరాదు. ఇది యిట్లుండ

"అథైతయోః పథోర్న కతరేణచన తానీమాని క్షుద్రాణ్యసకృదావర్తీని భూతాని భవన్తి జాయస్వ మ్రియస్వే త్యేతత్తృతీయగ్ం స్థానం తేనాసౌ లోకో న సమ్పూర్యతే తస్మాజ్జుగుప్సేత తదేష శ్లోకః. (5-10-8)" అను ఛాందోగ్యోపనిషద్వాక్యమునకు భాష్యములో "అత ఉభయమార్గపరిభ్రష్టా హ్యసకృజ్జాయన్తే మ్రియన్తే చేత్యర్థః. తేషాం జనన మరణ సన్తతే రనుకరణ మిదముచ్యతే" అనుచోట "జాయస్వ మ్రియస్వ" యను క్రియాపదముల నుభయమార్గపరిభ్రష్టులు మాటిమాటికిఁ బుట్టుచున్నారు, చచ్చుచున్నారను నర్థమును శ్రీ శంకరాచార్యులు చెప్పిరి. ఈ భాష్యవ్యాఖ్యానములో "పౌనఃపున్యేన లోణ్మధ్యమైకవచనా త్తయోః పర్యాఖ్యాతేషు విధానాత్ పునఃపున ర్జాయన్తే మ్రియన్తే చేత్యస్మిన్నర్థే జాయస్వ మ్రియస్వేతి ప్రయోగ ఇత్యాహ" అని యానందగిరి పూజ్యపాదులు 'జాయస్వ' 'మ్రియస్వ' యను లోణ్మధ్యమైకవచనక్రియాపదములు పౌనఃపున్యమున 'జాయన్తే మ్రియన్తే' యను నర్థమునఁ బ్రయోగింపఁబడినట్లు చెప్పుచున్నారు.

ఇట్లే 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' యనుచోట బ్రహ్మసూత్ర శాంకరభాష్యవ్యాఖ్య యగు భామతిలో 'అథాస్య పురుషధౌరేయస్యా మభవోపపత్తిభ్యా మేవంసునిపుణం నిరూపయతః ఆ చ సత్యలోకాదా చావీచే ర్జాయస్వ మ్రియస్వేతి విపరివర్తమానం క్షణ ముహూర్త యామాహోరా త్రార్ధమాస మాస ర్త్వయన వత్సర యుగ చతుర్యుగ మన్వన్తర ప్రలయ మహాప్రలయ మహాసర్గా వాన్తరసర్గ సంసారసాగరోర్మిభి రనిశ ముహ్యమానం తాపత్రయపరీత మాత్మానం జీవలోకం చావలోక్య, అస్మిన్ సంసారమణ్డలే అనిత్యాశుచిదుఃఖాత్మకమ్ ప్రసంఖ్యాన ముపావర్తతే' అనుచోట ద్విర్వచనరహితముగానే షడ్దర్శనచక్రవర్తులగు వాచస్పతిమిశ్రులు ప్రయోగించినారు. ఈభామతీవ్యాఖ్యానమగు వేదాంతకల్పతరువులో 'జాయస్వ మ్రియస్వేతి-పునఃపున ర్జాయతే మ్రియతే చేత్యర్థః. 'క్రియాసమభిహారే లోట్' ఇతి పౌనఃపున్యే సర్వలకారాపవాదేన లోటః స్వాదేశస్య చ విధానాత్' అని ద్విర్భావము లేకపోయినను క్రియాసమభిహారసూత్రమువలనఁ బౌనఃపున్యార్థమునందు లోట్టు, స్వాదేశము వచ్చినదని భగవదమలానందచార్యులు చెప్పినారు.

వైయాకరణమూర్ధన్యులగు నాగేశభట్టపాదులు కౌముదిని వ్యాఖ్యానించుచు వార్తికమున 'ద్వేవాచ్యే' అని చెప్పుటవలన పైమాఘశ్లోకములో ద్విర్వచనప్రయోగము లేనందున 'క్రియాసమభిహారే లోట్' అను సూత్రముచేఁ బౌనఃపున్యార్థము చెప్పరాదు. అను ప్రయోగమగు

'చక్రే' తోనన్వయించి యస్వాస్థ్యమును చేకూర్చెనని చెప్పవలయును లేక బలియగు రావణుఁడు 'అవస్కన్ద = అవరోధింపుము' మొదలగు క్రియలతో సేవకులను బ్రేరణ మొనర్చియస్వాస్థ్యమును జేకూర్చెనని చెప్పవలయును. 'అహర్దివమ్' అనియుండుటచేఁ బౌనఃపున్యార్థమును జెప్పవచ్చును. భాష్యకారు లనుప్రయోగవిధిని నిరాకరించుటచే 'జాయస్వ మ్రియస్వ' అను శ్రుతిలో ననుప్రయోగ మక్కరలేదు. అసకృత్పదము వలన శ్రుతిలోఁ బౌనఃపున్యార్థము వచ్చును. అట్లే వాచస్పతి ప్రయోగములోఁ బలుమాఱులు 'చ, చ' యని యుండుటచేఁ బౌనఃపున్యార్థము చెప్పవలయును. 'క్రియాసమభిహారే లోట్' అను సూత్రముచేఁ బౌనఃపున్యార్థము చెప్పు కల్పతరువు చింత్య మని లఘుబృహచ్ఛబ్దేందు శేఖరములలో విపులముగాఁ జర్చించినారు. ఇదియంతయు నాలోడించి బాల మనోరమలో 'బలియగు రావణుఁ డింద్రునితో విరోధించి యమరావతి యొక్క యవస్కందనము, నందనవన లవనము, రత్నముల మోషణము, నమరాంగనల హరణము నీవిధముగా నహర్దివము స్వర్గమున కస్వాస్థ్యము చేకూర్చెనని యర్థ'మని మీమాంసకశిరోమణులగు వాసుదేవ దీక్షితులు చెప్పినారు. కల్పతరుపరిమళములో "క్రియాసమభిహారే ఇతి—' క్రియాసమభిహారే లోట్ లోటో హిస్వౌ' ఇతి పాణిని సూత్రేణ, క్రియాపౌనఃపున్య వివక్షాయాం సర్వలకారాపవాదేన లోడ్విహితః; తస్య పరస్మైపదాత్మనేపదయో ర్యథాక్రమం హిస్వా వాదేశౌ చ విహితౌ. నను క్రియాసమభిహారే లునీహి లునీ హీత్యేవాయం లునాతి 'ఇత్యాద్యుదాహరణాన్త రేష్వివ' 'జాయస్వ జాయస్వేత్యేవేమాని జాయన్తే' మ్రియస్వ మ్రియస్వేత్యేవ మ్రియన్తే. ఇతి ద్విర్భావ స్తస్య తస్య ధాతో రనుప్రయోగశ్చ ప్రాప్నోతీతి తత్సూత్ర వార్తికే ద్విర్భావానుశాసనాత్; "యథావిధ్యనుప్రయోగః పూర్వస్మిన్" ఇతి సూత్రేణ క్రియాసమభిహారే తస్యైవ ధాతో రనుప్రయోగనియమాచ్చ; నైష దోషః; క్రియాసమభిహారవత్ జనన మరణ క్రియాద్వయ సముచ్చయ స్యాప్యత్ర వివక్షితత్వాత్, సముచ్చయేఽన్యతరస్యా మితిసూత్రేణ సముచ్చయేఽపి లోణ్మధ్యమ పురుషైకవచనవిధానాత్. తత్ర హి న ద్విర్భావవార్తిక మస్తి; నాపి యథావిధ్యనుప్రయోగవిధాన మస్తి; కిన్తు 'సముచ్చయే సామాన్య వచనస్య' తిసూత్రేణ తావత్క్రియావిశేషానుగత సామాన్యవచన స్యాను ప్రయోగో విహితః 'ఓదనమ్ భుంక్ష్వ, క్షీరమ్ పిబ; ధానాః ఖాద ఇత్యేవ మభ్యవహరతి' ఇత్యాది తదుదాహరణమ్. ఇహాపి జనన మరణానుగత సామాన్యరూప విపరివృత్తి వాచినోఽనుప్రయోగోఽస్తి – 'అసకృదావర్తని భూతాని భవన్తి' ఇతి. క్రియాసమభిహార సముచ్చయో భయవివక్షాయాం చ సముచ్చయ వివక్షాప్రయుక్తమేవ కార్యమ్ భవతి,' విప్రతి షేధే పరంకార్య మితి స్మరణాత్" 'సముచ్చయేఽన్యతరస్యామ్' అనుసూత్రమునందు 'క్రియాసమభిహారే ద్వే వాచ్యే' అను వార్తికము పఠింపక పోవుటచే ద్విర్భావము లేక పోయినను బౌనఃపున్యార్థము చెల్లునని సర్వతంత్రస్వతంత్రు లగు నప్పయ దీక్షితులు పరిష్కరించినారు. ఇట్లు రెండుపక్షములు గూడ నున్నవని గ్రహింప వలయును.

ఉ. కట్టిఁడియై మహేంద్రుపయిఁ గట్టలుకన్ వహియించి పాకజి
త్పట్టన మాక్రమించెఁ జెఱపట్టె సురాంగనలన్ మహార్ఘమై
నట్టి మణుల్ హరించె నురుమాడెను నందనమెల్ల బెక్కుమా
ర్లిట్టులహర్దివంబు గననీఁడ సురారి దివంబుస్వస్థతన్.

అని మహాదేవుఁడుగారు పెక్కుమార్లు అహర్దివ మనికూడఁ బ్రయోగించినారు. శ్లోకములో నవస్కందలవనాది క్రియాసముచ్చయ ముండుటచేఁ బౌనఃపున్యార్థము వచ్చును గాన దానికిఁ దెలుఁగులోఁ బెక్కుమార్లను పదము ప్రయుక్తమైనది.

ఈశ్లోకము మాఘమహాకవి వ్యాకరణ పాండిత్యమునకు నికషోపలము. ఇట్టి వ్యాకరణరహస్య ప్రయోగములు మురారిమహాకవి యనర్ఘరాఘవమునఁ గూడఁగనఁబడును. అందువలననే.

శ్లో. మురారి పదచిన్తా చేత్ తథా మాఘే రతిం కురు.
మురారి పదచిన్తా చేత్ తథా మాఽఘే రతిం కురు.

మురారి పదప్రయోగనైపుణ్యము తెలిసినచో మాఘకావ్యమును జదువుము. విష్ణుమూర్తి (మురారి) పదచింతయున్నచోఁ బాపములొనర్పకు మను శ్లోకమును బెద్దలు చెప్పిరి.

రాజనీతి పరిచయము.

శ్లో. షడ్గుణా శ్శక్తయ స్తిస్రః సిద్ధయ శ్చోదయా స్త్రయః.
గ్రన్థానధీత్య వ్యాకర్తు మితిదుర్మేధసో౽ వ్యలమ్ (2-26)

తే. గీ. ఆఱుగుణముల .... ఆ. మా. (2-24).

ఇవి బలరాముని పలుకులు. ఆఱుగుణములు, మూఁడుశక్తులు, మూఁడుసిద్ధులు, మూఁడుదయములు. వీనిని వ్యాఖ్యానము చేయుటకు బృహస్పతి, శుక్ర, చాణక్య, కామందకాది నీతిశాస్త్రముల నభ్యసించి మందబుద్ధులు గూడ సమర్థులగుదురు, అనఁగా గ్రంథమున నభ్యసించినను దీనినెట్లు కార్యరూపమున నాచరింపవలయునో రాజనీతిజ్ఞులగు శ్రీకృష్ణాదు లెఱుఁగుదురు గాని, యుద్ధవాదులు తెలియనేరరని భావము.

శ్లో. సన్ధి ర్నా విగ్రహో యాన మాసనం ద్వైధ మాశ్రయః.
షడ్గుణా శ్శక్తయ స్తిస్రః ప్రభా వోత్సాహ మన్త్రజాః.
క్షయః స్థానం చ వృద్ధిశ్చ త్రివర్గో నీతివేదినామ్ అనియమరము.

(1) సంధి (2) విగ్రహము (3) యానము (4) ఆసనము (5) ద్వైధీభావము (6) సమాశ్రయము. అనునవి యాఱుగుణములు. ప్రభుశక్తి, మంత్రశక్తి, ఉత్సాహశక్తి యనునవి మూఁడు శక్తులు. ఈ మూఁడు శక్తులవలన సాధింపఁదగినవి ప్రభుసిద్ధి, మంత్రసిద్ధి, ఉత్సాహసిద్ధి యనునవి మూడుసిద్ధులు. వృద్ధి, క్షయము, స్థానము ననునవి మూఁడుదయములు. విజిగీషువు—శత్రువు వీరల మైత్రి సంధి: వీరల విరోధము విగ్రహము; విజిగీషువు శత్రువుపైకి దండయాత్ర చేయుట యానము వీరు ప్రతిబద్ధశక్తులై కాలముకొఱకు వేచియుండుట యాసనము. ప్రబల దుర్బలుల వాచికమగు నాత్మసమర్పణము ద్వైధీభావము. (బలవంతులగు నిద్దఱు శత్రువుల నడుమ నుండెడువాఁడు వారిరువురతోఁ బ్రత్యేకముగా నీవాఁడ నని చెప్పుట. అం దొకనిచే సంధి చేసుకొనుట, యొకనితోఁ గలహించుట ద్వైధమని శబ్దరత్నాకరము). శత్రువుచేఁ బీడింపఁబడినవాఁడై వాని నాశ్రయించుట సంశ్రయము. కోశదండముల వలనఁ బుట్టిన తేజస్సు ప్రభావము. చేయఁదగిన కార్యములకై యొనర్చు స్థిరప్రయత్నము త్సాహము. ఈ షడ్గుణచింతనము రాజ్యాంగమంత్రము.

శ్లో. సఖా గరీయాన్ శత్రుశ్చ కృత్రిమ స్తౌహి కార్యతః.
స్యాతా మమిత్రౌ మిత్రే చ సహజ ప్రాకృతా వపి. (2-36).
సీ. అరి ప్రాకృతుండైన ... ... ఆ. మా. (2-31).

నిర్ణిమిత్తముగా నుపకారము చేయువాఁడు కృత్రిమమిత్రుఁడు. అట్లే నిర్నిమిత్తముగా నపకారమొనర్చువాఁడు కృత్రిమశత్రువు. పినతల్లి పెదతల్లి బిడ్డలు, మేనత్త మేనమామ బిడ్డలు సహజమిత్రులు. పినతండ్రి పెదతండ్రి బిడ్డలు వారి సంతతి సహజశత్రువులు. తన సరిహద్దు దేశమున నున్నవాఁడు ప్రాకృతశత్రువు. వాని కవ్వలిప్రక్కనున్నవాఁడు మొదటివానికిఁ బ్రాకృతమిత్రుఁడు. కారణమేమన రెండవవానికి మూఁడవవాఁడు సరిహద్దున నుండుటవలన శత్రువై మొదటివానికి మిత్రుఁడగును. సహజప్రాకృతులగు మిత్రశత్రువుల యందు మిత్రత్వ శత్రుత్వములు నియతములు గావు. అనఁగా నొకమాఱు మిత్రులై యుప కార మొనర్చి మఱియొక్కమాఱు శత్రువులై యపకార మొనర్పవచ్చును. కృత్రిమమిత్ర శత్రులు నిమిత్తమాత్రు లగుటచే నుపకారాపకార భయము వారివలన నుండదు. కాఁబట్టి కృత్రిమ, సహజ, ప్రాకృతులగు మిత్రశత్రువులలోఁ గృత్రిమ మిత్రశత్రువులే శ్రేష్ఠులని భావము. ఇచటఁ గృత్రిముఁ డనఁగాఁ గపటియని యర్థముగాదు.

శ్లో. స్వశ క్త్యుపచయే కేచిత్, పరస్య వ్యసనేఽపరే
యానమాహు స్తదాసీనం త్వా ముత్థాపయతి ద్వయమ్. (2-57)
కం. తనబలము పెరుగ ... ... ఆ. మా. (2-50).

ఇది బలరాముని రాజనీతి. తన చతురంగాదులు, ప్రభుదండములు మొదలగు బలవృద్ధి కల్గినపుడు శత్రువుపై దండెత్తవలెనని కొందఱు చెప్పిరి. శత్రువు వ్యసనలోలుఁడైనపుడు దండు వెడలవలెనని కొందఱు చెప్పిరి. ఈ రెండును నీకు సమకూరినవి గాన నిది దండెత్తు టకు సరియగు సమయ మనిభావము.

శ్లో. "ప్రాయేణ సన్తో వ్యసనే రిపూణాం, యాతవ్య మిత్యేవ సమాదిశన్తి
తథా విపక్షే వ్యసనానపేక్షో, క్షమో ద్విష న్తమ్ ముదితః ప్రతీయాత్."

శత్రువు వ్యసనలోలుఁడు కాఁగాఁ బ్రతిఘటింపవలెనని ప్రాయికముగాఁ బెద్ద లాదేశించు చున్నారు. శత్రువు వ్యసనలోలుఁడు గాకపోయినను దాను స్వబలవృద్ధివలన సమర్థుఁడై శత్రువుపై కేఁగవలయునని కామందకుఁడు నీతిశాస్త్రమునఁ జెప్పినాఁడు.

శ్లో. "అన్యే ష్వపితు కాలేషు యదా పశ్యే ద్ధ్రువం జయమ్
తదా యాయా ద్విగృహ్యైవ, వ్యసనే చోత్థితే రిపోః". (7-183)

మార్గశీర్ష చైత్రాది శుభమాసములందే గాక, తక్కిన కాలములలోఁ గూడఁ దనకు జయము సిద్ధించునను నమ్మక మున్నచో శత్రువు వ్యసనలోలుఁడై విపన్నుఁడై నపుడే దండెత్తవలె నని మనువుచెప్పినాఁడు.

శ్లో. బుద్ధిశస్త్రః ప్రకృత్యఙ్గో ఘనసంవృతి కఞ్చుకః
చారేక్షణో దూతముఖః పురుషః కోఽపి పార్థివః. (2-82)
సీ. అవ్యాహతంబును నత్యంతతీక్ష్ణంబు ... ... ఆ. మా. (2-63)

బుద్ధియే యాయుధము, స్వామ్యాది రాజ్యాంగప్రకృతులే శరీరావయవములు, గొప్పదగు

మంత్రగుప్తియే కవచము. గూఢచారులే కన్నులు, రాయబారము ఇరుపు దూతయే వాక్కుగాఁ గల్గిన లోకోత్తరపురుషుఁడు ప్రమాదములేని రాజగునని భావము. బుద్ధిబలము లేనిచో శత్రువుల వలన భంగమొందును గాన రాజు బుద్ధిశస్త్రుఁడు కావలయును. రాజ్య సప్తాంగ ప్రకృతి వైకల్యము వలన రాజు వైకల్య మొందును గానఁ బ్రకృత్యంగుఁడు గావలయును. మంత్రాలోచనము లేనిచో రాజ్యము భంగమొందును గాన గుప్తమంత్ర కవచుఁడు కావలయును. గూఢచారులు లేనిచో స్వపరమండలవృత్తాంతజ్ఞాన ముండదు గావునఁ జారేక్షణుఁడు కావలయును.

> "గావః పశ్యన్తి గన్ధేన వేదైః పశ్యన్తి పణ్డితాః
> చారైః పశ్యన్తి రాజాన శ్చక్షుర్భ్యా మితరే జనాః".

గోవులు వాసనవలన వస్తువులను గాంచును (పసిగట్టును). సర్వవిషయములను వేదములతోఁ బండితులు పరికింతురు. రాజులు చారుల వలన రాజ్యవిషయము లవలోకింతురు. ఇతరులగు సామాన్యమానవులు కన్నులతోఁ గాంతురని చెప్పఁబడినది. 'స్వ పర మణ్డల కార్యావలోకనే చారా శ్చక్షూంషి క్షితిపాలనామ్' భూపాలకులకు స్వపరకార్యమండల కార్యములను జూచుటయందు గూఢచారులే కన్నులని నీతివాక్యామృతము. దూతలు లేనిచో రాజకార్యములందు మూఁగవానివలె రాజునకు వాగ్వ్యవహారసిద్ధి యుండదు గాన దూత ముఖుఁడు గావలెనని చెప్పఁబడినది. ఇట్టిలక్షణములు గల రాజపాయము లేక కుశలుఁడగునని యుద్ధవుని రాజనీతి. ఈకావ్యము నందలి రాజనీతి చూపవలె నన్నచో ద్వితీయ షోడశ సర్గములలోని శ్లోకములన్నియు నుదాహరింపవలసి వచ్చును. మచ్చునకు నాల్గు చూపఁబడినవి. రాజనీతిలోని శ్లోకములు మిక్కిలి కష్టమైన వగుటచే నీద్వితీయ సర్గ శ్లోకముల కెట్టితేళ్ళని మనదేశమున వ్యవహారమున్నట్లు శ్రీమల్లాదిసూర్యనారయణశాస్త్రిగారు సంస్కృతకవిజీవితములోఁ జెప్పిరి.

దేవయోనివిశేష పరిచయము

> బిమ్బోష్ఠమ్ బహుమనుతే తురఙ్గవక్త్ర శ్చుమ్బన్తమ్ముఖ మిహ కిన్నరమ్ ప్రియాయాః
> శ్లిష్యన్త మ్ముహు రితరోఽపి తన్నిజస్త్రీ ముత్తుఙ్గ స్తన భరభఙ్గ భీరు మధ్యామ్ (4–38)

తే. గీ. ప్రియను బింబోష్ఠి ... . అ. మా. (4–38)

ప్రియయొక్క దొండపండు వంటి మోవిని ముద్దాడు కిన్నరుని (అశ్వాంగము, మనుష్యముఖము గల వానిని) గాంచి తురంగవక్త్రుఁడు (గంధర్వుఁడు) మెచ్చుకొను చున్నాఁడు. అట్లే యెత్తైన గుబ్బల బరువునకు విఱుగునను భయముచే జవజవలాడు నడుము గల తనజవరాలిని గౌఁగిలించుకొను తురంముఖుని గాంచి కిన్నరుఁడు మెచ్చుకొను చున్నాఁడు. కిన్నరుఁడు మనుష్యముఖుఁ డగుటచేఁ బ్రియను జుంబించుటకు సమర్థుఁడు గాని యశ్వాంగుఁ డగుటచేఁ గౌఁగిలించుకొనుటకు సమర్థుఁడు గాఁడు. రెండవవాఁడు (గంధర్వుఁడు) మనుష్యాంగుఁడగుటచేఁ దన భార్యను గౌఁగిలించుకొనుటకు సమర్థుఁడు గాని యశ్వముఖుఁడగుటచే ముద్దిడుకొనుటకు సమర్థుఁడుగాఁడు. కాఁబట్టి యొకనిని గాంచి యొకఁడు వంతపించుచున్నాఁడని భావము. లోకములో దుర్లభమైనదే ప్రియమగుచుండు నని భావము. ఈవర్ణనము వలన రైవతకాచలము దేవతావిహారయోగ్య మని భావము.

మాఘకవి యీశ్లోకములోఁ గిన్నరులను మనుష్యముఖులు నశ్వాంగులుగాను గంధర్వుల నశ్వముఖులు మానవాంగులు గాను వర్ణించినాఁడు. రామరాజభూషణుఁడు వసుచరిత్రలో

మ. హరిమై సాది శిరంబు సాదిమెయి జాత్యశ్వోత్తమాంగంబు గూ
డ రణోర్విన్ రఘునాథశౌరి యసిఁ జెండన్ దివ్యమందార వృ
ష్టి రహిం బ్రాణయుతంబులై గగనవాటిం బర్వ గంధర్వ కి
న్నర రూపంబులు దాల్చి సారె కవి యానందించుఁ దచ్చౌర్యమున్.

రఘునాథశౌరి యుద్ధముతో ఖడ్గముచే రౌతును గుఱ్ఱమును ఖండింపఁగా రౌతుతల గుఱ్ఱముయొక్క మొండెము మీఁదను, గుఱ్ఱము శిరస్సు రౌతు మొండెము మీఁదను బడి యవి యాకాశమున నెగిరినవి. రఘునాథుని శౌర్యముగాంచి దేవతలు మందారపుష్పములు వర్షింపఁగా నీవృష్టి కపి సజీవములై గంధర్వ కిన్నర రూపములు దాల్చి దేవతలతోఁ గలిసి యవికూడ నతని శౌర్యమును గాంచి యానందించిన వని భావము. ఇచ్చట గుఱ్ఱముయొక్క మొండెముపై రౌతుతల పడి గంధర్వుఁడైనట్లు, నశ్వముఖము రౌతు శరీరముపైఁబడి కిన్నరుఁడైనట్లును వర్ణింపఁబడినది. అనఁగా గంధర్వులు మనుష్యముఖము గలిగి యశ్వదేహము గలవారనియుఁ గిన్నరు లశ్వముఖము గలిగి మానవదేహము గలవారనియు రామరాజభూషణుని యభిప్రాయము. ఇచట వసుచరిత్రవ్యాఖ్యాతలు పై మాఘశ్లోకమును బ్రమాణముగాఁ గైకొని వ్యత్క్రమాన్వయము చెప్పి గంధర్వుల తురంగముఖులు గాను, కిన్నరులు మనుష్యముఖులు గాను వ్రాసినారు. ఇదిచింత్యము. 'స్యాత్కిన్నరః కిమ్పురుష స్తురఙ్గవదనో మయుః' అని యమరకోశములోను

'కిన్నరాః స్యుః కిమ్పురుషా మయవోఽశ్వముఖాశ్చతే' అని వైజయన్తీకోశములోను కిన్నరులే తురంగముఖులుగాఁ జెప్పఁబడినది. కాదంబరిలోఁ జంద్రాపీడుఁడు కిన్నరద్వయమును గాంచిన సందర్భమున 'కిమనేన గృహీతేనాగృహీతేన వా కిన్నరయుగళేన ప్రయోజనమ్: .... కస్మాచ్చ మయా నిష్ప్రయోజన మిద మనుసృత మశ్వముఖద్వయమ్' అనుచోట బాణభట్టు కిన్నరుల నశ్వముఖులుగాఁ జేర్కొనినాఁడు. సూర్యశతకములో.

మారోపాన్తే సుమేరో ర్నువతి కృతనతౌ నాకధామ్నాం నికాయే
వీక్ష్య వ్రీడావతీనామ్ ప్రతికుహరముఖం కిన్నరీణామ్ ముఖాని
సూతేఽసూయత్యపీషజ్జడగతి వహతాం కన్ధరాగ్రై ర్వలద్భి
ర్వాహానాం వ్యస్యతాద్వ స్సమమసమహరే ర్హ్రేషితం కల్మషాణి॥

సూర్యుని రథము మేరుపర్వత మార్గమున వచ్చుచుండఁగా దేవతలందఱు నమస్కరించు చున్నారు. అందు సిగ్గుచేఁ దలవంచుకొనిన కిన్నరస్త్రీలను గాంచి సూర్యాశ్వములు మెడలను బ్రక్కకుఁ ద్రిప్పి మెల్లఁగా నడచుచున్నవి. అపుడు సూతుఁడగు నమారుఁడు కోపించుచుండఁగా [వడివడిగాఁదోలుచుండఁగా] నాగుఱ్ఱములు సకిలించుచుఁ జేయు శబ్దములు మిమ్ములను రక్షించుగాఁక. ఇచటఁ గిన్నరస్త్రీ లశ్వముఖులు గాన వారిని గాంచి యాఁడు గుఱ్ఱములని భ్రమించి సూర్యాశ్వములు వారిపై వునకు మెడలు ద్రిప్పి మెల్లఁగా నడచుచున్న వని భావము. ఇట్లు మయూరమహాకవి కూడఁ గిన్నరుల నశ్వముఖులుగా వర్ణించినాఁడు. 'కిన్నరీణామ్ = అశ్వముఖీ నామ్' అని త్రిభువనపాలవ్యాఖ్య.

ఉద్వేజయ త్యఙ్గుళి ... ... మన్దం గతి మశ్వముఖ్యః॥ (1-11)

అను కుమారసంభవ శ్లోకవ్యాఖ్యలో "అశ్వానా మ్ముఖా నీవముఖాని యాసాం తా అశ్వముఖ్యః కిన్నరస్త్రియః ఉష్ట్రముఖవ త్సమాసః స్యాత్కిన్నరః కిమ్పురుష స్తురఙ్గవదనో మయుః" ఇత్యమరః' అని మల్లినాథుడు. 'యక్షోఽథ తురగాయనః గన్ధర్వో గాతు గాన్ధర్వో' అనివైజయంతి. వీనిని బట్టి రామరాజభూషణుని భావమే సరియైనదని నిర్ణయింపవలసి యున్నది.

ఈమాఘకవి ననుసరించియే కాఁబోలు

మ. కనుఁగొంటే: స కలేందుబింబ ముఖి: యీగంధర్వాలిం బంకజా
సన గేహి న్యు పదిష్ట గీతరచనా సర్వంకష ప్రజ్ఞలన్.
శన దుత్తుంగ విమాన చాడులందురంగ గ్రీవులన్ నిర్ఝరీ
జనతా వృత్త పహాయ లలాసుల యక్షగ్రామ వాస్తవ్యులన్ (2(83)

అని గంధర్వుల నశ్వముఖులుగా ముక్కుతిమ్మన పారిజాతాపహరణమున వర్ణించినాఁడు. వీనిసాధుత్వమునకై రెండు పక్షములున్నట్లంగీకరింపవలయును.

జ్యోతిషశాస్త్ర పరిచయము

పవనాత్మజేన్ద్రసుత మధ్యవర్తినా, నితరా మరోచి రుచిరేణ చక్రిణా।
దధతేవ యోగ ముభయగ్రహాన్తర, స్థితికారితం దురుధరాఖ్య మిన్దునా॥ (13-22).

కం. భీమార్జున మధ్యస్థితుఁడై ... ... ఆ. మా. (13-22)

భీముఁడు నర్జునుఁడు నిరువైపులనుండఁగా మధ్య నున్న శ్రీకృష్ణుఁడు రెండుగ్రహముల మధ్యమందిి దురుధరాయోగమును బొందిన చంద్రునివలెఁ బ్రకాశించె నని భావము.

ఈ దురుధరాయోగము బృహజ్జాతకమున నిట్లుచెప్పఁబడినది.

హిత్వార్కం సునఫాఽనఫా దురుధరాః స్వాన్త్యోభయస్థైర్గ్రహైః
శీతాంశోః కథితోఽన్యథా తు బహుభిః కేమద్రుమోఽన్యైస్త్వసౌ
కేన్ద్రే శీతకరేఽథవా గ్రహయుతే కేమద్రుమో నేష్యతే
కేచి త్కేన్ద్ర నవాంశకేషు చ వద న్త్యుక్తి ప్రసిద్ధా న తే॥ (13-6).

కల్యాణవర్మ సారావళిలో

రవివర్జం ద్వాదశగై, రనఫా చన్ద్రా ద్ద్వితీయగై స్సునఫా।
ఉభయస్థితై ర్దురుధరా, కేమద్రుమ సంజ్ఞికోఽతోఽన్యః॥

సూర్యుఁడుకాక తక్కిన కుజ, గురు, శని, బుధ, శుక్రులలో నెవరైనను చంద్రునకు రెండవయింట నున్నచో సునఫాయోగము ద్వాదశమున నున్నచో ననఫాయోగము. రెండుప్రక్కల నవఁగా ద్వితీయ ద్వాదశ స్థానములందున్నచో దురుధరా యోగము. ఈ మూఁడు యోగములు పట్టనిచో నది కేమద్రుమయోగ మని కొందఱిమతము. ఒకప్రక్కఁ గుజాదులుండి రెండవప్రక్క సూర్యుఁడున్నచోఁ దురుధరాయోగము కల్గదు, కాని రెండువైపుల నాకుజాదులుండఁగా సూర్యుఁడు కలిసినను యోగము చెడదు. 180విధములుగా నీ దురుధరాయోగము లేర్పడవచ్చును. ఈయోగఫలితమును

శ్లో. ఉత్పన్నభోగ సుఖ భు గ్ధన వాహనాఢ్య
స్త్యాగాన్వితో దురుధరా ప్రభవః సుభృత్యః (13-9) అని వరాహమిహిరాచార్యులను

దీపముల నార్పినను వెన్నెలకాంతులు వైడూర్యముల పైఁబడి యెక్కువ వెలుఁగు నిచ్చుచున్నవని భావము.

"అపిదూరే విదూర్యస్య గిరే రుత్తుఙ్గ రోధసః, కోగబోలిక సీమా న్తే మణే స్తస్యా కరోఽభవత్,"

వైడూర్యములు విదూరపర్వతమునఁ బుట్టు నని వృద్ధభటుఁడు రత్నశాస్త్రములోఁ జెప్పినాఁడు. విదూరదేశములోఁ బుట్టుమణులు వైడూర్యము లని కొందఱు చెప్పుదురు.

మార్జారనేత్ర సఙ్కాశం రసాలప్రతిమం హిహ
కఠినం నిర్మలమ్ పుణ్యం వైడూర్యమేవ మఙ్గళమ్.

అను శ్లోకములో వైడూర్యము పిల్లికన్ను వలె నుండునని చండేశ్వరుఁడు రత్నదీపికలోఁ జెప్పినాఁడు

ఆ. వె. పగలు గొంది గానఁబడెడు బిడాలంబు, కన్నుఁ బోలె వెల్గు గల్గి నూలు
దిరుగు నట్టు మీఁదఁ దెరఁబారు వైడూర్య, రత్నమునకు దీవ్రయత్నమునకు.

అని యాంధ్రరత్నశాస్త్రము. అందువలననే పిల్లికన్నురాయి యని వైడూర్యమునకుఁ దెలుఁగుపేరు.

సీ. "పిల్లికన్ రతనంపుఁ బెద్దమందసములు౹ ప్రొద్దుగల్నాడెంపు మిద్దియలును"

(రా. సుం. 9) అని కూచిమంచితిమ్మకవి. రాత్రియందు వైడూర్యములు పిల్లికన్నులవలెఁ బ్రకాశించు ననియు నివియున్నచోట టకెలుకలు రావనియుఁ గొందఱు చెప్పుదురు.

శ్లో. ఉరగేన్ద్ర మూర్ధరుహ రత్న సన్నిధే, ర్ముహు రున్నతస్య రసితైః పయోముచః
అభవ న్యదఙ్గణభువః సముచ్ఛ్వస, న్నవ వాలవాయజ మణిస్థలాఙ్కురాః॥ (13-58)
ఆ. వె. పాఁవజేండ్ల తలల... ... ...ఆ. మా. (13-58).

ఇది మయసభావర్ణనము. వాలవాయమనఁగా వైడూర్యములు పుట్టుదేశవిశేషము. అందుఁ బుట్టునది గాన వాలవాయజ మన వైడూర్యము. పాముల పడగల యందుఁ బుట్టిన నాగమణులు దగ్గఱగా నున్నపుడు మేఘములు గర్జించుచుండగా నాసభాంగణము వైడూర్యముల కుద్భవస్థాన మగుచున్నదని భావము. సర్పముల శిరోమణులు సన్నిధి లోనున్నపు డకాలమునఁ గూడ మేఘములు గర్జించుననియు నెచ్చట నీనాగమణులు మేఘగర్జితములు గల్గునో యదియే విదూర భూమియనియు మల్లినాథుఁడీ శ్లోకవ్యాఖ్యలోఁ జెప్పినాఁడు.

రామాయణ పరిచయము:-

ఏకస్మి న్నధికపయః శ్రియం వహ న్త్యః
సంక్షోభమ్ పవనభువా జవేన నీతాః
వాల్మీకే రరహిత రామ లక్ష్మణానాం
సాధర్మ్యం దధతి గిరామ్ మహాసరస్యః [4-59].

ఈశ్లోకమునందు రైవతకాద్రియందలి సరస్సులు వాల్మీకి వాక్కులవలె నున్నవని వర్ణింపఁ బడినవి. అధికపయః శ్రియం వహన్త్యః = పయస్సనఁగా నీరు గనుక నెక్కువ జలసమృద్ధిని వహించుచున్న వని సరస్సుల పరమగు నర్థము. కపులనఁగాఁ గోతులు సుగ్రీవుఁడు అంగదుఁడు మొదలగు వానరుల గుణాలంకార శోభను వహించుచున్న వని వాల్మీకి వాక్కుల పరమగు నర్థము. సంక్షోభమ్ పవనభువా జవేన నీతాః = వాయుజన్యమగు వేగముచే

కోపించిన నాయికచేఁ దిరస్కృతుఁడై నాయకుఁడు వెడలుచుండఁగా నాయిక వానిని నాపుటకై కృతకముగాఁ దుమ్మెను. అది దొంగతుమ్మని తెలిసియు నాయకుఁ డపశకునమునకు భయపడినట్లు మఱలి వచ్చి నాయికతోఁ గూడెనని భావము.

శ్లో. 'కార్యోద్యమే న శస్తం, క్షుతం న యాత్రాప్రదేశయో శ్చస్తమ్'

తుమ్ము కార్యారంభమునందును ప్రయాణకాలమునందును దుశ్శకునమని శకునప్రదీపమున లావణ్యశర్మ చెప్పినాఁడు.

శ్లో. వ్రజతః క్వ తాత వజసీతి? పరిచయ గతార్థ మస్ఫుటమ్
ధైర్య మభివ దుదితం శిశునా జననీ నిభర్త్స్యన విరుద్ధ మన్యునా॥ (15-87)

ఉ. పోవఁగ సిద్ధమైన .... అ. మా. (15-98).

శిశుపాలుని సైనికుఁడొకఁడు యుద్ధమునకేఁగు చుండఁగాఁదల్లి వలదనుటచే మిక్కిలి కోపించిన పిల్లవాఁడు నాన్నా? యెక్కడకు వెళ్ళుచున్నా వని యస్ఫుటముగా నడుగఁగా వాసైనికుని ధైర్యము పోయెనని భావము. ఇచ్చట 'వ్రజసి' యనుటకుఁ బదులు మాటలు పలుకరాని శిశువు గాన 'వజసి' యని వాడఁబడినది. 'వజ-వ్రజ గతౌ' యని ధాతుపాఠ ముండుటచే నీప్రయోగము మిక్కిలి చమత్కారముగా నున్నది. ప్రయాణ మగుచుండఁగా నెక్కడకని యడుగుట యపశకునము. యోగయాత్రయందు

శ్లో. యానాత్పురా వివతవమ్ బృహతీవ కాచిద్ గర్భేణ భారబృహతీ స్వపురః స్థితాస్త్రీ।
ఆగచ్ఛ తిష్ఠ కుత? ఇత్యపి మద్ధ్వాచి శబ్దాశ్చ రాజగమనే ప్రతిషేధకాః స్యుః॥

ప్రయాణ మగుచుండఁగాఁబడుట, గర్భిణీస్త్రీ మొదలగు వారెదురుగావచ్చుట, యితర జను లిటువచ్చి కూర్చొనుము ఎక్కడకు? ఆగుము, మొదలగునవి పల్కుట దుశ్శకున ములని చెప్పఁబడినది.

శ్లో. అభివర్త్తి వల్లభతమస్య పిగరి దమలాయతాంకుకా।
భూమిపతప రథపేన యతీ విరరాజ కాచన సమమ్ మహోల్కయా॥ (15-92)

ఉ. పురమిపి మింట నట్లు ... ... అ. మా. (15-10)

జాతెదు పైఁటతో వేగముగా భూమిపైమగని కెదురుగా వచ్చునొక కాంత యుజ్జ్వలత్వంతో నాకాశమునఁ బ్రకాశించు మఱ్ఱావలె నొప్పెనని భావము. శకున ప్రదీపమునఁ

శ్లో. ప్రతిపూర్యదర్శనోల్కా ప్రపాత కేతు ప్రబోధ విద్యుతాః
వృష్టికర కాపవాతా రాజ్ఞామ్ ప్రస్థానవిఘ్నాయ॥

ప్రయాణసమయమున నుల్కాపాతము, తోఁకచుక్క పొడుచుట, పిడుగులుపడుట, వడగండ్లవాన కురియుట, పెద్దగాలులువీచుట రాజులకు విఘ్నములు (అపజయము మొదలగునవి) కల్గించునని లావణ్యశర్మ చెప్పినాఁడు.

ఇట్లే శిశుపాలుని సైనికులు యుద్ధమున కేఁగుచుండఁగా వారి భార్యలు కన్నీరు కార్చుట, వారి [illegible] క్రిందఁబడుట, కన్ను అదురుట, బంధుజన లేడ్చుట మొదలగు దుశ్శకునములు వర్ణింపఁబడినవి.

రత్నశాస్త్ర పరిచయము :-

"ముక్తమ్ ముక్తాగౌర మిహ క్షీర మివాభ్రైః, ర్వాపీ ష్వన్తర్లీన మహానీల దలాసు
శస్త్రీశ్యామై రంశుభి రాశుద్రిత మప్చు, శ్చాయా మచ్ఛా మృచ్ఛతి నీలీసలిలస్య." (4-44)

మ. ననుముత్యంబుల డాలు.... ....ఆ. మా. (4-44).

ఇది రైవతకాద్రివర్ణనము. రైవతకాద్రియందలి నడబావులలో నప్పుడే మేఘములు గురిసిన నీరు ముత్యముల రంగు గలిగి పాలవలె నున్నది. ఆ బావులందున్న యింద్రనీలమణుల కాంతులు చురకత్తులవలె నల్లని వై పైకెగఁజిమ్ముటచే నానీరంతయు నీలీసలిలము (నీల మను పేరు గల యొక యౌషధపత్రరసము) వలె నల్లగా నొప్పు చున్నదనిభావము.

పయో మధ్యే క్షిపే న్నీలం సునీలం తత్పయో భవేత్
ఇద్రనీలస్య పజ్ఞేయో రత్నశాస్త్ర విశారదైః
ఏతద్గుణవిశిష్టస్య లోకానాం హితకారకః
పరీక్షా శక్రనీలస్య బుధై రేవమ్ ప్రకీర్తితా. (ర. దీ. 4-14, 15)

ఇంద్రనీలములను పాలలో నుంచినచోఁ బాలు నీలవర్ణమును బొందును. ఇది యింద్ర నీలమునకుఁ బరీక్ష. పాలను నల్లగా మార్చునదియే నీలమణులలో శ్రేష్ఠమైనది. యని చండే శ్వరుఁడు రత్నదీపిక యందుఁ జెప్పెను. అందుచే బావులలో స్వచ్ఛమై పాలవలెఁ దెల్లగా నున్న నీరు క్రిందనున్న యింద్రనీలకాంతులు పడుటచే నల్లగా నున్నదని వర్ణింపఁబడినది.

ఉద్భిద్య విద్విష ఇవ ప్రసభమ్ మృగేన్ద్రా
నిన్ద్రాను జామచర భూపతయోఽ ధ్యవాత్సుః
వన్యేభ మస్తక నిఖాత నఖాగ్రముక్త
ముక్తాఫల ప్రకర భా.జ్జి గుహా గృహాణి. (5-12)

మ. కరికుంభంబులఁ జీల్చుచో... ... ...ఆ. మా. [5-12].

శ్రీకృష్ణ ననుచరులగు రాజులు సింహములను శత్రువులవలెనే చంపి, యేనుఁగుల కుంభస్థలములను జీల్చు నాసింహముల గోళ్ళనుండి జాఱి పడిన ముత్యముల ప్రోవులు గల గుహల నధివసించి రనిభావము.

ద్విపేన్ద్ర జీమూత వరాహ శంఖ, మత్స్యాహి శుక్త్యుద్భవ వేణుజాని
ముక్తాఫలాని ప్రథితాని లోకే, తేషాం హి శుక్త్యుద్భవ మేవ భూరి.

ఏనుఁగుల కుంభములు...మొదలగు వానియందు ముత్యములు పుట్టు నని రత్నశాస్త్ర మునందు వృద్ధభటుఁడు. క. జలధర ఫణిఫణ కీచక, జలచర కరి మస్త కేషు శంఖ వరాహో జ్జ్వలదంష్ట్ర శుక్తు లుదరం, బుల ముత్యము లొదవు వర్ణములు వివిధములై. అని యాంధ్ర రత్నశాస్త్రము.

రతౌ హ్రియా యత్ర నిశామ్య దీపాన్, జాలాగతాభ్యోఽ ధిగృహం గృహిణ్యః
బిభ్యు ర్బిడాలేక్షణ భీషణాభ్యో, వైడూర్య కుడ్యేషు శశిద్యుతిభ్యః. [3-45]

ఉ. అందలి గేహినుల్ ఆ. మా. [3-45].

సంభోగకాలమున సిగ్గుచే స్త్రీలు దీపముల నార్పియు వైడూర్యములు పొదగఁబడిన కిటికీలనుండి పిల్లికన్నులవలె భయంకరములై వచ్చు చంద్రకిరణములకు భయపడిరి.

దీపముల నార్పినను వెన్నెలకాంతులు వైడూర్యముల పైఁబడి యెక్కువ వెలుఁగు నిచ్చుచున్నవని భావము.

"అపిదూరే విదూర్యస్య గిరే రుత్తుఙ్గరోధసః, కోగటోలిక సీమాన్తే మణే స్తస్యా కరోఽభవత్."

వైడూర్యములు విదూరపర్వతమునఁ బుట్టు నని వృద్ధభటుఁడు రత్నశాస్త్రములోఁ జెప్పినాఁడు. విదూరదేశములోఁ బుట్టుమణులు వైడూర్యము లని కొందఱు చెప్పుదురు.

మార్జారనేత్ర సఙ్కాశం రసాలపత్రిమం హిహా
కఠినం నిర్మలమ్ పుణ్యం వైడూర్యమేవ మఙ్గళమ్.

అను శ్లోకములో వైడూర్యము పిల్లికన్ను వలె నుండునని చండేశ్వరుఁడు రత్నదీపికలోఁ జెప్పినాఁడు

ఆ. వె. పగలు గొంది గానఁబడెడు బిడాలంబు, కన్నుఁ బోలె వెల్గు గల్గి నూలు
దిరుగు పట్టు మీఁదఁ దెరఁబారు వైడూర్య, రత్నమునకు దీప్రయత్నమునకు.

అని యాంధ్రరత్నశాస్త్రము. అందువలననే పిల్లికన్నుఱాయి యని వైడూర్యమునకుఁ దెలుఁగుపేరు.

సీ. "పిల్లికన్ రతనంపుఁ బెద్దమండపములు। పొద్దుగల్నాడెంపు మిద్దియలును"
(రా. సుం. 8) అని కూచిమంచితిమ్మకవి. రాత్రులందు వైడూర్యములు పిల్లికన్నుల వలెఁ బ్రకాశించు ననియు నవియున్నచోట టకెలుకలు రావనియుఁ గొందఱు చెప్పుదురు.

శ్లో. ఉరగేన్ద్ర మూర్ధరుహ రత్న సన్నిధే, ర్ముహు రున్నతస్య రసితైః పయోముచః
అభవ న్యదఙ్గణభువః సముచ్ఛ్వస, న్నవ వాలవాయజ మణిస్థలాఙ్కురాః॥ (13-58)

ఆ. వె. పాఁపతేండ్ల తలల... ... ...అ. మా. (13-58).

ఇది మయసభావర్ణనము. వాలవాయమనఁగా వైడూర్యములు పుట్టుదేశవిశేషము. అందుఁ బుట్టునది గాన వాలవాయజ మన వైడూర్యము. పాముల పడగల యందుఁ బుట్టిన నాగమణులు దగ్గఱగా నున్నపుడు మేఘములు గర్జించుచుండగా నాసభాంగణము వైడూర్యముల కుద్భవస్థాన మగుచున్నదని భావము. సర్పముల శిరోమణులు సన్నిధి లోనున్నపుడకాలమునఁ గూడ మేఘములు గర్జించుననియు నెచ్చట నీనాగమణులు మేఘగర్జితముల గల్గునో యదియే విదూర. భూమియనియు మల్లినాథుఁడీ శ్లోకవ్యాఖ్యలోఁజెప్పినాఁడు.

రామాయణ పరిచయము:-

ఏకస్మి న్నధికపయః శ్రియం వహన్త్యః
సంక్షోభమ్ పవనభువా జవేన నీతాః
వాల్మీకే రరహిత రామ లక్ష్మణానాం
సాధర్మ్యం దధతి గిరామ్ మహాసరస్యః [4-59].

ఈశ్లోకమువందు రైవతకాద్రియందలి సరస్సులు వాల్మీకి వాక్కులవలె నున్నవని వర్ణింపఁ బడినవి. అధికపయః శ్రియం వహన్త్యః = పయస్సనఁగా నీరు గనుక నెక్కువ జలసమృద్ధిని వహించుచున్న వని సరస్సుల పరమగు నర్థము. కపులనఁగాఁ గోతులు సుగ్రీవుఁడు అంగదుఁడు మొదలగు వానరుల గుణాలంకార శోభను వహించుచున్న వని వాల్మీకి వాక్కుల పరమగు నర్థము. సంక్షోభమ్ పవనభువా జవేన నీతాః = వాయుజన్యమగు వేగముచే

సంక్షోభమును బొందిన వని స. ప. హనుమంతుని వేగవర్ణనముచేతఁ బ్రాగల్భ్యమును బొందిన వని వా. వా. ప. అరహిత రామ లక్ష్మణానామ్: ఎడఁబాటులేని యాఁగుబెగ్గురు పక్షులు గలవని స. ప. ఎడఁబాటు లేని రామలక్ష్మణులు గలవని వా. వా. ప. మహా సరస్యో వాల్మీకే ర్గిరాం సాధర్మ్యం దధతి = ఇట్లు పెద్దపెద్ద జలాశయములు వాల్మీకి వాక్కుల సాధర్మ్యమును గల్గియున్న వనిభావము. శ్లేషానుప్రాణితోపమ. మహాదేవుఁడుగారు.

సీ. అధికపి శ్రీలనునధిక పయశ్శ్రీలు, పటు కమనీయ సంపత్తిఁ జెల్లగ [4-59].

అను సీసములో 'భరిత కబంధ భంగములను' అను క్రొత్తవిశేషణము చేర్చి మిక్కిలి సమర్థతతోఁ దెనిఁగించినారు.

శ్లో. అథ లక్ష్మణానుగత కాన్తవపు ర్జలధిం విలంఘ్య శశీ దాశరథిః
పరివారితః పరిత ఋక్షగణై స్తిమిరౌఘ రాక్షసకులమ్ బిభిదే. (9-31)

తే. ఋక్ష సేవక సంఘ మెల్లెడలఁ గొల్వ... ... ...ఆ. మా. (9-31)

ఇది చంద్రోదయవర్ణనము. ఇందుఁ జంద్రుఁడే రాముఁ డని యారోపింపఁబడినది. లక్ష్మణానుగత కాన్తవపుః = లక్ష్మణ మనఁగా లాంఛనము. లాంఛనముతోఁ గూడిన సుందర శరీరము గలవాఁడని చంద్రపరమైన యర్థము. లక్ష్మణునిచే ననుసరింపఁబడిన సుందరశరీరము గలవాఁడని రామపరమగు నర్థము. పరివారితః పరిత ఋక్షగణైః = ఋక్షము లనఁగా నక్షత్రములు; ఎలుఁగుబంట్లు. అంతటఁజుట్టఁబడిన నక్షత్రసమూహము గలవాఁడని చం. ప. చుట్టును జాంబవంతుఁడు మొదలగు భల్లూకసైన్యముతోఁగూడిన వాఁడని రా. ప. జలధిం విలంఘ్య: సముద్రమునుండి పుట్టినవాఁడని చం. ప. సేతువుగట్టి సముద్రమును దాఁటినవాఁడని రా. ప. అట్టి శశిదాశరథి చీఁకటి యనురాక్షస. కులమును భేదించె ననిభావము. శ్లేషానుప్రాణితరూపకము.

పురాణపరిచయము:-

ఈకావ్యమునందు 2-39 [ఆ. మా. 2-33] లో శ్రీకృష్ణుఁడు నరకాసురునిపై దండెత్తిన కథ; 4-2లో వింధ్యపర్వతము సూర్యునడ్డగించిన కథ; 5-31లో నింద్రుఁడు వజ్రాయుధముతోఁ బర్వతముల తెక్కలను ఖండించిన కథ; 5-66లో గరుత్మంతుఁడు మ్లేచ్ఛులను భక్షించుచు వారిలోఁ గంఠమును దహించెడు విప్రుని వదలిపెట్టిన కథ; 8-64లో సముద్రమథన కాలమున క్షీరసాగరమున లక్ష్మి యవతరించిన కథ: 11-3లో శ్రీకృష్ణుఁడు శైశవమున శకటాసురుని పాదఘాతమునఁ గూల్చిన కథ; 11-56లో నింద్రుఁడు వృత్రాసురుని వధించిన కథ; 14వ సర్గమున భీష్మస్తుతిలో శ్రీకృష్ణుని వివిధావతారములు; 15-24లో ముచుకుందుని కథ; 15వ సర్గమున శ్రీకృష్ణుఁడు కువలయాపీడ మను గజమును, కేశి, చాణూరుఁడు మొదలగు రక్కసులను సంహరించిన కథ మొదలగు పురాణకథలు పరిచయము చేయఁబడినవి.

సంగీతశాస్త్రపరిచయము:-

శ్లో. రణద్భి రాఘట్టనయా నభస్వతః, పృథగ్విభిన్న శ్రుతిమణ్డలైః స్వరైః
స్ఫుటీభవ ద్గ్రామవిశేష మూర్ఛనా మవేక్షమాణమ్ మహతీమ్ ముహుర్ముహుః (1-10)

చ. సతతము వీణెతంతి... ... ...ఆ. మా. [1-10].

ఆకాశము నుండి క్రిందికి దిగుచుండఁగా వాయుతరంగముల తాఁకిడికి ధ్వనులొనర్చుచు విభిన్నములగు శ్రుతుల సమూహములు గలిగిన స్వరములచే స్పష్టముగా షడ్జాదిమిళిత

మగు గ్రామముల క్రమముతో మూర్ఛనలు గలిగిన మహతి యను తన వీణను మాటిమాటికిఁ జూచునట్టి నారదుని శ్రీకృష్ణుఁడు గాంచెను.

"విశ్వావసో స్తు బృహతీ, తుమ్బురో స్తు కళావతీ।
మహతీ నారదస్య స్యాత్, సరస్వత్యాస్తు కచ్ఛపీ॥" [3-9-119]

విశ్వావసుని వీణ పేరు బృహతి, తుంబురుని వీణ పేరు కళావతి, నారదుని వీణ పేరు మహతి, సరస్వతి వీణపేరు కచ్ఛపి యని వైజయంతీకోశములో యాదవ ప్రకాశులు చెప్పిరి.

"ప్రథమశ్రవణా చ్ఛబ్దః శ్రూయతే హ్రస్వమాత్రకః।
సా శ్రుతిః సమ్పరిజ్ఞేయా స్వరావయవలక్షణా॥
శ్రుత్యనన్తర భావీ యస్స్నిగ్ధో౽ నురణనాత్మకః
స్వతో రఞ్జయతి శ్రోతృ శ్చిత్తం స స్వర ఉచ్యతే."

'శ్రుత్యానన్తర మనురణనం స్వరః' స్వరమునకుఁ బ్రారంభమున వచ్చు హ్రస్వమాత్రకమైన శబ్దవిశేషమునకు శ్రుతి యనిపేరు. శ్రుతి కనంతరమున వినువానికి మనోరంజనము కలిగించు మధురమగు నమరణనధ్వనికి [శ్రుతివెంబడి మ్రోఁగు అనుధ్వనికి] స్వరమనిపేరు.

శ్లో॥ శ్రుతిభ్యః స్యుః స్వరాః షడ్జ ర్షభ గాన్ధార మధ్యమాః పఞ్చమో ధైవత శ్చాథ నిషాద ఇతి సప్తతే తేషాం సంజ్ఞాః సరిగమపధనీ త్యపరా మతాః' శ్రుతికి వెంబడి వచ్చు స్వరములు షడ్జము, ఋషభము, గాంధారము, మధ్యమము, పంచమము, ధైవతము, నిషాదము, అని యేడు విధములు. స-రి-గ-మ-ప-ధ-ని యని వీనికి వరుసఁగా సంజ్ఞలు. వీనికే సప్తస్వరము లనిపేరు.

శ్లో॥ 'చతు శ్చతు శ్చత శ్చైవషడ్జ మధ్యమ పఞ్చమాః
ద్వే ద్వే నిషాద గాన్ధారౌ, త్రి స్త్రి ఋషభ ధైవతౌ.'

రెండురెండు శ్రుతులతోఁ గూడినవి నిషాద గాంధారములు. మూఁడుమూఁడు శ్రుతులతోఁ గూడినవి ఋషభ ధైవతములు. నాల్గు నాల్గు నాల్గు శ్రుతులతోఁ గూడినవి షడ్జ మధ్యమ పంచమములు.

శ్లో॥ యథా కుటుమ్బినః సర్వే౽ప్యేకీ భూతా భవన్తి హి
తథా స్వరాణాం సన్దోహో గ్రామ ఇత్యభిధీయతే.
షడ్జగ్రామో భవేదాదౌ మధ్యమగ్రామ ఏవ చ.
గాన్ధారగ్రామ ఇత్యేతద్గ్రామత్రయ ముదాహృతమ్.
నన్ద్యావర్తో౽థ జీమూతః సుభద్రో గ్రామకాస్త్రయః
షడ్జ మధ్యమ గాన్ధారా స్త్రయాణాం జన్మహేతవః.
క్రమాత్ స్వరాణాం సప్తానా మారోహ శ్చావరోహణమ్.
సా మూర్ఛే త్యుచ్యతే గ్రామస్థా ఏతాః సప్త సప్తచ.

కుటుంబములోని జనులందఱు నొక్కచోటఁ గలియునట్లు కలిసిన యాస్వరముల సమూహమునకు గ్రామ మనిపేరు. ఈ గ్రామములు షడ్జగ్రామము, మధ్యమగ్రామము, గాంధారగ్రామము, అని మూఁడు విధములు. ఈషడ్జ, మధ్యమ, గాంధారముల నుండి పుట్టునవి నంద్యావర్తము, జీమూతము, సుభద్రము, అని త్రివిధ గ్రామములు. క్రమముగా

నీ సప్తస్వరముల యారోహ ణావరోహణములకు మూర్ఛన యని పేరు. మూఁడు గ్రామము లందును బ్రత్యేకముగా మఱల నేడు నేడు మూర్ఛన లేర్పడి మొత్త మిరువదియొక్క మూర్ఛనలగు నని రత్నాకరమునఁ జెప్పఁబడినది.

'శ్రుతిసమధిక ముచ్చైః పఞ్చమమ్ పీడయన్తః, సతత మృషభ హీనమ్ భిన్నకీకృత్య షడ్జమ్ ప్రణిజగదు రకాకు శ్రావక స్నిగ్ధ కణ్ఠాః, పరిణతి మితి రాత్రే ర్మాగధా మాధవాయ.' [11-1]

చ. శ్రుతు విరువొందఁగా... ... ...ఆ. మా. [11-1].

మధురమైన కంఠస్వరము గలిగిన వైతాళికులు పంచమ, ఋషభ, షడ్జ స్వరములను వదలి వీణెలు మేళవించి తెల్లవాఱుచున్న దని శ్రీకృష్ణుని మేలుకొలుపుటకై యుచ్చైరవ మునఁ బ్రభాతగీతములను బాడి రనిభావము.

'షడ్జమ్ మయూరో వదతి గావ స్త్వృషభ భాషిణః.
అజాదికం తు గాన్ధారంక్రౌఞ్చః క్వణతి మధ్యమమ్.'
'పుష్పసాధారణే కాలే పికః కూజతి పఞ్చమమ్,
ధైవతం హేషతే వాజీ నిషాదమ్ బృంహతే గజః.'

నెమిలికూఁతల ననుకరించు స్వరము షడ్జము. ఆవుల యంబారమువలె నుండునది ఋషభము. మేఁకలు మొదలగువాని స్వరము ననుకరించునది గాంధారము. క్రౌంచపక్షి కూఁతలవలె నుండునది మధ్యమము. కోకిలకూఁతలవలె నుండునది పంచమము. గుఱ్ఱముల హేషలవలె నుండునది ధైవతము. ఏనుఁగుల బృంహితమువలె నుండునది నిషాదము. అని యమరకోశమునఁ జెప్పఁబడినది. షడ్జస్వరము ప్రభాతకాలమున నిషిద్ధము.

"ప్రభాతే సుతరాం నిన్ద్య ఋషభః పఞ్చమోఽపి చ
జనయే త్ప్రధనం హ్యాద్య పఞ్చత్వమ్ పఞ్చమోఽపి చ
పఞ్చమస్య విశేషోఽయం కథితః పూర్వసూరిభిః
ప్రగే ప్రగీతో జనయే ద్దశషస్య విపర్యయమ్."

ప్రాతఃకాలమునందు ఋషభస్వరము పాడినచో యుద్ధము, పంచమస్వరము పాడినచో మరణము వచ్చునని భరతమహర్షులు నిందితములుగాఁ జెప్పుటచే వైతాళికు లాస్వరములను వీడినట్లు మాఘకవి చెప్పినాఁడు.

నాట్యశాస్త్రపరిచయము:-

"భవద్గిరా మవసర ప్రదానాయ వచాంసి నః
పూర్వరఙ్గః ప్రసఙ్గాయ నాటకీయస్య వస్తునః. [2-8].

ఆ. వె. మీరు పలుకఁ దగు.... ....ఆ. మా. (2-8).

బలరామోద్ధవులతో మంత్రాలోచనము చేయునపుడు మొదట శ్రీకృష్ణుఁడు పలికిన పలుకులు. నాటకము నందలి కథావస్తువునకుఁ బూర్వరంగ మెట్లో యట్లే నాపలుకులు మీరు చెప్పఁబోవు నీతుల కవసరప్రసంగము కల్గించునని భావము.

"య న్నాట్యవస్తునః పూర్వం రఙ్గ విఘ్నోపశా న్తయే కుశీలవాః ప్రకుర్వన్తి పూర్వ రఙ్గః ప్రకీర్తితః" నాటకవస్తువునకు ముందుగా రంగస్థలమునందు విఘ్నములు రాకుండుటకై కుశీలవులు [కథకులు] గీతవాద్యాదులతో ముందుగాఁ జేయు నాందీపాఠమునకుఁ బూర్వరంగ

మని పేరని వసంతరాజీయమునఁ జెప్పఁబడినది. ఈ నాందీపాఠమునందు నాటక కథావస్తువు కూడ సంక్షేపముగా సూచింపఁబడును.

అనవద్య వాద్య లయగామి కోమలం నవగీత మప్యనవగీతతాం దధత్
స్ఫుట సాత్త్వికాఙ్గిక మనృత్య దుజ్జ్వలం సవిలాసలాసక విలాసినీజనః (13-66)

మ. సవిలాసంబుగ లాసకీజనము ... ... ఆ. మా. 13-66.

శ్రీకృష్ణుఁడు ధర్మజుని సభకేతెంచిన సందర్భము. అనవద్యములగు వంశాది వాద్యములయొక్క ద్రుత, మధ్య, విలంబితము అను త్రివిధలయలకు సరిపడునట్లు దోషములేని గీతము పాడుచు స్తంభాది సాత్త్విక భావములతోడను, భ్రూవిక్షేపాదులగు నాంగికభావముల తోడను విలాసములతోఁ గూడిన యాటవెలఁదులు మనోహరముగా నృత్యము సల్పిరని భావము.

తతం వీణాదికం వాద్య మానద్ధమ్ మురజాదికమ్,
వంశాదికం తు సుషిరం కాంస్యతాలాదికం ఘనమ్,
చతుర్విధ మిదం వాద్యం వాదిత్రాతోద్యనామకమ్.

తతము, ఆనద్ధము, సుషిరము, ఘనము అని వాద్యములు నాల్గు విధములు. వీణ మొదలగువాని వాద్యము తతము. డోలు, మద్దెల మొదలగువాని వాద్య మానద్ధము. పిల్లనగ్రోవి మొదలగువాని వాద్యము సుషిరము. కరచు తాళములు మొదలగువాని వాద్యము ఘనము. ఈ చతుర్విధ వాద్యములకు వాదిత్రమని యాతోద్యమని నామములు.

ఈవాద్యముల లయ కమవుగా సమకాలమున గీతములు పాడవలయును. "పదార్థాభినయో నామ జ్ఞేయో వాగఙ్గసత్త్వజః" అని భరతముని వచనము. నృత్యము సల్పునపుడు గీతములలోని భావములను గనుబొమ లెగురవైచుచు, చేతులు ద్రిప్పుట మొదలగు నాంగిక భావములతోఁ దెలియఁజేయుట కభినయ మనిపేరు.

భావాశ్రయమ్తు నృత్యం స్యా న్నృత్తం తాలలయాశ్రయమ్
ఆద్యమ్ పదార్థాభినయో మార్గో దేశీ తథా పరః ॥

భావాశ్రియమైనది నృత్యము. తాలలయాశ్రియమైనది నృత్తము. పదార్థాభినయము గల నృత్యమునకు మార్గమని పేరు. పదార్థాభినయము లేక సామాన్యమైన దానికి దేశి యని పేరు. అని దశరూపకమున ధనంజయుఁడు చెప్పెనాఁడు. ఈశ్లోకమున నవగీతమయ్యు, ననవగీతమని చెప్పుటచే విరోధాభాసము.

స్వాదయన్ రస మనేకసంస్కృత ప్రాకృతై రకృత పాత్రసజ్కరైః
భావశుద్ధిసహితై ర్ముదం జనో, నాటకై రివ బభార భోజనైః. (14-50)

తే. సంకరముగాని పాత్ర ... ... ఆ. మా. (14-50)

ఈ శ్లోకములో భోజనములు నాటకములవలె నున్నట్లు వర్ణింపఁబడినది. ప్రకృతి సిద్ధములై యే సంస్కారములు లేక స్వాదువులైన మామిడిపండ్లు మొదలగునవి ప్రాకృతములు. ఇంగువ, జీలకఱ్ఱ మొదలగు వానిచే సంస్కరింపఁబడినవి సంస్కృతములు. వగరు, తీపి, ఉప్పు, కారము, చేఁదు, పులుపు. ఇవి షడ్రసములు. పదార్థముల స్వచ్ఛత్వము భావశుద్ధి, కంచము, గిన్నె మొదలగునవి భోజనపాత్రలు. సంస్కృతభాష, ప్రాకృత

భాష, మాటలాడు దుష్యంతుఁడు శకుంతల, మొదలగు పాత్రలయందు సాంకర్యము లేనివి, రత్యాదిస్థాయిభావముల శుద్ధి కలిగినవి నాటకములు. ఇట్టి నాటకముల యందలి శృంగారాది రసముల నాస్వాదించి యెట్లానందము పొందుదురో యట్లే షడ్రసోపేతమైన భోజనములు భుజించి ధర్మజుని యజ్ఞమునకు వచ్చిన జను లానందించి రనిభావము.

పాఠ్యన్తు సంస్కృతం న్నృణా మనీచానాం కృతాత్మనామ్
లిఙ్గినీనామ్ మహాదేవ్యా మ న్త్రిజావేశ్యయోః క్వచిత్
స్త్రీణాన్తు ప్రాకృతమ్ ప్రాయః సౌరసే న్యధమేషు చ ॥

కులీనులగు మహారాజులు, యోగులు, యోగినులు మొదలగు పాత్రలు సంస్కృతమును వాడవలయును. సందర్భానుసారముగాఁ గొన్నిచోట్ల రాణికి దగ్గరవారగు మంత్రికుమారికలు, ముత్తమవేశ్యలు కూడ సంస్కృతము నుపయోగింపవచ్చును. సాధారణముగా స్త్రీలు ప్రాకృత భాషనే వాడవలయును. అట్లే యధమపాత్రలు సౌరసేని మొదలగు భాషలు వాడవలయు నని ధనంజయుఁడు దశరూపకమున వివరించినాఁడు. ఈపాత్రల భాషలయందు సాంకర్యము కల్గఁగూడదు. అందుచేఁ బాత్రల సాంకర్యము లేనివని మాఘకవి చెప్పినాఁడు. ఇట్లు 2-79, 20-45, మొదలగుచోట్ల నాట్యశాస్త్రము పరిచయము చేయఁబడినది.

అలంకార శాస్త్ర పరిచయము :

శ్లో. క్షణశయతవిబుద్ధాః కల్పయన్తః ప్రయోగా
నుదధిమహతి రాజ్యే కావ్యవద్దుర్విగాహే
గహన మపరరాత్ర ప్రాప్త బుద్ధిప్రసాదాః
కవయ ఇవ మహీపా శ్చిన్తయ న్త్యర్థజాతమ్ ॥ (11-6)

చ. క్షణశయిత ప్రబుద్ధులు ... ... అ. మా. (11-6).

ఇది ప్రభాతవర్ణనము. ఒక్కక్షణము నిద్రించి లేచి నాల్గవయామమున నిర్మలబుద్ధి గలవారై రసభావాదులతో సముద్రమువలె గంభీరమై, యవగాహనము చేసికొనుటకు శక్యము గానిదై యతిగహనమైన కావ్యమున రసానుగుణ్యముగా రమణీయపద ప్రయోగముల నెట్లు కవు లాలోచింతురో యట్లే రాజులు కూడ నొక్కక్షణము నిద్రించి లేచి, రాత్రి నాల్గవ యామమువ నిర్మలబుద్ధి గలవారై రథగజతురగ పదాతులతో సముద్రగంభీరమై దుర్విగాహమై చొర శక్యముగాని రాజ్యమున సామదానాద్యుపాయములను ధర్మార్థకామరూపములగు త్రివర్గము లను జింతించుచున్నా రనిభావము.

బ్రాహ్మే ముహూర్తే చోత్థాయ చిన్తయే దాత్మనో హితమ్
ధర్మార్థకామాన్ స్వేకాలే యథాశక్తి న హాపయేత్. (యాజ్ఞ-ఆచా-(115).

బ్రాహ్మముహూర్తమున లేచి యాత్మహితమును విచారింపవలయును. కాలానుగుణ ముగా ధర్మార్థకామములను యథాశక్తి సేవింపవలయును గాని త్యజింపరాదని యోగియాజ్ఞ వల్క్యమహర్షులు తమస్మృతిలోఁ జెప్పిరి. ధర్మావిరుద్ధముగా నర్థకామములు సేవింపవలె నని రహస్యము. కావ్యాలంకార సూత్రములో "రాత్రియామ స్తురీయః కాలః" (1-8-20) అనఁగా రాత్రియందు నాల్గవయామమునఁ జిత్తప్రసన్నత కల్గును గాన నపుడు కావ్యరచన చేయవలయు నని వామనుఁడు చెప్పెను. రాజులు రాజ్యచింత చేయుటకుఁ, గవులు కావ్య

ములు రచించుటకుఁ దెల్లవారికి జాలే ప్రశస్తమైన దని పై మాఘశ్లోకమునకు భావము.

విషమం సర్వతోభద్ర చక్ర గోమూత్రికాదిభిః
శ్లోకై రివ మహాకావ్యం వ్యూహ స్తదభవద్బలమ్ ॥ (19-41)

మ. కుతలంబందున .... ఆ. మా. (19-40)

ఇది యుద్ధవర్ణనము. సర్వతోభద్రవ్యూహము, చక్రవ్యూహము, గోమూత్రికా వ్యూహము, పద్మవ్యూహము మొదలగు వ్యూహములతో నా శిశుపాలుని సైన్యము సర్వతోభద్ర బంధము, చక్రబంధము, గోమూత్రికాబంధము మొదలగు బంధములు గల శిశుపాలవధము వంటి మహాకావ్యమువలె దురవగ్రహమైన దని భావము.

ఇరువదిరెండు వర్ణనములు గలది మహాప్రబంధమని యప్పకవి, యిరువదినాల్గు వర్ణనములు గలది మహాకావ్యమని సాహిత్యదర్పణమున విశ్వనాథుఁడు, ముప్పదిరెండువర్ణనములు గలది మహాకావ్యమని యలంకారశేఖరమునఁ గేశవమిశ్రుండును జెప్పిరి. అష్టాదశవర్ణనములు గలది మహాకావ్యమని కావ్యాదర్శమున దండియు, మందారమరందచంపువునందుఁ గృష్ణకవియుఁ, బ్రతాపరుద్రీయమునందు విద్యానాథుఁడును జెప్పిరి. ఇట్లు 2-83, 2-86, 20-24 మొదలగుచోట్ల నలంకారశాస్త్రము పరిచయము చేయఁబడినది.

కామశాస్త్ర పరిచయము :

సీత్కృతాని మణితం కరుణోక్తిః స్నిగ్ధ ముక్త మల మర్థవచాంసి
హాస భూషణ రవాశ్చ రమణ్యాః కామసూత్ర పదతా ముపజగ్ముః (10-75)

మత్త. జాలివల్కులు సీత్కృతంబులు ... ... ఆ. మా. (10-75)

రమణియొక్క దంతక్షతకాలమునఁ జేయు సీత్కృతములు, రత్యానందమునఁజేయు కంఠకూజితములు, కావుమను దీనోక్తులు, ప్రియవచనములు, చాలును వలదను నిషేధవచనములు, నవ్వు, భూషణముల ధ్వనులు, వాత్స్యాయనముని రచించిన కామసూత్రలక్షణములై యొప్పె నని భావము.

సూ : పారావత పరభృత హారీత శుక మధుకర దాత్యూహ హంస కారండవ లావక విరుతాని సీత్కృతభూయిష్ఠాని వికల్పశః ప్రయుఞ్జీత." రతికాలమునందు నాయిక యానందముతోఁ బావురము కోయిల మొదలగువాని స్వరమువలె నొనర్చు రతికూజితములు సీత్కృతములు.

"సూ : అమ్బార్థాః శబ్దా వారణార్థా మోక్షణార్థాశ్చాల మర్థాస్తే చార్థ యోగాత్" అమ్మ! వలదు, వదలుము, చాలును మొదలుగా స్త్రీలు రతికాలమునఁ జేయుశబ్దములు సీత్కృతము అని వాత్స్యాయనులు చెప్పిరి.

స్మరరాగమయీ వసు స్తమిస్రా పరితస్తార రవేరసత్యవశ్యామ్
ప్రియమాప దివాఽపి కోకిలే స్త్రీ భరితస్తాం రరవే రసత్యవశ్యామ్. (6-70)

ఆ. వె. తపను ఛాయ గాని ... ... ఆ. మా. (6-70)

మన్మథరాగరూపమున్న మగు కోకిలయే చీఁకటియై సూర్యమండలము నాచ్ఛాదించినది. అవఁగా సంభోగింపవలయు నను దుష్టేచ్ఛయే పగటివేళఁ గూడ రాత్రిబుద్ధిని గల్గఁజేసినది. అందువలననే యుచ్చతరధ్వనితోఁ గోకిల కూయుచుండఁగా నాఁడుకోయిల దివామైథునము గూడదను నిషేధమును మన్నించి ప్రియుని స్వయముగా నభిసరించిన దని భావము.

"ముగ్ధాయాః స్మరలలితేషు చక్రివాక్యా, నిశ్శఙ్కం దయితతమేన చుమ్బితాయాః.
ప్రాణేశా నభివిదధు ర్విధూతహస్తా, స్సీత్కారం సముచిత ముత్తరం తరుణ్యః. (8-12).

ఆ. మా. ముగుదచక్రివాకి... ... ...ఆ. మా. (8-13).

ప్రియునిచే నిశ్శంకముగా ముద్దిడుకోఁబడిన ముగ్ధచక్రవాకి కామకేళియందుఁ జేయ వలసిన యోగ్యమగు సీత్కారమును యాదవాంగనలు తమప్రియుల యొద్ద చేతులు విదుల్చుచు నొనర్చిరనిభావము.

ఇందు మొకటిశ్లోకమునఁ గోకిలరతియు, రెండవశ్లోకమునఁ జక్రివాకరతియు వర్ణింపఁ బడినవి. ఇట్టి పశుపక్ష్యాదితిర్యగ్రతిని వర్ణించుట రసాభాసమని కొంద ఱాలంకారికులు దలంచిరి. కాని యేకావళి యందు- "అపరేతు రసాభాసం తిర్యక్షు ప్రచక్షతే. తన్న పరీక్షక్షమమ్. తేష్వపి విభావాదిసమ్భవాత్. విభావాదిజ్ఞానశూన్యా స్తిర్యఞ్చో న భాన మర్హ న్తి రసస్యేతిచేన్న; మను ష్యేష్వపి కేషుచిత్ తథాభూతేషు రసవిషయభావాభావప్రసఙ్గాత్. అత్ర విభావాది సమ్భవోఽపి రసమ్ ప్రతి ప్రయోజకః. న విభావాదిజ్ఞానమ్. తతశ్చ తిరశ్చా మ స్త్యేవ రసః" కొందఱు తిర్యక్కుల రతియందు రసాభాసమును జెప్పుచున్నారు. వాని యందుఁగూడ విభావాదిసంభవ ముండుట వలన నది పరీక్ష కాగు విషయము గాదు. విభావాది జ్ఞానశూన్యములగు తిర్యక్కులు రసపాత్రముల కర్హములు గావన్నచో నది సరిగాదు, అట్లే యైనచోఁ దిర్యక్కులతో సమాను లగు మనుష్యులయందుఁ గూడ రసవిషయభావము లేకపోవవలసివచ్చును. ఇచ్చట విభావాది సంభవము గూడ రసమునకుఁ బ్రయోజకమే. కేవలము విభావాదిజ్ఞానము మాత్రమే కాదు. అందువలనఁ దిర్యక్కులయందు గూడ రసము గలదని విద్యాధరుఁడు ప్రతిపాదించినాఁడు. శ్రీసన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారి వచనము నుదాహరించుచు శ్రీ వెంపరాల సూర్య నారాయణశాస్త్రి గారు తమ మనుచరిత్రపీఠికలోఁ దిర్యగ్రతి రసమే యగునని నిర్ణయించినారు. 'రతా న్తే శ్లథీభూతగాత్రాణాం కామినాం తిర్యగాదిసమ్భోగదర్శనమ్ పునః కామోద్దీపకమ్ భవతి.' ప్రథమసురతాంతమునం దలసటచెంది విడివడిన శరీరములు గల కాముకులకుఁ దిర్యగాదిసంభోగమును జూచినచో మఱలఁ గామోద్దీపక మగునని కామశాస్త్రమునఁ జెప్పఁబడి నది. ఎదుట యాదవ తదంగనల కామక్రీడలవర్ణింపఁదలపెట్టిన వాఁడగుటచే వారికిఁ గామోద్దీ పకమును గల్గించు కోకిలరతి, చక్రవాకరతి, ముందుగా మాఘకవి వర్ణించెనని తలంపవలయును.

వైద్యశాస్త్ర పరిచయము:-

"చతుర్థోపాయసాధ్యే తు, రిపౌ సా న్త్వ మపక్రియా, స్వేద్య మామజ్వరమ్ ప్రాజ్ఞః, కోఽమ్భసా పరిషిఞ్చతి॥ (2-54). తే. నాలవయుపాయమునఁగాని... ...ఆ. మా. (2-46). సామ, భేద, దాన, దండోపాయములలో నాల్గవదగు దండముచే సాధింపవలసిన శత్రువునందు సామముపయోగించుట హానియగును. స్వేదనిర్గమనముచేఁ దగ్గింపఁదగు నామజ్వరమును (అపక్వజ్వరమును) నీటితో నేప్రాజ్ఞుఁడు పరిషేచనము చేయును? నీరు తగులుటవలన నామ జ్వర మెక్కువయగునో యట్లే సామమువలన శత్రువు రెచ్చిపోవు ననిభావము.

"లాలాప్రసేకో హృల్లాస, హృదయాశు ద్ధ్యరోచకాః, తన్ద్రాలస్య విపాకాస్య, వైరస్యం గురుగాత్రతా॥, క్షున్నాశో బహుమూత్రత్వం స్తబ్ధతా బలవాన్ జ్వరః ఆమజ్వరస్య విజ్ఞాని... ..

"జస్తో ర్జ్వరవిము క్తస్య స్నానం కుర్యాత్ పునర్జ్వరమ్, తస్మా జ్జ్వరవిముక్తోఽపి

స్నానం విషమివ త్యజేత్." లాలాస్రవణము, కునికిపాటులు, నోడలు బిరుసెక్కుట, యాఁకలి లేకపోవుట, మూత్ర మెక్కువయగుట, స్తబ్ధముగా నుండుట, మొదలగునవి యామజ్వరలక్షణములు. జ్వరము తగ్గినవెంటనే స్నానము చేసినచో జ్వరమెక్కువ యగును. కాఁబట్టి జ్వరము తగ్గినను రోగి స్నానమును విషమువలెఁ ద్యజింపవలయునని వైద్యశాస్త్రమునఁ జెప్పఁబడినది.

"షాడ్గుణ్య ముపయుఞ్జీత, శ క్త్యపేక్షో రసాయనమ్, భవ న్త్యస్యైవ మఙ్గాని, స్థాస్నూని బలవ న్తిచ." (2-93). తే. షడ్గుణాళ్య నొప్పారు రసాయనంబు... ....ఆ. మా. (2-84) ప్రభుశక్తి, మంత్రశక్తి, యుత్సాహశక్తి; యీబలమును గోరు రాజు సంధి, విగ్రహము మొదలగు గుణషట్కము నుపయోగింపవలయును. అట్లు చేయుచో స్వామ్యాది రాజ్యసప్తాంగములు బలవంతములై స్థిరపడుననిభావము.

"స్వామీ జనపదో౽ మాత్యఃకోశో దుర్గ బలం సుహృత్, రాజ్యం సప్త ప్రకృత్యఙ్గం నీతిజ్ఞాః సమ్ప్రచక్షతే." స్వామి, అమాత్యుఁడు, కోశము దుర్గము, బలము, స్నేహితులు, ఇవి రాజ్యసప్తాంగములు. బలమును గోరు మనుష్యుఁడు మధురామ్ల లవణ తిక్తకటు కషాయ షడ్గుణోపేతములగు పూర్ణచంద్రోదయము, స్వర్ణసిందూరము మొదలగు రసాయనములు సేవించినచో శరీరావయవములు స్థిరములు బలవంతములు నగు ననిభావము. ఇట్లు 2-84, 2-87; 12-25; 15-2; 20-75; మొదలగు చోట్ల వైద్యశాస్త్రము పరిచయము చేయఁబడినది.

ధనుర్వేద పరిచయము:-

ధనుర్వేదము యజుర్వేదమున కుపవేదము. ఇది విశ్వామిత్రమహర్షి ప్రణీతము. ఇందు నాలుగు పాదములు గలవు. మొదటిపాదమున ధనుర్లక్షణములు, ముక్తాముక్తాది చతుర్విధాయుధ విభాగము, శస్త్రనిరూపణము, బ్రాహ్మ వైష్ణవ పాశుపతాది మహాస్త్రనిరూపణము, వాని మంత్రములు మొదలగు నవి చెప్పఁబడినవి. ఈకావ్యమున యుద్ధవర్ణనమున ముక్తాముక్తాద్యాయుధములు, శ్రీకృష్ణ శిశుపాలుర ద్వంద్వయుద్ధమున స్వాపనాస్త్రము, నాగాస్త్రము, గరుడాస్త్రము, ఆగ్నేయాస్త్రము, మేఘాస్త్రము వీని ప్రయోగములు విపులముగా వర్ణింపఁబడినవి.

మంత్రశాస్త్ర పరిచయము:-

"తన్త్రావాపవిదా యోగై ర్మణ్డలా న్యధితిష్ఠతా, సునిగ్రహా నరేన్ద్రేణ ఫణీన్ద్రా ఇవ శత్రవః. (2-88). తే. తంత్ర మావాప మెఱిఁగి ... ...ఆ. మా. (2-80). గారుడము మొదలగు మంత్రములు, తెల్లయుపరివేఱు మొదలగు నౌషధములు, దేవతాధ్యానములు, మాహేంద్రాది దేవతాయతనములు వీని నమష్ఠించు విషవైద్యునకుఁ బాములెట్లు సులభముగా వశమగునో యట్లే స్వపరరాష్ట్ర చింతనము, సామాద్యుపాయములు, వీనిచే బరమండలముల నతిక్రమించు రాజులకు శత్రువులు సులభముగా వశమగుదు రనిభావము. మంత్రములచేతను, తెల్లయుపిరి మొదలగు నౌషధులచేతను బాములు వశమగుట లోకప్రసిద్ధము.

అశ్వశాస్త్ర పరిచయము :

శ్లో. అవర్తినః శుభఫలప్రద శుక్తియుక్తాః సమ్పన్నదేవమణయో భృతరన్ధ్రభాగాః
అశ్వాః వ్యధు ర్వసుమతీ మతిలోచమానా స్తూర్ణమ్ పయోధయ ఇవోర్మిభి రాపత న్తః.

సీ. అలిక మాదిగ ... ... ఆ. మా. (౫-4).

ఇందు గుఱ్ఱములు సముద్రములవలె నున్నవని వర్ణింపఁబడినవి. దశస్థానములందును ధ్రువము అనుపేరుగల సుళ్ళు గలవి, రాజ్యలాభాది శుభఫలంబుల నొసఁగు శుక్తులను సుళ్ళు గలవి, మెడలందు దేవమణులను సుళ్ళు గలవి, బలిసియుండుటచేఁ బూడ్చఁ బడిన పార్శ్వ రంధ్రములు (బలిసిన డొక్కలు) గలవి, కంఠమునం దతిశయించిన రోచమానములను సుళ్ళు గలవి, యూర్ములను గతివిశేషములతోఁ బరుగిడునవియు నగు గుఱ్ఱములు - నీటిసుళ్ళు గలవి, ముక్తాఫలముల నొసఁగు ముత్యపుఁ జిప్పలు గలవి, కౌస్తుభాది దివ్యమణులచే సంపన్నము లైనవి, నిండిన పల్లపుభూముల కన్నములు గలవి, మిక్కిలి ప్రకాశించునవి, పెద్దపెద్ద యల లతోఁ బ్రవహించునవియు నగు సముద్రముల వలె భూమి నంతటిని శీఘ్రముగా నాచ్ఛాదించె నని భావము.

అవర్త మనఁగా సుడి. "శ్లో. ద్వౌ పురస్యౌ, శిరస్యౌ ద్వౌ, ద్వౌ ద్వౌ రన్ధ్రోపర న్ధ్రయోః ఏకో భాలే హ్యపానే చ దశావర్తా ధ్రువాః స్మృతాః" వక్షఃస్థలమున రెండు, శిరస్సున రెండు, పొట్టక్రిందనుండు రంధ్రస్థానమున రెండు, నుదుట నొకటి, గుదస్థానమునం దొకటి గల పదిసుళ్ళకు ధ్రువము లనిపేరు. "శ్లో. ఉరసి ద్వౌ, శిరసి ద్వౌ, తథైవ రన్ధ్రోపర న్ధ్రయోర్ద్వౌ ద్వౌ। ఏకం లలాటమధ్యే, విద్యా దేకమ్ ప్రపానేతత్॥ అని నకులుఁడు. అపక్ష మున గుదస్థానమునకుఁ బదులు నాసిక గ్రహింపవలయును. "శ్లో. వక్షఃస్థాః శుక్తయ స్తిస్ర ఊర్ధ్వరోమా జయావహాః" నిక్కనవెంట్రుకలతో వక్షఃస్థలమునందేర్పడిన ముత్యపుఁజిప్పల వంటి మూఁడుసుళ్ళు శుక్తులు. ఇట్టి శుక్తులు గల గుఱ్ఱము జయము నొసఁగును. "శ్లో. ఆవర్తో రోమజో దేవమణి స్త్వేష నిగాలజః నిగాలస్తు గళోద్దేశే" (వై జయంతి) గుఱ్ఱములకు మెడసమీపమునందుండు సుడికి 'దేవమణి' యని పేరు. "శ్లో. కణ్ఠజో రోచమానశ్చ స్వామిసౌభాగ్యవర్ధనః" (వై జయంతి) కంఠమునందున్న సుడికి 'రోచమాన' మనిపేరు. రోచమానము గల గుఱ్ఱము స్వామికి సౌభాగ్యము చేకూర్చును. "పఙ్క్తీకృతానా మశ్వానాం సమనోన్నమనాకృతిః అతివేగ సమాయుక్తా గతి రూర్మి రుదాహృతాః" (వై జయంతి) గుఱ్ఱము లన్నియు నొకపంక్తిలోఁ బరుగిడుచు నొక్కసారి క్రిందికి వంగి మరల నొక్కసారి పైకి దూఁకుచు వేగముగా నేఁగునపుడు సముద్రతరంగములవలె నుండును గాన నాగతి కూర్మి యనిపేరు. అధికము నకులుని యశ్వశాస్త్రమునం దనుసంధేయము.

తేజోనిరోధసమతావహితేన యన్త్రా సమ్యక్కశాత్రయ విచారవతా నియుక్తః
అరట్టజ శ్చటులనిష్ఠురపాత ముచ్చై శ్చిత్రం చకార పద మర్ధపులాయితేన.

తే. ద్వివిధవేగమ్ములన్ మాన్పి ... ... ఆ. మా. (౫-10).

తీవ్రవేగమునుండి సమవేగములో నడిపించుటలోఁ గుశలుఁడు, కొరడాతో మూఁడు విధములుగాఁ దాడించుట తెలిసినవాఁడు, నగు రౌతుచే నియుక్తమగు నారట్ట (అరబ్బు) దేశ మునఁ బుట్టిన గుఱ్ఱము భూమిపై డెక్కలను మెల్లగను గట్టిగను గ్రుచ్చుచుఁ బులయను గతి విశేషముతో నర్ధమండలాకారముగా విచిత్రరూపముతోఁ బరుగిడె ననిభావము.

తేజస్సనఁగా సత్త్వగుణవికారమైన యంతస్సార విశేషమగు దర్పము. "తేజో నిసర్గజం సత్వం వాజినాం స్ఫురణం రజః క్రోధ స్తమ ఇతి జ్ఞేయా స్త్రయోఽపి సహజా గుణాః" గుఱ్ఱములకు స్వాభావికముగాఁ బుట్టు సత్త్వగుణము తేజస్సు. దేహమ్ము, నంగ

షులు నదురుట రజోగుణము. క్రోదము తమోగుణము. ఇవి యశ్వములకు సహజములు. "ధారాసు యోజితానాం చ నిసర్గాత్ప్రేరణం వినా అవిచ్ఛిన్న మివాభాతి, తత్తేజ స్సతతోత్థితమ్ కశాపాదాది ఘాతైర్యత్ సాధ్వసాత్ స్ఫురితం తు తత్" సతతోత్థితము, భయోత్థితము నని తేజస్సు రెండు విధములు. ప్రయాణము చేయుచుండఁగా నెట్టి ప్రేరణము లేకుండ నెడతెగని గతి కల్గియుండుట సతతోత్థితము. కొరడాతోఁ గొట్టినపుడు భయముతో వణఁకుచు సాధ్వసము కల్గియుండుట భయోత్థితము. కశా (కొరడా) ఘాతములు మూఁడు విధములు.

"మృదునైకేన ఘాతేన దణ్డకాలేషు యోజయేత్ తీక్ష్ణమ్మధ్యమ్ పునర్ద్వాభ్యాం జఘన్యం నిష్ఠురైస్త్రిభిః ఉపవేశేఽథ నిద్రాయాం స్ఖలితే దుష్టచేష్టితే బడబాలోకనౌత్సుక్యే బహుగర్వితహేషితే సన్త్రాసే చ దురుత్థానే విమార్గగమనే భయే శిక్షాత్యాగస్య సమయే సఞ్జాతే చిత్తవిభ్రమే దణ్డః ప్రయోజ్యో వాహానాం కాలేషు ద్వాదశస్వపి గ్రీవాయామ్ భీతమాహన్యాత్త్రిస్తాచైవ చ వాజినమ్ విభ్రాన్తచిత్త మధరే త్యక్తశిక్షం చ తాడయేత్ ప్రహేషితం స్కన్దబాహ్వోర్బడబాలోకినం తథా ఉపవేశే చ నిద్రాయాం కటిదేశే చ తాడయేత్ దుశ్చేష్టితమ్ముఖే హన్యాదున్మార్గప్రస్థితం తథా జఘనే స్ఖలితం హన్యాన్నేత్రమార్గే దురుత్థితమ్ యో మన్దప్రకృతిర్వాజీ తం సర్వత్రైవ తాడయేత్". ఉత్తమాశ్వమును శిక్షించు కాలమున మృదువుగా నొకదెబ్బ కొట్టవలయును. కొంచెము పెంకెదైనచో రెండుదెబ్బలు కొట్టవలయును, అధమజాత్యశ్వమును నిష్ఠురముగా మూఁడుదెబ్బలు గొట్టవలయును.

శిక్ష లేక విభ్రాంతచిత్తమైనదానిని గ్రిందిదౌడ యందు, సకిలించుచు నాఁడుగుఱ్ఱమును గాంచుదానిని మూఁపు, కాళ్ళయందుఁ, బరుండినదానిని నిద్రించుదానిని గటియందు, దుశ్చేష్టితమై (మెడ్వారీచేయుచు) మార్గముతప్పి నడచుదానిని ముఖమునందు, దారిలోఁబడి లేపనిదానిని మొలయందుఁ గొట్టవలయును. ఎప్పుడు పెంకెతనముతో నున్నదాని నన్నిచోట్లఁ గొట్టవలయు నని భోజుఁడు, "హేషితే తాడయే న్మూర్ధ్ని జానుభ్యాం చలితే తథా క్రుద్ధే ఉరసి హస్తవ్యో భ్రాన్తచిత్తే తథోదరే భీతంచ తాడయేత్పశ్చాన్ముఖే చోన్మార్గగామినమ్ జ్ఞాత్వా దోషం చ రూపం చ స్థానే ష్వేతేషు తాడయేత్" సకిలించుదానిని శిరస్సునందు, వణఁకుగలదానిని మోఁకాళ్ళయందుఁ, గోపించినదానిని వక్షమునందు, భ్రాంతినొందినదానిని బొట్టయందు, భయపడుదానిని బృష్ఠమందుఁ, బ్రిక్కటోవలఁ జరించుదానిని ముఖమునందుఁ దాడింపవలయునని నకులుఁడును జెప్పెరి.

"క్షిపతి సమవిశేషా నుత్క్షిప త్యగ్రపాదాన్ప్రసరతి పురతోఽశ్వః సాధుధారా పులాఖ్యా విలసతి పమపాదోత్క్షేపణాకుఞ్చనానాం కరుణ మిహ గతిజ్ఞాః ప్రాహు రన్యే పులాఖ్యామ్" కాళ్ళు సమముగా నుంచి ముందరి కాళ్ళపాదము లెత్తి ముందఱకు సాఁగుచు మంచి నడక కల్గిన హయగతికిఁ 'బుల' యనిపేరు. నాల్గుకాళ్ళు సమముగా ముడుచుచుఁ జాఁచుచు సమముగా నడచు గతి 'పుల' యని కొందఱిమతము. ఇట్టి పులతోఁ గూడిన హయవల్గనము పులాయితము. "శతార్ధార్ధ క్రమాదూనైర్మణ్డలాయిత వల్గితైః ఉస్మఖ స్యాశ్వముఖ్యస్యగతిర్ధపులాయితమ్. పార్ష్ణి ప్రధానమ్ ప్రపధాయ రాగా ద్వల్గాం శ్లథీకృత్య వహేత్పులాఖ్యామ్" వంద, యేఁబది, యిట్లు క్రమముగాఁ దగ్గుచు మండలాకారముగాఁ బరుగిడుచు మీఁదు చూచు జాత్యశ్వముయొక్క గతి కర్ధపులాయిత మనిపేరు. గుఱ్ఱపు నడుమునకు రౌతు తనకాలిమడమలతోఁ దండెము వేసి, మధ్యబంధము నుండి కళ్ళెపుఁద్రాడు వదులుచేసి పులాయితమ్ము

చేయింపవలయు నని హయలీలావతి యందుఁ జెప్పఁబడినది. ఆరట్ట మనఁగా జాత్యశ్వములు పుట్టు దేశవిశేషము. "ఆరట్టజా స్సుజఘనా అదీర్ఘపృష్ఠాః సుకుక్షికా బలినః స్థూలాక్షికూట శంఖా స్తేజో జవ సారయుక్తాః స్యుః" బలిసిన మొలగలవి, పొట్టివి యగు పృష్ఠభాగములు గలవి, బలిసిన చీలమండలు గలవి. స్థూలముగా నున్న కన్నులమధ్యభాగము, గట్టివియగు కన్నుల ప్రక్కయెముకలు గలవి, తేజస్సు, జవముగలవి యారట్టజాశ్వములని నకులుఁడశ్వ శాస్త్రము నందుఁ జెప్పినాఁడు.

"దన్తాలికాధరణ నిశ్చలపాణియుగ్మః మర్థోదితో హరి గిరోదయశైలమూర్ధ్నః, స్తోకేన నాక్రమత వల్లభపాల ముచ్చైః శ్రీవృక్షకీ పురుషకోన్నమి తాగ్రకాయః" (5-56) సీ. వక్షంబుపై మోముపై.... ....ఆ. మా. (5-56). పురుషక మనఁగా నశ్వముల స్థితివిశేషము. పురుషకముచే నెత్తఁబడిన పూర్వదేహము గలది, శ్రీవృక్షకమను సుడిగలదియునై తూర్పుఁ గొండపై నగముదయించిన సూర్యునివలె నొప్పు గుఱ్ఱము కళ్ళెపుఁద్రాటిని గ్రహించుటకు స్థిరముగా నుంచిన చేతులుగల రౌతును గొంచెము కూడ నతిక్రమింపక రౌతునకు వశమై యుండె ననిభావము. ఈవర్ణనము వలన సాదియొక్క వల్లాగ్రహణ నైపుణ్యము వ్యక్తము. "పశ్చిమే నాగ్రపాదేన భువి స్థిత్వాగ్రపాదయోః ఊర్ధ్వప్రేరణయా స్థానమశ్వానామ్ పురుషః స్మృతః" గుఱ్ఱము వెనుకకాళ్ళను భూమిపై నుంచి ముందరికాళ్ళను పైకెత్తి శరీరము నెత్తియుంచు స్థితికిఁ బురుషక మనిపేరు. "వక్షోభవా నర్త చతుష్టయం చ కణ్ఠేభవేద్యస్య చ రోచమానః శ్రీవృక్షకీ నామ హయః స భర్తుః శ్రీపుత్రపౌత్రాది వివృద్ధయే స్యాత్" వక్షమునందు నాలుగు సుళ్ళు, కంఠము నందు రోచమానమను సుడి యున్న గుఱ్ఱమునకు 'శ్రీవృక్షకి' యనిపేరు. ఈ గుఱ్ఱము భర్తకుఁ బుత్రపౌత్రాభివృద్ధి కల్గఁజేయును.

"అవ్యాకులమ్ పరికృత ముత్తరదేయకర్మ ఘాతాః ప్రసాధయితు మవ్యతకీర్ణ రూపాః సిద్ధమ్ ముఖే నవసు వీథిషు కశ్చి దశ్వం వల్గా విభాగకుశలో గమయామ్బభూవ" (5-60). సీ. పదునాల్గు తెఱఁగుల... ...ఆ. మా. (5-60).

కళ్ళెపుఁద్రాళ్ళను విభజించి పట్టుకొనుచు, షడ్విధ ప్రేరణములతో నడిపించుట యందు నేర్పుగల రౌతు, భయములేక, చతుష్క మనుపేరుగల గతివిశేషమునందు ముఖసిద్ధి నొందిన సజ్జితమగు గుఱ్ఱమును యుద్ధోత్తరకాలమునఁ బ్రయోగింపవలసిన యసంకీర్ణములగు ధారలను బరిచయము చేయుటకై తొమ్మిదివీథులయందు నడిపింపఁ జొచ్చెనని భావము. "ఉత్క్షిప్తా శిథిలా తథో త్తరవతీ మన్దా చ వైహాయసీ విక్షిప్తైకక రార్ధకన్ధరస మాకీర్ణా విభక్తా తథా, అత్యుక్షిప్తత లోద్ధృతే ఖలు తథా వ్యాగూఢ గోకర్ణికే వాహాలీం కథితా శ్చతుర్దశవిధా వల్గాప్రభేదా అమీ" వల్గయనఁగా గళ్ళెపుఁద్రాఁడు (1) ఉత్క్షిప్త (2) శిథిల (3) ఉత్తరవతి (4) మంద (5) వైహాయసి (6) విక్షిప్త [7] ఏకకర [8] అర్ధకంధరసమ [9] ఆకీర్ణ [ఉత్కీర్ణయని పాఠాంతరము] [10] విభక్త [11] అత్యుత్క్షిప్తతల (12) ఉద్ధృత (13) వ్యాగూఢ (14) గోకర్ణికయని కళ్ళెపుఁద్రాళ్ళ పదునాల్గు విధము లని 'హయలీలావతి.' "వల్గాశ్చ సమ్ప్రవక్ష్యామి మునిభ ర్యాః ప్రకీర్తితాః పుష్పవన్తీ చ గోకర్ణీ తూలోత్తూలా చలా తృషా, నామఖణ్డీ పుష్పధారా దృఢముష్టీ చతుః స్తనీ ద్విహస్తా చైకహస్తా చ సుభగా శోభనా మతా." ఇత్యేతే ద్వాదశవల్గా మునిభిర్యాః పరికీర్తితాః (1) పుష్పవంతి (2) గోకర్ణి (3) తూలోత్తూల

(4) చల (5) తృష (6) నామఖండి (7) పుష్పధార (8) దృఢముష్టి (9) చతుస్త్సని (10) ద్విహస్త (11) ఏకహస్త (12) సుభగ (శోభన) యను వల్గలు పండ్రెండువిధములని యశ్వశాస్త్రమునందు నకులుఁడు. ఈవల్గలను విభజించి ప్రయోగించుట వల్గావిభాగకుశలత. ఇచట వల్గాగ్రహణముచే రాగాదిప్రేరణములు కూడ గ్రహింపవలయును. ''వాహనమ్ ప్రతి వాహానాం షడ్విధమ్ ప్రేరణం విదుః రాగ-వల్గా-కశా-పార్ష్ణి-ప్రతోద-రవభేదతః'' అని భోజుఁడు, రాగ మనఁగా నశ్వముల మధ్యబంధవిశేషము. (నడుమునకుఁ గట్టు తోలుపటకా. లంగురాగశబ్ద మపూర్వముగాన దీనియర్థమింకను విచారింపవలయును) మధ్యబంధమునురెండు చేతులతోఁ బట్టుకొని ప్రేరేపించుట రాగప్రేరణము (1) కళ్ళెపుఁద్రాళ్ళను వదలుచు లాఁగుచుఁ ప్రేరేపించుట వల్గాప్రేరణము (2) కొరడాతోఁ గొట్టుచుఁ బ్రేరేపించుట కశాప్రేరణము కాలి మడమలతోఁ దన్నుచుఁ బ్రేరేపించుట పార్ష్ణిప్రేరణము. (4) మునికోలతోఁ గొట్టుచుఁ బ్రేరేపించుట ప్రతోదప్రేరణము (5) ఈలలు మొదలగు నుత్సాహవర్ధనములగు శబ్దవిశేషములతోఁ బ్రేరేపించుట రవప్రేరణము. ఇవి షడ్విధప్రేరణములు. చతుష్క మను గతి యందు గుఱ్ఱము పొందు స్థితివిశేషమునకు 'ముఖసిద్ధి' యని పేరు.

''సృక్వాధరోష్ఠసితఫేనలవాభిరామపూత్కారవాయుపథ మున్నత కన్ధరాగ్రమ్ నీత్వోపకుఞ్చితముఖం నవలోహసామ్య మశ్వం చతుష్కసమయే ముఖసిద్ధ మాహుః'' నెలవులయందుఁ గ్రిందిదౌడయందుఁ దెల్లనినురువులు గ్రక్కుట, పూత్కారములొనర్చుట, మెడను బైకెత్తి ముఖమును గ్రిందికి వంచుట, దేహమంతయుఁ గ్రొత్తయనుపముద్ద వలెనగుట చతుష్కగతి యందు ముఖసిద్ధి పొందిన యశ్వలక్షణమని 'రేవతోత్తరము'నఁ జెప్పఁబడినది. ''అశ్వానాం తు గతి ర్ధారా విభిన్నా సా చ పఞ్చధా అస్కన్దితం ధౌరితికం రేచితం వల్గితమ్ ప్లుతమ్'' అని వైజయంతి. ''ఆస్కన్దితం ధౌరితకం రేచితం వల్గితమ్ ప్లుతమ్ గతయోऽమూ పఞ్చ ధారాః'' అనియమరము. గుఱ్ఱముల నడకలకు ధారలనిపేరు. అవి 1. అస్కందితము 2. ధౌరితకము 3. రేచితము 4. వల్గితము. 5. ప్లుతము నని యైదు విధములు [అతివేగము, అతి మందము గాని నడక 'అస్కందితము.' అంతకంటె చక్కని నడక 'ధౌరితము.' తాళగతితోఁ బరుగెత్తుట 'రేచితము.' మీఁదికి కాళ్ళు కదలించుచు వేగముగాఁ బోవుట 'వల్గితము.' అంతట సమముగాఁ బరుగెత్తుట 'ప్లుతము'- అని శ్రీ వెంపరాలవారి ప్రభావతీప్రద్యుమ్నవ్యాఖ్య]. ''ధారాః పఞ్చ ప్రవక్ష్యామి మునిభిర్యాః ప్రకీర్తితాః ప్రథమా విక్రమా ధారా ద్వితీయా పులకా స్మృతా. తృతీయా పూర్ణకణ్ఠీ తు చతుర్థీ త్వరితా స్మృతా పఞ్చమీ చైవ యా ధారా నిరాలమ్బా ప్రకీర్తితా'' 1. విక్రమ (సామాన్యగమనము) 2. పులక [నాల్గుకాళ్ళను నొక్కసారి యెత్తి వేగముగాఁ బరుగిడుట. దీనికే 'చతుష్కగతి' యనిపేరు]. 3. పూర్ణకంఠి (ముఖమును ముందలకుఁ జాఁచుచుఁ బరుగిడుట 4. త్వరిత (స్వేచ్ఛగాఁ బరుగిడుట 5. నిరాలంబ (అంగలతో బరుగిడుట). ఇవి పంచధారలని నకులుఁడు. ''గతిః పులా చతుష్కా చ తద్వన్మధ్యజవా పరా పూర్ణవేగా తథా చాన్యాపఞ్చధారాః ప్రకీర్తితాః ఏకైకా త్రివిధా ధారా హయశిక్షావిధౌ స్మృతా అఖ్వీ మధ్యా తథా దీర్ఘా జ్ఞాత్వైతా యోజయేత్క్రమాత్'' 1. పుల 2. చతుష్క 3. మధ్యజవ 4. పర 5. పూర్ణవేగ యనిధారలైదు. మరలనొక్కొక్కధార 1. అఖ్వీ 2. మధ్య 3. దీర్ఘ యని మూఁడువిధములు. మొత్తము 15 ధారలగును. ఈధారలను గ్రమముగా నెఱిఁగి ప్రయో

గింపవలయు నని కొందఱిపక్షము. ఈధారలను బరిచయము చేయుటకై గుఱ్ఱములకు కేర్పఱచిన సంచారప్రదేశములకు వీథులని పేరు. "వీథ్యః స్త్రిస్రోః ధరాణాం లక్ష్మీ మధ్యోత్తమాః క్రమాత్ తాసాం స్యా ద్ధనుషామ్మాన మశీతి ర్నవతి శ్శతం లక్ష్మీమధ్యోత్తమానాంతు వాజినాం వీథికాః స్మృతాః నవానాం కథితా వీథ్యో దుష్టానాం క్రమణక్రమే అన్యేషా మపి సర్వత్ర గతిదార్ఢ్యార్థ మీరితాః సమోన్నతా సా విషమామ్బుకీర్ణా శుద్ధా నతాగ్రా తృణవీరుదాఢ్యా స్థాణుప్రకీ ర్ణోపలసమ్ప్ర కీర్ణా పార్శ్వోన్నతాఖ్యా నవధేతి వీథ్యః సర్వవీథీషు యో వాజీదృఢశిక్షా సమన్వితః తేన రాజా రణే నిత్యం మృగయాయా మ్బువంవ్రజేత్" ఎనుబదిధనుస్సుల మధ్య దూరము గల వీధి లక్ష్మి, తొంబది ధనుస్సుల మధ్యదూరముగల వీథిమధ్య నూఱువిండ్ల దూరముగల వీథి 'యుత్తమ.' ఈవీథులు తొమ్మిది విధములు. 1. ముందు సమముగానుండి వెళ్ళినకొలఁది బర్వతమువలె నెత్తుగానుండునది 'సమోన్నత'. 2. ఒకచోట నెత్తుగను మరియొకచోట లోఁతుగను గొన్నిచోట్ల గోఁతులుగను నుండునది 'విషమ' 3. ఎగుడుదిగుడుగా నుండు క్రిందిభాగము కనపడకుండ నీటితో నిండి యుండునది. 'అంబుకీర్ణ.' 4. ఎగుడుదిగుడులు లేక సమముగా నుండునది 'శుద్ధ.' 5. పోయినకొలఁది సొరంగమువలెఁ బల్లముగా నుండునది 'నతాగ్ర' 6. గడ్డితోఁ, బొదలతో నిండియుండునది 'తృణవీరుదాఢ్య' 7. మ్రోళ్ళతో నిండియుండునది 'స్థాణుప్రకీర్ణ' 8. శిలలతో నిండియుండునది 'యుపలసంప్రకీర్ణ' 9. ఒకప్రక్క లోఁతుగనుండి మఱియొకప్రక్క నెత్తుగా నుండునది 'పార్శ్వోన్నత'. పెంకె. గుఱ్ఱములను లొంగతీయుటకు మంచిగుఱ్ఱములను గతిదార్ఢ్యము కల్గుటకు నీనవవీథులయందు శిక్షింపవలయును. అన్నివీథులయందు శిక్షపొందిన గుఱ్ఱము రాజునకు యుద్ధములోను, వేఁటయందును సంతోషము కల్గఁజేయు నని భోజుఁడుచెప్పినాఁడు. "ఉరసాలి వరశ్వాలీపృథులో మధ్యనామకః ఆలీఢ. శోభనై రఙ్గైః ప్రత్యాలీఢ స్తథాపరః ఉపధేనవ ఉక్తం చ పాదచాలీ చ సర్వగః నిర్దిష్టాట వీథయ స్త్వేతాః" 1. ఉరసాలి 2. వరశ్వాలి 3. పృథులము 4. మధ్యమ 5. ఆలీఢము 6. ప్రత్యాలీఢము 7. ఉపధేనవము 8. పాదచాలి 9. సర్వగము. ఇవి నవవీథు లని కొందఱిమతము.

గజశాస్త్ర పరిచయము :

జజ్ఞే జనై ర్ముకులితాక్ష మనాదదానే సంరబ్ధ హస్తిపక నిష్ఠుర చోదనాభిః
గమ్భీరవేదిని పురః కవలం కరీన్ద్రే మన్దోఽపి నామ నమహా నవగృహ్య సాధ్యః

తే. కుపితుఁడౌ మావటీనిచే ... ... ఆ. మా. (5-49)

గంభీరవేది యను నొక యేనుఁగు కోపముతో మావటివాఁ డంకుశాదులతోఁ గఠోరముగాఁ దర్జించుచున్నను దనకు ముందుంచిన కవణము గైకొనలేదు. ఆగజమును జూచి గొప్పవాఁడు మందుఁడైనను నితరులవశములో నుండఁడు గదా! యని జనులు తలంచి రని భావము. ఇందు "గంభీరవేది" యను గజము వర్ణింపఁబడినది. గంభీర మనఁగా మందము. దాని నెఱిఁగిన గజము గంభీరవేది. "త్వగ్భేదా చ్ఛోణిత స్రావా న్మాంసస్య చ్యవనా దపి ఆత్మానం యో న జానాతి తస్య గమ్భీరవేదితా॥" చర్మము తెగినను రక్తము కాఱుచున్నను మాంసము తెగిపడుచున్నను దన్ను దాఁదెలియని లక్షణము గల యేనుఁగు గంభీరవేది యని రాజపుత్రీయము నందును "చిరకాలేన యో వేత్తి శిక్షామ్ పరిచితా మపి గమ్భీరవేదీ విజ్ఞేయః స గజో గజవేదిభిః" పరిచయమునొందిన శిక్షను గూడఁ జిరకాలమునకు (ఆలస్యముగా) గ్రహించు గజము గంభీరవేది యని "మృగచర్మీయము" నందుఁ జెప్పఁబడినది.

మహీయసా మ్మహతి దిగన్తదన్తినా మనీకజే రజసి ముఖానుషఙ్గిణి
వీసారితా మటహత కోకిలావలీ మలీమసా జలదమదామ్బురాజయః ॥

ఉ. ఆకసమున్ స్పృశించెడు ... ... ఆ. మా. (17-55)

దిగంతములను నేనుఁగులు సైన్యముచే నెగురకొట్టఁబడిన ధూళి ముఖములందుఁ బడఁగాఁ గోకిలలవలె నల్లగా నుండు మబ్బులను మదరేఖలను గార్చె ననిభావము.

ధూళి యెగిరిన కొలఁది యేనుఁగులకు మదమెక్కి యవి సంతసించును. "స్త్రియో జారేణ తుష్యన్తి గావః స్వచ్ఛన్దచారతః కుఞ్జరాః పాంసువర్షేణ బ్రాహ్మణాః పరనిన్దయా" స్త్రీలు జారులవలన సంతసింతురు. ఆవులు స్వచ్ఛందముగాఁ దిరుగుట వలన సంతసించును. ఏనుఁగులు ధూళి యెగిరినకొలఁది సంతసించును. బ్రాహ్మణులు పరులను నిందించుటవలన సంతసింతురని మహాభారతమున బాదరాయణులు చెప్పిరి. ఇందు దిగంతములే యేనుఁగు లని చెప్పఁబడుటచే శ్లిష్టరూపకము.

మదామ్భసా పరిగలితేన సప్తధా గజాఙ్గనః శమితరజశ్చ్యయానఘః
ఉపర్యవస్థితఘనపాంసుమణ్డలా నలోకయత్తతపటమణ్డపానివ. (17-68)

క. కరకటమేహననేత్ర ... ... ఆ. మా. (17-66)

ఏడు స్థానములనుండి స్రవించిన మదజలముచే గజసమూహము క్రిందనున్న ధూళి నణఁచివైచినది. ఇఁక నేనుఁగులకుఁ బైనున్న ధూళి మండలము వస్త్రమండపమువలె నొప్పిన దనిభావము. "దానం కపోలయోః స్వేదు లక్ష్ణోః శ్రుత్యోస్తు సాగరః కరాగ్రేశీకరః సిక్యం స్తనాగ్రే మేహనే మద. హ్వయేద్ఘర్మసలిలమ్ పేఘస్తు చరణవ్రజే సంజ్ఞ యాష్టమదాహ్యేతే జాయన్తే భద్రదన్తినామ్" అని భద్రగజముల కష్టమదస్థానములు చెప్పఁబడినను గజశాస్త్రమునందు "కరాత్కటాభ్యామ్ మేఢ్రాచ్ఛ నేత్రాభ్యాం చ మదస్రుతిః" అని పాలకాప్య మహర్షి సప్తమదస్థానములు పేర్కొనుటచే 'సప్తధా' యని మాఘకవి చెప్పినాఁడు. "తొండము రెండుకపోలములు, శిశ్నము, గుదము, రెండునేత్రములు సప్తమదస్థానము" అని మణి ప్రభావ్యాఖ్య. "కరాన్నాసారన్ధ్రాభ్యా మిత్యర్థః" అని మల్లినాథుని ఘంటాపథవ్యాఖ్య. "కరే రన్ధ్రద్వితయ సద్భావాత్ సప్తస్థానాన్యత్రబోధ్యాని" - అని యాదవాభ్యుదయవ్యాఖ్య. తొండమునందలి రెండురంధ్రములు, రెండు గండములు, మేహనము, రెండుకన్నులు సప్త మదస్థానములు.

సాన్ద్రత్వక్కః ప్తతలాశ్లిషకక్షా ఆజ్గీం శోభా మాప్నువ స్త్రీశ్చతుర్థీమ్
కల్పస్యాన్తే మారుతేనోపమున్నాః శ్చేలుశ్ఛిన్నం గణ్డశైలా ఇవేభాః ॥ (18-6)

చ. నలువది యేండ్లయీడునకు ... ... ఆ. మా. (18-6)

ఏనుఁగు నడుమునందుఁ గట్టెడు తోలుత్రాడునకుఁ గక్ష యనిపేరు. దట్టములగు కవచములు గలవి, పృష్ఠములందుఁ గట్టఁబడిన కక్షలు గలవి, నాల్గవ దశయందుఁ గల్గెడు శరీరశోభ గలవి యగు నేనుఁగులు ప్రళయమారుతముచేఁ బొర్లింపఁబడిన పర్వతములవలెఁ దీవ్రముగాఁ జలించెనని భావము. 120 సంవత్సరములు వయస్సుగల యేనుఁగులకు 12 దశలు సంభవించును. దశకుఁ బదివత్సరములు. అందు నాల్గవదశ వచ్చినంతనే యేనుఁగులకుఁ బ్రౌఢశోభ గల్గును.

సన్తానాదిషు జాతసుస్థిరబలో గృహ్ణాతి యుక్తమ్ మదం
నిద్రాణః ప్రతిద న్త్రివై రిమనసా ప్రీతః కరాధూననాత్
కేశోర్ధ్వ శ్చపలశ్చ సన్ధిషు యువా యూథప్రయోగాశ్రయః
కల్యాణాహ్వయ వేతి వారణ ఇహ ప్రాప్తశ్చతుర్థీం దశామ్.

అంగసంధులు బలియుట, మదమును బొందుట, తొండము నాడించుటయందుఁ బ్రీతి కల్గియుండుట, సిక్కినవెండ్రుకలు గల్గియుండుట, చపలత్వమును బొందుట యౌవనముగలిగి గజయూథములతోఁ గూడుట యివి చతుర్ధదశ పొందిన గజలక్షణములు. ఈ చతుర్థదశ యందలి గజమునకుఁ గల్యాణ మనిపేరని పాలకాప్యమహర్షి గజశాస్త్రమునఁ జెప్పఁబడినది.

ఉష్ట్రపరిచయము:—

సార్థం కథఞ్చి దుచితైః పిచుమర్ద పత్రై రాస్యాన్తరాళ గతమామ్రదళమ్ మ్రదీయః
దానేరకః సపది సంవలితం నిషాద్యైర్విప్రమ్ పురా పతగరాడివ నిర్జగార॥ [5-66]

చ॥ నెటి యలవాటుగాఁ దినెడు ... ... అ. మా. 5-66. ఒంటెపేఁ పాకులను దినుచు దానితోఁ బాటు కంఠమునఁ జొచ్చిన మృదువైన మామిడి చిగురును, బూర్వకాలమున గరుత్మంతుఁడు కంఠగతుఁడగు బ్రాహ్మణుని వదిలిన ట్లుమ్మి వేసె ననిభావము. ఒంటెలు వేఁపరొట్టను బ్రీతిగాఁ దినుననియు, మామిడి చిగురు వాని కిష్టముగాదను రహస్యము నిందు మాఘకవి వెల్లడించినాఁడు. గరుత్మంతుఁ డమృతము నకై యేఁగుచు సముద్రోదరంబున నున్న నిషాదులను మ్రింగి వారితోఁ గంఠమునందుఁ జొచ్చిన బ్రాహ్మణుని విడిచిపెట్టిన కథ మహాభారతాదిపర్వమునఁ గలదు. ఈకావ్యమునందు లొట్టిపిట్టలు తక్కినచోట్ల కూడఁ జక్కఁగా వర్ణింపఁబడినవి.

బౌద్ధమతపరిచయము:—

సర్వకార్యశరీరేషు ముక్త్వాఙ్గస్కన్ధపఞ్చకమ్
సౌగతానా మివాత్మాన్యో నాస్తి మన్త్రో మహీభృతామ్ (2-28)

సీ. అయిదు స్కంధంబులు ... ... అ. మా. (2-25)

బౌద్ధమతస్థులకు సర్వశరీరములందును బంచస్కంధములు తప్ప వేఱే యాత్మ యను పదార్థ మెట్లు లేదో యట్లే రాజులకు సంధి మొదలగు సర్వకార్యములందును గార్యారంభము మొదలగు నైదంగములు తప్ప వేఱే మంత్రము లేదని భావము.

"సహాయా స్సాధనోపాయా విభాగో దేశకాలయోః
విపత్తేశ్చ ప్రతీకార స్సిద్ధిః పఞ్చా" ఙ్గమిష్యతే కార్యము లారంభించు నుపాయము, కార్యసిద్ధికై పురుషద్రవ్యసంపత్తు, దేశకాలముల విభాగము. ఆపదలను రూపుమాపుటకుఁ బ్రతీకారము, కార్యసిద్ధి—ఇవిరాజులు చేకూర్చుకొనవలసిన పంచాంగములని కామందకుఁడు నీతిశాస్త్రములోఁ జెప్పినాఁడు.

ఇట్లే బౌద్ధమతమున రూపస్కంధము, వేదనాస్కంధము, విజ్ఞానస్కంధము, సంజ్ఞాస్కంధము, సంస్కారస్కంధము—అను నైదు స్కంధములు ప్రసిద్ధములు. ఇంద్రియవిషయప్రపంచము రూపస్కంధ మనియు, నీవిషయములచే ననుభవించు సుఖదుఃఖాద్యనుభవము వేదనాస్కంధ మనియుఁ, జిత్తవిస్మరణము లేక ప్రవాహముగా వచ్చు నాలయ

విజ్ఞానము విజ్ఞానస్కంధ మనియు, చిత్తమునఁ గల్గు రాగద్వేషములు, మదమానములు, ధర్మాధర్మములు మొదలగు వాసనాప్రపంచమునకు సంస్కారస్కంధ మనియు నీపంచ స్కంధములకంటె నితరమగు నాత్మపదార్థ మే శరీరమునందును లేదనియు బౌద్ధమత సిద్ధాంతము.

శ్రుతిపరిచయము;—

రుచిధామ్ని భర్తరి భృశం విమలాః పరలోక మభ్యుపగతే వివిశుః
జ్వలనం త్విషః కథమి వేతరథా సులభో౽న్య జన్మని స ఏవ పతిః॥ (9-13)
ఉ. కాంతుల కుక్కిపట్టగు ... ... ఆ. మా. [9-14]

ఇది సూర్యాస్తమయ వర్ణనము. తమ భర్తయగు తేజోధాముఁడు సూర్యుఁడు పరలోకమును బొందినంతనే విశుద్ధిలై పతివ్రతలగు ప్రభారమణు లగ్ని యందుఁ బ్రవేశించిరి. అట్లుగానిచో నితరజన్మములం దాతఁడే యెట్లు వారికి భర్తయగును?

"మృతే యా మ్రియతే పత్యౌ సాస్త్రీ జ్ఞేయా పతివ్రతా"

భర్తచనిపోయినపుడు వానితో నెవ్వతె సహగమించునో యా స్త్రీపతివ్రత 'తే నైవ సహ మోదతే' అ ట్లగ్నిప్రవేశమొనర్చిన సతీమణి భర్తతో నన్యజన్మమునఁగూడ మోదమునొందు నని ధర్మశాస్త్రము. "శ్రుతి అగ్నింవా వాదిత్యః సాయమనుప్రవిశతి. ఉద్యన్తంవా వాదిత్యమగ్నిరను సమారోహతి."

"సాయంసంధ్యయందు సూర్యకాంతు లగ్నిలోఁ బ్రవేశించును. మరల ప్రాతఃకాలమునందు దయించెడు సూర్యునం దాయగ్ని కాంతులు ప్రవేశించు నని వేదమునఁజెప్పఁబడినది. ఇచట సూర్యుఁడు నాయకుఁడు. ప్రభలు నాయికలు. సూర్యుఁడస్తమించినంతనే శ్రుతియందుఁ జెప్పఁబడినట్లు ప్రభాకాంత లగ్నిప్రవేశమొనర్చిరి. అందువలననేమరలఁ బ్రాతఃకాలమునఁ దమ భర్తయగు సూర్యుని బొందఁగల్గుచున్నారని కవి చమత్కారముగా సతీసహగమనము నిందు సమర్థించినాఁడు.

నానావిధావిష్కృతసామజస్వరః సహస్రవర్త్మా చపలై ర్దురధ్యయః
గాన్ధర్వభూయిష్ఠతయా సమానతాంస సామవేదస్య దధౌ బలోదధిః॥ (12-11)
శా. నానాభంగుల మించు సామజ ... ... ఆ. మా. 12-11

నానావిధములగు నేనుఁగుల బృంహితధ్వనులు, పెక్కు గుఱ్ఱములు వీనితో బహుమార్గములఁ జరించుచుఁ జపలులకుఁ బొంద శక్యముగాని యాసేనాసముద్రము, బృహద్రథన్తరాదిసామోత్థిత స్వరములుగలది, సహస్రశాఖలు గలది, గాంధరవిద్యవలె గాన ప్రధానమైనది, యల్పులకుఁ జదువశక్యము గానిది యగు సామవేదముతో దుల్యత్వమును బొందెననిభావము.

సప్తభేద పరికల్పిత స్వరం సామ సామవిదసఙ్గ ముజ్జగౌ।
తత్ర సూనృతగిరశ్చ సూరయః పుణ్యమృగ్యజుష మధ్యగీషత [14-21]
తే. సామవేదంబు ... ... ఆ. మా. (14-21)

ధర్మజ్ఞుఁడు చేయు యాగమునం దుద్గాత కరవిన్యాస పూర్వకముగా సప్తస్వరములతో బృహద్రథన్తరాది సామవేదమును గానము చేసెను. పుణ్యసత్యవాక్కులు విద్వాం

సులు నగు హోత, యధ్వర్యుఁడు శ్రేయస్కరములగు ఋగ్వేదము, యజుర్వేదము పఠించిరని భావము.

(1) కృష్టము (2) ప్రథమము [3] ద్వితీయము [4] తృతీయము (5) చతుర్థము (6) మంద్రము (7) అతిస్వార్యము. ఇవి సామవేదమునకు సప్తస్వరములని తైత్తిరీయ ప్రాతిశాఖ్యము (అధ్యా. 23. సూ. 14) నందుఁ జెప్పఁబడినది. 'అగ్న ఆయాహి వీతయే' యని మొదలుగాఁ గలది సామవేదము. 'అగ్నిమీళే పురోహితమ్' అని మొదలుగాఁ గలది ఋగ్వేదము. 'ఇషేత్వోర్జేత్వావాయవః' అని మొదలుగాఁ గలది యజుర్వేదము. "యదృచైవ హోత్రం కురుతే యజుషాధ్వర్యవం సామ్నోద్గీయమ్" అని శ్రుతి. 'అధ్వర్యూద్గాతృ హోతారో యజుస్సామ గ్విదః క్రమాత్' అని యమరము. యజ్ఞమునందు హోత, అధ్వర్యుఁడు, ఉద్గాత మొదలగువా రుందురు. హోత ఋగ్వేదముతోడ, అధ్వర్యుఁడు యజుర్వేదము తోడ నుద్గాత సామవేదముతోడను యజ్ఞప్రయోగములను నిర్వర్తింతురు.

స్మృతిపరిచయము:-

"బలావలేపా దధునాపి పూర్వవత్, ప్రబాధ్యతే తేన జగజ్జిగీషుణా,
సతీవ యోషిత్ ప్రకృతిః సునిశ్చలా, పుమాంస మభ్యేతి భవాన్తరేష్వపి. (1-72).
మ. బలగర్వంబునఁ దొంటి .. ...ఆ. మా. (1-72).

విశుద్ధస్వభావముగల పతివ్రత జన్మాంతరములందుఁ గూడఁ దన భర్తనే యెట్లు పొందుచున్నదో యట్లే పూర్వజన్మములందు వలె నీజన్మమునందుఁ గూడ బలగర్వముతో జయేచ్ఛ వగు శిశుపాలునిచే జగత్తు బాధింపఁ బడుచున్నదనిభావము. "పతిం యా నాభిచరతి మనోవాక్కాయ సంయతా సా భర్తృర్లోక మాప్నోతి. సద్భిః సాధ్వీతి చోచ్యతే." (5-64) మనోవాక్కాయ కర్మముల భర్త నన్యభావముతో నే స్త్రీ చూడదో యామె సజ్జనులచే సాధ్వియని కొనియాడఁబడుచు భర్తపొందిన లోకమునే పొందుచుండునని మనుస్మృతి.

"చిరరతిపరిఖేద ప్రాప్తనిద్రాసుఖానాం, చరమ మపి శయిత్వా పూర్వమేవ ప్రబుద్ధాః అపరిచలితగాత్రాః కుర్వతే న ప్రియాణా, మశిథిల భుజచక్రాశ్లేషభేదం తరుణ్యః." (11-13) క. చిరరతినలసిప్రియులు... ...ఆ. మా. (11-13). భర్తలు నిద్రించిన పిదప నిద్రించినను వారికంటెఁ బూర్వమే మేలుకొనిన వారై యెక్కువ సంభోగముచే నలసటచెంది సుఖముగా నిద్రించుచున్న ప్రియుల గాటపుఁగౌఁగిలిని వీడు చేయుటలే దనిభావము. "సుప్తే పశ్చాచ్ఛయా శేతే పూర్వమేవ ప్రబుధ్యతే నాన్యం కామయతే చిత్తే సా స్త్రీ జ్ఞేయా పతివ్రతా." భర్త నిద్రించిన పిదప నిద్రించుచు నతనికంటె ముందుగనే లేచుచు మనస్సులో నితరు నే స్త్రీ కామింపదో యామె పతివ్రత యని ధర్మశాస్త్రము. "జలమ్ పిబే న్నాఞ్జలినా, నశయానమ్ ప్రబోధయేత్ నాక్షైః క్రీడే న్నధర్మఘ్నై ర్వ్యాధితై ర్వా న సంవిశేత్ (యాజ్ఞ- ఆచా-138) దోసిలితో నీరు త్రాగరాదు. నిద్రించిన వానిని లేపరాదు. పాచికలతో నాడరాదు. ధర్మఘ్నులతోడను, వ్యాధిపీడితులతోడను బరుండరా దని యోగియాజ్ఞవల్క్యుల వచనము. కౌఁగిలి విడిపించినచో భర్తలకు నిద్రాభంగ మగు నను భయముతో యాదవస్త్రీ లట్లే భర్తల కౌఁగిలిలో నుండి రని వర్ణింపఁబడినది.

"అగతా ద్వ్యవసితేన చేతసా, సత్త్వసమ్పదవికారి మానసః

తత్రినాభవ దసౌ మహాహవే శాత్రివా దివ పరాఙ్ముఖో౽ర్థినః" (14-44).

చ. విన మితవైరియైన.... ....ఆ. మా. [14-44].

సత్త్వసంపదగల ధర్మరాజు యుద్ధమునందు శత్రువున కెట్లు పరాఙ్ముఖుఁడు కాఁడో, యట్లే యజ్ఞమునందు యాచకునకుఁ బరాఙ్ముఖుఁడు కాలేదు. అనఁగా నిరంతరదానము చేసెనని సంతోషపడచె ననిభావము.

"ఆహవే ష్వనివర్తిత్వమ్ ప్రజానాం చైవపాలనమ్ శుశ్రూషా బ్రాహ్మణానాం చ రాజ్ఞాం శ్రేయస్కరమ్ పరమ్" [మను. 7-88]. యుద్ధములో వెనుకకు మఱలకుండుట, ప్రజలను బాలించుట, బ్రాహ్మణుల సేవచేయుట, రాజులకు శ్రేయస్కర మని మనుస్మృతియందుఁ జెప్పఁబడినది. "పూర్వమేవ కిల సృష్టవానప స్తాసు వీర్యమనివార్య మాదధే తచ్చ కారణ మభూద్ధిరణ్మయమ్ బ్రహ్మణో౽సృజదసా విదం జగత్." 14-67. కం. మునుదాసృజించి... ...ఆ. మా. 14-67. ఇది భీష్మస్తవము. ఈహరియే మొదట నీటిని సృజించి యందుఁ దన యమోఘవీర్యముంచెను. సువర్ణరూపమగు నా వీర్యమే బ్రహ్మ పుట్టుకకుఁ గారణమైనది. బ్రహ్మ యీ జగత్తును సృజించె ననిభావము. "తతః స్వయమ్భూ ర్భగవా నవక్తో వ్యఞ్జయన్నిదమ్ మహాభూతాది వృత్తౌజాః ప్రాదురాసీ త్తమోనుదః సో౽భిధ్యాయ శరీరాత్ స్వాత్ సిసృక్షు ర్వివిధాః ప్రజాః అప ఏవ ససర్జాదౌ తాసుబీజ మవాసృజత్ తదణ్డ మభద్దైమం సహస్రాంశు సమప్రభమ్ తస్మిన్ జజ్ఞే స్వయమ్ బ్రహ్మా సర్వలోక పితామహః" [మను. 1-6,8,9]. తమస్సును భేదించి తన యంతట తానే మహాభూతప్రకాశకుఁడై యవ్యక్తుఁడగు పరమాత్మ యుద్భవించెను. ఆతఁడు సకలప్రజలను సృజింపఁ గోరి మొదట నీటిని సృష్టించి యందు బీజము నుంచెను. అదియే సూర్యకాంతిగల హేమాండ మయ్యెను. అందు బ్రహ్మ జన్మించి సకలలోకములను సృష్టించె నని మనుస్మృతి.

"సముల్ల సద్దివకరవక్త్రికా స్తయో, రజస్వలాః పరిమలితామ్బరశ్రియః
దిగఙ్గనాః క్షణ మవిలోక నక్షమాః, శరీరిణామ్ పరిహరణీయతాం యయుః" 17-61.

ఉ. తమ్ములవిందు నెమ్మొగము... .. ఆ. మా. 17-61.

ప్రకాశించెడు సూర్యుని వంటి కాంతి కలవారు, దుమ్ముతో నిండినవారు (రజస్సనఁగా నార్తవము గనుక వెలుపల నున్నవారు) మలినమగు నాకాశశోభ గలవారు (చెఱఁగు మాసిన వారు) చూచుటకు యోగ్యులుగానివారునగు దిక్కులను కాంతలు క్షణకాలము ప్రాణులకుఁ బరిహరింపఁ దగినవారు (సంభోగించుట కవర్హులు) గా నైరని భావము. "నాకాల్యాం నారీ మభిరమయేత్. రజస్వలాం చ" (గౌ. ధ-1-9-29,30) రోగముచే నస్వస్థ యగు స్త్రీని రమింపరాదు. ముట్టైన స్త్రీని గూడ ముట్టరాదని గౌతమమహర్షులు ధర్మసూత్రమునఁ జెప్పిరి.

న్యాయదర్శన పరిచయము:—

"వ్యక్తమ్ బలీయాన్ యది హేతురాగమా, దపూరయత్ సా జలధిం న జాహ్నవీ
గఙ్గౌఘ నిర్భర్త్సిత శమ్భుకన్ధరా, సువర్ణమర్ణః కథ మన్యథాస్య తత్" (12-69).

చ. నిగమముకంటె యుక్తి... ...ఆ. మా. (12-69).

ఆగమముకంటె హేతువు (అనుమానప్రమాణమును నిరూపించు పంచావయవములలో హేతువు ముఖ్యముగాన నిచట హేతు పదఁగా ననుమాన మని గ్రహింపవలయును). బలీయ

మైనచో యమునానదియే సముద్రమును బూరించినది కాని గంగ కాదు. అది సత్యము. అట్లు కానిచో గంగాజలక్షాళితమైన శివుని కంఠమువలె నా సముద్రజల మేట్లుండును? అనఁగా "గంగా సాగరపూణీ" యని వేదము చెప్పిన ప్రకారము గంగయే సముద్రుని బూరించినచో గంగాజలమువలె సముద్రజలము గూఁడ దెల్లఁగానే యుండవలయును. కాని శివునికంఠము వలె నల్లగా సముద్రజల మంౘడుటచే నల్లని జలముగల యమునయే సముద్రమును బూరించిన దని భావము. గ్రావాప్లవనవాక్యమువలె "గఙ్గా సాగర పూరణీ" యను నాగమవాక్యమునకుఁ గూడ వేఱర్థము చెప్పవలయునని కవి చమత్కృతి.

> "అనుసన్తతిపాతినః పటుత్వం దధతః శుద్ధిభృతో గృహీతపక్షాః
> వదనా దివ వాదినోఽథ శబ్దాః క్షితభర్తుర్ధనుషః శరాః ప్రసస్రుః. (20-11).
> కం. ఎడతెగక పరఁగి.... ....ఆ. మా. (20-11).

వాచకత్వశక్తి గలవియై, శాస్త్రసమ్మతములై, గ్రహింపఁబడిన పక్షములు (నిత్యత్వాది సాధ్యార్థములు) గలిగిన శబ్దములు (ప్రతిజ్ఞాహేత్వాదులు) వాది నోటినుండి యెట్లు వెలువడునో యట్లే గుటికలవై లక్ష్యభేద పాటవము గలిగి శుద్ధలోహముతోఁ జేయఁబడి, కంకాదిపత్రములు గలిగిన బాణములు శిశుపాలుని ధనుస్సునుండి వెలువడిన వని భావము,

సందిగ్ధసాధ్యవంతము పక్షము. అనఁగా దేనియందు సాధ్యము యొక్క సందేహ ముండునో యదిపక్షము. పర్వతము వహ్నిమంతమా? కాదా? యనునది సందేహము. వహ్ని సాధ్యము. ధూమవత్త్వహేతువుచే సాధ్యమగు వహ్నియొక్క సందేహము గలిగియుండుట వలనఁ బర్వతము పక్షము. అనుమిత్యుద్దేశ్యత్వము పక్షత్వమని నవీనులు. "సూ. ప్రతిజ్ఞా హేతూదాహరణోపనయ నిగమనా న్యవయవాః" (1-1-32) అని యక్షపాదులవారి సూత్రము. అనుమానించిన విషయము నితరునిచే నొప్పింపఁజేయుటకు 1. ప్రతిజ్ఞ 2. హేతువు 3. ఉదాహరణము 4. ఉపనయము 5. నిగమనము; అను నైదింటిని వాదమున నుపయోగింతురు. తర్క శాస్త్రములో వీనికిఁ బంచావయవములనిపేరు. పర్వతమునందలి పొగవలన నిప్పు గలదని యను మానించి యితరుల నంగీకరింపఁ జేయవలసినపు డీపంచావయవము లిట్లు ప్రయోగింపఁబడును.

1. పర్వతము వహ్నిమంతము-అని ప్రతిజ్ఞ (పర్వతోవహ్నిమాన్) 2. పొగ కలిగి యుండుటవలన-అని హేతువు. (ధూమవత్త్వాత్) 3. ఏది యేది పొగను కలిగియుండునో యది యగ్నిని గలిగియుండును వంటయింటివలె-అని యుదాహరణము. (యో యో ధూమవాన్ సోఽగ్నిమాన్ యథా మహానసః) 4. అట్లే యిదియును. (వంటయింటివలెనే పర్వతమును)-అని యుపనయము (తథాచాయమ్). 5. కావున నిదియట్టిదే [పొగనుగలిగి యున్నది కాఁబట్టి యీపర్వతము కూడ వంటయింటివలె వహ్నిమంతము]- అని నిగమనము [తస్మాత్తథేతి].

> "ఇషువర్ష మనేక మేకవీర స్తదరిప్రచ్యుత మచ్యుతః పృషత్కైః.
> అథ వాదికృతమ్ ప్రమాణ మన్యైః ప్రతివాదీవ నిరాకరోత్ప్రమాణైః. [20-28]
> ఉ. తూపుల జల్లువానలను.... ....ఆ. మా. [20-18].

వాది చూపిన ప్రమాణములను బ్రతివాది యన్యప్రమాణములతో నెట్లు నిరాకరించునో యట్లే లోకైకవీరుఁడగు శ్రీకృష్ణుఁడు శత్రుబాణవర్షమును దన బాణములతో ఖండించెనని భావము. ప్రమ యనఁగా యథార్థానుభవ మనియుఁ, గరణమనఁగా నసాధారణకారణ మనియుఁ,

ప్రమాకరణమే ప్రమాణమనియుఁ దర్కశాస్త్రవ్యవహారము. ప్రమాణములను గూర్చి న్యాయదర్శనము విపులముగాఁ జర్చించి తక్కిన శాస్త్రములకు మార్గదర్శక మైనది. గౌతమమహర్షి మొదలుకొని యుదయనాచార్యుల వఱకుఁ గల ప్రాచీనన్యాయశాస్త్రముతోఁ బ్రమేయవిచారమున కెక్కువ ప్రాధాన్యము నీయఁగా శ్రీగంగేశోపాధ్యాయులవారి 'తత్త్వచింతామణి' వెలువడిన పిదప నవ్యన్యాయశాస్త్రమునఁ బ్రమాణవిచారమున కెక్కువప్రాధాన్య మీయఁబడినది. ఒక్కొక్క శాస్త్రములోఁ గొన్నికొన్ని ప్రమాణము లంగీకరింపఁబడినవి. ఆయా శాస్త్రకారులు వారి ప్రమాణములను సాధించి ప్రబలయుక్తులతో నితరశాస్త్రప్రమాణములను ఖండింతురు. ఈ ప్రామాణ్యవాదమునందు: ప్రత్యక్ష మొక్కటియే చార్వాకులకుఁ బ్రమాణము. ప్రత్యక్షము, అనుమానము, రెండే వైశేషికులకు బౌద్ధులకుఁ బ్రమాణములు. ప్రత్యక్షము, పరోక్షము రెండే స్యాద్వాదులగు జైనులకుఁ బ్రమాణములు. ప్రత్యక్షము, అనుమానము, శబ్దము నను మూఁడే సాంఖ్యులకు, యోగులకుఁ బ్రమాణములు. ప్రత్యక్షానుమానోపమానశబ్దములు నాలుగు నైయాయికులకుఁ బ్రమాణములు. పరతఃప్రమాణవాదులగు తార్కికుల కనుమానప్రమాణమే ప్రాణము. అర్థాపత్తితో నైదును ప్రాభాకరులకు, అనుపలబ్ధితో నాఱును భాట్టమీమాంసకులకు వేదాంతులకుఁ బ్రమాణములు. స్వతఃప్రమాణవాదులగు వీరికి శబ్ద[వేద] ప్రమాణమే ప్రాణము. సంభవైతిహ్యములతో నెనిమిదిపౌరాణికులకుఁ జేష్టతోఁ దొమ్మిది తాంత్రికులకుఁ బ్రమాణములు.

వైశేషిక దర్శన పరిచయము:—

"అప్యనారభమాణస్య, విభో రుత్పాదితాః పరైః,
వ్రజన్తి గుణతా మర్థాః, శబ్దా ఇవ విహాయసః. [2-91].
క. ఏపని తాఁ జేయక... ...ఆ. మా. 2-82.

జయేచ్ఛగల సమర్థుఁ డగు రాజు తా నే కార్యములను బ్రారంభింపకపోయినను నితరులచే నాకార్యములను చేయించి, విభు [సర్వత్రవ్యాపించునది] వగు నాకాశము స్తబ్ధమయ్యును శబ్దముల గుణత్వము నెట్లు పొందునో యట్లే సర్వార్థములను బొందునని భావము.

"శ్రోత్రగ్రాహ్యో యోఽర్థః స శబ్దః" [2-2-21] "పరిశేషా ల్లిఙ్గ మాకాశస్య" [2-1-2] మొదలగు వైశేషిక సూత్రములలో శబ్దాకాశములను గూర్చి కణాదమహర్షులు చెప్పినారు. శ్రోత్రము [చెవి] చే గ్రహింపఁబడు గుణము గలది శబ్దము. శబ్దమున కాశ్రయ మాకాశము. శబ్దము ధ్వన్యాత్మకము, వర్ణాత్మకము నని రెండు విధములు. డోలు మొదలగు వాని నుండి పుట్టు శబ్దము ధ్వన్యాత్మకము. సంస్కృతము, తెలుఁగు మొదలగు భాషారూపములు గలది వర్ణాత్మకము. భేరీదండ సంయోగము కలుగు నపుడు భేర్యాకాశసంయోగముచే ధ్వన్యాత్మకమగు శబ్దము పుట్టును. వీచీతరంగన్యాయమునఁ గాని, కదంబముకుళన్యాయమునఁగాని యిట్లు పుట్టిన శబ్దముల నుండి శబ్దసంతానము లుద్భవింపఁగా శ్రోత్రశష్కుల్యవచ్ఛిన్నమగు నాకాశము గ్రహించుటచే మనము వానిని వినఁగల్గుచున్నాము. సర్వత్ర వ్యాపించి సర్వమూర్తద్రవ్యసంయోగము కలిగి యున్న శూన్యపదార్థమున కాకాశ మనిపేరు. శష్కులి యనఁగాఁ జెవికి ముందు భాగము. శ్రవణవివర సంజ్ఞక [చెవి యందలి రంధ్రము] మగు నాకాశమే శ్రోత్రము. ఇట్లాకాశము స్తబ్ధముగా నున్నను శబ్ద ప్రవాహమునకుఁ గారణ మగుటచే నిందిట్లు వర్ణింపఁబడినది.

సాంఖ్యదర్శన పరిచయము :

శ్లో. ఉపాసితారం నిగృహీతమానసై ర్గృహీత మధ్యాత్మదృశా కథఞ్చన
బహిర్వికారమ్ ప్రకృతే. పృథగ్విదుః పురాతనం త్వామ్ పురుషమ్ పురావిదః

తే. మనసు నేకాగ్రముగఁ జేసి ... ... ఆ. మా. (1-33).

నారదుఁ డొనర్చిన శ్రీకృష్ణ స్తవము. పూర్వత త్త్వజ్ఞులగు కపిలాది మహర్షులు సంయమ చిత్తులై యాధ్యాత్మికదృష్టితోఁ గ్రియాశూన్యుఁడు, మహదాదివికారములకంటె విలక్షణుఁడు, సత్త్వరజస్తమోగుణాత్మికయగు ప్రకృతికంటె భిన్నుఁడు నగు పురాణపురుషుఁడ వని నిన్నే వక్కాణించుచున్నా రనిభావము.

శ్లో. "మూలప్రకృతి రవికృతి ర్మహదాద్యాః ప్రకృతివికృతయః సప్త
షోడశకశ్చ వికారో న ప్రకృతి ర్నవికృతిః పురుషః" (కారిక 3.)

మూలప్రకృతి, మహత్తు, అహంకారము, పంచతన్మాత్రములు, పంచజ్ఞానేంద్రియ ములు, పంచకర్మేంద్రియములు, పంచమహాభూతములు, మనస్సు. ఇవి యిరువది నాలుగు తత్త్వములు. ప్రకృతి వికృతులకు భిన్నుఁడు, కూటస్థనిత్యుఁడు, నపరిణామియగువాఁడు పురుషుఁడు (పరమాత్మ). అని సాంఖ్యాకారికయం దీశ్వరకృష్ణులు చెప్పినారు. "అజా మేకాం లోహితశుక్లకృష్ణామ్" అని శ్రుతి కూడ నిట్లే చెప్పుచున్నది. 'అజ' యనఁగాఁ బుట్టుక లేనిది. 'ఏక' యనఁగా సజాతీయద్వితీయరహిత. లోహితశుక్లకృష్ణవర్ణ యైనది ప్రకృతి. సత్త్వ రజస్తమోగుణాత్మిక. రాగాత్మకమగుటచే నెఱ్ఱనిది రజోగుణము. ప్రకాశాత్మకమగుటచేఁ దెల్లనిది సత్త్వగుణము. ఆవరణాత్మకమగుటచే నల్లనిది తమోగుణము. ఈ త్రిగుణాత్మిక యగు ప్రకృతిరంటె వేఱైనవాఁడు పురుషుఁడని సాంఖ్యప్రవచనము.

శ్లో. విజయా స్త్వయి సేనాయాః సాక్షిమాత్రేఽపదిశ్యతామ్
ఫలభాజి సమీక్ష్యో క్తే బుద్ధే ర్భోగ ఇవాత్మని. (2-59)

తే. కాన నీవు తటస్థుఁడై ... ... ఆ. మా. (2-51)

బుద్ధియొక్క సుఖదుఃఖాద్యనుభవమగు భోగ ముదాసీనమగు నాత్మ మునందె ట్లారోపింపఁ బడుచున్నదో యట్లేనీవు సాక్షిమాత్రముగా నుండి సేన పొందెడు జయము నీదిగా నెంచుమని బలరాముఁడు శ్రీకృష్ణునకుఁ జెప్పిన రాజనీతి.

శ్లో. "తస్మా త్తత్సంయోగా దచేతనం చేతనావదివలిఙ్గమ్
గుణక ర్తృత్వేఽపి తథా క ర్తేవ భవత్యుదాసీనః" (కారిక 20)

శ్లో: సర్వమ్ ప్రత్యుపయోగం యస్మాత్ పురుషస్య సాధయతి బుద్ధిః
సైవ చ విశినష్టి పునః ప్రధానపురుషా న్తరం సూక్ష్మమ్" (కారిక 37)

బుద్ధ్యాదిక మచేతనమైనను జేతనసన్నిధానముచేఁ జేతనమువలె నగును. అనఁగా నేను జేయుచున్నాను. చూచుచున్నా నను ప్రత్యయము గల్గును. పరిణతములగు గుణముల కృతి మత్త్వము గలిగి యున్నను వాని ప్రతిబింబమువంటి వాఁడగుటచే నుదాసీనుఁడగు పురుషుఁడు భోక్తవలె భాసించును. పురుషుని యొక్క శబ్దాదుల యుపభోగమును బుద్ధియే సాధించును. ఇది యత్యంత సూక్ష్మమైనదై ప్రధానపురుషుల భేదమును గల్గఁజేయును. అనఁగా భోక్తృ త్వము బుద్ధిగుణమైనను పురుషగుణమువలె భాసించు నని సాంఖ్యులమతము.

శ్లో. మైత్ర్యాది చిత్తపరికర్మవిదో విధాయ క్లేశప్రహాణ మిహ లబ్ధసబీజయోగాః
ఖ్యాతిం చ సత్త్వపురుషాన్యతయాధిగమ్య వాఞ్ఛన్తి తామపి సమాధిభృతో నిరోద్ధుమ్.
సీ. మఱియు భోగస్థాన ... ... ఆ. మా. (4-55)

ఇది రైవతకాద్రివర్ణనము. మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్ష, యనునవి నాల్గు చిత్తవృత్తులు. పుణ్యములొనర్చు వారితో మైత్రి, దుఃఖించు వారియందుఁ గరుణ, సుఖించు వారియందు సంతోషము, పాపులయం దుపేక్ష. ఇవి చిత్తకర్మములు. అవిద్య, అస్మిత, రాగము, ద్వేషము, అభినివేశము ననునవి పంచక్లేశములు. అనాత్మము నందాత్మబుద్ధి మొదలగు విపర్యయజ్ఞాన మవిద్య. అహంకార మస్మిత. అనుకూల వస్తువులను బొందవలెనను కోరిక రాగము. ప్రతికూలవస్తువులం దుండెడు రోషము ద్వేషము. కార్యాకార్యములం దాగ్రహ మభినివేశము. మైత్రి మొదలగు చిత్తవృత్తుల నెఱిఁగి యంతఃకరణ మలినములను బోఁగొట్టుకొనిన వారు, నవిద్యాది పంచక్లేశములను వదలినవారు, సబీజయోగమును సాధించినవారు నగు యోగులు ప్రకృతి పురుషులు భిన్నులని యెఱిఁగి దానిని గూడ వీడి సమాధిచే స్వయంప్రకాశత్వము నొందఁగోరుచున్నారు. అనఁగా యోగులకుఁ గూడ నీరైవతకాద్రి నిలయ మనిభావము. ఇందు సమాధిశబ్దముచే నష్టవిధయోగాంగములను గ్రహింపవలయును. యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి - ఇవి యష్టాంగములు.

శ్లో. రఙ్గస్య దర్శయిత్వా నివర్తతే నర్తకీ యథా నృత్యాత్
పురుషస్య తథాత్మానమ్ ప్రకాశ్య వినివర్తతే ప్రకృతిః (కారిక 59)
శ్లో. ప్రాప్తే శరీరభేదే చరితార్థత్వాత్ ప్రధానవినివృత్తౌ
ఏకాన్తిక మాత్యన్తిక ముభయం కైవల్య మాప్నోతి. (కారిక 68)

నర్తకి (నాట్యోపాధ్యాయి) నాటక మాడు పురుషులకు నృత్యము చూపి [ఇట్లు చేయవలెనని చెప్పి] నృత్యమునుండి యెట్లు మఱలునో యట్లే ప్రకృతికూడ నాత్మసందర్శనమను స్వస్వరూపమును బురుషునకుఁ జూపి తొలఁగిపోవును. ప్రారబ్ధకర్మభోగానంతరము శరీరము నశింపఁగా జ్ఞానముచేఁ జరితార్థుఁడై ప్రధానము కూడ నివర్తింపఁగా నవశ్యంభావి, యవినాశి, దుఃఖత్రయరహితము నగు మోక్షమును బురుషుఁడు పొందు నని శ్రీమదీశ్వరకృష్ణమహామునులు సాంఖ్యకారికలలోఁ జెప్పిరి. ప్రకృతి మఱలఁగాఁ బురుషుఁడు పొందు స్వస్వరూపావస్థానమే మోక్ష మని సాంఖ్యదర్శన సిద్ధాంతము.

తస్య సాంఖ్యపురుషేణ తుల్యతాం బిభ్రతః స్వయ మకుర్వతః క్రియాః
కర్తృతా తదుపలమ్భతోఽభవ ద్వృత్తిభాజి కరణే యథర్త్విజి. [14-19]
సీ. తాను గ్రియమాని ... ... ఆ. మా. [14-19]

తాను స్వయముగాఁ క్రియల నొనర్పకపోయినను యజ్ఞమునందు ఋత్విజుఁ డొనర్చు క్రియాకలాపమునకు సాంఖ్యపురుషునితోఁ దుల్యుఁడగు ధర్మరాజు కర్తృత్వమును బొందెనని భావము. స్వయముగాఁ బుణ్యపాపముల భోక్త కాకపోయినను, నెఱుపువస్తువునకు దగ్గఱగా నున్న స్ఫటిక మెఱుపు నెట్లు పొందునో యట్లు బుద్ధి సన్నిధానమువం దుండుటచే నాత్మమునకుఁ గర్తృత్వము గల్గు నట్లు ఋత్విజు లొనర్చు క్రియల కర్తృత్వము ధర్మరాజును బొందెనని భావము. ఆత్మమునందుఁ గర్తృత్వారోపణము "విజయాస్త్వయి" యను శ్లోకమున వివరింపఁబడినది.

యోగదర్శన పరిచయము :

సర్వవేదిన మనాది మాస్థితం దేహినా మపి జిఘృక్షయా వపుః
క్లేశకర్మఫలభోగవర్జితమ్ పుంవిశేష మము మీశ్వరం విదుః॥ (14-62)
చ. జనులు తలంతు రీఘనుని ... . ఆ. మా. (14-62)

ఇది భీష్మస్తవము. ఆది (పుట్టుక) లేనివాఁడు, సర్వజ్ఞుఁడు, సర్వప్రాణుల ననుగ్రహించుటకై దేహమును దాల్చినవాఁడు క్లేశములు, కర్మములు, వానిఫలములు, వానిభోగములు లేనివాఁడు నగు నీ పురుషవిశేషనే యీశ్వరునిగా (యోగులు) నిరూపించుచున్నా రని భావము. శ్రీమత్పతంజలిభగవానులు యోగదర్శనమునం దిట్లు సూత్రించిరి. 'సూ. అవిద్యాస్మితా రాగద్వేషాభినివేశాః పఞ్చ క్లేశాః (2-3)' అవిద్య, అస్మిత, రాగము, ద్వేషము, అభినివేశము, అనునవి యైదు క్లేశములు. "సూ. అనిత్యాశుచిదుఃఖానాత్మసు నిత్యశుచి సుఖాత్మఖ్యాతి రవిద్యా" (2-5), అనిత్యములగు వస్తువులందు నిత్యత్వబుద్ధి, శుచిలేనివానియందు శుచిత్వబుద్ధి, దుఃఖమునందు సుఖత్వబుద్ధి, యనాత్మమునం దాత్మత్వబుద్ధి కలిగియుండుట 'యవిద్య' "సూ. దృగ్దర్శనయో రేకాత్మ తేవాస్మితా" (2-6) దృక్కనఁగాఁ జూచువాఁడు ద్రష్ట. దర్శన మనఁగా జూచుటకుఁ గరణమగు నదిబుద్ధి. ఈ రెండు శక్తులకు భేదము లేదనెడి యేకాత్మతాబుద్ధి 'యస్మిత' "సూ. సుఖానుశయీ రాగః" (2—7) సుఖము, దానిసాధనము, వీనియందుఁగల తృష్ణ 'రాగము' "సూ. దుఃఖానుశయీ ద్వేషః" [2-8] దుఃఖములను బ్రతిఘటింప వలయు ననెడు క్రోధము 'ద్వేషము' "సూ. స్వరసవాహీ విదుషోఽపి తథారూఢోఽభినివేశః" 2-9 పూర్వపూర్వజన్మసంస్కారముచేఁ బండితునకుఁ గూడఁ బ్రసిద్ధమగు మరణాదిభయమున 'కభినివేశమ' నిపేరు. "సూ. క్లేశమూలః కర్మాశయో దృష్టాదృష్టజన్మవేదనీయః" 2-12 వర్తమానజన్మము దృష్టము. భవిష్యజ్జన్మ మదృష్టము. ఈజన్మముల భోగమూలముచేఁ దెలియఁ దగినది, క్లేశమూలమైనది యగు పుణ్యాపుణ్యరూపము 'కర్మాశయము' "సూ. సతిమూలే తద్విపాకో జాత్యాయుర్భోగాః" 2-13 క్లేశముతోఁ గూడిన కర్మాశయము విపాకఫలమునకుఁ గారణమగును, జాతి (జన్మము), ఆయువు (జీవనకాలము), భోగము [సుఖదుఃఖాద్యనుభవము] అని విపాకము మూఁడు విధములు. క్లేశకర్మ విపాకాశయై రపరామృష్టః పురుషవిశేష ఈశ్వరః" 1-24 ఇట్టి యవిద్యాదిక్లేశములు, పుణ్యాపాపకర్మములు, తత్ఫలములగు జాతిభోగాదివిపాకములు, వానిని వెంబడించు నాశయములు (వాసనాప్రపంచము) వీనిచే మూఁడుకాలములందు స్పృశింపఁబడని పురుషవిశేషుఁడే యీశ్వరుఁడని యోగదర్శనసిద్ధాంతము.

మీమాంసాదర్శన పరిచయము:—

ప్రతిశరణ మశీర్ణజ్యోతి రగ్న్యాహితానాం విధివిహితవిరిద్ధైః సామిధేనీ రధీత్య
కృతగురుదురితౌఘధ్వంస మధ్వర్యు వర్యైర్హుత మయ ముపలీఢే సాధు సాన్నాయ్య
మగ్నిః॥ 11-41
మ. కృతఘోరాఘఘటావినాశముగ ... ... ఆ. మా. 11-41

ప్రతిగృహమునందును [అగ్నిహోత్రశాలలందు] శాస్త్రోక్త విధిప్రకారము నాల్గు స్వరములతోడను సామిధేనీమంత్రములను జదువుచుఁ జేసిన మహాపాపము లన్నియుఁ బటాపంచలగునట్లుగా నధ్వర్యుశ్రేష్ఠులు సాన్నాయ్యమును వేల్చుచుండఁగా నగ్నిహోత్రుఁ డాస్వాదించుచున్నాఁడని భావము.

అగ్నిని బ్రజ్వలింపఁ జేయుటకై పఠించు 'ప్రవోవాజా' మొదలగు మంత్రములకు సామిధేనీమంత్రము లనిపేరు. ఇచట సామిధేనీశబ్దముచే యాజ్యాపురోనువాక్యాది మంత్రములను గూడ గ్రహింపవలయును. "ఐన్ద్రం దధ్య మమావాస్యాయా మైన్ద్రమ్ పయోఽ మావాస్యాయామ్" అమావాస్యనాఁడు దధి [పెరుగు] తో నింద్రుని గూర్చి హోమము చేయవలయును. అమావాస్యనాఁడు పయస్సు [పాల]తో నింద్రుని గూర్చి హోమము చేయవలయునను వాక్యములచే విధింపఁబడిన దధిపయస్సులకు 'సాన్నాయ్య' మనిపేరు. ఈకావ్యమున ముందు చంద్రాస్తమయము వర్ణించి పిదపఁ బ్రభాతకాలమును వర్ణించుటచే నమావాస్య కాదనుట స్పష్టము, అమావాస్యనాఁడు విధింపఁబడిన సాన్నాయ్య హోమము శుక్లపక్షములోఁ జేయఁబడినట్లు చెప్పుట శాస్త్రవిరుద్ధము. కాన నిచట మాఘకవిచే సాన్నాయ్యశబ్దము సామాన్య హవిర్మాత్రపరముగాఁ బ్రయోగింపబడిన దని గ్రహింపవలెను. శబ్దకౌస్తుభమునందు 'అపాయ్య, స్నానాయ్య, నికాయ్య, ధాయ్యమాన, హవిర్నివాప, సామిధేనీషు'. 3-1-26 సూత్రవ్యాఖ్యానములో సాన్నాయ్య శబ్దమును యథాశ్రుతగ్రాహియగు మాఘుఁడు హవిర్మాత్రమునఁ బ్రయోగించెను, ఇచట మాత్రము దధిపయోవిషయక మెందు వలనఁ గాదని ప్రశ్నింపరాదు. చంద్రాస్తమయ వర్ణనపూర్వకముగా సూర్యోదయమును వర్ణించుచు నందుఁ బఠించుటచేఁ గృష్ణప్రతిపద్విషయ మగుటచే నీదధిపయోయోగ మచట సంభవింపదు. హవిర్విశేషవాచకమగు సాన్నాయ్య శబ్దము సామాన్యహోమపరముగాఁ గాని, విశేషాంతరముగాఁ గాని బోధ్య" మని భట్టోజీదీక్షితులు గూడఁ జెప్పినారు. అగ్నిహోత్రమున కొక్కఁడే ఋత్విజుఁడైనను బ్రతిగృహమునందును నగ్నిహోత్రములు చేయుచుండుటచే నిచట నధ్వర్యు లని బహువచనము వాడఁబడినది.

శబ్దితా మనపశబ్ద ముచ్చకై ర్వాక్యలక్షణవిదోఽనువాక్యయా
యాజ్యయా యజనకర్మిణోఽ త్యజన్ ద్రవ్యజాత మపదిశ్య దేవతామ్.

తే. యాజ్ఞికులు ... ... అ. మా. (14-20)

మీమాంసాశాస్త్రజ్ఞులై యజ్ఞక్రియలను జేయించు నచటి ఋత్విజు లపశబ్దములను వీడి యనువాక్యామంత్రములతో నుచ్చైస్స్వరమున దేవతల నుద్దేశించి యాజ్యామంత్రములతో ద్రవ్యజాతము నగ్ని యందు హోమము చేసిరని భావము.

"పురోఽనువాక్య మనూచ్యయా యాజ్యయా జుహోతి" యను శ్రుతిచే ననువాక్యా మంత్రములతో దేవతల నాహ్వానింపవలయును. దేవతల నాహ్వానించు ఋఙ్మంత్రమున 'కనువాక్య' యనిపేరు. 'ప్రశాస్త' యీ యనువాక్యలను బఠింపవలయును. అతఁడు లేనిచో 'హోత' యీ యనువాక్యలను బఠింపవలయును. 'ఉచ్చైచ ర్ఋచా క్రియతే' యను విధివలన ఋఙ్మంత్రము లుచ్చైస్స్వరమునఁ బఠింపఁబడినట్లు చెప్పఁబడినది. పశుపురోడా

శాదిహవిస్సమూహము ద్రవ్యజాతము. ఇంద్రాదిదేవతల నుద్దేశించి యీ హవిస్సులను వేల్చు నపుడు హోతపఠింపవలసిన యజ్ఞాంగ సాధనమగు ఋఙ్మంత్రమునకు 'యాజ్య' యని పేరు. "యాజ్యయాజుహోతి" యను శ్రుతివలన యాజ్యచే హోమము లాచరించినట్లు చెప్పఁబడినది. "దేవతోద్దేశేన ద్రవ్యత్యాగో యాగః" దేవతల నుద్దేశించి చేయు ద్రవ్యత్యాగమే యాగమని మీమాంసాసిద్ధాంత మగుటచే నిచట దేవతల నుద్దేశించి ద్రవ్యజాతము హోమము చేయఁబడి నట్లు చెప్పఁబడినది. మైత్రావరుణుఁడు దేవతల నాహ్వానించు ననువాక్యలను బఠింపఁగా హోత యాదేవతల నుద్దేశించి యాజ్యలను బఠింపఁగా నధ్వర్యుఁడు సమకాలమున వషట్కార ముతో సోమాది హవిస్సమూహము నగ్నియందు వదలి హోమమొనర్చె నని భావము.

బద్ధదర్భమయకాఞ్చిదామయా వీక్షితాని యజమానజాయయా
శుష్మణి ప్రణయనాదిసంస్కృతే తైర్హవీంషి జుహవామ్బభూవిరే.

తే. దర్భమయకాంచిదామంబు ... ... ఆ. మా. (14-22)

యజమానుని భార్య యగు సోమిదమ్మ దర్భలతోఁ జేయఁబడిన యొడ్డాణమును ధరించి చూచుచుండఁగాఁ బ్రణయనాదులచేఁ సంస్కరింపఁబడిన యగ్నియందు హవిస్సులను ఋత్విజులు హోమముచేసి రనిభావము.

"అశాసానా సౌమనస మిత్యుత్తరేణ గార్హపత్య మూర్ధ్వజ్ఞు మాసీనామ్ పత్నీ సన్నహ్య తిష్ఠన్తీం వా వాచయతీత్యేకే మౌఞ్జేన దామ్నాన్యతరతః పాశేన యోక్త్రేణ చ". గొంతు గూర్చొనియున్న సోమిదమ్మ కాగ్నీధ్రుఁడు దర్భల యొడ్డాణము కట్టి యామెచే మంత్రములు పఠింపఁ జేయవలయునని యాప స్తంబమహర్షులు చెప్పుటచే 'బద్ధదర్భమయకాంచిదామ' యని వర్ణింపఁబడినది. 'పత్న్యవేక్షతే' యను మంత్రములో నాజ్యమునకుఁ బత్న్యవేక్షణ సంస్కారము విధింపఁబడుటచే నిచట సోమిదమ్మ చూచుచుండఁగా హవిస్సులు వేల్వఁబడినట్లు వర్ణితము. ప్రణయన మనఁగా గార్హపత్యాగ్నిని మంత్రములతో నాహవనీయస్థానమునం దుంచుట. ఆదిశబ్దముచేఁ బరిస్తరణము, సమిదాధానము, సమ్మార్జనము మొదలగు సంస్కారములను గూడ గ్రహింపవలయును. ఇచట యజమానుఁడు ధర్మరాజు. సోమిదమ్మ ద్రౌపది.

శ్లో. స్పర్శ ముష్ణ ముచితం దధచ్ఛిఖీ యద్దదాహ హవి రద్భుతం న తత్
గన్ధతోఽపి హుతహవ్యసమ్భవా ద్దేహినా మదహ ద్దోషు మంహసామ్.

ఉ. అంటిన వెచ్చనై ... ... ఆ. మా. (14-27)

స్వాభావికములగు స్పర్శోష్ణములు ధరించు నాయగ్నిహోత్రుఁడు నెయ్యి, పాలు మొదలగు హోమద్రవ్యములను భస్మముచేయుట విచిత్రము గాదు. మఱేమన హోమగంధ మును వాసన చూచినవారి మహాపాపములను గూడ భస్మము చేసె ననునది విచిత్ర మని భావము.

యాగమందలి హోమగంధము నాఘ్రాణించిన వారి పాపములు నశించును. మహాభారతము నందాశ్వమేధపర్వమున "శ్లో. తం వపాధూమగన్ధం తు, ధర్మరాజః సహానుజైః ఉపాజిఘ్ర ద్యథాశాస్త్రం సర్వపాపాపహం తదా" అశ్వమేధయాగ మొనర్చి సర్వపాపములు పోఁగొట్టిన దగుటచే వపాధూమగంధమును ధర్మరాజు తమ్ములతోఁ గూడి యాఘ్రాణించెనని వ్యాస మహర్షులు కూడవర్ణించిరి.

వేదాంత దర్శన పరిచయము :

శ్లో. ఉదీర్ణరాగప్రతిరోధకం జనై రభీక్ష్ణ మక్షుణ్ణతయాతిదుర్గమమ్
ఉపేయుషా మోక్షపథమ్ మనస్వినస్త్వమగ్రభూమి ర్నిరపాయసంశ్రయా॥

శా. కాచూద్యుద్ధతచోరరోధన ... ... అ. మా. (1-52)

చోరాంబాధలతోఁ గూడిన దుర్గమ మగు నరణ్యమునందున్న బాటసారి కపాయ రహిత మగు స్థానమువలె సంసారవిషయకములగు రాగాదిప్రతిబంధకము లతోఁ గూడి చేరుటకు దుర్గమ మగు మోక్షమార్గమును బ్రవేశించిన పరిశుద్ధమనస్కునకుఁ బునరావృత్తి రహితమగు గమ్యస్థానము నీవే యని నారదకృత శ్రీకృష్ణ స్తవము. శ్రీకృష్ణుఁడే మోక్షస్థానమనియుఁ నతనిఁ జేరినవానికిఁ బునరావృత్తి లేదనియు భావము.

"తమేవ విదిత్వాఽతిమృత్యు మేతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ" (శ్వేతాశ్వతరోపనిషత్తు) మోక్షమును గోరువాఁడు ప్రత్యగభిన్న పరబ్రహ్మమును దనస్వరూపముగా నెఱిఁగి మృత్యువును దాఁటును. స్వస్వరూపప్రాప్తికి జ్ఞానమొక్కటి తప్ప వేఱగు మార్గములేదు. పరబ్రహ్మప్రాప్తియే మోక్షము. "న స పునరావర్తతే" అట్టి బ్రహ్మైక్యము నొందిన వాఁడు తిరిగి సంసారబాధలందుఁ జిక్కుకొనఁడని యుపనిషత్తులు చెప్పుచున్నవి.

ధ్యేయ మేక మపథే స్థితం ధియః స్తుత్య ముత్తమ మతీతవాక్పథమ్
ఆమనన్తి యముపాస్య మాదరా ద్దూరవర్తిన మతీవ యోగినః. (14-60)

తే. ధ్యేయుఁడే కాని బుద్ధిని దృష్టి పడఁడు ... ... అ. మా. (14-60)

ఇది భీష్మకృత శ్రీకృష్ణస్తవము. అద్వితీయుడు, సర్వోత్తముఁడు నగు శ్రీకృష్ణుని ధ్యానింపఁ దగినవాఁడనియు, బుద్ధికందనివాఁడనియు, స్తోత్రము చేయఁదగినవాఁడనియు వాక్కుల కందని వాఁడనియును పాసింపఁ దగినవాఁడనియు, మిక్కిలి దూరముగా నుండు వాఁడనియు, నారదాదియోగులు చెప్పుచున్నారని భావము.

'ఏకమేవాద్వితీయమ్ బ్రహ్మ' 'నేహ నానాస్తి కిఞ్చన' అద్వితీయమగు బ్రహ్మమొక్కటియే సత్యమైనది. నానాత్మకముగా బ్రతిభాసించునదంతయు మిథ్యయని శ్రుతి చెప్పుటచే నొక్కఁడేయనిచెప్పబడినది.' ఆత్మా వాఽరే ద్రష్టవ్యః శ్రోతవ్యో, మన్తవ్యోనిదిధ్యాసితవ్యో మైత్రేయ్యాత్మనో వా అరే దర్శనేన, శ్రవణేన, మత్యా విజ్ఞానేనేదగ్ం సర్వం విదితమ్. మైత్రేయీ యీయాత్మమును దర్శింపవలయును. గురువేదమూలకముగా వినవలయును మనన మొనర్పవలయును. దర్శనముచే, శ్రవణముచే మననముచే, ధ్యానముచే నీయాత్మము తెలియఁబడినచో సర్వమును తెలియఁబడు నని యాజ్ఞవల్క్య లుపదేశించినట్లు బృహదారణ్యకము. 'యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ ఆనన్దమ్ బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చన' ఏయానందస్వరూపమగు పరబ్రహ్మమునుండి వాక్కులు మనస్సుతోఁగలిసి పొందలేక వెనుకకు మరలుచున్నవో యట్టి బ్రహ్మము యొక్క యానందమును, పొందుచుఁ బండితుఁ డెప్పుడును భయము నొందఁడని తైత్తిరీయము.

భక్తిమన్త ఇహ భక్తవత్సలే సన్తతస్మరణరీణకల్మషాః
యాన్తి నిర్వహణ మస్య సంసృతిక్లేశనాటక విడమ్బనా విధేః (14-63).

చ. అనిశము భక్తవత్సలుని ... ... అ. మా. (14-63)

భక్తప్రియుఁడగు నీ హరియందు, భక్తిగల జనులెల్లప్పుడు నీతని స్మరించుచు క్షీణపాపులై క్లేశరూపకమగు సంసారనాటకమును ముగించి ముక్తులగుచున్నా రని భావము.

సూ. 'అథాతో భక్తిజిజ్ఞాసా' 'సా పరానురక్తి రీశ్వరే' ఈశ్వరునందుఁగల్గెడు పరానురాగమే భక్తియని శాండిల్యమహర్షుల భక్తిదర్శనము.

శ్లో. యోన హృష్యతి నద్వేష్టి న శోచతి న కాంక్షతి శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్యః స మే ప్రియః (12-17) ఇష్టప్రాప్తివలన సంతసింపని వాఁడు, ననిష్టప్రాప్తిని ద్వేషింపనివాఁడు, నిష్టవస్తువియోగమున శోకింపనివాఁడు, ప్రాపింపని వస్తువును గోరని వాఁడు. భక్తిగలవాఁడు నాకుఁ బ్రియుఁడు 'మద్భక్తో యాన్తి మామాపి' నాభక్తులు నన్నే చేరుదు రని గీతాచార్యుల వచనము.

ఆదితా మజననాయ దేహినా మన్తతాళ్ళ దధతే౽ నపాయినే
బిభ్రతే భువమ ధః సదాధ చబ్రహ్మణో౽ప్యుపరి తిష్ఠతే నమః (14-65).
తా ననాది ... ... ఉ. మా. (14-65)

దేహులజన్మనాశములకుఁ గారణమైనవాఁడును, జన్మరహితుఁడును మూఁడు కాలము లందు నపరిచ్ఛిన్నస్వరూపుఁడును, భూమినిధరించువాఁడును, బ్రహ్మలోకమునకుఁ బైఁగా నుండువాఁడును నగు శ్రీకృష్ణునకు నమస్కారమని భీష్మస్తవము.

'జన్మాద్యస్యయతః' యతో వా ఇమాని భూతాని జాయన్తే యేన జాతాని జీవన్తి యత్ప్రయన్త్య భివిశన్తి తద్విజిజ్ఞాసస్వతద్బ్రహ్మేతి.' దేనినుండి యీభూతములు జనించుచున్నవో పుట్టిన భూతములు దేనివలన జీవించుచున్నవో ప్రళయకాలమున దేనితోఁ దాదాత్మ్యమును బొందుచున్నవో యది బ్రహ్మమని బ్రహ్మసూత్ర తైత్తిరీయోపనిషత్తులందు వర్ణితము.

రహితం కలాభి రఖిలాభి రకృత రసభావసంవిదమ్
క్షేత్రవిదమపదిశన్తి జనాః పురబాహ్యమేన మగతం విదగ్ధతామ్ (15-3)
సీ. రసభావముల ... . ఆ. మా. (15-39)

ఇది నిందాస్తుతులు వచ్చునట్లు శ్రీకృష్ణుని శిశుపాలుఁడు పల్కిన పల్కులు. ఈతఁడు కర్షకుఁడు, పురబాహ్యుడు, కళాహీనుఁడు, రసాదిపాండిత్యహీనుఁడు నని జనులు చెప్పుచున్నారని నింద. ఇతఁడుక్షేత్రజ్ఞుఁడు, నిష్కలుఁడు పదార్థానురాగము లేని చిద్రూపుఁడు దేహముకంటె భిన్నుఁడు, నదాహ్యుఁడు నగు నాత్మస్వరూపుఁడని స్తుతిపక్షము.

"నైనం ఛిన్దన్తి శస్త్రాణి, నైనం దహతి పావకః నచైనం క్లేదయన్త్యాపో, న శోషయతి మారుతః" (2-23) ఆత్మము నాయుధములు ఖండింపలేవు, నిప్పుదహింపలేదు, నీరు తడుపలేదు. గాలి యెండింపలేదు.

"క్షేత్రజ్ఞం చాపి మావిద్ధి సర్వక్షేత్రేషు భారత" సర్వక్షేత్రములందున్న క్షేత్రజ్ఞుఁడ నేనే యని శ్రీకృష్ణుని గీతావచనములు.

అభిహన్యతే యదభిహన్తి పరితపతి యచ్చ తప్యతే
నాస్య భవతి వచనీయమిదం చపలాత్మికా ప్రకృతి రేవ హీదృశీ. (15-14)
తే. కొట్టఁబడుఁ ... ... ఆ. మా. (15-43)

ఈతఁడితరులచే బాధింపఁబడుచు వారినిజంపును. ఇతరులచే బాధలొందును. వారిని బాధించును. ఈవిషయమింతఁగాఁ జెప్పనక్కఱలేదు. ఈతని ప్రకృతియే చపలమైనది యని నింద. ఈపరమాత్మ యితరులచే బాధలొందును. వారినిబాధించును మొదలగునవి చెప్పరాదు. మారణాదులు తమోగుణజన్యములు. ఈ పరమపురుషుఁడు సిద్ధుఁడు. ఈతనిబుద్ధి యనేక విధములుకాఁజాల దని స్తుతి.

యఏనం వేత్తి హన్తారం యశ్చైనమ్ మన్యతే హతమ్

ఉభౌ తౌ న విజానీతోనాయం హన్తి నహన్యతే. [2-19]

ఈదేహిని జంపువానిగను జచ్చువానిగను నెవరు తలంతురో వారిద్దఱు నవివేకులగుటచే నాత్మస్వరూపము నెఱుఁగరు. అవిక్రియమగు నీయాత్మము దేనినిజంపదు. దేనిచేతను జంపఁబడదని భగవద్గీత. ఈకావ్యమున నారదస్తవము, భీష్మస్తవము, శిశుపాలవాక్యములు, మొదలగుచోట్ల వేదాంతశాస్త్రము ప్రచురముగాఁ బ్రతిపాదింపఁబడినది. గ్రంథవిస్తరభీతిచే నింతటితో విరమించుచున్నాను.

మాఘకవి సకలశాస్త్రములందు నెంతటి పండితుఁడో, యంతఁగాఁ బ్రకృతిని నిశితపరీక్ష యొనర్చి యద్భుతకల్పన లొనర్పఁ గల చతురుఁడు.

శ్లో. చిత్రంసయా కృత్రిమపత్త్రిపంక్తేః కపోతపాలీషు నికేతనానామ్
మార్జార మప్యాయతనిశ్చలాఙ్గంయస్యాం జనః కృత్రిమమేవ మేనే (3-51)
ఉ. తీవిగ నింటిముంగిట ... ... ఆ. మా. (3-51)

ఇండ్లయందు దారువులపైఁ జెక్కఁబడిన కృత్రిమపక్షులను గాంచి, వానిని బట్టుటకై కదలకుండినపిల్లిని జూచిజనులు కృత్రిమమార్జాలమని తలంచిరి. ఇచ్చట, కృత్రిమపక్షులను గాంచి నిజమగు పక్షులని పిల్లి భ్రాంతిపడినది. కదలకుండిన నిజమగు పిల్లిని గాంచి కృత్రిమమైనదని జనులు భ్రాంతి నొందిరి ఎలుకలనుబట్టుటకుఁ బొంచియుండిన పిల్లిని గాంచినచో మనకుఁ గూడ నీ దృశ్యము గోచరమగును.

శ్లో. నవా నథోఽధో బృహతః పయోధరాన్, సమూఢకర్పూరపరాగపాణ్డురమ్
క్షణం క్షణోత్క్షిప్తగజేన్ద్రకృత్తినా, స్ఫుటోపమమ్ భూతిసతేన శమ్భునా (1-4)
ఉ. చారుతుషారహీర ... ... ఆ. మా. (1-4)

నల్లని పెద్దమేఘముల క్రిందనుండి పుంజీకృతమగు కర్పూరముతో సమమగు తెల్లని వన్నెగల యా నారదుఁడు భుజముపై నల్లని చర్మమును ధరించి విభూతివలన మిక్కిలి తెల్లని దేహముకలవాఁడై తాండవమాడు శివునితో స్ఫుటముగా సాదృశ్యము నొందె నని భావము. ఇట్లే కవి కాళిదాసుతో సమముగా నుపమాలంకారమును వాడఁగలఁడు.

శ్లో. స్పృశన్తి శరవత్తీక్ష్ణా స్తోకమన్తర్విశన్తి చ
బహుస్పృశాఽపి స్థూలేన స్థీయతే బహిరశ్మవత్ (2-78)
తే. బుద్ధిసూక్ష్మప్రకాండులు ... ... ఆ. మా. (2-70)

నిశితబుద్ధి గల ప్రాజ్ఞులు బాణమువలె స్వల్పముగా స్పృశించి కార్యాంతరమున సూటిగాఁ జొరఁగలరు. స్థూలబుద్ధు లెక్కువస్థానమునందు స్పర్శగలిగి బైటనుండు రాయివలెఁ గార్యాకార్యములందు బహిస్థితినే కల్గియుందురు. మూఢు లల్పకార్యమునకుఁ గూడ

బహుప్రయాసము నొందుటచే వారికార్యము కొండత్రవ్వి యెలుకను బట్టినట్లు పరిహాసాస్పదముగా నుండు ననిభావము.

శ్లో. తీక్ష్ణా నారుంతుదా బుద్ధిః, కర్మ శాన్తం ప్రతాపవత్
నోపతాపి మనః సోష్మ వాగేకా వాగ్మినః స్మృతః (2-109)

తే. ఉత్తమునకు వాచ్య ... ... అ.సూ. (2-100)

సత్పురుషులబుద్ధి సునిశితముగా నుండును. కాని మర్మపీడాకరముగాదు. వారు చేయు కార్యములు ప్రతాపముతోఁ గూడి యుండును. కానిశాంతముగా నుండును. చిత్తము కులశీలాద్యభిమానోష్ణమై యుండును. కాని యితరులను సంతప్తులఁ జేయరు. సత్పురుషుల మాటలు, చేతలు, నొక్కవిధముగా నుండునని భావము. ఇట్లీతఁడు భారవితో సమముగా నర్థగౌరవములగు వచనములు చెప్పఁగలఁడు.

శ్లో. వదనసౌరభలోభపరిభ్రమ ద్భ్రమరసమ్భ్రమ సమ్భృతశోభయా
చలితయా విదధే కలమేఖలాకలకలోఽలకలోలదృశాఽన్యయా. (6-14)
మధురయా మధుబోధితమాధవీమధుసమృద్ధిసమేధితమేధయా
మధుకరాఙ్గనయా ముహురున్మదధ్వనిభృతా నిభృతాక్షరముజ్జగే. (6-20)

ఇట్లు పదలాలిత్యమునం దీతఁడు దండ్యాచార్యులతోఁ దులతూఁగఁగలఁడు. కావుననే 'ఉపమా కాళిదాసస్య, భారవేరర్థగౌరవమ్. దణ్డినః పదలాలిత్యమ్, మాఘే సన్తి త్రయో గుణాః.' అనుపొగడ్త వడసినాఁడు. దీనినే.

చ."వివిధపదానుయోజనఁ బ్రవీణుఁడు దండి; పమించి తార్థగౌరవమునఁ బెద్ద భారవి; ధురంధరుఁ డయ్యుపమాకవిత్వసత్ర్పవణతఁ గాళిదాసు; త్రివిధంబున మాఘుఁడు మేటి నాఁగనిట్లవనిఁ బొగడ్త కెక్కిన మహాకవులన్ బ్రణుతింతు నాద్యులన్"

అనిభోజరాజీయములో ననంతామాత్యుఁ డాంధ్రీకరించినాఁడు. ఇట్లుమాఘుఁడు "వైయాకరణశిరోమణి" "సాహిత్యసామ్రాజ్యచక్రవర్తి" యగుటచే నిటు వైయాకరణులు, నటాలంకారికులు నీతని కావ్యమును వారిగ్రంథములం దుదాహరించి మిక్కిలిగౌరవము చూపినారు. కావ్యాలంకారసూత్రముః ధ్వన్యాలోకలోచనములు, వ్యక్తివివేకము, వక్రోక్తిజీవితము, కావ్యప్రకాశిక, కువలయానందము మొదలగు నలంకారగ్రంథములందు; పదమంజరి, ధాతువృత్తి, భాషావృత్తి, సిద్ధాంతకౌముది, మనోరమ, శబ్దేందుశేఖరము. కృదంతరూపమాల మొదలగు వ్యాకరణగ్రంథములందు నీతని శ్లోకములు ప్రమాణముగా స్వీకరింపఁబడినవి. మాఘకవి రచించినదీ శిశుపాలవధకావ్యము దక్కఁ దక్కిన కృతు లేమియుఁ గానవచ్చుట లేదు.

శ్లో. శీలం శైలతటాత్పతత్వభిజనః సన్దహ్యతాం వహ్నినా
మాశౌర్యం జగతి శ్రితస్య విఫలక్లేశస్య నామావ్యహమ్
శౌర్యే వైరిణి వజ్రమాశు నిపతత్వర్థోఽస్తు మే సర్వదా
యేనైకేన వినా గుణాస్తృణలవప్రాయాః సమస్తా అమీ

శ్లో. నారీనితమ్బఫలకే ప్రతిబధ్యమానా హంసీవ హేమరసనా మధురం రరాస
తన్మోచనార్థమివ నూపురరాజహంసాశ్చక్రన్దు రార్తముఖరం చరణావలగ్నాః
అను శ్లోకములు సుభాషితావలి యందును

బుభుక్షితై ర్వ్యాకరణం న భుజ్యతే, పిపాసితైః కావ్యరసం న పీయతే
న విద్యయా కేనచిదుద్ధృతం కులం హిరణ్యమేవార్జయ నిష్ఫలాః కలాః
అను శ్లోక మౌచిత్య విచారచర్చ యందు
న జయతి గిరికన్యామిశ్రితార్ధశ్రీమూర్తిః త్రిపురయువతిలీలా నిర్మమభ్రంశహేతుః
ఉపచయవతి యస్య ప్రోన్నతైకస్తనత్వా దుపరి భుజగహారః స్థానశైషమ్యమేతి

అనుశ్లోకము సదుక్తికర్ణామృతమునందును, మాఘువివిగాను దాహరింపఁబడుటచే మాఘకవి నేతొకకృతిని గూడ రచించిన ట్లవమానించుటకు వీలున్నది. లేదా యవి మాఘుని చాటువులు గావచ్చును. మాఘప్రయోగముల లోని కొన్నిదోషములను మల్లినాథుఁడు, మల్లినాథవ్యాఖ్యలోని కొన్నిదోషములను శ్రీధుర్గాప్రసాదద్వివేదులును జూపిరి. వాని చర్చ కిది తావు గాదు. మాఘకవి వచోమాహాత్మ్యము నెంత పొగడినను దనివి దీరదు గాన నీవిషయము నిటుంచి మహాదేవకవి యాంధ్రమాఘములోని విశేషములను గొంచెము తెలిసికొందము.

ఆంధ్రమాఘ విశిష్టత

వ్యాకరణరహస్యప్రయోగ బాహుళ్యము, శబ్దాలంకారప్రాచుర్యము నర్థగాంభీర్యము గలిగి సర్వశాస్త్రసంప్రదాయమయమగు మాఘమువంటి ప్రౌఢకావ్యమును దెనిఁగించుటకు పనుము కట్టిన మహాదేవకవి గారి మహోద్యమమే వారి పాండిత్యమును గవితాసామర్థ్యమును వేనోళ్ళ వెల్లడించుచున్నది. పింగళిసూరన్నగారి కళాపూర్ణోదయము, పురాణము పిచ్చయశాస్త్రిగారి విజయాశ్వచరిత్రము మొదలగు రెండు, మూఁడు కావ్యములు తప్పఁ జక్కని యాంధ్రకృతులన్నియు సంస్కృత గ్రంథముల కనువాదములే. కవిత్రయము వారు, భాస్కరుఁడు, పోతనామాత్యుఁడు వంటి మహాకవు లితిహాసపురాణములను దెనిఁగించుచు రాఁగా శ్రీనాథకవిసార్వభౌముఁడు కవితార్కికసార్వభౌముఁడగు శ్రీహర్షుఁడు రచించిన నైషధకావ్యము నాంధ్రీకరించి మహాకావ్యానువాదమునఁ దక్కిన కవులకు మార్గదర్శకుఁడయ్యెను. శ్రీనాథుఁడు మూలమునందలి పద్యములను గొన్నిచోట్లఁ గుదించి యాంధ్రభాషామగుణ్యముగాఁ జంపూపద్ధతిలోఁ దన యనువాదమును సాఁగించెను. మహాదేవకవి తనకావ్యమును నిర్వచనముగను, యథామాతృకముగను రచించుట విశేషము. నన్నయ భట్టారకుఁడు మొదలు నేఁటి పఱకుఁ గల సాంప్రదాయికులగు నాంధ్రకవులు తమ కృతు లందిష్టదేవతా ప్రార్థనము షష్ఠ్యంతములు, నాశ్వాసాంతపద్యములు గూర్చుచునే వచ్చిరి. సంస్కృతమునం దీనియమ మున్నట్లుగానరాదు. మహాదేవుఁడుగా రాంధ్రసంప్రదాయము మ వీడి సంస్కృతకవుల్లివలె

ఉ. "శ్రీజినదేవు నానతి .... ఘూర్జరదేశ మిమ్మహిన్".

అను పద్యము మొదలుగాఁ గల మాఘకవి చరిత్రముతోఁ గావ్యము నారంభించిరి. 'ఆశీర్నమస్క్రియా వస్తునిర్దేశో వాపి తన్ముఖమ్' ఆశీర్వాదముతోఁ గాని యిష్ట దేవతా నమస్కారముతోఁ గాని వస్తునిర్దేశముతోఁ గాని ప్రబంధము నారంభింపవలయు నను కాలంకారికు వచనాను సారముగ మాఘకవి నివాసస్థాన మగు ఘూర్జర దేశమను వస్తువు నిర్దేశింపఁబడినది. మాఘచరిత్రమును బొందుపఱచిన మేరు

తుంగాచార్యుఁడు, ప్రభాచంద్రుఁడు జైనకవులగుటచేతను, ఘూర్జరదేశమునందు జైనమతమున కెక్కువ వ్యాప్తి యుండుటచేతను, జిను నానతి శిరసావహించునది, యతని వాక్యామృతమును గ్రోలునది యిహపరములను హస్తమణిగా నొనర్చునది ఘూర్జరదేశమని చెప్పబడినది. వైదికమార్గావలంబి యైనను మాఘకవి తనకావ్యమున బౌద్ధాదిమతమును బరిచయ మొనర్చినట్లే, మహాదేవకవి శంకరాద్వైతమతావలంబి యైనను దన కావ్యమును శ్రీజినదేవుని ప్రస్తావనతోఁ బ్రారంభించి పరమతసహనమును వెల్లడించెను మూలశ్లోకముల యందలి సొగసు చెడకుండ భావములు ప్రస్ఫుట మగునట్లు వీరి యనువాద మొప్పుచున్నది.

సటాచ్ఛటాభిన్నఘనేన బిభ్రతా, నృసింహ! సైంహీ మతనుం తనుం త్వయా
స ముగ్ధకాన్తాస్తనసఙ్గభఙ్గురై రురోవిదారమ్ ప్రతిచస్కరే నఖైః

శా. ఆకాశస్థపయోదభేదనచణంబౌ కేసరశ్రేణి గ్రి
వాక్రమస్థలి జాలువాఱ హరిరూపం బర్థమందున్ మను
ష్యాకారం బఱమేనఁ గైకొని నృసింహా ముగ్ధకాంతాకుచో
త్సేకక్రీడల మెత్తనైన నఖపంక్తిన్ జీల్చవే దైత్యునిన్. (1-47)

హిరణ్యకశిపుని జీల్చిన నృసింహావతారమును శ్రీకృష్ణునకు జ్ఞాపకము చేయుచు నారదుఁ డొనర్చిన స్తవమిది. కొన్నిచోట్ల మూలము నందలి భావము తేటతెల్ల మగునట్లు పెంచి వ్రాయఁబడినది.

పరస్యమర్మా ....ఫణినామ్భుజఙ్గతా

సీ. పరమర్మభేదనపాటవాంచితకళా, విభవపారీణత విడిచిపెట్టి,
లోకప్రసిద్ధదుర్లోలద్విజిహ్వతా, యోగ్యదుర్వర్తన ముజ్ఝగించి,
ఋజుమార్గగామిసద్ద్విజులకనిష్టమౌ, వక్రస్వభావ మవ్వలకుద్రోఁచి,
బహుళమహాపాపభరహేతుకంబైన, స్వీయభుజంగతాచేష్ట మాని,
తే. యాత్మచక్షుఃశ్రవస్త్వంబు నవలఁ ద్రోచి, కర్ణయుగముల ధరియించి కరచరణము
లడర నెమ్మేన వంకర నడక మాని, పాఁపజాతియు నానీచు భక్తిఁ గొలిచె (1-63)

నాగులందఱు భయపడి రావణుని సేవించుట యందముగాఁ దెలిఁగింపఁబడినవి. 19, 20, ఆశ్వాసములలోని సీసము లన్నియు మూలమును బెంచి వ్రాయఁబడినవి. అనువాదమైనను గొన్ని సొంత పద్యముల వలె నలరారుచున్నవి.

సీ. "కనదుదయాద్రిశృంగప్రాంగణమ్ములం దనురాగ మెసఁగఁ దోఁగాడనేర్చి"....(పుట 159) సూర్యోదయవర్ణనముగల యీ సీసపద్యము చదువునపుడు కాశీఖండములో సూర్యోదయ వర్ణనమునఁ గల శ్రీనాథుని సీసపద్యములు జ్ఞాపకము రాకమానవు. ఇందుఁ బాదముల చివర నంత్యానుప్రాసము గూడఁ గూర్పఁబడినది. ఇట్లే

సీ. 'గెలుపొ? యచ్చరకన్నె వలపొ? గైకొందునంచును మాటలూఱు నాతనికి ముదము .... (19-70) అను యుద్ధవర్ణనమునందలి సీసమెంతయు సహజముగా నున్నది.

ఉ. మందబియళ్ళ రచ్చలుగ మార్గఁకుల సీడలఁ గూరుచుండి క
ల్లుం దనుపారఁ గ్రోలుచు నెలుంగుల నొత్తిలి పల్కు చట్టిటుల్

చిందులు ద్రొక్కుచుండియును శ్రీహరి యంచు స్వనామకీర్తనల్
గ్రందుగఁ బాడు గ్రామ్యజనకాండముఁ గాంచె ముకుందుఁ డర్మిలిన్ (12-38)

ఈపద్యమునందుఁ గల్లుద్రావి గంతులువైచు గ్రామ్యజనుల వర్ణనము కన్నులకుఁ గట్టినట్లున్నది.

ప్రాజ్ఞా ఇవాజ్ఞా దరవిన్దనాభే శమ్భో ర్జటాజూటతటాదివాపః
ముఖాదివాథశ్రుతయో విధాతుః పురా న్నిరీయుర్మురజిత్స్వజిహ్వాః

మ. జలజాతోద్భవు మోముఁదమ్మిల నొగిన్ జన్మించు వేదాల మం
జులశీతాంశుకిరీట మస్తకజటాజూటోద్గతాంబూర్ములన్
జలజాక్షాంగకజాతజాతమగు విశ్వప్రాణులం బోలి యా
నలినాక్షోరువమూతతుల్ వెసలె సన్నాహంబుతో ద్వారకన్ (3-11)

'పరామృశత్కఠినకఠోరకామినీకుచస్థలప్రమృషితచన్దనం వపుః'

వధూజనాత్యున్నత కర్కశస్తనతటోద్ధురమర్దనసంప్రమృష్టచంచన్నవచందనంబయి (17-11) ఇట్లు కొన్నిచోట్ల మూలశ్లోకములలోని సమాసములు తెలుఁగుతోనికి దేఁబడినవి. రూపక విరోధాభాసా ద్యలంకారములే గాక మూలములో శ్లేషాలంకారములు గల శ్లోకములన్నియు సులభముగాఁ దెలుఁగులోనికి వచ్చినవి.

తే. గీ. మొగముపైఁ జంద్రకళగల సొగసు గాంచి
కంటి చూపునఁ గామవిగ్రహము మాపి
విమలసలిలావగాహనవిధిని మెఱసి
యపమూర్తి యష్టమమూర్తి యయ్యె నపుడు. [14-18]

యజ్ఞ మొనర్చు ధర్మజునకు శివునకు శ్లేష. చంద్రునివలె ముఖమునందుఁ గళ గలవాఁడు ధర్మరాజు. చంద్రకళను ధరియించినవాఁడు శివుఁడు. నిశ్చలదృష్టివలనఁ గామక్రోధములు లేనివాఁడు ధర్మరాజు. చూపుచే మన్మథశరీరమును భస్మమొనర్చినవాఁడు శివుఁడు. యజ్ఞదీక్షతోఁ బవిత్రజలములందు స్నాన మొనర్చినవాఁడు ధర్మజుఁడు. గంగాజలావగాహనమున మెఱయువాఁడు శివుఁడు. ఇట్లే తక్కినచోట్ల గ్రహింపవలయును. ఇట్టి యర్థశ్లేషల ననువాదములోనికిఁ దెచ్చుట సులభమగును గాని శబ్దశ్లేషలు గల శ్లోకములను దెనిఁగించుట కష్టసాధ్యము. శ్లో. "తాతనోదధివిలోడనమ్ ప్రతి త్వద్వినాథ వయ ముత్సహామహే" అను శ్లోకమునందు దేవతలు గొల్లలు హరిని స్తుతించుట వర్ణింపఁబడినది. తండ్రీ! నీవు లేక సముద్రమును [న + ఉదధి] మథించుటకు మేము సమర్థులము గామని దేవతల పక్షము. నీవు లేక పెరుగును [నో + దధి] ద్రచ్చుటకు మేముత్సహింపమని గొల్లల పక్షము. ఇందు 'న + ఉదధివిలోడనమ్' అనియు, 'నో + దధివిలోడనమ్' అనియు శబ్దశ్లేష వాడఁబడినది. "లేదు, కాదు" అను నర్థము నిచ్చు "నో, న" యను నవ్యయము లాంధ్రభాషలో లేవు. ఈశబ్దశ్లేషము నెంత చక్కఁగాఁ దెనిఁగించిరో చూతము.

తే. గీ. కనమహో దధిఁ ద్రచ్చ నీకంటె మమ్ము నరయు వానిని...... [14-83]

'కనము + అహో + దధి' అని గొల్లలపక్షము. అహో = ఆశ్చర్యము; దధిన్ = పెరుగును; ద్రచ్చి నీకంటె మమ్మునరయు వానినిగనమని గొల్లలు, కనన్ = చూడఁగా;

మహా + ఉదధి = గొప్పనగు పాల సముద్రమును ద్రచ్చ నీకంటె మమ్ము నచయు వానిని గన మని దేవతలపక్షము. ఇట్టి పట్టులే కవి సామర్థ్యమును వెల్లడించును. ఇక్లే మూలము నందలి యమకములతోఁ గూడిన శబ్దాలంకారములను దెనుఁగునఁ గూర్చెవారు.

రాజీవ రాజీ వశలోలభృఙ్గమ్, ముష్ణన్త ముష్ణం తతిభి స్తరూణామ్
కాన్తాలకాన్తా లలనా స్సురాణాంరక్షోభిరక్షోభిత ముష్ణహన్తమ్ (4-9)

తే. అచట రాజీవ రాజీ వశాళు లమర నుష్ణ ముష్ణత్తరుచ్ఛాయ లొప్పమీఱు
మఱియుఁ గాంతాలకాంత లై వఱలు సురల సుదతులకు సోఁకుమూఁకల సోఁకులేదు 4-9

అచట; రాజీవ = పద్మముల; రాజీ = పంక్తులకు; వశ = అధీనములగు; అళులు = తుమ్మెదలు; అమరన్; ఉష్ణమ్ = ఎండవేఁడిని, ముష్ణత్ = హరించుచున్న; తరుచ్ఛాయలు = చెట్లనీడలు, ఒప్పన్; కాంత = రమ్యములగు, అలకాంతలై = ముంగురులగలవారై, వఱలు : ఒప్పుచున్న, సురలసుదతులకు : దేవతాస్త్రీలకు, సోఁకుమూఁకల: రాక్షసజనముయొక్కసోఁకు = అవేశము, లేదు. రైవతకాద్రియందు విహరించు దేవతాస్త్రీలకు రక్కసుల దాడి లేదనిభావము. మూలములో 'రక్షోభి రక్షోభిత' యను దానికి 'సోఁకు మూఁక'లసోక ని యచ్చతెనుఁగు వాడుట చమత్కారముగా నున్నది.

నవపలాశపలాశవనమ్పురః .... (6-2)

తే. నవపలాశ పలాశవనంబు మఱియు స్ఫుటపరాగపరాగ తాంభోరుహంబు
మృదుల తాంత లతాంత సంపదలఁ బొదలు సురభి సురభిని గనులారఁ గాంచెశౌరి 6-2

నవ : క్రొత్తవియగు, పలాశ : ఆకులుగల, పలాశవనంబు : మోదుఁగుఁజెట్లవనముగలది, స్ఫుట : వికసించినవి, పరాగ : పుష్పొళ్ళచేత, పరాగత : వ్యాప్తములగు, అంభోరుహంబు : పద్మములు గలది, మృదులః కోమలములైనవి, తాంత : ఎండపుఁగొంచెమువాడినవియగు, లతాంత : చిగుళ్ళయొక్క, సంపదలన్ : శోభచేత, పొదలుః వృద్ధిపొందుచున్న, సురభిన్ః సువాసనలుగలది. యగు సురభిన్ : వసంతమును, కనులారఁ గృష్ణుఁడుగాంచెనని భావము.

దధత్యురోజద్వయ ముర్వశీతలమ్భువోగతేవ స్వయ ముర్వశీ తలమ్
బభౌముఖేనాప్రతిమేన కాచన, శ్రియాఽధికా తీమ్పరితిమేనకా చన

తే ఉర్వశీతల చచముల నొప్పనొకతె యుర్వరఁ జరించు నుర్వశి కుద్ది యయ్యెఁ
దన్ముఖమ్ము తులారహితమ్ము మెఱసె మేనక తదీయసౌందర్యమేన కనద. (9-86)

అశీతలమనఁగా శీతలము గానిది యుష్ణము. మిక్కిలి వేడివి యగు స్తనములు గల యొక యింతి భూమికి దిగిన యుర్వశి వలె నున్నది. సాటిలేని సౌందర్యముతో నొప్పు ముఖముగల యా స్త్రీసౌందర్యము మేనక యను నప్సరసకుఁ గొంచెమైనను లేదని భావము 'అప్రతిమేన కాచన' యని మూలమునందుండ (సౌందర్యము + ఏన) సౌందర్యమేన కనద యని తెలుఁగులోఁ జక్కఁగాఁ గూర్పఁబడినది

వికచకమలగన్ధై రన్ధయన్ భృఙ్గమాలాః సురభితమకరన్దమ్ మన్ద మావాతి వాతః
ప్రమదమదనమాద్యద్యౌవనోద్దామరామారమణరభసఖేదస్వేదవిచ్ఛేదదక్షః

మ. మదనుండున్ మదమున్ ముదంబు వొదివింపన్ యౌవనోద్రిక్తలౌ
ముదితల్ వొందు రతిశ్రమాంబుల శ్రమంబుల్ దిట్టయై నెట్టుచున్

మదభృంగాళి స్ఫుటాబ్జగంధముల నంధంబౌ నటుల్ సేయుచున్
గదిరెన్ మెల్లఁగ గాలి తేనెలకు సౌగంధ్యంబు సంధిల్లగఁన్. (ఆ. మా. 11-19)

పై శ్లోకవ్యాఖ్యలో "శ్లేషః ప్రసాదం సమతా, మాధుర్యం సుకుమారతా అర్థవ్యక్తి రుదాత్తత్వ మోజః కాన్తి సమాధయః॥ ఇత్యాచార్యోక్తదశగుణాః ప్రాయేణాత్రసమ్భవన్తీతి నిపుణై రున్నేయాః" అని మల్లినాథసూరి చెప్పినాఁడు. 'ముదంబు నొదవింపన్ యౌవనోద్రిక్తలౌ, గాలితేనెలకు సౌగంధ్యంబు సంధిల్లగన్' అను చోట్ల శైథిల్య గాఢత్వముల మిశ్రణముచేఁ బ్రసాదము. 'మదనుండుద్ మదమున్ ముదంబు నొందివింపన్' అను చోట మొదటినుండి చివర వఱకు నొక రీతిగా నుండుటచే సమత. 'ఉద్రిక్త, రతిశ్రమాంబులు, దిట్టయై నెట్టుచున్' అనుచోట సంయుక్తాక్షరములకు ముందు హ్రస్వాక్షరముల ప్రాచుర్యముండుటచే నోజస్సు 'శ్రమాంబుల భ్రమంబున్, అనుచోట బిందుపూర్వక సరళాక్షరము లుండుటచే సుకుమారత' మదమందున్ 'మదమున్ ముదమందు నొదవింపన్, గాలితేనెలకు' అనుచోట సంయోగపరహ్రస్వాక్షరములు లేక పదములు విడివిడిగా నుండుటచే మాధుర్యము. స్ఫుటాబ్జ, ఉద్రిక్త' అను పదములందు సంయుక్తాక్షరము లుండుటచే నుదారత. అర్థముస్ఫుటముగా వ్యక్తమగుటచే నర్థవ్యక్తి, ఇట్లు తెలుఁగు పద్యములోఁ గూడ నీగుణములు సంభవించుచున్నవి.

'దెసదెస గల్గు వస్తువుల' (3-76) అను పద్యమునందు వస్తువులను దక్కిన దీవులలో నమ్మి యచటి యమూల్యవస్తువులను గొని యోడలపై వర్తకులు తెచ్చుచున్నారని వర్ణింపఁబడుటచే మాఘకవి నాఁటికే మన భారతదేశమున కితరద్వీపములతో వర్తకవ్యాపార సంబంధమున్నదని స్పష్టము. "పింతగ వచ్చి రొక్కపతి" (5-7) అను పద్యమును బట్టి యాకాలమున యాత్రలందుఁ గంచరగాడిదల నుపయోగించెడి వారనియు, 'పల్లకి మున్నుగాఁ గలుగు' (5-17) అను పద్యమునందు రాణుల మేలిముసుఁగులు వర్ణింపఁబడుటచే మాఘకవి కాలమున ఘరదాపద్ధతి యమలులో నున్నట్లు తెలియుచున్నది. 'కాంతుల కుప్పపట్టగు' (9-13) అను పద్యమునుబట్టి మాఘకవికాలమున సతీసహగమనము దేశములోఁ బ్రచారముగల యాచారముగా నున్నట్లు వ్యక్తము. 'అంతవానికి ... పతిచితవహ్నిలో మఱికె పాధ్వి' (మా. చ. 86) అను పద్యమునఁ జెప్పఁబడిన సతీమతల్లి యగు మాఘుని భార్యయే పై విషయమును నిరూపించుచున్నది.

మహాదేవకవి యిట్లు మూలములోని యొక్క శ్లోకమును గూడ విడువకుండ యథామాతృకముగా నాంధ్రీకరించెను, మూలకావ్యమునందుఁ బదునైదవ సర్గమున 'యదపూపజస్త్వమిహ' (15-14) అను శ్లోకము వఱకుఁ గల 24 శ్లోకములు ప్రక్షిప్తము అని వల్లభదేవుఁడు వ్యాఖ్య వ్రాయలేదు. మల్లినాథుఁడు వ్యాఖ్యానించెను. అట్లే 'ఘను సర్వ ఏవఘమశేక్ష్య' అను శ్లోకము మొదలుకొని 'యదువాచ దుష్టమతిరేష' అను శ్లోకము వఱకుఁ గల 34 శ్లోకములు ప్రక్షిప్తము అని మల్లినాథుఁడు వ్యాఖ్య వ్రాయలేదు. వల్లభదేవుఁడు వ్యాఖ్యానించెను. మహాదేవుఁడుగారు మల్లినాథుఁడు వ్యాఖ్యానించిన వానిని యథాతథముగాఁ దెనిఁగించుచు, వల్లభదేవవ్యాఖ్యాతములై నిందాస్తుతులు గల శ్లోకములను విడువలేక 'పీ. గుణమున్న నెవఁడేని ... ...' (5-48) అను పద్యము వఱకుఁ గల పదిపద్యములలో 34 శ్లోకముల భావమును గూడ నిమిడ్చినారు.

వ్యాకరణ విశేషములు:—

చ. ముని వృషపర్వుఁ డన్ననురముఖ్యునకై మయుఁడన్ సురారి శి
ల్పి నిపుణతన్ రచించుటకు బిందుసరంబున నుండి ... ... (14-50)

అను + అసురముఖ్యుడు = అన్నసురముఖ్యుఁడు. 'లుక్సంశ్లేషో నాచి దుస్తేతస్య' అను చింతామణి సూత్రముచే నిది యసాధువైనను సూ. కొన్నియెడలఁ బ్రామాణిక ప్రయోగంబులం బ్రుతంబున కచ్చు పరంబగుచో ద్విత్వంబు చూపట్టెడి (సంధి-3) అని సూత్రించి "సర్వము నృతని దివ్యకళామయ మంచు" మొదలగు ప్రయోగముల నుదాహరించి, నన్నయభట్టారకుఁడు "అన్నిష్ట సఖి నూఁది యున్నదాని" అనిప్రయోగించి "లుక్సంశ్లేషో నాచిద్విరుతస్య" అని సంశ్లేషమును నిషేధించుట ప్రయోగవైరళ్యసూచనార్థంబని యెఱుంగునది యని ప్రౌఢవ్యాకరణకారుఁడు చెప్పుటచేఁ బైప్రయోగము సాధు వగుచున్నది.

బిందుసరంబు:— సూ. సాంతంబుల తుది సకారంబునకు లోపంబు బహుళంబుగా నగు. (తత్సమ-80) ఉరము — ఉరస్సు ... ... బహుళగ్రహణంబునం జేసి పయః ప్రభృతుల సకారంబునకు లోపంబు లేదు. పయస్సు, వయస్సు, సరస్సు, అని చిన్నయ సూరిగారు చెప్పుటచే "బిందుసరస్సు" అని యుండవలయును గాని.

ఆ. అట్టి బిందుసరమునందున్న వివిధరత్నోపకరణచయము లొనరఁ గొనియె సభా-1-9

సీ. బిందుసరంబులోఁ గుందనపుందమ్మి పేరులేకుండఁగఁ బెల్లగించి (ప్రభా-1-20

అని నన్నయభట్టారకుఁడు, పింగళిసూరన్నగారు ప్రయోగించుటచే "బిందుసరంబు" ను ప్రయోగము సాధువు.

ఉ. ఈ సభ నచ్యుతార్చనము నేను విధించుట కెవ్వఁ డోర్వలేఁ
డా సభికుండు ... ... (ఆ. మా. 15-56)

ఇందు సభికుఁ డని బ్రయోగింపఁబడినది. "సభాయా యః" (4-4-105) అను పాణిని సూత్రముచే సభ్యుఁడని యగును. "సభాసద స్సభాస్తారా స్సభ్యాస్సామాజికాశ్చ తే" "సభికాద్యూతకారకాః" అని యమరము. "సభ్యా స్సామాజికా శ్చ సభికా ద్యూతకారకాః" వైజయంతి. ఈ యమరసింహ, యాదవప్రకాశుల వచనానుసారము సభ్యుఁ డనఁగా సభలో నుండువాడనియు, సభికుఁ డనఁగా జూదమాడించు వాఁడనియుఁ దెలియుచున్నది. మన తెలుగు కవులు మాత్రము సభ యందున్నవాఁడను నర్థమునఁ గూడ సభికశబ్దమును బ్రయోగించుచున్నారు.

ఉ. ఈ సభికుల్ కనుంగొనఁగ నిట్లయితిన్ వగ నాకు వింతయే (విరా. 2-176)
చ. అని పలుకంగ నా సభికు డప్పు డెఱింగి ... . (మిత్రభే-562)

అని తిక్కనగారు, దూబగుంట నారాయణకవి ప్రయోగించుటచే నిందుఁగూడ సభికుఁ డని ప్రయోగింపఁబడినది.

ఉ. నింపిన మద్యసారమున ... ... గాంక్షింపుచుఁ గూలె ... (10-5)

సూ. పకారంబు కొన్నియెడల శత్రర్థపక ఘువర్ణంబునకుం గానంబడియెడి (ప్రౌఢ క్రియా-17) అను సూత్రమువలనఁ "గాంక్షింపుచు" నను రూపము సాధువు. ఈ కావ్యమునందలి రంభోరూజనంబు (13-38) దివౌకఅవళి (14-28), వగఆన్ [2-58],

చూపఱకు [5-54], వృద్ధు [14-70], అసుర [14-73], దూతుఁడు [16-16], మొదలగు ప్రయోగములు గ్రంథకర్త సంస్కృతాంధ్ర వ్యాకరణ సంస్కారమును వెల్లడించుచున్నవి

ఛందో విశేషములు:—

సంస్కృతకావ్యమున మాఘకవి వివిధవృత్తములను వాడినట్లే మహాదేవకవి యిందు సామాన్యములగు చంప కోత్పల శార్దూల మత్తేభములు, కందము, సీసము, తేటగీతి, యాటవెలఁది మున్నగునవి యే కాక, యుత్సాహ లాఱు, మత్తకోకిలవృత్తములు రెండు, ప్రమాణవృత్త మొకటి వాడిరి. పుష్పాపచయాది వర్ణనములందు సాధారణముగా నాంధ్ర కవులు రగడలు వాడుదురు. వీరట్టిచోట్ల సీసమాలికలు వాడినారు కందపద్యము యొక్క రెండు నాల్గు చరణములందు మొదటిమూఁడుగణములకుఁ బదులు నాల్గు నగణములు గాని నగణ, గలములు గానివాడినచో నడకయందొక విధమగు సొగసు వచ్చును. ఇది తిక్కన కెక్కువ ప్రీతి.

క. అనవుడు భూపతి పిలువం, బనిచె నతని నపఁడు నతడ భయభక్తులతో.

క. కలితభుజుండై యొక్కఁడు, తొలఁగి చనియె నేమి చెప్పుదుం గురునాథా.

ఇట్లే క. స్థగితేతరపరిమళమై, మగువ పొలుపు దెలుపు నొక్క మారుత మెలసెన్

అని పెద్దనగారు గూడ వాడిరి.

ఇందుఁ గూడ నిట్టినియమము పాటించిన కొన్నికందములగపడును.

క. రిఖవధమగు నేవిఁ బురం, దరుని యురము ద్రిధిమ మెనయుతం బులకలఁ గ్రి
క్కిరియు చనుమొనల శచి తాం, దరఁగ గవుఁగిలించు నొత్తునకుఁ దాళుకొనన్ 1-74
కలన నతని నభిగమింపఁగాఁదగునీకున్. [16-13]
జనులు పొగడ మాఱుపల్కె సంరంభముతోన్ (16-16)

యతి విశేషములు :—

అం, కాపురి కేఁగి చంపితివి-జ్ఞావక మున్నదె? ... ... ఆ. మా. (1-68)

క. "జ్ఞానము కేవలకృప నజ్ఞానికి నుపదేశవిధి ప్ర-కాశము చేయన్"

అను తిక్కనగారి ప్రయోగ ముదాహరించి 'క-జ్ఞ' వర్ణములను విశేషపటులుగా నప్పకవి పేర్కొనినాఁడు.

నీయెదుట శాస్త్రమెవ్వఁడు-నేని ... ... ఆ. మా. (2-67)

"ఎట్టి మహాక్రూరకర్ముఁ-డేనియు; నెట్టన హరి తలఁపు గలిగె-నేని" అని యుదాహరించి యేని శబ్దమున నచ్చుతోడను, వ్యంజనముతోడను యతి కుదురునని నిత్యయతిగా నప్పకవి పేర్కొనినాఁడు.

అవ భవదీయదర్శనము-కంటె (1-31)
విభు, కై పరసంపాదితమ్ము-లగు (2-82)
ప్రాణమ్ము లెల్లం బు-కంటె (19-70)

వీనిని బంచమీవిభక్తివిరామములుగా నప్పకవి చెప్పినాఁడు.

ఉ. పట్టికిఁ బుట్టు వొందిన శు-భాహము వందు ... ... [మాఘ. క. చ. 24]

ఇట్టి యతులందయతు లీకావ్యమునందు విశేషిగాఁ గలవు.

ఉ. భానుసహస్ర భాసివృష-బాధిపుఁ డన్నటు లర్థయుక్తమై
పూనినచో నఖండవడి పొల్పగు నాదికవిప్రణీతమై.

అని కవిజనాశ్రయమునఁ దీయతి యంగీకరింపఁబడినది.

ఉ. ఎల్లరు సంతసించి ప్రక-టించిన ... ... [మా. చ. 9]

ఉ. హేలమెయిన్ గ్రహించి విని-పించెను ... ... [అ. మా. 3-21]

ఇట్టి యించుగాగమయతులు గూడ నిందుఁ బెక్కు-చోట్లఁ గలవు.

క. కాంచనచేలుని దమి నుతి, యించె ననఁగ భిన్నవిరతి-యేపారుఁ గృతిన్
గొంచక పోషించెన్ విను, తించె ననఁగ భిన్నవిరతి-యేపారుఁ గృతిన్.

అని సులక్షణసారమునం లింగగుంటతిమ్మకవి యీ యతి నంగీకరించెను. రేఫలకారములకు, రేఫళకటరేఫములకు యతులు చెల్లవని యప్పకవి చెప్పినను బూర్వకవులు వాడుటచే నీ కావ్యమునఁ గూడ వాడఁబడినవి.

ప్రాస విశేషములు :-

రేఫళకటరేఫములకుఁ బ్రాసమైత్రి యప్పకవి యంగీకరింపకపోయినను బెక్కు-మంది పూర్వకవులు వాడుటచే నిందుఁ గూడ వాడఁబడినది.

రేణువుల్ దొరఁగిన-యేనివాడి [6-48]

ఇందు 'న-ణ' లకుఁ బ్రాసము వాడఁబడినది. కొందఱు పూర్వకవులు దీనిని వాడిరి.

చ. విరిసిన కందళంబు లొదవించిన లాలన నుబ్బుమబ్బు ప
య్యెర ప్రసవన్నిజేశలగు నమ్ములు వంతలఁ గూల్చుటల్ వనా
వళులను బట్టి వంచు టొకపాటివె యెంచ మనస్వినీజనం
బుల మదిలోని గుట్టునె సమూలము గూల్చెడి చెట్టుముందటన్. [6-10]

ఇందు ర-ళ-ల-లకుఁ బ్రాసము వాడఁబడినది. లళలకుఁ బ్రాసమైత్రి గలదు. రలలకు యతి గూర్చిన వారేగాని ప్రాసమునందు వాడిన పూర్వకవు లరుదు. కాకుత్స్థవిజయము నందలి 'ర-ల' ప్రాసముగల యొక పద్యము నుదాహరించి సంధిగతప్రాసముగా నప్పకవి పేర్కొ-నినాఁడు.

ఉ. అల్లన లింగమంత్రిసుతుఁ డత్రిజుగోత్రుఁడు నాదిశాఖి కం
చెర్లకులోద్భవుండు ... ...

అనుచోట దాశరథి శతకములో దామదాసుగారు దీనిని వాడిరి.

తే. అగతుల నగణిత ప్రతియాతులైన (10-20)

ఇందు రేఫఘటిత సంయుక్తాక్షరమగు 'ప్ర' అను దానికి ముందున్న 'త' యనునది లఘువుగా వాడఁబడినది. ఇట్టివానిని గొందఱు ప్రయోగించుచున్నారు.

పూ, వులకయిచేయి మెత్తి భుజమూలగతంబగు (7-28)

ఇందు "వు-మూ" లకు యతివాడఁబడినది. "వ్వ, పు, బు, భు" లకు 'ము' వర్ణముతో యతిమైత్రి యుండుటచేతను 'ప-వ' లకు యతిమైత్రి యుండుటచేతను వీరిట్లు వాడియుందురు. పూర్వకవుల ప్రయోగములం దిట్టిది మృగ్యంబు.

ఉ. ఈతని దానతోయ ... ... క్ష్మాతలిఁ బర్వ ... ... (మా. క. చ. 31)

స్థలమునకు స్థలి, తటమునకుఁ దటి యను రూపము లున్నట్లు తలమునకుఁ దలి యను రూపముండదు.

ఇట్టివి ప్రమాదము అని చెప్పుట కంటె వారి యభిరుచిని బట్టి మహాదేవుఁడుగారు స్వతంత్రించి ప్రయోగించి రనుటయే న్యాయము. అంత్యానుప్రాసములు, దుష్కరప్రాసములు వాడుచుఁ బద్యముల వళీలగా నడిపించుటలో నాంధ్రవాఙ్మయమునందుఁ బోతనగారి దగ్రతాంబూలము. ఈ కావ్యమునందుఁ గఠినప్రాసములు విరివిగా లేకపోయినను వాడిన చోటులందు మాత్రము పద్యములు హేలగా సాగినవి.

ఉ. సస్యము నోమ నేర్పుగల చాన యొకర్త్తుక లేళ్ళనుండి యా
సస్యము గావనేర్చు కరసారస మెత్తికె పాడ గాన సా
రస్యవశంవదమ్మయి కురంగము లిట్టటు చూడ కిందుబిం
బాస్య ముఖంబునే కనుచు నట్టు నిలంబడె నాశ్వినంబునన్. (6-49)

క. ఉర్వీశుఁ డెవఁడు తనతల గర్వంబునఁ జైద్యు కాళ్ళకడఁ జేర్పఁడో యా
దుర్వృత్తు నెత్తిమీఁద నఖర్వోద్ధతి నాఁ డెడమకా లిడి త్రొక్కన్. (16-68)

ఇట్లే ర్మ, ంద్ర, ర్భ, ద్య, క్ష, ంద్ర, త్య, క్త, వ్య, గ్ర, ర్ధ, ళ్చ, మున్నగు కఠినప్రాసము లిందుఁగలవు.

ఉ. కూరుఁడు, వైరిచొ ప్పడచు చొప్పులఁ గ్రూరుఁడు ... ... (19-102)
సీ. దురితంబు లెల్లను దునుమాడు మరమీట ... ... (19-144)

ఈ రెండు పద్యములందు నంత్యానుప్రాసము వాడఁబడినది.

చిత్ర కవిత్వము :-

మాఘమహాకవి పందొమ్మిదవ సర్గమును సర్వతోభద్ర, మురజ, గోమూత్రికా, చక్ర బంధములు, ద్వ్యక్షరి, ఏకాక్షరీ, ప్రతిలోమయమకము, అర్ధత్రయవాచి, అతాలవ్యము మొదలగు చిత్రకవిత్వముతో నింపినాఁడు. ఈ యాంధ్రమాఘమునందు మూలములోవలె నెక్కువగాఁ జిత్రకవిత్వము లేదుగాని పదునాఱవ యాశ్వాసములో నొక సర్వతః ప్రాససీసము, పందొమ్మిదవ యాశ్వాసములో నొకసర్వతఃప్రాసగీతము, నొక గోమూత్రికాబంధము, కావ్యాంతమున నొక చక్రబంధము గలవు.

సీ. భంగంబు నొందించు రంగదుద్ధతి నుత్తమాంగంబు లెత్త నభంగురగతి. (16-72)

అనునది సర్వతఃప్రాససీసము. ఇం దిఱువదినాల్గు చోట్ల నొకప్రాసమే వాడవలయు నన్న నిట్టి దానిని వ్రాయుట యెంత క్లేశమో సహృదయు లూహింతురుగాక!

తే. గర్వి బెబ్బులి బొబ్బలా గుబ్బకొనఁగ (19-21)

అను తేటగీతిలో సర్వత్ర నొకప్రాసమే వాడఁబడినది. ప్రతిసర్గాంత శ్లోకమునందును భారవి 'లక్ష్మీ' శబ్దమును, మాఘుఁడు 'శ్రీ' శబ్దమును పఠించిన నైషధములో శ్రీహర్ష మహాకవి 'ఆనంద' శబ్దమును బ్రయోగించినాఁడు. ఈయాంధ్రకృతిలో 2, 12, 13, 15, 16, 18, 19, 20 ఆశ్వాసాంతపద్యములలో శ్రీకారము కూర్చఁబడినది.

ఇట్టి విశేషము లింకను గలవు గాని గ్రంథగౌరవభయముచే నింతటితో నీప్రస్తావన విరమించుచున్నాను. ఇప్పు డిది పాఠకుల కరకమలములను నలంకరించినది గావున నీకావ్య

వైశిష్ట్యమును దామే కరతలామలకము గావించుకొందురు. ఈ కావ్యవిషయమున మాఘ, మల్లినాథ, మహాదేవకవులను మూర్తిత్రయ మెంత ముఖ్యమో యట్లే దీనిని బ్రకటించుటకుఁ బూనుకొనిన శ్రీ బుద్ధవరపు మంగాయమ్మగారు (మహాదేవకవి భార్య) దీనిని స్వీయ (హనెమాన్) ముద్రణాలయమున, సర్వాంగసుందరముగా నచ్చొత్తించిన శ్రీ వేమవరపు వేంకటరమణశర్మగారు, శ్రీమదాంధ్రమాఘమును బరిష్కరించుటయే కాక యిందలి యేకాదశాశ్వాసమును బూరించిన బ్రహ్మశ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు కూడ నంతముఖ్యులు గాన నీమూర్తిత్రయమునకుఁ గూడ నానమోవాకములు.

మహాదేవకవి యితరకృతులు :

కువలయానందము :

సర్వతంత్రస్వతంత్రులు, శతాధిక గ్రంథకర్తలు నగు నప్పయ్యదీక్షితులవారిచే రచింపఁ బడి, పఠనపాఠనములలో మిక్కిలి ప్రసిద్ధి గాంచిన కువలయానందమను నలంకారశాస్త్రమున కాంధ్రానువాదము. ఇందలి వృత్తిభాగమును వదలి లక్ష్యలక్షణశ్లోకములను మహాదేవుఁడుగారు తెనిఁగించినారు.

విరోధాభాసము :

ఆభాసత్వే విరోధస్య, విరోధాభాస ఇష్యతే
వినాఽపితన్వి ! హారేణ, వక్షోజౌ తవహారిణౌ ॥
ప్రతీపభూపైరివ కిం తతో భియా, విరుద్ధధర్మైరపి భేత్తృతోజ్ఝితా
అమిత్రజిన్మిత్రజిదోజసా స య, ద్విచారదృక్చారదృగప్యవర్తత ॥

తే. పలుకులందువిరోధ మాభాసమైన నది తదాభాసమై యొప్పు నమలకృతుల
హారములు గల్గకుండిన హారియశము నీదు కుచములకే సుమ్ము నిర్మలాంగి!

తే. చారదృష్టియు నగును విచారదృష్టి మిత్రజేతయై వెలయు నమిత్రజేత
నలుఁడు గానఁ బ్రతీపభూనాథు లెల్ల భేదగుణముల విడచి సేవింత్రువాని.

అప్రస్తుత ప్రశంస :

శ్లో. ఆబద్ధకృత్రిమ సటాజటిలాంసభిత్తి
రారోపితో మృగపతేః పదవీం యది శ్వా
మత్తేభకుమ్భతటపాటనలమ్పటస్య
నాదం కరిష్యతి కథం ? హరిణాధిపస్య ॥

ఉ. సింగపుజూలు నొక్కటి రచించి మెడం దగిలించుకొంచుఁ జా
లంగ మృగాధినాథచిరలబ్ధమహోన్నతపీఠి నెక్కియు
న్బొంగును గాని కుక్క యెటు పోలును జేయఁగ నన్యమత్తసా
రంగహృదంతరమ్ములఁ గరమ్ము పగుల్పఁగఁ జాలు గర్జలన్.

ఆక్షేపాలంకారము :

సాహిత్యపాథోనిధిమన్థనోత్థం, కర్ణామృతం రక్షత హే కవీన్ద్రాః।
యత్తస్య దైత్యా ఇవ లుణ్ఠనాయ, కావ్యార్థచోరాః ప్రగుణీభవన్తి.

గృహ్ణన్తు సర్వే యది వా యథేచ్ఛం నాస్తి క్షతిః క్వాపి కవీశ్వరాణామ్
రత్నేషు లుప్తేషు బహుష్వమర్త్యై రద్యాపి రత్నాకర ఏవ సిన్ధుః.

మ. ఉరుసాహిత్యపయోధిఁ ద్రచ్చుతరి లో నుత్పన్నమౌ కర్ణప
ర్వరసాంచత్పదఁ గాచుకొండు కవులారా! దొంగలున్నారు కా
వ్యరమన్ దొంగిల; దొంగిలించినను లోపం బేమియున్ లేదు లెం
డరయన్ రత్న మెవండు గొన్న జననఖ్యాతుల్ దగన్ వార్ధివే.

చంపూరామాయణము :

గచ్ఛతా దశరథేన నిర్వృతిమ్ భూభుజా మసులభామ్ భుజాబలాత్
మాతులస్య నగరే యుధాజితః స్థాపితౌ భరతలక్ష్మణానుజౌ.
అథ దశరథః పుత్రం రామం స్వత స్త్రిజగత్పతిం
స్వవిషయమహీమాత్రే కర్తుమ్ పతిం విదధే మతిమ్
భువనభరణే కల్పం కల్యాణభూధర మాదరాత్
స్వగృహపటలీధుర్యస్తమ్భం విధాతుమనా ఇవ. (అయోధ్యాకాండము)

కం. కేవలము బాహుబలమున, భూవరుల కలభ్యమైన పుత్రసుఖావి
ర్భావంబున దశరథపృథ్వీవిభుఁ డుప్పొంగె నెల్ల వేళల యందున్.

తే. మేనమామ యుధాజిత్తుతోన యంత, భరతశత్రుఘ్నులను బంపెఁ బంపలేక
దశరథుఁడు ముచ్చటన్నది తనకుఁ దనదు, మామ కొక్కటియే యను మాటలెఱిఁగి.

తే. త్రిజగతీసార్వభౌమసుస్థితికిఁ దగిన, రాముఁ దనదేశమునకు మాత్రంబె పతిగఁ
జేయఁగా నిశ్చయము చేసి చెలఁగుచుండె, దశరథక్షోణిపాలుండు తనమనమున.

శ్లో. ప్రవిశ్య విపినమ్ మహత్తనను మైథిలీవల్లభో
మహాబలసమన్విత శ్చలితనీలశైలచ్ఛవిః
నిశాచరదవానలప్రశమనం విధాతుం శరై
శ్చచార సశరాసన స్స్ఫురపథే తటిత్వానివ. (అరణ్యకాండము)

ఉ. ఆయెడ రామదేవుఁడు వనాంతముఁ జొచ్చెఁ జరద్వినీలశై
లాయితగేయకాయుఁడు మహాబలసంయుతుఁ డప్రమేయ దై
తేయ దవానలమ్ము శరదీప్తుల నారుప విల్లుఁబూని బల్
తోయదపంక్తి నింగిపయిఁ దోఁచెడి భంగి ననుగ్రహించుచున్.

నాఽహం సుకేతుతనయా న చ సప్తసాలా
వాలీ న చ త్రిభువనప్రథితప్రభావః
తారాఽస్మి వజ్రహృదయా విశిఖై రభేద్యా
ధన్వీ కథమ్ భవసి? రాఘవ మామవిద్వా. (కిష్కింధాకాండము)

ఉ. తాటక వంటి సెంచకుము తాళము లేడనుచున్ భ్రమింప తె
ప్పాటను ముజ్జగంబులను వాసికి నెక్కిన వాలిగాను బ
ల్పాటవ మొప్ప నీయలుఁగులన్ మథియింపఁగ రాని వజ్రపుం
గాటపుడెందమున్ గలుగు కట్టిఁడి తారను గాని రాఘవా.

క. నను బొలియింపక నీ కె, ట్లనువుపడున్ వింటిదాల్పు లందున బలుమే
టను బిదుదము నీవింతయు, మనమున నూహింతో? లేనొ? మనువంశమణీ.
ఉజ్జృమ్భితస్య తరసా సరసా పజేతుమ్ పాదౌ పయోధికలితౌ పవమానసూనోః
స్త్రోత్తమాజ్ఞ మభవద్గగనస్రివస్తీ వీచీచయస్ఖలితశీకరమూలభారి.

తే. కడు విజృంభించి పాదముల్ కడలి వలకు, విస్తరింపఁగ నౌదల వేల్పుపేటి
తరఁగ దొంతుల తుంపురుల్ దాల్చునటుల నింగిదాఁకంగ నిగిడించి నెగడె మిగుల.
దేవః తస్యాః ప్రతిష్ఠాసూ నసూ నాశైకపాలితాన్
ముద్రియిత్వా ప్రపన్నోఽహం త్వదభిజ్ఞానముద్రియా. (సుందరకాండము)

ఉ. భూమిజ బొందినుండి విడిపో సమకట్టిన ప్రాణవాయు వా
శామహనీయ బంధనవశమ్మయియుంటఁ ద్వదంగుళీయ ము
ద్రామలచారుముద్ర నిడి ప్రాణధనం బెటువోవకుండఁగా
నేమము చేసి వచ్చితిని నీకడ కర్కకులప్రభూత్తమా.

భోజుఁడు చంపువుగా రచింపఁగా మహాదేవుఁడుగారు నిర్వచనముగాఁ దెనిఁగించినారు.

సూ త సం హి త ;

స్కాందపురాణమునందు (1) సనత్కుమారసంహిత, (2) సూతసంహిత (3) శాంకర సంహిత, (4) వైష్ణవసంహిత, (5) బ్రహ్మసంహిత (6) సౌరసంహిత యను నాఱు సంహితలు గలవు. సూతసంహితయందు [1] శివమాహాత్మ్య ఖండము [2] జ్ఞానయోగ ఖండము [3] ముక్తిఖండము [4] యజ్ఞవైభవఖండము అను నాల్గు ఖండములు గలవు. సూతసంహిత యాఱువేల శ్లోకముల గ్రంథము. సర్వజ్ఞులగు మాధవాచార్యులు సూతసంహితకుఁ దాత్పర్యదీపిక యను వ్యాఖ్య రచించిరి. మహాదేవుఁడుగారీసూతసంహితను గూడ యథా మాతృకముగా నాంధ్రీకరించిరి.

కైలాసశిఖరే రమ్యే నానారత్నసమాకులే
నానారత్నసమాకీర్ణే నానామూలఫలోదకే
నానావల్లీసమాకీర్ణే నానామృగసమాకులే
నానావృక్షసమాకీర్ణే నానాయోగిసమావృతే
నానాసిద్ధసమాకీర్ణే నానామౌనిసమావృతే
నానాదేవసమాకీర్ణే నానాచారణసేవితే
నానాయక్షసమాకీర్ణే నానాగన్ధర్వసేవితే.

సీ. ఒకచోట నానాలతోర్వీజసముదయం, బ్బొకటనానాలతాంతోత్కరమ్ము
నొకసీమ నానాఫలోత్కృష్టకందౌఘ, మొకట నానాస్వాదుయోగ్యసలిల
మొకకేవ నానావిధోజ్జ్వలన్మృగగణ, మ్మొకటనానాకురంగకఁలమ్ము
నొకచాయ నానాసురకృతార్థబృందమ్ము, నొకట నానాకిన్నరకృతివితతి

తే. చెలువు దయివార నమృతాంశుశేఖరాల, యమ్ము సొమ్ములకెల్లను సొమ్ము నగుచు
వెలయు ముల్లోకములఁ బేరు పెంపుఁగని పిలాసనంపద నడరి కైలాసశిఖరి.

శ్లో. యజ్ఞైర్దైవత్వ మాప్నోతి, తపోభి ర్బ్రహ్మణః పదమ్
దానై ర్భోగా నవాప్నోతి, జ్ఞానా ద్బ్రహ్మాధిగచ్ఛతి.

కర్మణా కేచి దిచ్ఛన్తి కైవల్యమ్ మునిసత్తమ
తే మూఢా మునిశార్దూల! ప్లవాత్యేత ఇతి శ్రుతిః.

కం. దానమున భోగమున్ జ, న్మానం దెఱగంటితనము నాశీకజని
స్థానముఁ దపమున నిస్సీమానందము జ్ఞానమునను బ్రాప్తంబ యగున్.

కం. జ్ఞానమునఁగాదు కర్మము, చే నొఁగైవల్యమంచుఁ జెనటులుమౌఢ్యం
బూనివచింతురు శ్రుతికది, యౌను విరుద్ధం బదింత యరయరుగాదే.

అథవా సత్య మీశానం జ్ఞాన మానన్ద మద్వయమ్
అనన్త మమలం నిత్య మాదిమధ్యాన్తవర్జితమ్.
తథాఽస్థూల మనాకాశ మసంస్పృశ్య మచక్షుషమ్
నరసం నచ గన్ధాఖ్య మప్రమేయ మనూపమమ్.
సర్వాధారం జగద్రూప మమూర్తమ్ మూర్తమవ్యయమ్
అదృశ్యం దృశ్యమన్తస్థమ్ బహిస్థం సర్వతోముఖమ్.
సర్వతః పాణిపాదం చ సర్వకారణకారణమ్
సర్వజ్ఞత్వాదిసంయుక్తం సోఽహ మిత్యేవ చిన్తయేత్.

సీ. అవ్యయుం డాదిమధ్యాంతశూన్యుఁ డనంతుఁ, డనలుఁ డద్వయుఁడు ననఘుఁడు పుణ్యుఁ
డహ్రస్వుఁ డస్థూలుఁ డస్పృశ్యుఁ డద్రేశ్యుఁ, డంసుఁ డగంధుండు నప్రమేయుఁ
డనుపముఁ డక్రియుఁ డజ్ఞాతరూపుండు, సర్వతోముఖుఁడును సర్వగుండు
సర్వజ్ఞుఁడును సర్వసాక్షియు సచ్చిదా, నందస్వరూపుఁ డానందమయుఁడు

తే. కారణంబుల కెల్లను గారణంబు, నద్భుతుం డార్తిహరుఁడగు హరు హిమాద్రి
ధామనోహరు నెద నిల్పి సంతతమ్ము, సోఽహమని ధ్యానమును జేయు చొప్పొకండు.

అథవా విష్ణు మవ్యక్త మాధారం దేవనాయకమ్
శఙ్ఖచక్రధరం దేవమ్ పద్మహస్తం సులోచనమ్.
కిరీటకేయూరధరమ్ పీతామ్బరధరం హరిమ్
శ్రీవత్సవక్షసం విష్ణుమ్ పూర్ణచన్ద్రనిభాననమ్.
పద్మపుష్పదలాభోష్ఠం సుప్రసన్నం శుచిస్మితమ్
శుద్ధస్ఫటికసఙ్కాశ మహమిత్యేవ చిన్తయేత్.

సీ. పసుపునుజ్జాయ బల్ పసలొల్కఁ బచ్చని, పట్టుపుట్టము మేనఁ గట్టువాని
నొకచేత శంఖంబు నొకచేతఁ జక్రంబు, నిరుకేలఁ దమ్మిపూ లెనయువానిఁ
దలకిరీటంబు బాహులను గేయూరంబు, లధరోష్ఠమున నవ్వు లలరువాని
నెదను శ్రీవత్సమ్ము నిందిరాదేవితో, సమముగా ధరియింపఁ జాలువానిఁ

తే. బద్మలోచను బద్మాస్యుఁ బద్మనాభుఁ, బద్మభవుతండ్రిఁ బద్మకుం బ్రాణనాథు
విష్ణు మనమున నెలకొల్పి విభవమెసఁగ, సోఽహమని ధ్యానముం జేయు చొప్పొకండు.

శ్లో. అథవా దేవదేవేశమ్ బ్రహ్మాణమ్ పరమేష్ఠినమ్
అక్షమాలాధరం దేవం కమణ్డలుకరామ్బుజమ్.
వరదాభయహస్తం చ వాగ్దేవ్యా సహితం సదా
కున్దేన్దుసదృశాకార మహమిత్యేవచిన్తయేత్.

సీ. తనయెద నిర్మలంబును దెల్పు కైవడి, స్ఫటికాక్షమాలఁ జేపట్టువాని
తా నిండుకుండని తగఁ జెప్పనో యన, జలకమండలువు చే నిలుపువాని
నిరుచేతులం గల్గు నీఁగియే ఫలమన, వరదాభయదకరద్వయము వానిఁ
బలుకు పల్కినఁ బ్రియవలెఁ దోఁప వలెననఁ, బలుకులచెలి పజ్జ మెలఁగువాని
తే. స్వచ్ఛకుందేందునీహారవర్ణ మొప్పు, వాని భువనప్రణేతయౌ వాని నజుని
నలసురజ్యేష్ఠు నంతరంగాంతరమున, సోఽహమని ధ్యానముంజేయుచొప్పొకండు.

మహాదేవుఁడుగారు రచించిన గ్రంథములలో నిదియే పెద్దది. ఇందలి కవిత్వము పరిపక్వస్థితి నొందుటచే నిదియే వీరి చివరికృతి యని నా యభిప్రాయము. శిశుపాలవధ వంటి మహాకావ్యమును, భోజరామాయణము వంటి చంపువును, సూతసంహిత వంటి పురాణ గ్రంథమును, కువలయానందము వంటి యలంకారశాస్త్ర గ్రంథమును దెనిఁగించిన కవితా సంపత్తి గలవారగుటచే వీరికి జయపురమహారాజులగు విక్రమదేవవర్మగారు "కవితావిశారద" బిరుదము నొసంగి గౌరవించినారు. వీరి పుత్త్రికలు, పుత్త్రులు భాషాప్రియులే గాన దక్కిన మూఁడుకృతులను గూడఁ బ్రకటించి వెలుఁగునకుఁ దెత్తురుగాక.

ఇట్టి యుద్గ్రంథములను రచించి వీరు కీలకనామసంవత్సరాశ్వయుజ ద్వితీయా సోమవారము (7-10-1968) సాయంత్ర మూఁడు గంటలకు భౌతికదేహమును వీడి

కం. క్షితి నెవ్వని నామము సత్కృతి నెన్ని దినంబులుండు దివి నా పుణ్యా
వ్రితుఁ డంత కాలముండును, ధృతి నింద్రద్యుమ్ను నునికి దృష్టాంతముగాన్.

అను నప్పకవి స్మరణానుసారము స్వర్గము నలంకరించిరి.

శ్లో. జయన్తి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః
నాస్తి యేషాం యశఃకాయే జరామరణజమ్ భయమ్.

"మఙ్గళాదీని మఙ్గళమధ్యాని మఙ్గళాన్తాని హి శాస్త్రాణి ప్రథన్తే వీరపురుషాణి భవన్త్యాయుష్మత్పురుషాణి చాఽధ్యేతారశ్చ మఙ్గళయుక్తా యథా స్యురితి" యను మహాభాష్యకారుల స్మరణము ననుసరించి

శా. కామోత్కంఠత గోపికల్ భయమునం గంసుండు వైరిక్రియా
సామగ్రిన్ శిశుపాలముఖ్యనృపతుల్ సంబంధులై వృష్ణులున్
బ్రేమన్ మీరలు భక్తి నేము నిదె ..కిం గంటి మెవ్వైన ను
ద్దామధ్యానగరిష్ఠుఁ డైన హరిఁ జెందన్ వచ్చు ధాత్రీశ్వరా.

అను భాగవతవచనానుసారముగా

మ. హరిమేనత్త కుమారు భౌతికశరీరాభ్యంతరమ్మందు ని
ర్భరతేజోఽంశ మొకండు వెల్వడి వడిం బద్మాక్షు మైఁ జొచ్చె భూ
వరులీక్షించుచు నబ్బురంపడ నభస్వద్భావితానమ్ము చి
మ్మ బుధుల్ జేయనఁ గ్రొవ్విరు ల్గురియఁగన్ మార్మోగ్రియఁగన్ దుందుభుల్.

అని శిశుపాలుని దివ్యతేజస్సు శ్రీకృష్ణునితోఁ గలియుట యను మంగళాంతముగా నీకావ్యము ముగింపఁబడినది. ఇట్టి మాఘకావ్యామృతమును జనులందఱుఁ గ్రోలునట్లు వ్యాఖ్య రచించి

శ్లో. నేతాఽస్మిన్ యదునన్దనః స భగవాన్ వీరః ప్రధానో రసః
శృఙ్గారాదిభి రఙ్గవాన్ విజయతే పూర్ణా పునర్వర్ణనా

ఇన్థ్రప్రస్థగమాద్యుపాయవిషయ శ్చైద్యావసాదః ఫలం
ధన్యో మాఘకవి ర్వయం తు కృతిన స్తత్సూక్తిసంసేవనాత్.

అని మల్లినాథుఁడు తన యానందమును వెల్లడించినాఁడు. అట్లే యాంధ్రజను లందఱు నవగతమగునట్లు మహాదేవకవి మాఘమును దెనిఁగించి కృతకృత్యులైనారు. ఈ యాంధ్ర శిశుపాలవధ కథా సుధా సు ధారలు తనివితీఱఁ గ్రోలి యాంధ్రజను లందఱుఁ బవిత్రు లగుదురుగాక.

నీరక్షీరవివేకన్యాయమున నీభూమికయందలి దోషసందోహమును బరిత్యజించి గుణ లేశమున్నచో గ్రహించి నన్ననుగ్రహింపుఁడని పండితహంసులను వేడుకొనుచు నీ మాఘ సాహిత్యమును గూర్చి నాలుగుమాటలు వ్రాయుట కవకాశమొసంగిన యీకావ్యనాయకుఁ డగు శ్రీకృష్ణపరమాత్మను మాటిమాటికి ధ్యానించుచు నిప్పటికే పెద్దదగుటచే నీ భూమికనింతటితో ముగించుచున్నాను.

సీ. శ్రీమాఘకవిరాజు శిశుపాలవధకావ్య
మాంధ్రభాష రచించి యలరె నెవ్వఁ
డాంధ్రభాషాయోష కవతంసభూషగా
శ్రీసూతసంహిత చెప్పె నెవ్వఁ
డల భోజరాజు రా మాయణచంపువు
త్రైలింగభాషలో వ్రాసె నెవఁడు
తెల్గుపల్కులఁ నప్ప దీక్షితకృతమైన
కువలయానందంబు గూర్చె నెవఁడు

తే. భాసురాంధ్రాంగ్లగీర్వాణ భాషలందు
సంప్రదాయజ్ఞుఁడైనట్టి చతురుఁ డెవ్వఁ
డట్టి ఘను బుద్ధవరపువం శాబ్ధిచంద్రు
బుధు మహాదేవకవిచంద్రుఁ బొగడఁ దరమె?

శ్రీ మ త్ప ర మే శ్వ రా ర్ప ణ మ స్తు.

అ వి డి,
3-2-1974.

ఇట్లు,
స క ల సు క వి బు ధ జ న వి ధే యుఁ డు,
గరిమెళ్ళ అచ్యుత సత్య శేషగిరి సోమయాజి శర్మ.

విషయసూచిక

శ్రీరస్తు   శుభమస్తు.   అవిఘ్నమస్తు

శ్రీమన్మహాగణాధిపతయేనమః.

మాఘకవి చరిత్రము

.....✻.....

శ్రీజినదేవు నానతిధరించి శిరంబునఁ బూజితన్,యశో
రాజితతద్వచోనిచయరమ్యసుధారసలేశజిహ్వికా
భ్రాజితపుణ్యమై, యిహపరంబుల హస్తమణిం బొనర్చి భూ
మీజనముల్ నుతింప నెలమిం గనె ఘూర్జరదేశ మిమ్మహిన్. 1

ఉ. ధర్మపరాయణుండు, కృత దానమహావిభవుండు, ధీరతా
ధర్మశిలోచ్చయప్రభుఁడు, వైభవనిర్జితనిర్జరేశుఁడున్
నిర్మలవర్తనుండు, ధరణీవరులందున మేటియైన శ్రీ
వర్మలుఁడాధరారమణిప్రాణవిభుండయి కీర్తిగైకొనెన్. 2

తే. అన్ని గుణగణముల రాజు ననుకరించు
నట్టి మంత్రీశ్వరుఁడు లేక యవని నెట్లు
పాలనము సేయనగు నని భావమందుఁ
దలఁచి సచివోత్తముని దా వెదకుచునుండ. 3

సీ. అమరు లందఱకుఁ బంచాంగంబు చెప్పనే
కాని చెప్పెనె బుద్ధి కాంతకింత?
దితిజ సంతాన నీతిప్రదుండగుఁ గాని
యవనీతి నేకాశి యయ్యెఁ గాదె?
యష్టాదశపురాణ కష్టరచనఁ జేసె
నేకాని శుకిఁ జూచి నెరపె రక్తి
కౌరవపతి పజ్జఁ జేరి నీతుల విని
పించెనేగాని జేయంచెనొక్కొ?

తే. యనుచుఁ దత్పూర్వనయవేత్త లందుఁ దప్పు
లరసి యుపదేశమే కాక యాచరణము
గలిగి వెలసిన మంత్రిపుంగవుని నొకనిఁ
గోరి నిల్పెను సర్వాధికారిఁ జేసి. 4

కం. ధీవరుఁ డాతఁడు సుప్రభ
దేవుండనువాఁడు త్రిజగతీవలయమునన్
జేవగల సచివమణుల ప్ర
భావములంజూపి యొసఁగుఁ బ్రభునకు జయముల్. 5

మ. శుభకార్యవ్రత శీలుఁ డస్ఖలితదృక్కోభామలుండర్కస
న్నిభతేజుండపరావనీవిభుఁడు నిర్ణిద్రుండు శ్రీవర్మల
ప్రభుసర్వాధికృతోల్లసద్విభవుఁడున్ రాజద్యశోమూర్తి సు
ప్రభదేవుండలరారు దూరితరజోభ్రాజిద్గుణుండై సదా. 6

చ. సమయమెఱింగి యాసచివసత్తముఁ డాడెడిపల్కులెప్డు త
థ్యములు మితాక్షరంబులును దర్కహితంబులునౌట సుంతయ
డ్డము నెలవీయకాయతిఁ గడంగి నృపాలుఁడు నిచ్చ శ్రేయ మొ
య్యమదిఁ దలంచి సల్పునుజనాంచిత వాక్యముప్రాజ్ఞుఁడున్ బలెన్. 7

తే. ప్రజకు రాజున కన్యోన్యరక్తి నెఱపు
ముచ్చటలు మీఱ నామంత్రిముఖ్యుఁ డెలమి
నాయికానాయకులకు స్వాంతముల రక్తి
మనిచి యుప్పొంగు చేటునిర్మాడ్కి నెపుడు. 8

ఉ. ఎల్లరు సంతసించి ప్రకటించిన దీవన లెల్ల వీర్యసం
పుల్లములై ఫలాకృతిని బొందెనొ నా సచివావతంస మ
త్యుల్లసితాంతరంగుఁడయి యొప్పఁగ నందనుఁ డుద్భవించి రా
జిల్లెఁ బయోనిధిం బొడము శీతమయూఖునిచాయఁ గాంచుచున్. 9

తే. గుణములను నిన్నుఁ బోలెడు కొమరుఁ గనుమ
యంచు సుప్రభు దీవించు మంచివారి
పలుకు సవరించి తండ్రినిం గెలుచు గుణము
లెసఁగు సుతునీయ బ్రహ్మ హర్షించె నతఁడు. 10

తే. బహుజనాశీర్వచన దత్త మహితుఁడగుట
దత్తకుండని పేరిడెఁ దండ్రి సుతున
కధికగుణవంతుఁ డెప్డుయ థార్థగరిమ
మోటువడకుండఁ బోషింప నుత్సహించు. 11

మ. పితృదత్తంబగు దత్తకాభిధకు బల్వెంపొప్పఁగాఁ జేసి యా
శ్రితు లెల్లన్ దయివారునట్లు సకల శ్రేయంబులంగూర్చి తాఁ
జతురుండై మును వారలిచ్చిననొగిన్ సర్వాశ్రయాభిఖ్య స్వా
ర్జితముంజేసి గణించె నిట్టిదిగదా వృత్తంబు మాన్యాళికిన్. 12

తే. అనయుఁ డైనట్టి తనయుఁడు తన యఘమునఁ
దండ్రి పేరును జెఱుచుట తథ్యమట్లు
సునయుఁడైనట్టి తనయుఁడు తనగుణమునఁ
దండ్రి పేరును పెంచు ను దారగతుల. 13

తే. అంకభాగమ్ము చేతను నంకెనొకటిఁ
జేర్చి గుణియింప, నంకంబు క్షీణమగును
మఱియుఁ బూర్ణాంకగుణితానఁ బొరయు వృద్ధి
కుమతి సుమతులచేఁ దండ్రి క్రుంగుఁ బొంగు. 14

ఉ. తండ్రినిమించు పుత్త్రుఁడని తన్నుజనుల్ నుతియించికొల్వఁగాఁ
దండ్రిని దన్నుఁ బోలియొక ధన్యకుమారుని బొందఁ గోరి బల్
వేండ్రము నొ తపంబు సర విన్ బొనరించెను దత్తకుండు గై
కొండ్రు విశుద్ధసత్త్వు లెదఁ గోరిన గోర్కి తపోబలంబునన్. 15

ఉ. దత్తకుఁడంతఁ గొమ్మనెల దప్పినదాదిగ దౌహృదేచ్ఛలన్
జిత్తము వచ్చునట్లువిర చించి ముదంబులఁ గూర్చి పూన్కితో
నెత్తఱినెట్టి వస్తువున నిచ్ఛజనించిన తోడుతోన నా
బిత్తరి కాళ్లముందరను బెట్టును నత్తఱి నట్టి వస్తువున్. 16

సీ. రసపాకసౌష్ఠవ రాజితరామాయ
ణాదికావ్యము లొక్క యదనునందు
నౌచిత్యచర్చాభ రాత్తవిమర్శన
గ్రంథంబులను నొక్క కాలమందు

నుపమాద్యలంకార § సూపపాదనపటు
శాస్త్రార్థముల నొక్క § సమయమందు
నాద్యంతయుతము శ § బ్దాగమం బావృత్తి
తతి గూర్చుచును నొక్క § తరుణమందు.

తే. తర్కమీమాంసలను నొక్క § తఱిని మఱియు
విశ్రుతచ్ఛందమును నొక్క § వేళ నతఁడు
చెల్వకును జెప్ప గర్భస్థ § శిశువు నేర్చె
మాతృగర్భస్థుఁ డౌ నభి § మన్యు పగిది. 17

కం. గర్భిణి యగు నాపొలఁతుక
నిర్భర మగు శ్రద్ధఁ జలిపె § నిరతము భక్త్యా
విర్భావముతో భారత
మర్భకునకు నట్టి రుచియు § నలవడు టరుదే. 18

కం. ఆమె సభాపర్వంబును
వేమరు పఠియించి సొక్కు § విధములు చూడన్
శ్రీమానవతీజాని
శ్రీమాహాత్మ్యముల భక్తి § చెలఁగుట దోఁచున్. 19

కం. పుంభావసరస్వతియై
సంభావ్యం బగుచు మంచి § సమయమునందున్
డింభకుఁ డొకఁ డుదయించెను
గంభీరపయోధి శీత § కరుఁడున్ బోలెన్. 20

తే. అఘము లెయ్యవి నాతని § నంటకుండఁ
గాత మని దీవన లొసంగి § పూతమైన
మాఘనామంబు పెట్టిరి § మాతృపితలు
ఒక్క శుభకరం బైన ము § హూర్తమందు. 21

కం. భోజునకు సహాధ్యాయిగ
తాఁజదివెను జదువులను న § తఁడు వరకవితా
తేజముల నొందఁగోరున్
భూజనమతపద్యశబ్జమ్ములు § బొందఁగఁ గోర్కున్. 22

తే. ఆటలందును పాటల § యందు నెపుడు
కవుల పేరులు సత్కవి § కావ్యములును
కవియశస్సులు కవిరుచుల్ § గాక వేఱు
ముచ్చటకు నైన స్మరియింపఁ § బోవఁ డతఁడు. 23

ఉ. ఇట్టుల కొన్ని వత్సరము § లేగిన వెన్కను దత్తకుం డొగిన్
బట్టికిఁ బుట్టు వొందిన శు § భాహమునందు మహోత్సవంబు స
మ్రాట్టునకున్ బలెన్ సలిపి § మానితదానములెల్ల జందెపుం
గట్టుల కిచ్చి తన్పెను జ § గంబులు మెచ్చఁగఁజుట్ట లౌ ననన్. 24

కం. అచ్చటఁ జేరిన భూమివి
ద్యచ్చరులఁ ద్రికాలవేది § జ్యోతిషవిద్యా
విచ్చతురుఁ డొకఁడు దత్తకు
మచ్చిక మెయిఁ జేరి భావి § మాఘచరిత్రన్. 25

కం. "వినఁ గోరిక యుండినచో
వినిపించెద" నన్న నతఁడు § వీనుల విప్పుం
గన చేసి భావిచరితన్
వినిపింపు మనంగ గణక § విభుఁ డిటు పల్కెన్. 26

కం. సిరి, చదువుల విరిబోణియు
వరియింపుదు రితని సకల § వైభవములకున్
మఱి సరి యెవ్వరు లేరని
స్థిర, సుస్థిరకీర్తి నితఁడు § చేకొనుఁజుమ్మీ. 27

మ. ధనధాన్యంబులు పాడిపంటలును న § ద్యానావళుల్ లోగిళుల్
ఘనసౌధంబులు వాహనంబులు నన § ర్ఘప్రస్తరస్తోమముల్
మనుఁ జీనాంబరముల్ విభూషణములున్ § నూత్నంపుభోగంబులున్
ధనముల్ రేఁ బవలున్ భజించు నితనిన్ § దాపించుచున్ నిచ్చలున్. 28

కం. పరులయెడ దోస మెంచెడు
తరుణంబున "నాస్తి దుష్ట § తా" యను, దీనుల్
దరిఁజేరుచు యాచింపఁగ
సిరి వదలుచు "నాస్తి" యనుచుఁ § జెప్పం డెపుడున్. 29

చ. చదువులసాని వీని కను ƒ సన్నులలోన మెలంగు పట్లు సం
పద లిడు లేమ యీమహిత ƒ భావము రంజిల సేవ సేయు న
య్యదనున సీతనిం గనిన ƒ నంబుజసూతియు, నంబుజాక్షుఁడున్
మొదలికి మోసమయ్యె నని ƒ ముక్కుదు రీసు జనింప లోపలన్. 30

ఉ. ఈతని దానతోయము ల ƒ నేకనదీనదసంఘతోయమై
క్ష్మాతలిఁ బర్వ నందున న ƒ మంచిత మై తగు నీటితుంపురుల్
బ్రీతిగ మందమారుతము ƒ వీచుచుఁ జల్లిన చల్వతాఁకులన్
జేతము పల్లవించు నటు ƒ చెల్వుగఁ జూచును దైవభూజముల్. 31

ఉ. ఈతని సత్కవిత్వము రు ƒ చింపనివారలు గల్గ రెందు ధీ
చాతురి, శబ్దసౌష్ఠవము, ƒ శైలిమృదుత్వము లెన్ని యెన్ని వా
ణీతరుణీలలామ మది ƒ నింపదు కోర్కుల వేఱుచోట వి
ఖ్యాతచతుర్ముఖోదితస ƒ మంజసఫక్కియు వెక్కసం బనున్. 32

ఉ. కాని యితండు వృద్ధుఁడగు ƒ కాలమునన్ నుడిచేడెమిన్న తా
నూనుచు రక్తి యీతనికి ƒ నొయ్యఁ గరంబును బట్టి త్రిప్పెడున్
శ్రీనళినాక్షి యీఘనుని చెంత త్యజించి చలించి మాయమై
యేనిలయానకో చని యు ƒ పేక్ష యొనర్చును వీనిపై సదా. 33

మ. అనుచున్ జోస్యము చెప్ప వానికి ధనం ƒ బర్పించి శ్రీదత్తకుం
డనిపెన్ జయ్యన నీపయిన్ దలఁచె నా ƒ హా యర్భకుం డెంత కుం
దునొ దారిద్ర్యము గాసి పెట్టుతఱి నీ ƒ దుస్థితిన్ మాన్ప నా
కమవేధాక్షా యభాగ్య మట్టు లగునే ƒ యత్నంబునన్ వానికిన్. 34

కం. చేనైన యుపాయము నె
ట్లైనను చేయంగవలయు ƒ నని గంభీరా
నూనమనోఽంబుధి ద్రచ్చఁగ
వానికి నొక యూహ మొదవె ƒ వనటయు మానెన్. 35

శా. నూఱేండ్లే గదః యాయు వెవ్వరికిని ƒ న్నూఱేండ్లకున్ జాలు న
ల్లే రెట్టించి ధనంబు గూర్చి యిడఁ గా ƒ నీతండు తా వృద్ధుఁడై
యేరీతిన్ ద్దురపిల్లు లేవడివి, విం ƒ కేపద్ధతిన్ జూడనే
పారన్ బాలుని గాసిదప్పెడి యుపా ƒ యం బింకలేదం చొగిన్. 36

కం. నవనిధులఁ బోలు ధనములు
సవిస్తరముగాఁగఁ గూర్చి ƒ సరగునఁ గడవల్
వివిధములఁ దెచ్చి నింపి స
చివవరుఁ డెవ రెఱుఁగకుండ ƒ క్షితిఁ బాతించెన్. 37

కం. తన కవసానావసరము
చనుదెంచు టెఱింగి యతఁడు ƒ సన్మతి తనయున్
సనయున్ దరిఁ జేరిచి చెవి
వినిపించెను గుప్తవిత్త ƒ విధ మది యెల్లన్. 38

తే. తనువుఁ జాలించు తండ్రికిఁ ƒ దనయుఁ డెట్లు
చరమకర్మంబు దీర్పఁగా ƒ శాస్త్రము విధి
యించె నటు శ్రద్ధతో నిర్వ ƒ హించి సౌర
పురముఁ జేరిచె మాఘుఁ డ ƒ మోఘనయుఁడు. 39

కం. తానున్ భార్యయు శ్రీమా
లానగరమునన్ వసించి ƒ లాలితగతి వి
ద్యానిపుణులతోఁ గాలము
మానుగఁ గడపుచును నుండె ƒ మహితాత్ముండై. 40

ఉ. బట్టులు యాచకుల్ కవులు ƒ పండితవర్యులుఁ జేరి చుట్టునున్
ముట్టి సభాంతరంబునను ƒ బొల్పుగ మాఘకవీంద్రు సంస్తుతుల్
వెట్టికి జేసి రీయవని ƒ విత్తము విద్యయుఁ జూరగొంటచేఁ
గిట్టనివా డొకం డితని ƒ కిన్ గనుపట్టఁడు ధాత్రిలోపలన్. 41

ఉ. "పండితసత్తముండు కవి ƒ వర్యుఁడు పాత్రి మెఱుంగు దానశౌం
డుం" డను కీర్తి మాఘునకు ƒ నూల్కొన భోజధరాపతీశుఁ డా
పండితమండనున్ దనదు ƒ పజ్జకునుం బిలపించి పిమ్మటన్
నిండిన భక్తి నాదరము ƒ నీటుఁగ జూపి ఘటించె స్నేహమున్. 42

తే. తాను దినియెడు బోనమే ƒ తనదు మిత్ర
వరున కిడి వేడ్క సల్లాప ƒ సరణిఁ దీర్చి
హారతుల నిచ్చి తన శయ ƒ నావసథము
నందు తన శయ్యకును తుల్య ƒ మైన శయ్య. 43

చ. అమరిచి భోజరాజు శిశిరావసరాగతరాత్రి యాట శీ
తము నడుపంగఁజాలు నని దట్టపు సన్నని యున్ని సేలువల్
దమకముతోడ నిచ్చి కవి తల్లజు నిద్దురపుచ్చి యచ్చటన్
నిముసమువోలె యానిశిని నెమ్మిని బుచ్చెను తాను ధన్యుఁడై. 44

తే. తెల్లవాఱఁగ లేచి యా ధీవరుండు
భూవరుం గాంచి మాయూరు పో ననుజ్ఞ
నీయవే యని వేడఁగా నేమి యిట్టు
లనఁగఁ గత మని తర్కించి మనసునందు. 45

తే. నెచ్చెలీ! యిన్నినాళ్లకు వచ్చినావు
కరుణతోఁ గొన్ని నాళ్లేని గడుపు మిటను
ఊరి నమ్మక వచ్చితి వోయి యిట్లు
పోదు నంచును బలుకంగఁ బోలు నొక్కొ? 46

తే. అనుచుఁ జనవున భోజరా జాడునట్టి
పలుకు వినియును బోవఁగా నెలవు నీయు
మనుచు మాఘుఁడు వేడ జ నాధిపుఁడును
వెండి యిట్లను స్నేహంబు పెంపు గదుర. 47

తే. ఓగిరమునందు వెబ్బర యుండెనేమొ
వెజ్జసుఖ మింతలోపంబుఁ జెందెనేమొ
యెఱుఁగనేరను మిత్రమా యంతమాత్ర
మాన తీరాదె నీకు నే నన్యుఁడ నొకొ. 48

తే. మాఘుఁ డిది విని భోజన మాత్ర మెట్టు
లైనఁ గానిమ్మది విచార్య మగునె నాకు
సీతువున రేయి చాల గా సిల్లి నాఁడఁ
బోయివచ్చెద నిప్పట్ల పోవనిమ్ము. 49

తే. అనుచుఁ బల్కిన భోజధ రాధినేత
మనము చిన్నపుచ్చుకొని య తనిని గొంత
దవ్వు సాగఁగ నంపి మీఁ దటను నంతఁ
పురములోనికిఁ దా మోవ ముద్ర నేఁగె. 50

చ. అరిగెను గొన్నివత్సరము లావల మాఘుని మన్కి యెట్టిదో
యరయఁగఁ గోర్కి పుట్టుటయు నాజనపాలుఁడు తా స్వయంబుగాఁ
బరిమితసంఖ్య నొప్పు పరివారముతోడుగ మాఘపండితున్
దరిసెనముం బొనర్పఁగ ముదారతఁ దత్పురి కేఁగె నొయ్యనన్. 51

తే. పెద్ద నగరిని బోలు కోవిదుని నగరు
జొచ్చి యద్భుత మందుచుఁ జూచి భోజ
నృపతి మెచ్చుచు నుండఁగా నేస్తకాఁడు
వచ్చె నని మాఘుఁడెదురేఁగి ముచ్చటలర. 52

తే. తెచ్చి నెన రచ్చపడఁగ నాతిథ్య మిచ్చి
హెచ్చరించుచు సేమంబు లెఱుఁగ నడిగి
తనదు పడకింటి కాతని గొనుచు నచట
నిలుపఁగవిరాజు రాజును నివ్వెఱపడె. 53

సీ. ధగధగద్ధగలతోఁ దళ్కులీనెడు మగ
రాల డాల్ బలు కొగ డాలు గాఁగ
మరకతమాణిక్య సురుచిరస్థగితభూ
ములు చక్కనౌ తివాసులును గాఁగ
లౌకికవైదికాస్తోకప్రబంధంబు
లెనసిన యగరు వాసనలు గాఁగ
సరసకావ్యాలాపచర్చావిధానముల్
తాంబూలచర్వణతతులు గాఁగ

తే. సీతురాతిరి నింతైన సీతు గనక
నుక్కపెట్టుటవలెఁ దోఁచి యక్కజముగ
మలయచందనచారుచర్చలును తాళ
వృంతవీజనసంగతి వెలసె గృహము. 54

తే. వేన్న విల్తేల వచ్చు న వేళ యనుచు
వెఱఁగుపడు భోజనృపతికి విబుధవరుఁడు
పల్కె నిట్టిది గద శీతబాధనుడుపు
వడు వటంచును నుత్సాహ మడపలేక. 55

కం. భోగము యోగము మాఘుని
కేగద నను బొంట్లు సేయు నట్టి సపర్యల్
తూఁగునె తుల యివ్వానికి
నేగతి నొరు లీయఁ గలరె యిట్టి సుఖంబుల్. 56

కం. అని సంతస మందుచు భో
జనృపతి తన దేశమునకు సపరిజనముగాఁ
జనుదెంచె మరల యచ్చెరు
వును బొందుచు మాఘు సిరికి భోగాయతికిన్. 57

తే. చదివి చేపట్టనట్టి శాస్త్రంబు లేదు
గడఁగి రుచి గొననట్టి భోగంబు లేద
యరసి చేయని యట్టి పుణ్యంబు లేదు
లేదు మాఘునికిఁ గొఱంత లేదు లేదు. 58

సీ. భావగాంభీర్యసంభాషణంబుల నెట్టి
విబుధుండు ముక్కుపై వ్రేలిడుకొను
వరసవాగ్రచనైకసామర్థ్యమున నెట్టి
కవిరాజు స్వోత్కర్షకలన మాను
మరుచిరవృత్తసంశుద్ధి బుద్ధిని నెట్టి
ముని తనలోని లోటును గనుఁగొను
భోగానుభవసిద్ధపూర్ణత్వమున నెట్టి
రాజేంద్రుఁడేని శిరంబు వంచు

తే. నెల్లవేళల దానంబు లిచ్చుపట్ల
నెంతవాఁడును గ్రిందిచే యిగ నగుఁగద
మాఘకవి కాతఁ డెన్న సామాన్యుఁ డౌకొ
తచ్చరిత్రంబు తలఁపఁ జిత్రంబుగాదె. 59

సీ. సకలవాంఛలఁ దీర్చు సౌరభూరుహములు
వాక్చాతురివి నింత వఱలఁ గలవె?
తాను దోఁచిన వేళ దాన మిచ్చు ఘనాళి
యెల్లవేళల దాన మీయఁ గలదె?

పట్టి బాధింప సం ƒ పద లిచ్చు నంభోధి
యడిగినతోడనే ƒ యిడుట గలదె?
యొక పక్షికిని తను ƒ వొసఁగి యాఁకలి దీర్చు
యక్షుఁ డెల్లర కీయ ƒ దక్షుఁ డగునె?

తే. యంచు యాచకు లెల్లరు ƒ నంచితాత్మ
లందునఁదదీయదానశీ ƒ లైకజనిత
హర్ష ముప్పొంగ ఘనపుల ƒ కాళి తనుల
మొలక లెత్తంగ వాంఛిత ƒ ములను గొంద్రు. 60

తే. తల్లిపాలకుఁ దమకించు ƒ దారకులటు
తల్లితొడపైకి నుఱుకఁగాఁ ƒ దహతహలను
జెలఁగు బిడ్డలవలె యాచ ƒ కులు కవీంద్రు
డాసి ఫలసిద్ధి గం డదృ ƒ ష్టం బదేమొ. 61

కం. మాత కగు గాసి తలఁపక
పోతంబులు పొదుగులందుఁ ƒ బొడిచిపొడిచియున్
బ్రీతిగఁ బాలుం గోరెడి
భాతిని యాచకులు మాఘు ƒ బాధింతు రయో!. 62

తే. ఇటుల నొక కొన్ని వత్సరా ƒ లేఁగుసరికి
తండ్రి యిచ్చిన ధన మెల్ల ƒ దఱఁగిపోయె
మాన్యములును గుదువపోయె ƒ మఱియు వాన
లేమికిని నెట్టి పంటలు ƒ లేకపోయె. 63

తే. నిరతవితరణశీలుఁడౌ ƒ వరగుణుండు
చేయునది లేక తొల్లిటి ƒ చెల్మి దలఁచి
పురమునందున్న తాను కాఁ ƒ పురము మాని
భోజభూపతి పురిఁ జేరె ƒ ముదితతోడ. 64

కం. ఊరక యా ప్రభుధనములఁ
గోరుట కిష్టంబు గాక ƒ కోమలిచేతన్
దా రచియించిన శ్లోకం
బారాజున కంపి తా గృ ƒ హంబున నుండెన్. 65

తే. ఆమెయును రాజసౌధపర్యంత మేఁగి
తనదు రాకను సేవకజనముచేత
ప్రభున కెఱిఁగించికొని యక్కఱను దీర్పఁ
గొనఁగ నారాజు పొంతకుఁ జనెఁ జవ్వున. 66

కం. విద్యాభోజుఁడు గావున
సద్యఃఫల మీయఁ గోరి సరగునఁ జేతన్
బద్యంబు నంది కర మ్మన
వద్యం బగు ఫణితిఁ దానిఁ బఠియించె నిట్టుల్. 67

*చ. కలువ మొగంబు వాడెను, జొకాటపు డాల్ గనెఁ దమ్మి, గూబకున్
దొలఁగె ముదంబు సంతసము ద్రుంపెసలారెను జక్రవాకికిన్
నెల కుదయంబు వోయె నవనీరజమిత్త్రుఁడు వాసిఁగాంచె, ని
ట్టులగద కర్మపాకము క[illegible]డున్ హతదైవకృపాళి కెల్లెడన్. 68

చ. సదయుఁడు రాజు పద్దెమును సాంతముగా విని దాని సృష్టికిన్
మదిఁ గడు మెచ్చి యుబ్బరు పౌక్యమా ర్పిగుడ్డించి, “త్రిలక్షమిత్తు నీ
యదనున భోజనంబునకు” నంచు వొసంగి కవీశు రేపు నే
నుదయము చూడ వత్తు నని యుత్సుకుఁడై వెసఁ బంపె నగ్గలిన్. 69

కం. లక్షత్రితయము గొని బ
ద్మాక్షియు నృపుగృహమ్ము వెడలు టద్ది యెటు కనిరో
యాక్షణమె యీఁగ పద్దుపన
భిక్షుకు లాయమ్మఁ జుట్టఁ బెట్టిరి తఱచై. 70

కం. కలిగిన తమ తమ యిబ్బం
దుల నర్థులు దెలుపఁ బతికిఁ దుల్య యయిన యా
పౌలఁతి యొసఁగె లక్షత్రయ
మలఘుదయన్ మనసు కరఁగి యవ్వారలకున్. 71

---

* శ్లో. కుముదవన మపశ్రి, శ్రీమదమ్భోజషణ్డం
త్యజతి ముద ములూకః ప్రీతిమాం శ్చక్రవాకః ।
ఉదయ మహిమరశ్మి ర్యాతి, శీతాంశు రస్తం
హతవిధిలసితానాం హీ! విచిత్రో విపాకః ॥ (శి. వ. 11-64)

తే. మూడు లక్షలు నొక గడ్డి పోచ కైనఁగఁ
దెంపునను నిచ్చి పిదప సాధ్వీలలామ
భర్తృపజ్జకుఁ జనుదెంచి వర్తమాన
మెల్ల సాంతముగా వివరించి చెప్పె. 72

తే. అరయ మనుజుఁడు తాఁబమా ర్తైననేని
సహజశీలంబు విడువంగఁ జాలఁ డంచుఁ
దెలుపు కైవడిఁ బండితుం డలరి యందు
నతివ దాతృత్వముం గొని యాడె నిట్లు. 73

కం. నారీరూప మొదవు నా
కీర్తివే యనుచు నిన్నుఁ గీర్తింతుఁ జెలీ!
నారీతతిలో భర్త్రా
చారము నెఱవేర్పునదియె సతి యగును గదా. 74

తే. అనుచు సంతోష మొదవంగ నాడు నవస
రమున నొక యాచకుఁడు వచ్చి రభసమునను
కరవిభూషితదానకం కణుని కెలమిఁ
బెద్ద గొంతెత్తి యిట్లని విన్నవించె. 75

*ఉ. వేఁడివెలుంగుకాఁకలకు వేఁగిన కొండకు దావవహ్నిసం
పీడిత కాననంబునకుఁ బెల్లగు చల్లదనంబు గూర్చి బల్
పోఁడిమి మై నదీపథము లుం బరిపూర్తిగ నింపి రిత్తయై
నాఁడవు నేటికిట్టుల ఘనా! మఱి యీ డెవరయ్య నీ కిలన్. 76

* శ్లో. ఆశ్వాస్య పర్వతకులం తపనోష్ణతప్త
ముద్దామదావవిధురాణి చ కాననాని ।
నానానదీశతశతాని చ పూరయిత్వా
రిక్తోఽసి యజ్జలద సైవ తవోత్తమశ్రీః ॥ (భో. చ.)

• మ. అని యాచించిన వానిఁ జూచి కవి సున్నయ్యెన్ ధనం బెల్ల మె
త్తని నామానస మెప్పు డీయఁగను సిద్ధం బీదురాశాప్తి యా
చన నాకొప్పదు గూడ దాత్మవధయున్ సాగింపరాదో క్షణం
బును నాలస్యము సేయ కింకఁ బయనంబున్ బ్రాణసందోహమా! 77

* శా. దారిద్ర్యానలకీల లెట్టులొకొ శాంతంబౌను సంతోష మన్
వారిస్తోమముఁ జిల్కరించిన మనోవాంఛాళిభగ్నంబులై
గారింపంబడు నర్థిబృందముల నేఁగాంచంగ నాగుండెలో
నౌరా! పుట్టెడుఁ బెద్దమంట లెటు శక్యంబౌను వారింపఁగన్. 78

** చ. కఱ విటు కాలిపోవ నెటగల్గును బిచ్చము పెట్టువాఁడు, సుం
దరి ఋణ మెట్లు పుట్టు? ధనధాన్యము లిచ్చి యెవండు కర్మముల్
వఱలఁగఁ జేయు విప్రుల దివాకరబింబము గ్రుంకె భుక్తియున్
దొరుకదు జీవయాత్ర కడుదుర్లభ మౌ విధి యిట్లు వ్రాసెనా? 79

చ. అని నిజజాయతోఁ బలికి యాతఁడు చాల విషణ్ణుఁ డౌటఁ గ
న్గొవి యిట నుండ నింక మనకున్ బని యేమని కోర్కి తీఱకే
చని రెటకో తదర్థిజన సంఘము వారిని జూడలేక యా
యనకమలొయ్య మూసికొని యార్చె నిటుల్ శిలలున్ ద్రవింపగన్ 80

• శ్లో. అర్థా న సన్తి న చ ముఞ్చతి మాం దురాశా
త్యాగాన్నసఙ్కుచతి దుర్లలితం మనో మే ।
యాచ్ఞాచలాఘవకరీ స్వవధే చ పాపమ్
ప్రాణాస్స్వయం వ్రజత కిన్ను విలమ్బితేన॥ (భో. చ.)

* శ్లో. దారిద్ర్యానల సన్తాపశ్శాన్తస్సన్తోషవారిణా ।
యాచకాశావిఘాతాన్తర్దాహః కేనోపశామ్యతి. ॥ (భో. చ.)

** శ్లో. నభిక్షా దుర్భిక్షే పతతి దురవస్థాః కథమృణం
లభన్తే కర్మాణి ద్విజపరివృఢాన్ కారయతి కః? ।
అదత్త్వైవ గ్రాసం గ్రహపతిరసా వస్తమయతే
క్వయామః కిం కుర్మః? గృహిణి! గహనో జీవనవిధిః॥ (భో. చ.)

* శా. పంచప్రాణములార! పొం డెచటికో వ్యర్థాశులై యర్థులి
ట్లెంచన్ రాని యవస్థలం బడుచుఁ దా మిట్లేఁగుచున్నారు తత్
ప్రాంచత్ప్రార్థతకన్న నెద్ది వలయున్ భాగ్యంబు? వెన్వెన్కనే
కించిత్కాల ముపేక్ష సేయకయె సాగింపుండు మీయానముల్. 81

మ. అని కంఠోక్తిగ నాజ్ఞలన్ నుడువ తన్ బ్రాణానిలం బట్లు చే
సెనుగా చేయకయుండు టెట్లు మఱి వాసిన్ వన్నెయుం గాంచి స
జ్జనసాంగత్యము చేసి యుత్తమకవీశాజ్ఞల్ శిరంబందు బూ
నినవారేగద ధర్మమార్గగురుతా నిర్వాహకుల్ భూమిపైన్. 82

తే. ఎల్లవృత్తాంత మెఱిఁగి భోజేశ్వరుండు
స్వయముగా వచ్చి మాఘుని పత్నితోన
తాను దుఃఖింపఁగా రాలు లోన కరఁగి
నీరులై పాఱునట్లయ్యె నిక్కముగను. 83

కం. మాయిల్లు విడిచి వచ్చితి
మే యని శోకింప నిప్పుడే నీపురి మా
దే యనుచుఁ దలఁచెదను నే
నోయనఘా! మీఁది కార్య మూహింపఁ గదే. 84

కం. అని మాఘు కొమ్మ నుడివిన
జననాథుడు వనట కొంత శాంతింపఁగ మె
ల్లన మిత్రుశవము నర్మద
ఘనతీరము చేర్చి యంత్యకర్మము నడిపెన్. 85

తే. అంతవానికి నిల్లాలనైన నాకు
నతఁడు వోయిన నిందించుకైనఁ గాని
కార్య మున్నదె యని సహగమనమునకు
నరిగి పతిచితివహ్నిలో నుఱికె సాధ్వి. 86

* శ్లో. వ్రజత వ్రజత ప్రాణా అర్థిని వ్యర్థతాం గతే।
పశ్చా దపి హి గన్తవ్యం క్వసో ఽర్థః పున రీదృశః ॥ (భో.చ.)

తే. దనుచు నచ్చరల్ గుజగుజ § లాడుకొనుచు
నాటపాటల జరిగింతు § రమరవిభుని
కొలువుకూటంబునందునఁ § గూర్మిమీఱ
వెలసి యాసీనుఁడై మాఘుఁ § డలరువేళ. 90

కం. రసవంతమైన కావ్యము
ప్రసిద్ధిగను జెప్పునట్టి § పండితకవి పెం
పెసఁగ నిడు దానవీరుం
డెసఁగుదు రిహపరసుఖంబు § లెయ్యెడనేనిన్. 91

కం. ఇది పూర్వగ్రంథంబుల
నుదితంబగు గాథనుండి § యొప్పు దలిర్పన్
గదియించినాఁడఁ బోఁచిన
యదనులఁ బెంచితిని నే ర § సార్థం బంచున్. 92

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతంబైన
"మాఘకవి చరిత్రము" సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధ మహాకావ్యము].

ప్రథమాశ్వాసము.

—* నారదాగమనము *—

మ. సిరి మోహించిన వన్నెలాఁడు భువన § శ్రేణీభరంబున్ నిజో
దరమధ్యంబునఁ దాల్చి సర్వజగతీ § త్రాణార్థమై దేహముల్
వరియింపంగలజాణ శౌరి వసుదే § వప్రాజ్యహర్మ్యాంతర
స్ఫురదావాసుఁడు గాంచె నింగి దిగు నం § భోజాతజాతాత్మజున్. 1

చ. ఇనుఁడు చరించు నడ్డముగ, § నింగలపుంగొన పైకి లేచు, గా
వునఁ బరికింప నిక్క మిది § ప్రొద్దును గా దనలంబుఁ గాదు; నూ
తన మగు తేజొకండు వసు § ధన్ వెలయించుచు వచ్చు నంచు భూ
జనములు తొట్రుపాటు పడ § సాగిరి తన్మునినాథు రాకకున్. 2

చ. హరియుఁ దలంచెఁ దొల్తఁ బర § మాద్భుత తేజ మటంచు నవ్వలన్
గరచరణాది సంయుత మొ § కానొక వ్యక్తి యటంచు నాపయిన్
బురుషుఁ డటంచుఁ బిమ్మటఁ ద § పోనిధి నారదుఁ డంచు నుర్వికిన్
సరగున దూరముల్ దఱుగ § సాగు కొలంది క్రమక్రమంబుగన్. 3

ఉ. చారుతుషారహీరఘన § సారసితచ్ఛవిదివ్యసుందరా
కారముతో విసీలనవ § కంధరబృందము క్రింద నాతఁ డొ
ప్పారె భుజోపరిస్థలి గ § జాజిన మొయ్య ధరించి భూతి నిం
పారెడు మేనితో వెలయు § నట్టి శశాంకకిరీటుఁ బోలుచున్. 4

ఉ. శారదచంద్రచంద్రికల § సౌరునఁ బోఁచెడు మౌనివర్యుఁ డం
భోరుహకేసరద్యుతుల § బొల్పున మీఱు జడల్ ధరించి యొ
ప్పారె హిమస్థలీభవము § లై తమయంతన పండు తీవలన్
దీరుఁగఁ దాల్చు శైలవిభు § తీరును సారెకు గేలి సేయుచున్. 5

ఉ. తెల్లని తళ్కు గుల్కు మెయిఁ | దీరుగఁ గాంచనసూత్రబద్ధ మౌ
నల్లని చేలఁ దాల్చు బల | నామని రాముని గోము నోమి రం
జిల్లెను దెల్ల నౌ మెయినిఁ | జెన్నగు పచ్చని మౌంజిబద్ధమై
నల్లని దైన లేడియజి | నంబు ధరించిన మౌని యెంతయున్. 6

ఉ. తుంగశరద్ఘనంబు కడుఁ | దోఁచు మెఱుంగులఁ బోలి పక్షిరా
డంగతనూరుహాయతము | లౌచు హిరణ్మయభూమిఁ బుట్టుటన్
బంగరురంగు లీను నును | వల్కల తంతువు లచ్ఛకాంతు లు
ప్పొంగెడుమేన జందెముల | బొల్పు వహింపఁగ మౌని భాసిలెన్ 7

ఉ. మూఁపున రంగురంగు మెఱు | పుల్ గల మచ్చలతోడి లేడి తో
లేపునఁ దా ధరించి తను | వెల్ల బిసాంకురధాళధళ్యముల్
తేపకుఁ జిమ్ముచుండ ముని | దేవుఁడు బ్రతనాలమించు వా
దాపస మీఱు దేవవిభు | దంతి విధంబునఁ దోఁచె నెంతయున్. 8

చ. సతతము వీణెతంతి వరు | సన్ సరి సేయఁగ మీటుచోఁ దదా
హతి బొటవ్రేలిగో రరుణ | మై యెదురౌ నగమున్ బ్రవాళ గుం
ఫిత మనిపింపఁ బొల్చెడి ప | విత్రతరస్ఫటికాక్షమాలతో
నతితర ముల్లసిల్లుచు మ | హాముని కానఁగ నయ్యె నయ్యెడన్. 9

చ. మతిమతి గాలి సోఁకి శ్రుతి | మండలముల్ నెదరన్ విభిన్న వా
స్వరములతో స్ఫుటం బగుచు | జానగు గ్రామవిశేష మూర్ఛనల్
గర మెసలారఁగా శ్రుతిను | ఖంబుగ మ్రోఁగుచు నున్న స్వీయమా
వరమహతిన్ గటాక్షవిభవంబునఁ జూచుచుఁ దోఁచె మౌని దాన్. 10

కం. తను సాఁగ నంప వెంటన్
జని మ్రొక్కి సుతాళి నిలుక | నాలుగు ధాకుం
డని యాశీర్వ్వజ్ఞుఁడు వ
జ్రినిలయుచిత మైన దైత్య | రిపు నిటు నేరెన్. 11

ఉ. క్రిందికి వచ్చుచున్న రవి | కిత్తి వెలుంగెడి తాపసుండు గో
విందు పురంధ్రదేశగతి | పృథ్విఁ బదంబిడ నుండు నంతలో
డెందమునన్ [illegible] గ | దించి ముదంబిరవొంద హేమపీ
ఠం [illegible] తెచె గిరి | దగ్గు పవోదము కీతి నాతఁడున్. 12

చ. జతనముతోడ నెత్తినను జయ్యనఁ గ్రుంగెడు నుత్తమాంగసం
తతి సురగోత్కరంబు లెటొ దాలిచి మోయఁగ నిల్చు ధారుణీ
శతధృతినందనుండు చరణంబులు రెండు జగంబు మెచ్చఁగా
దితిజవిరోధి కట్టెదుటఁ దీరుగ నిల్పి ముదంబు గైకొనెన్ 13

ఉ. వెన్నుఁ డనాదిపూరుషుఁడు వేడుకఁ గూరిచె నర్ఘ్యపాద్యముల్
సన్నుతభక్తితోడ రభసంబునఁ బూజ్యున కా తపస్వికిం
దున్నతపుణ్యకర్మఫలయోగము గల్గనివారి యిండ్లకున్
మన్ననఁ జేరఁబోరుగదా మాన్యసుధీజనపూర్ణచంద్రముల్. 14

చ. జను లటు వారు నిల్వఁగఁ "దుషారమహీధర మంజనాద్రి" యం
చనుకొనుముందె సత్వర మనర్ఘ్యమణీమయహేమమంగళా
సనమును దాన తెచ్చి యిడె సాదర మందునఁ గూరుచుండఁ బె
ట్టెను మునిరాజు నారదు వడిన్ సుచిరంతనమౌని శౌరి తాఁ 15

తే. సుప్రసిద్ధమహానీలశోభితాంగుఁ
డైన హరి ముందరాసీనుఁ డైన మౌని
యపరసంధ్యకు నెదురుగా నమరు పొడుపుఁ
గొండ వెలయించు రేఁడని కొమరుఁ గాంచె. 16

ఆ. తగు సపర్యఁ జేసి తన్పె నమ్మునిచంద్రు
యాజకప్రియుండు యదువరేణ్యుఁ
డార్యజనులఁ బూజ నలరించి తమవారిఁ
జేసికో మహాత్ము లాసపడరె? 17

ఆ. ముని యశేషతీర్థములనుండి తెచ్చు క
మండలూదకముల మహితపాణిఁ
బట్టి చల్ల హరియుఁ బాపహరము లని
శిరము వంచి కొనియెఁ బరమభక్తి. 18

చ. మునిపతి యానతీయ, యదుపుంగవుఁ డంబుదబృందనీలకాం
తిని వెదచల్లు నాత్మతనుదీధితు లొప్పు హిరణ్యపీఠిపైఁ
దవరఁ దదాసనంబు వితతంబగు నేరెడుచెట్ల నొప్పు కాం
చననగశృంగలక్ష్మిఁ గనఁజాలెను దత్సమయంబునందునన్. 19

తే. హరియుఁ జందురు కందును నవఘళించు
మేనిపైఁ గుందనంపుఁ గడాని వలువఁ
దాల్చి బాడబజాతవే దఃపరీత
మైన యంభోనిధికి సాటి యై తనర్చె. 20

ఉ. ఆవసుదేవనందను సమంచితవిగ్రహనీలకాంతులున్
దేవమునిప్రకాండు మెయి తెల్లనికాంతు లొకళ్లొకళ్ళతో
నావట మౌనటుల్ మిళిత మై నిసిఁ జెట్లఁ జలించుచున్న ప
ర్ణావలి సందులన్ వెడలు నైందవదీప్తులటుల్ విరాజిలెన్. 21

తే. పొదలు చీఁకటిమ్రాఁకుల పూల నల్వ
లల్ల యేడాకుటనఁటుల యలరుఁ దెల్వ
లొనర నొండొంటితోఁ గలసిన బెడంగు
గనిరి హరియును నారద మునియు నంత. 22

తే. మునివరుని రాక నుదయించు ముదము హరికిఁ
బట్టరాకుండెఁ దనువునఁ బ్రళయకాల
సంహృతానంతలోకసం చయము నిల్వఁ
జాలు విస్తీర్ణఘననివా సంబ యయ్యె. 23

తే. ఇనుని మించిన డాలుతో నెనయు మునినిఁ
గాంచి ముదమున విప్పారు కన్నుదోయి
శ్రీలు చిలుకుచు హరి పుండ రీకనయనుఁ
డనెడు నామమ్ము సార్థక మ్మును బొనర్చె. 24

తే. దంతకాంతుల తెల్పు స్మితంబు తెల్పు
మేళవించుచు మునిరాజు మేనిమీఁద
వెల్ల పూయుటకో యన వెన్నుఁడు ఋషి
వరునితో నిట్టు లల్లనఁ బలుకసాగె. 25

చ. మునుపటి పుట్టునం దొలయు పున్నెపుఁ బంటకుఁ జేను భావిశో
భనచయహేతు వద్యతన పాపతమోఽర్కమహోదయంబు పా
వనభవదీయదర్శనము ప్రాణుల కెల్లరకున్ గనంగ నో
యనఘ! యిటుల్ త్రికాలముల యందును యోగ్యత వ్యక్త
మయ్యెడున్. 26

చ. కరములు వేయి గల్గియు జగంబు మహోద్యుతి వెల్గఁజేయు భా
స్కరుఁడును ద్రోవఁజాలని నిగాఢతమఃపటలంబు నోము నీ
శ్వర! భవదీయశుద్ధతర వాగ్జనితం బగు తేజ మొక్కఁ డ
చ్చెరువుగఁ బాఱఁద్రోలు నిఁకఁ జెప్పెడి దేమి భవత్ప్రభావముల్. 27

తే. అక్షయం బగు పెన్నిధు లైన వేద
చయము లార్జించి వాని రక్షణ మొనర్ప
నీవ పాత్రమ వని బ్రహ్మ యిచ్చె నీకుఁ
బ్రజకు క్షేమంబు కలుగు నీ వలన ననుచు. 28

తే. పాపదూరుండ వైన యో వరమునీంద్ర!
నిన్నుఁ గన్నంతమాత్రనే నేఁ గృతార్థుఁ
డైతి, నైనను నీపల్కు లతిహితములు
వినఁగఁ గాంక్షింతుఁ దృప్తి కల్గునె శుభముల. 29

చ. ఎఱుఁగుదు నిస్స్పృహుండ వని యియ్యెడకున్ దయసేయ హేతువున్
బరమఋషిప్రకాండ! తెలుపంగను వేడుట సాహసం బగున్
గరమును నాయెడం గలుగు గౌరవమున్ బ్రకటించు నీదు రా
క, రహిఁ దలిర్పఁ బ్రశ్న మడుగన్ బురికొల్పు ననల్పభంగిమై 30

చ. అని వచియించు వెన్నుఁ గని యబ్జభవాత్మజుఁ డిట్లుఁ బల్కె ని
ట్లనఁ దగునయ్య? నీవును యథార్థముగాఁ బురుషోత్తమాఖ్య నిం
పెనయుదు; విట్టి నిన్నుఁ గను టెంతటి యోగులకేని కృత్య మౌ
నన భవదీయదర్శనము కంటెఁ బ్రయోజన మన్య ముండునే? 31

శా. కామాద్యుద్ధత చోరరోధన మహోగ్రంబై జనం బెన్నదే
నే మాత్రంబును బోమి దుర్గమము నైయేపారు మోక్షాధ్వమున్
దామై పొందఁగఁ గోరు ధీరులకుఁ దథ్యం బుజ్ఝితాపాయమై
నేమం బబ్బెడి యగ్రభూమివి పరీక్షింపంగ నీవే కదా! 32

తే. మనసు నేకాగ్రముగఁ జేసి మహితదృష్టి
నాత్ముఁడు తటస్థుఁడు ప్రకృతి కన్యుఁడు వికృ
తికిని బాహిరుఁ డని యాడి ధీరు లరసి
నిర్వచించిన వస్తువే నీవు గావె? 33

తే. పూని లీలగ నెత్తిన ఽ భూతలము భు
జంగపౌకమ్మనకు సమా ఽ చ్ఛాదనముగఁ
జక్క నెలకొల్పితివి జగ ఽ త్ప్రపతి వగుట
స్తంభమున నిల్పి శేషాహిఁ ఽ దచ్ఛిరముల 34

ఉ. నీదు పురాణమూర్తికిని ఽ నిక్కము మించిన దుండ దెద్దియున్
నీదు స్వరూపతత్త్వగుణ ఽ నిర్ణయ మెవ్వ రెఱుంగలే రిలన్
నీదు మనుష్యదేహమున ఽ నీరసనంస్కృతి గెల్చి ముక్తికిన్
బాదగు జ్ఞానశక్తి నెఱ ఽ పంగ సురాసురపంక్తి గ్రింటగున్. 35

చ. దురితభరంబు మాన్పి భువిఁ ఽ ఘోరపులాఘవమున్ ఘటింపఁగా
సురభువనంబు వీడి యిటఁ ఽ జొక్కపు మేల్తనువొందినాఁడ వీ
వరిది దయారసంబునఁ గదా! త్రిజగంబును గుక్షి నిల్పి యున్
ధరకు గణింపరాని గురు ఽ ధర్మము గూర్చితి వెంత చిత్రమో! 36

చ. ప్రకటభుజాబలంబున ని ఽ రంతరమున్ జగ్రజ నేఁచు లోకకం
టకుల స్వవిక్రమంబున న ఽ డంపఁగ భూమి జనింపవేని యు
త్సుకత సమాహితోత్తమమ ఽ తుల్ సయితంబు గనంగలేని ని
న్నకట! యెటైనఁ గాంచఁగలరా? మనుఁబోఁటులు చర్మచక్షువుల్. 37

చ. స్థిర మవి ఘోర్పలింబులు మ ఽ దించిన దుర్జనకోటిచే నిరం
తరముఁ మ్రూల్గుచున్న వసు ఽ ధాస్థలిఁ గావఁగ నీకుఁ దక్క నె
వ్వరికిఁ దరంబు? నాకసము ఽ పై నిసిఁ బర్విడి కాఱుచీఁకటిన్
దఱిమెడి శక్తి భానునకుఁ ఽ దక్క మఱొక్కని కింత యున్నదే? 38

తే. అల హిరణ్యాక్షముఖ్యదై ఽ త్యద్విపముల
నడఁచి హరి పైన నిన్ను లే ఽ కట్ల కంద
కుఘ్న్యాలను జంపుటకు జన ఽ మ్ములు పొగడుట
లరయఁ దెగటుట అగుఁగాని ఽ యన్య మగునె? 39

మ. ఒకఁ దర్థింపకె నీకు నీవ కడు న ఽ ద్యోగింతు లోకారులన్
బెకలింపంగ నోటైన నీదు చెవి ని ఽ న్నింతువే రహస్యంబు నో
పకలేశా! నినుఁ జేరి నన్నుఁ గని నీ ఽ సంబంధి నై యున్న నా
కాక వాచాలత యుద్భవించి పలుక న్నిబ్రోత్సాహమున్ గూర్చెదుర్ 40

—* శ్రీకృష్ణునకు నారదుం డింద్ర సందేశమెఱింగించుట *—

ఉ. ఇంద్రుఁడు చెప్పి రమ్మని యు § పేంద్ర! రహస్య మొకండు పల్కె నా
గేంద్రశయాన! నన్ననిపె; § నిప్పుడ చెప్పెద దాని నీవు ని
స్తంద్రమనస్కతన్ వినుము § సర్వజనీనము సుమ్మి యద్ది యా
యింద్రుని సర్వకార్యభర § మెప్పుడుఁ బూనెడువాఁడ వీవె కా. 41

కం. బలవదరిపుభయ మెఱుఁగఁడు
బలరిపు సిరి కొల్లగొనును § భానుసముం డౌ
వలఁతి దితి సుతుఁడు మేదినిఁ
గలఁ డొక బలియుఁడు హిరణ్య § కశిపుం డనఁగన్. 42

తే. పరుల సుఖముల కపకార § పరత నుంట
నతని కసురాభిధాన మ § న్వర్థ మయ్యెఁ
జిరము నట్లుండి తొలుదొల్త § సురల మనసు
భయసమేత మొనర్చిన § ప్రథముఁ డతఁడు. 43

ఆ. వీరభోజ్య లౌట § వివిధదిక్పతిలక్ష్మి
లసురపతినిఁ గోరి § యచట నిలువ
రించె నంత నుండి § శ్రీలు చంచల లను
నపయశంబు గాంచె § నవి ధరిత్రి. 44

తే. అసురక్షితిని రూపశో § భైకఫలము
లగు పురంబులు దుర్గంబు § లుగను, నాయు
ధములు శితముగఁ గవచాల్ దృ § ఢముగ సేన
ననుపమౌజమ్ముగాఁ జేసి § కొనరె సురలు. 45

తే. అన్యభువనంబులో దివి § జారి విడిసి
యరిది సిరి గొను నేదెస § నాదిశ కభి
ముఖు లయి సురల్ త్రిసంధ్యమ్ము § మ్రొక్కుచుంద్రు
వణఁకు కేల్గవ మకుటాగ్ర § మణుల నిలిపి. 46

శా. ఆకాశస్థపయోదభేదనచణం § బౌ కేసరశ్రేణి గ్రీ
వాకమ్రస్థలి జాలువాఱ హరిరూ § పం బర్థమందున్ మను
ష్యాకారం బఱమేనఁ గైకొని నృసిం § హా! ముగ్ధకాంతాకుచో
త్సేకక్రీడల మెత్తనైన నఖపం § క్తిన్ జీల్చవే దైత్యులన్. 47

ఉ. అంతటఁ బోక క్రమ్మఱ సు § రాంతకుఁ డాతఁడు రావణాఖ్య జ
న్మాంతర మొంది, దర్పమున § నబ్బిన బాహుల తీఁట దీఱ న
భ్యంతర మింత లేక దివి § జావళిఁ జెండి దివంబు నాత్మసం
క్రాంత మొనర్చి పేర్చి త్రిజ § గద్భయకారణుఁడయ్యెనే కదా! 48

కం. లోకత్రయసామ్రాజ్య
శ్రీకాముఁ డతండు దశమ § శిరము తఱుగఁబో
శ్రీకంఠుఁ డిష్టవర మిడి
ప్రాకటవిఘ్నము నొనర్చె § రా యని తలఁచెన్. 49

కం. వరమూల్య మిడెను దోర్దో
హరునకుఁ గైలాస మెత్తి § యాతండు త్రస
ద్గిరిజాససంభ్రమమనో
హరసుఖహేతుస్వయంగ్ర § హాలింగనమున్. 50

ఉ, కట్టెఁడి యై మహేంద్రు పయిఁ § గట్టలుకన్ వహియించి. పాకజిత్
పట్టన మాక్రమించెఁ జెఱ § పట్టె సురాంగనలన్, మహార్ఘ మై
నట్టి మణుల్ హరించె నుఱు § మాడెను నందన మెల్లఁ బెక్కు మా
ర్గిట్లు లహర్దివంబుఁ గన § నీఁడ సురారి దివంబు స్వస్థతన్. 51

మ, అని దైత్యేశుఁడు వెన్నడిన్ దఱుము నా § కాధీశుఁ డైరావతం
బును మెచ్చండు సలీల యానముల కు § బ్బున్ జెంది యుచ్చైశ్శ్రవం
బును శ్లాఘింపఁడు చిత్రవల్గనవిధం § బుల్ గాంచి కానీ తదీ
యనితాంతస్యదయాన మొక్కటియె కొం § డాడున్ భయభ్రాంతుఁడై. 52

తే. విబుధవిద్వేషివరుని, వే § వెలుఁగునట్లు
గనులు చలియింపఁ గనలేక § కౌశికుండు
హాటకాద్రిగుహాగృహా § భ్యంతరములఁ
గడిపె దివసమ్ములను భయ § గ్రస్తుఁ డగుచు. 53

ఉ. చట్టులఁ బోలి దిట్ట మగు § శత్రుగళంబులఁ దాఁకి నిప్పుకల్
పుట్టఁగ విక్రమించెడి య § మోఘ సుదర్శనచక్రధారయున్
గట్టెఁడి యైన రావణుని § కర్కశకంఠము నొక్కపైననున్
గొట్టకపోయె నయ్యదియుఁ § గొంకెనొ వానికి లోకనాయకా! 54

తే. మదమున సురారి యేనుంగు మాడ్కి రేఁగి
శంఖభంగ మ్మొనర్చి పుష్పకముఁ జెఱచి
వితతగాంభీర్య మెడలంగ విత్తనాథు
మానసమ్ముఁ గలంపక మానఁడయ్యె. 55

తే. వరుణుఁ డురివోసి యేసిన యురగపాశ
తతు లసురఁ జేరి యతని హుంకృతుల బెదరి
మరలి వేవేగ పర్విడి వరుణు మెడనె
చుట్టుకొన్నవి యురిత్రాళ్ల చొప్పుదనర. 56

మ. ఒక యుద్ధంబున సంభవించిన దురుద్యోగంబు విన్నావె? వా
శిక యా రక్కసి క్రొత్త విల్లొకటి నిర్మాణంబు గావింప నా
ర! కృతాంతప్రభు దున్న కొమ్ములనె బీరం బొప్పఁగా బల్మి లా
గుకొనెన్ దానఁదలెత్త దాయె నది ప్రేఁగున్ బాసియున్ సిగ్గునన్. 57

తే. శుచిసమయుఁడయ్యె స్వకరాగ్ర శోభ లంటి
యంట కుండనె దితిజు భయాన వాని
కాంతల కదుష్ణతాలస ద్ఘర్మ బిందు
మౌక్తికాలంకృతుల నిడి మనె నినుండు. 58

తే. కళలఁ బరిపూర్ణుఁడై వాని నిలయ మెడయ
కన్ను మిన్నుల నెయ్యంపు టలుక లుడిపి
యసురపై హాళిఁ గల్పింప ననుదినంబు
నర్మసాచివ్యమున శశి నలఁగుచుండు. 59

ఆ. తన విలాసినులకు దంతపత్రికలఁ గూ
ర్పఁగ విలాసి యతఁడు వారణాస్య
దంత మొకటి పెఱికెఁ దథ్య మిప్పటికిని
మఱల నద్ది మొలవ నెఱుఁగ దయ్యె. 60

ఉ. అంతిపురంపుటింతుల యథోఽంశుకముల్ గదలించి యా నభ
స్వంతుఁడు వారి లోఁదొడల సౌరులఁ జూపఁగ సంతసించు దై
త్యాంతకు నండఁ జేసికొని యయ్యెడ నేర మొనర్పకుండియున్
సంతతబాధ్యమాను లగు నాకుల ముప్పులఁ బాపి ప్రోచెడున్. 61

మ. పటుతేజోనిధి యైన రావణు ప్రతాపజ్యోతికిన్ వీఁగి యు
త్కటచిత్తోదితవేదనుం డయి తనూకార్శ్యంబులం గాంచి, మి
క్కుటపున్ బాష్పము లొప్ప నిశ్శ్వసనభంగుల్ మీఱఁగా నగ్ని వి
స్ఫుటధూమోత్కర మిన్ముడింప మిడుకున్ శోకార్తిసంతప్తుఁడై. 62

సీ. పరమర్మభేదనపాటవాంచితకళా
విభవపారీణత విడిచిపెట్టి
లోకప్రసిద్ధదుర్లోలద్విజిహ్వతా
యోగ్యదుర్వర్తన ముజ్జగించి
ఋజుమార్గగామి సద్ద్విజుల కనిష్టమౌ
వక్రస్వభావ మవ్వలకుఁ ద్రోచి
బహుళ మహాపాపభరహేతుకం బైన
స్వీయభుజంగతాచేష్ట మాని
తే. యాత్మచక్షుశ్శ్రవస్త్వంబు నవలఁ ద్రోచి
కర్ణయుగముల ధరియించి కరచరణము
లడర నెమ్మేన వంకర నడక మాని
పాఁపజాతియు నానీచు భక్తిఁ గొలిచె. 63

మ. సురశత్రూన్మదదంతిహస్తహతికిన్ క్షుభ్యత్కపోలాచ్ఛదు
ర్భరదానోదకధార చెక్కు డిగి జాఱన్ గుండియల్ జాఱఁగా
హరిదంతంబుల దాఁకఁ బర్వి యచటన్ బ్రాణావనేచ్ఛ న్నిరం
తరఁపు న్నిల్వ గజంబు లెన్మిదియు దిగ్దంతిప్రథన్ జేకొనెన్. 64

చ. విరహమహాజ్వరార్తుఁ డగు వేలుపుగొంగకు దాప మార్పఁగా
వెరవులు గాకపోయె రణవీథుల బందెగఁ గొన్న దేవసుం
దరు లనిశంబు పుచ్చు పరితప్తనిశ్శ్వసితంబులన్ బలే
సరసపుఁ జందనాంబుకణజాలలసద్వ్యజనానిలౌఘముల్. 65

తే. శిశిరఋతువు వసంతలక్ష్మి సుమాంగి
రమణ హేమంతఋతువు శరద్వరాంగిఁ
జండమౌ గ్రీష్మఋతువు వర్షాలతాంగిఁ
గూడి రావణు పురి నిల్చి కుసుమము లిడు. 66

చ. అజుఁడ వమానుషుండవు న ౹ హస్కరవంశసముద్భవుండవున్
నిజముగఁ దన్నుఁజంపుటకె ౹ నీ వవతారము నెత్తినాఁడ వం
చు జనితబుద్ధి యయ్యు బిరు ౹ సుందన మొప్పఁగ సీత వీడఁ డ
క్కజముగ వాఁడు పట్టుఁ విడఁ౹ గా నభిమానధనుల్ దలంత్రురే? 67

ఉ. పాపులఁ జంప నీవు మును ౹ పంక్తిరథాత్మజుఁ డై జనించి యా
భూపతి యాజ్ఞఁ బోయి వన ౹ భూమికి; సీత హరించినట్టి యా
పాపిఁ దరంగతుంగ మగు ౹ వార్ధికి సేతువుఁ గట్టి వేగ లం
కాపురి కేఁగి చంపితివి ౹ జ్ఞాపక మున్నదె? లోకనాయకా! 68

ఉ. అంతటఁ బోక వాఁడు మను ౹ జాశనకాయము వీడి నవ్యవే
షాంతరమున్ నటుండు గొను ౹ నట్లు ప్రతారణనైపుణీక్రమో
దంతము సాగ, నిత్తఱిని ౹ దా శిశుపాలనృపాలభూమికన్
వింతగఁ దాల్చి దాఁచి తన ౹ వెన్కటిపుట్టువు; నేఁడు గ్రుమ్మరున్. 69

తే. బాలకుండయి చందురు ౹ వంటి మోము
మూఁడు కన్నులు నాలుగు ౹ బుజము లొందె
యువకుఁ డై నేఁడొతేజున ౹ రవిని మించె
నిజకరాక్రాంతభూభృత్త ౹ నెడి ప్రసిద్ధి. 70

ఉ. ఇమ్మహి దేవదానవుల ౹ కేన యనుగ్రహ మాగ్రహంబు, ని
త్యమ్ము నొనర్పఁగా బ్రభుఁడ ౹ నాదిమదైత్యులు రావణాదిబృం
దమ్ము నిజేష్టదైవతప ౹ దంబులఁ గూర్చి బలీయులైరి వా
రెమ్మెయి నాకు నీడగుదు ౹ రే? యని నవ్వుచుఁ ద్రుళ్లుఁ గ్రొవ్వునన్

మ. బలగర్వంబునఁ దొంటి పుట్టుల బలెన్ ౹ బాధించు లోకంబులన్
గెలువన్ గోరుచు వాఁడు నేఁడు నటు తా ౹ నే కాదె జన్మాంతరం
బులనేనిన్ సతియౌ పురంధ్రి పగిదిన్ ౹ బూర్వాశ్రయం బెంచి ని
శ్చల మై పొందును బూరుషున్ బ్రకృతియున్ ౹ సత్యంబుగా నమ్ముమా.

శా. కానన్ బ్రహ్మకృతానుశాసనము ధి ౹ క్కారించు నీముష్కరున్
గీనాశాలయవాసిఁ జేయుటకు శం ౹ కింపంగఁ బోకయ్య య
న్యాయార్జిత పక్త్రిమాపదురుబా ౹ ధ్యుల్, సాధుబాధావినో
దానందాత్ము లవధ్యులే బుధనుత ౹ వ్యాపారశూరాళికిన్. 73

కం. అరివధ మగునేని పురం
దరుని యురము ప్రథిమ మెనయు తన్ బులకలఁ గ్రి
క్కిఱియు చనుమొనల శచి తోఁ
దరఁగఁ గవుఁగలించు నొత్తునకుఁ దాళకొనన్. 74

శా. ఈరీతిన్ ముని చెప్పి మిన్నొరసి పూర్ణేందుద్యుతిన్ వెల్గనోఁ
కారంబున్ బ్రకటించి చైద్యు నెడ నల్కన్ గొన్నయాశార్ఙ్గికే
పారన్ గేతువ వక్త్రమందు గగనంబం దట్ల తోఁచెన్ మహా
వైరిప్రక్షయసూచకంబు భ్రుకుటీవ్యాజంబునన్ జెచ్చెరన్. 75

ఇది శ్రీబుద్ధవరపు మహాదేవామాత్యప్రణీతంబైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
ద్వారకకు నారదుని రాకయు, శ్రీకృష్ణున
కింద్రసందేశకథనంబు ననెడి
ప్రథమాశ్వాసము
సమాప్తము.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము].

ద్వితీయాశ్వాసము.

—*—

—* మంత్రాలోచనము *—

తే. "యాగ మొనరింతు నరయ ర" x మ్మని పృథాసు
తుండు పిలిచెన, చైద్యు పై x దండు వెడల
వలసె నిప్పుడ యని మురx వైరి కలఁత
నందె నించుక కార్యద్వ x యంబుఁ దలఁచి. 1

తే. అసురగురు దేవగురువరు x లనుగమింప
నాకసంబునఁ దోఁచు శ x శాంకుఁ బోలి
యుద్ధవుండును బలరాముఁ x డొయ్య వెనుకొ
నంగ విచ్చేసె హరి సభా x రంగమునకు. 2

తే. తివిరి జగతికి శాంతి సం x ధింపఁగోరి
వారు మువ్వురు మేలి స x భాస్థలంబు
దివ్య మైన త్రేతాగ్నుల x తేజుతోడఁ
జేరి యాసీను లై విరా x జిల్లి రపుడు. 3

తే. అన్యు లెవ్వరు లేకున్న x యచటి స్తంభ
రత్నముల వారి యాకృతుల్ x ప్రతిఫలింప
వేలకును వేలు పురుషులు x వెలసినట్లు
పరఁగె వారు కూర్చున్న స x భాస్థలంబు. 4

తే. వార లాసీను లైనట్టి x స్వర్ణపీఠ
ములు మృగేంద్రవిరాజిత x భూమిభృత్త్రి
కూటముల సొంపుఁ దాల్చి x కొమరు మీఱి
యున్నతము లౌచుఁ గనుపట్టి x మన్ననఁ గనె. 5

తే. అయ్యెడ విచక్షణుం డగు హరియుఁ బెద్ద
లైన యా యిర్వురం గని యప్పు డవశ్య
మాచరింపఁగ వలయు కార్యద్వయమునఁ
గలుగు విప్రతిషేధంబుఁ దెలియఁ బలికె, 6

—• శ్రీకృష్ణుఁడు బలరామోద్ధవులతో మంత్రాలోచనము చేయుట •—

తే. కుందముకుళమ్ము లట్టి పల్కుదురు గల ము
కుందు నెమ్మొగమునుండి చిందు వాణి
సభ నలుంగడఁ బొలయు నా శౌరి లేఁత
నగవునన్ దోఁగి శుద్ధవర్ణగ వెలింగె. 7

ఆ. మీరు పలుకఁ దగు సుహృదారోక్తులకును బ్ర
స్తావమాత్రమె యగు నావచనము
నాటకీయ మైన నర్పెడి వస్తుప్ర
సంగమునకుఁ బూర్వరంగ మట్లు. 8

ఆ. దిగ్జయం బొనర్ప ధృతి గల సోదరు
లెల్ల రాజులను జయించి కప్ప
మిచ్చువారిఁ జేసి; రేటికి మన మేఁగ?
శమనజుండె చేయఁ జాలఁ గ్రతువు. 9

ఆ. హితముఁ గోరువాఁడు వృద్ధి నొందు విపక్షు
నింతయైనఁ దగ దుపేక్ష సేయ
నరయఁ బెద్ద దైన వ్యాధియుఁ బెంపొందు
నరియు నొక్కరూప యనరె బుధులు? 10

తే. నాకు మేనత్త బిడ్డఁ డై శిశుపాలుఁ
డలిగి నను నింద సేసిన నలయ నేను
జగము నీతఁడు బాధింప సైఁపలేని
వగల నొగులుచునున్నాఁడఁ బగలు రేయు. 11

తే. తమదు మతము దెల్పుం డంతఁ దనుక నాదు
మతమె సమ్మతం బౌచును మనునుగాత
విదితసారుండె యయి యొరత విజ్ఞుఁడయిన
నొకఁడె యైన సంశయాత్ముఁడై యుండుఁ గాదె. 12

తే. అనుచుఁ బ్రత్యక్షరంబు న ర్థాన్వితముగఁ
బలికి మిన్నకయుండె న న్నళిననాభుఁ
డారయ నుదాత్త చరితు లౌ నట్టివారు
ప్రకృతిచేతనె హితమిత భాషులుగద! 13

తే. అంత బలదేవుఁడు విరోధి యాగడములు
వినిన మాత్రన పొడమిన కినుక మెఱయు
వల్లభాధరబింబచుం బనచణ మగు
నోష్ఠ మదరంగ నిటు పల్కె నిష్ఠురముగ. 14

తే. పెద్దవాఁ డౌట కర్తవ్య వేది యౌట
నుద్ధవుఁడు పల్కఁబో రాముఁ డొయ్య నాపి
పలికె ముందుగ నుద్ధవ వాక్యవితతి
యెల్ల నుత్తరపక్ష మై యెసఁగునటుల. 15

కం. కలు ద్రావిన కైపునఁ గెం
పొలయ మెఱసి, రేవతీము ఖోచ్ఛిష్టవిని
ర్మలము లగు తెప్పలొప్పఁగఁ
దళుకొందిన కనుల ఘూర్ణి తము లొనరుచుచున్. 16

తే. కౌఁగిటికి నాస సేయు నం గన తుటారి
చన్నుఁగవ బింకమునకును సాక్షి యైన
మృదులవనమాల గర్వవి జృంభితోష్ణ
ముఖసమీరణముల వాడి పోవుచుండ. 17

తే. సంజ కెంజాయ మెఱయు నిం గిం జెలంగు
రిక్కగమినాఁగఁబగతుని మొక్కలమ్ము
తలఁపునం బాఱ నెఱుపైన తనువునందు
స్వేదజలబిందువులు పుట్టి చిందుచుండ. 18

తే. కుండలంబులఁ గూర్చిన గొనబు కెంపు
టాకుల మిటారపుంజిగి యంసభాగ
మందుఁ దాల్చిన నీలని లాంబరములు
గున్నమామిడిచిగురుటా కుగ నొనర్ప. 19

తే. రేవతీకాంత పుక్కిట § లో వసించు
కమ్మతావి గుబాళించు § కల్లు చెల్మిఁ
గాంచి యాత్మీయవక్త్రాంత § రాంచిత మగు
కమ్మవలపులు నలుఁగడఁ § గ్రమ్ముకొనఁగ. 20

తే. మోముదమ్మికిఁ జెంతను § ముసురుకొనెడు
చంచరీకంబులను వెల్ల § మించు లెనయ
ధవళములఁ జేయఁగాఁజాలు § దంత పంక్తి
కాంతిఁ జిమ్మంగఁ బల్కె నీ § గతి నతండు. 21

—* బలరాముఁడు స్వాభిప్రాయముఁ జెప్పుట *—

తే. వాసుదేవుఁడు పలికెడి § పల్కు నిర్భ
యమ్ము, నిర్దోషమును, నౌచు § నలరుఁ గాన
నతఁడు నుడివెడునది యేది § యైనఁ గాని
తడయకయ చేయు టొకటె యు § త్తరము దలఁప. 22

సీ. కట్టెల మోపులఁ § గాల్చు విభావసు
కంటె భాస్కరు తేజు § ఘనము కాదె?
విస్తృతంబైన వా § గ్వితతికంటె మురారి
పలు కల్పమైన ని § స్తులితశక్తి
విపులార్థబోధక § విభవంబు దనరియు
నల్పసంఖ్యాకప § దాంచితంబు
గాఁగ నాడిన వెన్ను § క్రమవాక్యములకుఁ
బలుపల్కు వే పల్కు § భాష్యమ యగుఁ

తే. గడువిపులు లైన వారల § నుడువు లవుర
ప్రతిఘటించి వచించు వా § కృతుల నైన
మూకుల నొనర్చు ననుకూల § ముగ వచించు
జడులనేని యొనర్చువా § కృతురులుగను. 23

తే. ఆఱు గుణములు శక్తిత్రి § యంబు, మూఁడు
సిద్ధు లుదయత్రయం బంచుఁ § జెప్పుమాత్ర
చాలుదురు నీతిశాస్త్రపు § స్తకము లదిగ
మించి మిడిమిడి తెలివి దు § ర్మేధసాళి. 24

సీ. మదిలోనఁ గార్యంబు ǂ తుద మొదల్ చర్చింప
కుండు వాక్ఛూరు ధై ǂ ర్యోక్తు లేల?
లక్ష్యమున్ గొట్టఁజా ǂ లని ధనుర్ధరుఁ డెంతొ
లీలకై చేయు వ ǂ ల్గితము లేల?
నయిదు స్కంధంబుల ǂ కన్యరూపాత్ముఁడౌ
యాత్ముండు లేఁడని ǂ యాడు బుద్ధ
భగవాను శిష్యుల ǂ పగిదిఁ బంచాంగంబు
కన్న మంత్రము కల్గ ǂ దవనిపతికి
తే. ననుచుఁ బల్కుదు మఱియు స ǂ ర్వాంగవృతము
నయ్యు పరభేదశంకిత ǂ మగుచు మంత్ర
మొగి చిరస్థాయి కానేర ǂ దుర్వి నరయఁ
బూర్ణరక్షితుఁ డౌ జోదు ǂ పోలిక గద. 25
తే. ఆత్మవృద్ధియు శత్రుక ǂ యంబు ననెడి
రెండె సూ నీతిసార మీ ǂ రెంటి నూఁది
యేకదా నీతిశాస్త్రవి ǂ వేకయుతులు
విస్తరించిరి తమ వచో ǂ విభవ మెల్ల. 26
తే. ఎంత యున్నను దృప్తి యా ǂ వంత వల్వ
దది మహాత్ముల కొక్క దృ ǂ ష్టాంత మరయఁ
బూర్ణుఁడయ్యు సముద్రుండు ǂ భూతికాముఁ
డగుచుఁ జంద్రునిరాకచే ǂ నలరుఁ గాదె! 27
తే. స్వల్పసంపద కెవఁడేని ǂ స్వస్థుఁ డంచుఁ
దలఁచు నవ్వాని సంపద ǂ దనర దింత
వృద్ధి యెన్నఁటికిని కృత ǂ కృత్యుఁ డౌను
విధియు నని యెంచుచుండు నీ ǂ విధిని నైన. 28
సీ. పూర్ణశత్రువినాశ ǂ మును జేయకుండఁగా
మానధను లొకింత ǂ మానలేరు
గాఢాంధతమసంబుఁ ǂ గడముట్టఁ జేయక
రవి యుండఁ గలఁడె యు ǂ ర్వరను జూడ

శత్రుసంహారంబు సల్పకుండఁ బ్రతిష్ఠ
యబ్బునే యెవ్వారి కైనఁ దలఁప
ధూళిని బురదగాఁ జేదొకో నొనర్పక
మానునే సలిల మెం దేనిఁ దలఁప
తే. నొక్కఁడైనను శాత్రవుఁ డుండునేని
సుఖ మెటులఁ గల్గు నెందైన సురలు చూచు
చుండ రాహువు పీడించు చుంతుఁగాదె
యమృతధాముని నిదియు దృష్టాంత మొకటి. 29

* ఉ. మేలును బట్టి మిత్రుఁడు న మిత్రుఁడు కీడును బట్టియైన నె
వ్వేళ స్థిరంబుగా సఖుఁడె విద్విషుఁడే యగుటన్ గరీయుఁ డిం
కోలిని బ్రాకృతుల్ సహజు లొక్కొక వేళల శత్రుమిత్రభా
వాల విపర్యయంబు గన వచ్చును నమ్మఁగ రాద వారలన్. 30

సీ. అరి ప్రాకృతుం డైన యటుగాక సహజుఁడె
యైనను మేల్పడు నేని సంధిఁ
జేయ నర్హుండౌను స్నేహితుం డిట్టివాఁ
డపకారముల్ సేయు నట్టిఁ డైన
వానితో సంధి నెవ్వాఁ డొనర్పఁగ రాదు
సంధి కర్హుండు లక్షణం బులివియె
ప్రాగుక్తకృత్రిమ ప్రాకృతవైరుల
యందుఁ జైద్యుం డొకం డనినఁ గాఁడె
తే. పీవి తల్లి పితృశ్వ మేనయత్త
మనకుఁ దత్పుత్రుఁడౌట మేఁ దనయ సహజ
మిత్రమే యయ్యెఁ దా బద్ధశత్రుఁ డగుచు
నెపుడు మన కెగ్గొనర్చుచు వే మెలంగు. 31

* తే. కృత్రిముఁడె శ్రేష్ఠుఁ డారయ మిత్రుఁడేని
వైరిమే యింక సహజుఁడౌ ప్రాకృతుఁ డటు
మిత్రుఁడె విరోధి కావచ్చు శాత్రవుండె
సఖుఁడు గావచ్చుఁ గృత్యవశమునఁ బట్టి. అని పాఠాంతరము.

తే. తాను బెండ్లాడ నున్న య త్తఱిని రుక్మి
ణిని హరించి యాచైద్యునిఁ గినియఁ జేసి
తరయ స్థిరమూలముగ వైర తరువు నిలిచి
వెలయఁగా స్త్రీజనమె తల్లి వేఱు సుమ్ము. 32

తే. నరకుపై దండయాత్ర నీ వరుగఁ జూచి
మోహరించుచు నీపురి ముట్టడించె
నినుఁడు దొలఁగంగఁ జీఁకటి హేమశైల
తటము నలువంకఁ గ్రమ్ము చందమ్ము దోఁప. 33

ఆ. అల్ల బభ్రు వనెడి యాదవు నిల్లాలిఁ
బతితుఁ డాతఁడు చెఱ పట్టిన కథ
పలుకఁ దగునె? యిస్సి ఖలుల సంస్మరణమ్ము
గూడఁ బాపమందుఁ గూల్చుఁ గాదె. 34

ఆ. కీడు ముం దొనర్పఁ గెరలు విపక్షు ను
పేక్ష చేయువాఁడు దక్షుఁడైన
గాలి కెదురుగాఁగఁ గక్షమ్మునం దగ్ని
నిల్పి నిద్రవోవు నియతి వాఁడు. 35

సీ. స్వల్పాపరాధముల్ చాల పర్యాయంబు
లైనను నొక్కమ హాపరాధ
మొకసారి యైనను నొనరించు నేని యా
విమతు మర్దింపంగ వేగిరింప
కుండ క్షాంతి వహించి యోర్వంగ వచ్చుఁగా
కనుమతుం డగు నేని యట్లు గాక
పెక్కుసారులు రేఁగి పెద్ద యెగ్గులఁ బూని
సలిపిన యేని యా శత్రుజాల

ఆ. మింత చేయక వధి యించుట కర్తవ్య
మగునుగాన నట్టి యరిక బిట్టు
దెగక నెవ్వఁ డోర్చు జగత్త్రయం బందు
నిదియ నీతి యని గ్రహింపఁ దగును. 36

చ. పరిభవవేళలందు మగవారికి శౌర్యము చెల్లు స్త్రీలకున్
సురతములందు సిగ్గు విడు చొప్పున నయ్యది భూషణంబ యౌ
విరతము తక్కువేళలను నీరజనేత్రకు లజ్జ కైవడిన్
బురుషులకున్ క్షమాగుణమె భూషణ మౌ నని యాలకింపమే. 37

మ. పరసంప్రాప్తమహావమానదహనజ్వాలావళీదగ్ధుఁడై
ధరఁ బ్రాణాల ధరించువానికి నథోఽధః పాతమే యబ్బు న
ద్దురితాత్ముండు జనింపఁడాజననిఁ జెందున్ గాదె సౌఖ్యంబు దు
ర్భరగర్భోద్వహనార్తియున్ బ్రసవఘోరక్లేశమున్ లేక తాన్. 38

ఆ. కాలఁ దన్ను ధూళి వైళంబ తల కెక్కి
వానిఁ గ్రిందుపఱచు వైరి పూని
పరిభవింప సైఁచి స్వస్థుఁ డౌ నాదేహి
యట్టి ధూళికంటె నధముఁడె కద! 39

కం. జాతిగుణకర్మసముచిత
మై తగు నొక యర్థమేను ప్రార్థింపఁ డెవం
డాతని జాత్యాదు లగు న
పేతార్థము డిత్థపదడ విత్థపదగతిన్. 40

తే. కొండయం దెత్తెకాని లోఁతుండ దబ్ధి
లోఁతెకానియున్నతి సమాలోచనీయ
మిట్టియవిలంఘనీయతా హేతువైన
యుభయమును నుండుధీరునం దొకవి యంద. 41

తే, అర్కచంద్రులు చేసిన యపకృతి సమ
మైన రాహువు ఖరకరు నప్పుడపుడు
శీతకిరణునిఁ దఱచు గ్రసించుచుండు
హేతు వేదన్న మార్దవమే కదన్న. 42

క. పరవాయు వల్పమేని వి
సరినంతన వంగు తృణము సరణిని లఘు వౌ
నరుఁడు తనంతన నతుఁడగు
సరగున దృష్టాంత మిదె యపారుల కెల్లన్. 43

సకలతేజస్వులందుఁ దే § జస్వి యెంత
దూరమున నున్న గణ్యుఁడై § తోఁచుఁ బంచ
వహ్నిమధ్యతపస్వికిఁ § బంచమాగ్ని
గా రవి దవీయుఁ డయ్యు నె § క్కుఁడును రాఁడె? 44

హేలగ నున్నత మౌ విమ
తాళితలలఁ గాలు మోప § కధిరోహింపం
జాలునె యాకాశపద మ
నాలంబంబగుచు కీర్తి § యంబుజనాభా! 45

మృగము నంకమ్మునన్ ధరి § యించి చంద్రుఁ
డయ్యె మృగలాంఛనుఁడుగఁ గ్రౌ § ర్యమున మృగచ
యంబు చెండాడునట్టి హ § ర్యక్షమే మృ
గాధిపతి యాయె నిదియె శౌ § ర్యంబురూపు. 46

నాలవ యుపాయమునఁ గాని § కేలఁజిక్క
నట్టి పగవాని యెడ సామ § మగును చేటు
చెమట లూరించి యామజ్వ § రము శమిల్లఁ
జేయనౌఁగాని నీరముల్ § చిలుక నౌనె? 47

స్థిరగురుకోపధారి యగు § చేదినృపాలునిపట్ల స్వాంతమే
దురమృదువాక్ప్రయోగ మది § దోషమ యౌను గుణంబు కాదు; ని
ష్ఠురతరవహ్నికీలలఁ గ § డుంగడు గ్రాఁగెడి నేతిలోనఁ జె
చ్చెఱఁ గడుఁ జల్ల నౌ జలముఁ § జల్లినచో నెటు లౌనొ యట్లగున్. 48

సంధి మున్నగు గుణముల § సంప్రయోగ
మందు నౌచితి యెఱుఁగక § యర్థమున క
నర్థకరులౌ నమాత్యనా § మాంకితులను
బగఱ మున్ముందఁ దొలఁగింప § వలయుఁ బ్రభువు. 46

ం. తన బలము పెరుఁగ నని కేఁ
గ నగు నని రొకంత్రు వైరి § గతబలుఁడే నె
త్తనగు నని రొక్కరా రెం
డు నుదాసీనున్ నినుం గ § డుం బ్రేరేచెం. 50

సీ. స్థైర్య గాంభీర్య వి § స్తారసంపదఁ గాంచి
లోకోత్తరం బైన § వీఁక నెసఁగి
పరు లెట్టి వారైన § వారిపై లంఘించి
పరుల కోడని యట్టి § పటిమఁ దనరి
ముజ్జగంబుల క్షణం § బున రేఁగి ముంచఁగా
రయ సాహసముల క § రంబు దాల్చి
యాదవాగణ్య శూ § రాంభోధి నాపఁగాఁ
జెలియలి కట్ట నీ § వలచిన క్షమ
తే. కాన నీవు తటస్థుఁడై § నేన గానెడు
జయము నీయది గా నెంచు § చతురుఁడ వయి
బుద్ధి యార్జించు భోగంబు § పురుషుని దని
సాంఖ్య శాస్త్రంబు వచియించు § సరణినూని. 51
తే. మిత్రుఁడైన జరాసంధ § మేదినీశుఁ
డాహవంబున భీముచే హతుఁడు § గాఁగఁ
గుందు శిశుపాలునకు బ్రాన § పొందు లేమి
సుదముఁడగును దాన జయము § సుమ్ము నీకు. 52
తే. అనెడి పక్ష మాపద్ధర్మ § మట్టి ప్రేత
మానధనునకు సిగ్గున § కాను పూర్ణుఁ
డగు శశివిభుం తుదునకెట్టు § లట్లు వైరి
పూర్ణుఁడగునేని యుత్సవం § బునక యౌను. 53
తే. బలవిశృంఖలతన్ బయిఁ § బడుట వేఱు
శాస్త్రచోదిత మగు నీతి § సరణి వేఱుఁ
గాంచఁ దేజస్వినకు నంధ § కారమునకుఁ
గలుగు నొక్కొ సమానాధి § కరణవృత్తి. 54
కం. ఇంద్రప్రస్థమ్మునకు ను
పేంద్ర! చనక చేదిభూమి § కేఁగుము మణి కుం
భీంద్రముల చేరికకు నా
య్యం ద్రుమరాజసుతా వోల్చియు § లొఁగాఁ యటన్. 55

మ. అట మాహిష్మతిలో వసించు ప్రజ కా హారంబులున్ నీళులున్
బటుకాష్ఠంబులునున్ దృణంబులును ద్రవ్యంబుల్ సహాయంబు లో
క్కటి రాకుండ నొనర్చి గోష్ఠముల బి గ్గన్ గోవులన్ గట్టి న
ల్లెటు పోకుండఁగ ముట్టడించెదర యెంతే దక్షులై యాదవుల్. 56

ఆ. చేయుఁగాక పాండ వేయుఁడు జన్నంబు,
నినుఁడు వెలుఁగుఁ గాక యింద్రుఁడు దివి
నేలుఁగాక మన మ హీతుఁ గూల్త మరయంగ
నభిలషించు స్వార్థ మఖిలజనము. 57

తే. పగలు కంఠాలు ఖండింప బయటి కుఱుకు
రక్తధారలఁ దడిసి శ రవ్రజంబు
మిహిరకిరణాల నెఱుపెక్కి మెఱుపుఁదీవ
లట్లు వెలుఁగొందుఁగాక యా హవమునందు. 58

తే. ఉగ్రుఁడయి యిట్టు లను హలా యుధు పలుకులు
గోడలకుఁ దట్టి మార్మ్రోసి కుడ్యచిత్ర
వితతి, భయపడి తద్వాక్య విసర మనువ
దించినట్లొప్పె నాసభ సంచితముగ. 59

తే. అంత శేషుని యవతార మైన రాము
వీరభాషణ మాలించి శౌరి కన్ను
సన్న మాటాడఁగా నవ సర మొసంగె
దివిజగురుశిష్యుఁ డైన యు ద్ధవున కర్థి. 60

ఆ. అర్థగౌరవం, బ నౌద్ధత్యము యథార్థ
మైన భాషణము గ దాగ్రజన్ము
నెదుట నుద్ధవుఁడు మ హేంద్రు నాచార్యుని
సరణి మెల్ల నుడువ సాగె నపుడు. 61

—* శ్రీకృష్ణున కుద్ధవుఁడు స్వాభిమతంబు నెఱింగించుట *—

తే. బల్లిదుండైన బలభద్రు పలుకు మించి
యేను జెప్పఁగ శ్రేష్ఠార్థ మింత కలదె?
లిఖితనిర్ణీతకర్తవ్య లేఖ్యమునకు
మించి యుండునె? వాచికం బెంచ నెందు. 62

తే. అతనివలెనె నన్ను గురు వని యధికగౌర
వాదరములను మన్నింతు వబ్జనాభ!
అదియ పురికొల్పు నన్ను నీ యవసరమున
నించుకంత ప్రసంగింప నంచు నెంతు. 63

తే. స్వరము లేడింటనే గాన శాస్త్ర మమిత
మై విచిత్రత్వ మొందిన యట్టి రీతిఁ
గతిపయాక్షరములనె వా ఙ్మయ మనంత
మై యవాంతరభేదంబు లధిగమించు. 64

తే. అర్థసంబంధ మన్యోన్య మదుకకుండ
విచ్చవచ్చినయటు వచి యింప వచ్చుఁ
గాని యన్యోన్యసందర్భ గరిమ నెనయు
గ్రంథరీతుల నిర్మింపఁ గష్టమె కద. 65

క. అతిమృదుల మయ్యు ఘనమును
దతగుణకల్పితముఁ జిత్రితము నౌ తమభా
షితమును జిత్రితవస్త్రము
గతిఁ గుశలులు విస్తరింత్రు కంజదళాక్షా! 66

తే. తారతమ్యవిశేషవి త్తముఁడ వైన
నీయెదుట శాస్త్ర మెవ్వఁడు నేని దా ను
పన్యసించుట వాని యభ్యాసనుస్థి
రతకు నయ్యది గుణనికా రంభ మగును. 67

తే. మంత్రశక్తియు, నుత్సాహ మహితశక్తి,
జిష్ణు వగు స్వామి యెటులో యా ర్జించుకొనఁగ
వలెను బ్రభుశక్తి జన్మించి వర్ధిలంగఁ
గారణంబు లవే యగుఁ గాదె తలఁప. 68

తే. సోపధానంబు సుస్థైర్య శోభితంబు
నైన బుద్ధిని మంచంబు గా నొనర్చు
కొనిన ధీరులు దానియం దున, సతంబు
విశ్రమించుచుఁ గాంచ రె వ్వేళ శ్రమము. 69

తే. బుద్ధిసూక్ష్మప్రకాండులు ƒ ములికి యట్లు
స్వల్పముగ సోఁకి కార్యకా ƒ యాంతరములు
సొచ్చెదరు మూఢులు బహుస్పృ ƒ శులుగ నయ్యు
నశ్మమటు, లోనఁ జొరక బా ƒ హ్యమున నుండ్రు. 70

తే. అల్పు లల్పంపుఁబనిని జే ƒ యంగఁబూని
సగ మొనర్చియె విరమింత్రు ƒ చంచలు లయి
గొప్పపనులను దలపెట్టి ƒ కూడ నిపుణ
మతులు కలఁగరు కొంతు రీ ƒ ప్సితఫలంబు. 71

చ. వెరవులు వేయి యున్నఁ దగు ƒ వేళఁ బ్రమాదము నొందినట్టి య
న్నరు సకలార్థముల్ వెస వి ƒ నాశము నొందును వేఁటకాఁడు దా
శరములు విల్లు మున్నయిన ƒ సాధనముల్ గొని మాటు చేరి ని
ద్దురమొగ మైనచో నెటులఁ ƒ ద్రుంపఁగ నేర్చు మృగంబులన్ వనిన్.

* క. పన్నిద్దఱు రాజులలో
నున్నతి వహియించు నొక్కఁ ƒ యుత్సాహియె. సూ
పన్నిద్దఱు సూర్యులలోఁ
బన్నుగ దినకరుఁ డొకండె ƒ పడయు నుదయమ్మున్. 73

సీ. అవ్యాహతంబును ƒ నత్యంతదీక్ష్ణంబు
నగు బుద్ధినే శస్త్ర ƒ ముగ నొనర్చి
స్వామ్యమాత్యాదిక ƒ ప్రకృతు లంగములు నాఁ
దలఁచి లోపము లేని ƒ దారి దునిచి
మహిమ మౌ మంత్రసం ƒ వరణంబు పేరి య
భేద్య మౌ కవచంబుఁ ƒ బ్రీతిఁ దాల్చి
నిశిత దృగ్గూఢచా ƒ రిశతంబు లనియెడి
చక్షుర్విశేషము ƒ సంగ్రహించి

* క. ద్వాదశభాస్కరమండలి
లో దినకరుఁ డటు జిగీష ƒ లోఁబడి తమి ని
ద్రాదుల మఱచిన నృపతియ
ద్వాదశనృపులందుఁ దగు ను ƒ దయ మొనయుటకున్. అని పా.

తే. బుద్ధిశస్త్రంబు ప్రకృతుల్లు పొలుపుమీఁదు
నంగములు మంత్రగుప్తియ యఃకవచము
చారు లక్షులు దూత యాస్యమ్ముగ జగతి
మనుచు భూపతి పురుషసామాన్యుఁడగునె? 74

ఉ. ఒక్కతఱిన్ క్షమాగుణము నొందొక వేళను క్షాత్రతేజమున్
రక్కొనఁ గాలవేది యయి రాజు ప్రయోగము చేయ నోజుమీ
యొక్కొక్కవేళ నోజము మతొక్కయెడాటమునన్ ప్రసాద మిం
పెక్క రసజ్ఞుఁ డౌ కవి గ్రహింపఁడె యౌచితి కెగ్గు రా నటుల్.

క. పరులవలని యపచారము
పొరసిన నవ్వికృతి బయలు పుచ్చ కసాధ్య
స్ఫురణుఁడయి రాఁ జెదిరి బల
మఱినతఱిఁ బ్రకోప మొందు వ్యాధియుఁ బోలెన్. 76

తే. మిగులఁ దేజంబు గల్గిన మృదుసరణినె
కాక యర్థంబు లార్జింపఁ గలుగు టరిది
తైలమున్ గొన దీపంబు చాలునొక్కొ
నడుమ మెత్తని వత్తి యేర్పడకయున్న. 77

తే. కేవలము దైవమునె కాదు కేవలంబు
పురుషయత్నంబునే కాదు బుధవరేణ్యుఁ
డభిలషించును రెండుఁ గ బార్ద్ధముగను
సమముగాఁ బూని వర్తించు సత్కవివరు. 78

తే. స్థాయిభావంబునకును సంచారి ముఖ్య
భావములు రససిద్ధికై బాసటయగు
నటు జిగీషు నృపాలు జయంబు గోరి
సాయపడుదురు పలువురు క్ష్మారమణులు. 79

క. రసభావజ్ఞుండగు కవి
పరిసాద మోజస్సు నియమరహితమ్ముగఁ గూ
ర్పు సరణి క్షమమో తేజమొ
రసాపతి వెలార్పు నతను రజ్ఞుఁ డగుచున్: అని స్థానాంతరము.

తే. మంత్రిశక్తి బృహన్మూల § మాన్య మున్న
తంబు నైన యుత్సాహపా § దప మొసంగు
నెందును గరప్రచేయమ్ముఁ § బృథుతరంబు
నైన ప్రభుశక్తియను ఫలం § భవనిపతికి. 80

తే. తా ననల్పత్వముననె ప్ర § ధానతను వ
హించు వంశస్వరంబున § కితరము లగు
స్వరములట్లు జిగీషు వౌ § ప్రభువు కితర
నృపులు పరివారమై భజి § యింతు రిగాదె! 81

క. ఏపని తాఁ జేయక విభు
కై పరసంపాదితమ్ము § లగు నర్థతతుల్
భూపతి మమత గ్రహించున్
దేపకుఁ బరకృతము స్వనము § నింగియుఁ బోలెన్. 82

తే. ఎదుటఁ బగతుఁడు వెను దన్ని § పృష్ఠచరుఁడు
నన్య లందంద వెలయ నే § కార్థతంత్రు
వందుఁ గ్రువ్వంగఁ బడ్డ మా § ల్యముననాయ
కాయితుం డయి చెన్నారు § నాయకుండు. 83

తే. షడ్గుణాఖ్య నొప్పారు ర § సాయనంబు
నేపు గోరెడివాఁడు గ్ర § హింపవలయు
నందువలననె యాతని § యంగచయము
స్థైర్యమున్ బలముం గనఁ § జాలు నంద్రు. 84

తే. శక్తి కలుగని తఱి యోర్పు § శక్తి గలుగు
వేళ వ్యాయామము నొనర్పు § వృద్ధి కలుగు
నంగముల తోడి ఠేండ్లకు § నట్లు గాక
శక్తి మించిన పని యైన § క్షయము కలుగు. 85

తే. కానఁ జేదీశునకు నవ § మానము ఘటి
యింపకాతఁ డుదాత్తుఁడై § యేకపదము
నంద చెలరేఁగి రిపుల న్ను § దాత్త మిత్రర
మైన స్వరముల నట్లు శ్రైం § డాడుచుండె. 86

క. శిశుపాలుఁ డొకఁడె సుఖముగ
వశుఁ డగు నని యెంచఁబోకు § పార్థివగణ మా.
శిశుపాలు ననుగమింతురు
యశ మని బహురుజలు రాజ § యక్ష్మనుబోలెన్. 87

తే. ఫలము నొంది సపక్షమై § పరవిభేద
దక్ష మైనట్టి బాణమై § తనరు బాణ
దైత్యుఁ డియ్యెడ గుణదామ § తం దనర్చు
చైద్యుఁ డనియెడి బలు విల్లు § చేతఁబట్టి. 88

తే. అన్యులౌ కాలయవనసా § ల్వాదు లైన
వారు రుక్మిద్రుమాదు లౌ § వీరు లెల్ల
తామసోపేతులౌటను § దామసాత్ముఁ
డైన చైద్యుఁ బ్రదోషునే § యనుగమింత్రు. 89

తే. వార లియ్యెడ సంధిసం § బద్ధులనకు
చైద్యకల్పితభేదంబు § స్వల్పమునకు
నెండుకట్టెల దహియించు § నింతగాలి
యట్లె నీపయి వారలు § నలుగువారె. 90

తే. అల్పుఁడైనను బెద్దసా § హాయ్య మొంది
కర్జములఁజక్కపెట్టును § ఘనుని మాట
చెప్పనేల? మహానదిఁ § జేరి యైన
కొండవాగులు సంద్రంబుఁ § గూడును గదః 91

తే. అరికిఁ గూర్చువారలును నీ § కహితు లైన
వార లెల్లరు చైద్యుని § పక్షమె కదః
వానితోడ విరోధమ్ము § పడెడువేళ
మిగులు వారలే నీకౌను § మిత్రగణము. 92

తే. ఇటులఁజేయుచు నృపలోక § మెల్ల రేఁపి
ధర్మసూతి మఖధ్వంస § కర్మదక్షు
లైన శత్రువులందుఁ బ్రి § ధానపురుషుఁ
డీవ యగుదువు కాన నీ § వెఱుఁగు మిదియ. 93

తే. చుట్టమైనట్టి ధర్మాత్మ జుండు మదిని
నెంత బరువు మూఁపున వహి యింప నేర్తు
వని నినున్ నమ్మి క్రతుభార మును వహింప
నిచ్ఛగించుచున్నాఁడు విం టే ముకుంద! 94

తే. తమ్ము భజింయించు రిపుల నై త మ్మనుగ్ర
హింతురు మహాత్ము లలఘుప్ర వంతు లంత
రాంతరమ్ములఁ దముఁ జొచ్చి నట్టి కొండ
సెలలను సపత్నులన, కద్ధిఁ జేర్చుఁ గాదె. 95

తే. బలియుఁ డేనాటికేని దాఁ బగఱ నొంది
తనకు వశవర్తులను జేసి కొనును, గాని
మనసు విఱిగిన మిత్రు లేమాడ్కి వశ్య
లౌదురే వారి యిష్ట మౌ నటులఁ జనిన. 96

తే. శాత్రవునిఁ జంప సురలకు సంతసంబుఁ
గూర్చు టొప్పదె యని యెంచు కొందు వేని
యజ్ఞమే వారలకు విందు లమరఁ జేయుఁ
గానఁ గ్రతువును జేయింపఁ గడఁగు టొప్పు. 97

ఆ. అగ్నులందు వేల్చి నట్టి హోమద్రవ్య
మమృత మంచుఁ జెప్పి రఖిలబుధులు
మందరాద్రిఁ గడలి మథియించి రనుగాథ
కేవలమ్ము సురల కీర్తికొఱక. 98

క. మానార్హకు మేనత్తకు
తా నీసుతుఁగాతు నూఱు తప్పులదాఁకన్
నే నభయ మిచ్చితిన యని
నీ నెఱపిన తొంటి ప్రతిన నిలుపుకొనఁ దగున్. 99

ఆ. ఉత్తమునకు వాక్య మొక్క తెఱం గగు
వాఁడి యయ్యు బుద్ధి వఱలు మృదుత
వేఁడి యయ్యు మనసు పీడింప దన్యుల
శౌర్యసరణికృతము శాంతియుతము. 100

తే. తొలుత దయతోడ శపథంబుఁ బలికినాఁడ
నవధిలోపల నతనిపై నలుగఁ దగునె?
తీఱి యలుగుచు నపకీర్తి దెచ్చుకొనకు
భానుఁ డెపుడేనిఁ దప్పునే పగటిచేర. 101

తే. వలతి మిన్నలు వేగుల వారు తీర్థ
పదములఁ జరించి శాత్రవ పార్థివావ
గాళిగాంభీర్యముల నెల్లఁ గనఁగనేరు
రంతవఱకు నిరీక్షింప నగును నీకు. 102

క. వాసి ననుత్యాత్రిపద
న్యాసయు మఱిసన్నిబంధ నయు సద్వృత్తి
వ్యాసక్తయును నపస్వర
భాసిలునే? రాజనీతి వ్యాకృతిపగిదిన్. 103

సీ. మఱియు నొక్క రహస్య మెఱుఁగింపవలయును
శత్రుదేశనివాస చతురులఁ బర
మర్మజ్ఞులను స్వీయ మర్మంబు లొఱు లెఱుం
గక యుండఁ జరియింపఁ గలుగువారి
నరిదత్తవేతను లౌ చరులను జేర్చి
మన మిచ్చు భృతిఁగూడఁ గొనఁగ వారి
నొప్పించి వారిచే గొప్ప నేర్పొప్పఁగాఁ
బరరాజమంత్రుల వ్రాలు సృష్టి
తే. వెలయఁ జేయించి శాసనముల లిఖించి;
నృపుని సన్నిధిఁ జేరిచి రిపుల కిట్లు
సహకరించెడివారని స్పష్టపఱచి,
సచివనృపులకు భేదమ్ము సలుపవలయు. 104

తే. బహునిపుణులైన చారులఁ బంపి, పొందు
పుత్రి యజ్ఞంబు కై వచ్చు [illegible]
యుద్ధసన్నద్ధులై రాఁగఁ బ్రోత్సహించి
చేర్పు నీ మిత్రులను యుధిష్ఠిరుని పురికి. 105

తే. అర్ఘ్యవిధులను ధర్మరా § జప్డు పూజ్యు
నిన్నుఁ బూజింప నోర్వఁగా § నేరనట్టి
చపలులును మత్సరులు నైన § శత్రునృపులు
తామె కయ్యంబునకుఁ గాలు § ద్రవ్వఁగలరు. 106

కం. కాకములచేతఁ బెరిఁగిన
కోకిలఁ దన్నెఱిగి కరట § కూటము విడదే
శ్రీకరుఁడు చైద్యుఁ డైనన్
బ్రాకటసుజ్ఞాను లపుడ § పాయుదు రతనిన్. 107

తే. సహజచాపల దోష దృ § గ్జనితగర్వ
మొంది దుర్బలపక్షంబు § లూని రిపులు
పర్వి నీ పయి నీ దురా § పప్రతాప
వహ్ని కగుదురు సమి శల § భములగములు. 108

తే. అనుచు నయమార్గమున దుర్గ § యార్గళముగ
వినుచు స్పష్టార్థ మగు నుద్ధ § వుని హితోక్తి
దన యెద వసించు శ్రీయును § దాను మాత్ర
విని స్వపీఠంబు నుండి లే § చెను మురారి. 109

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్యప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
శ్రీకృష్ణుఁడు బలరామోద్ధవులతో మంత్రాలోచనము
చేయుటయు, బలరాముఁడు స్వాభిప్రాయముఁ
జెప్పుటయు, శ్రీకృష్ణున కుద్ధవుఁడు స్వాభి
మతంబు నెఱింగించుటయు ననెడి
ద్వితీయాశ్వాసము
సమాప్తము.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

తృతీయాశ్వాసము

—*—

—* శ్రీకృష్ణుని ప్రస్థానవర్ణనము *—

క. ధనపతిదిశ విడిచి యగ
స్త్యుని మార్గము చేర తపను § చొప్పున యుద్ధా
భినివేశ ముడిగి హరి యొ
య్యన నింద్రప్రస్థనగరి § కరుగఁగ వెడలెన్. 1

చ. జగములకున్ బవిత్రిత నొ § సంగఁగఁజాలుచుఁ గ్రాలునట్టి యా
తిగ వెలుఁగున్ నిజాంఘ్రులను § దెంపునఁ బూజ్యులకెల్లఁ బూజ్యుఁడై
తగియెడు వెన్ను దాఁకదు గ § దా నెఱ పున్నమినాఁటి చందురున్
మిగుల హసించు బల్సిరుల § మైకొను ఛత్రమతండు దాల్చుటన్. 2

ఉ. తామరతూండ్లలోని నును § దారములన్ బలెఁ దెల్లనైన విం
జామరజోయి వెన్నడిమి § చక్కని నెక్కొనియున్న నీరద
శ్యాముఁడు శౌరి పొల్చె దివి § జాపగ రెండు తెఱంగులై పడన్
గోముల మించు సంద్రమున § కున్ సరివచ్చు చకచ్చకద్ద్యుతిన్. 3

క. మకుటగతమణులఁ జిత్రా
ధికకాంతులు వొలయ వాసు § దేవుఁడు బహ్వగై
రికధాతురూషితశిలాం
శుక మగు గోవర్ధనాద్రి § సొంపు వహించెన్. 4

ఉ. వావి శ్రవోయుగంబున వి § భాసిలు బంగరు కుండలంబులన్
జానగు పచ్చరా మిసమి § సల్పయిఁ గ్రమ్మఁగఁ బేరురమ్ము బా
ల్యాన నతండు నెమ్మిపురి § యందపుఁ బేరు లలంకరింప నిం
పూనిన నాఁటి వైభవము § పొందెనె నేఁడు ననం గనంబడెన్. 5

క. కవ్వపు మలతల చివురుల
మవ్వంబుగ సాన తిరుగు § మణుల రుచులనన్
నివ్వటిలు నంగదంబుల
వివ్వచ్ఛుని మేనమఱఁది § వెలసె సొగసులన్. 6

క. ముంజెయి మురుగుల కెంపుల
కెంజిగి సహజారుణంపుఁ § గేల్గోళ్లందున్
గంజాక్షుఁ డసురపేరుర
ముం జీల్పన్ వెడలు రుధిర § ముం బురణించున్. 7

క. దివి, యిరువాకల గంగా
స్రవంతి ప్రభవించి పాఱు § సరణి వినీల
చ్ఛవి శౌరి యక్కు మిక్కిలి
సవురుం గనె మంచిముత్తె § సరి ధరియింపఁ. 8

చ. జలధి మథింప మున్ను జల § సారముగా జని గన్న కౌస్తుభో
జ్జ్వలమణి కాంతిసంతతి దె § సల్ గలయన్ బ్రసరించి మించ న
య్యలఘుఁడు దాల్చె నందు జగ § మంతయునుం బ్రతిబింబితంబు నై
చెలఁగెఁ దదీయకుక్షిని వ § సించు జగమ్మని భ్రాంతి గొల్పుచున్. 9

చ. హరి మొలిత్రాడునుండి దిగి § హజ్జలపజ్జకు వ్రేలు ముత్తెపున్
సరము, గురుప్రభావిసర § సంపదకుం గడుఁ దావలంబ యై
కరము వెలింగె నయ్యనఘు § కాలిని బొట్టనవ్రేల బుట్టి పై
కిరవుగ నెత్తు లేచి ప్రవ § హించెడి తుంగతరంగ గంగ నాన్. 10

క. హరినీలమణిద్యుతుల రు
చిరమై యరదళపుఁబసుపుఁ § జేలము గల యా
మురవైరి తమ్మిపుప్పొడి
తరఁగల పైఁ దాల్చు యమునఁ § దలఁపగఁ జేసెన్. 11

తే. చక్కఁ గై సేసికొన్న యా § శౌరి మేన
నెల్లఁ బొడమిన లక్ష్మి దా § నెల్లరకుఁ బ్రి
యగనె యౌట యుత్తంబ య § నన్యకాంత
యౌ నితరలక్ష్మి హరి యుర § మందె యుండె. 12

క. విరివి గల యురమునందున
సిరి యొకతె వసించి మిగులఁ జెలువము నిడఁగా
నరుసింప జగం బెల్లను
బెఱ సిరి మురహరుని మేన వెలసె సతంబై. 13

క. అసురపతి ప్రాణవిసరము
పసలడఁచిన గోళ్ల యాన వాళ్లన్ గాతి
న్యసరణుల వెలయు గుబ్బల
మిసిమి యెసఁగ నుండి రన్ను మిన్నలు చుట్టున్. 14

క. ఉరువును నెత్తుం గల కుచ
భర మాకర్షింపఁ బలుచ పడి నెన్నడు మా
కరిణీ యానల కొప్పెన్
గరమున్ వంగెడి నయంబు గనెనో యేమో? 15

ఉ. ఎవ్వతె నెవ్వతెన్ వలపు లీనఁగ, నోరగ శౌరి చూచునో
యవ్వగలాఁడి సిగ్గు మెయి నౌదలఁ గ్రిందికి వంచునంతలో
నెవ్వగ లెచ్చ నవ్వరమ ణీమణి లీసున దాని జూచి మై
నొవ్వగఁ గొట్టుచుండుదు ర నూనకటాక్షశరాళి నాతనిన్. 16

ఆ. నల్ల యగిసిపువుల నుల్లసం బాడెడు
దితిజరిపుభుజంబు తేజు గాంచె
చక్రధాళధళ్య చయము న ర్తింపఁగా
మేలి సుతుల యమున జాలు వోలె. 17

తే. పగతుర యొడళ్ల మర్దింపఁ బటిమఁ దనరి
యుర్వి సర్వత్ర విజయంబు లొసఁగఁజాలి
నిత్యసాన్నిధ్యవిభవంబు నెగడి మిగుల
మోదమున కవుఁగాదె కౌ మోదకి గద. 18

తే. సహజసత్వాఢ్యుడై నట్టి శౌరికి గజ
హయరథాదిబలంబుల జయము లరుదె
యైన నరి యసురులఁ గొన నాటితేఱు
నందకమునకె యన్వర్థ నామ మబ్బె. 19

తే. చేతఁ బట్టంగ నెవ్వని ఽ చేతఁగాక
గుణము నెవ్వాని పీ న్వజ్జ ఽ కుం గడంక
కార్యములఁ జేర్పకుండెడి ఽ ఘనసుహృత్తు
వలెను శార్ఙ్గంబు హరి పజ్జ ఽ వచ్చి నిలచె. 20

ఉ. నీలపయోధి చెంగటను ఽ నిల్చిన హంసముఁ బోలి పాంచజ
న్యాలఘుశంఖ మచ్యుతుని ఽ యండకుఁ జేరి సమీరడింభకున్
హేలమెయిన్ గ్రహించి విని ఽ పించెను గానము వీనువిందుగా
నీలఘయోదబృందరమ ఽ ణీయగభీరనినాదరీతులన్. 21

తే. ఇష్టసిద్ధిని స్సాధించి, ఽ యెల్లదిశల
కడ్డు లేక చరించుచు ఽ నరుగు పుష్ప
మను రథంబు మహారథుం ఽ డయ్యు హరి వ
సించెఁబుష్యస్థితేందుని ఽ చెలువు గాంచి. 22

ఉ. యాదవరాజసింహుని ధ్వ ఽ జాగ్రమునన్ వసియించుచున్ మణీ
మేదురమేదినీస్థలిని ఽ మేన్ బ్రతిబింబితమైన వైనతే
యాదిమపక్షిరాణ్మణి ర ఽ యంబున గూఢపదాన్వయమ్ములన్
ఖేదిలజేయుఁ గ్రిందిభువి ఽ కిన్ బఱతెంచు నటంచుఁ దోఁపగన్. 23

చ. మురియుచుఁ బైనమైన యదు ఽ పుంగవు దుందుభి నుద్భవించు ని
ష్ఠురరవ మద్రులన్ బగులు ఽ చున్ మఱి యన్యరవంబు లందునన్
గరము విలీన మయ్యె ఘన ఽ కంధిజలంబులయందు నాపగో
త్కరసలిలంబు లెల్ల విది ఽ తమ్ముగ లీనము లౌటఁ జూడమే. 24

ఉ. లోకము లన్నిటిన్ గడుపు ఽ లోఁ గను గందక తార్చి ప్రోచు సు
శ్లోకుఁడు వెన్నుఁ డెయ్యెడలఁ ఽ జొక్కపుటజ్జల నిల్పు నయ్యెడన్
ప్రేఁకనఁ గ్రిందికిం దిగెడు ఽ వేతలలన్ శ్రమ మాన్ప మూఁపులన్
బై కెగయించి మీటుఁ గద! ఽ పన్నగభర్త రసాతలంబునన్. 25

క. తోరణము లున్నతనములే
యై రాజిలు, కాని పడగ ఽ లవిరాయ నటుల్
సారె కవి వంచి జోదులు
శౌరి ననుగమింత్రు ఫలము ఽ సారనయుబలెన్ 28

ఉ. చామనచాయఁ గావిరుచి § జానగు నేన్గుల దానవారి, స్వ
ర్ణామలభూరజంబు దడి § యన్ బలు నెమ్మిపులుంగుపింఛపున్
శ్యామలకోమలారుణపి § శంగరజంబులఁ బోల నిన్నప
ట్టా మునుఁగన్ జరించెను గ § డంక రథంబులు నుగ్గు చేయఁగాన్. 27

ఉ. ఏపగు నష్టలోహముల § నిద్ది ప్రతిష్ఠిత మన్న కీర్తి న
ష్టాపద మెందుఁ దద్ధరణి § సైంధవరింఖల రేఁగు ధూళియున్
బ్రాపును గాంచ దుద్ధతుల § పైఁబడ దింత మహాజనంబు పై
నీపథ ముత్తమంబు గణి § యింప విశిష్టగురుత్వశాలికిన్. 28

చ. కడుజతనంబుతోడఁ దుర § గంబుల రౌతులు పట్టి నిల్వ ముం
దడుగుల నెత్తి త్రోవ కొక § యంతరమై చను ధీరదంతులన్
గడచి చనంగఁ గోరు నటు § గాధొకొ యెంత గురుత్వమేదురున్
గడిచి పురోగమింపరాకొ § కార్యవిదుల్ దమ కడ్డ మైనచోన్. 29

ఉ. ఆఁపగరాక పర్వెడు హ § యంబులఁ గళ్లెములన్ బిగించి తా
మాఁపిన పాదిమిన్నులు, ము § దంచితరీతుల దుమ్ముతోడఁ గ్రీ
డాపరులైన బిడ్డలను § డాయుచు వైశమ కన్నతల్లు లా
యాపథమందునుండి కడు § నాదట నెత్తుకపోయి రయ్యెడన్. 30

ఉ. చిన్నతనంబునుండియు, న § శేష మెఱింగినయట్టివారలున్
వెన్నుని జేరి కన్గొనఁగ § వీథిని వీథిని మూఁగి రెంతయున్
తిన్నగఁ గూర్మి మొల్కగొని § తీవలు వారెడి పట్ల నిత్యమున్
గన్నులఁ గన్న వస్తువనె § గాంతురు నూతనవస్తువట్లొగిన్. 31

మ. ఇసుముం జల్లిన నేల రాలనటు నెం § తే లెక్కకున్ మీరు పూ
రసమూహంబుల రథ్య క్రిక్కిఱియజా § లన్ మెల్లగాఁ దేరు వోన్
లసమాదాంచితవైభవం బెసఁగు ప్రో § ల న్విందుగాఁ గాంచు చ
క్రి సమీక్షింపఁడు స్వీయ మౌ రథము నే § గెన్ మెల్లగా నంచహో!. 32

—* ద్వారకా పుర వర్ణనము *—

ఉ. ద్వారవతీపురీవరము § బంగరుకోటలమేటి డాలు ది
గ్వారము దాఁకఁ బచ్చని చొ § కాటపుఁ దేజులఁ గూర్పఁగా నకూ
పారజలంబునుండి బడ § బావదనోజ్జ్వలకీలి యెయ్యెడన్
జారుతరంబుగాఁ బసుపు § జాయలనీనెడి యట్లు దోఁచెడున్. 33

తే. భూమిభృన్మౌళి లెలసిన § మొదటి తావు
జలధితరఁగల చుట్టూరు § నలఘుమూర్తి
పుడమికిని బ్రతికృతియనఁ § బోలు బ్రోలు
ధాత సృష్టించి కుశలుఁడై § తనరినాఁడు. 34

ఉ. సంతత మభ్యసింపఁ గొన § సాగిన నిర్మితి కౌశలాన ధీ
మంతుఁడు విశ్వకర్మ లస § మానవిధానము మేరగాఁగ న
త్యంతము సృష్టి చేసె నని § యాడఁదగుం బురివేల్పుటిక్క య
శ్రాంతవినిర్మలాబ్ధిముకు § రప్రతిబింబము లీల దోఁచెడున్. 35

ఉ. అంకమునందు నిల్పి తన § యన్ నగరీవరకన్య శేషప
ర్యంకున కిచ్చి పెండిలిని § రంజిలఁజేయు ముహూర్తమందుఁ బ్రే
మాంకముగాఁగఁ గూఁతునకు § నంబుధిరాజుపకంఠసీమ శో
భాంకురముల్ జెలంగు మణి § హారము లిచ్చిన మచ్చ పెట్టిదో. 36

క. చలియించు నలలఁ బయిపయి
తొలుకాడెడు సంకుగముల § తోఁ బ్రాకారం
బొలయుఁ బురి; పెక్కు రిక్కల
వెలయు సుమేర్వద్రిసాను § విధమునఁ దోఁచున్. 37

మ. పురిలో నంగడివీథులందు బలు ప్రో § వుల్ చేయఁగాఁ బడ్డ భా
స్వరరత్నంబుల నంబునిర్గమతతుల్ § సంద్రింబునం జేర్పఁ ద
స్కరుఁడై వానిని బ్రోవుచేసికొని గ్రాం § చం గల్గె రత్నాకర
స్థిరనామం బిపు డబ్ధి; తొల్తఁ గలదే § చెన్నైన యాపేరెటుల్. 38

క. నీరు స్రవింపఁగఁ గాంతిన్
వారింపఁగ నురువు మణుల § వార్నిధివీథిన్
చారుకరంబుల నెండకు
నాఱఁగ నాఁ దల్పతలము § నందుం బఱచెన్. 39

ఉ. కోటను గాచు సున్నతపు § గోడల యెత్తును గెల్వఁ గోరికల్
వాటిల దవ్వునుండి పర § వళ్లను ద్రొక్కుచు లేచు నూర్ము లే
పాటున గోర్కె తీర్పుకొనఁ § బాటవ మింతయు లేక సిగ్గుతోఁ
జీటికిమాటికిన్ లయముఁ § జెందుటఁ జూడమె నేఁడు నాఁడునుల్. 40

ఉ. లోనఁ బ్రవేశముం గొనఁగ । లుబ్ధమతిన్ గుతుకంబుతో రయం
బూనుచు వారిద మ్మొకఁడు । హుమ్మని కోటపయిం జనంగఁ ద
న్మానితకుడ్యభాగములు । మత్సరతన్ దను నడ్డగింప, బల్
ధ్వాన మొనర్చి వేగ జడి । వాన నెపంబున నేడ్చు నివ్వలన్. 41

తే. మాకు ద్వారావతీవధూ । మండలికి వి
భేదకం బగు గుణము క । ల్పింపు మనుచు
నచ్చరల్ గోరఁదన ప్రజ । కపుడ మనువు
తెప్పపాటు ఘటించె గు । ర్తింప వేఱ 42

మ. ఇవపుంజాయల వేల్పుమే ల్పనల నె । ంతే లీనమై భేద మిం
త విలోకింపఁగరాని స్ఫాటికమణీ । నానోచ్చసౌధంబు ల
త్సవ మొప్పంగను నెక్కి ద్వారకపురిన్ । ధన్యాంగనారత్నముల్
దివిజాంభోరుహపత్రినేత్రలవలెన్ । దీపింతురి రే లన్నిటన్. 43

చ. జలధరమండలంబు తమ । చక్కి కధఃకృతమైన నున్జలం
బులఁ బరిపూరితంబు లయి । పొల్చు జగా నెలజాల కట్టనం
బులఁ దగు నేలలన్ దనరు । పున్గను సౌధతలంబులన్ విరా
జిలు జలమార్గముల్ ప్రతిని । శీధిని వారక ద్వారకాపురిన్. 44

ఉ. అందలి గేహినుల్ సురత । మప్పుడు సిగ్గున దీప మార్పియున్
గొందురు భీతిచంద్రు వెలుఁ । గుల్ మది జాలసమాగతంబు లై
మందిరపున్ విదూరమణి । మండితభిత్తులఁ బిల్లికన్నుచాల్
చందమునన్ భయప్రదవి । లాసము లై ప్రసరింపఁ గాంచుటన్. 45

ఆ. యువకు లిండ్ల గోడ । ల వెలయు నున్నులఁ
జిత్రములను వ్రాయఁ । జేతగాక
తామె ప్రతిఫలించి । తమ గోడల సజీవ
చిత్రరీతిఁ బురిని । జేయు చంద్రు. 46

ఉ. అచ్చపుఁ బైఁడికాంతి గల । యాపురయౌవతదేహలీలలన్
వచ్చనె వేఱ నేయ నను । బంగరు కంబములందు నీడలై
చొచ్చుటఁగాని క్రొమ్మరుల । క్రుక్కుచు బాందిమఁ గ్రక్కుచెక్కుతే
యచ్చుగ వజ్రదర్పణము । లట్లగుటన్ భిద గొంత యేర్పడున్. 47

క. పురి మేల్గిముల గడపలు
మరకతనిర్మితము లౌట । మఱి ముంగిళ్లన్
వఱలిన డాల్ గోమయ మని
పౌరి గోమయమునను నలుకఁ । బూనరు ముగుదల్. 48

తే. బర్హములు వ్రేలఁగాఁ జూలు । పట్టెలందు
నెమిళు లట నొక్క క్షణమేని । నిలుచువేళ
మరకతశ్యామతృణమనో । హరము లైన
చూఱులఁ దనర్చు లేవ సౌం । పారు నిండ్లు. 49

సీ. బరువైన దూలాల । భరియింపఁ బృథులకు
లంబు లయ్యును నిస్తు । లంబు లగుచు
లలితవితానమా । లాపినద్ధము లయ్యు
నవితానతానిల । యంబు లగుచుఁ
జతురకళారహ । స్యవిచిత్రముల యయ్యు
ద్వారాదులను సచి । త్రమ్ము లగుచు
శతసహస్రజనప్రి । చార ముండిన విశా
లము లయ్యు భూరి శా । లంబు లగుచు

తే. నఘటనాఘటనాకర్త । యైన వాసు
దేవుఁ డేలెడు ద్వారవ । తీపురమున
వసతిగృహములు తీరుల । వసతు లనఁగఁ
గీర్తి కెక్కును సౌందర్య । మూర్తులగుచు. 50

ఉ. తీవిగ నింటిముంగిట ఘ । టించిన కుడ్యములందు గూఁడులన్
జీవకళల్ తొనంకునటు । చెక్కిన చక్కని పక్కి బారులన్
జేవ మెయిన్ లటుక్కన గ్ర । సింపఁగఁ జూచిన మేను నిశ్చలం
బై విలసిల్లు పిల్లిని జ । నావళు లెంతురు చిత్ర మంచు హా! 51

క. చుక్కల కెత్తగు మేడల
నెక్కుట వృథగాదె? నేల । నెనసియు శశికిన్
ధిక్కారాధఃకరణముఁ
జక్కఁగఁ గావింత్రు వదన । జలజములఁ జెలుల్. 52

గీ. రమ్య లంచుఁ బతాకికా § ప్రాప్తి గల వ
టంచును వివిక్త లగుట రా § గాభివర్ధ
ను లనుచు, నమద్వశీక ల § న్పు లలనాళి
సరిగ వలభుల సేవింత్రు § పురిని యువలు. 53

చ. జతనము లేకయే సహజ § సౌరభమున్ వెలిఁ జిమ్ముకమ్మ నౌ
నతివల మోములున్ మధువు § లానగరిన్ గల కోడెకాండ్ర సం
హతికిఁ బ్రమోద మూన్ప వ్యతి § హారము పూనె నటే స్వగంధసం
తతులను జిమ్మ కృత్యములఁ § దా మయి యద్భుతరీతి నేమనన్. 54

చ. పురిని విహారవేదికలఁ § బొల్పుగ నిల్పిన మత్తవారణో
త్కరముల వ్రేలు గూఁడుల స § దా వసియించెడి పుల్గు మొత్తముల్
సురుచిర మందిరాలఁ గడుఁ § జొక్కుచు దంపతు లాడు పల్కులన్
సిరు లొలుకన్ వసించుటను § శిష్యగణ మ్మయి పొల్చు వారికిన్. 55

ఉ. సన్న జిలుంగుఁ బయ్యెద లె § సంగును బైనను మాటెకాని యా
యన్నుల గుబ్బదోయి హొయ § లంతయుఁ గన్నులఁ గట్టినట్టు లై
యున్నవి యంబరంబు లవి § వ్యోమసమత్వము నామమాత్రఁ గా
దెన్నగఁ నర్థమందును వ § హించుచు మించును ద్వారకాపురిన్. 56

చ. కుటిలత సుంత గైకొనక § కొంచెము నేన్ మరియాద వీడకె
ప్పటికిని పంకసంకలిత § పద్ధతి గాంచక ప్రాంచదాయతి
స్ఫుటగతు లై బెడం గడరుఁ § బ్రోలి వినీతపథంబులందు నె
చ్చట నొక యింత జాఱ కని § శంబును నేఁగుదు రప్పురిన్ జనుల్.

శా. తన్నే చూడుఁడు తన్నుఁ జూడుఁ డని మా § త్సర్యంబు లేపార సం
పన్నిరేజదళాక్షి సోయగములన్ § బాటించు పౌరాంగనా
ళి న్నాళీకభవుండు చేసి మును క § ల్పించెన్ సిరిన్ వజ్రకి
టౌన్నత్యంబున నన్నవాదు నెటొ పా § యం గల్గె నీనాఁటికిన్. 58

ఉ. ఆపురివారి కాత్మ నుద § యం బగు కోరికి యెట్టిదేని యా
రూపున నశ్రమం బపుడ § రూఢిగఁ జేపడుఁ గల్పవృక్షరే
ఖాపటలీప్రభావములఁ; § గన్గొనియేనియు వారి వైభవ
శ్రీపరిపాటి యూహ మొన § రింపఁగ నైన నసాధ్య మేరికిన్ 59

తే. ఆత్మసౌధప్రదీప్తుల § నలమి దిశల
సకల కళ లూని, రేవతీ § జాను లగుచు
రౌహిణేయుండు మఱియును § రోహిణీశుఁ
డాపురంబున వసియింతు § రనవరతము. 60

క. బాణుని రణమున నజగవ
పాణి గెలిచినట్టి చక్ర § పాణికి సుతుఁడై
రాణఁ దను వెనసి సుమనో
బాణుఁడు పురిఁ దిరుగు శస్త్ర § పాణి యయి ధృతిన్. 61

తే. శివమరుత్తులు సేవింపఁ § జిరము హరికి
వాసమై, రత్నకాంతులు § పైకిఁ జిమ్మ
జలధినుండి ద్వారక మేరు § శైలతటగ
తామరావతిఁ బిల్చుఁ గ § య్యమున కేమొ. 62

గీ. వర్ణకాంతులఁ జెన్నారు § వనితను బలెఁ
బురిని, నునుకాటుకల నల్పు § పొల్పు గాంచి
వృత్తహృద్యత గని జగ § ద్విదితతిలకుఁ
డైన హరి తిలక మటు సొం § పలరఁజేయు. 63

ఉ. మేడల గోడలన్ వెలయు § మేదురవజ్రపుధాళధళ్యముల్
గూడి చరింప సౌరపతి § కూరిమి బల్విలుమేటి చాయ యన్
బోఁడిమి, దేవసేనలను § బోలి యరిన్ భయపెట్టు తూరుపున్
వాడను జేరె శౌర్యనిధి § ద్వారక నారయుచుం గ్రమంబుగాన్. 64

మ. జలజాతోద్భవు మోముఁదమ్ముల నొగిన్ § జన్మించు వేదాల మం
జులశీతాంశుకిరీటమస్తకజటా § జూటోద్గతాంబూర్మిలన్
జలజాక్షాంగకజాతజాత మగు వి § శ్వప్రాణులన్ బోలి యా
నలినాక్షోరుచమూతతుల్ వెడలె స § న్నాహంబుతో ద్వారకన్. 65

చ. హయముల మోములన్ వెలయు § నట్టి ఖలీనము లొండొకంటి పై
రయమున రాయ హేష లల § రంగను ముందటికాళ్ల నెత్తి ని
శ్చయముగఁ బర్వఁబోవఁ గని § సారెకుఁ గళ్లెములన్ బిగించి యా
హయములఁ బట్టి యాశ్వికజ § నావళి గాసికి నోర్చి రెంతయున్. 66

తే. చిమ్మచీఁకటి దివ్వెచేఁ § జెదరునట్లు
జనసమూహముల్ కర్ములకు § జడిసి పర్వ
నెట్టి యిఱకటములులేక § యిభబలములు
పురిని వీథులవెంబడి § నరుగఁ గలిగె. 67

మ. పురి ద్వారంబును దాఁట హస్తినఖముం § బొంకంబుగా నెక్కి తే
ర్లు రయం బొప్పఁ జరింప సారథులు ధీ § రుల్ వాగెలన్ బట్టుచున్
గరమున్ లాఁగ దురంగమంబుల మెడల్ § కై వైపు, వక్రింప, సు
స్థిరయుగ్మంబులతో రథాలు సమధా § త్రిన్ జేరె భద్రంబుగన్. 68

తే. భర్త కృష్ణుండు పరదేశ § వసతి గనఁగఁ
బ్రాణవల్లభ ద్వారక § బాహువీథి
భూషణము లైన సైన్యముల్ § మున్ను డుల్చి
ద్వారకాత్వంబుపై కోర్కె § వదలఁ బోలు. 69

— సముద్ర వర్ణనము —

క. నీరధి కవ్వల యొడ్డునఁ
గారాకుల నల్పుబల్పు § గలుగు వనాళిన్
శౌరి గనె సతము తరఁగలు
పారమునకుఁ గొట్టు నాఁచు § పస మిసిమివలెన్. 70

సీ. నవనవోల్లసదనూ § నప్రభావిసరముల్
చెలువొందునట్టు ల § చ్చిని ధరించి
కనువిందు లైనట్టు § ఘనతరంగములచే
వరలెడి యొడ్డుపై § వసతి గలిగి
సజలనీరదశ్యామల § సామ్యంబులం గను
చ్చామనచాయ బ § లొప్పరు గాంచి
పుట్టిన దాదిగాఁ § బొలుపులు నేపార్ధు
ధారులతాసతీ § సమితి గొల్వ
తే. నల్లని భూర్భువస్స్వచక్రవ § ర్తులును తనదు
శతసహస్రలసన్మూర్తి § పరణి గాఁగఁ
జూచ్చెనట్టి వాసుదేవుంతు § న్నాబగు తెలుఁగు
మహితవిభవాభిరాముఁడై § మాన్యదృష్టి. 71

ఉ. భూమిపయిన్ సదా పొరలు ♦ భోరన నాఱుచు దీర్ఘవీచికా
స్తోమభుజాఖ్యకేతువులఁ ♦ జోరముగాఁ గడుఁ గ్రిందు మీఁదుగా
వేమఱుఁ ద్రిప్పుచుండుఁ, గడు♦విస్తృతి నుర్వులు గ్రక్కు నెన్నియో
జాముల నొందు నంబుధి; య♦పస్మృతిరోగి మదిన్ స్ఫురింపఁగన్.

చ. కడుపును నిండఁగా నమృత ♦ ఖండములైనఁ దినంగవచ్చు నా
జడధి స్వకుక్షి నిండినను♦జంద్రమయూఖము లాబకొల్లి దాఁ
గుడువఁగఁ గుక్షి యుబ్బినది ♦ గొబ్బున గ్రక్కినఁ దిన్నదాని ని
య్యెడ నని వెన్నుఁ డెంచె దరి♦నెల్లను గప్పిన ముత్తియంబులన్.

శా. సాటోపంబుగ నెల్ల దిక్కులను గ ♦ ర్జారావముల్ విన్పి వ
ర్షాటోపాన జగాల ముంపఁ గల నీ ♦ రర్పించు మేఘాలు బ
ల్వాటం బౌ నొక చిన్న కోన జల మా ♦ స్వాదింపఁగాఁ బెద్ద ము
న్నీటన్ గాంచెను దృశ్య మొక్కటి జగ♦న్నిర్మాత ధీరాత్ముఁడై. 74

ఉ. అచ్చటనుండి తీసికొని ♦ యచ్చటికే మరలించు నీతి తీ
ఱచ్చుపడంగ నంబుదము ♦ లబ్ధి గ్రహించిన నీట లబ్ధికే
యిచ్చు నదీవిధంబుల; ము ♦ నీంద్రులు నైగమసంప్రదాయముల్
పొచ్చెము లేనటుల్ స్మృతులఁ♦బూన్తురు వేదము త్రోవఁ బోవఁగన్.

చ. దెస దెస గల్గు వస్తువుల ♦ దీవుల నెల్లెడ విక్రయించి యా
వసుధ నలభ్యమైన విలు ♦ వల్ గల నూతనవస్తుజాతముల్
వెసఁగొని యోడలం దునిచి ♦ వేడుకఁ గ్రమ్మఱు నోడబేర్లులన్
బిసరుహగర్భుఁ డారయుచు♦వేమఱు వారిని బ్రోత్సహించెడున్. 76

ఉ. అంబుజగర్భు సేవకయి ♦ యంబుధిలోపలినుండి సర్వవ
ర్ణంబులు వేగ వెల్వలికి ♦ రా గమకించి విరోధిపక్షిరా
జంబు శిరంబు గాంచి నతి ♦ సల్పుచు నూర్పుగముల్ విడంగ సం
ద్రంబున లేచు వీచులు ప ♦ తాకవికాసము లయ్యె మెండుగన్. 77

క. తొలి తన, కుఱువను నెజ్జన్
జెలువారఁగఁ బండు శౌరిఁ ♦ జేరఁగఁ గని యి
మ్ముల నాపద్బంధుం డని
జలధియు నెదురేఁగుఁ దరఁగ ♦ జాల్ బాహులు గాన్. 78

క. ఏలావనముల విడివడి
చాలన్ సౌరభము లొంది జలకణగణమున్
బాలించి జలధి తెమ్మెర
లాలించుచు వెన్ను చెమట లను, నింకించున్. 89

తే. చాల నెత్తైన తాళవృ క్షవనమందుఁ
బరఁగి గేదంగులకును బా పటల దిద్దు
వాయు సంచారతీరపా ర్శ్వములయందుఁ
గూరుచుండిరి హరి సైన్య శూరవరులు 80

ఉ. వారలు నారికేళఫల వారము లానుచుఁ బచ్చిపోఁకలన్
సారెకు మేల్ రసంబుల ప సం దిలకించుచు జాను క్రొమ్ముడుల్
చారులవంగసూనపుస్ర జంబులచేత నలంకరించుచున్
వారిధికిన్ బ్రియాతిథిజ నంబులుబోలెఁ జరించి రయ్యెడన్. 81

సీ. ఇది యొక్క గుజ్జంబు నెన్నఁడో గనె మున్ను
వేవేలు గుజ్జముల్ వెలయు నిచట
దీని భూభృత్తు మ ర్దించెఁగదా మున్ను
భూభృత్సమితి గెల్చి బోవు నిద్ది
తొలుతఁ గలిన లచ్చి తొలఁగఁగా మను నిద్ది
సంతతస్థిరలక్ష్మి జరుగు నిద్ది
యొక తీరమును దాఁట కుండుఁగదా యిది
నెల్ల తావులఁ జరి యించు నిద్ది
తే. నీచనీచప్రదేశాంత నిలయ మైన
సాగరం బిద్ది మేల్త్రోవ నేగు నిద్ది
వారిధికి వాసుదేవుని బలములకును
హస్తిమశకాంతరంబు నిం డారె నపుడు. 82

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్యప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
ద్వారకనుండి శ్రీకృష్ణుని ప్రస్థానముయొక్క
వర్ణనము, ద్వారకాపుర వర్ణనము,
సముద్ర వర్ణనము ననెడి
తృతీయాశ్వాసము
సమాప్తము.

శ్రీ ర స్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

చతుర్థాశ్వాసము

—• రైవతకాద్రి వర్ణనము •—

ఉ. రైవతకాద్రి తోఁచె నెదు § రన్ హరికిన్ హరినీలకాంతిధా
రావృతచిత్రధాతునిచ § యం బయి భూమిఁ బెకల్చికొంచుఁ, బై
పై వడి నేఁగుదెంచు ఫణి § వారపుఁదోరపుటూరుపుం బొగల్
ప్రోవయి రత్నకాంతియుతిఁ § బొల్పు వహించుచు నిల్చెనో యనన్.

ఉ. సానువులన్ మహాశిల లె § సంగఁగ నాపయి యున్నతోన్నత
స్థానములందు నంబుధర § సంతతి సంతతమందు నెల్లెడన్
మానక క్రమ్మి భానుగతి § మానుపఁ బూనిక గొన్న వింధ్యమే
యీ నగమై పునర్జనన § మెత్తెననన్ గిరి యద్ది భాసిలెన్. 2

తే. ఇంద్రనీలంపురాజిగి § నీను సతము
హొన్ను చరియల నునుకాంతి § హొయలు గురియు
నల్లరానిద్దపున్ మురువు § లుల్లసిల్లు
తేఁటిగమి విందులకుఁ బిల్చు § తీవలెల్ల. 3

ఆ. హరి సహస్రశీర్ష § ములఁ గప్పి మిన్నెల్ల
నిల సహస్రపాద § ములను గ్రమ్మి
నెలయుఁ బ్రొద్దు నేత్ర § ములుగా వెలుఁగ న
గంబు తా హిరణ్య § గర్భుఁ డయ్యె. 4

తే. నీరు వెడలంగ తెల్లని § నీరదమ్ము
లలఁతి నుదికిన తెల్లని § యంబరముల
పగిది ధరియించి నగరాజు § నగజ లేని
శర్వు భసితార్ధకాయంబు § సరణి మెఱయు. 5

ఉ. పెంటుల పల్కు తీయముల § వేయు విధంబుల సొక్కి తూలుచున్
దంటతనంబు లెచ్చ దరిఁ § దార్కొనునట్టి పులుంగుజేండ్లకున్
వెంటనె రేకు లెల్ల విడ § విప్పిన తామర తెల్ల వెల్లులన్
బం టయి పట్టుచుండె గిరి § నాథుఁడు చల్లని నీడ లబ్బఁగన్. 6

తే. స్కంధముల నీలకంఠ సం § ఘాతములును
దరువులం దహిహారముల్ § తరళ శాఖి
కాగ్ర బాహువితానంబు § లమర నమిత
రుద్రులను దాల్చినట్టులీ § యద్రి యొప్పె. 7

తే. వ్రేలు నల్లని కలువలు § వీను సొమ్ము
లుగను లొద్దుగ పుష్పొడుల్ § పొలయుచెక్కు
లుగ నులప యుక్తసైకత § రుచులనిచయ
మీను నీరము దాల్చు గి § రీంద్రుఁ డెలమి. 8

తే. అచట రాజీవరాజీవ § శాఖ లలరు
నుష్ణముష తరుచ్ఛాయ § లొప్ప మీఱు
మఱియుఁ గాంతాలకాంతలె § వఱలు సురల
సుదతులకు సోఁకుమూఁకల § సోఁకు లేదు. 9

తే. అమరు లచ్యుతు మెప్పించు § నాశఁ దవిలి
మేరుశృంగాలఁ గొని నిల్పి § నారు గిరిని
నంచుఁ గవివరు లాడు ప § ల్కగునె కల
యంద మౌన్నత్య మిందు నం § దమర సమత. 10

తే. పేరికెక్కిన యొక మేటి § బేరినుండి
వలెను రైవతకమునుండి § ప్రస్థములను
గొల్చి యుజ్వలమణిరాశి § కొదువ లేక
లోక మెల్లప్పుడున్ గొనుఁ § దేఁకువ మెయి. 11

చ. బిసరుహబాంధవుండు బలు § వెట్టల గుప్పుచు మండుచుండ నే
దెస నరవిందబృందములు § దీపిలు నాపృథివీధరంబునన్
బిసములు వంగఁదమ్మిపువు § పే న్నునుఁదేనియ లాని మేన మ
త్తెసఁగుట నెండవేఁడి గణి § యింపవు సొంపవు తేఁటిదాఁటులున్. 12

తే. వేలకోలఁదిని గనులట్ల § విచ్చు పువులు
వెలయు నొక్క మహోర్వీజ § విభుని పజ్జ
రాజితం బగు గండోప§లం బొకండు
సురపతిన్ మ్రోఁయు చౌదంతి § సొంపు నింపు. 13

తే. అరుణుచే జాజువాఱు కా§యముల వెలయు
తరణి హయములు వెదురుఁ గ్రొం § దలిరుటాకు
పసిమి నెసలారు నయ్యద్రి § పచ్చరాల
కాంతి రెట్టించి పచ్చనై § క్రాలు మరల. 14

క. అన్నగమునఁ బన్నగభా
స్వన్నగ వనసీమ, గరళ § వహ్ని యడఁగు ను
త్పన్నపయోదంబులు, సా
రె న్నవనీరంబులంగు§రిసి తడుపుటచేన్. 15

క. ఇను కిరణంబులు వ్యాపిం
చిన నినకాంతోపలములు § చెఱఁగును నిప్పుల్
కన గుణములు పాత్రగుణం
బున బహుగుణితంబు లగుట § భూధ్రము తెలుపున్. 16

ఉ. నిచ్చలు చూచుచున్న మల § నీటులు వెన్నుని కన్నుదోయికిన్
ముచ్చట లీనె నాయెడల § ము న్నెపుడున్ గననట్టి వింత సొ
రచ్చుపడంగ; నట్టిదె క § దా క్షణమున్ నునుఁ గ్రొత్తక్రొత్త సొం
పచ్చుపడన్ గనంబడుచె § యా రమణీయత కెన్నఁ జిన్నెగన్. 17

చ. అనువుగఁ బల్క నేర్చిన వి § హంగములన్ దనరారు తన్నగం
బును మన ముల్లసిల్లఁ గన § మోమును నెత్తిన గోము జూచి యా
వనరుహనాభుతోడఁ బలు § పల్కుల నర్మ మెఱుంగు ప్రోడ గా
వున బలు డాలుకెంబెదవి § పొల్పగు దారుకుఁ డిట్లు వాకొనెన్. 18

—* దారుకుఁడు రైవతకాద్రిని వర్ణించుట *—

తే. ఆవృతామిత సర్వ § దిగంబరుం డు
దగ్రశృంగాప్త గోమూర్తి § నధివసించు
ప్రోడ శీతాంశుకోటి వి§భూషణుండు
నైన నద్రీశుఁ గని యెవ్వ § రబ్రపడరు. 19

తే. పైకి వెల్వడు కాంతులే పగ్గములుగ
నస్తమించుచు నుదయించు నర్కశశులు
పార్శ్వముల వ్రేలు గంటల భాతి మెఱయ
నద్రి దిగ్దంతిలీలల ననుకరించు. 20

క. లసమాననవాంశుకమై
పస గల హరితా సువర్ణ వసుధఁ జెలఁగి యీ
వసుధాధరమ్ము హరితా
లసమాననవాంశుకున్ గరము పోలు నినున్. 21

ఉ. ఇందుని బింబమందు స్ఫురియించెడి కందది ముందె యుండు నా
కందరయంగరాని వెనుకం గల చంద్రునిమూర్తి సౌరశై
లేందుని సానులందు వసియించెడి వారలు కన్నువిందుగాఁ
గందురు సుందరాంగుల చొకాటపు మోముల గోములం బలెన్. 22

ఉ. ఓసముఁ బాపుకోర్కి బతితుండు భృగుస్థలినుండి క్రిందికిన్
వీసమునుం భయంపడక బిట్టు రయంబున దూఁకు భంగి నే
ళ్లీసడిఁ జట్టుబండల పయిన్ బడి శీర్ణముగాఁగఁ దుంపురుల్
వాసిగ నింగి ముట్టి త్రిదివ ప్రమదా స్మరతాప మార్పెడున్. 23

మ. ఒకచో మేఘకదంబముల్ నిలిచి విద్యుత్కాంతకార్తస్వర
ప్రకటానంతరుచిన్ దలిర్చి యసలారన్ జాతకార్తస్వర
ప్రకరాపేతముగా జలం బిడును భాస్వద్భూమవుల్ వేఱ యొం
డొకచో నద్రి పిశంగవర్ణమున సంయోజించి భాసిల్లెడున్. 24

తే. ఇందుకరముల రిక్కల నెత్తి నిలుచు
నద్రి శిరముల జానొందు నాకసంబు
చఱియలం గ్రమ్మి వెలయేళ్ల జలము లనెడి
నమ్మకము గల్గఁ జేయు ననారతంబు. 52

మ. ఒకచోటన్ బటికంపు రాతలుకు చెన్నొందంగ జాల్వాఱి వే
రొకసీమన్ హరినీలరత్నరుచులే పొందంగఁ బైఁ బాఱి, య
ర్కకుమారీజలసంగతిన్ వెలయు గంగాభంగతుంగచ్ఛవి
ప్రకరం బీను గిరీంద్రనిర్గతఝరీపూరం బుదారంబుగన్. 26

ఉ. మేరుసమాన వప్రచయ § మేదుర సన్మణి సాను రాగముల్
శౌర విలాసినీమణుల § చక్కఁదనంబుల గెల్వఁ జాలు నం
భోరుహపత్రనేత్రల స § మూహము వల్లభులందు సానురా
గేరితదృష్టి నిల్పి తమ § కించుట పొందగు నచ్చటచ్చటన్. 27

క. బంగరు రేఖలు సుధ రం
గుం గల యీవెండిగోడ § కొమరారను మే
నం గలయ భూతి మెఱయఁగ
నింగలపుంగంటితోడి § మృడు నిటల మటుల్. 28

క. అతి గురువు, లమిత జరఠము
లతి లంబ పయోధ రాల§సాలసములు సం
తత వసుభృద గమ్యాలు పరి
ణత దిక్కరిక లగు తటుల § నగము భరించున్. 29

ఆ. ఈ సువర్ణ తటము § భాసిల్లు వహ్నిగాఁ
బూచినట్టితరుల § పువ్వులందు
నళులు గప్పఁ గప్పు § లలరెడి ధూమశో
భలఁ దలిర్పఁ జూడు § వనజనయన. 30

చ. వికసిత పుష్ప సంభరిత § విశ్రుత కాంచన భూజ రాజితో
సకల దిగంతముల్ పసుపుఁ § జాయ వహింపఁగ నింగి దాఁకి మే
రు కుధర సానుతుల్య తట § రూఢులఁ దాలుచు నద్రి, కాన త
న్నికటపుదేశమెల్లఁ గను § నిత్య మిలావృత వర్ష సంపదన్. 31

చ. కనులకు వింతవింత లగు § కాంతులు బండు వొనర్ప రోమముల్
దనువుల భాసిలంగ బలు § తావులయందుఁ జరించు లేళ్ళు కొం
డను గల రత్నభాగములు § డంబుగ జంగమరూప మొంది యీ
యనువున గోచరించినటు§లౌను జుమా! గనుమయ్య యచ్యుతా! 32

ఉ. ముప్పది వత్సరాల్ వయసు § మున్నరికన్ గనుగాన నట్టి బ
ల్లొప్పిన యేనుగున్నలు స§ముద్ధతి నాడును దమ్మిపూలతో
నొప్పులకుప్ప లౌ నిజత § లోదరు లొద్దను సిద్ధసంఘముల్
దెప్పరమంది దెందము గ§డింది స్వరంబులనల్పు గానముల్. 33

మ. తమమందుం బడి దైవయోగమునఁ దద్దైన్యంబు వో యుక్త కా
లము వాంఛించెడి వేవెలుంగుదొరకున్ లాఁతుల్ దరిన్ జేర సా
ధ్యము కానట్టి తదీయపావనకళత్రస్థానముల్ గూర్ప నో
ర్పు మెయిన్ దాము వహించు నీశిఖరి నారూఢంబు లౌ నోషధుల్.

ఉ. తేనియ లానఁగా ముసరు తేఁటుల కోటులు కాటు కౌను, బూ
లౌను గనుల్ వనస్పతుల యందపుస్కంధములే భుజంబు లౌ,
వానిని బట్టి వ్రేలఁబడు పల్లవముల్ మృదుపాణు లౌ, నిటుల్
మీనవిలోచనామణుల లీలల నేలెడి నీగిరిన్ లతల్. 35

క. బహు లయ సంగతితో నీ
విహంగములు పాడు, నీప విటపి వనమునన్
విహరించి కలఁచుఁ బవనుం
డహంకృతిని ఘనవితాన మటు నిటు చెదరెన్. 36

ఉ. ఇమ్ములలో వసించు నిధు లే నిగమప్రకరస్థ మంత్రరా
జమ్ములఁ బోలి పాపతతి సంగతిఁ బాపు శుభంబు లోము శా
స్త్రమ్ము లెఱుంగు విప్రుల వి ధమ్మునఁ; దజ్ఞులు చెప్పఁ జిత్త శా
చమ్ము గలట్టి వారెఱుఁగఁ జాలుదు రన్యు లెఱుంగ రింతయున్. 37

తే. ప్రియను బింబోష్ఠి మోము చుం బించు కిన్న
రుం గనుచు మెచ్చు నొక్క తురంగవదను
డతఁడు కుచభారనతమధ్య నతివఁ గౌఁగి
లింపఁ దురగాంగుఁ డరసి హర్షించి మెచ్చు. 38

తే. శైలమందున వెలయు తమాలతాల
వనము నరయుము దట్టమై వనజమిత్రు
కరము చొరనీదు చూడనీ కాననమున
నలరు లమరని యొక లత యైనఁ గలదె? 39

సీ. రమణీయదంతాభి రామాకృతులు వారు
రమణీయదంతాభి రామము లివి
యమలశిలామేఖ లాంతాకృతులు వార
లమలశిలామేఖలాంతము లివి

మణిచిత్రకటకసం | పన్నాకృతులు వారు
మణిచిత్ర కటకసంపన్నము లివి
స్నిగ్ధగండస్థలా | న్వితాకృతులు వారు
స్నిగ్ధగండస్థలా | న్వితము లివి
తే. పృథునితంబసమంచితా | కృతు లుభయము
నగుట నారీలలామ లీ | యద్రిరాడ
ధిత్యకలయందు విహరింత్రు | నిత్య మిచ్చ
కనుగుణంబుగఁ గంటివే | యబ్జనాభ! 40

తే. కొన్ని మాత్రమె మగరాల | గొనబుతున్క
లలము తెల్లని వెండి తా | వులు కొలంది
తడవు క్రిందట మబ్బులు | విడిచినట్టి
బుడగ లుడివోని నీటి సొం | పును వహించు. 41

మ. ప్రియసాంగత్యసుఖంబు నెంచి జనమున్ | వీడ్కొంచు నేకాంత మ
వ్యయమారాగ్నిఁ దపించుచున్ గనుల క్రే | వల్ సుంతమూఁతల్ వడన్
భయమున్ జెందెడి యౌవతంబు గనియం | తన్ నెచ్చెలుల్ చుట్టు మూఁ
గి యిటన్ గాసిలుచుండి రారయుము చ | క్రీ! యాదవోద్ధారకా! 42

ఉ. కీచక వేణు సంతతులఁ | క్రిక్కిఱియన్ జమరీగణంబు పె
ల్లేచిన వాలరోమ మొక | చేనియు ఛిన్నము గాని రీతిగాఁ
బ్రోచుకొనంగ నిట్టునటు | పోవక నిల్చును వాయుపూర్ణ త
త్కీచక రంధ్ర నిర్గమిత | గీతిరవ శ్రుతి ముగ్ధ మై నటుల్. 43

మ. నునుముత్యంబుల డాలు పాల సిరియున్ | బొల్పారఁగా నీరమున్
ఘనముల్ నింపఁగ వాపికాతతిఁ దదం | తర్లీన నీలాశ్మ ఖం
డ నిశాత చ్ఛురికాఽసితాంశువులు గ్ర | స్సన్ స్వచ్ఛ మౌ తజ్జలం
బును నీలీసలిలంబుగాఁ బరిణతం | బున్ జేయు నీ యద్రిపై. 44

ఉ. అందఱకన్న మిన్న యగు | నంబుజవక్త్రి నొకర్తుఁ బ్రేయసుం
డందఱ వీడి చేరఁ జవి | ప్రార్థన సేయఁ దిరస్కరించియున్
డెందమునందుఁ గిన్క విడి | తీవిగ నిందుఁ జరించు భర్తకున్
మందముగాని సౌఖ్య మిడి | మానవతీమణి పొంగు నాత్మలోన్. 45

తే. కెంపు మిన్కులు పయిఁ బర్వఁ గిరణ మొకటి
వేయి వలెఁ దోఁపఁ జంద్రుని వే వెలుంగు
గాఁ దలఁచి పద్మిని నిసిన్ బగంటవలెనె
వికచ కోకనదత్వమ్ము వెలయఁ బూనె. 46

ఉ. జంకును గొంకు లేక తన సన్నిధి నంకమునన్ జరించు నీ
వంకలు స్వాత్మజాతలు స్వభర్తృగృహంబును జేరఁ బోవుచో
నింకని వత్సలత్వమున నిందలి పక్షివిలాప మెంచుచున్
బింకము వీడి తోడ విలపించెడి నిన్నగ మన్నటుల్ దగెన్. 47

క. విటపానమితలు బంభర
విట పాన సమృద్ధ వృక్ష వితతి దలిర్చున్
పటుపాక పిశంగలతో
త్కట సూన రజః పిశంగ కటకము లివి గాన్. 48

మ. గిరి శృంగంబులనుండి జాఱి పడుచున్ గ్రీవాదలం జేరు ని
ర్ఝరనీరంబులు రత్నకాంతు లలమన్ సంజాత శృంగారది
క్కరిశుండంబును బోలు, నింద్రుని ధనుః ఖండంబు వ్యత్యస్తమై
ఖరి వ్రేలంబడినట్లు గానఁబడెడున్ గంజాక్షి! కన్గొంగదే. 49

చ. పలుపలు రంగు లీను సురపాదపచారు సుమంబులన్ గడున్
జెలువము లొప్పఁగూర్చిన విచిత్రపుదండలఁ బోలునట్టి పు
ల్గుల పురు లద్రిరాట్ఛిఖర కోటికి శేఖరపంక్తిఁ బెట్టిన
ట్టుల కనువిందుగా నగపడున్ క్షణకాలము తేఱి చూడుమా. 50

చ. అమృతము గోరి మందరధరాంతికసీమకుఁ జేరు దివ్యసం
ఘములను బోలువారు, సుఖకాములు కోకనదారుణాక్షిధా
మములఁ జెలంగువారు నిజమానినులుం దమతోడు గాఁగ శై
లము దరులన్ నవీనరతులన్ సుఖియింపక మాన రెన్నఁడున్. 51

ఉ. తెల్లని పూలదుప్పటిని తీరుగ కాయము నెల్లఁ గప్పి లో
నల్లన నంగభాగముల నార్చెడి యాగరవహ్నిధూమ మ
ల్లెల్లెడ పావురా మెడల హెచ్చుగ నల్పు వదల్పు నల్పు రం
జిల్లు మొయిళ్ల పిండు వెలసెన్ గిరి కెత్తిన ధూపధూమమై. 52

ఆ. వె. విగతదోష రత్న × విస్తృతకిరణముల్
కలసి మింటఁ జిత్ర × గతులఁ దోఁచు
గుద్యశూన్య మైన × గొప్ప చిత్తరు వని
ఖచరు లబ్రిపడుచుఁ × గందు రిందు. 53

ఉ. మారుతశీత మై శిఖర × మండలినుండు సుఖాభిలాష లౌ
వారలకున్ ముదంబు గొలు×వన్ జల మెల్లఁ దొరంగి తెల్ల నౌ
శారదవారిదంబుల వె×సన్ దెరలట్టుల నిల్పి యిమ్మహో
దారనగం బుదారచరి×తమ్మున రూపున మిన్ను దన్నెడిన్. 54

సీ. మఱియు భోగస్థాన × మాత్రమే కా దద్రి
ముక్తజనాశ్రియం × బును జుమయ్య
మహితపుణ్యుల యెడ × మైత్రి దుఃఖులయెడ
కరుణ సుఖులపట్ల × నరిది ముదము
పాపులయెడ నుపే×క్షాపద్ధతియు నాల్గు
శుద్ధిమార్గంబుల × బుద్ధి నెఱిఁగి
యస్మితార క్త్యవి×ద్యాభినివేశవై
రములను నైదు క్లే×శముల మాపి

తే. ప్రకృతిపురుషులు వేఱన్న × భావ మరసి
చిత్తమును శూన్యవృత్తిగాఁ × జేసి యెపుడు
బీజయోగంబు సాధించి × విమలముక్తి
కోరు సాంఖ్యులకీ కొండ × గొప్ప యండ 55

తే. అర్కకిరణాలు తరువిట×పాంతరముల
నుండి మరకతభూములం × దోలి వ్రాలి
నచట మెఱపెడి యణురేణు × నిచయమొందఁ
గలిగె నవనతశితికంఠ × కంఠలక్ష్మి. 56

చ. నిగనిగలాడు నీలిమను × నేటయి వీణియ మీటులందు జా
మగ నుసుతంతులం జెలఁగు × నూతనగానములన్ వెలార్చు తేఁ
టిగములు పజ్జ మూఁగి కడు × శీవిగ వీనుల విందొనర్చ నే
మగువ నమస్కరింప దభి × మానము వీడి నిజేశుఁ జేరుచున్. 57

ఉ. సాయపువేళ రేవెలుఁగు చల్లని చాయలు చల్వరాల పై
గాయఁగ మెల్లఁగాఁ గరఁగి కాల్వలువాఱిన నీళ్లఁదోఁగి జ్వా
లాయుతసూర్యకాంతమణులన్ రహిఁ గొల్పెడి వహ్నికీల లం
దాయత మౌ మహోవ్రిత మహంబులఁ దీర్చు గిరీంద్రసానువుల్.

సీ. అధికపిశ్రీలును నధికపయశ్శ్రీలు
పటుకమనీయసంపత్తిఁ జెలఁగ
పవమానసుతుజవ వివిధసంచారముల్
వివరింపఁజాలెడి విభవ మెసఁగ
లలితావిరతరామ లక్ష్మణాంచితములై
వీనువిందొనరించు జాను మెఱయ
నీరైవతకగిరి జారతాస్థానులై
యెన్నెన్ని సరసులో వన్నెఁ గాంచు

తే. వరలు విక్కొండ *"భరితకబంధభంగ
ములును" పవనజజవమునఁ బలితములును
సతతమరహితరామలక్ష్మణములు నయి
సరసు, లలనాకుభవసూక్తి సామ్య మెనసి. 58

క. కలభైరవరీతి ముదిత
కలభముల రవంబు లెల్ల కడల నలము ని
మ్మల నెల్ల వనములం జమ
రులఁ గాంచనరత్నఖనుల రోచులఁ దోఁచున్. 60

* మూలమున "అధికపయః శ్రియమ్" అను శబ్దశ్లేష మాంధ్రీకరణమున నసాధ్యము. ఒక యర్థమున "అధిక, పయః శ్రీ" అనియు, రెండవయర్థమున "అధికపయః" అని, "అధికపి" శబ్దబహువచనాంత రూపము తెనుఁగునఁ గుదురదు. కాన, ఆయర్థమును విడిచి అర్థశ్లేషమున కనువుగా కబంధ=నీటియొక్క; భంగ=తరఁగలచే; భరితములని సరసుల పక్షమునను, కబంధ=కబంధుఁడనేడి రక్కసునియొక్క; భంగ=నాశనముచే; భరితములని రామాయణపక్షమునకు సరిపడునట్లు "భరిత కబంధభంగము" అని యీయొక్కతావున మాత్రము మూలము విడువఁబడినది.

తే. కస్తురిమెకాల రాయిడి గంధిల మయి
రల్లక మృగాంగకముల స్పర్శసుఖ మాని
వేణురంధ్ర నిర్గతగీతి వినుచు వాయు
వలరు రాగియు బలె విషయానుషక్తి. 61

ఉ. ఈ నగసాను భూములను హేళి మరీచుల దవ్వు సేసి సం
ధానము చేసి చీఁకటిదినంబుల రేలని భ్రాంతి గొల్పి యిం
పూనఁగ నల్లమబ్బుగము లొయ్యన దంపతులన్ విలాస ఖే
లానవతశ్రమం బుడిపి యవ్యయమోదము లందఁజేసెడున్. 62

చ. కటములపై మదం బడరి కాఱఁగఁ గండువు దీర్చుకో మదో
త్కట మగు దంతి పూవులను దాలిచి నేలకు వంగినట్టి యా
కటక మహీరుహంబు విఱుగన్ బొడవన్ నెలవేది యల్కమై
పటువిషవహ్ని గ్రక్కె ఫణి, పాపుఁ గదా! చెడు కిక్కస్వార్థమున్.

మ. సకలైశ్వర్యమహానిదాన మగు నీశానుండె శీతంబునన్
బ్రకటార్తిం బడి కట్టఁ గప్పుకొన మేనన్ సాంద్రనాగాజినం
బొకచే దాల్చు హిమాద్రి; నీగిరినొ ద్వంద్వోపప్లవం బింత గ
ల్గక నిర్వేదయు సంతసిల్లు ఋతుసాకల్యోదయన్నిర్వృతిన్. 64

ఉ. చుట్టును దెల్లరా తళుకు సొంపులు నింపఁగ మధ్యనూత్నముల్
దట్టములైన మబ్బుల విధంబగు కానల కోనలూని యీ
గట్టులమిన్న భస్మపునిగారపుఁ బూఁతలఁ దెల్లనై మెయిన్
గట్టిన నాగబంధముల నల్లన యైన త్రిశూలిఁ బోలుఁ దాన్. 65

చ. వికసిలు తమ్మిపూలు కనువిం దొనరించెడు రెండుగట్టులన్
బ్రకటిత మౌ నదంబులఁ గరంబును దోఁగి శ్రమంబులాఁగి స్వ
ర్ణ కృత విభూషలం దొడిగి నాణెపు పైతవమద్య మాని పొ
ల్తుకల పయంటలన్ దొలఁగఁ ద్రోతురు యాదవవీరకుంజరుల్. 66

చ. మలఁగల వెండిగోడల సమంచిత దర్పణ నిర్మలంబులం
దలమి తమోహరార్కకిరణావళి యవ్వల వెన్కనున్న ను
జ్వల వసు కందరంబులను బర్వఁగ నయ్యెడ వల్వ జాఱు యో
షల కుదయింపఁ జేసెడిని సమ్ముఖుఁ డయ్యును హేళి లజ్జలన్. 67

* ఉ. ఈగిరి సీరపాణి ధరియించిన చేలమువోలె నల్ల నై
వేగయు తానిలాహతి దిశవిన్ భ్రమియించుచుఁ దుంగశృంగరా
జీగతి నొప్పు మబ్బుగమిచేఁ బొలుపొందుచు సంభ్రమాన న
ట్యాగతుని న్నెదుర్కొనఁగ నాఁదట లేచుచు నున్నటుల్ తగెన్. 68

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్యప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
రై వ త కా ద్రి వ ర్ణ నం బు ను ద్వా ర కుఁ డు
రైవతకాద్రిని వర్ణించుటయు ననెడి
చ తు ర్థా శ్వా స ము
స మా ప్త ము.

---

* ఉ. ఈగిరిరాజు కానఁబడె నిత్తటి నీగతిఁ జేరినట్టి య
ట్యాగతు వి న్నెదుర్కొనఁగ నాత్రముతో శిఖరాభమై మరు
ద్వేగవిధూత మౌటదిరి క్రేలుచు సీరి ధృతాతినీలవా
సోగతి గ్రాలు మబ్బుగమి సొంపెసలారఁగ లేచెనో యనన్.

అని పాఠాంతరము.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

పంచమాశ్వాసము

—* స్కంధావారసన్నివేశాదివర్ణనము *—

చ. ఇటువలె దారుకుండు వచియించిన పల్కులు సూనృతంబులై
పటుగతిఁ బ్రేయసీ సదృశభావము నొందుచుఁ జారుమాధురీ
పటిమను గర్ణపేయముగ భాసిల శౌరియు సాంద్ర కాననో
త్కట తట భూధరంబునను దా విహరింపఁగ నెంచె నయ్యెడన్. 1

మ. ద్విపరాజంబుల వైజయంతులను భూవిస్తార సంవ్యాప్తులన్
సుపరీతం బగు పద్మనాభు బల మక్షుద్రంపు శృంగంబులన్
విపులాంచత్కదళీ వనావళుల నుర్వీ విస్తృతి వ్యాప్తులన్
సుపరీతం బగు కొండ యండఁ జనఁగా శోభిల్లు మార్కొండయై. 2

మ. అల భాస్వత్కర మంబరాంతముల నల్లల్లన్ స్పృశింపన్ హరి
ల్లలనల్ "లోకులు తమ్ముఁ జూతు" రని మందాక్షార్తితో ముగ్ధలుం
బలె నేనల్ చను త్రోవ రేఁగి కడు సాంద్రం బౌ పరాగంబు ను
ష్ట్రిల సత్కంఠ కడారువున్ బయి సమాచ్ఛాదించుకొం ద్రొయ్యనన్

సీ. అలిక మాదిగ దళస్థలములం దెసఁగు నా
వర్తమ్ములే జలావర్తములుగ
రాజ్యాదిశుభఫలప్రదము లై యొప్పారు
ముత్తెమ్ములే యాణిముత్తెములుగ
సొగసు గుల్కెడు మెడన్ సొమ్మై యలరు దేవ
మణిగణమ్ములె దేవమణిగణములు
స్వామి సౌభాగ్య సంవర్ధన గళ రోచ
మానంబులే రోచమానములుగ

తే. విభ్రమ స్ఫురదూర్మలే విభ్రమోర్మ
లుగఁ జెలంగఁగఁ బార్శ్వంబు లొగి నలముచు
రయమునకుఁ 'బెట్టినది పేరు' లయి వెలయుచు
నశ్వసేనలు వార్ధుల ట్లవని నలమె. 4

తే. కుంభములక్రింద నాటినంకుశముఁ దోఁచి
కరుణ పుట్టఁ గీపెట్టుచుఁ బఱచు కరియు
బరువిలఁబడంగ నెగురుచుఁ బఱచు నొంటె
దారి నొండొంటిఁ దారి భీతంబులయ్యె. 5

తే. చంచలాగ్రపదమ్ము లుచ్చలిత చామ
రాభిరామ మౌ నశ్వంబు, నర్థ మీలి
తాక్ష మౌ దంతి నొక గతి నరనె జనము
ప్రీతిఁ గూర్చుఁ గదా! యెల్ల జాతిచేష్ట. 6

ఉ. వింతగ నవ్వి రొక్కపతి ప్రేక్షకు లెల్లఁ గరేణుభీతమై
గంతులు వైచుచున్ బఱచు గర్దభి వీఁపున జీనువాసి యొ
క్కంతిపురంపుటింతి గళితాంబర మైన నితంబబింబమొ
క్కింతయు మాటుకో నెఱుఁగకే యిలఁ గూలుటఁగాంచి యెంతయున్

తే. నగము ప్రాంతపు నేల పై నడచు తేర్ల
చక్రధారల నలఁగు ప్రస్తర రజముల
నాదుకొని ఖూరజము మింట నబ్దము లయి
ఖర తనూరుహ ధూసరకాంతి మించు. 8

తే. గొరిజ తాఁకిడిఁ జెదర మిణ్గురులు పలక
దేరు రానేల పొంతల దారులందు
వారువంబులు పేరెముల్ వాఱు గిరిని
డోళ్లు వాయించునట్లు చప్పుళ్లు పొడమె. 9

తే. ద్వివిధవేగమ్ములన్ మాన్పి తీర్చి సమత
మువ్విధంపు కశాఘాతముల నెఱుంగు
రౌతు నడిపించు నౌర! యారట్టజమ్ము
లలితపారుష్య మర్ధ పులాయితంబు. 10

ఉ. యాదవసేన లగ్గిరి విహారము సల్పెడి తావులందునన్
మీఁదికి లేచు ధూళితతి నింగిఁ జరించి హిమంబు వైఖరిన్
బైదలిపిండు కన్గవల పక్ష్మపుసాంద్రత లిన్మడింపఁగాఁ
బ్రోది యొనర్చి మేలిమురువుల్ గనె దిఙ్ముఖపాళిఁ గప్పుచున్. 11

మ. కరికుంభంబులఁ జీల్చుచోఁ దగులు ముక్తారాశి గోర్సందులం
దిరవై యుండెడి సింహసంహతుల నెంతే శత్రులం బోలి తెం
పరులై చంపిన రాలు ముత్తెములు గుప్పల్ గుప్పలై యొప్ప ని
ల్చిరి యద్రీంద్ర గుహా గృహంబులను జక్రివ్యూహవీరోత్తముల్.

చ. ముకుకొన బట్టినంత గడుమూర్ఛిలు సర్పము సాంద్రపంక యా
వక రమణీయ కాంతులను భాసిలి వ్రేలెడి పుచ్చ మొప్ప ది
వ్యకళ రచింపఁ బడ్డ విహగాధిపు చిత్రము గల్గు టెక్కెమున్
బ్రకటముగా గ్రహించి హరి వజ్జ బసల్ది రన్యభూపతుల్. 13

మ. జనముల్ చేరిన తావులన్ దరుమహాఛాయాసుఖం బున్న ముం
దునకున్ సాగు మఱింత సౌఖ్యముల నెంతో మంచి తా వబ్బు నం
చును లో నెంచుచుఁ బ్రస్తుతాశ్రయము త్రోచున్ లోక మత్యంత మొ
య్యన నాగామిసుఖాభిలాషఁ గల మాహాత్మ్యంబు సామాన్యమే!

ఉ. ముందుగ నేఁగి యొక్కఁడు చమూచరుఁ డర్హనివాస మొక్కఁ డా
నందము మీఱఁ గాంచి జతనంబునఁ బిల్చిన వేఱ యొండు తా
వొందఁగఁ బోవు సైనికుల యుద్ధతి కాకులుఁడై ప్లుతస్వరం
బొంది స్వకీయులన్ బిలుచు నుద్యత బాహువుతో దవిష్ఠుఁడై. 15

చ. వనతరువుల్ వదాన్యతరు వారము కాకయుఁ ద్రోవఁ జాల డ
స్సిన హరి సైనిక ప్రజకుఁ జిత్త మెలర్ప శ్రమంబు వాపి కూ
ర్చెను సుఖమున్ సుధా రస నిషిక్తము లైనటు చిత్ర మౌ ఫల
ర్ధిని విటపార్పితాంబర పరిష్క్రియ లిచ్చెను గల్పకంబు లై. 16

ఉ. పల్లకి మున్నుగాఁ గలుగు వాహనముల్ డిగు భూమిపాల సం
ఫుల్లసరోరుహాననల మోముల మేలి ముసుంగు జాఱఁగా
నుల్లమునం భయోత్సుకత లొప్ప క్షణం బరయంగనేర్తు రం
దెల్లరు దవ్వు పొందని వచించెడి కంచుకి గన్మొఱంగుచున్. 17

ఉ. అంతిపురంపుటింతుల హఽయంబుల జీనులనుండి దింప న
త్యంతనియోగముల్ బడయుఽనాయధికారులు మార్దవార్తబా
హ్వాంతరముల్ స్వకంఠములఽనంటఁగఁ గౌఁగిలి నొంద స్వచ్ఛసు
స్వాంతపవిత్రు లౌట మతిఽయయ్యెడ ముద్దిడుకోరు చెక్కులన్.

మ. పలు వన్నెల్ గల పూలదండ లమరింఽపన్ జూడ జాన్నైన చం
చలనేత్రా కబరీభరంబు నొక వృఽక్షచ్ఛాయ నీక్షించి నె
మ్మి లసత్పింఛపరాభవార్తి గని భూఽమీజాగ్రమున్ వీడి ద
వ్వులఁ బాఱెన్ గుణిపజ్జ నీర్ష్య గల యఽల్పుం డెన్నఁడే న్నిల్చునే?

చ. నిగనిగలాడు క్రొంబసిఁడిఽనిగ్గుల నల్గడ విస్తరింపఁగాఁ
దగి యురువంశకేతనవిఽతానము నింగిఁ జెలంగు గబ్బిమ
బ్బుగములఁ దాఁకు నున్నతులఁఽబొల్పగు తేరుల బారు లొప్పె బా
గుగ నల కొండదండ నెలఽకొన్న యలంతులు గుండులో యనన్.

ఉ. ఛాయలఁ జిమ్ము చున్నతు లెఽసంగఁగ సంతతభూతిరేఖలన్
బాయక యాణిముత్తెములఽబారుల తీరును గైరికాది సాం
ద్రాయతరక్తిమల్ వెలయుఽయాదవనాథుల బల్గుడారు లు
చ్ఛ్రాయ సముంచితమ్ము లగుఽసామజరాజములట్ల రాజిలెన్. 21

చ. కరము పటీకుటీరములఁఽగట్టిన కాండపటాళిసందులన్
జొరఁబడు గాలి రివ్వల విఽసుళ్లను జెమ్మట బిందులాఱ, రా
జరమణు లంత నిద్దుర లెఽసంగ సుఖంబులఁ బారవశ్య మొం
దిరి నునుఁబచ్చికల్ సహజఽనిర్మలశయ్యలు గాఁ దనర్పఁగన్. 22

ఉ. చెమ్మట లూరఁగాఁ దడిసిఽస్వీయకథావళి విస్తరించు స్వీ
య మ్మగు రైక గోటికొనఽలైన క్షతంబుల రేఁప నూడ్చి చో
ద్యమ్ముగ బాహుమూలకుచఽదర్శన మిచ్చు కృశోదరీలలా
మమ్మును నేత్రపర్వముగఽమ్రాన్పడి చూతురు యౌవనోద్ధతుల్.

ఉ. దం డటు లయ్యెడన్ విడియఁఽదత్క్షణ మావణికుల్ చొకాటపున్
నిండు గుడారముల్ నిలిపిఽనేటగు బాటకు రెండు ప్రక్కలన్
మెండగు వస్తుజాతులనుఽమించు బజారుల వేఱు వేఱుగా
నుండెడు ఫక్కి నెక్కొలిపిఽరుత్సుకులై క్రయకుల్ భ్రమింపఁగన్

మ. “ఫలమల్పంబు శ్రమం బనల్ప” మనుచున్ భావింప కే మట్టియుం
డలుఁ గఱ్ఱల్ గొని జట్టు చుట్టు నిలువన్ దద్భీతిఁ గుందేలు మ్రాఁ
కుల మధ్యంబున నుండి దూఁకఁ గని యొక్కొక్కం డడ్డు వారించి వా
రలఁ గారుణ్యము మీఱ నా శశకమున్ రక్షించె మెచ్చన్ జనుల్. 25

చ. విడిదల చెంగటన్ బెదరి వేగమ పర్విడు లేడి వెన్క నె
వ్వాఁడు విలునమ్ముఁ బట్టి చన వాంఛయునుం గొనఁ డట్టులైనఁ దా
నుడుగదు లేడి పర్వ, వర యోధలతాంగుల వీనులంటఁ బ
ర్విడు కనుచూపు తూపులకు స్వీయదృశాపజయంబు నెంచెఁ బో! 26

ఉ. త్రోవ జనించు నాశ్రమము ద్రుంగునటుల్ పడకింటి సెజ్జ ని
ట్టే వెలయించి సొమ్ములు వడిన్ దొడి కట్టి ప్రసాధితాంగులై
రో వెలఁదుల్ విడెంబులు విరుల్ వగ నిచ్చి చిరానుషంగు లౌ
భావుకులన్ బలెన్ స్వవశవర్తులఁ జేసిరి పూరుషావళిన్. 27

ఉ. తోఁగిరి వారిఁబట్టి దగ దోసిలి ద్రావి విశుద్ధిఁ జేయఁగా
సాగిరి మేలివస్త్రముల సారబిసంబుల మెక్కి రంబుజ
శ్రీగరిమంబు లౌదల ధరించిరి యోధులు “పర్వతాపగా
పూగసమృద్ధి వ్యర్థ” మను పూర్వుల మాటల వీటిఁ బుచ్చుచున్.

మ. నెలలన్ బుట్టు చలత్ప్రవాహజలముల్ సీమంతినీ సానుభూ
తల సంకాశ నితంబసేతువుల రుద్ధం బౌచు దన్నిమ్న నా
భుల నిల్పొందుచు వారి మడ్డుకములన్ మ్రోఁగింపఁ ద్రుళ్లాడు మాం
సలవక్షోజము లందు దూఁకి పడుచున్ జాల్వారె మందంబుగన్. 29

చ. తనువులు భార మంచనక దవ్వన కేఁగినఁ బుట్టు గాసిఁ బై
కొను నెఱ యూర్పుతో వెడలు కుంభగతం బగు మౌక్తికవ్రజం
బనఁగఁ గరాగ్ర మెత్తి కలయంగను జల్లెడు నీటివానలన్
గొవకొని మేనులన్ దడుపుకొంచు సుఖించును దంతియూథముల్.

మ. చెలువుల్ మీఱు కుథాద్యలంకరణముల్ జెండాలునున్ డించినన్
బొలుపున్ గాంచు చమూమదావళము లై మునీతెక్కలం గాచుకో
జలధిం బడ్డ గిరుల్ పవి క్షపిత పక్షశ్రేణు లైనట్టి కొం
డలునుం నేఁడు జనించె నేమొ సరసీస్నానేచ్ఛ నా నొప్పెడిన్. 31

—* గజవర్ణనము *—

చ. అలఘుసరోవరంబున మహారయయుక్తతరంగమందు ను
జ్జ్వల మగు నైజరూపమె వెసం గని తన్నెదిరింపవచ్చు నే
న్గుల యెకిమీఁడటంచు భ్రమగొంచును వారణసార్వభౌముఁ డ,
గ్గల వెలిఁగ్రక్కుచూడ్కి నుఱుకున్ గన నయ్యది యుక్తమే కదా!

చ. పరగజదానదుష్ట మని వారిని ద్రావదు, తృష్ణ హెచ్చుటన్
గరము పిపాస వీడ్కొనదు, కాలు మెదల్పద, యంకుశంబు చె
చ్చెరఁ బడఁ జిమ్మ నిప్పుకలు చిందఁగఁ జూచు నొకేన్గు నీరు గ్ర
చ్చఱఁ గొనవచ్చు వారు పెలుచన్ బలువన్ జలరిక్తపాత్రులై. 33

చ. "కుటిలశిరోజ చూడు మదిగో యొక దంతివిభుండు దారి ప
ర్యటన మొనర్చి నీకుచములారసి వాని పరేభకుంభపుం
దటము లటన్న భ్రాంతి కరతాండవమున్ బొనరించుఁ బోకు మ
చ్చట" కని మాన్తురయ్యెడలఁ జానల మేలము లాడుచున్ విటుల్.

ఉ. దిక్కరిరాజి గెల్చి గడిదేఱిన వారణరాజ మొండు దాఁ
జెక్కు మదార్తిఁ బాపుకొనఁ జేతను బట్టుచు నీరు పైపయిన్
మిక్కిలి జాఱఁ జల్లుకొను మేదురలీలలు రెల్లుపూల స
మ్యక్కలితస్వరూప మయి మానితచామరసామ్యమున్ గనున్. 35

ఉ. ఒక్క మదావళంపుమద మొప్పెడి గాలి మెయిన్ స్పృశింప నీ
వెక్క ఘటొక్క యేన్గు గవ కిట్టటు పుక్కిట నుండు నీరముల్
గ్రక్కున ధూత్కరించి ముసలప్రతిమానములైన కొమ్ములన్
దిక్క కొలంది నాజిలధితీరము గ్రుచ్చుచు వ్రాలె నేలపై. 36

చ. ఉరుతరదానపూర్ణుఁ డగు నొక్కఁడు ఘ్రుక్కడి యై జడాల్పధీ
పరివృతుఁ డైన వానిదగు పజ్జల నిల్వ నెవండు గోరు? ను
ర్వర మరియొండు చోట నిలువం జనుఁగాని జలాలఁ దోఁగఁగాఁ
గరి యరుగన్ మిళిందతతి గండము వీడ్కొని నిల్చె నింగిపై. 37

తే. వీట నేమఁగు ఘనుగంగఁ దేఁటిదండు
గండయుగళి విడచి యట్టె యుండె దివిని
గుణిపమాశ్రితం బైనను గుణము సతము
నీలవర్ణము వేర్పడి నిలిచి నట్లు. 38

చ. జలవిహారమందిరము, సామజపుంగవుఁడున్ సరిన్మణీ
లలనయు దంపతుల్, మమతలన్ విహరింప యథేచ్ఛ లీల ను
జ్జ్వలగజకాయ గైరికసువర్ణపటంబు గొనున్ స్రవంతి; త
జ్జలజపరాగయుక్త మగు సన్నని చేలము దంతి గైకొనున్. 39
చ. సలలితధారగా మదము జాల్కొను నేన్గు మదంబు లేశలన్
గలియుచు మండలాకృతులు గాంచుట నయ్యెడ నేత్రపంక్తి యొ
ప్పులు గనె; నీటఁ దోఁగి తటములు గజ మెక్కెడు వేళ నల్లగ
ల్వలు మెయి నంటఁ దోఁచెఁ "గనులన్ గొనె మాఱుగదాను"
నన్నటుల్. 40
ఉ. వైరముతోడ వన్యకరిపైఁబరువెత్తెడు దంతి నాఁపఁగా
సారతరాంకుశంపుఁగొన జయ్యన లోఁతుగ నేత్రగోళమున్
జేరఁగఁ గ్రుచ్చియైనఁ గరి నిల్పఁగఁ జాలఁడు మావటీఁ డహో!
శూరులు సాహసంబులకె చొత్తురుగా పరు లెంత యడ్డినన్. 41
చ. చనవున బుజ్జగించుచు నిషాది యొకం డొక యేన్గుఁ గట్టఁగా
నను వగు చెట్టునీడ కెలయన్ జనఁ ద్రోలఁగ వన్యహస్తి వా
సన యటఁ దోఁచి, నిల్వ కల సాలము భగ్న మొనర్చివేసెఁ గి
న్కఁ నెనసి, యెయ్యెడన్ బరులగంధము మానధనుల్ సహింతురే?
చ. గిరివరకాననంబులను గ్రీడకునై విహరించు వన్య మా
కరివర మొండు చెక్కిళుల కండువ వోవఁగ రాయఁ జిందు బం
ధురమదవారి వర్ధిలిన తుంగమహీజముఁ గూల్చె సైన్యపుం
గరి విరు లెల్ల వాడ, నళికాండము రేఁగి చనన్ యథామతిన్. 43
ఉ. అల్లనఁ జేరి భూరుహశిఖావళి మేయఁగ మాన్ప రాక రా
గిల్లు మదేభయూథము స్వకీయ నియంతృ నిదేశ శక్తిఁ గం
పిల్లుచు మూలశాఖలనె పెంపఱఁ ద్రుంచు స్వబంధనార్థమే
యెల్లెడ మత్తులౌ జను లొకింత యెఱుంగర యాత్మనీనముల్. 44
ఉ. వెచ్చని శీకరంబులను వే విడఁజాలిన వేఁడి లోపలన్
బెచ్చు పెరింగియుండ నవనీలసరోరుహ కాంతి పైపయిన్
హెచ్చుగఁ బర్వ్వ శుద్ధతలలెత్తెడు నాగములందుఁ గొన్నిటిన్
గ్రచ్చుఱ ద్రోలి కొన్నిటిని గంధపుమ్రాఁకులఁ గట్టి రా భటుల్. 45

చ. గమగమలాడు నాము గల గండతలంబులఁ దీఁటఁ దీఱ వృ
క్షముల ప్రకాండకాండముల సామజముల్ కడు రాయ నా సుగం
ధమునకుఁ గొమ్మలన్ విడిచి దంతుల గొంతులఁ గ్రమ్మి యింద్రనీ
లమణులఁ గూర్చు హారములలాగునఁ దుమ్మెదచాలు గీల్కొనెన్.

శా. కాలందన్నుట సిఖ్ఖ గ్రుచ్చుట, యెఱుంగంబోని యొక్కొదు వ
ర్షా లీడొందిన గున్నయేనుఁగును శాస్త్రప్రోక్తశిక్షావిధా
నాలన్ దర్జనభర్జనాదుల నధీనం బొనటుల్ చేసికోఁ
జాలెన్ మెల్లఁగ యంత; సిద్ధి నిడదే శాస్త్రంబు ధీశాలికిన్. 47

తే. తొంటి యున్నత స్తంభంబుఁ దొలఁగ విడిచె
సరసహస్తాగ్రదానం బొసంగఁ దెగియె
నపరబంధనశృంఖలా లపనయించెఁ
బృథుతర స్వేచ్ఛఁ గాంచెఁ గరేణురాజు. 48

తే. కుపితుఁ డౌ మావటీనిచేఁ గ్రూరశిక్ష
లందియును గన్ను మూసి సుంతైనఁ గవణ
మారగింపద కడఁక గంభీరవేది
"మందుఁడును బల్మి లొంగఁ" డన్ మాట లేదె? 49

ఉ. సంబర మొప్పఁ గైకొనదు సమ్ముఖమం దిడినట్టి యిక్షుకాం
డంబుల నల్లనల్లఁ దను డగ్గఱి వేచిన తత్కరేణుర
త్నంబును నోరగంట నయి నన్ గన దక్షుల మూసి హస్తి దెం
దంబున నిల్పుఁ దా మును పొనర్చిన స్వైరవనీవిహారమున్. 50

శా. ఉత్తుంగాగ్రశరీరి యొక్క కరి యుద్యోగింప దింతేని మేల్
బత్తెంబున్ గొనువేళ వంగుట కటన్ భక్ష్యప్రదుం డాకడిన్
బత్తిం జే నిడి బాహు వెత్త ఘృతముల్ జాల్వాఱుచున్ జాఱ వ
మ్మత్తేభంబు గ్రహింపఁ జేసెను గడిన్ బ్రాప్తామితక్లేశుఁడై. 51

ఉ. తెల్లని యంశుకంబులను దీర్చిన కప్పులు రశ్మిసంతతుల్
మొల్లముగా ఘటింపఁ బడి ముచ్చట లీను నరేంద్రవాసపుం
గొల్లెన తెల్ల నీలఘనకుంజర మండల కాంతితోడ శో
భిల్లెను నీలమేఘ పరివేష సమంచిత చంద్రులుం బలెన్. 52

—* అశ్వవర్ణనము *—

కం. గతిజితమార్గము లయ్యును
గతబహుమార్గములు హరు లఖండ స్వేద
స్రుతిసిక్తవార్ద్రపల్యయ
నతనువులై భువిఁ బొరలి యణంచుకొను శ్రమల్. 53

ఉ. వంచి శిరంబు బాహ్లిజపువార్వము వాసనలన్ గొనంగఁ గ
ల్గించిన యూర్పులన్ బలసి లేచిన సన్నని ధూళిరేఖ య
శ్వాంచితకాయసక్తి నుదయం బగు భూ లల నాంగ జాత రో
మాంచ మొకో యనన్ గనఁగనయ్యెను జూపఱ కద్భుతంబుగన్.

ఉ. బంగరు సైకతస్థలిని బాగుగఁ దాఁ బొరలాడి వాజి స్వీ
యాంగకముల్ విదిల్చి, మెడయందలి యాయతమైన జూలు ని
క్కంగను విప్పు వేళఁ గడఁకన్ స్ఫురదాంతరతేజ మింగలం
పుంగణరాజిఁ గ్రక్కె ననఁ బొల్పుగఁ బర్వె సువర్ణరేణువుల్. 55

సీ. వక్షంబుపై మోముపై శుభంకరము లౌ
సుడి తీరు లరదోఁపఁ బొడుచు భాను
విధమున మెఱయ శ్రీవృక్షకి సంజ్ఞఁ జె
న్నారు నొక్క తురంగ మావతంస
మగ్ర పాద మొకండ యవనిపై నెలకొల్పి
యగ్రకాయంబు మిన్నంద నెత్తి
పురుషకాహ్వయమున వరలు స్థానకమున
నిశ్చలాంగముల నిర్ణిద్రవృత్తి

తే. నుండియును గళ్లియపుఁద్రాళ్ల రెండు హస్త
ములను బిగియించి పట్టిన ప్రోడ రౌతు
నింతయును ధిక్కరింప వలంతిగాని
దాయె "రౌతు కొలంది హయంబు గాదె" 56

ఉ. స్నానజలార్ద్రమై నునుపుఁ జాయల కాయముతోడి యున్నతం
బైన మహాశ్వ మొండు గననయ్యెను సాగరజాత మౌ శచీ
జాని హయంబు గేరుచును స్వర్గనివాసులఁ బోలి యెల్ల ర
ద్దానినె చూచుచుంద్రు కనుదమ్ముల మూయక విస్మయంబుతోన్.

ఉ. ఇంచుక మ్రోఁతకే నిదుర యేదుచు మేల్కొను భాగ్యలక్షణో
దంచితు లౌ నృపుల్ హరు లుపాంతతృణంబుల మేయు వేళ గ్రీ
వాంచల ఘంటికా కిణకిణారవ సంమిళితంబు లైన య
త్యంచిత దంత చర్చుర రవమ్ముల విందురు కౌతుకంబునన్. 58

* చ. హయ మొకఁ డాత్మదర్పమున నయ్యెడ రజ్జువుతోడ శంకువున్
రయమున లేవనెత్తుచుఁ గురంగము వేగముతోడఁ బర్వ నే
నయువిదు లాపఁజాలరు; ఘనం బగు వేరొక వాజిఁ గాంచి య
శ్వ యని భ్రమించి దానికయి పర్వఁగఁ గుందుదు రెల్ల సైనికుల్.

సీ. పదునాల్గు తెఱఁగుల వాగెల తత్తత్ప్రి
యోగంబు లాఱు ధీయుక్తి నెఱుఁగు
సాదిమిన్న యొకండు చతురచతుర్విధ
ముఖసిద్ధు లందు సంపూర్ణశిక్ష
ణంబు నొందినది, భయం బెఱుఁగనియది
పల్లంబు మొదలౌ సవరణ లెల్ల
నమరింపఁబడి యోగ్యమైనది యుత్తమ మగు
నశ్వంబు, యుద్ధాదికవల నేర్వ

తే. వలయు వల్గనముల వెల్లభంగు లొకటి
నొకటి గలియని విధములు; నోర్చి త్రొక్కఁ
బ్రకటనవమార్గములలోన బహువిధములఁ
దివిరి నడిపింపనేర్చె నయ్యవసరమున. 60

ఉ. ఇచ్చకు వచ్చునట్లు చరియింపఁగ విప్పిన వాజు లెల్లెడన్
బచ్చిక మేసి యాశిబిరపార్శ్వములన్ జరియించి దూష్య తృ
ట్యచ్చరపాళలగ్న మగు టాళపి పాదులు మాన్ప వల్గఁగా
గ్రిచ్చర వీడుచున్ శిథిలరజ్జుపదంబులతోవ నేఁగెడున్. 61

* ఉ. త్రాడులతోడఁ గంబమును దప్పున మీఁదికిఁ బెల్లగించి పై
వాఁడితనంబుఁ జూపి యొకవారువ ముద్ధతి బర్వి బట్టఁగాఁ
నోడుచు కాఁ; దదే పఱచుచున్న మఱొక్క హయంబు జూచి బల్
గోడిగ యంచు వెంటఁబడు గోలతు, గాసిలి రెల్ల సైనికుల్. 59

అని పాఠాంతరము.

—* వృషభవర్ణనము *—

చ. బరువులు డింపఁగా లఘుత ఽ బాపిలి స్వాదుమృదూలపంబు మే
సి రహిని గుణిలో బరువు ఽ చేకుఱ మత్తిలి చర్వణాప్తి మై
నురగలు గంగడోలు పయిఽనూల్కొనుచుం బ్రవహింపఁ గన్నులన్
గరమును మూసి యెద్దులు సుఽఖంబుగఁ గూర్కొను జెట్ల నీడలన్.

మ. బలదర్పంబులతో మహోక్షములు వఽప్రక్రీడ గావింప ని
మ్ముల యగ్రంబుల మంటి ముద్ద లలమన్ఽమోముం దసల్ బద్ధల
క్ష్మలసద్రూపము గాంచి, యిందునిభమై ఽ జానొందు శృంగాల నె
ద్దుల కొమ్ముల్ వడఁగొట్టి పేర్చి యలచున్ఽదువ్వన్ సరిత్తీరముల్.

ఉ. ఆవును గోరి డాయ నభిఽహారిమహోక్షము లొక్క పెట్టునన్
జేవను వచ్చి యుద్ధముల ఽ జేయఁగ నన్నిటి నోడపుచ్చు దీ
ర్ఘావిల శృంగకేతుయుగ ఽ మన్ని దెసల్ ప్రకటింపనో యనన్
గోవు పిఱుందనే యరిగె, ఽ గోవిభుఁ డస్తసమస్తశత్రుఁడై. 64

—* ఉష్ట్రవర్ణనము *—

చ. మెడ పొడవౌ ప్రయోజనము ఽ మించ లభింపఁగ సాచి కంఠ మ
క్కడఁ జరియించు లొట్టియలుఽఖస్థలముల్ స్పృశియించు చెట్టులన్
పొడమెడి లేఁజివుళ్ళఁ గల ఽ భూరి రసంబు గ్రహింపఁజాలె బ్రే
లెడి పెదవుల్ చలింపఁ బయిఽకెత్తిన మోముల గోము దెల్పుచున్.

చ. నెఱి యలవాటుగాఁ దినెడి ఽ నింబదళంబులతోడ మార్దవ
స్ఫుర దరుణామ్రపల్లవము ఽ చూడక మ్రింగిన యొంటి తా నని
ష్ఠురతను గ్రక్కె దాని గరుఽడుం డొక యష్ట కిరాతయుక్త భూ
సురుఁ దిని కంఠదాహమునఽశ్రోత్రియు మాత్రము గ్రక్కునట్టుగన్.

ఉ. పూవులమాలికల్ వలెను ఽ బొల్పు రహించెడి తేటమాట లెం
తే విలసిల్ల గొంతు పయిఽకెత్తి బహిఃస్థితసేవకాళికిన్
భూవిభు చర్యలన్ బ్రజకు ఽ మోదముగాఁ బ్రకటింప నేర్తురి బో
గావళి సత్ప్రబంధముల ఽ నచ్చటి మంగళపాఠకోత్తముల్. 67

మ. ఒకచో నగ్గిరి నున్నతస్థలముపై ౯ నుద్యద్విసీలాంగక
ప్రక టేభంబులు నిల్వఁ దామ్రవసన ౯ ప్రాంచత్ప్రభామండలిన్
వికచాబ్జాక్షి పటీగృహంబు వెలసెన్ ౯ నీలాంబుదశ్యామభాః
ప్రకరంబుల్ నెఱ సంజకెంపు రుచులన్ ౯ బైకొన్న మిన్నట్టులై.

ఉ. "గట్టొక దాని నెత్తి తని ౯ కాదె నినున్ బొగడున్ జనంబు న
న్నిట్టుల సేనలం బఱపి ౯ యెంతయుఁ గాఱియ పెట్టెదేల నీ
వెట్టిఁడ" వంచు రైవతక ౯ మెల్లరునున్ వినఁ గృష్ణు గట్టిగాఁ
దిట్టెను దంతి భగ్న కుజ ౯ దీర్ఘ రవచ్ఛల నిష్ఠురోక్తులన్.

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతంబైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
స్కంధావారసన్నివేశాది వర్ణనంబును, గజవర్ణనంబును
నశ్వవర్ణనంబును, వృషభవర్ణనంబును, నుష్ట్రవర్ణనం
బును ననెడు పంచమాశ్వాసము.

సమాప్తము.

—*—

శ్రీ ర స్తు.

శ్రీ మం దా ం ధ్రి మా ఘ మం

[శి శు పా ల వ ధ మ హా కా వ్య ము.]

ష ష్ఠా శ్వా స ము

—* షడృతువర్ణనము *—

* ఉ. అంత గిరీంద్రసానువుల యందుఁ జరింపఁగఁ గోరువాని, స
త్సంతతి కాపదల్ వొడమ సంతత మారసి ప్రోచువాని, ర
క్షోఽంతకుఁ గొల్వఁగా ఋతువు లాఋను జేరెను స్వస్వభూరుహా
త్యంత మనోజ్ఞ పుష్ప ఫలతండముతో భువి నావరించుచున్. 1

—* వసంతర్తు వర్ణనము *—

తే. నవ పలాశ పలాశవనంబు మఱియు,
స్ఫుట పరాగ పరాగ తాంభోరుహంబు
మృదుల తాంత లతాంతసంపదలఁ బొదలు
సురభి సురభిని గనులారఁ జూచె శౌరి. 2

తే. అలకలఁ గదల్చి, మృగనయనాలికములఁ
గ్రమ్ము చెమ్మట లార్చి, సరస్సులందుఁ
జిఱుతతరఁగలతోడఁ దామరలు విచ్చ
నూఁపి, చెలఁగును జిఱుగాలి యుల్లసిలుచు. 3

తే. వెల్లఁదన మొప్పు గోరంటవిరుల నఖులు
వాఁ్రిల నాతేంట్ల నల్పులు వరలె; శౌరి
చెలుల కనుపాప లందలి నలుపుఁ బోలె
గుణవదాశ్రియా ప్తర్థులౌ గుణము లగుట. 4

* ఉ. అతఁడు ముందు గాంచెఁ జిగురాకులఁ దాల్చు పలాశకాననం
బాతత రేణు యుక్తజలజాళి, నభోగతభాను భానుజా
తాతపతాంతకోమలలతావళియున్ గడు ఘ్రాణతర్పణం
బై తగు పూవు తావుల ప్రియం బగునట్టు వసంతకాలమున్.
అని పాఠాంతరము.

తే. స్వర్ణకాంతుల సంపఁగుల్ పరిజ్వరిలఁగ
నడుమఁ గంకేళిసుమము లనంగదహన
కపిశితం బయి స్పష్టమై గానవచ్చు
విరహిజనభిన్నహృదయస్థపిశితమువలె. 5

తే. మావులను రాలు పుష్పరజోవితతులు
స్మరతుషానల కణ సముత్కరము లగుచు
నచట విహరించు పాంథుల కధికతాప
కరములై యేచు నెల్లెడఁ గరము మెఱసి. 6

తే. ప్రియతమాల పైనఁ గోపించు మృగవిలోచ
వలను భ్రతిమాలి మరుఁ డంపు చెలు లనంగఁ
బొగడపువు మద్యములఁ ద్రావి పొల్పు మీఱు
గానముల మించె మధుపాళి యా నగముల. 7

క. కట్టలుక దీర్ప నెచ్చెలి
గుట్టున్ వచియించునట్లు కోకిల గూయన్
బెట్టెల్ల విడిచి కోపన
యట్టే తన మేను ప్రియున కర్పణ చేసెన్. 8

క. పరివాదినీస్వరాతి మ
ధురగాన మొనర్చి యళులు తుంటవిలుతు సా
మరి వశపఱుచును విరహాల
హరిణంబుల మోసగించు వ్యాధతతి వలెన్. 9

ఆ. పూలఁ బణుకఁ జేరఁ బూఁబోణి తన చేతఁ
బట్టి దివియ సుంత వంగకుండె
విటపిరాజు; పుంస్త్వ మటు మతి మైపోవఁ
జెన్ను గనుచె యిలఁ ద దుష్ణతియును. 10

క. కుచజిత కుసుమగుచ్ఛా!
ప్రచురావత పవలతాప రాగభరసురో
చి చయాంచితరాగము లీ
ఓ చంపారికముల బర్వెడిన్ నీ కెదురై. 11

శా. కాంతాసనిశ్వసితంపు సౌరభము గల్గన్ నీదు కెమ్మోవి న
శ్రాంతం బూరు సుధామధూత్కరము లెచ్చన్ గ్రోలఁగాఁ గల్గ నా
వంతేఁ బూల్గురియించు తేనియల పైఁ నందొప్పు నెత్తావి పై
స్వాంతం బేఁగునె నీకునుంబలెను జంచచ్చంచరీకాళికిన్. 12

ఉత్సాహ:- ఇటులఁ బ్రియము వలుకు ప్రియుని నింతి రెండు చేతు లె
త్తుటను బసలు దెసలఁ బరువ తుంగతర కుచోల్లసత్
తటములానఁ గౌఁగిలించె దయితు రభసమునఁ దనం
తట నెయళికిఁ దలఁకి నటులు దరవశు ల్వెలంగఁ గాన్. 13

ఉ. ఆననసారసౌరభము లాను పనిం బలు తేఁటిమేటి లో
నూనిన యాస డాయ భయ మొంది తటాలున నింతి యొర్తు సం
దానితమేఖలా రణితనవ్య కలక్వణ కింకిణీ కిణ
ధ్వానము లీనఁగా నడచెఁ దాఁ జలి తాలక రుద్ధదృష్టి యై. 14

తే. పతులె తొల్తన పల్కులు ప్రణతి సేయ
గరువమున వారిఁ గన్నెత్తి యరయ నట్టి
మంద ప్రోయాంద్రు తామె యాగమతి చెలంగఁ
బతులఁ జేరిరి మదనార్తిఁ బట్టలేక. 15

తే. తియ్యవిల్తుఁడు వింట సంధించి విడువ
రుంయి మని వ్రాలు విరి యమ్మరుంతుదముగ
మేనఁ గ్రువ్వఁగ స్మృతి దప్పెఁ జానల కని
నుడువఁగా నేల పెక్కురు మడసిర యన. 16

ఆ. నెలఁత నీవు కంట నీర్వెట్ట మొగ మింత
కగ్గ లేదు సొగసు తగ్గ లేదు
కాని యిట్టి సురభి కాలానఁ గన్ని రొత్తు
అంగు కంటె నెది యమంగళంబు? 17

తే. "విడుచు నసువుల వైళమ విరహవేద
నాధికత నీపె" యంచు నీయాప్తు లెల్ల
నిన్నుఁ బ్రేమించి యందురే నీవు వారి
పలుకులు నిజమ్మొనర్పు కోభాగ్యరాశి! 18

ఉ. దూరగుఁ డయ్యె లేమ దయితుండు వసంతమహోత్సవావధిన్
మీఱక వచ్చితీఱు నని నెచ్చెలు లూఱడఁ బల్కుచుండ నే
దారునఁ జేరు కాంత విశదస్వర మంతల పొంతలన్ వినన్
రా రమణీలలామ కదె క్రిన్న సుధారస మై సుఖం బిడెన్. 19

విశేషకము.

చ. అలఘుమధుప్రబోధితము లై చెలు వొందెడి మాధవీసుమం
బులను దొనంకు తేనియల బొజ్జలు నిండఁగఁ ద్రావి కొవ్వి శో
భిలు మధుపాంగనల్ నవనవీన కలధ్వను లీన దర్పక
జ్వలనము ప్రజ్వరిల్లునటు పాడెను మై మఱువంగ నెల్లరున్. 20

ఆ. పాంథగణము మిగులఁ బరితాపములఁ గుంద
శైలవనము లెల్ల జాజువాఱఁ
బువ్వులెల్ల బలసి మోదుగుచెట్టుల
విరిసి వహ్నిలీల మెఱయఁ జొచ్చె. 21

—: గ్రీష్మర్తువర్ణనము :—

చ. దిరిసెనపూవుగుత్తులను దీపిలు పుప్పొడి రేఁగి యుష్ణరు
క్తురగ తనూరుహచ్ఛవుల తోఁ దులఁదూఁగి చెలంగ మల్లికా
స్ఫురిత లతాంత సంకలిత మోహన సౌరభ బంధురంబు గ్రీ
ష్మఋతువు గ్రమ్మఁజొచ్చెను గ్రి మమ్మగ నిమ్ములవిశ్వవిశ్వమున్

తే. లలితపాటలకుట్మలంబుల నగించు
చాత్మకాంతల యూర్పుల ననుకరించు
చళులు మత్తిలి చెలరేఁగి యాడఁజేసి
వన్నెకాండ్రన్నుకొన గ్రీష్మవాయు వొలసె. 23

ఉ. చల్లని నీట దోఁగి కుచసంగతవారికణంబు లొప్పఁ గొఁ
గిళ్ళ నొసంగి తజ్జలము కేవలమాఱినఁ జూచి చేతులన్
జల్లని మంచిగంధపురసంబులఁ జల్లుచుఁ జల్వఁ గూర్చుచున్
బెల్లు సుఖింపఁజేసిరి తమిం బ్రియులన్ బ్రియలట్టు వేసవిన్ 24

తే. చంచలాంచితదీప్తివిశాలనయన
యగళితోరుపయోధర యగుచు తానె
వేళకాకుండ వర్షర్తు వేళ భూమి
ధరుని గాదంబిని యలఘూత్కంఠఁ గవిసె. 25

—: వర్షర్తువర్ణనము :—

ఆ. గజబిడౌజుతేజు గల గబ్బి మబ్బుల
నింగిఁ జూచి తన యనుంగు ప్రియుని
గవియ నభిసరింపఁ గడఁగ దేపడతి? లోఁ
నల వరింపకుండు కలికి గలదె? 26

ఆ. హరిధనుర్విలాస మవఘళించెడి మబ్బు
బహుమణి ప్రదీప్తి పటల కుండ
లద్వయాప్త శోభలను వెలార్చెడి వెన్ను
దివ్యదేహకాంతి తీరు మీరు. 27

తే. గాలిరివ్వల విరియుచుఁ గవియు పెద్ద
మేఘములలోన మిలమిల మెఱయు మెఱుపు
లోలి వాయువిదీర్ణ తమాలశాఖి
కలను జెలువొందు పూవు గుత్తులను బోలె. 28

మ. తొలి మబ్బుంగని లేమ జీవనమునం దున్ గల్గె సందేహ మం
చు లతాంగీమణి చుట్టుఁ జేరి పలుకన్ జుట్టాల నీక్షించి త
జ్జలదాలోకనముం బొనర్చె నది క్రోధ క్రాంత దైన్యంబుతో
లలితాపాంగదృగాళిఁ బ్రాణముల నిల్పంజాలి యెట్టెట్టులో 29

చ. విరిసిన కందళంబు లొదవించిన లాలన నుబ్బు మబ్బు ప
య్యెర ప్రవసన్నిజేశ లగు నన్నుల వంతలఁ గూల్చుటల్ వనా
వళులను బట్టి వంచు టొకపాటివె యెంచ మనస్వినీజనం
బుల మదిలోని గుట్టునె సమూలము గూల్చెడి చెట్టముందటన్. 30

ఉ. మృత్తును నీరు బూదియును మేదిన సంస్కృతి నొందు మద్దెలన్
జిత్త మిగుర్పఁగా వెడలు స్నిగ్ధ రవంబులఁ బోలు శబ్దసం
పత్తలరించి మేఘములు మంజుల కేకము లొ నెమిళ్లగుం
పత్తతి నాడఁ జేసె హృదయంగమసంభ్రమవిభ్రమంబులన్. 31

తే. కదిమిపూవుల పుప్పొడి గగన మెఱుపు
నేసి చెంగల్వ పూఁదావి చిలికి యడవి
గాలి యత్తతి తమతమ కాంతలయెడఁ
బ్రియుల మొదలఁ గ్రొవ్వలపులు పెనిచి కలఁచె. 32

తే. వేఁడి చల్లాఱె దుమ్మను విరిసెఁ గ్రొత్త
గురియు మబ్బులు చిన్కులఁ గిరినితంబ
వాసినులు సుఖియించిరి వసుధ చిమ్మ
తావి మురియింప కుండెడి తావె లేదు. 33

తే. పెద్దమబ్బు తాఁకిడిఁగొనల్ విఱిగి దివము
తొఱఁగి భువిఁగూలు చలివెలు తునకఁ బోలి
ద్విరద రదనాచ్ఛరుచు లాని తేఁటు లంక
భూతమృగముగ వెలుఁగొందె మొగలిపూవు. 34

తే. పెద్దనెలయేళ్ళ జలబిందు వితతి సొగసు
దళితమౌక్తికచూర్ణ ధవళిమ చెలువు
పెరుఁగు చిందులతో సాటి దవిలి యడవి
మల్లిపూవు పరాగంబు మహిని వెలసె. 35

చ. తొలకరి మబ్బుచిన్కులకుఁ దుల్యములై మృదులంబులైన జా
జుల విహరింప నందుఁ గల చొక్కపుఁ బుప్పొడి మేననంట తె
ల్పుల విలసిల్లు నంగములఁ బొల్పు గనెన్ మధులిట్టులిట్టుల్
గలయఁ జరించు చుక్కగమి కైవడి నత్తఱి నేత్రపర్వమై. 36

తే. మగ లెడసినట్టి మగువల నొగులుచు నవ
నీపవన పవనావళి నిజ మదేమొ
కాని నిజరజ మలికె బుక్కాము వోలె
ధృతజలదవస్త్రలైన దిక్సతుల పైన. 37

చ. ప్రణయరుషావిచేష్టలకుఁ బాల్పడి యవ్వల మోము పెట్టఁగా
ధణధణ మేఘగర్జనల ధైర్యము జాఱిన యింతి, కాంతుఁదత్
క్షణమునఁ గ్రుచ్చి కౌఁగిలిడు సందడిఁగుషి వళిత్రియంబు సొం
పణఁగి యధృశ్య మయ్యెనడుమాయతమౌచు వికాసమొందఁగన్.

తే. "మబ్బుపయ్యెర దాఁకిన మనసు కలఁగ
కున్నె యెంత విరాగుఁడౌ మిన్న కైన
నిక్కమిది" యంచుఁ దుమ్మెదల్ చక్కఁ బాడఁ
దలిరుటాకులు సలిపెన్నృత్యంబు లలరి. 39

చ. మెఱుపు నెపాన బెగ్గిలిచు § మీనవిలోచన లాత్మనాధసుం
దరరతి మందిరంబులనె § తక్కుచుఁ దారుచుఁ గామవశ్యలై
వరులను జేరి మంతనపుఁ § బల్కులఁ గుల్కుచు నుండ్రి యాదవే
శ్వరవరయూధశూర పరి§వారము చూచి బలే! బలే! యన్. 40

—శరదృతువర్ణనము.—

సీ. వానకారున ఘన § వారిదబృందము
పాధియై కాలంబు § వరలుఁ గాన
వేవెలుంగు దిగంత § విశ్రాంతఘృణి గాక
నిద్రాయితం బగు § ముద్రఁ గనియె
ఖగగణంబు యథేష్ట § గగన విహార చా
తురిమాని గూండ్లలో § సురిగి యుండె
నాఘనోపాధి వా § యఁగనె కాలము శర
దృతు వౌట రవిదీప్తి § దెసల నలమె

గీ. సకల విహగకులమ్ములు § సర్వది గ్వి
రామముగ సంచరించు టా § రంభ మయ్యె
నంచు హరి పల్కె "నౌర! యు § పాధి మాఱ
నొక్కకాలమె పలు మార్పు§లొందు" ననుచు

సీ. చక్కఁగ వికసించి § సౌరుల మీఱిన
యిందీవరంబులే § యీక్షణములు
తీరు తీరుగ జాలు § తెల్లని మబ్బులే
సన్నని వలిపంపు § సరణు లనఁగ
నొప్పులకుప్పయై § యొప్పు శరదృతు
వాత్మస్త్రియుండైన § యవనిభృత్తుఁ
జేరఁ దత్తుంగాంక § సీమ పై నెలకొని
తత్ప్రియ సీరూప § ధారిణి యయి

గీ. కన్నులకు విందొనర్చు నీ § కరణి ననుచుఁ
జూచి చూచియు మఱియును § జూచి మురియు
పేరు స్మరియించువారి నె § వ్వారి నైనఁ
బ్రోచువాఁడగు యాదవ § భూషణుండు. 42

ఉ. రేలను మచ్చరించి విహరించుచుఁ దమ్ముల తేజుఁ బాపుచున్
గ్రాలఁగ నేర్చు బల్తమము కంజహితోద్ధురదివ్యకాంతికిన్
నేలఁ జరింపలేక యట నింగిని వ్రేలెను మేఘబృందమై
వ్రీలక నిల్తురెవ్వ రొక విశ్రుత తేజము విక్రమించుచోన్. 43

తే. వర్షఋతు కేకి కేకల పరుసఁదనము
మాని, శారదహంసముల్ మధుర భాష
ణముల వచియించు సర్వలోకముల బలిమి
కలిమి లేములు కాలసంగతము లనుచు. 44

ఉ. హంసవచోఽతి మార్దవజితాలఘు కేకశిఖండిబృంద మా
హంసకృతాభిభూత్యనలజాంగ మహావ్యథచేఁ దనూరుహో
త్తంసము లూడ్చె శారద విధానము వర్తిలు వేళ విద్విష
న్మాంసలదుష్పరాభవము మాన్యులు సైతురె భూతలంబునన్. 45

తే. వరపరాగసమేత జపాసుమాధ
రోష్ఠ మంజువనీ యోషిదుజ్జ్వలాస్య
మందునన్ నీల గోరంటయలరు లోలిఁ
గ్రమ్ముకొని భాసిలె విలోచనమ్ము లగుచు. 46

ఉ. పుష్పాది హత్త జాజుటికిపొల్పెసలారెడి కేసరాళిచే
నొప్పుల తావు లొచుఁ గనకోజ్వలభంగపిశంగ పత్త్రిముల్
ముప్పిరి గాఁగ నయ్యసనపుష్పము లొందును సార్థకాభిధల్
దప్పక భర్తృవిప్రకృత తన్వుల బింకము చిమ్మఁ గల్గుటన్. 47

ఉ. బాలదివాకరాతపము పర్విన పద్మము నీట నుండియున్
హాలను గ్రోల నెత్తు నగు నంగన నెమ్మొగ మింత పోలుచున్
జాలఁగఁ బ్రేయసీవదనసంస్మరణ మ్మొలయించి యుత్సుక
త్వాలఘుచిత్తవృత్తినిల యంబులఁ జేయదె యెంతవారినేన్. 48

ఉ. సస్యము నోమ నేర్చు గల చాన యొకర్తుక లేళ్లనుండి యా
సస్యము గావ నేర్చు కర సారస మెత్తకె పాడ గానసా
రస్య వశంవదమ్మయి కు రంగము లిట్టటు చూడ కిందు బిం
బాస్య ముఖంబునే కనుచు నట్టె నిలంబడె నాశ్వినంబునన్. 49

తే. కపత్రిపుటనంటి ననగుత్తి § గంధ మెనసి
బంభరీగానవైభవ § భరితము లయి
తెమ్మెరలు వీచి లోకత్రి § యమ్ము నొంచు
కార్తిక మతంగజమ్ము రా§కలను జాఱె. 50

తే. యాదవులు గాంచి మోదింతు § రబ్దరహిత
కాలమున దిక్కు లొఱ లూడ్చు § ఖడ్గము లని
నీరదావృత మౌ వేళ § సౌరదంతి
చర్మనిర్మితకంచుక § సహితము లని. 51

తే. తెమ్మెరలు చిమ్మఁ జెదరి క్రొం§దమ్మియకరు
లందలి పరాగములు గ్రమ్మె § నదిరి నెల్ల
హరివధూటులపై శర§దంబుజాక్షి
నవ్వులాటకు నని చల్లె § నా యనంగ. 52

తే. ఆకసమ్మునఁ దన విజ§యమ్ముఁ గోరి
సురలు పచ్చని యాకులు § నెఱుపు చివురు
లమరఁ గట్టిన తోరణా § లనఁగ నరుణ
ముఖశుకావళు లొసఁగెను § ముదము హరికి. 53

తే. వికచబిసరుహనేత్రి మౌ § విమలవారి
హంసహసితమ్ములఁ దనర్చు § నాకసమ్ము
దీప్రశరదంతురము లైన § దిఙ్ముఖములు
గల శరత్తును ముదితగా § దలఁచెఁ జక్రి. 54

—: హేమంతర్తువర్ణనము: —

ఉ. ఏనుఁగు లోఁతు నీరు గల § యేఱలనేని శిలామయంబుగా
మానక మార్పఁగాఁ గలస§మర్థత గల్గిన శీతకాల జా
తానిల మార్తలైన పథి§కాంబురుహాక్షుల యక్షులందు నే
ర్లా నటు లుష్ణబాష్పము ల§నారతమున్ గురియించు టబ్రమే. 55

మ. ఎలప్రాయమ్ముఁ గుచోష్ణతామహిమ లెం§తేఁ గల్గు నిందీవరా
క్షుల వేసార్లు స్మరించు పాంథతతి కి§చ్చో మంచుతో మించు గా
లులు ప్రాణాంతక మౌచు వీచుననఁ జె§ల్లుం బో వసంతాదివే
ళల వారల్ ప్రియలో స్మరింతురని ప§ల్కన్ యుక్తమెట్లయ్యెడిన్?

ఉ. ఏచెలి యూరకే ప్రియునిఽనెగ్గులు వట్టుచు పీడి యుండు ము
న్నా చెలి మార్గశీర్షమునఽ వాప్రియునే దరహాసవక్త్రి యై
యేచిన యాచలిన్ వణఁకుఽవెచ్చిన మచ్చికఁ గౌఁగిలించి, గా
ఢాచితబాహుబంధము రఽవంత సడల్పద యొక్క లిప్తయున్. 57

ఉ. వాతెఱ మీఁదఁ గెంపువలెఽభాసిలు గంటు మఱుంగు సేయఁగా
నాతటి నాతి కేమియు నుఽపాయము దోఁపఁగ నిల్చియున్ హిమా
నీతతవాయుపీడకు జఽనించినటుల్ ప్రకటించి సీత్కృతుల్
చాతురిఁ గప్పె దంతధవఽళద్యుతిచేలము చేతనంతలోన్. 58

తే. పతివలని కెంపుమోవి పైఁఽబంటిగంటి
మఱుఁగుపడ కున్కి బోటి హిఽమంబు చిలుక
గాలి వణఁకుచు సీత్కారఽకలిత యగుచు
పలుకుదుటి తెల్ల డాలు దుఽవ్వలువఁ గప్పె. 59

తే. మంచుకణములు జాల్గొనుఽమారుతముల
కంప్రభూజలతాంగుళీఽఘటితతర్జ
నముల సహియింప రింతైనఽప్రమద లాత్మ
విభుల పెనువక్షముల వీడుఽవేళలందు. 60

తే. స్మరభవం బయి సహజమైఽమహిత మైన
ప్రేమచే సీతునను బ్రభఽవించు చెమట
లూర వామోరు లాచలిఽకాఱ మేల
టంచు నెంచుచుఁ బ్రియుల మెఽప్పించి రెలమి. 61

—: శిశిరఋతువర్ణనము :—

ఆ. అల ప్రియంగులతలఽకలరుల దయచేసి
యాడు తేఁటి రొదయఽహరికృతులను
శిశిర వాయువితతిఽచెలరేఁగి విరహిణీ
జనమునకును భయ మొఽపంగె వనుల. 62

క. అరి వర్ధిలఁ గృశియించును
వరవిక్రముఁ డయ్యుఁ గాలఽవశమున నెవఁడున్
గరఘహిమము గోల్పడెవి
గురుహిమ మెదిరింపఁ జాలఽకో మాఘమునన్. 63

ఉ. లొద్దుగపూ దుమారముల § లుప్తసుధారుచు లుల్లసిల్లుచున్
హద్దులు మీఱి సర్వహరి§దంతములన్ విహరించు రాట్చమూ
పద్ధళితావనీ రజము § భంగి నలుంగడఁ బెల్లు రేఁగి మే
ల్మద్దియలున్ బ్రియుత్ బెగడఁ § బూవిలుదాలుపుదాఁడిఁ జాఁపెతున్.

ఉ. లాలితమత్కచోష్ణతకు § లభ్యఫలం బిఁకొకప్పు డబ్బునే
యేలొకొ? జాగటంచు మది § నెంచుచు నల్కల నూడ్చి శీత మా
వేళ వినమ్రు లౌ పతుల§బిట్టుగ బాహులఁ గౌఁగిలించి యు
ద్వేలసుఖాఖ్యదుగ్ధజల§ధిన్ మునుకల్ గొనుచుంద్రు కామినుల్. 65

తే. సతము సుమనోదళాధివా§సమునై గోరు
నళిపతి లవంగలతఁ బొంద§నరిగి తద్ర
జఃప్రసక్తి నొందె మలీమ§సత్వ మనుచుఁ
గుందలత పూలచేతఁ బ§క్కునను నవ్వె. 66

— * వసంతవర్ణనము * —

చ. సురభిళ పుష్ప గుచ్ఛ భర§శోభఁ దలిర్చుచు నమ్రభావమున్
సురధరణీరుహంబు గనె § నూత్న విజృంభణ వద్వసంతరా
డ్వర వరదుందుభి స్వనవి§డంబిత కోకిలకాకలీ ధ్వనుల్
సురత విలాస లాలసతఁ § జొక్కఁగఁ జేసెను గాముకావళిన్. 67

ఆ. అతివ నలముకొన్న § నభిమాన మెడలించు
తీయమావిపులఁ § దేంట్లు వీడ
వల వసంతసౌధ § మగు రసాలము దక్క
మనికి పట్టు గలదె § మధుపతతికి. 68

ఆ. జగము లెల్ల గెలుచు § సైన్యమధ్యంబున
జయకరంబు లని వ§సంతలక్ష్మి
వర్ధమాన యగుచు § బహూపటాంచితకేతు
పటల మట్లు పెక్క§రఁటుల నిలిపె. 69

ఆ. తనకు వశము కాని § తనప్రియుఁ దనుఁ దానె
పట్టపగలె డాసెఁ § బ్రమ్మద యొకతె
తనకు వానిపైని § దవిలిన ప్రేమ్మ తే
తమము లగుచు నెగచి § తపనుఁ గప్పె. 70

—* గ్రీష్మఋతువు *—

ఉత్సాహ:- వేసవిన్ జలంబు ద్రోఁగ వితతహిమసుశీత మై
భాసమాన మౌచు మెఱపు పగిది నున్న మేనితో
వాసిఁ గాంచు మించుఁబోణి పజ్జ డాసి స్వాంతసీ
మాసనం బొసంగెఁ బ్రియుఁ డనంతముదము గల్గఁగన్. 71

—* వర్షఋతువు *—

తే. అబ్దజల మబ్బ నెమిలిపిం డాడఁ దొడఁగె
నదులు పొంగారె సాయంతనంపుదీప
మట్ల యెఱుపౌ శిలింధ్ర సుమాలయముల
నళిని యళిఁ గూడి క్రీడావిహార మూనె. 72

చ. ఘనమదమత్తబంభరనికాయము మూఁగిన కొండమల్లెపూ
లను జలవర్షణోన్ముఖ విలంబిత నీల వలాహకావళిన్
మన మలరంగ రైవతపుమౌళితలంబుల నిల్చి చూచుచున్
వనశిఖి బృంద మద్భుతరవంబులఁ బాడెడి నుద్గళంబు లై. 73

—* శరదృతువు *—

తే. పొడవు లగు రెల్లుమొక్కల పొలుపు గన్న
శరదృతువునందు సంకోచ సరణి వీడి
మారసుఖముల నెదలోనఁ గోరు ప్రియుని
జేరి యలరెఁ జిరం బొక చిగురుఁబోణి. 74

తే. బెగ్గురులు బిట్టు రొద సేయువేళ యగు శ
రత్తునఁ గుచద్వయంబున నత్తుకొన్న
చెమట బొట్లను హారమై చెలఁగి ప్రియుని
కరుచి నింపమి నంగన నదిమిపట్టె. 75

తే. కర్ణపేయంబుగా బలాకలు పొనర్చు
కాకురుతులకు నులికి యంగజుని బోలు
కాంతుఁ జేరి తనంత నేకాంతమందుఁ
గంతులీలకుఁ బూన దేకాంత ముందు? 76

—* హేమంతము *—

తే. భావజోద్దీప కాసవ ఽ పానములను
మరులు నగవులు వర్ధిల్ల ఽ మగలఁ గొప్పు
వట్టి రతి కెలయించు జ ఽ వ్వనుల విడిచి
యెవఁడు కనుమోడ్చె హేమంత ఽ ఋతువునందు. 77

—* శిశిరవర్ణనము *—

తే. చారులవలీవనావళి ఽ సంచరించు
తేఁటిగమి దివ్యమధు వాని ఽ నీటు మీఱ
సగము వికసించు పూరేకు ఽ చతురనాట్య
ములకు వెఱఁగంద మధురగీ ఽ తులను బాడు. 78

తే. కుజము లెల్ల నతంబులే ఽ కుసుమతతుల
మధురగానమ్ము వీడదు ఽ మధుపవితతి
సకల ఋతువులు వర్తిల్లు ఽ సానువులను
కృష్ణ! విహరింపవే యని ఽ కేకి పలుకు. 79

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్యప్రణీతంబైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
వసంతర్తువర్ణనము, గ్రీష్మర్తువర్ణనము, శరదృతు
వర్ణనము, హేమంతర్తువర్ణనము, శిశిరర్తువర్ణనము,
మఱల షడృతువర్ణనమ్ము నను షష్ఠాశ్వాసము
సమాప్తము.

—*—

శ్రీ ర స్తు.

శ్రీ మ దాం ధ్ర మా ఘ ము

[శిశుపాలవధమహాకావ్యము.]

సప్తమాశ్వాసము.

—* వనవిహారవర్ణనము *—

ఉ. రైవతకాద్రియందె ఋతు§రాజము లన్నియు నేఁగుదెంచి క్రొం
బూవుల మొగ్గలన్ ననల§మొల్లముగాఁ గయిసేసి చక్రికిన్
సేవ లొనర్పఁ జేసిన కృ§షిన్ గనుచున్ విహరించెఁ జక్రియున్
బావనమూర్తులన్ గొలువఁ§బాల్పడు యత్నము రిత్త వోవునే? 1

చ. వివిధ లతాంత సంతతుల§వేడుక గొల్చు వనంబు సొచ్చి యా
దవులు చరింపఁగోరుదురు§దారసమేతముగా మఱెట్లు ప
చ్చవిలుతు వాఁడికోల లవ§సన్నుతి కెక్కిన మైదుపూవు ల
య్యువక శిఖావతంసముల§కోరువ శక్యము లొఁ దలంపఁగన్. 2

క. అంత సహజమధురాకృతు
లింతులు హరియించు చెల్ల§హృదయములు వనా
భ్యంతరభూములఁ బద మిడు
నంత విలాసములు వారి§యందుఁ బద మిడెన్. 3

తే. చెలువ యొకరిత యిటు నటు§మెలఁగె నఖర
పాళి రుచు లింద్రచాపక§ల్పన మొనర్ప
వలయములు మ్రోయ మృదుబాహు§వల్లి సారె
సారెకు నితంబమునుండి§జాఱుచుండ.

క. అతితర పరిణాహముతో
రతనపుఁ జిఱుగంటగములు§రవళులతో శిం
జిత మగు నొక చెలి మొలనూల్
తత మగు తజ్జఘనమునఁ గ§ల ధ్వను లొలికెన్.

క. వెడఁద యిఱి పిఱుందుల బరు
వెడపక తము నేచుచుండ § నింతుల యడుగుల్
గడు బడలి స్వరస మంతయు
నడుగడుగునఁ గ్రక్కె లాక్ష § యను వ్యాజమునన్. 6

సీ. గొనములచే గౌరి § కెన యైన యో చెలి!
నిను నిప్పుడే తెత్తు § ననుచు నీదు
ప్రియుని నమ్మించి నే § వెస నిట కరుదెంతు
నాపల్కు విత సేయ § నయమె నీకు?
నీప్రతిజ్ఞ సడల్ప § నే నొక్కతెను గాక
నేర రెవ్వా రెప్డు § నిక్క మనెడు
వాసి·గల్గును నాకు § వనితామణులలోన
నాకీర్తి కాపాడి § నన్నుఁ గావు

తే. నిన్ను నావెంట గొనకున్న § నీకు నాకు
మాటలే యుండ వని నియ § మంబు గొంటి
మనసు మాటాడకొనకుంటఁ § గనిన యట్టి
మన విరోధుల కోర్కులీ § మాఱు పండు. 7

సీ. అందువల్లను ధైర్య § మడుగంటు నాకిఁక
నసువులే భారంబు § లగుచుఁ దుదకు
మేన నిల్వవు సుమ్ము § కానఁ గాంతుని మీఁద
గోరంత ప్రేమయుఁ § గుదురకున్న
నాప్రాణములమీఁద § నామీఁద దయ యుంచి
మనుపుమా నన్నని § మఱియుఁ బల్కె
ననుఁగుఁజెలిమికత్తె § యడుగుఁ దమ్ముల ప్రాల
దానిపై దయగల్గు § దానివలెను

తే. వల్లభుని నేరముల నెంచి § వనజనయన
పెద్ద కనుఁదమ్ములను గెంపు § పేర్మి గదురఁ
జెలియ పలుకులఁ గరఁగిన § చెన్ను దోఁప
నరుగు నద్దాని విడక వె § న్నాడి చనియె. 8

తే. వెన్కఁబడియుండ నెచ్చెలి § వేగ మేఁగఁ
దగునె ముందటి కేఁగ నో § మగలరాజ!
కుచనితంబభరమ్మునఁ § గోమలాంగి
కదు వెతం బడు టీ వెఱుం § గనిదె? చెపుమ! 9

తే. అని యొక వయస్య నిందింప § నతివ వచ్చు
నందనుక నాఁగి యామె ముం § దడుగు లిడుచు
నడచుచుండంగ వెన్క నా § తఁడును మెల్ల
నడుచు నడుగులఁ బడమిఁ గొ § ల్చెడు ననంగ. 10

తే. వాఁడు నను వీడి యవమాన § పఱచినాఁడు
నా వెతకుఁ గుల్కుచుందువు; § నీవు మెచ్చ
నతని పజ్జ కిదే యేన § యరుగుదాన
ననుచు నల్కనుబలె నాడె § నబల చెలికి. 11

క. పతిపజ్జ నడుచు యువతికి
నతులిత పులకాంకురాళి § యలమిన కుచ మొం
దతని యెద దాఁకి వీడుచుఁ
బతనోత్థానముల వెలయు § బంతిం బోలెన్. 12

సీ. చెలువ యో ర్తధిపు డా § పలి దెస సంగత
యై యుండ బహుళ రో § మాంచితస్వ
సవ్యబాహువు సాచి § సరగ నవ్వలి కుచం
బతఁడు పట్టఁగఁ దన § యతుల మృదుల
దక్షిణేతరదోర్ల § తాహారమును మోహ
నాంగుని మెడ వైచి § యవల సడల
కుండు రీతిని జుట్టి § యొప్పుగా వేమాఱు
రవళించు మొలనూలు § రాజిలంగఁ.

తే. బ్రేయసుని జఘనంబుతో § బిట్టు తాఁకు
స్వీయహారావళులు చాల § చిక్కు వడఁగఁ
గుడికుచంబునఁ బ్రియు నెద § గ్రుచ్చిగ్రుచ్చి
దక్షిణాంఘ్రి ప్రియాంఘ్రికి § దవులుకతన.

తే. నాతిలోలంబుగాఁ జేసి § యవలి పాద
మందుఁ జిఱుమువ్వ మ్రోఁతలు § సందడింపఁ
గదలుపుచు భావజాతిరే§కమున మెల్ల
మెల్లగా మెట్టు భువి జగం § బెల్లఁ జూడ. 14

తే. సరయసుందరగమనుఁ డౌ § వరుని రెండు
మూఁపులం గరపల్లవ§ములను మోపి
గాటపుం గబ్బి చనుమొనల్ § గాసి గూర్ప
నతని వెన్నంటి లీల మై § యతివ జనును. 15

ఆ. అలఘుపీవరోరు § వయ్యు గురునితంబ
భారవహనఖేద§భరిత యయ్యుఁ
బతిగళార్పితస్వ§బాహు వౌట భరింపఁ
జాలె హేలఁ బృథుల§జఘన యొకతె. 16

ఆ. వెలఁది వెనుక వచ్చి § విభుఁడు కక్ష్యంబులఁ
గరయుగంబుఁ జొనిపి § గబ్బిగుబ్బ
లంటి మోము ద్రిప్పి§నంతనె చుంబించి
నేల నున్న యొంటి§కాల నడపె. 17

తే. పచ్చి పారాణి రేకలు § పరఁగు కాల
దయిత దన్నిన తొమ్ము ము§ద్రలకు సంశ
యింపకె విభుండు సఖులలో § నెలమిఁ దోఁట
నాడుకొను చేడె కట్టెదు § రిట్టె చేరె. 18

తే. అలఘుశృంగార రసవాహి§నులు నతంబు
లైన నాభీహ్రదంబుల § నలమి నింపి
రోమరాజీ పరీవాహ§రూప మొంది
హంసకధ్వనితో నదు § లైరి చెలులు. 19

—* ఉపవనవర్ణనము *—

తే. హరివెలందులు విని రేటి§దరులయందు
మరుఁడు జనతామనంబుల § గుఱిగఁ జూచి
దివుచు పూవింటి గొనయంబు§రవళి యనఁగ
శ్రవణసుభగంబు లైన సా§రసరుతముల. 20

తే. అళికులంబులు దిరుగుచు నంబుజాక్షి
కమలనేత్రలవలె నుత్సుకతను బాడె
వనులు నవపల్లవ కరాగ్రవలనచలన
ముల నభినయించుఁ దద్భావములను గెరలి. 21

తే. అర విరియు మొగ్గలం జొరఁ దరము గాక
కలఁగి తేఁటులు చిమ్మ వికాస మెనయు
తరుల కేసరముల విప్పఁ దద్రజంబు
వారిజాక్షుల కర్పించె మారుతంబు. 22

క. వనమారుతగతి తోడన
చన నేర్చిన తేంట్లగమి కెసంగెను వనితా
జననుతపరిమళ మున్నతిఁ
దనరు జనముఁ జేర సంపద లెదురగుఁ గదా! 23

క. హరితరుణులు నునుఁగేలన్
దర మిడి తాఁకంగ సౌమనస్యము గనుటన్
విరులకుఁ దదాది నామము
పరఁగెను "సుమనస్సు" లనఁగఁ బ్రథితార్థంబై

క. ఎదురేఁగి యదుముకొనఁగా
నద నెఱిఁగిన సతుల య్యగ్రహస్తంబుల బల్
చదురుల కోడెన్ మ్రాఁకుల
మ్రదిమాంచిత కిసలయముల మండల మదిరా. 25

క. గల్లని మ్రోయఁగ వలయము
లుల్లసదళి యైన కొమ్మ నూఁపఁగఁ దరువున్
జల్లు మనఁ గురిసెఁ జెలి తల
పుల్లసుమచయంబు మోదమునవో యన్నఁగన్. 26

క. అనవరతరసము రాగము
మొనయు తరుణపల్లవోద్ఘము మదవతీ శా
త నఖక్షతి పరిచితిం గాం
చిన వాడె సదయముగఁ జెలిచే ఖండితమై. 27

—* పుష్పాపచయ వర్ణనము *—

చ. చెలువుని ముందటన్ నిలిచి ϟ చేడియ జాణతనంబు మీఱఁ బూ
వులకయి చేయి యెత్తి భుజ ϟ మూలగతం బగు తన్నఖక్షతం
బులు బయలౌట కోసరిలి ϟ పొందుగ రెండవచేత నంబరాం
చలమునఁ గప్పెఁ జన్గవ వె ϟ సన్ బతి చూచినఁ జూడనట్లుగన్. 28

సీ. సమాలిక :-

తనతోనె విహరించు ϟ ధవుఁడు వనస్థలి
దాఁగి క్రమ్మఱ వచ్చి ϟ తరుణి యెదుటఁ
జనఁగ వానిని జూచి ϟ యును జూడనివిధాన
మిఱ్ఱుపల్లంబుల ϟ మెఱయు వళుల
మెండైన తెల్పుతో ϟ మేలి నూఁగారు వి
లీన మై సన్న మై ϟ జాను గాంచ
తనుమధ్యమును దను ϟ తరమగు నట్లుగా
నిగిడి విజృంభించి ϟ నెఱి మొగమ్ము
కనుదోయి నూర్ధ్వము ϟ ఖమ్ముగా వెసఁ ద్రిప్పి
వలుద చన్గవ యెత్తు ϟ పల్లమైన
యక్కునఁ గప్పఁగా ϟ షావణించు బల్పాలు
దిగజాఱ నుదరానఁ ϟ దేజరిలెడి
వలిపె మొకటి యున్న ϟ స్పష్ట మై గనఁబడు
నతనాభి తీరు వి ϟ న్నాణ మొప్పఁ
దరుబాఖ పై నున్న ϟ తం బగు పూవులఁ
గోయు నెపంబునఁ ϟ గొంత సేపు
నాలసించుచునుండ ϟ నతఁడు కట్టెదుటనే
గలఁడంచు గూర్మి నె ϟ చ్చెలులు వల్కఁ
దెలియనటు నటించి ϟ యలరు గోయుట మాని
కడు తొట్రుపాటుల ϟ బెడఁగు చూపి
యన్ని తావులయందు ϟ నంశుకంబును వేగ
సవరించుకొను చెల్వు ϟ చాలఁ జూపి
భయసంభ్రమములతో ϟ భావజు నానచేఁ
దమి హెచ్చఁ గిలికించి ϟ తమ్మొనర్చి

తే. చంద్రసఖమైన నెమ్మోము § చక్కవంచి
కొంత వ్యవధిని కోరెడు § నింతివలెను
బ్రియుని మన సెల్లఁ గరఁగించి § పిన్న నగవు
చిలికెఁ జిఱునవ్వె గద! సొమ్ము § చెలువ కెపుడు 29

సీ. తునిసిన చిగురాకు§లను లిఖించినఁ బలిం
పఁగ నసాధ్యమ్ములై § పరఁగు నివియు
కేవలమ్మను బుల§కించిన యంగక
మంద కూర్పఁగ నను § వైనయవియుఁ
గొఱివాఁడిగోళ్ల నొ§క్కులె యక్కరములుగా
బమ్మెర గొన వ్రాయఁ§బడిన వయ్యు
నారసినంతన § యాకళింపఁగ వ్యక్త
మగునట్టి యర్థము § లమరునవియు
తే. నైన మన్మథలేఖ లే§యాఁక లేక
యమ్మహీధరవనుల వి§హారకేళి
వశత యెసలారు యువతీయు§వకులచేతఁ
బ్రిణిహితము లయ్యె నితరేత§రమును బ్రీతి. 30

తే. లేని కిన్కను నటియించి § చాన యోర్తు
నేరు పింతైన లేదని § నేర మాడి
విడిచి నెచ్చెలిఁ గ్రొమ్ముడి § విరులఁ దానె
తుఱుముకొనె బాహుమూలదీ§ప్తులు నెలంగ. 31

సీ. అళికులంబులు మూఁగి § యవనిజముల వీఁగి
నీమోము డాయఁగా § నీవు పెదవి
విప్పి వారింపకు § విప్పచో మధుసార
భాంచిత భవదాన§నాబ్జసీమ
నవి గుత్త గొనును జు§మ్మద్దిరా సరజస
సమరందజాతప్ర § సవకుజముల
పైరక్తి మాని సు§ధారసంబును గ్రోల
భవదధరావాస§పరత వచ్చు

తే. చున్నవే యని చెలి పల్కనొక్క జాణ
కంటిఱెప్పల ద్విగుణించి కన్నుగవను
మూసి మధుసాశికృతభయంబునను బ్రియుని
యంకమున వ్రాలె సతికి భయమ్మె సొమ్ము. 32

ఆ. క్రొత్తపెండ్లి యైన కోమలి మోమెత్తి
ప్రియుఁడు బల్మి ముద్దు వెట్టుకొనియెఁ
బూలఁ గోయు వ్యాజమున యెఱుఁగని యటు
యటు చరించె జాణ యగు వయస్య. 33

తే. తీవగమిచేతఁ దన సపత్ని మఱుఁగుపడ
ప్రియుఁడు ప్రియ డాసి బల్మి చుంబించి మోవి
నొక్కవెత విదళించునిందుముఖి హస్త
వలయములధ్వని సవతివీనులకు సోఁకె. 34

ఆ. ప్రక్క నున్న మొక్కపైఁ బ్రాఁకుఁ లేఁదీవ
ననుకరింపఁ గోరి వనిత యొకతె
యాశు లెదుటఁ బ్రియున కాలింగన మొసంగె
దోస మని తలంపదు చపలతను. 35

తే. ఉవిద యున్నతతరువుపై నున్న పూవు
గుత్తిఁ గోయఁగ నొక చేయి యెత్తి యితర
హస్తమును బ్రియు మూపున నాని. వాని
వెడఁద యురమును గప్పెఁ గొవ్విన చనుఁగవ. 36

తే. మృదుపదంబులు భువి నానుచదురు లేదు
కుచభరంబును వహియించుకొనను లేదు
చెట్టుపై పూవు గోయ నేపట్టు లేదు
కానఁ బ్రియు నక్కునన్ వ్రాలెఁ గలికి యొకతె. 37

తే. ఎత్తు గల కొమ్మ నున్న పూగుత్తిఁ గోరు
దాన నని పల్క బరిరంభతత్పరుఁ డయి
ప్రథితకుచభరఁ గౌగిఁటఁ బట్టి పూవు
గోసి యిచ్చె నతండు దాఁ గూర్మి పేర్మి. 38

క. ఇది తరు విదె పువ్వని పతి
ముదితను ముందటికి ముందు ముందున నడపున్
తుది కేకాంతముఁ జేర్చున్
మదనుని సాహసము లెన్నొ మనుజుల యెడలన్. 39

క. ఏవారు లేని తావని
తా వరు రప్పింప నన్యతరుణి గని యటన్
దా వెఱచి యవలఁ జనఁ బో
లావున్న నతఁడాఁపఁ దాఁ దలంచెఁ గృతినిగా. 40

తే. "రేయి దానింటి కరుగవా? యీయ" నంచు
నతివ కోపించి పూదండ నంఘ్రియుగళి
మందు బంధింప నొకచేని యడుగు గదలఁ
దేది భీతుల శక్తి హరింప దరయ 41

సీసమాలిక.

తలిరాకు గాన్కగా దరిఁ జేరి యర్పింప
గూఢాపరాధి యౌ కూర్మివిభుని
నరసి త్వదీయమహోదానముం గొను
యోగ్యత మాకడ నుండదె కద
యతిరహస్యస్థలి నధరమధువు ద్రావి
యాపద రక్షించు నయ్యెదుండ
పొమ్ము దానికె యిమ్ము పో యీవిటప మిప్పు
డందున సిద్ధించు నాత్మ సదృశ
పరతరయోగంబు పజ్జ నీతో నుండు
మఱి ధూర్త! నీదు దుశ్చరితములను
గ్రిమ్మ యత్నము వృథా కదె చెట్టుచివురులు
పూవులు మాకర్ణపూరము గనె

జను లెల్లఁ జెవులార వినిన నీదుశ్చరి
త్రములు మాకర్ణ రంధ్రముల నిండె
నెన్నఁడో యింతకు మున్నె మాకికఁ గర్ణ
పూరచారుత లీల బోఁ గదయ్య
దానింట నీవుండి పూని యిచ్చటఁ బెద్ద
కలి నిల్పినాఁడవు కాన నిప్పు
డిచట నీకలిక నిఁకేల నుంచెదవళి
కులములన్ ధ్వనియించుకొనుచు నవ్వ

తే. ననుచు నిష్ఠుర మాడుచు వినుతపక్ష్మ
కేసరమ్మను శ్రవణసంకీర్ణము నగు
నల్లకలువనెకాదు కంటను సయితము
కాంతు దయమాలి పరిహరించెఁ గాంత యోర్తు. 42

తే. ఒకతె కంటిలోఁ బుప్పొడియొక్క రేణు
వాలికి యేచఁగఁ దత్ప్రియుండుహ్యాటంచు
నూఁది యోమఁగఁ జూచెడి యొక సవతికిఁ
గిన్కఁ గావులె గ్రమ్మె నక్షిద్వయమ్ము. 43

తే. తోడి మీనాక్షి దా పేరితోడఁ దన్నుఁ
బిలిచి నునుఁబూవు తన పయి విభుడు విసర
నదియె యభిచారమంత్ర మై యతివఁ గూల్చె
సతుల కభిచారమంత్రమే సవతి పేరు. 44

ఆ. ప్రేమ నొక్క పూవు ప్రియసి వీనున
భర్త యుంప దనదు స్వర్ణభూష
ణముల నెల్ల నొక తృణమ్ముగా నెంచియు
దాల్ప భార మనును దాని సవతి. 45

తే. నీదు కను తీరులే గెల్చు నాదు తీరు
ననుచు వనజాయతాక్షి వీనునకుఁ జేరి
వంగి యెలతేఁటిస్వనముతో వాకొనునటు
చెలువ తీనున నల్లని కలువ వ్రేలు. 46

తే. విరులఁ గోసిన తీవల ƒ వీడి పూల
దండలు గలట్టి లేమల ƒ యండఁ జేరు
తుమ్మెదల దిమ్ము లట్టు లౌఁ ƒ దొంటిసాహ
చర్య మేలొకో? మలినాత్మ ƒ చయముల కిల. 47

సీ. జాతెడి క్రొమ్ముడి ƒ భారంబునం బలె
దిగు మూఁపు లొప్పఁగాఁ ƒ దిరుగువారు
పొడవు దట్టము గల ƒ భ్రూపక్ష్మభరముచే
ననఁ గనుమూయు నాƒననము వారు
మోముబల్మిని బట్టి ƒ ముద్దాడఁ గుంకుమ
రేణువుల్ దొఁరగిన ƒ యేని వేఁడి
వెలుఁగుల గౌర ప్రతిƒబింబింపఁ గావులు
మొలకెత్తు చెక్కిళ్లు ƒ వెలయువారు
తే. లలితకార్యము లొనరింప ƒ వలయు వార
లతిలలితతరబాహుద్వƒయములవారు
తలిరిటాకుల ద్విగుణీకృƒతంబు లైన
విమలకాంతుల గరకమƒలముల వారు. 48

సీ. ఒండొరు కౌఁగిళ్ల ƒ నుండ నంటిన పతి
యక్కు బల్పాఁతల ƒ నడరు వారు
గురుఖేదమోదముల్ ƒ గూడి నిల్చిన యట్టు
లెడ లేని చనుఁగవ ƒ లెనయు వా
కుచభారనతతనుƒరుచిర లయ్యును, దూర
గమనశ్రీమానతాంƒగములవారు
అలవాటు లేని దƒవ్వుల జన నలసిన
స్తవనీయగజకరోƒరువులవారు
తె. అపుడ ఘటియించు పారాణి ƒ యవని
భ్రిష్ట మైనను గ్రిమ్మర ƒ లక్కరంగ
లొదవ నెట్టెటొ మెట్టుట ƒ కోర్వలేని
చరణకంజాతయుగముల ƒ జరుగువా 49

తే. ఇటుల నిహరించి విహరించి యటవి నటవి
నుపరమించిరి ఘనజఘనోన్నత లట
మృదులతనువులు మఱియుఁ బ్రకృత్యలసలు
వనవిహారసమర్థులే వారు జగతి. 50

తే. దీప్తగండస్థలముల ముత్తెములఁ బోలి
యావలన్ జాఱి కఠినకుచాగ్రదేశ
పాతములఁ జెందు శ్రమబిందుపటలబృంద
ములు సహస్రికణంబు లై చెలువు గాంచె. 51

తే. ప్రియుఁడు దరిఁ జేరి వెలఁదికి విపుల మైన
పులక లొదవంగఁ జేయ విపులకమె యగు
సపరిమళముం బొనర్చిన సౌరు విడదు
కుచయుగము మాత్ర మలయదు గొనదు వికృతి. 52

ఉ. మానక పూలు గోయుచు శ్రమంపడి వల్లభు కంబుకంఠసం
ధాన మొనర్పఁగా భుజలతల్ తమకంబునఁజుట్టి యుజ్జ్వలత్
పీనపయోధరద్వయిని బ్రేయసు పేరుర మొప్పఁ గప్పి జా
నైన విధానఁ దాన పడినట్టి శ్రమంబును బాపె డంబుగన్. 53

చ. ముదిత యొకర్తు స్వప్రియుని ముందట చెల్వుగ నిల్చుచున్ జగ
ద్విదితసమున్నతిం దనరు స్వీయకుచద్వయ మంతకంతె నె
త్తు దనర మే న్నిగిడ్చి తనదోర్లతలొంట నొకండు నల్లుచున్
మది నుదయించు కోరికల మాటికి మాటికినినే వెలార్చెడున్. 54

తే. మంచుకణములఁ బోలు చెమ్మటకణముల
మఱియు మఱియుఁ బ్రయత్నించి తఱి లభించి
నపుడు తుడుచును గ్రొత్తబెండ్లైన సతికి
బతికిఁ గుచకలశము లంటఁ బదను నదియె. 55

సీ. ప్రాయంపు టింతులే ప్రవహించు నదులైరి
స్వేదప్రవాహ మంచితజలమ్ము
సరభసగతితోడి జఘనసైకతముల
జరుగుచు మధ్యదేశమ్ములాఁపఁ

దరువాయి నాభీహ్రదంబులం బూరించి
యావెన్క నూరుభుజాత్తము లయి
బాహులతలఁ గూడి పైబడి విహరించి
యుత్తుంగకుచపాళి నుఱికి యవల

తే. రోమకూపసహస్రముల్ రూఢి నింపి
యవల గండప్రదేశంబు లాక్రమించి
యచటనే నిల్చునట్లుండి యాగడించి
యందఱకు నేత్రపర్వంబు పొందు పఱచె. 56

ఉత్సాహ :_ ఘననిదాఘబిందుతతికిఁ గాంతుకరము దాఁకు నం
తనె మఱింత లై ప్రవాహదర్పతన్ జెలంగఁ గా
వనవిహారజాతఖేదపాత్ర లయ్యు నుజ్జ్వలత్
తనువిలాసవతులు స్నానతత్పరేచ్ఛఁ గొల్వఁగాన్. 57

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్యప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
వనవిహారవర్ణనము, ఉపవనవర్ణనము, పుష్పాపచయ
వర్ణనము ననెడి సప్తమాశ్వాసము
సమాప్తము.

—*—

శ్రీ రస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

అష్టమాశ్వాసము.

—* జలక్రీడావర్ణనము *—

తే. మేటి కుచములతోడ నిమీలితాక్షి
పద్మములతోడ భూషణపంక్తి మ్రోయు
ధ్వనులతో నేద భూమిపై పదము లిడుచు
నలసి చెలిపిండు చనె నెట్లొ జలము కడకు. 1

తే. వంగియుంటను మూఁపులు పంక్తిగట్టి
యరుగు వనితల కెంత యంతరము లున్న
వెడలుపయి నొండొకంటిని బీడ సేయు
పిఱుఁదులకుఁ ద్రోవ లిఱుకయ్యె వెడలుపయ్యు. 2

ఉ. అంతరశూన్య భూజ శిశిరావనిసీమల సంచరించు నా
యింతుల ముట్టఁగా వెఱచియేమొకొ వేఁడి వెలుంగు గాలి నం
తంతఁ జలించు శాఖల దళాంతరవీథుల నుండి బంపి యా
వంత కరమ్ములన్ క్షణమె యంటక ముట్టనియట్లు యంపెడిన్. 3

చ. ముదిత నొకర్తు భానుకరముల్ గడు గాసిలఁ జేయ నాయెడన్
వదనసరోజ నిర్జిత విభాయుతుఁ దౌటఁ దుషారరశ్మి దాఁ
గదిసి సితాతపత్త్రితను గాంచి, తదాస్య దయావలంబమున్
హృదయమునందుఁ గోరి భజియింపఁగ వచ్చినవాఁడు నాఁదగెన్,

తే. అర్మిలిని దన యుత్తరీయముఁ బ్రియుండు
ప్రతిపద మ్మొండ సోఁకని గతిని మీఁదఁ
గప్పు ఛాయ యొక్కతె కధికతర మయ్యె
గొడుగు లూలిన లాఁకు లౌ కొమలకంటె. 5

చ. వరు కరమున్ కరంబునను బట్టిన నీరజపత్త్రనేత్రకున్
గరమున స్పర్శజం బగు సుఖంబు తనూలత నంటి పూర్తిగాఁ
బరవశ మొందఁజేయుటయు బల్మి దృఢంబుగఁ గట్టినట్టి యం
బరమునఁ గల్గు పోఁకముడి మాటికి మాటికి వీడిపోయెడున్. 6

ఉ. మందముగాఁగ నెన్నడల మానవతుల్ పచరింప వారికిన్
డెందమునందు నచ్చెరువు పెంకిగొనంగను, గాంచి హంసికా
బృందము వీడె, స్వీయగతి నెవ్వఁడునే నొరు చెంత నోటమిన్
బొంది వెలార్చునే స్వగుణమున్ మది సిగ్గిలకుండ నెయ్యెడన్. 7

తే. పెద్ద వయి విస్తరిల్లిన పిఱుఁదు లొప్ప
సిరులు మించిన శ్రీకృష్ణ చెలుల జఘన
ములకుఁ దమ సైకతము లోడ జలధిరాణి
వాసముల్ రాలఁ బడి వేగఁ బాఱెఁ గలఁగి, 8

తే. సలిలవేగాస్త శుక్తి పేశులను విడిన
ముత్తెముల నంద మౌ నదీపులినములను
విడిన హారాళి రమ్య మౌ స్వీయశయన
ములకు సరి యయ్యె నని యెంచెఁ జెలుల గములు. 9

తే. శ్లాఘ్యగంధంబులును, శ్రమజంబులు నగు
స్త్రీల నిట్టూర్పుగాలులఁ జాల మూరు
కొని యళుల్ వన్యసుమములఁ గోర వౌర!
యౌచితి గణించునే విశేషాభిలాషి? 10

తే, అడవినుండి స్వకీయ జాయ చనుదేఱఁ
గాంచి మఱియొక పెంటిని గానకుండఁ
బింఛమునఁ గప్పు నెమిలిని వెలఁదు లరసి
నమ్మినా-రెండు మగవా రొకనర్చు మాయ. 11

క. హరివనితల పలుకుల మా
ధురి కోటమి గనఁగఁ దమ రుతుల్ మదహంసో
త్కర మణఁగెఁ గలువగుంపులఁ
బరు నెదుటన్ నిలుచు నెవఁడు పరుచే జితుఁడై. 12

ఆ. ముగుద చక్రవాకి § మగఁడు నిశ్శంకగా
ముద్దు గొనఁగ నాత్మ§భూలలితము
లందుఁ దగెడు సీత్కా§రాళి ప్రియుల ముందు
చేతు లొడ్డి చేసె § నాతిపిండు. 13

తే. ఎత్తుగా విచ్చు దమ్ముల § నెత్తి యర్ఘ్య
మును గనఁగఁ జేసి స్నేహానఁ § బులుఁ గెలుఁగుల
నాడి, నురుగున వే నవ్వి § యతివలకును
నూర్మిహస్తాలఁ బాద్యమ్ము § లొసఁగె సరసి. 14

ఆ. తనదు కాణయాచి § తమ్మినుండి సిరిని
బాణిపల్లవములఁ § బైటఁ ద్రోసి
యపుడు కృష్ణ లలన § లద్దానికి సపత్ను
లొటఁ దెలిపినారు § దేటగాను. 15

—* జలప్రవేశవర్ణనము *—

ఉ. ఎంతకు నెట్లయైన హృద§యేశకరార్పిత నైజహస్తలై
కాంతలు లోనికిం జొరక § కాతరతం గని నిల్చి యుండఁగా
నంతకు నక్కడన్ జలము § లాతురతన్ త్వరితంబు వారిసం
క్రాంత సుబింబరూపమునఁ § గల్గఁగఁ జేసెను లోఁ బ్రవేశమున్. 16

తే. కామినులు కాముల మనంబు § కరణి జలముఁ
దొలుత వెఱచుచు గాథమ్ము § తెలిసి యల్లఁ
బదము మోపి లోనికిఁ జొచ్చి § పిదప రాగ
హృద్య మగు నంగములను రం§జించి రెలమి. 17

తే. మాటికిని బెద్ద యేన్గుకుం§భముల సిరులఁ
గాంచు చన్దోయి నీటిని § గలఁచి మించఁ
జక్రవాకయుగంబులు § జంట వీడె
నెవ్వఁ డుద్వృత్తుఁ డితరుల § కిడును సుఖము? 18

ఆ. చలికిఁ దలఁకి కలికి § సరసి యొడ్డునఁ గూరు
చుండు టరసి నవ్వు § చునిద కరయు
గము విదల్చు విలస§నముఁ గనువాంఛ మ
గండు నీట నిలిచి§యుండి తడిపె. 19

తే. మగువ పతితో సరసిఁ జొర § మాని తీర
మందె నిల్చి సఖుల్ చల్లు § నంబువులకు
బెగ్గడిలు చూపుల నవోఢ § ప్రియుని గౌఁగి
లించెఁ దప్పొనె హద్దు మీ§ఱిన యిడుమను. 20

తే. వరుఁడు మూఁపులు మునుఁగంగ § వారి నిలువ
నంత దాఁకనె తనకు లోఁ§తగు నటంచు
నతివ తెలియక యట నిర్భ§యమున రాఁగఁ
బొదివెఁ బతి కౌఁగిటను "మున్గి§పోవునొ" యని 21

తే. నాభిదాఁకను గొలనిలో § నాతి దిగఁగ
జలము చపలత నూర్మిహ§స్తముల గబ్బి
చన్నుఁగవ మీఁది కెక్కె; స్ప§ర్శంబు గన్న
వారి కెందేని యున్నె వ్య§వస్థ యనుచు? 22

చ. "ఉవిదల మోముతమ్ములకు § నోటమి నాకె యనంగరా దదే
కువలయ మోడెనే కనుల§కున్ ద్యుతిచే" ననుచున్ మనంబునన్
మిపులఁగ సంతసించుచును § నీరరుహం బళిరావ గానమున్
దవిలి యొనర్చుచున్ బ్రచలి§తం బగు నూర్ముల సల్పె నాట్యమున్.

చ. జలముల సంచరించెడి ఝ§షవ్రజ మూరువు రాయుటన్ భయం
బలమఁగ నూత్నవిభ్రమము § లంటవుఁ బెందొడ లున్న యింతికిన్
గలిగెను; జవ్వనంబు గల § కాంతలకున్ దగు హేతు వుండకే
గలుగును విభ్రమంబు లనఁ§గా నిఁక హేతువె కల్గనే మనన్? 24

తే కలఁగిపోయె సరో మహా§జలధి జలము
తత్పురంధ్రుల యాకృష్ట§తమత రాంగ
వల్లికల నీఁతలాడెడి § బాహుపక్ష
ముల సముత్తుంగ కుచ గండ§శిలలచేత. 25

తే. ఎంత గాంభీర్య మెనసిన § నేమి కొలను?
యువతి జఘనవిఘట్టన § మొంది వికచ
జలజవక్త్రముతోఁ గ్రీడ § సలుపఁ గోరి
కలఁగి మర్యాద మీఱె నా§క్షణమునందు. 26

తే. ఆకడన ముద్దు నాధుని ƒ నరసి తెచ్చు
కొఱకుఁ బలె నలల గతిచేఁ ƒ బఱుపఁ బడిన
వితత చలిత శిఖాంగుళీ ƒ యుతము కేళ
హస్త మలరారె సిరు లొల్కఁ ƒ జతివ కపుడు. 27

ఆ. విచ్చు ప్రియక కుసుమ ƒ వితతుల సిరిఁ దాల్చు
పడఁతి మేను కొలన ƒ బయలు వడియె
నమలతాంచితుల జƒలౌఘమ్ము లాక్రమిం
చినను బరిభవంబు ƒ సేయ గలవె? 28

ఉ. దూరమునుండి డోఁచునది ƒ తోయజమా యని శంకఁ జేసి కా
సారముచెంత కేఁగి యిది ƒ చాన ముఖం బని నిశ్చయించె శృం
గారరసజ్ఞుఁ డొక్కఁడల ƒ కంజములన్ బకవాసభూములన్
చారువిలాస మేకడకొ ƒ జాతి పరోక్షతఁ బూని యుండుటన్. 29

— * జలక్రీడా వర్ణనము * —

చ. ద్రుతకనకోజ్జ్వలంబు లగు ƒ తోయపు జంత్రములున్ సుగంధసం
గతమగునట్టి ద్రవ్యములు ƒ గబ్బిచనుంగవకుండలందు శో
ణతనుపటంబు లాసవము ƒ నాధసమీపముఁ డోయకేళి కా
యత మయి యిట్లు సాధనము ƒ లన్నియుఁ జేకుఱె యావతానకున్.

తే. ఉన్నత తటాంతమునఁ బతు ƒ లుండి, భయము
కాంచ నవ్వారి యెదలతోఁ ƒ గటిభరములు
మందగతి లేవ నీటను, ƒ మరలఁ బడుదు
రతివమిన్నలు వాయుచƒలాంశుక లయి. 31

మ. మగ లవ్వేళ నొనర్చు ధౌర్త్యము గ్రహింƒపన్ లేని మౌగ్ధ్యంబునన్
మగువల్ గెల్వఁగలేకయున్ మరల నంƒభఃపూరమున్ బాణులన్
దగఁ గైకొంచు నిజేశులన్ గదిపి మీఁƒదన్ జల్లుచున్ సంతతం
బుగఁ గ్రీడించి రొగిన్ నిజాభిసరణంƒపురబన్నిదం బొద్దుచున్. 32

చ. హరనయనాగ్ని దగ్ధ కుసుƒమాయుధ సైనిక రాజ్యలక్ష్మి నే
త్రైలఁ గొన యోగ్యమైన యొక ƒ తీవియఁబోణి ముఖేందుమూర్తికిన్
గర కలశోద్యతంబు లుదƒకంబులు పెల్చనఁ బట్టి యెత్తుచున్
సరసకళావిదుం డొకఁడు ƒ సల్పెను దానె మహాభిషేకమున్. 33

చ. మదనకృతార్తి దుర్బలవు § మానిని యెట్టటొ చేతు లెత్తి ప్రే
మ చనరఁగాఁ బ్రియున్ గదిసి § మజ్జన మార్చుచునుండు నంతలో
వదులయి తత్కరాగ్రమును § బాసిన కంకణ మొయ్య జాతె న
య్యాదన లతాంగి మై మిగిలి § నట్టి మిటారపుఁ గాంతిలక్ష్మి నాన్. 34

చ. యువకునియందుఁ జూపుగమి § నొప్పఁగ నిల్పి నిజానురాగమున్
వివరణ చేసి మారవశ § సీత హృదంతర యయ్యె వేఱ యొ
క్క వనిత నెచ్చెలిం బడుపు § కైతవముం గొని వాని ముందె రూ
పవు ప్రణయంబు నాఁగ జల § మంజలి నిండ ఘటించి నెక్కొనెన్.

చ. ప్రియతమ హస్తతోయములఁ § బ్రేమ దలిర్పఁగ సిచ్యమాన మై
రయమున సంతసంబును గ § రం బొక శ్యామ మొగంబు దాల్ప; నా
యయమున కోర్వలేని యొక § యంబుజవక్త్రి ముఖంబు సిక్తమే
యయిన గురుశ్రమాంబువుల § నయ్యెను స్నానము చేసినట్లుగన్. 36

చ. తన పతిహస్తకుట్మలసృ § తం బయి పర్వెడు తోయధార చ
ట్టన పెఱపూవుఁబోఁడి నిబి § డస్తనయుగ్మము సేచనం బొన
ర్చిన నది గాంచి యీర్ష్య గొని § చేడియ స్వీయవిశాలనేత్రసం
జనితమహాంబులన్ దడిపె § సారెకు నాత్మకుచద్వయిన్ రుషన్. 37

శా. ఏనీరంబులచేత నొక్క సరసుం § డిద్దచ్ఛవుల్ మోమునం
బూనంజేసెనొ నింతి; కట్టివగు సం § పూర్ణేందు విద్యోత సం
ఘానా నాచ్ఛతరాంచి తాంబువులు దూ § రాపాస్త మైనన్ సప
త్నీనారీమణి కొప్పెఁ దాఁ గలుషతన్ § జేకూర్పఁగా హేతు వై. 38

చ. అపరమితానురాగమున § నాంధ్యము గన్న ప్రియుండు దా మన
శ్చపలతఁ జేరి మానవతి § సన్నిధిఁ దప్పగు పేరు చెప్పి మో
ముపయిని జిమ్మువారిపవి § పుట్టువుచేతను మంద మయ్యె దే
హపతిత మై పగుల్ప హృద § యం బది దుస్సహ మయ్యె నింతికిన్.

ఉ. ప్రేమ దలిర్పగా బ్రియుఁడు § ప్రేయసి వక్షమునందు నూత్న నీ
రామలబిందువుల్ గురియ § నక్కళిన స్తనమండలాహతిన్
వేమఱు రాలు చాఁపెమెయి § వేఁడిమి నొంది సమీపవర్తినిన్
భామిని నొక్కదానిఁ బయి § పాటున నొందఁగ జేసెఁ దాపమున్. 40

తే. అంగనకు నంటు వరుని వక్షోంగరాగ
పటలి యిప్పుడు గడుగఁగాఁబడియె నీట
నంచు పొంగెడు సవతికి నధికతాప
మొదవఁ జేసెను స్ఫుటనఖపదము లకట. 41

చ. చెలులు వినంగఁ దన్నుఁ బెఱచేడియ పేరిడి కాముకుండు తొ
ట్రిలి పిలువన్ ముఖేందురుచి డింది యపత్రపఁ గ్రుంగఁ గాంచి య
క్కాలనునఁ గొమ్మ డాచుటకొ కో యనఁగా వెస నావెలంది క
న్నుల జలవర్షముల్ వడిన నూనసమృద్ధి ఘటించె నీటికిన్. 42

ఉ. అన్య మతోర్తుపైఁ బతి జలాంజలిఁ జల్లి క్షణంబు పిమ్మటన్
దన్ను జలాభిషిక్తఁగ నొనర్పఁగ నక్కట మోము కోపసం
పన్నతచేతనే నలుపువాఱెను నేత్రయుగంబునుండియున్
గ్రన్నన జాఱు కజ్జలజలంబులు తా మపశబ్దమై చనన్. 43

తే. స్వర్ణభూషోద్వహనశక్తిఁ బాసి భర్తృ
కల్పిత మృణాళ సూత్ర కంకణము దాల్చి
కృతసపత్నీకటాక్ష సంగతభర మయి
గురుతరం బయి పెంపొందెఁ దరుణి భుజము. 44

తే. మిన్న లగు పెక్కు చిఱుగంట లున్న నేమి
సతతజలగాహమునఁ దేలు సతుల మేఖ
లాకలాపము ధ్వని లేక మూఁక మయ్యె
జడగుణాప్తుల కబ్బునే నుడులతీరు? 46

ఉ. ఎంతయు స్వచ్ఛమౌ కొలని నింతి పయోహృతచేల గాఁగ న
త్యంతము చూపు నిల్పి మదనాహవదేశికుఁడౌ ప్రియుండు ద
న్నంతటఁ జూచె నంచు బిడియంపడఁ బద్మిని వీచిహస్త సం
క్రాంత దశాంబరంబునఁ బురంధ్రిని గప్పె వెనన్ వయస్యయై.

చ. గురు జఘనస్థలాహతులకున్ గుటిసేసి ముఖద్యుతిన్ విక
స్వరకమలాళి గెల్చి చెలువల్ తనుఁ గిన్పుఁబుపన్ జలాశయం
బెరియుచు లోలబుద్ధి త్యజియింపఁగలేక తదంగరాగముల్
సరగ హరించెఁ గాని కలుషం బయి గోచరమయ్యెఁ దాఁ దుదిన్.

కం. వనితల సౌగంధ్యము గని
యును-దవ్వాయి తన్ముఖముల కుపమానం బై
తిని; జేరువ యయి యోడితి
నని కమలము కదలునీటియందు మునింగెన్, 48

తే. విచ్చు గురివెందపూలల్ల పచ్చ నైన
వనితల పసిండి నగలు సత్వర వగాహ
సలిలకేళుల జాఱి యక్కొలన బాడ
బానల ద్యుతిఖండమ్ము లట్లు మెఱసె. 49

క. యువతుల చూడ్కుల కనపా
యి విభ్రమోద్ధకము లయ్యె నిదె యాస్మాక
చ్ఛవు లని స్వగుణముఁ గప్పిన
రవరవ నునుఁగాటుకలఁ గరంచె జలంబుల్. 50

క. హరిచందన మంబుఝరుల
గరఁగఁగ నాపాండు వైన కలికి చనుఁగవన్
దొఱఁగి పరభాగ మెడయుట
సరగఁ దెగియె హారయష్టి సహృదయ కాదే. 51

తే. అధిక మౌ నమృతగుణంబు నధిగమించి
దళిత విస్ఫురి తాబ్జావతంస యయి ప్రి
యోపభోగ్యంబు నగు సురయును సరసియుఁ
కామినుల దృక్కులందు రాగము ఘటించె. 52

ఉ. చెన్నయి నిర్మలోద కణచిత్రము లై జలకంబు లాడు న
య్యన్నుల చన్నుఁగుండ లలరారెను గేళిరయాన సూత్రముల్
ఛిన్నము గాఁగ సద్గుణవిశిష్టసమాశ్రయవాంఛచేఁ దమున్
గ్రన్ననఁ జేరు హారమణిరాజికి నాశ్రయ మయ్యెనో యనన్. 53

తే. పడఁతుల చెవులయందుండి పడిన నల్ల
కలువలను నొడ్డునకు గెంటె నలల గములు
ఉన్నతిని గాంచి, పతితుఁడై యున్న నాత్మ
భవుని నేని స్వచ్ఛాత్ములు పరిహరింత్రు. 54

తే. అంగమున లేపనము వో నఖాంకములును
అధరమున లాక్ష వో రదనాంకములును
జానలకు స్త్రీలనే నింపె సలిలకేళి
సిరులె కూర్తురిగదా సదాశ్రితు లెడరున. 55

చ. సలిల భరావలంబులుఁ బిశంగిత కేసర పూరితాంతరం
బులు నయి వ్రాలు ముంగురులఁ బొల్పగు వల్లరు లుల్లసిల్లుచున్
గలికి ముఖంబునన్ మకరికాముఖపత్త్రిలిపుల్ జలాహతిన్
దొలఁగిన లోపమున్ దొలఁగఁ ద్రోచె ఘటించిన చిత్రశోభచే. 56

తే. సరసి జలములు యదువుల యురములందు
దట్ట మౌ నంగరాగమున్ దలల విరులఁ
గొనిన; మద రాగ మది మాత్ర కనుల విడద
ఘనుల చక్షుష్య ధర్షింపఁగలరె యొరులు? 57

తే. వారి వెలుపటి రాగమే వానెఁ గాని
వారి మనముల రాగంబు వాయ దాయె
ధీరులగు వారి నడుమను జేరు నెవఁడుఁ
బరిభవ మటంచుఁ బొందు నే పరులవలన. 58

తే. రమ్యకుచముల ఫేనహారములు జఘన
సీమలందున శైవాలచేలములును
జెక్కులను నాకుదీవల చిత్రరచన
లమరె జలముల సొమ్ములై యతివలకును. 59

తే. గురుతరాలంకృతులు స్త్రీల వరతనువులఁ
బాసి నీటను సిగ్గుచేఁబలె మునింగెఁ
బోన నిర్మాల్యము నటింపఁ బూనె నీట
నల్పుఁ డభిభూతుఁ డయ్యు దార్ఢ్యమునె చాటు. 60

తే. బొట్టుసిరు లేఁగిపోయెను బూలదండ
లంబరము కావులను బాసె నంగరాగ
మరిగె స్వబలంబు వోయిన యార్తినిబలెఁ
జారుతరరూపలుగఁ జేసె స్మరుఁడు స్త్రీల. 61

తే. అంబుసేచన జాత శీ§తార్తినిబలె
శీతపవన కంపిత పౌచు§ నూతనాంశు
కమ్ము నవయౌవనోష్మక§ర్కశము లైన
కామినీ కుచతటములఁ§ గౌఁగిలించె. 62

తే. అంగముల నంటఁ దమ్మంటి§ నట్టి లవణి
మంబు రూపొందినట్టుల§ యంబు లురల
నలలపై నాడ నేర్చిన§ వలువకొంగు
లడరఁ జెలిపిండు ప్రియులతో§ వెడలె సరసి. 63

తే. వేల్పులకుఁ గూడ వింతను§ గొల్పఁ జాలి
భాసమానాంబురుహ చారు§ పాణి యగుచు
సరసి వెడలెడుచెలి లచ్చి§ సరణి నెదుటఁ
జూచి కృష్ణుఁడు కడలిఁ ద్ర§చ్చుట స్మరించె. 64

తే. తమ్ముఁ గప్పంగ ధరియించు§ తనుత రాంబ
రము జలాసక్తమై యంట§ రమణుల వగు
విమలతర పీవరోరుయు§గములు స్వీయ
కాంతులను జిమ్మిలో దాఁచి§ కప్పె నంత! 65

తే. చెలులు గట్టిన వలువలు§ తెలిమొగుళుల
సిరులుఁ గొని మోదమున నవ్వు§కరణి మెఱసె
వారు విడిచిన నీరోడు§ చీరలు వగఁ
గన్నునీరోడ రోదించు§కరణి నెఱసె. 66

తే. సరసతను దద్ద సంసక్తి§ నెఱపి యుంటఁ
బలుమఱును బెట్టు ద్రోపులు§ వడియుఁ బడియు,
నూత్నరక్తకతతి వెలం§దుకల యంగ
కముల విశ్లేష మెట్టెటో§ కాందఁ గలిగె. 67

తే. పెన్నెఱుల్ మూఁపునం బడ§ వెలఁది యొకతె
తాన మొనరించి యంగమ్ము§ తడిని నార్చెఁ
బెద్దతడవున కెట్టెటో§ ప్రియు నెదుటను
నరయఁ బెంపొందు శ్రమ వారి§ నెఱుఁగ కట్టె. 68

తే. పాపటను దీర్చ నిరుగేలు పైకి నెత్తు
లలన కుచతట బాహుమూలముల వంక
మఱిమఱి కనుంగొనును గోర్కు లలఱుమఁ బ్రియుఁడు
విషయములపట్లఁ గుతుకమ్ము విరతిఁ గనునె? 69

క. మరుఁ డెడయకయున్నెడ సుం
దరికిఁ జలువ వలువ స్నపనధౌతాంగముఁ గ
ప్పురవిడెముతోడి మోవియు
నిరవగు నేకతము గలుగ నేటికి సొమ్ముల్? 70

చ. ఇటుల సరోఽభిషేకమున నింతుల మచ్చరముల్ కడంగి మి
క్కుటమగు శోభ నొందుచు నకుంఠిత నిర్మల దేహకాంతి ని
వ్వటిలఁగఁ బొల్చు యాదవులఁ భానుఁడు తాఁ గని పశ్చిమంపు ది
క్తటిఁ గల కంధి నీరముల దానును గోరెను దాన మాడఁగన్. 71

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
జలప్రవేశవర్ణనము, జలక్రీడావర్ణనం బనెడి
యష్టమాశ్వాసము
సమాప్తము.

—*—

శ్రీ ర స్తు.

శ్రీ మ దాం ధ్ర మా ఘ ము

[శిశుపాలవధమహాకావ్యము.]

నవమాశ్వాసము.

—॰ సూర్యాస్తమయవర్ణనము ॰—

క. అంతన్నిజతేజోఽధిక
సంతాపము నోర్వలేని చాయను నపరా
బ్ధ్యంతర జలపతనేచ్ఛా
స్వాంతుఁడు రవి పాఱెఁ జరమ శైలము నెక్కన్. 1

క. సురతోత్సుకత్వ మెంతయు
వరలఁగ మునుముంద చెలి గవాక్షద్వారం
బు రహిఁ గదిసి చూడ్కులు వే
మఱు కొలిచె నినాస్తగిరుల మధ్యతలంబున్. 2

క. విరళాతప కాంతియు ను
ష్ణ రహితతను వధికపాండుసహి తామ్రశిరం
బురుపరిణతి గత రవిమం
దరవీక్షణమును దివా శ్లథవిధం బయ్యెన్. 3

క, సాయంతన శీతలతర
వాయువుచే మెల్లఁ గదలు వల్ల్యంగుళి "రం
డో"యని పిలిచెడి గృహశా
ఖాయుతునకు మాఱు పల్కె ఖగతతుల రుతుల్. 4

తే. సంజ నిన తను కిరణాళి శైలశిఖర
ములను నాక్షణమందునఁ బొదలె; మంచి
వార లస్తంగతుల యైనఁ బరఁగుఁ గాదె
యుచ్చతర మైన స్థానమే యొక్క టరయ. 5

క. దైవము ప్రతికూలింపం
గా విఫలం బగును బెక్కుగల సాధనముల్
భావింప వేయి కరముల
చేవయుఁ బడిపోవకుండఁ జేయునె భానున్? 6

తే. క్రొత్తకుంకుమ కావి గైకొను పయోధ
రముల జానొంది, నిజకరలగ్నసురుచి
రాంబరము నొందు వరుణదిగంగనఁ గడు
రంజిలఁగఁ జేసె నతిసక్తిఁ గంజహితుఁడు. 7

తే. మివుల నెఱ్ఱని కెంపుల రవల నడుమ
చెలఁగునది వలె నుండి దిగ్వలయ మొప్ప
నల జపాసుమ గుచ్ఛ కాంతులను మీఱు
భానుబింబమ్ము సంజను వ్రాలి వ్రేలె, 8

తే. తప్తశాత కుంభమ్ము చందనమునఁ డోఁచి
సగము నీట మునుంగు భాస్కరుని బింబ
మజనఖ విభిన్న ఘనజగదండ కైక
తర విభాగముకైవడిఁ దనరి క్రాలు. 9

తే. సానురాగుఁడు, నయనసౌఖ్యావహాంగ
యుతుఁడును, నతాపకరుఁ డయి యొప్పఁగాక,
గతవసుం డౌట, నపరదిగ్గణిక రవిని
వేగ గగనాలయమునుండి వెడలఁ గొట్టె. 10

ఉ. వేఁడి వెలుంగులన్ దనరు వేలుపు గ్రుంకెడు నంతవట్టు రె
ప్పాడక నిల్పి పెద్దతడ వారయఁగాఁ దమి వాడి జాలుగా
వీడెడు బంధురాశ్రువుల పెంపును గాంచెడు నబ్జనేత్రమున్
మోడిచి నీటిలో నిలిచిపోయెను బద్మిని సంజవేళఁ దాన్. 11

తే. రవి తొలఁగె జంద్రబింబము రాదు రిక్క
లగపడవు దావ మేపతె నంధకార
మొదవ దైనను నింగి సొంపెక్కె నరయ
విగుణునకు దోషహైన్యమే యగు గుణంబు. 12

ల కున్కిపట్టగు స్వకాంతుఁడు దాఁ బరలోక మేఁగ న
త్యంతము నిర్మలమ్ము లగు నాతని రశ్మిసతీ సహస్రముల్
బంతులు దీఱి యొక్కమెయి వహ్నిఁ బ్రవేశ మొనర్చె నౌర! యా
కాంతునె ముందు జన్మమునఁ గాంచుట యెట్లు మఱొక్కభంగిచేన్

—* సంధ్యావర్ణనము *—

తే. పితరుల సృజించి వేలుపుఁ బెద్ద చాల
కాలమై త్యజియించిన కాయ మయ్యు
ఫుల్లకౌసుంభశోణితఁ బూని జనుల
యంజలుల నొంది సంధ్య పాయదు ప్రకృతిని, 14

తే. చట్ట మౌ సంజ వెలుఁగు కతమున నెఱుపు
గలిగి జక్కవపులుఁగులు కవలు వీడె
విరహమున గాసిలంగను ప్రీలు వాని
యెదల వెల్వడు రక్తమ్ము గదిరినట్లు. 15

తే. నిచ్చలును లచ్చి కిల్లని నెగడు నీప
యోరుహము పగలు గడవఁ బాఱిపోయె
నల్ల లచ్చియుఁ ద్యజియించి యట్లు కాదె
సాజ మౌఁ గృతఘ్నత చపలాజనులకు. 16

తే "మిత్రుఁ డణఁగిన బగలును మృతిని జెందెఁ
గాన నబలను 'నే మున్న గార్య మున్నె?"
యని వెలుఁగుతేని విరహార్తి నాక్షణంబ
సంజ కంటికిఁ గనరాక చనియె నాత్రి. 17

తే. తనదు ప్రతిబింబమును గాంచి యినమృగేంద్రుఁ
డలుకచేఁబలెఁ బడియెఁ దా నంబునిధిని
బిదపఁ జీకట్లు జగ మెల్ల గదిసి మించె
నాగయూథమ్ములను బోలి నలుపు చెలఁగ. 18

తే. సాంద్ర మగు పంకమును బోలు సంజయిరుల
గములు వెడలెనో భూధర కందరముల
నుండి వెలికిని? వెలినుండి యుర్వీధరపు
గుహల సేవించెనో లేక కొఱఁత దక్కె? 19

తే. మింటియందుండి వ్రేలెనో మేదినీత
లమ్ముసందుండి మీఁదికిఁ జిమ్మెనొక్కొ?
కాక దెసలను జన్మించి కలయఁబర్వె
నో యనఁగ నిర్ధరింపరా కొలనెఁదమము. 20

తే. మిన్ను మన్నును కనరాక మీఱ నిరులు
జనుల కనులకు నొక గ్రుడ్డితనము కలిగెఁ
గాని నూతనతమ సిద్ధ కజ్జలాప్తిఁ
గామినులు ప్రియవేశ్మమార్గములఁ గాంత్రు. 21

ఆ. గాఢసంతమసము కార్యభార మెఱుంగు
టను ప్రియాభిసరణమునకుఁ గడఁగు
చెలికి వెఱపు గొల్పు దలఘుస్తనముల నూ
గారుతెరువు వణఁకనట్టిరీతి. 22

తే. దినము సూర్యుని కాంతిచే గనఁగరాని
గ్రహగణమ్మది మించు చీఁకటిని రేయి
పొంది యెంతేని తేజమ్ముఁ బూనె నౌర
యల్పులు రహింత్రు గద మలి నాశ్రయమున. 23

తే. కలపములఁ బూలదండలఁ గాంతకుపిత
సుందరుల దీపశిఖలను సుప్తమదన
బోధనం బగు రీతిఁ బ్రబోధములను
సలుపఁ జెలరేఁగె నాప్రదోషంపువేళ. 24

—* చంద్రోదయవర్ణనము *—

తే. భూమిదరినుండి వెల్వడు భోగిభర్త
ఫణసహస్రాశ్మకాంతుల పటలి భంగి
సిరుల మించెడు శీతాంశుకరవితతులు
దేవతాధీశదిగలంకృతిఁగ జెలంగె. 25

తే. ఉదయగిరిఁ దలఁ దన్ని శీతోస్రమూర్తి
తెల్ల నౌ కాంతులం గని తేజరిల్లెఁ
బలువరుస దాఁగురించి తాఁ బ్రాచిదిక్కు
లీలకై నవ్వు నెమ్మోము లీల నూని. 26

క. ముందట శశికలచేఁ బరి
మందంబుగ భిన్న మగు త§మఃపటలి జటా
బృందముగ; గగనమును జను
లందఱు శివతను వనిరి త§దంగ మగుటచేన్. 27

ఉ. క్రొన్నెలతళ్కు పూవులను § గూర్చిన చీకటికొప్పు యొప్పులన్
జెన్ను వహించు తూర్పుదిశ § శ్రీయుతవక్త్రలలాటపట్టికన్
గ్రన్ననఁ బోలి తేజరిలి § గంధపుబొట్టున సిక్తమైన య
ట్లున్నది యోషధీశుని న§వోదితఖండము సొంపు నింపుచున్. 28

తే. మొదట షోడశభాగంబు § పిదప సగము
మీఁదఁ బూర్తిగఁ జంద్రుండు § మించి తోఁచె
నెంత ద్యుతిశాలికేనియు § నెసఁగు వృద్ధి
క్రమముగాఁ గాని వేవేగ § కాదు నిజము. 29

చ. వికచ విపాండురాబ్జగణ§విస్తృత శోభల మేర మీఱు శీ
తకరుని బింబ మాయెడఁ బ§తంగవిభూత్తమవాహనుండు బల్
సుకమునఁ బండు పాన్పయి § సుందరి యిందిర నిద్ర మాని మ
చ్చిక మును లేవఁ దన్ముఖశ§శిద్యుతి యెట్టుల మించు నట్లయై. 30

తే. ఋక్షసేవక సంఘ మె§ల్లెడలఁ గొల్వ
లక్ష్మణానుగతుం డగు § రమ్యమూర్తి
చంద్ర దశరథసూనుఁడు § చండధాటి
నంధకారాసురగణమ్ము § హత మొనర్చె. 31

తే. గగనవీథులఁ జరియించు § కైరవేశుఁ
డనెడు ముగ్ధవణిక్పుత్రు § నర్ఘకళల
స్వీయవృద్ధికి సేవించి § చెలఁగెనంత
సంద్ర మనియెడుఁ గడుసరి § సాహుకారు. 32

తే. తేజు గాంచెను విధుండు రా§త్రిశ్రీని బొంది
రాత్రియును నిందు పొందున § రాజిలెనఁట
యాక్షణంబున, నట్లు మ§హాత్ము లొక్క రా
కరికి నుపకారములు సేయు § గాథ లొప్పు. 33

మ. పగటన్ వేఁడివెలుంగు పాదహతులన్ § బల్గాసిచే నైన పె
న్వగతో సంతత చంచరీకరుత సం§ప ద్రోదనన్ బొక్కు నా
తొగకన్నెన్ బలుమాఱు లగ్ర కరసం§దోహంబుచే నంటి తా
మగఁ డౌటన్ హిమధాముఁ డావ్యథ వెసన్ § మాయించె
నూరార్చుచున్. 84

ఉ. జానగు కన్నుదోయి గల § చానలు నాథుల పజ్జ మన్మథా
నూన వయో విభూషిత త§నూకలిత ప్రతిమానినీమణిం
గా నివపున్వెలుంగుదొర § కాంతిఁ గరంగిన నీటిబొట్టులన్
బూనిన యిందుకాంత మణి§పుత్రికఁ జూతురు బీతు పైకొనన్. 35

క. అమృతమునఁ దడియు కరముల
నిమురుచు నోషధులపతి వ§నితలన్; దద్దే
హము లెల్లఁ బర్వి సంతా
పము గూర్చెడు కోపవిషముఁ § బాపెన్ మిగులన్. 36

తే. మివుల దిక్కుల శోభల § మీఱఁ గూర్చు
చంద్రకాంతుల సంతతి § సారెసారె
స్వచ్ఛ మగు యౌవత కపోల§ ఫలకములను
నంతటను బర్వి కడు దట్ట § మగుచు వెడలె. 37

శా. వేలన్ స్వీయ మహోర్మిబాహువులనౌ § విన్నాణపుం కౌఁగిటిన్
జాలం గూడి సుఖించు నబ్ధి నయినన్ § సంక్షుబ్ధమున్ జేయఁగా
జాలున్ శీతకరుం డనన్‌గలుగ దా§శ్చర్యం బొంకితేని, గో
పాలాబ్జేక్షణలన్ స్మరాలసల క్షో§భల్ వెట్టె వీఁడన్నచో. 38

తే. ఎంతొ మందుండు గావున § నిండ్ల మేను
మఱచి కూర్కు మరుఁడు § జాలమార్గ నిర్గ
తములు నిర్మల స్ఫాటిక§దండ నిభము
లగు సుధాకరు కరము లూఁ§తగను లేచె.

తే. మున్ను తమమున శరలక్ష్య§మును గనంగ
నేరని సుమాస్త్రుఁ డప్పు డిం§దీవరాప్తుఁ
డుదితుఁడై లక్ష్య భాగ మొ§య్యొయ్యఁ దెలుప
విల్లుచేఁ బూని వెడలెను § విజయకాంక్ష. 40

తే. పూవువిలుకాని దగు ధనువునకు వెలికి
వెడలు నట్టి శిలీముఖవితతి చంద్రుఁ
డుదయ మందంగ విరియు కుముదమునందు
మించుఁబోఁడుల యెదలందుఁ గాంచెఁ దావు. 41

తే. దిఙ్ముఖంబుల వేవేగ తేజు నింప
రతికి నౌత్సుక్యగరిమ గరంబు కూర్చి
యత్రినేత్రజ మగు నపరాగ్ని యిందుఁ
డంగజుని బ్రజ్వరిలఁ జేసి యలరఁ జొచ్చె. 42

—* ప్రసాధన వర్ణనము *—

క. ఈవిధముగ చంద్రోదయ
మై విలసిల నిశ్చితప్రియ సమాగమ లై
పూవుంబోఁడులు తొడవుల
సేవించిరి; తఱి యెఱింగి సేఁత సఫల మౌ. 43

తే. అతివ చనుదోయి యొక రమ్య హారలతనె
సమముగ ధరించె నీరంధ్ర సమతఁ గనుట
సంతతమును నీరంధ్రతా సంహతతల
నలరువారికి సమ భాక్త్వ మబ్బుఁగాదె. 44

తే. అరఁటికంబము లన నందమైన యూరు
తరుల జఘనస్థలీ పరిసరమునందుఁ
గాంచికా భూష యన్ త్రాటఁ గలికి మిన్న
కంతుఁ డనెడి గజంబును గట్టివైచె, 45

ఉ. చారు విశాల నేత్రయుగ చంచలకాంతులు చాలఁ గల్గు నా
నారుల మోవులందుఁ గడు నాణెపు లత్తుకరంగుఁ జెక్కులన్
దీరగు లోధ్రపున్రజము నేత్ర పయోజము లందుఁ గాటుకల్
సౌరయి యైక్యమున్ బడసె సంకునఁ బోసిన పాల కెక్కుడై. 46

చ. కదలు మెఱుంగు మోవు లను క్రమదళంబులతో వికాసవత్
సదమల దంతకాంతు లను సన్నుతి కెక్కిన కేసరాళితో
ముదమును నింపు కర్ణికల పుంజము నాఁ దగు గండపాళులన్
వదనము లన్న విచ్చు నళినమ్ములతో బ్రమదాళి రాజిలెన్. 47

మ. మును తన్ మించినవాని కోడి పెఱభూఽముల్ పట్టుటో-గాక మే
లనినన్ వానికి వెన్క నే యరుఁగుటోఽకార్యంబు లోకంబులో
ఘనలావణ్యముచేత నుజ్జ్వలము లౌఽగండంబు లింపొందు శో
భన లోలాక్షుల మోములందు నెల బింఽబఖ్యాతి మై నుండెడున్.

చ. అతికఠిన స్తనస్థలి నఽనంగుని యమ్ములు తాఁకుతోడనే
ప్రతిహత మయ్యె నౌర! యితఽరం బగు నంగములట్లు గాక యు
ద్ధతిఁ గుచపాళి నైజభర ఽ మంతయు మోపి యలంప మధ్యమం
బతి తనిమంబు నొందెఁ గద ఽ యాగురుతాదృఢతల్ దురూహముల్.

ఉత్సాహ:- ప్రియుఁడు గీము చేరు నని యెఽఱింగి, మేటి జాణ లే
యయినఁ జారునేత్ర, లలరుఽలందుఁ, బూఁతలందు, మే
లయిన చేలలందు, నిదియె ఽ యద్దె యోగ్యమంచు ని
శ్చయము చేయఁజాల రవియు ఽ జాను మీఱి యొప్పినన్. 50

తే. ఆతివ కౌఁగిలి సుఖమున ఽ కంతరమ్ము
గలుగు నని భీతిచే మెయి ఽ గంధ మలఁద
దనవలేపన మే దేహఽమునకుఁ దగును
గరము నిజహృదయేశు సంఽగమములందు. 51

తే. ఆస్యకమలోద్గత మ్మగు ఽ ననిలములను
నాసికారంధ్రమును జొర ఽ దనదు పాణి
పల్లవతలంబులను వీచి ఽ భామ మోము
తావి గుర్తించి మెల్ల సంఽతసము గాంచె. 52

తే. ఎదుట మిన్నును, జెలియును ఽ నెత్తిపట్టు
నిండు మండలకాంతి, నిఽర్ణిద్ర మైన
చందురునియందు నద్దంబు ఽ నందుఁ గనిరి
స్వీయముఖలక్ష్మి మాటికిఁ ఽ జేడె లపుడు. 53

ఉ. చాన మఱోర్తు కయ్యెడఁ బఽసందుగఁ దాల్చు కపోలసీమ పై
యానుట వంగు హస్తతరుఽణాంచితపల్లవమున్ ధరింపఁగా
జానగు బాహువున్ దనదు ఽ జంఘను నిల్పి గళంబులోఁ గలం
బైనను శబ్దశూన్య మగుఽనట్టుల గాన మొనర్చె లీలకై. 54

ఉ. మిక్కిలి మోహజాలములు § మేరలు మీఱఁగఁ జెల్మికత్తెలన్
గ్రక్కున నక్కునం గలుగు § రాగము దెల్పఁగ జాలి, యింపు పెం
పెక్క బిరాన తప్పక ని§జేశుని మానసముస్ హరించు నా
చక్కని చూపులుంబలెను§జవ్వను లంపిరి కాంతుఁ దోడి తేన్. 55

—* దౌత్య వర్ణనము *—

క. "నను చుల్కన సేయని గతి
మనమున దయఁ జూచు 'రీతి § మానిని! ప్రియు చెం
తను జేరి కుశల మడుగుమ"
యనుచును దూతికకు నబల § యాన యొసంగెన్. 56

తే. గరువము గలట్టి మఱియొక 1 కలికి ప్రియుని
జెప్పకయ తోడి తే వేగఁ § జెలియ యేఁగెఁ
జెలులకుఁ బ్రియంబు హితమును § జేసి ధన్యు
లౌదు రాప్తులు, ప్రేరితు§లైన మఱియు. 57

తే. తప్పు చేసిన ప్రియు ననా§దరము చేసి
నట్టి నేనె యాతని వీడ § కరుగు టిప్పు
డుచితమే; కాని యెంతువే § మో "మనమున
నింత యభిమాన మొదవని § యింతి" ననుచు. 58

మ. "పొలఁతీ నాథుఁ దిరస్కరించి యటుపైఁ § బూనంఁగలేవైతి గా
యలుకన్ ధైర్యముతోడ నాతని పయిన్ § హా" యన్న నీతోడనే
బలుకన్ రానిది యొండునుం గల దొకో § పద్మాక్షిరో సాహసం
బలుసౌ, దానను నేను నీతెగువఁ జే§యం జాల నిక్కంబుగాన్. 59

తే. వాని కడ కేఁగి తప్పులఁ § బట్టకమ్మ
అతని నేరంబులను మన § మఱయకుంటి
మంచు విశ్వయ మొనరించి § యతివ యొగ్గు
నొనరిచిన ప్రియు చెంతకు § ననిపె దూతి. 60

ఆ. ఏమి రాయబార § మింతి! చెప్పఁగవలె
నన్ను సుంత పల్క § దబల లజ్జ
నతను నిశిత విశిఖ § హతిఁ జాలిఁ జిక్కిన
తనదు తమవు నల్లఁ § గనులఁ గాంచె. 6

తే. పురుషులను జేరి దూతికల్ పురుషులవలెఁ
ప్రౌఢమతిగర్భవచనముల్ పలికి రంట
అకుటిల మతులు చెలులకై యాచరించు
నవ్వి ప్రకృతి విరుద్ధంబు లయ్యె వెలయు. 62

తే. ఎవఁడు మద్రూప కీర్తి హరించె నతని
యెడఁ బ్రసన్నత వహియించు నిది యటంచు
నీయెడల నీసుచేఁ బలె నీరజాక్షి
నక్కటా! మారుఁ డదయుఁడై స్రుక్కఁ జేసె. 63

తే. త్వత్కథాశ్రవణమును జేయు వనిత తనదు
శ్రవణ మంగుళముఖముచే స్ఫాలనంబు
చేసి నీ గుణపూగముచేత నింపఁ
దృప్తి నొందని చెవికిని హెచ్చె ఘనత. 64

తే. అకట! యిందీవరాక్షి శోణాధరంబు
కరము వెచ్చని యూర్పులఁ గంది యిగుర
నపుడ వేసిన తమలంపు టాకు కెంపు
రసము నసమర్థమై పోయె ద్రవము గూర్ప. 65

తే. ఎంత పదనైనవో కాని కంతు శరము
లంతరము లేక కర్కశమగు పయోధ
రముల మండల మావరణముగ డాఁగి
నట్టి చెలిమానసంబు చెండాడివైచె. 66

తే. క్రొవ్విరులకంటె నత్యంతకోమలమ్ము
కలికి మైఁదీవ యనినచోఁ గల్ల గాదు
కుసుమబాణుఁడు తన వగు కోల లేసి
కరుణ విడనాడి తరుణిని గలఁచుచుంట. 67

తే. చెడును విష మయి విపరీతసేవవలన
నమృత మైనను సర్వమ్ము ననుట తెల్ల
మమృతజనితంబ యైన హిమాంశువెల్గు
లతివ దహియించు నీవిరహమునఁ గడఁగి. 68

తే. ప్రేయసిని గూర్చి దూతి సᵹప్రీతి నిట్లు
చెప్పు మాటల విశ్వసింᵹచెను ప్రియుండు
మునుపె యింగిత మెఱిఁగిన ᵹ జనునియందు
నాఁటి వలుకులు తోడ్తోడ ᵹ నాటుకొనవొ? 69

తే. మొదటఁ జొప్పును గానక ᵹ పిదపఁ జంద్రుఁ
డుదయ మందినఁ దస్కరᵹపదము లెఱిఁగి
ప్రేయసీహృత మనముల ᵹ వెదుకఁబూని
బయలుదేఱిరి పయన మై ᵹ పడుచువారు. 70

తే. తొట్రుపాటునఁ గదిరెడు ᵹ తోయజాక్షి
శ్రవణమందుండి రణితాళి ᵹ సంకుల మగు
జలరుహము జాఱెఁ, బ్రియుని గాంᵹచంగఁ బోవ
విచ్చు కనుతాఁకునను బోలె ᵹ విలసనమున. 71

తే. కాంత నాకస్మికమ్ముగాఁ ᵹ గాంచి యెదుర
నతిరయంబున రాఁబోవ ᵹ నాకసమ్ము
నున్నతిని నెట్టు చన్దోయి ᵹ యూఁత బల్మి
వంపఁ జెలిఁ బతి కౌఁగిటఁ ᵹ బట్టి నిలిపె. 72

ఆ. తనదు వెనుకనుండి ᵹ దయితుని గురుబింబ
మంతరమునఁ దాల్చు ᵹ నద్ద మధిక
భరము గల్గి మివుల ᵹ వడఁకు నవోఢ క
రాననుండి యెట్లు ᵹ యైనఁ బడద. 73

తే కుచయుగము వక్షమునఁ గూడుᵹకొనెడునట్లు
వంగి ప్రియురాలి బిగ్గఁ గᵹవుంగిలించి
కదలు మొలనూలి మువ్వల ᵹ కల రవంబు
మించ దయితుండు నవ్వుచు ᵹ మీఁది కెత్తె. 74

తే ప్రియుఁడు దరిఁ జేర వెస లేచిᵹవెలఁది నీవి
జాఱఁ గని కేలఁ గొన్న వᵹస్త్ర మ్మొకింత
బయటి కగపడు బంగారుᵹపలకఁ బోలి
మెఱసెడి తదూరుదేశమ్ము ᵹ మఱుఁగుపఱచె. 75

తే. వెనుకపాటుగ దరిఁ జేరి × ప్రియుఁడు కనుల
మూయ 'వీరెవ్వరో చెప్పు × ముగ్ధ!' యనిన
బోటికిని నోటితో చెప్పఁ × బోదు గాని
పులకలను నూత్నవధు వదే × పోలఁ జెప్పె. 76

తే. కాంతు సన్నిధి నూరువుల్ × గదలకుంట
మివుల వడకుట సిగ్గును × మీఱు వికృతి
కార్యమూఢత మొదలుగాఁ × గలిగియున్న
నాదరాధిక్యమునె తెల్పె × నతివ తనువు. 77

తే. విభుల కుపచారము లొనర్ప × వేడ్క నూరు
భారమున మెలమెల్లన × పదము పదము
దొట్రిలుచునుండ నిండ్ల బో × ల్తుకలు సంచ
రించుచుందురు పతులు లా × లించి మెచ్చ. 78

తే. దృగ్విలాసంబుఁ, గనుబొమ్మ × లెగురవేయు
లలితమును, జేయి త్రిప్పుచుఁ × బలుకు హొయలు
నైజములె యయ్యెఁ దరుణికి × నాట్యచతుర
గురుఁడు గఱపిన నాట్యమ్ము × కరణి మెఱసె. 79

తే. గోత్రభేదమ్ము నాయెడఁ × గూడఁ జేసి
జగతి నిపు డింద్రభావమ్ముఁ × జాటితి గద
అట్టి నీకును నఘనస × హస్రతయము
స్రష్ట కల్పింపకుంట య × సాంప్రతంబు. 80

తే. అతిసమీపమునం దుండి × యనిశ మక్షి
గతనె యైనను నావంకఁ × గాంచ వెపుడు
హృదయగత యయి యున్న నీ × యిష్టురాలి
యెదుటనే సారెకును జూతు × వేమొ కాని. 81

తే. అని వచించుచు ముందుగా × నరుగఁ గోరి
చూడఁ ద్రుటికాల మొం డొరు × చూపు కలయ
విచ్చుమో మొప్ప దయిత నాఁ × పెను యువకుడుఁ
గరమున గ్రహింప గళిత మై × కాంచి మొఱయ. 82

తే. వెలఁది యాసునఁ బతిని మున్ వెడలఁ గొట్టెఁ
గదలి వాఁడేగుచోఁ గృతకముగఁ దుమ్మె
దాని కల రూ పెఱింగి యాతఁడును నిలిచె
నపశకునశంక వగచుచు నాఁగినట్లు. 83

తే. ప్రియతముని జూచినంతనే ప్రిదిలి నేలఁ
జీర జాఱ ముఖేందు వంచికొని మాన
వతి నిలిచియుంట యరయ సత్త్వరమ చనిన
మానము పదాంకములఁ గాంచఁ బూనె నిజము. 84

తే. పచ్చి యాఱని తప్పు తాపంబు, నిండు
జవ్వనపుఁ దాపమును, సుమశరుని తాప
మిరువుకొన్న లతాంగి పాలిండ్ల వేఁడి
నాథు కవుఁగిట గోర్వెచ్చనయును గాద. 85

తే. ఉర్వశీతలకుచముల నొప్పు నొకతె
ఉర్వర జరించు నుర్వశి కుద్ది యయ్యె
దన్ముఖమ్ము తులారహితమ్ము మెఱసె
మేనక తదీయసౌందర్యమేన కనద. 8

ఉత్సాహ:- ఇటుల కోప మనెడు విఘ్న మెడయఁ జేసి జ్యోత్స్నః
క్కుటము కామినులను కాముకులను గూర్పఁ జాలె వి
స్ఫుట లతాంతశర విలాసములఁ జెలంగి యడ్డు సి
గ్గటులె దీర్ప నేర్చి మద్యమయ్యె రతుల గురువు గాన్. 1

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
సూర్యాస్తమయవర్ణనము, సంధ్యావర్ణనము, చంద్రో
దయవర్ణనము, ప్రసాధనవర్ణనము, దూత్యవర్ణ
నము ననెడు నవమాశ్వాసము
సమాప్తము.

—*—

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

దశమాశ్వాసము.

—* మధుపానవర్ణనము *—

తే. సజ్జితమ్ములు సౌరభస్వచ్ఛములు సుఘటి
తమ్ము లుల్లసదక్షిపద్మములు నయిన
ప్రియల మోములె యువకు లౌ ప్రియుల కయ్యె
వాంఛ లిగురొత్త మధు పాన పాత్రములుగ. 1

ఉ. లాలన సేసి, సందియము లం దగ మానిచి తెప్ప వాల్ప కా
కాలములోనఁ గోపము వికావిక లై చనఁ దోలి యాకృతిన్
దాలిచినట్టి ప్రేమఁ గడుఁ ద్రావఁగఁ జేసిరి మద్యసారమున్
ప్రోలు నెపంబు వెట్టి తమ కొమ్మల దప్పిక దీఱఁ గాముకుల్. 2

చ. అతుల మనోజ్ఞతాయుత ముఖాంబుజముల్ ప్రతిబింబ మొందఁగా
జితసహకారపల్లవవిశేషసముద్గత మైన తావు ల
ర్పితముగఁ జేయఁ జల్లనయి పెల్లుగఁ దుమ్మెదదిమ్ము ప్రోయఁగా
నతిమధురమ్ము నైన మధువందునె డిందె హృషీకముల్ వెసన్.

ఉ. పెక్కుగ మద్యవాసనల పెంపొదవన్ సవికాసదృష్టులన్
జొక్కెడి సుందరీముఖము చూచి సరోజపుసౌరభంబులన్
జక్కని పానపాత్ర గని శంకిత మై యళి వ్రాల కెందునన్
మిక్కిలి మద్యపానమున మేని నెఱుంగక పాతె నద్దెసన్. 4

ఉ. నింపిన మద్యసారమున నిగ్గులు దేఱెడి పానపాత్రలో
సొంపులు గుల్కఁగా ముదిత సోగకనుల్ ప్రతిబింబ మొంద మ
వ్వంపుసరోజ మంచు మధుపంబు తదీయ సుగంధ మానఁ గాం
క్షింపుచుఁ గూలె, భ్రాంతులకుఁ జేకుఱు నొక్కొ వికాస మెన్నఁడేన్

తే. ప్రియతమా దత్త మద్యమ్ము ప్రీతిఁ గ్రోలు
ప్రియున కెంతేని రసవంత మయి రహించు
టరుదె? చేతన లేని బంగరు మకుటపుఁ
బ్రభలచేతనె పీత మై పరఁగె ననఁగ. 6

ఉ. ఏయది మున్ను త్రావినది యేనియు నామధువే యపూర్వ మౌ
తాయమువోలెఁ గ్రొత్తరుచి దాల్చి ప్రియున్ దనియించె నంతటన్
బ్రేయసి క్రోలువేళఁ బెదవిన్ జనియించిన తీపి దానిలోఁ
బాయక లీన మై కలయఁబాఱుట యెన్నఁగ ముఖ్యహేతు వౌ. 7

తే. అతిమధుర మద్య గత విమలాబ్జగంధ
ములను వికసించు నాననములను నాసి
కావివరముల నేక మౌ కాలమందె
గైకొనంజాలెఁ బ్రేయసీగణము కెరలి. 8

తే. తీపుల మధువుఁ బోలెడు తెఱవ యోష్ఠ
రుచకమును నంజుకొనఁగ గోరుచును బంటఁ
బట్టి నాథుఁడు గ్రోలఁగాఁ బాసినట్టి
లత్తుకకు, జాజుచే నాత్మలబ్ధి గలిగె. 9

చ. మదనవికారముల్ చెలఁగ మత్తును గూర్చెడి యొక్క ప్రేయసీ
వదనము పానమున్ సలుపు వాంఛల మైమఱ పొంది యున్న యొ
క్కదయితుఁ డెన్నఁడున్ మునుపు గానక గ్రోలెడు నంజువోలి యా
యదన మధుద్రవంబె కడు నచ్చెరువున్ సమకూర్చె వానికిన్. 10

క. కలు ద్రావిన మిథునంబుల
వలపు మొగంబులకుఁ గ్రిందు వడి సిగ్గుమెయిన్
గలుగిండిఁ బడిన నీలో
త్పల మళికులరుతుల నేడ్చుపగిది నగపడెన్. 11

శా. ముమ్మా రాసవపానమున్ సలుపఁగాఁ బొల్పారు నా ప్రాతిభం
బిమ్మై వారిజపత్రనేత్రలకు నయ్యేన్ వక్రవాక్యంపు టం
దమ్ముల్ తొల్లి సుగూఢమై యిపుడు వ్యక్తం బౌ రహస్యాత్తహా
స్యమ్ముల్ చాలఁగఁ గల్గి యొప్పు పరిహాస మ్మెంతయున్ మీఱఁగన్.

చ. వరలెడు కైపుచేఁ దరుణవల్లభుచేఁబలె ముగ్ధయైన సుం
దరికినిగూడ సంధిలె నదాటుగ హావవిలాసరుచ్య మా
నరవిరి నవ్వు, భాషితములం దొక జాణతనంబుఁ, జూపులన్
మెఱయు వికారరీతులును మిక్కుటమై మదశక్తి నే మనన్. 13

మ. అపరాధం బొనరించు నాథువిషయంబై యప్రసన్నంబుఁ గ్రో
ధపటిష్ఠానలదీపితంబు, నచలద్ధైర్యంబు, దీక్ష్ణంబు నౌ
చపలాక్షీమన మామధు క్రమములన్ సంక్షాళితం బయ్యెనో?
స్నపితం బై శమితంబె యయ్యెనొ? బిరానన్ ద్రావితం బయ్యెనో?

క. ధాతు విలీ నార్థములకు
ద్యోతక ముపసర్గ మైన యోజ, వధూటీ
వ్రా తాంగ లీన లీలా
ద్యోతక మయి మధుమదంబు తోఁచెన్ బెలుచన్. 15

తే. సగము పల్కిన మాటయు స్రస్తమాల్య
వసనభూషాదరము లేమి పరఁగ హేతు
వింత గల్గకె పో లేచు టింతులకును
మదవికారము సూచన గదురఁ జేసె. 16

తే. ఆసవము గ్రోలియుంట నల్లల్ల జాఱు
సిగ్గు లలరారు తెప్ప కొంచెముగ నెత్తి
యొప్పు చూపునఁ జూచె నవోఢ కాంతు
ముఖము మెల్లన తనదగు మోము వాంచి. 17

తే. మున్ను చెలికత్తె ప్రేరణమునన యెట్లొ
యే చెలి ప్రగల్భతను బ్రియు నెదుటఁ జూపు
నదియె మధు వాన మరల సిగ్గలమి పొలిచెఁ
గై పెనయ; నెల్లరును గాంత్రుగాదె ప్రకృతి? 18

ఉ. ఏది ప్రియానుషక్త మయి యెట్టెటులో కడుపెద్దకాల మా
చ్ఛాదిత మయ్యె సిగ్గునను జాన మనంబున నట్టి రాగమే
యాఁదట మద్య మానఁగనె యబ్బెడు మత్తునఁ గన్నుదోయి లీ
లోదయభంగిఁ గానఁబడె నొయ్య నశంకముగాఁగ నయ్యెడన్. 19

తే. ఆగతుల నగణితప్రతిక్రియాతు లైన
వల్లభులఁ దామె యభిసరింపఁగఁ గోరి
కాంత లనుతాప మెదలను గాంచు తఱిని
నాసవాస్వాద మవసర మగుచు వచ్చె. 20

తే. మదవిమోహితచిత్త లై మరల నాకు
నెగ్గు సేసిన పతికి నై యేఁగఁ జన ద
టంచు నొక్కతె సురఁ గోర దారయఁ బొల
యలుక సుఖమునకంటెఁ దుస్త్యజము గాదె? 21

ఆ. సప్రసాద మనుచుఁ జానలు సురఁ ద్రావఁ
దోన నది ఫలించెఁ ద్రోసె సిగ్గు
జాడ్య, మాత్మనాథసామీప్యమును జేర్చె
రతిసుఖమ్ము లొంది రంజిలంగ. 22

క. చెలువుఁడు పుక్కిటఁ బట్టిన
కలు మదనోద్దీపకముగఁ గడు రుచి మెఱయన్
లలి నీయఁ గ్రోలుదురు ప్రమ
దలు మదమును నామసార్థకతయుఁ దమ కమరన్. 23

ఉ. కల్లున నంగనాస్యచషకంబుల రెంటను దోఁచి, తుమ్మెదల్
పెల్లుగ మోదమొందు సరవిన్ విలసిల్లెడు రెండుతావు ల
ల్లలన నొండొకంటఁ గలయంగను నూతనమై తనర్చెనో
యల్లవిమిశ్రమే యతిశయంబును గాంచెనొ యేమొ నాఁ దగెన్. 24

చ. అలుకను మాన్పఁ జాలి, రతి కాస జనింపగఁ జేసి, సోగక
న్నులకును రాగసంపదల నూల్కొనఁ జూపుచు, వేగవేగ స
ల్లలితము గాఁగ మానసములన్ గరగించి నిజాధినాథులం
బలె మదిరామదంబసితవారిజనేత్రల కయ్యె నయ్యెడన్. 25

తే. కల్లు ద్రావంగ నవయావకమ్ము కావి
రంగు వాయంగ నాధరగత రాగ
మునను రంజించి రఁట తమ మోవు లాంత్రు
వద్దఁ జెలులుంట గుప్తచుంబనచతురత. 26

తే. వేఱొకతె పేరు కొని కల్లు § విభుఁ డొసంగ
నాను నింతికి మద మింత § యైనఁ గలుగ
దానకున్నను రెండవ § యబ్జముఖికి
మద మొదవె దానిఁ గన్గొన్న § మాత్రముననె. 27

క. పరవనితా గత చిత్తుఁడు
వరుఁ డని లో నెంచు వనిత § వారుణిరస మే
త్తెఱఁ ద్రావి మదము నొందదు
మరలని మానససుఖమ్మె § మదహేతు వగున్. 28

క. మును కోపంబునఁ బ్రియు ప్రా
ర్థన లొల్లక పిదప మధువు § ద్రావంగ మరల్
కొని విరహఖిన్న చిత్త
మ్మున సతి "యలిగెనొకొ" యని విభున్ బ్రార్థించెన్. 29

తే. కనుఁగవల మూసి పలుకులఁ § గట్టి పైచి
సిగ్గు వెడలించి మై చేష్ట § చెఱచి మైక
మీర్ష్యచేఁ బోలె హ్రీగుణం § బెల్లఁ దానె
కలుగఁజేసె నచ్చో నున్న § కామినులకు. 30

తే. చెలుల సమవర్ణ గండభి § త్తులను వేఱు
పడఁడు తొలుతను బ్రతిబింబ § వనజవైరి
పాన పాటలకాంతులు § పర్వ లోధ్ర
చూర్ణతిలకాకృతిఁ బిదపఁ § జూడ నయ్యె. 31

తే. గర్వమునఁ బలె నొండొంటి § గాసిలంగఁ
జేయు కుచకుంభముల జంట § చేత, నతిమ
దంబుచేతను విభ్రమో § దారము లగు
భామినుల కోమలాంగముల్ § భ్రమసిపోయె. 32

తే. సతుల తనువుల సౌరును, § సౌరు నిండు
జవ్వనపుఁ గల్మి, దానిని § శంబరారి
సంపదయు, దానిఁ బ్రియసంగ § సమయ భూష
యైన మదమును, గై సేసి § యందగించె. 33

తే. మత్తలై మాటికిని రోష మహిత తోష
ములను గను చెలుల యెడల నలరువింటి
వాఁడు బాణంబుతో విల్లు వట్టినాఁడొ?
విగతతూణీరముగ దాని విడిచినాఁడొ? 34

క. పరయువతి సంగ శంకను
వరు నిజ మట్లబ్జముఖులు వంచించిరి-మ
త్సరహత సంవృతి చిత్తం
బరు తత్త్వవిచారమునకు నోర్వం గలదే? 35

తే. ప్రియులు దరి నున్న తఱిని సంప్రీతిఁ బులకి
తము లగుచుఁ దనువు లొప్పె, వదనము లెంతొ
విచ్చె, నెదలును సరసమై వెలసెఁ, బలుకు
లందుఁ గల కోపమును గూడ నెందొ డిందె. 36

తే. సహజ సౌందర్య రూపంపు సరణి-కార్య
మించుకయుఁ గోరనట్టి పెం పెనయు ప్రేమ-
కృతక సంభ్రమ దూర మౌ ప్రియవచనము-
వెలఁదులకుఁ గార్మణము లివి ప్రియులపట్ల. 37

ఆ. మానవంచన క్షమత్వమ్ము లావణి
కత్వ మెనయు సతి ముఖంబుచేత
గౌరవాఢ్య మయ్యెఁ గాంతుని స్వాంతంబు
లీలఁ దులిత మగుచుఁ గ్రీత మయ్యె. 38

—* సురతవర్ణనము *—

తే. తగ సుఖస్పర్శమును, విశదప్రథయును,
సురతలీలార్థ కల్పితస్ఫూర్తి, సన్న
తియు వహించిన నాథుని దెసను బాస్పు
దెసను నెడలేక చానల దృష్టు లొలసె, 39

తే. రాగతారళ్యశాలులు రమణు నెడఁ ది
రఃపతనశీలు లంచుఁ బేర్పడియు దీర్ఘ
దర్శు లగుటను జెలుల నేత్రములు చనవు
శ్రుతిగుణాంచిత శ్రవణమ్ము నతకరించి. 40

"తిరో ంతర్ధౌ తిర్యగర్థే" అమరము. కావున "తిర్యక్ప్రాతి" శబ్దమునకు "తిరఃపతనశీలి" పర్యాయపదముగా గ్రహింపఁబడినది.

క. పలుకాడఁ జూడఁ దనువున్
నలు వొప్పఁగ ముట్టఁ గోరి § నాతి పతికి మా
ర్పలుకఁగ నేరదు సన్నిధి
వలనొప్పఁగఁ బిలువలేదు § వణఁకున్ దాఁకన్. 41

క. పతి పయ్యెద దిగలాగిన
నతని కనుంగవకు నడ్డ § మౌటను గని యొ
క్కతె గప్పెఁ గుచములను వి
స్తృతిగల్గిన ప్రియు నురంబు § చేతనె తోడ్తోన్. 42

తే. పైఁట దిగలాగి పతి తన § బాహుయుగము
స్వస్తికాబంధముగ నొడ్డి § చారుతర కు
చాగ్రములఁ గప్పు ముగ్ధ నొ § య్యనఁ గవుంగి
లించుకొనె శంఖవలయముల్ § చిట్లిపోవ. 43

క. పంతము డిగి తత్తఱమునఁ
గాంతలఁ గవుఁగింటఁ బట్టు § కాముక తతిపై
నంతకు నెత్తిన పేర
మ్మంతట మఱుఁ డేసె నలుక § యాఱఁగ నగుచున్. 44

క. సవతి దరి ప్రియుఁడు తమిఁ దన్
గవుఁగిట నలరింప స్వేద § కలితాంబర మొ
క్కవనితమేయి జాఱ జఘన
మవరోధ మొనర్చెఁ దానె § యతిచతురతతోన్. 45

ఆ. సవతి యెదుట నొక్క § చాన కుచద్వయి
మగని హృదయ మదిరః § పగులఁ బొడువఁ
బ్రిదిలె నడుమ సవతి § హృదయ మాపతి హృద
యమునఁ దన్మయత్వ § మందియుంట. 46

క. మరు లెనయ బిగువుఁగౌఁగిట
నురమునఁ బతి గాసివెట్ట § నురు కఠినతచేఁ
బొరయదు వక్రత్వం బట
తరుణీ కుచకుంభములకు § ధన్యత మీఱన్. 47

క. ప్రియతములు కౌఁగిలింపఁగఁ
బ్రియలకుఁ దద్హృదయములఁ బ్రవేశింపఁగఁ గో
ర్కియుఁ గలుగు మగల యెద నె
ల్లయెడలఁ దా ముంట మనములం దెలియదుగా. 48

తే. స్నేహరసపూర్ణములె కానఁ జెలుల తనువు
లంతటను మిగుల నార్ద్రిత నందు నిజము
గాక తరుణుండు గట్టిగాఁ గౌఁగిలింప
నొడల వెడలునె వసనమ్ము తడియ ద్రవము. 49

తే. ప్రియతములు కౌఁగిలింపఁగఁ బ్రేయసులకుఁ
బొడము ప్రమదంబు లోపల నడఁగకుండ
బైట మిక్కిలి ప్రసరించి పర్వి తనుర
హంబులకు నైతము వికాస మబ్బఁ జేసె. 50

తే. ప్రియులతోఁ గూడి చెలఁగెడు వెలఁదుకలకుఁ
గలిగియుండఁగ నంగజపులకలు గడు
నుచ్ఛ్వసితనీవులకు నపు డొందఁ గల్గె
బంధములనుండి విడివడు భాగ్యమహిమ. 51

చ. కవుఁగిటిలోన నున్న తఱి కమ్రముఖమ్మును సిగ్గుపెంపుచే
నువిదలమిన్న వంచినను నొయ్యన ముచ్చిలిగుంట పెన్నెఱుల్
ధవుఁ డను రాగ మొప్పఁ దగ లాగుచు మీఁదికి నెత్తు మోముద
మ్మి వెలయు నోష్ఠపత్త్రము నిమీలితనేత్రము గాఁగ నానెడున్. 52

తే. చివురుఁ బోలుటఁ దన్మైత్త్రిఁ జెలఁగు నధర
బింబమును బ్రియతముఁ డాని పీడ సేయఁ
దార లోల వలయములు దనరు తరుణి
కరము ధ్వనియించె నవ్వేతకతనఁ బోలె. 53

తే. తీయఁదనము రాగంపుదీప్తియుఁ గలిగిన
విరహతాపమ్ముచేతను వేఁగె ననియొ
తరుణి వాతెఱ విడనాడి సరస మైన
కన్నుఁగవ ముద్దుగొనె నొక్క క్షణ మొకండు. 54

ఆ. ఒరులు లేక తామ యున్కి నొందొరులఁ బైఁ
బొలయు రక్తి దంపతుల గృహములు
కనులతోడి శౌరి గల యుగాంత పయోధి
సామ్య మొంది మిగుల సౌరు గాంచు. 55

ఆ. ఎడము సుంత లేక కడు నున్నతము లైన
గొప్ప చన్నుఁగవలఁ గప్పఁబడియుఁ
జెలుల యెదలు చిక్కెఁ గలయ నీయాయెడ
తడవు ప్రియకరాబ్జతతికి నౌర! 56

తే. మితిరహిత ఘర్మజలముల మెత్తవడిన
కాముకుల నఖరంబులు కామినీ క
ఠిన కుచతటమ్ములందు ఘటింపఁ జాలె
నెట్టెటో నెలవంక లించుకంత. 57

తే. వేఁడి చన్గొండ నెత్తముల్ వీడి ఘర్మ
జలయుతము లైన యువకహస్తములు సతుల
వికచజలరుహ చారు నాభీసరసులఁ
బడియెఁ జల్లని లోఁతైన పదము లనుచు. 58

తే. తరఁగలను బోలు వళుల నంతటను నిమిరి
లోలమానంబు లగు నిడువ్రేళు లొప్పు
కేలుఁదమ్ములఁ బ్రియతముల్ స్త్రీల నడుము
పిడికిటను గొల్వ ననుభవవృత్తిఁ గనిరి. 59

తే. మజ్జనం బాడి బొడ్డను మడువునందు
వేగఁ బుట్టంబుఁ గొన బయల్ వెడలి పోఁక
ముడిని బట్టిన ప్రియు కరమును బడంతి
యాత్మహస్తద్వయంబున నాఁపె నట్టె. 60

క. ధవుని కరము నాభి యను మ
డువున మునిఁగి వలువఁ గొనఁ గడున్ పడి తీవిన్
దవిలి విఘటింపఁ జనఁ బో
న్నువిద కరమ్ము లొడ్డి చేరక్షుండుఁగ నాఁపెన్. 61

తే. చీర నెడలించు ప్రియతము § చేతి కింతి
కరయుగమునకుఁ బగ యయు§క్తం బటంచుఁ
దలఁచి వారింప నవ శింజి§తము నొనర్చె
కంకణంబులు మొలనూలి § కింకిణులును. 62

తే. పోఁకముడిఁ బట్టి పతి విప్పఁ§బోవఁ గోక
తాఁకఁగా మానధన యైన § తలిరుఁబోణి
కన్బొమలు రోమరాజియుఁ § గనె విభేద
మొక్క తూరియ సమముగా § నక్కజముగ. 63

తే. ప్రియు కరాగ్రము నీవిని § వేగ దాఁటి
యూరువును జేర నరమోడ్చు § నోరదృష్టి
తరుణి పలికెను యంత్రగా§త్ర ప్రవీణ
వాది తాధర తంత్రీర§వ క్రమాన. 64

తే. ఆయతాంగుళి ప్రియు కరం § బబ్జముఖుల
యసదు నడుములఁ బెద్దవి § యయ్యెఁ గాని
స్పర్శమాత్రాన కెల్లెడఁ § జాలియుండెఁ
గరతలము కామినుల పెద్ద § పిఱుఁదులందు. 65

తే. అరఁటికంబాలకంటెను § నధికకోమ
లంబు లగు స్త్రీల పెన్తొడ§లన్ స్పృశింపఁ
గదలు కాముకు పాణిన§ఖంబు లనిభృ
తంబు లయ్యెను రేఖలఁ § దగ నొనర్చె. 66

తే. తొడలసందుల నారయు § వెడఁగు చూపు
గలుగు ప్రియుఁ గొట్టె రింతులు § కర్ణకుసుమ
ముల నవియె సుమబాణాంక§మును మనోభ
వునకు నర్థయుతంబుగాఁ § బొనరఁ జేసె. 67

చ. ఉదిత మనోజరాగపు స§ముద్ధతి గల్గియు ధీరభావమున్
గొదకొని కంతుకేళి కను§కూలముగాఁ దను విచ్చి వక్రతన్
మదనసమీక ధార్ష్ట్యము ఘనంబుగఁ గల్గియు లజ్జ పేరిమిన్
సుదతులు నంటుకాంద్రయెడఁ § జూపిన చాతురి చెప్ప సాధ్యమే? 68

చ. అతిమధుర స్మితాంతరిత § మై యలరారెడు తర్జనంబులన్
బతికరమున్ దదీప్సిత మ§వారిత మౌ నటు లాఁపుచేఁత హృ
ద్యతఁ గడు మించు శుష్కరుది§తంబు సుఖంబు చెలంగుచున్న నం
చితగతి మీఱఁగా నొనరిచె§న్ గరభోరు వాకర్తె యంతటన్. 69

తే. సారె కీసున వెడ సిగ్గు § చౌకలింప
"వలదు వల"దనుచును దొట్రు§పాటు పలుకు
లాడు యువతుల కనను కూ§లాచరణవి
ధమున యువకులు చేసి రి§ష్టములు తుదకు. 70

తే. సంగమేతర సమయ వ§ర్జ్యంబు లైన
రెండు గుణము లిర్వురయెడ § గండు మీఱెఁ
గాంతలకుఁ బ్రియుల యెడఁ బ్రా§గల్భ్య గరిమ
దయితులకు స్త్రీలయెడల ని§ర్దయిత యపుడ! 71

తే. ఇంత దయ దలఁపక కౌఁగి§లించి కొప్పు
వట్టి నఖదంతముల నాన§వాళ్ల నునిచి
చెలఁగు నంతకు లేజవ్వ§నుల యొడళ్లఁ
గూర్కుచున్నట్టి మరుఁడు మే§ల్కొనె జరీన. 72

తే. నిపుణహస్తుఁడు కాముకుఁ § డపుడు గౌఁగి
లించి పయ్యెద నెడలింప § నెంచుఁ గాని
క్రిక్కిఱియు గుబ్బలనె చూపు § నెక్కొనుటను
మున్న జాఱిన పయ్యెద § తెన్ను గనఁడ. 73

క. జవ్వని కుచతటహతికిన్
నొవ్వ దిది యటంచు స్వ రమ§ణుని యురమందున్
నివ్వటిలె సరులు త్రెళ్లఁగఁ
బువ్వులసోనలను బోలె § ముత్తెపుసోనల్. 74

మత్త. జాలిపల్కులు సీత్కృతంబులు § "జాలు వ"ద్దను పల్కులన్
మేలుదెల్పెడి సూక్తులున్ రతి § మీఱు పావురకూఁతలున్
లీలఁ బేరులు సొమ్ము లోలిఁ జ§లింప మ్రోసెడు మ్రోఁతలున్
బాల కయ్యెను గామసూత్రపు§భవ్య లక్ష్యము లయ్యెడన్. 75

తే. ఒంటియయి మధ్య విశ్రాంతి నొందుచు మఱి
సన్ననై చెలిమఱితమ్మొ శ్రావ్య మయ్యెఁ
బెక్కువై యెప్పు డాఁగక పెలుచ నంది
యలును నొడ్డాడ మెలతగా నులియుచున్న. 76

మ. రతులన్ దొట్రిలుపాటునన్ భువిని జాఱన్ మేలియొడ్డాణ మా
యతమై యొప్పెడి "నిట్టివి కుపరికేశ్యానందవేళన్ మహో
త్పత నైతాదృశ లాఘనం బెటుల లక్ష్యంబయ్యెనే సారె" కన్
గతి వోఁవన్ జఘనంపుగౌరవము వక్కాణించి చూపించుచున్.

తే. చెక్కుదోయిని జిత్రక చిత్ర రచన
చెడఁగ నూత్న నఖక్షతచిత్ర మొలసె,
రభసమున ముంగురులఁ బూలు రాలిపోవఁ
జెమట చుక్కలు పువ్వులై చెన్ను మీఱెఁ. 78

తే. ఏది యేది ప్రియేష్టమై యెసఁగు నద్ది
చేసి, రేకాంతమందునఁ జెలువ లప్పు
డానుకూల్యాప్తిఁ బూరుష మానసముల
నిజవశము చేసికొందురు గద ప్రమదలు. 79

తే. మోయఁగా రాని చన్దోయి పొదల మదన
రాగ మెచ్చంగ సురతపారమ్ము గాంచి
యలసి రసితాయత కచలౌ నతివ లలిక
మందుఁ జెమటలి ముంగురు లత్తమిల్ల. 80

—* సురతావసానవర్ణనము *—

చ. ఎనసెడిముంద నాథు లలయింపఁగ నెట్టెటో పాయలేక పా
సిన నునుసిగ్గహో! క్షణముసేపును వీడని చెల్మికత్తె రీ
తిని ననవిల్తుకేళి యవధిన్ గనెనో కనలేదొ యింతలో
నన యెడఁబాటు నైఁపని దవంగను జేరెఁ దదంగనాతతిన్. 81

ఉ. సారెకు సిగ్గుపెంపునను జంకెపచూపులఁ దొట్రుపాటు మై
జాఱిన చీరలన్ మఱలఁ జయ్యనఁ గప్పెడు స్త్రీలయంగముల్
జారు రతాంతవేళలఁ బసందుగ నొక్కక్షణంబుమాత్ర పొ
ల్పారెను నాటకాదులను నయ్యెడు దృశ్యముఁ దద్దఁ బోలుచున్.

ఉ. పయ్యెదకొంగుఁ బట్టుకొని ప్రాణవిభుం డొగి వీడకుంటచే
నయ్యలివేణి పెన్జఘన మంతటఁ గప్పక యొక్కయూరువే
యయ్యెడఁ గప్పెదువ్వలువ నారసి, చేతుల బిగ్గఁ బట్టుచున్
జయ్యన నూడ లాగికొనె, సందడి చేసెడి సిగ్గుపెంపునన్. 83

తే. చందన తమాలపత్త్రి రచనలు మాపి
పూలదండల నులిచి, సొమ్ములను జార్చి
వైచి, యుపభోగ మపరాధివలెఁ జెలఁగియు
నింతులకు భూష యయ్యెఁ దనంతఁ దానె. 84

తే. మేలిమి పసిండి మొలనూలు మిగుల రతులఁ
బెనఁగ దిగజాఱె యువతుల పిఱుఁదులందుఁ
గాని యొకచిత్ర మేఖల కరణిఁ జుట్టు
నమరె నంతఁ వినూత్ననఖాంక లక్ష్మి. 85

చ. మెఱయుట యేమి చిత్ర మది! మీనవిలోచన చెక్కుటోయిపై
వరలెడు పాండిమంబునను వావిరి శోణ రద క్షతాంకముల్?
గురుతర శోణకాంతి గుణగుంఫనమందు సమానసంపదన్
బొరసిన మోవి సమ్ముఖతఁ బొందియుఁ దాఁ బరభాగ మొందెనే!

ఉ. స్రుక్కని వేడ్క నాథులు సరోరుహనేత్రల యుబ్బు గుబ్బలన్
మిక్కిలి గాసిపెట్టుతఱి మీటగు ముత్తెపుఁబేర్లు త్రెవ్వి యం
దొక్కటి ముత్యమున్ మిగులకుండ దిగంబడ సూత్ర మొక్కటే
నెక్కొని చుల్కనయ్యును గనెన్ గురుతాభర మేమి చెప్పఁగన్.

చ. బడలిక దీఱఁగాఁ బ్రథమభావజకేళ్యవసాన మైన య
య్యెడలఁ బ్రియుల్ తమిన్ సతులకిచ్చెడు బిగ్గకవుంగిలింతలే
పడఁతుల కాత్మలందు సుమబాణవికారము రేఁచిపెట్టి దం
దడిగ ద్వితీయ మైన సురతంబునకున్ మొదలయ్యె వెండియున్!

మ. మివులన్ లేఁతచిగుళ్లతో విరులతో మెత్తందనం బొప్పి మే
లవు సెజ్జల్ విలసిల్లుచున్న నెడ మాపంతేని లేకుండఁ గ్రొం
బువువిల్కాని దురంబునన్ గెరలు పువ్వుంబోండ్ల కౌశయ్యలం
దవురా! యొక్కక్షణంబునున్ క్షణద తానై పండుకో నీ దయో!

చ. కడు నెలవంకలన్ జెలఁగి కంజదళాక్షుల మేను లింతయున్
బడవుగదా కొఱంత, నిజబంధుర సుందర కాంతి సంపదల్
వడి హృదయంబులన్ గలఁగఁ జాఱఁగఁ జేసి యదూద్వహాళి కిం
పడర మనోజరాగము ననంతగుణంబుగ వృద్ధి గొల్పెడున్. 90

ఉత్సాహవృత్తము :

ఇటుల మరుఁడు మదము రాగమెంతొ వెలికిఁ బుచ్చినన్
త్రుటియు విడక వారొగిన్ రతులను దేలఁ జూచి, యం
తటనె వ్రాలు నెలనుగూడి న్యస్తహస్త రేయి సి
గ్గటమటింప మోము వాంచి యవలి కరుగఁ బోయెఁ దాన్. 91

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
మధుపానవర్ణనము, సురతవర్ణనము, సురతావసాన
వర్ణనము ననెడి దశమాశ్వాసము
సమాప్తము.

—*—

శ్రీ రస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

ఏకాదశాశ్వాసము.

—* శ్రీకృష్ణుని వైతాళికులు మేలుకొలుపుట *—

చ. శ్రుతు లిరవొందఁగా ఋషభశూన్యముఁ బీడిత పంచమ స్వరాం
చితమును గాఁగ భిన్నతను జెందిన షడ్జము నూఁది, రుక్మిణీ
పతి కౌగి విన్నవించిరి కృపా పరిణామమకాకు దూరసం
శ్రుత మధురోచ్చ కంఠ లగుచున్ వఱువాతను గూడి మాగధుల్.

ఉ. కూటమి వేగిరంపుఁ గులుకుల్ గఱవన్ వసివాడి నిద్ర కా
రాటము నొందు కామి నికరంబు కనుంగవ మూయ నున్న య
ప్పాటన వేగుఁబోక దెలుపన్ మినుముట్టె మృదంగ నిస్వ నా
ర్భాటము లింకఁ గాంత లెడఁబాయుదు రవ్వగ నిద్ర రూపఱన్. 2

క. మినుమిను కను ధ్రువునకు మీఁ
దను దలక్రిందగుచు సప్త తాపసి బాల్యం
బున హరి! నీచరణక హతి
వినువీథికి నెగయు బండివిధమునఁ దోచెన్. 3

చ. తన ప్రహరంబు కాలము నతంద్రతఁ బుచ్చిన యామికుండు ని
ద్ర నెనయఁ గోరి స్తారె కితరప్రహరిన్ బిలువంగ వాఁడు మే
ల్కనియును నస్ఫుటాక్షరముగా విగతార్థపదం బెదో వచిం
చెను గసుతెప్ప విప్పకయ చిత్తము మేల్కొనకుంట నిత్తఱిన్. 4

క. ఇంతి వెడంద పిఱుందుల
సుంతయుఁ బాన్పునఁ బరుండఁ జో టొదవమిఁ ద
త్కాంతుఁ డెటో యుడిపె నిద్రా
శ్రాంతి రతికి మొగిసి; యేమి సలుపఁగలఁ డిఁకన్. 5

చ. క్షణశయిత ప్రబుద్ధులు, నిశా పరభాగ ధృత ప్రసాద ధీ
చణులును నై కవుల్ పగిది శ్మేరమణుల్ చొరరాని యర్థ ధో
రణి గల కావ్యమందువలెఁ రాజ్యమునందుఁ బ్రయోగ కల్పనా
నణు మతిఁ జేయుచుండ్రి గహనం బగు నర్థము లూని ధ్యానమున్.

ఉ. మెండగు దానపంకమున మేన్మునుఁగన్ క్షితిఁ బండి, లేచు వే
దండముఁ జేరి హస్తిపకుఁ డల్లనఁ బార్శ్వము మార్చి భూమిపైఁ
బండఁగఁజేసెఁ దచ్చరమపాదములందలి యందుకంబు లొం
డొండ చలించు చించుక మృదూల్లసిత ధ్వనులన్ సృజింపఁగన్. 7

చ. అతి లఘుహస్తతన్ వలఁతులై యమరావళివోలె మంథప
ర్వత మటు కవ్వమున్ జలధి వైఖరిఁ గుండల వైచి, చంద్రమో
గతి నవనీతమున్ బడయఁగా సలిలంబులకై వడిన్ బెరుం
గు తరువఁ బూని రిత్తఱిని ఘుంఘుమ రావము మీఱ గోపకుల్, 8

చ. మఱిమఱి కాంతుఁ డెంత బతిమాలిన నేనిఁ బరాఙ్ముఖత్వమున్
దొఱఁగక దొంగనిద్రఁ గొని తొయ్యలి యున్నెడఁ గోడికూఁత బి
గ్గఱ చెవిలోఁ బడన్ నిదురఁగాటపు మంపునఁబోలెఁ గన్గవన్
దెఱువక కౌఁగిలించెను బతిన్ బరివర్తన మొంది యెట్టకేన్, 9

శా. వీణారావ విమిశ్ర వేణురుతులన్ వెంటాడు తాళ ధ్వనిన్
గాణల్ మేల్కొలుపంగఁ బాడెడు సుధాకల్పంబులౌ గీతముల్
క్షోణీశావళి వించు సెజ్జలను వీడ్కోలేక సౌఖ్యాప్తి ని
ద్రాణంబై కననయ్యె విష్ణుడును మూఁతల్ వడ్డ కన్దోయితోన్. 10

మ. చెవులున్ గుత్తుక ప్రేలఁగా ముకుళితాక్షి ద్వంద్వమై యూర్ధ్వజా
నువుగా నిల్చి క్షణంబ నిద్రగని కన్నుల్ తోడనే విచ్చి సైం
ధవ మిఁగ త్స్ఫురితోష్ఠమై వివృత ఘోణం బౌచు నగ్రక్షితిన్
బ్రవికీర్ణంబయి యున్న పచ్చికఁ దినన్ వాంఛించు నొయ్యొయ్యనన్.

ఉ. “మామక సంగతిన్ ద్యుతి సమంచితుఁడై యుదయంబు గన్న యీ
సోముఁ డిసీ! పరాశకు వశం బగుచున్ బలితాత్ముఁ డయ్యె మె
చ్చే మది నెంచ నిద్ది” యని యీసున నవ్వెడు ప్రాచి మందహా
సామల రోచి నాఁగఁ గననయ్యె నిండే తెలిచాయ చాయగాన్. 12

క. చిరరతి నలసి ప్రియులు ని
ద్దుర గను వెనుకను బరుండి తొలి మేల్కొనియున్
దరుణులు గదలర దృఢభుజ
పరిరంభము లెనసి చక్రబంధగతలు నాన్. 18

చ. ముదురు మృణాళ ఖండములపోల్కిని దెల్లని వయ్యు రక్తిమన్
గదిసిన యంశుపాళిఁ దుహినద్యుతి పశ్చిమ దిఙ్మృగాక్షి నె
మ్మది గయి సేయుచుండె నణుమాత్రము కుంకుమరేక సోఁక నీ
ష దరుణ మైన చందన రజః పటలంబునఁబోలె నియ్యెడన్.

ఉ. ఒక్కొక ఱేకుగా ముడుఁగుచుండఁ దొఱంగెడు లక్ష్మిఁ గల్వపూ
లొక్కొక ఱేకుగా విడుచుచుండుటఁ జేరెడు లక్ష్మిఁ దమ్మిపూ
లక్కట తగ్గు మొగ్గు లిటులందిననేన్ భ్రమ రోపగాన స
మ్యక్కృత గౌరవంబున సమస్థితినే కనె నుత్పలాబ్జముల్.

తే. ఉదయ దరుణునిచే మదద్యుతుల మించి
చిరముగా నున్న సిగ్గు త్యజించి నట్టి
పూర్వ దిక్కాంత నెమ్మొగంబునకు మేల్ము
సుం గనఁగ నొప్పు సితకరాంశువులు జాఱె. 16

చ. అవిరత కంతుకేళి శ్రమ మందిన కాంతల దుర్బలాంగమం
దు విరతి డాఁగి యున్న సుమనోవిశిఖానలమున్ బొరిం బొరిం
రవులఁగఁ జేయఁజొచ్చె నిసి రాలిన జాతిలతా ప్రసూన పాం
సువులను గూర్చి యౌషసిక సుందర మంద సమీరవారముల్. 17

మ. అనివార్యంబుగ సాగినట్టి యనురాగాయత్తలౌ వారి నూ
తన సంభోగకళా విలాసముల నాస్థన్ సర్వరాత్రంబు మూ
యని కంటన్ గనియుంట నిద్రిలుచు హీనాలోకమై దీపికా
ర్చి నిశాంతాక్షి విధాన వేకువను ఘూర్ణిల్లంగఁ జొచ్చెన్ గవన్. 18

మ. మదనుండున్ ముదమున్ మదంబు నొదవింపన్ యౌవనోద్రిక్తలౌ
ముదితల్ వొందు రతిశ్రమాంబులు శ్రమంబుల్ దిట్టయై నెట్టుచున్
మదభృంగాళి స్ఫుటాబ్జ గంధముల నంధం బౌనటుల్ సేయుచున్
గదిరెన్ మెల్లఁగ గాలి-తేనెలకు సౌగంధ్యంబు నందిల్లఁగన్. 19

తే. కలుషితాక్షి తారకలును × క్షామముఖ సు
ధాంశు బింబలునై రాత్రు × లట్ల వార
నారు లిరు లట్టి క్రొవ్వేదల్ × జాఱుచుండ
నిదె వెడలుచుండి రెకిమీండ్ల × యిండ్లనుండి. 20

ఉ. రేవనబోణి దా నభిస × రించి హిమాంశు దినాంతమందు మం
దానిలగంధి యౌచు నిపు × డౌరః యనింద్య త దంశు కాంగరా
గానఁ బరిమళా క్త మయి × క్రాలెడి నిద్దపు టంబరాంతమున్
బూని రయంబు మీఱ నదె × పోవుచునున్నది యెంత జాణయో. 21

చ. సమధిక దీప్తి యౌ శశి ని × శన్ నవ కైరవషండ లక్ష్మి హా
స మధురకేళిఁ జిక్కుకొని × జాగరితుం డయి, వాడిపోయి పాం
డిమమున కగ్గమౌ తనువు × నెమ్మది వ్రాల్చె నిదే ప్రతీచి యం
కమున; శ్రమం బఱన్ నిదురఁ × గాంక్ష యొనర్చుచువాని కైవడిన్.

తే. సరయ పరిరంభ సంరంభ × భరితుఁ డైన
వల్లభుఁడు రాత్రి యూడ్చిన × వనిత వలువఁ
దెల్లవాఱిన మరల నీ × నొల్లఁ డకట!
చక్ర విపుల నితంబ వీ × క్షక్రి యేచ్ఛ. 23

* క. "కుముదినులు నిశియుఁ దారలు,
సమనెనె యిపు డొకట" ననుచు × శశి వెతతో నం
గము దాల్చెఁ గృశము రుచి విక
లము నగునద్దానిఁ బ్రియ క × ళత్రుం డగుటన్. 24

ఆ. అంశుమాలి కనుల × కగపడకయ మున్న
యరుణుఁ డరుగుదెంచి × యణఁచెఁ దమముఁ
బగఱ నొడుచు తేజ × ము గలట్టిప్రభు పుర
స్సరుఁడు గూడఁ బగఱఁ × జదుపుఁగాదె. 25

* చ. కుముదిని కన్నుమూనె నిశి × క్రుంగెను గ్రుంకెను దార లేకకా
లమునవె యంచుఁ దాఁ బ్రియక × ళత్రుఁడు గావుటఁ బట్టరాని శో
కమున మునింగి యేమొ యన × గ్గాఁ గృశమై గతతేజ మైన యం
గము వహియించి కానఁబడెఁ × గైరవబాంధవుఁ డిప్పు డక్కటా.

అని పాఠాంతరము.

తే. గత తిమిరపంకమై చదలఁ గనఁబడఁగనె
విరహా తప్తమౌ జక్కవ విప్పె తెక్క
యంతలో వచ్చి వ్రాలె స్రవంతి కవలి
తటమునుండి జక్కవ పెంటి తమక మంటి. 26

ఉ. నక్తము వచ్చుడున్ యువ మనః ప్రమదార్థము * కల్పితంబులున్
యుక్త విభూషణా లగుచు నొప్పె సమంబుగ స్రగ్వధూతతుల్
నక్తము వోవుడున్ బరిమళ ప్రసరాంచిత లానెలంతలే
భుక్తము లౌటఁ గం దెనయు పువ్వుల మాలల రువ్వి రవ్వలన్.

ఉ. తమ్ములదిమ్ము నూఁచుచు, లతాతతిఁ జిమ్ముచుఁ గొమ్మలన్ బ్రసూ
నమ్ములఁ దూల్చుచున్ బ్రతివనం బెటనే ననవస్థుఁడై నితాం
తమ్ము చరించు మారుతుఁ డతంద్రత నిల్చె విలాసినీ విమ
ర్దమ్మున గంధిల మ్మగు లతాంతము లొప్పు గృహాంతరమ్ములన్.

మ. పలుగంట్లన్ నెలకూనలన్ వళుల త్రోవన్ నాభి సంధిస్థలం
బులఁ జోఁకించుక తోఁచు వర్ణకము దామూకంబె యయ్యెన్ మహో
త్పలపత్రాక్షి రహఃకృతం బగు సుమాస్త్రక్రీడఁ గైకొన్న లీ
లల నన్నింటిని † వర్ణకం బగుచుఁ దేల్పం జొచ్చె నిప్పట్టునన్. 29

తే. ప్రకట మలినాంకుఁడు విభాత వికల రుచియు
నగు శశిని నవ్వె నన నొప్పె నబ్జముఖుల
కాశసుమపాండు గండభాగములు మృష్ట
పత్త్రికము లయ్యె సురత శోభల నలరుట. 30

ఉ. "కామవిలోల యైన పరకామినితోడి రతంబుధాటి కు
ద్దామపు టంగరాగము నితాంత విలుప్తమ యైన నద్భుతా
రాముఁడ వైన నీదు ముఖరాగమునం దరయంగ భేద మం
చేమియుఁ గానరాదె, కలదే మఱి యద్భుత మింతకం టెనున్. 31

* గుంఫితంబులున్.

† వర్ణకము = 1. అంగరాగము, 2. వర్ణించునది. వ్యాఖ్యాత.

చ. స్ఫుటముగ గోచరించు నిది సుందరు లన్యులు చూడకుండ్రు గా
కిటుపయి" నంచు శంక జనియింపనటుల్ మదిరాక్షి నీతనూ
ఘటిత నఖాంక మండ్రితల కంజము తాఁకున సోఁకినట్టి య
చ్చటి నెఱజాజు లత్తుక రసంబునఁ గప్పె సవర్ణ మన్ మతిన్. 32

ఉ. నా కొకనీవె ప్రేయసివి నమ్ముమి యన్ భవదుక్తి సత్యమై
తాఁకెఁ బ్రియోప భుక్త పరిధానము దాలిచి, చూపఁగా మదీ
యౌకముఁ జేర వచ్చుట నహో!-సఫలం బగుఁగాదె వల్లభా
లోకన లబ్ధిఁ గామయితృలోక విభూషణలక్ష్మి యారయున్. 33

ఉ. కాచితి చేలచే నవ నఖక్షత సంగము నంగ మెట్టిటో
డాఁచితి పాణిచే రదనటంక విఖండిత మోష్ఠ బింబమున్
దాఁచు టిఁకెట్టు? లన్యవనితా గమ సూచకమై దిగంతముల్
లాఁచిన నూత్నమౌ పరిమళంబుల గంధము? నీవ చెప్పుమా. 34

తే. అనుచుఁ దెగడుచుఁ గన్నీరు నినిచె దయిత
యంత దయితుండు బెగడి తదంఘ్రులఁ బడె,
గరుణ మయ్యె నింతుల యశ్రుకణముఁ బ్రణయ
కలహమున మాన భేత్రాశుగమ్ము గాదొ. 35

సీ. అంగరాగము వోఁ బరాంగనఁ గరఁచి నన్
ముఖరాగమున బెలుపుచ్చ వత్తె
గోరొత్తు లలదానిఁ బారాణిఁ గప్పికోఁ
దలఁచి త చ్చరణాహతుల సహింతె
యన్య కామిని కట్టినట్టి పుట్టము దాల్చి
వచ్చితి నీసొంపు మెచ్చుకొంటి
చేలాన మేను కెంపగే లూని మోవి గ
ప్పితి నిదే నఖ రదక్షతులు వోయె

తే. ననుచుఁ దెగడుచుఁ గన్నీరునినిచె దయిత
యంత దయితుండు బెగడి తదంఘ్రులఁ బడెఁ
గరుణ మయ్యె నింతుల యశ్రుకణముఁ బ్రణయ
కలహమున మాన భేత్రాశుగమ్ము గాదె.

మ. మదమున్ గామము హెచ్చి ధార్ష్ట్య మొదవింపన్ రెచ్చు లీలావతీ
మదనాజిన్ దెగి రాలు భూషణములన్ బ్రాప్తార్చనా పూర్తులౌ
సదనాళిన్ "విఫలంబు లౌ" నని వయస్యల్ మానినా రీయఁగా
ముదమారన్ బ్రతికల్య మిచ్చు వికసత్పుష్పోప హారంబులన్.

ఉ. ఒక్కవిలాసి మేనఁ దళుకొత్తెడు నైశము లైన గోటి ప
ల్నొక్కులు దద్విలాసిని గనుంగొని యన్య వధూ కృతంబు లం
చక్కిలి నొంద వాఁడు "గతయామిని మత్తిలి గూర్తు వీవ కా
దొక్కొ తలంచుకొ మ్మనుచు నూరడిలెన్ జెలి వ్రీడమానయై. 37

చ. గురుతర హారముల్ దునియఁ గోమలి బిగ్గఁ గవుంగిలించి, క్ర
చ్చుఱ శిథిలీకృతాంగుఁ డయి చల్లఁగ నాథుఁడు పోవ వేఁడ న
త్తరుణి కుచద్వయంబు గళితంబగు ముత్తెము లశ్రుబిందు ల
ట్లురలఁగఁ గుందుచుండినటులొప్పెసఁగెన్ క్షణమాత్ర మయ్యెడన్.

ఉ. మత్తిలి వాని కట్టెదుట మాటల నాడితి నంట! ఛీచ్ఛియో
యొత్తిలి ప్రౌఢకైవడిఁ జటూక్తులఁ బల్కితినంట! యన్నిశా
వృత్తము నెచ్చెలుల్ దెలుప నిప్పు డెఱింగితి నంచు ముగ్ధ యా
బిత్తఱి మత్తు వోఁ బగటివేళ స్మరించుచుఁ గ్రుంకె సిగ్గునన్. 39

తే. పాటలాబ్జముల్ మృదు హస్తపాదతలము
లళులు కాటుక, నీలోత్పలాళి కనులు,
పులుఁగులరుతుల్ నుడుల్ గాఁగఁ బూర్వసంధ్య
రాత్రి వెనుకొనెఁ బాపయౌ పుత్రివోలె. 40

(తమిని వెనుకొనెఁ బొత్తులతనయ పగిది. —పాఠాంతరము)

మ. కృత ఘోరాఘ ఘటా వినాశముగ శాస్త్రీయ స్వరోచ్చారణా
చ్యుత నధ్వర్యులు సామిధేనులను బెల్చన్ బల్కి సాన్నాయ్యమున్
హుతమున్ జేయఁగ నాస్వదించెడిఁ బ్రియుం బొప్పార నగ్న్యాహిత
ప్రతిగేహంబున నక్షతార్చి యగుచున్ వైశ్వానరుం డిత్తఱిన్. 41

ఉ. సారెకు నోష్ఠ్యవర్ణముల సందడిఁ దోఁపక, లాఁతి వ్రాల యు
చ్చారణమందుఁ దోఁచు రదసంహతితోడి ప్రగే జప క్రియో
దార తపస్విలోక చలదాస్యము లొప్పెను దేవతేప ము
క్తారుచి దోఁప ఘట్టిత మఘట్టితమౌ పటుపక్తులుం బలెన్. 42

క. ప్రాచిదెసఁ దోఁచె దినకరు
రోచిఃపటలంబు బంగ రువు పసిమి మిసన్
గ్రాఁచి జలము, లబ్ధిపయిన్
జ్యాచక్ర దిధక్ష నేఁచు నౌర్వాగ్నిక్రియన్. 43

తే. చలిత ఖగరుత కలకల ములు చెలంగఁ
జాఁపఁబడినట్టి నిడుత్రాళ్ల సాటి ఘృణుల
కృష్టి నె త్తిరి పెను జాన రీతి సూర్య
జలధి జలములనుండి దిగ్జ్వలినముఖులు. 44

తే. నిజముగా నీరవి రాత్రి నీరరాశిఁ
గూలి బడబాగ్ని కీలలఁ గాలినాఁడు
గాన నుదయించుచునె పూనఁ గలిగె మండు
చంద్రకళ యింగలంపుఁ గెం జాయ మేన. 45

చ. క్షణ ముపరి స్థితుండయిన ఘర్మ మయూఖునిచేతఁ బ్రాగ్ధరా
గ్రణి యిది యొక్కఁ డేల? క్షితిఁగల్గిన సర్వ శిలోచ్చయంబులున్
క్షణ ముపరి స్థి తాభినవ సౌర మరీచుల బంధుజీవకా
రుణ సుమగుచ్ఛ శేఖరము రూఢిగఁ దాల్చినటుల్ వెలుంగవో. 46

శా. బాలార్కుం డుదయాద్రి శృంగములత్రో వన్ జిక్కి డోఁగాడుచుళ్
నాళీ కానన హాస మొప్ప నళినుల్ న ర్తింపఁగాఁ జూచుచున్
ద్యోలీలావతి పక్షిరావములఁ ద న్నుం బాడ నంకంబునన్
వ్రాలెన్ గోమల పాట లాగ్రకరముల్ నల్వంకలన్ జూచుచున్.

తే. క్షణము కూర్చుండి పాదము క్షమను మోపి
ప్రణతు లగు లోకులను బ్రీతి పరతఁ జూచి
సకల భువన నిరీక్ష ణే చ్ఛను గిరితట
పీఠినుండి సప్తాశ్వుఁ డు వ్వెత్తు లేచె. 48

ఉ. మట్టుగ మౌక్తికచ్ఛవులు మాటికి మాటికిఁ దోఁప ఘట్టితో
ద్ఘట్టిత మైన శుక్తుల వి ధంబున నోష్ఠ్యము లుచ్చరింపఁ గ
న్పట్టక, యన్యవర్ణ వచ నంబునఁ దోఁచు రదాళితోడఁ జూ
పట్టు బ్రగే జపోత్సుక త పస్వుల యాననముల్ విరాజిలెన్‌ఁ
42 పాఠాంతరము.

శా. ఆదిత్యుండు కరాశుగంబుల సమస్తాశాంత రుద్యత్తమో
వేదండంబులఁ జీల్చి వెల్వడు తదుద్వేలాస్ర ఘౌఘంబు నా
నాదేయాంబుఝురంబు తీరయుగళాంతర్లీన-మాపక్వ హా
లా దీప్రంబయి యొప్పెఁ గ్రమ్మఁగ దెనల్ బాలాత పారుణ్యముల్.

ఉ. తోరణగండ్లనుండి యిలు సొచ్చిన బాల దివాకర ప్రభల్
"వారక వేగె నం చళికి వల్లభు లేఁగఁగఁ గోరఁ గుందు నొ
య్యారుల పాలికిన్ బ్రకుపితాంగజ చాప విముక్త తప్త దు
ర్వారత రాయసాంబక పరంపర లాయె సుదుస్సహంబులై. 50

తే. రాత్రిఁ బువుఁబోండ్లు మధువెల్లఁ ద్రావ రిత్త
యగు పసిఁడిగిన్నె గోరోచనారుణ మగు
నుదయ దర్కుని రుచుల నియ్యదన నైత
మాసవాపూర్ణమై యున్నయట్లు మెఱయు. 51

తే. ప్రియుఁడు నిసి నేకతమ్మున శయనమందు
వీడిన సితాంశుకమ్ము రవిప్రభలఁ గు
సుంభరుచి యైనఁ దన దంచు సుదతి పయఁట
గా ధరింపఁగఁ గని చెలికత్తె నవ్వె. 52

సీ. కనదుదయాద్రి శృంగ ప్రాంగణమ్ములం
దనురాగ మెసఁగ దోగాడ నేర్చి
జలరుహ వదన హాసము లిగురొత్తఁ బ
ద్మినులు వేగనులఁ గన్గొనఁగఁ బేర్చి
తమిమై శకుంత కాంతలు మధు రాలాప
ములను లాలింపఁ బెంపునఁ దనర్చి
మృదు పాటల కరమ్ము లెత్తి ద్యోలలితాంగి
యంకాన వ్రాలి బాల్యమును దీర్చి

తే. క్షణము కూర్చుండి పాదము క్షమను మోపి
ప్రణతు లగు లోకులను బ్రీతి పరతఁ జూచి
సకల భువన నిరీక్ష జేచ్చను గిరితట
పీఠినుండి సప్తాశ్వుఁ డువ్వెత్తు లేఁచె.

47, 48 లకుఁ గలిపి పాఠాంతరము.

ఆ. రాజతాద్రి పాంతురము మందిరము చంద్ర
కాంతి సోఁకి స్ఫాటికముగ రేయి
మెఱసె; నదియ బాలమిహిరాంశువులఁ గుంకు
మాంబు సిక్త మట్లు యలరె నిపుడు. 53

ఉ. కాంతల గోళ్ల పచ్చి నునుగంట్లఁ దగుల్కొనినట్టి కేశమున్
గాంతుఁడు మెల్పునన్ దిగువఁగా జనియించిన పీడ సీత్కృతో
త్క్రాంత తదీయ దంతములఁదాఁ బ్రతిబింబితమైన బాల భా
స్వంతుని కాంతి శోణమణిపం క్త్యనుకారము గూర్చె వానికిన్.

చ. సతత నిజాభి కాంగ దృఢసంగ సమాత్తను నూత్న రక్త స
మ్మితమును నైన కుంకుమను మేదుటఁ గాంచన శాణ రేఖ య
ట్లతికమనీయ మైన జలజాక్షుల దేహలతల్ త్యజింపఁబో
వతి మృదు వయ్యు నాతపమునం దయినన్ దమఛాయ లేశమున్.

తే. జలజవనకాంత మాలోకశక్తి హేతు
వైన కరలోచన సహస్ర మంది జగము
లతిమహిమ నాఁకగొన్న వృత్రాఖ్య వైరి
నమరపతి మాడ్కిఁ దరణి రూపఱఁగఁ దునిమె. 56

చ. ఉడుతతి దర్శనీయ మయియున్నను జీఁకటులన్ హరింప వె
ల్వడు రవిచే బలాత్కృతి నపాస్తములౌ టొకవింతయే? రిపున్
గెడపఁగఁ బూను శౌర్య నిధికిన్ ద్విష దాశ్రయణమ్మునన్ సిరుల్
వడసినవారు వధ్యజనపక్షము వారలె యౌదురేకదాఁ

చ. ఎదురుగఁ దోఁచినట్టి శశభృత్కిరణామల సాంద్ర కాంతిసం
పద నెసలారు కొండచఱిపైఁ బ్రతిబింబిత మౌ కరావళిన్
సదమద మాచరించె రవి శైల బహిఃక్షితి నిల్వ భీత మౌ
చు దరులఁ దూఱి ప్రోవులగుచున్ మను ధ్వాంతచయంబు సైతమున్

క. వెలుపలనె వెలుఁగు రవి దీ
ప్తులు భవనాంత ర్గత తమస్తతుల మాన్పుట చి
ట్టిలె? తేజస్వు లెపుడు నిలు
వెలుపలకె తేజున విపక్షపీఁచ మడఁపరో. 59

చ. పునరుదయంబు గోరుచు నభోమణి స్వీయము ధామ మొంది గ్ర
క్కున రసలుబ్ధ బుద్ధిఁ జిరకాలముగాఁ జెఱపడ్డ తేఁటులన్
వనరుహపత్త్రి సంహతి కవాటము విస్ఫుటితమ్ము నర్చి బం
ధన పరిముక్తులన్ జలిపినాఁడో యనంగ వెలింగె నింగిపై. 60

ఉ. వేయి దళంబు లొక్కపతికి వేయి కరంబుల వేడ్క విప్పి, ప
ద్మాయతనంబునం దళిచయంబుల పాటలతోడి లాలనన్
హాయి శయానయైన సిరి నాదర మొప్పఁగఁ జూచుచున్నవాఁ
డోయనఁగా సహస్రకరుఁ డొప్పెసఁగంగ వెలింగె నింగిపై. 61

తే. వేకువను రాగియై వేఁడి వెలుఁగు చంద్రుఁ
గరములం బట్టి పీడింపఁగాఱు జలధ
రాంబు సితమైన కాంతి నిర్యాసమును సి
తాబ్జకుడ్మల నించుచున్నట్లు మించె. 62

తే. సృష్టి నెల్లఁ బ్రకాశింపఁజేయు దినవి
భుఁడు ద్వితీయాక్షివలెఁ జిరంబునకు విప్ప
నంద; గళితాంశువైన సితాంశుచేత
వ్యంజితైకాక్షివలె ద్యోలతాంగి యొప్పె. 63

ఉ. కైరవషండ లక్ష్మి చనెఁ, గంజవనీ రమ హెచ్చె, ఘూకసం
చారము చింతచేఁ దఱిఁగె, జక్కవ లుబ్బి చరింపఁ జొచ్చె; నం
భోరుహ బాంధవుం డుదయమున్ గనెఁ గల్వలరాయఁ డింకఁగాఁ
బాఱెను; దైవచేష్టిత విపాకము చిత్రముగాఁ గనంబడున్. 64

మ. హరి దబ్జాక్షుల పాణి వట్టిన ధవుండా యన్నరేవన్ క్షణం
బిరవుం బాసి ప్రవాసియై మరల నిద్దేతెంచి ప్రాగ్గీతి భా
స్కరుఁ డగ్రంబునఁ దోఁపఁ; జందురుఁడు వేగన్ స్రంసమానాంశుక
స్ఫురణన్ జాఱెడిఁ బశ్చిమాంతమునఁ బెంపున్ వీడి జారుండు నాన్.

శా. తారాలోకము లన్నియున్ విలయ మొందన్ జేసి లోకోత్తర
శ్రీ రమ్యుండయి సానురాగ యగు లక్ష్మిన్ దాల్చు చాకాశ పా
థోరాశిన్ బవళించె నంబురుహనేత్రుం డట్టు లేకాకి యా
కారం బబ్బఁగ వారిజాప్తుఁడు నిశాకల్పావసానంబునన్. 66

సీ. సతత చరాచరాంచజ్జగజ్జాలమ్ము
లకు సంతత ప్రబోధకుఁడ వయ్యుఁ
గలువ పూలకు జక్కవలకు సాజమ్ముగాఁ
గల సిరుల్ దొంగయై గిలుబుకొనును
సూచికాభేద్యమై దోఁచు తమస్సును
దలయెత్తనటు చెండవలఁతి వయ్యు
వేగునేమో యంచు వెతఁ జెందు కామినీ
కాములకును వియోగము ఘటించు

తే. గుణము లిటు హెచ్చుగను దోష మణుతరముగ
గల్గు చతురుఁ డహర్పతి కమలనాథ!
శిష్టులం గాచి దుష్టుల శిక్ష సేయు
నీకు సుప్రాత మొనరించుఁగాక నేఁడు. 67

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
శ్రీకృష్ణుని వైతాళికులు మేలుకొలుపుటయు, ప్రభాత
వర్ణనము ననెడు ఏకాదశాశ్వాసము
సమాప్తము.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

ద్వాదశాశ్వాసము.

—* శ్రీకృష్ణనిప్రస్థానవర్ణనము *—

చ. ఇటులఁ బ్రభాత మైనఁ దురగేభ రథావళి నెక్కి వచ్చి యా
పటనిలయాంగణంబులను బారులు దీఱిచి రాజనందనుల్
పటుతర జైత్రయాత్రకు శుభంబగు వేసము శౌరి దాల్చు కొం
చట క్షణ మాలసింపఁగఁ దదాగమనార్థము వేచి రయ్యెడన్. 1

తే. స్వక్షము సుపక్షమును స్వర్ణవర్ణము జవ
హసిత నాగమౌ తార్క్ష్యవాహనము నెక్కి
యాకసంబునఁ బలె నడ్డమూఁక లేక
సుఖసరణి భూమిమీఁద నచ్యుతుఁడు వెడలె. 2

చ. కరమున జాను మీఱెడి యఖండిత చక్ర మురఃస్థలంబునన్
వరలెడి లక్ష్మియున్ నరక భంజన శీలము సద్విజేంద్ర కాం
త రుచియు సత్యరక్తియును దాలిచి సర్వగుణంబులందు శ్రీ
వరుఁడు చరించు త్రోవనె నృపాలురు నేఁగిరి వెంట నంటుచున్.

ఉ. తారయుతంబు లౌచు విశదప్రభలై ముకుళీకృతంబులై
కైరవిణీ లతాంతములఁ గ్రాలు మడుంగులటుల్ గుడారు లే
పారు కుముద్వతీతతులకట్లు వధూటులకున్ బ్రభాతమున్
శౌరి చమూ ప్రయాణమును సంధిలఁజేసె వియోగ ఖేదమున్. 4

తే. నింగి కుఱికెడు గుబ్బలిభంగి దోఁపఁ
నెలమిఁ బూర్వకాయము మీఁదికెత్తి గజము
వంచినపదంబునన్ నిజపదయుగంబు
నుంచు మావటివాని నెక్కించుకొనియె. 5

ఉ. ఉల్లము పల్లవించునటు లొయ్యనఁ దట్టుచు బుజ్జగింప మే
నెల్లను దేజు రాజిలఁగ నింపగు వాజుల నెక్కి రాశ్వికుల్
పల్లము నొక్కహస్తమునఁ బట్టి మఱొక్క కరంబునందు మేల్
కళ్లెము పట్టి యెక్కునెడఁ గల్గెడు లాఘవ మెల్లఁ జూపుచున్. 6

ఆ. దవ్వుత్రోవ వోవఁ దగు పల్లములఁ సాదు
లూఁది కట్టకుండ నొయ్య లేచి
పట్టరాని పర్వు పరఁగంగ లొట్టియల్
పాఱఁదొడఁగెఁ నవు డపారితముగ. 7

చ. స్ఫురితసుగంధముల్ రుచులఁ బొంపిరి వోవని నాభిచక్రముల్
హరువు నవోదరాభల ఘుభావిధురత్వము గాంచి యొక్కనా
త్సరమణిఁ బోలి భాసిలు రథమ్ము సుసారథి గల్గినట్టి యొ
క్కరథికుఁ డర్థిఁ బూన్చెను సుఖంబున నౌ గమనంబు కోరుచున్.

ఉ. క్రన్నన లేచి యేఁగ సమకట్టిన యొంటెను ముందు బల్మిమైఁ
బన్నుగఁ బట్టి మూఁపుపయి భారవహంబగు యంత్ర ముంప మున్
దిన్న తృణంబు సాము వెలి త్రేన్చుటచే విషమస్వరంబునన్
బన్నుగ నార్చె నంత రవణం బను పేరు యథార్థ మౌనటుల్. 9

ఉ. క్రొవ్విన యెక్క గిబ్బ ముకుగుట్టిన త్రాళ్లను బట్టి యుంచినన్
నొవ్వక రోస మెచ్చి మదినూల్కొన బుస్సు మటంచు గొమ్ములన్
రివ్వన నూఁపి వెన్నెముక క్రిందియెడన్ బలుమాఱు ద్రిప్పుఁ దా
నెవ్విధి గోనె పై నిడఁగ నెత్తెడిభాని కశక్య మౌ నటుల్. 10

శా. నానాభంగుల మించు సామజ లసన్నాదంబు లొప్పన్ సహ
స్రానూనాధ్వములం జెలంగుచు నదీభాగమ్య దూరస్థమౌ
స్థానం బంచును గీర్తి మోసి నవ గాంధర్వ ప్రపూర్ణంబునై
వేనాంభోనిధి సామవేద సమతన్ జెన్నొందె మిన్నందుచున్. 11

తే. బారకోలల శిర మెత్తి పరగజమ్ము
పై కుఱుకఁ బాఱు మదకలేభమును మావ
టీఁడు కుంఠితమగు సృణిఁ బీడి క్రొత్త
యంకుశమ్మని తుద కెల్ల యూఁపఁ గలిగె. 12

తే. చక్రధరుఁడు ప్రయాణంబు సలుపువేళ
సాంద్ర ముచ్ఛృంఖలము నౌచు శంఖరవము
పటహరవమును క్షోణిభృద్ద్వయమునఁ గల
మేటి సత్త్వమ్ములకుఁ గూర్చె మిగుల వగల. 13

ఉ. రైవతకాద్రికిన్ దిగువ రంజిలు బంగరునేల నశ్వముల్
పోవునెడన్ ఖుర క్షతులఁ బుట్టు రజశ్ఛట లుద్య దంశుమ
ద్భా వితతిన్ హసించుచు నభంబును గ్రమ్మి దిగంగనాళికిన్
ఠీవి దలిర్ప నత్తఱి ఘటించెను గుంకుమపాంసు చర్చలన్. 14

శా. తేరుల్ వాఱ జనించు మంద్రరవమున్ దృప్తేభరా డ్బృంహితో
దారారావము లొక్కతీ రగుట భేదం బేమి లే దింక నా
దారిం గాక విలక్షణంబు సముదాత్తం బౌటఁ దారధ్వని
శ్రీ రమ్యైక హయాళి హేషలు దగన్ జెన్నొందె విస్పష్టమై. 15

చ. దరి నరుదెంచు నేన్గునెలఁతన్ గని మత్తిలి యేన్గొకండు క్ర
చ్చఱఁ దన మావటీని గొన కాఁగక యేఁగఁ దలంప వాఁడు త
చ్ఛిరమున గ్రువ్వ నంకుశముశీర్షము ప్రక్కకుఁ ద్రిప్పెఁ గాని తాఁ
గరమును ముందు సాచి కడకన్ విడనాడద మధ్యమౌగతిన్. 16

మ. కడు వేగానఁ బదంబు లుర్విపయిఁ దాఁకన్ ఘూర్ణిన ట్లొప్పి ప
ర్విడుచున్ జామర తెల్లపై పులకునున్ విప్పారి చెన్నార "ని
ప్పుడునున్ మొక్కలువోని తెక్కలను దంబుల్ మీఱె సేనాశ్వముల్
బెడఁగై" యంచును విస్మయాత్తమతి భావింత్రప్పటన్ జూపఱుల్.

ఉ. పుట్టుక సూటియౌ మెడలముందున కొయ్యనఁ జాఁచి కుచ్చులి
ట్టట్టును నాడ ఘర్ఘర రవాధికతన్ దగఁ బొల్చునట్టి యా
లొట్టియ లట్టె యొక్క త్రుటిలోపల నెంతటి దూరమేనియున్
బిట్టు రయంబుతోడఁ జనె మెట్టిన ధాత్రిని ద్రవ్వఁ జేయుచున్. 18

చ. ఎలుఁగును నెత్తి యంత యదలించుచు చెచ్చెరఁ బర్వ హెచ్చరిం
తల్లు సలుపంగ వేసరయుతం బగు తేరు స్వచక్రధారలన్
ఫలితముగాఁగ లేచెడి దుమారము లేమెడ వచ్చి కప్పునో
మ్మల్లసిన నంచు భీతిలిన మాడ్కిని ద్రోవను బర్వు గైకొనెన్. 19

తే. సైన్యచరు లాస్యములు ద్రిప్పి చనుచునే ని
జాస్యములఁ గాంచ క్షణమాత్ర నదరు నుదుటు
గబ్బిగుబ్బలతోఁ గంచుకములు గదల
రాణివాసంబు చనియె గుఱ్ఱముల నెక్కి. 20

చ. అరదపుఁజక్రఘాతముల నయ్యెడఁ ద్రోవలు వ్రయ్యలయ్యె మున్
గరు లటమీఁద వేగిరముగాఁ జనుతావుల నెల్లెడన్ బహో
త్కరములఁ ద్రొక్కి మిఱ్ఱులు దిగంబడఁ గూలిచి పల్లమౌనెడల్
సరగున నింపుచుండ వరుసన్ సరిసేయు పొలాలనం దగెన్. 21

ఉ. పట్టఁగ రాక గంతిడి గుఱ్ఱాలునఁ గూలఁగ రౌతుఁ జిమ్మఁగాఁ
జట్టన వీఁపునుండి దిగజాఱి యురంబున వ్రేలుపల్లమున్
బట్టి నిలంగలేక యిలపైఁ బడఁగాఁ బెడత్రోవఁ దేజి దా
బిట్టు రయంబునన్ బరువువెట్టె నహో యని నవ్వి రెల్లరున్. 22

ఉ. ఉన్నత భూమిభృత్తతికి నొక్కెడ నాఁపఁగరాక పెద్దవై
చెన్ను వహించి మించు నలసింధు చయంబుల నెల్లఁ గప్పుచున్
మిన్నున సర్వలోకమున మేదిని ముత్తెరు వేఁగు గంగకున్
మిన్నలుగాఁగ లెక్కలకుమిక్కిలి త్రోవల నేఁగె సైన్యముల్. 23

శా. సామీప్యంబునఁ జేరి మత్తకరి బుస్సల్ గొట్టు నప్పట్టునన్
భీమత్రాసము నొంది పగ్గములఁ జేవీడెన్ గటా సాది యా
బాముస్ గాంచి తురంగముల్ వెఱచి పైపైఁబాఱి శుద్ధాంతపున్
భామల్ క్రిందఁబడంగఁ జుల్క నగు తేర్ భంజించె మార్త్రోవలన్.

ఉ. జాఱిన నంగసంధులును జన్న నిజాక్ష దృఢత్వ సంపదల్
మీఱిన దుస్థితుల్ గనుట మిక్కిలిదుర్బలమౌ రథంబు ధీ
స్ఫారుఁడు మిత్రసత్తముఁడు వర్ధకి వైద్యునియట్ల నయ్యెడన్
వారక లంఘనక్రమమునన్ దగఁ దేఱిచెఁ దత్క్షణంబునన్. 25

చ. శకటము బండకున్ దగిలి చక్రము ముక్కలు గాఁగ లోని మ
ద్యకలశ మట్టె భగ్నమన నందలి మద్యము కాల్వగట్టి యాఁ
గక పథ మెల్ల నింపి యయికానఁగ రా విలపించెఁ గల్లువ
ర్తకుఁడు క్షణంబునేపు మునుదానవె లాభము పొంది యుండుటన్.

శా. భేరీధ్వాన విదారి తాఖిల గుహాబృం దాస్యమున్ గేతుసం
ఘా తాంచ చ్చల దంబరోచ్చలిత రంగభాప త్త్రి సందోహమున్
సారోత్తుంగ మతంగ జాంగక జితోచ్చైః ప్రస్తరం బౌటన
య్యారే! యగ్గిరిమౌళి వెన్కఁబడె గృష్ణానీకినీరాజికిన్. 27

చ. వనగజరాజ గండమదవాసిత వాయువు డాయ నెంతయున్
గనలి నిమేష మాయెడనుగల్గుకుజంబుల లీలఁ జెండి లో
నెనసిన కిన్క వీడ్కొని మదించిన చెన్నఁటియేన్గు లెట్లొ ద
వ్వన నడపంగ మావటులుఁ బోయెను తప్పక తప్పుత్రోవలన్.

ఉ. టెక్కెము లన్న కోనలు, గడింది గజంబు లటన్న గుబ్బలుల్
మిక్కిలి నేయెడన్ గణనమీఱుజనంబు లటన్న యేరులున్
జక్కఁగఁ బిక్కటిల్ల మురసంహర పాలిత సైన్యసంతతుల్
పెక్కు ధరాతలంబులనుభేదము గానఁగరాక గప్పెడున్. 29

చ. హరిణుల చూడ్కులేమొ? యనునాసను లేమల కన్నుదోయిఁ దా
మరసి నిమేష మాయెడల నాఁగెను లేళుల సాము లంత నా
తరుణుల కన్నులందు లలితంబులు కానఁగనైన నొయ్యనన్
బఱవఁగ జొచ్చెఁ దత్తఱముపైకొన నెత్తిన భీతి పెంపునన్. 30

ఉ. మిఱ్ఱులనుండి పల్లములుమెట్టెడుపట్టుల రౌతు లెట్టులో
యఱ్ఱులఁ గల్గు పగ్గములనట్టె బిగించిన మెల్లమెల్లఁగా
గుఱ్ఱము లేఁగుఁ బగ్గములఁ గొంచెముజబ్బుగఁ బట్టి దౌలకున్
దుఱ్ఱునఁబాఱు డెక్కలనుదోఁచెడి చప్పుడు లుప్పతిల్లఁగన్. 31

ఉ. ప్రాయపు టొంటె ముందు పఱవంగ నొకండు పిఱిందివారు తన్
డాయఁగ మాటిమాటికి దిటంబుగ దారినె యాఁపి వీఁపునం
బాయక కూరుచుండఁ బిచమందము నయ్యది మేయఁ జొచ్చె నౌ
రా! యెపుడేన్ ఫలించునుగదా బలితంబగు దాక్ష్య మున్నచోన్. 32

ఉ. వెన్నునిదౌ ప్రతాపమున వీఁగిన వైరినృపాలు రింత నం
త న్నతు లాచుఁ గొల్వ సవిధస్థలి గ్రమ్ముకొనంగ వారిదౌ
నున్నమి తాతపత్త్రచయ మొక్క సితాతపవారణంబు న
ట్లున్నలినాక్షు సైన్యమునకయ్యెడ నయ్యె నతర్కితంబుగాన్. 33

చ. వెనుకటినుండి వచ్చు కరిబృందముఘంటలు "ఘల్లుఘల్లు" నన్
వినిన ప్రియాంగనామణులు భీతిలఁ గన్గొనినట్టి సైనికుల్
ఘనతర భారవాహణములన్ వెస దూరమునుండి ప్రక్కకున్
జనునటు త్రిప్పి వారలునుజయ్యనఁ ద్రోవను వీడి రంతటన్. 34

ఉ. ఓజ నుదారవర్ణరచితోజ్వల వృత్తము మేల్ప్రసాదమున్
యోజిత గోత్రసంవిదితనూదిత సంపద యొప్ప శ్రీశు వి
భ్రాజిత సద్గుణైక నికరంబునకున్ దులయైన పద్దెముల్
రాజిల రాజుముందు మధురమ్ముగఁ బాడిరి వంది సత్తముల్. 35

తే. సంద్రము చలించి యఖిలభూచక్ర మంబు
ఝరులలో ముంచి మర్యాద తొఱఁగుఁ గాని
పట్టఁగా రాని జోదులఁ బల్లెలందు
విడిచి పీడఁడు మర్యాద వెన్నుఁ డింత. 36

చ. కుసుమశరార్తిఁ బొల్లపువ్వుగుత్తుల తెల్పున మీఱు మోములున్
బసలు చెలంగ విప్పగొను బాణసుమంబులఁ గేలుకన్ను లు
ల్లసిలఁగఁ బల్లెటూళ్ల వృతులన్ లతకూనలు ప్రాఁకి మీఁదనుం
డి సరసిజాక్షిఁ గన్గొనిరి శీవి జనుల్ తముఁ జూడకుండఁగన్. 37

ఉ. మందబయళ్ల రచ్చలుగ మ్రాఁకులనీడలఁ గూరుచుండి క
ల్లం దనుపారఁ గ్రోలుచు నెలుంగుల నొత్తిలి పల్కు చట్టీటుల్
చిందులు ద్రొక్కుచుండియును శ్రీహరి యంచు స్వనామకీర్తనల్
గ్రందుగఁ బాడు గ్రామ్యజనకాండము గాంచె ముకుందుఁ డర్మిలిన్.

మ. నెఱిగోలల్ గద గోపికాజనము తన్నేత్రంబులన్ బ్రౌఢతా
సరణుల్ శూన్యము లోకసంవిదిత విస్తారంబులే యయ్యుఁ ద
న్నరలోకేశుని గృష్ణుఁ గాంచి సఫలత్వప్రాప్తిఁ జెన్నొంది యు
ర్వరహాటుం గనుఁ గాని తృప్తి గన వాపూఁబోండ్ల వాలుంగనుల్.

ఉ. కాలికిఁగట్టు లేఁగల వెగాదిగ మేనుల నాకు నావులన్
బాల వసంటి నూరుయుగ మధ్యమునం దిడి జుంజుమధ్వనుల్
గ్రాలఁగ క్షీరధారలఁ గరంబు గరంబుల దోహనక్రియా
పాలన మొప్పఁగాఁ బిదుకువారిని శౌరి చిరంబు గన్గొనెన్. 40

ఉ. బందపుఁద్రాఁడు చేతఁ గొని§వచ్చెడు గోపకుఁ జూచి లేఁతలేఁ
గం దమిమీఱఁ జేరఁ ద్వర§గా నెదురేఁగఁ గలంగు చింపుసొం
పొందఁగ “హుమ్మహు” మ్మనుచు§నొయ్యన గోవులమిన్న యొండు దా
మందను బాసి యేఁగ మధు§మర్దనుఁ డారసె సంతసించుచున్. 41

చ. చిలుకలఁ ద్రోల నయ్యెడకుఁ§జేరఁగ నియ్యెడ లేళ్లు వచ్చి వి
చ్చలవిడిఁ బంటచేలఁ దిన§సాఁగె ని దెట్లని చాల బేలలౌ
పొలములఁ గాచుగుబ్బెతల§ముగ్ధవధూజన చిత్తచోరుఁడౌ
వలపులఁజేని యయ్యె కను§పండువుగాఁ దిలకించె నవ్వుచున్. 42

ఉ. పైరులు గాచు చేడియల§పాటలు వీనులవిందు సేయ నా
సౌరునఁ జొక్కుచున్ గలమ§సస్యము ముట్టవ యింత లేళు లా
దారినె మమ్ముఁగూడఁ బెడ§దారిని బట్టఁగ సేయు టబ్రమే
వీరలపాట? లంచు యదు§వీరుఁడు సేసె వితర్క మాత్మలోన్. 43

చ. జలములు గల్గుతావులను§జానలు లీలలకై చరించుచో
వలనుగ నెఱ్ఱకల్వవిరి§వన్నెల నీను పదద్వయిన్ విరా
జిలియెడు నందెమ్రోఁతలటు§చెల్వయి కృష్ణమనంబు నేయెడన్
జలితము గాకయుండ మద§సారస చారు రుతంబు లోఁగొనెన్. 44

చ. హరి బహుదూర మార్గగతుఁ§డైనను నుచ్చతర ప్రవర్తియై
పొరయక జాఱు టింతయును§భూరిగరిష్ఠత గంట యాదవే
శ్వరు బలధూళి కొండొక ర§సాభృదనీకమునున్ దదాజ్ఞ నా
సరణినె తాల్చె వేఱొక ర§సాభృదనీకము భక్తి నొందలన్. 45

చ. తెరువు సుగమ్యమై మివులఁ§దీఱిచి యుండినఁగాక లోకు లె
వ్వరుఁ జిఱుగట్లనేని నడు§వంగ షమర్థులు గారుగాదె? యా
మురహరు సేన తుంగతర§భూధర శృంగములన్ జరించున
త్తఱిఁ బయి కెక్కఁజేసె సుప§థంబుల నెల్లయెడన్ విచిత్ర మౌ.

ఉ. ఘోటిమలల్పయిన్ నడచె§మేదుర గంధగజేంద్రయూథ మ
చ్చోటఁ బయోదబృందములఁ§జొప్పడఁ గొమ్ములఁ గ్రుమ్మె నెంచి బ
ల్పాటవ మొప్ప, నెత్తుచుఁ ద§లల్ నిజగండ గళ న్మదాపగల్
గాటపులోఁతు గల్గు తమ§కర్ణపుటంబుల నిండి పాఱఁగన్. 47

క. తొఱఁగు మదబిందులును జల
ధర బృంద ద్యుతులుఁ బెద్ద§దంతము లొప్పన్
గురుతను వగు నొకకరి భూ
ధరమేనియు నాఁపలేని§ దారినె యడ్డెన్. 48

—* సేనానివేశవర్ణనము *—

తే. ఇటు నటు స్వభగ్న కుజములొ§ నెల్లదిశల
నెలకొలిపెఁ గేతనారణ్య§ములను మరల
స్వబల చూర్ణిత గిరులైన§స్థలుల నిలిపెఁ
గరులు తమమేను లద్రిదు§ర్గములు గాఁగ. 49

చ. మలలపయిన్ జరించు నల§మత్త గజాళి, శతాధికంబులై
వెలయఁగఁ జూచెనంట ముర§భేది యుపత్యకలందునుండి మి
క్కిలి విపరీతవాయువు లొ§గిన్ బయి కెత్తుగ బిట్టు వీవఁ ద
త్కలిత మహాజ వోత్పతిత§దారుణభార శిలావళింబలెన్. 50

తే. గిరుల నెక్కు పరిచితిఁ బొం§గిన కుచద్వ
యములు చెన్నొందఁ బర్వతీ§యాబ్జవదన
లుసిరితోఁటల విహరించు§చుండి విప్పుఁ
గనుల వెలువాఱు చూపులఁ§గనిరి హరిని. 51

చ. దరిని జరించుచున్న ముర§దైత్యవిరోధి వరూధినీ సము
త్కరము ననాదరమ్మొసఁగఁ§గాఁ ద్రుటిఁ గన్నులువిప్పి యొక్కమా
ఱరసియ తోన కూర్కొని మృ§గాధిపుఁ డింతయు లోఁ గలంగఁ డీ
కరణిని గాక యేపగిదిఁ§గాంచఁగ నౌను? సురాజభావముల్. 52

తే. ఉన్నత ధ్వజపాళిచే§నోలి భూరు
హంబులఁ గదల్చి, నరసమూ§హంబుచేత
నదుల రయ మాఁపి, కరులచేఁ§జదిపి రాల
సైన్యములు పర్వతములపై§సంచరించె. 5

ఉ. అక్షయ ఖర్జు, వాఱ గజ§మాత్మకటంబున రాయఁ గంప్రమా
వృక్షమునందు శ్మశ్రుగతి§వ్రేలెడి తేనియపట్టునుండి వేల్
లక్షలు తేనెటీఁగలు చ§లంబున వెల్వడి వజ్రతీవ్ర తుం
డ క్షతులన్ నలంపగఁ ద§డంబడి పర్వులుపెట్టి రెల్లరున్. 5

తే. కట్టెఁడి గజాంతకుఁడు మేనిʃకరణిఁ బరిచి
తోర్వీరుహమును గూల్ప నంʃ దుండుక్రోఁతు
లచ్ఛదేహములను జేరుʃ నాత్మలట్ల
యాక్షణమె చేరుకొనియె నʃన్యద్రుమముల. 55

తే. ఒక్కచోఁగడుఁ బ్రహ్వతʃ నొకట నుద్ధ
తిని బ్రకాశత గహ్వరʃస్థితిని నొకట
విషమతను జెందు గురుʃ గిరివితతిఁ గూడ
దేవకీసుతు సేనʃ లతిక్రమించె. 56

తే. అపథములఁగూడ నలువంకʃ నాక్రమించు
కొనుచు సర్వపథీనమౌʃ తనబలమున
హరి యొనర్చెఁ బ్రతీప నాʃమాంకితలుగ
నీట మేటిదరుల్ దాఁటుʃ నిమ్నగాళి. 57

చ. కరిఘట లెల్లఁ జొచ్చి యవʃగాహ మొనర్చకముందు సైంధవో
త్కర ఖుర శాతధారలఁ బʃదంపడి రేఁగిన ధూరజంజె, స
త్వరగతి వాయునీత మయిʃపర్వి సరి ద్విమలాంబు సంతతిన్
గరమును పంకిలత్వమును ʃ గాంచెడునట్టుల చేసి యెచ్చిరెన్. 58

మ. ప్రకటోత్తుంగ నితంబ భూములను భాʃస్వత్కేళి నొప్పించి సా
రెకు డెందంబుల సంతసించి మదపాʃరీణంబులై మించి స్వీ
య కరాపావృత శైవ లాంశుకములైʃ యాయండ వేదండరా
జ కులంబుల్ ఘటియించెఁ బంకము సరʃస్వ త్కామినీపంక్తికిన్.

తే. పెనుదరులఁ బొర్లి తొలియేళ్లʃ వెలయునీట
ధూళి నింకించి మిట్టుఁగాʃ డోన చేసి
స్వమదధారలఁ గూలంకʃ షౌఘనదుల
నిభములు పురాగతిన్ బ్రవʃహింపఁజేసె. 60

ఉ. తమ్ములు గల్గుఁ గాని వనిʃతాతతి మోముల గోము లేద హం
సమ్ములు గల్గుఁ గాని తెలిʃచత్రరుచుల్ గనరావ రాల మొ
త్తమ్ములు గల్గుఁ గాని మదʃదంతులఁ బోల వనన్ నదుల్ దవీ
యమ్ముల యోఁగదా? యరుగుʃనాహరిసేనలఁబోల్చి చెప్పచోన్. 61

మ. ఘన నీలాంజన కాంతి సంయుత మహాకాయాంచితౌన్నత్యముల్
దనరన్ మత్త మతంగజాళు లతిసాంద్రప్రక్రియన్ మీఱ న
వ్వనజాక్షీయ సైన్యలక్ష్మికి సులభ్యం బయ్యె బల్వెల్లలన్
గనుమేడ ల్గలపట్టణాళి పరభాగం బొందెఁ బెంపొందఁగాన్. 62

చ. మురరిపుఁ డేఁగుత్రోవను జనమూవితతుల్ వసియించు తావులన్
వరలు పటీగృహంబులు ఘనంబగు మేడలజాడ నొప్పెడున్
గరమును దన్నుఁ బ్రోచు నిజకాంతు వియోగము సైఁపఁజాల కీ
సరణిఁ బురీరమాసతియ చయ్యన ముందుగ వచ్చి నిల్చె నాన్. 63

తే. ఒరయఁ జెక్కిళ్ల వెడలు మదోదకముల
నార్ద్రమగు చెట్లకొమ్మలం దణఁగి రొదలు
సేయు తేంట్లాటవికుల కాసింధురమ్ము
లింత యెత్తైన వని చిరం బెఱుకసేసె. 64

క. కరియూధ శతాయామత
నురు పటమందిరత పారిజోదరు సేనల్
స్ఫురదట్టావళు లున్నత
శరణములున్ గలుగు నగర శతముల గెలిచెన్. 65

తే. దండుచేఁ బైకి రేఁగిన ధరణిరజము
రవిని గ్రమ్మి తత్ఖరకాంతిఁ గ్రాఁగిపోయి
పడియె నాహ్లాది కహ్లారపవన చలిత
మైన యమునాంబుపూరంబునందు నెదుట. 66

—* యమునానదీవర్ణనము *—

మత్తకోకిల :—

వేఁడివెల్గులపట్టి యయ్యెఁ బ్రసవించు శీతలవారిచే
తోడఁబుట్టువు మిత్త్రి కయ్యెనుదోఁచు జీవనహేతువై
యేడఁ గృష్ణతఁ గాంచియున్న నహీన శుద్ధిక రాంబు సం
తాడి తాఘ మహౌఘ విశ్రుతి సదక్షమైయెది యొప్పెడిన్. 67

ఉ. ఏనదిలో ద్రవీకృత మహేంద్ర దృషచ్ఛయ నీలతోయ సం
తానము లానియాని వితతంబగు వానిసమానవర్ణమున్
బూనిన వేమొ గాక యన భూరి తుషార కఠోర పాండిమన్
జానగు మబ్బుమొత్తములు చయ్యన గాటుకకప్పు లందెడున్. 68

చ. నిగమముకంటె యుక్తి ధరణిన్ బలవత్తర మేని సూర్యజా
పగయె పయోధి నింపె నది స్వర్ణది కాదటు కానిచో సురా
పగఝరి భస్మ మంతయు నపాస్తము గాంగ వెలుంగు శంభుకం
ఠ గతవినీలిమల్ గలుగునా ప్రతి వాఃకణమందు వార్ధికిన్. 69

తే. పుడమి జవమున దాటంగఁ బూనినట్టి
కృష్ణ సేనాంబునిధికి నయ్యెను దమాల
నీలమై యాయతిం గని నెగడు కట్ట
గా మహానది కాళింది క్షణము సేపు. 70

మ. ఇరుపార్శ్వంబులఁ దెడ్డు లాడ వడి నెంతేఁబాదవంతంబులౌ
కరణిం బర్వెడు నావ లెక్కి భటు లాకంజాతమిత్రాత్మభూ
వర నీరంబుల నేఁగి, రారయమునన్ భ్రాంతాత్మలై స్వీయ బం
ధర వేణుల్ కనుదోయిమోడ్చి ఘటియింపంగా స్వయం గ్రాహముల్

మ. తొలుతన్ మూఁపులఁ దాఁకఁ జాలెడి సరిత్తోయంబులం గాంచి యిం
తలె సీ! యం చొకచీరికిం గొనక మాద్యద్దంతి యూథంబు త
జ్జలమున్ జొచ్చి క్షణంబులో స్వ మద పాథఃపూర సంపత్తి ని
మ్నల నీరంబుల పెంపు నింపి ప్రమదంబున్ జెందెఁ గ్రీడించుచున్

మ. శ్రవణానందములై స్ఫుటధ్వనులు మీఱన్ విస్ఫురత్ప్రోథము
ల్గ వెసన్ మోముల నెత్తి పీనుఁగవ నిక్కంబెట్టి గ్రీవంబులన్
సవిలాసంబుగఁ బైకిఁ జాఁచి పృథుపుచ్ఛశ్రేణులన్ విప్పి యొ
డ్డవలోకింపఁగఁ జూడ్కులన్ నిలిపి వాహంబుల్ తరించెన్ నదిన్.

ఉ. ఎట్టును దాఁట రానియది యేనియు నొట్టునుబోలె నానదిన్
బిట్టు రయంబు దోఁపఁ గడువీఁకను దాఁటఁగఁగల్గి కొమ్ములన్
గట్టుల మట్టిఁ ద్రవ్వి యొడికంబుగ మూఁపులు దూఁగ నుక్షస
మ్రాట్టులు కర్ణపర్వముగ నంకెలు వేసె దిశల్ చలింపఁగన్. 74

ఉ. ప్రోదిగఁ బాపటన్ నిలువుపొల్పున మత్తకరీంద్రశేఖ రా
పాదిత కుంకుమాంక మొదవన్ గవ లాసిత కాంతిమంతమై
మేదిని దీర్ఘవేణి నుపమించుచునానది శోభ లీనఁగా
నీదరినుండి యాదరికి నేఁగెను యాదవభూప సైన్యముల్. 75

మ. అనివా ర్యాధికవేగ విక్రమము నత్యక్రామితాయామమున్
గని నూత్నోర్మ్మలసౌరు మీఱు భుజసంఘాతంబుచే నిన్నుగా
ఘన నావ్యాంబువులన్ దరించి రెలమిన్ గంజాక్షు సేనాచరుల్
వినుతోత్తుంగత నాయతిన్ దనరు దద్వీచీఘటన్ గెల్చుచున్. 76

ఉ. కొమ్ముల దొడ్డయొడ్డులను గూలఁగఁ గ్రుమ్మిన పుంగవాళి, న
క్రమ్ములు కాళులన్ దిగువఁగా వెలి కీడ్చు మదేభపంక్తి, స
ర్వమ్ము జలమ్ములన్ గలఁచి వైచిన ధీర రథిప్రవేక పుం
జమ్ము నెసంగ శ్రీవిభుని సైన్యము లేఁగెను గెల్చి యానదిన్. 77

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్యప్రణీతం బైన
శ్రీమదాంధ్రిమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
శ్రీకృష్ణుని ప్రస్థానవర్ణనము, సేనానివేశ వర్ణనము
యమునానదీ వర్ణనము ననెడు
ద్వా ద శా శ్వా స ము
స మా ప్త ము.

—*—

శ్రీ రస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

త్రయోదశాశ్వాసము.

—* హస్తిపురప్రవేశము *—

చ. అలయమునాతరంగిణి మహాత్ముఁడు కృష్ణుఁడు దాఁటె నన్న వా
ర్తలు విని ధర్మజుండు హరిదాఁటినవెన్క ననంగ నేల న
వ్వలమురి యేనిమేషమున ద్వారక వీడ్కొనెనో తదాదిగాఁ
గల సకలంబు రేవగలు గ్రన్నన నెప్పటి కప్డెఱుంగఁగాన్. 1

ఉ. యాదవకుంజరుండు తను నాదటఁ జేరఁగ వచ్చి యుంట స
మ్మోదము పట్టఁజాలక ప్రభూతశరీరము పొంగిపోవఁ ద
త్సోదరు లందఱుం గొలుచుచున్ వెనుకోఁగ ధరాధినేత ధా
మోదరుఁ డేఁగుదెంచుదెస కొయ్యఁ బురంబుననుండి వెల్వడెన్ 2

చ. ఎనయు ముదంబు పేర్మి మొఱయించు కురూద్వహు సైన్యదుందుభి
ధ్వనులకు వీనులన్ జెవుడు పట్టిన లోకుల కాప్తు లైన వ
క్త్రనివహ మంతకున్ మునుపు ప్రీతిని జెప్పెడు వార్తలందుఁ ద
క్కినవిషయంబు నప్డు డెఱిఁగింపఁగ నయ్యెను హస్తసంజ్ఞలన్. 3

తే. తేరు లెడలేక నంతటఁ బాఱ వడిగఁ
దిరుగుచక్రాల మేలిబంగరపుఁగమ్మి
నెగయు రజములు పెక్కెంబులెనసి యోర
గాలి కాడుచు నొక్కటొక్కటినిఁ బోలు. 4

తే. పాణితలఘాతముల మ్రోఁగు పణవవితతి
భంగి నశ్వఖురక్షతావనులు మ్రోసె
జలదగర్జితముల మీఱు సమదకరుల
ఘీంకృతుల కాడెఁ గూయుచుఁ గేకిపిండు. 5

తే. ప్రణయమున వాసుదేవ ధర్మజుల సేన
లొక్కటయి యేఁగుచుండ నందుండు కొమ్ము
టేనుఁగు లనుక్షణము కలహింపఁ గెరలెఁ
బొడమునె వివేకము మదాంధబుద్ధుల కిలఁ? 6

ఉ. దూరమునుండి మాధవుఁడు దోఁచినయంతన సంతసంబునన్
దా రథమందునుండి డిగ ధర్మజుఁ డెంచెడి నంతలోనె తా
నే రథమందునుండి డిగియెన్ బ్రథమంబుగ భూమిపైకిఁ బ
ద్మారమణుండు సంభ్రమయుతం బగుచున్ వినయంబు దోఁపఁగన్

తే. అఖిలజగములు మ్రొక్కుల నందుకొనెడు
ప్రోడ యయ్యు సనాతన పురుషుఁ డయ్యుఁ
దనకు మే లంచు మేనత్త తనయు మ్రొక్కెఁ
జిక్కువడ భూరిహారముల్ క్షితిని వ్రాలి. 8

చ. రమణఁ గిరీటకాంతులఁ బదాగము రంజితమౌనటుల్ రమా
రమణుశిరంబు ముంచటి ధరాస్థలి సోఁకకమున్నె మన్ననన్
గ్రమము గణింపకుండఁ గురురాణ్మణియున్ భుజపంజరంబునన్
మమత వలిర్పఁ బట్టి మురమర్దను నత్తఱి నెత్తెఁ జయ్యనన్. 9

తే. తలుపువలె వెడఁదయౌ సిరిదయితు నురము
నృపుని యెదకంటెఁ బెద్దదై నెగడుచున్నఁ
గడుఁ బొడవు లొప్పు బాహాయుగంబు విప్పి
కొదువ గాకుండఁ గౌఁగిటఁ గూర్చె నెట్లొ. 10

ఉ. పొక్కిలివమ్మి వీఁడి చిరమున్ హృదయాంతరసీమఁ బ్రేమ పెం
పెక్కఁగఁ గాఁపురంబు గని యెచ్చిలు లక్ష్మి కురాత్త మాత్త స
మ్యక్కరి నాంగపీడకు భయంపడియో యన నక్కునుండి తాఁ
గ్రక్కున నెక్కె నల్ల మురఘస్మరుసుస్మిత వక్త్రసీమపై. 11

ఉ. మున్ను బలిన్ జయించుటకుఁ బూనిన కైతవవామనత్వ సం
పన్నుఁడు శౌరి నమ్రతను వామనుఁడై యిపు డొప్ప బాహు శా
ర్యోన్నతిఁ గొన్న పౌరకుసుమోత్తమ మచ్చపుఁ గీర్తివైఖరిన్
జెన్నయి వాసనల్ గొలుపు శీర్షము ధర్మజుఁ డల్ల మూర్కొనెన్.

తే. హరిని గౌఁగిటఁ బట్టి భూవరుఁడు వీడెఁ
గాని సుఖజాతమౌ పులకములతోడి
తత్తనూలత వికసత్కదంబ ముకుళ
బృంద సౌందర్యగరిమంబు వీడ దాయె. 13

ఉ. ఊనిన బల్మి రక్కసుల నుక్కడఁగించెడి ప్రోడ లోకస
న్మానితుఁ డాయదూద్వహుఁ డమందముదాప్తి విశాలనేత్రుఁడై
మానసమున్ దలిర్పఁ బరమానవపాళికి ధర్మసూను భూ
జాని యనుంగుఁదమ్ముల కొసంగె యథోచిత గౌరవంబులన్. 14

మ. సమకాంతిత్వ శిలాఘనత్వ ఘనపక్షద్వంద్వ దీర్ఘాతిదీ
ర్ఘ మహాబాహుత లొప్పు భూమిపతులన్ గాఢంబుగా భూప బృం
దము లొక్కుమ్మడిఁ గౌఁగిలించి; రట మున్ దంభోళిధారోగ్రఘా
తములన్ జెందకయున్న భూధరములన్ ధాత్రీ ధరంబుల్ వలెన్.

ఆ. కుంభికుంభ తుంగకుచము లొండొంటి హ
త్తఁగఁ గృశోదరములు దవ్వు తలఁగఁ
గౌఁగిలించికొనిరి గఱుపాఱు చెక్కులై
కుకుర కౌర, వాలిచికుర లెలమి. 16

చ. కరిణులుఁ గాల్బలంబుఁ దురగంబులుఁ దేరులుఁ గూడి యున్న య
య్యిరువుర సేన లొండొకట నెంతయు లీనము లయ్యెఁ గాని త
త్కరిఘట లెంతమాత్రమును దాయక వేఱుగ నుండె-నట్లయౌ
నరయ జనాతిగం బయి మహాత్ముల వర్తన మొప్పెడిన్గదా! 17

తే. రథ మధిష్ఠింపు మని ధర్మరాజు పలుక
నర్జునుని కయిదండ గొంచంబుజాక్షుఁ
డరద మెక్కెఁ గుబేరహస్తావలంబ
మెనసి ఘనవాహనుఁడు మేఘమెక్కు కరణి. 18

తే. ఇటుల రథమెక్కి నగరికి నేఁగఁ దలఁచు
హరికి ననురాగ భావితుండగుట ధర్మ
మూర్తి యగు ప్రజాపతి స్వయంబుగ వహించె
సారథిత్వంబు మును త్రిపురారి కట్ల. 19

ఉ. సోరణగండ్లనుండి వెడసొచ్చెడి చంద్రకరాళియట్ల సాం
పారెడు చామరంబు ననిలాత్మజుఁ డొయ్యనఁ గేలఁ బూని డిం
డీరనికాయ మూని తటినీపతికిన్ బలె వీవఁజొచ్చె దై
త్యారికిఁ బ్రక్క నిల్చి వినయం బనయం బెనయంగ నల్లన్. 20

మ. వికస త్కాలసు మాసితద్యుతులతో వెల్గొందు లోకాధినా
యకుఁడౌ కృష్ణున కిచ్చె జిష్ణుఁ డమితాహ్లాదంబునన్ స్థూల తా
రక పాంశుచ్ఛవియౌ చమేయ యమునార్ణఃపూర్ణ పూరోపరి
ప్రకటాచ్ఛచ్ఛద మండలీద్యుతి జయింపన్ బాత్రమౌ ఛత్రమున్.

* తే. వడముడికిఁ గ్రీడికి నడుమ వాసుదేవు
డుండి మిక్కిలి వెలసెను రెండుగ్రహము
లకును నంతరమునను జెలంగి ధురుధ
రాఖ్య యోగంబు గన్న శీతాంశునట్లు. 22

తే. అయము నయము జితేంద్రియుఁడైన భూపు-
యమము నియమము నియతుఁడౌ యతిని ననుస
రించురీతి జయేందిరావృతు ముకుందు
ననుసరించిరి కవ 'లనిలార్కు లనఁగ. 23

చ. ఇటుల మదిన్ దృఢత్వము వహించిన భక్తిని నాదరంబుచే
స్ఫుట మొనరించి దైత్యకులసూదను ప్రోలను గూరుచుండి యు
త్కటమగు నమ్రభావములఁ దద్ద భజించిరి దేశికున్ బలెన్
దిటమగు నీతిరీతి నవినీతుల దండన సేయుపాండవుల్. 24

తే. జాహ్నవీ యమునానదీ జలములట్టు
లెక్య మొందిన యుభయసైన్యముల మంగ
ళావకంబు లపార మోదానఁబోలె
మ్రోఁగె సురవిమానాల్ మాఱుమ్రోఁగునట్లు. 25

* క. భీమార్జున మధ్య స్థితుఁ
డై మాధవుఁ డొప్పె గ్రహయుగాంతర గతుఁడై
హైమాంశుండు 'ధురుధరా'
నామక యోగమున మెఱయు నాఁటి చెలువునన్.

అని పాఠాంతరము.

ఆ. ధర్మసుతుని యజ్ఞదర్శనార్థము వచ్చు
నృపులసేన లాపురికిని బయట
నిలువు వసతు లరసి తలఁచె నన్నగరంబు
ముట్టడింపఁబడిన యట్లు శౌరి. 26

తే. మాఱుమ్రోఁతల రోదసీ మండలంబు
గ్రమ్మఁ బురబహిర్ద్వారంబు కడకు నేఁగు
దండుమున్నీరు చెన్నారెఁ దతహిమాద్రి
గుహల కెదురేఁగు సురసింధులహరిఁ బోలి. 27

తే. పలుమఱు ననేకతనువులఁ బడసి యింద్రి
యములపంచకమట్టి నృపాత్మభవులఁ
గాని విభక్తమ్ములగు నవగోపురములు
గల పురములోనఁ బురుషుఁ డగ్గలికఁ జొచ్చె. 28

తే. అచటి మగవారు ముక్కంటి యరయకున్న
నాఁటి మదనుని మూర్తు లనన్ దనర్తురు
రాజయక్ష్మము సోఁకని రాజమూర్తిఁ
బోలు మొగముల మగువ లొప్పారఁ దనర్తురు. 29

ఉ. రక్కసిమూఁకలం గెలుచు రాజితశక్తి యుతుండు కృష్ణుఁడే
యిక్కడ కేఁగుదెంచె నని యిందునిభాస్యలు తొట్రుపాటుతో
ధిక్కృత సర్వకార్య లయి తెప్పునఁ బోయిరి రాజవీథికిన్
మిక్కిలి భేరికా ధిమిధిమింధిమి రావము లొయ్యఁ బిల్చుటన్.

ఉ. జాఱెడు కట్టుపుట్టములఁ జయ్యనఁ బోఁకముడిన్ గరంబులన్
జేరిచి పట్టుకొంచుఁ గయిసేఁత సగంబు సగంబు దీర్చి రాఁ
జారువిలోచనామణుల సౌధము లారసి బిట్టు నవ్వె నా
మాఱు సెలంగె గోడలకు మధ్యమునన్ బటహ ప్రణాదముల్.

తే. హారముగఁ గాంచి క్రొవ్వేదయందుఁ గర్ణ
పూరమును గంకణమునకు మాఱు శ్రవణ
పూరకము తాఱుమాఱుగాఁ బుట్టములను
వడి ధరించి సతుల్ వచ్చి వ్రాలి రంత. 32

ఉ. బందపుఁద్రాడు చేతఁ గొని§వచ్చెడు గోపకుఁ జూచి లేఁతలేఁ
గం దమిమీఱఁ జేరఁ ద్వర§గా నెదురేఁగఁ గలంగు చింపుసొం
పొందఁగ "హుమ్మహు" మ్మనుచు§నొయ్యన గోవులమిన్న
యొంటు దా
మందను బాసి యేఁగ మధు§మర్దనుఁ డారసె సంతసించుచున్. 41

చ. చిలుకలఁ ద్రోల నయ్యెడకుఁ§జేరఁగ నియ్యెడ లేళ్లు వచ్చి వి
చ్చలవిడిఁ బంటచేలఁ దిన§సాఁగె ని దెట్లని చాల బేలలౌ
పొలములఁ గాచుగుబ్బెతల§ముగ్ధవధూజన చిత్తచోరుఁడౌ
వలపులజేని యయ్య కను§పండువుగాఁ దిలకించె నవ్వుచున్. 42

ఉ. పైరులు గాచు చేడియల§పాటలు వీనులవిందు సేయ నా
సౌరునఁ జొక్కుచున్ గలమ§సస్యము ముట్టవ యింత లేళు లా
దారినె మమ్ముఁగూడఁ బెడ§దారిని బట్టఁగ సేయు టబ్రమే
వీరలపాట? లంచు యదు§వీరుఁడు సేసె వితర్కమాత్మలోన్. 43

చ. జలములు గల్గుతావులను§జానలు లీలలకై చరించుచో
వలనుగ నెట్టుకల్వవిరి§వన్నెల నీను పదద్వయిన్ విరా
జిలియెడు నందెమ్రోఁతలటు§చెల్వయి కృష్ణమనంబు నేయెడన్
జలితము గాకయుండ మద§సారస చారు రుతంబు లోఁగొనెన్. 44

చ. హరి బహుదూర మార్గగతుఁ§డైనను నుచ్చతర ప్రవర్తియై
పొరయక జాలు టింతయును§భూరిగరిష్ఠత గంట యాదవే
శ్వరు బలధూళి కొండొక ర§సాభృదనీకమునున్ దదాజ్ఞ నా
సరణినె తాల్చె వేఱొక ర§సాభృదనీకము భక్తి నౌఁదలన్. 45

చ. తెరువు సుగమ్యమై మిగులఁ§దీఱిచి యుండినఁగాక లోకు లె
వ్వరుఁ జిఱుగట్లనేని నడు§వంగ సమర్థులు గారుగాదె? యా
మురహరు సేన తుంగతర§భూధర శృంగములన్ జరించున
త్తఱిఁ బయి కెక్కఁజేసె సుప§థంబుల నెల్లయెడన్ విచిత్ర మౌ.

ఉ. ఘోటిమలల్పయిన్ నడచె§మేదుర గంధగజేంద్రయూథ మ
చ్చోటఁ బయోదబృందములఁ§జొప్పడఁ గొమ్ములఁ గ్రుమ్మె నెంచి బ
ల్పాటవ మొప్ప, నెత్తుచుఁ ద§లల్ నిజగండ గళ న్మదాపగల్
గాటపులోఁతు గల్గు తమ§కర్ణపుటంబుల నిండి పాఱఁగన్. 47

శా. ఎన్నన్‌రాని వెడందయౌ నుదరమం దెవ్వాఁడు కల్పాంత వే
ళ న్నానాభువనంబులన్ గొనుచు లీలన్ నిల్పి మున్నీటిలో
న న్నిద్రించు సుఖాన నట్టిఘనునిన్ హేలామదైకార్ధ మీ
ల న్నేత్రాంచల దృష్టి లోఁగొనియె బాలారత్న మొక్కర్తు దాన్. 40

ఉ. మిక్కిలి బాహు లెత్తి చను మిట్టల గట్టితనంబు దెల్పుచున్
నెక్కొని యాడు నెమ్మి కరణిన్ గలనాదము గాజు లీనఁగా
నొక్కతె కృష్ణు కట్టెదుట నొద్దికమై నొకకర్ణరంధ్రమం
దక్కలఁ గ్రుచ్చి వ్రేలికొన నాఱనికండువు మాన్పనో యనన్. 41

ఉ. అంతట నెఱ్ఱదామరలయంచలి రేకుల సౌరు గాంచి బల్
వింతగ సారెకున్ గదలు వ్రేళ్ల చివుళ్లటు లొప్పఁ గేలనే
స్వాంత నిగూఢభావమును బల్కకయే తలయూఁచి తెల్పి దై
త్యాంతకుఁ బిల్చె నొక్కత యనక్షరమై నిభృతార్థ మౌ క్రియన్.

తే. తమ్మిఁ గూర్చిన చివురుచందమున నొక్క
కేలు మోమున నమరించి కేలి వ్రేళ్ల
యంతరంబుల దంతప్రభాంకురములు
మెఱయఁగా నావులించెను మెలఁత యొర్తు. 43

ఉ. చాలుగఁ గంకణమ్ములఁ బసందుగఁ జెక్కిన యింద్రనీలపున్
డాలున నారు సన్నమయినన్ బరిపుష్టమొనర్చి క్రొన్ననన్
బోలిన కేలఁ బట్టెఁ బువుఁబోణి యొకర్తు తదేకదృష్టి గో
పాలుని గాంచి మైమఱచు పట్టున జాఱెడు కట్టుపుట్టమున్. 44

ఉ. కమ్మని తావికిన్ వలచి క్రమ్మిన తుమ్మెదఱెక్క వీవనన్
బమ్మినతెమ్మెరల్ చెమటఁ బాపఁ గనుంగవ మూఁత లేనిరూ
పమ్మున నొక్కకొమ్మ కనుపట్టెను గంసవిరోధి కాభిము
ఖ్యమ్ము భజించి యే మనఁగ నోఁ బురదేవత యేమొ యీమె నాన్.

శా. "మాకన్నుల్ తమిదీఱఁ గాంచకయె యీమాన్యుం డిదే యేఁగు" నం
చాకుల్యంబున మున్గిపోయిరి నితంబాభోగ లింతుల్ మనో
జాకారున్ హరి సర్వదా గనియు బ్రహ్మజ్ఞానియున్ దృష్టి దాఁ
గైకోఁజాలఁ డటన్న సూక్తి నెఱుగం గాఁజాలరేమో? కదా! 46

తే. మనసు హరితోన యేఁగిన మగిడి రాఁగ
వేచియుంటను గాఁబోలు వెలఁదు లొక్క
క్షణము నిశ్చేష్టలై చిత్రసామ్య మెనసి
యట్టె నిల్చిరి యిండ్లపై నాస మాని. 47

క. కనుఁగవ యను దోసిళులన్
గొనకొని మాధవరసంబు గ్రోలుట మద మె
క్కిన మేనుల సోలుచు నం
గన లిండ్లకు నరిగి రలస గమనము లొప్పన్. 48

ఉ. ఇమ్మగ నున్నతస్థలుల నెత్తు పతాకలచేల లొప్పఁగా
గుమ్మన వింతతావులు బుగుల్కొను గొజ్జఁగినీరు చల్లి పెన్
దుమ్ము నడంచు వీథుల ననూనముగా బహు ధూప ధూమ జా
తమ్మగు రేణు విభ్రమము దాల్చిన మాధవుఁ డేఁగె నప్పురిన్.

చ. మును వృషపర్వుఁ డన్నసురముఖ్యునకై మయుఁడన్ సురారిశి
ల్పి నిపుణతన్ రచించుటకు బిందుసరంబున నుండి దెచ్చి కూ
ర్చిన మణిదారువుల్ మెఱయఁ జెన్నగు వేల్పులయిండ్ల మించి శో
భన వివిధార్థముల్ గల సభన్ హరి చేరె ముదంబు మీఱఁగన్.

తే. ఆసభను వెండియటు తెలుపైన స్ఫాటి
కపుగృహంబుల రోచు లాకసము గ్రమ్మ
నందు రేలఁ జరించు నేణాంకుఁ డొప్పు
క్షణము దుగ్ధాబ్ధి గర్భవాస్తవ్యుఁ డట్లు. 51

చ. కనఁదగు నందునందు సలికంబుగఁ గ్రమ్మిన నాఁచుతీవలన్
దనరెడు జామదగ్ని పితృతర్పణ తోయములో యనన్ నికే
తనములఁ బద్మరాగ ఖచితంబగు భూములు నీలిరాల చా
యను హరితీకృతాంతరములై చెలువొందఁగ నమ్మహాసభన్. 52

ఉ. మాపటివేళఁ జంద్రసుషమన్ గన నైక్యము నేర్పరింపఁగా
నోపక మర్త్యు లంధతమసోద్ధతియం దటువోలెఁ జేతులన్
జాఁపి స్పృశించి యెప్పటికొ జాడ నెఱింగి యతిక్రమింతు ర
చ్ఛోపలనిర్మితంబు లయి యొప్పెడు మేడల పంక్తి నాసభన్. 53

తే. ఆసభఁ గలట్టియిండ్ల నత్రాస నీల
మణిరుచులు పద్మినుల నవమానపఱచు
ఖలచరిత మెంచి చంద్రాంశువుల నుపాంశు
వునఁ గెడపు గౌరవమున యామినులయంచ. 54

క. తొలికూటమి లజ్జాభర
మలయింపఁ గలంగి విముఖలగుమగువల నీ
డ లెదుటిమణిమయ కుడ్యం
బుల నభిముఖ మౌటఁ గంద్రుముదమునె భోగున్. 55

ఉ. అందలి పచ్చరాల నిలయాలఁ దృణాశను సారె కాస్యముల్
గ్రిందికి వంచి నాల్కలను గీల్కొనఁ దత్కిరణాంకురంబు లిం
పొందు కురంగరాజిఁ గనియూహ యొనర్తు జనుల్ "నిజంబుగా
నిందలి లేఁతగడ్డి గ్రసియించుచునున్నవ" యంచు నాత్మలన్. 56

తే. తత్సభాంతికసీమలఁ దరువరములు
బృథుల నై జాలవాల సంభృత జలముల
నద్దములఁబోలెఁ బ్రతిబింబితాకృతు లయి
యడరును సమూలముగ నాకుఁదొడిగినట్లు. 57

ఆ. పాఁపపేండ్ల తలలపైఁ బుట్టు రతనాల
డాసి మబ్బు లుఱుముటయ తడవుగ
నూత్న వాలవాయ రత్న స్థలాంకురాల్
గా సభాంగణ స్థలములు మాఱు. 58

ఉ. అందొకచో నిగూఢజలమైన కొలంకు స్థలంబుగా భ్రమన్
జెంది సుయోధనుండు పడనెట్టిన భీముఁడు బిట్టు నవ్వ రా
ణ్ణందను లెందఱో రణముఖనన్ మరణంబును బొంద హేతు వౌ
నందురు దేని నాసభ మయప్రతిభన్ బ్రకటించు నెంతయున్. 59

క. ఇతరులు దెలిపినను నవా
గత జన మసికోమల ప్రకాశ మగు దివ
స్పటిమణి భువి జల మనుకొని
దృతవసనము లెత్తి నడతురెల్లరు నవ్వన్. 60

తే. అట్టి సభ కట్టెదుట నిల్చినట్టి యరద
మధికతేజస్వు లాహరిహయ తనూజు
లక్షి పర్వమ్ముగాఁగఁ బ్రాగద్రినుండి
దివికి డిగు చంద్ర శుక్రుల పగిది డిగిరి. 61

చ. ఇటు లిటు లంచు నాదృతి నరేంద్రుఁడు మార్గము చూపుచుండ న
స్ఫుటమగు రత్నభిత్తికల పొల్పును, దెల్పగు రాలడాలులో
నెటు గనరాని ద్వారముల హృద్యతయున్ మది కద్భుతంబు ము
చ్చటయు ఘటింప శౌరి పరిషద్భవనంబునఁ జొచ్చె నల్లనన్. 62

చ. సదముఁ జొచ్చి యందు నొకచాయ ముకుందుఁడు గాంచె భూమిభృ
త్సదనముఁ గాంచనేష్టక చితం బగుదాని నభఃస్పృశంబు లౌ
సదమల రత్నదీధితుల సంహతిచే దివి వెల్గు దేవతా
సదనములన్ హసింపఁగల సారము నూనిన దాన్నిజానుగన్. 63

తే. ఉదయభూధర శిఖరమం దొక్క మాఱు
వెలయు రవి పూర్ణశశులకుఁ గలుగనట్టి
శోభ వహియించి హరి పాండుసూను లొక్క
సింహపీఠమునందు నాసీను లైరి. 64

క. అంత నఖిలార్తి హరుఁ డగు
కంతుజనకుచే సుఖంబుగనెఁ గురుకుల మ
త్యంతము జలనిధి నెలచే
సంతప్తాంగమ్ము గగనజముచేతఁ బలెన్. 65

(ఆకాశాధ్వాయుః)

మ. సవిలాసంబుగ లాపకీజనము లాస్యప్రక్రియం జూపెఁ బా
టవ మెంతే నవవద్య చాద్య లయ పుష్టంబయ్యు నుం గోమలి
త్వ స్వరంబై నవగీత మే యనవగీతంబై విభాసిల్లఁగాఁ
దమ్మున్ సాత్త్విక వాచి కాంగిక విధాధారాభినీతి క్రియల్. 66

ఉ. అంబుజలోచనుం డటు గృహాగతుఁ డౌటయు నుత్సవం బకా
లంబుననేని సల్పఁగ నిలాపతి పేటను జాటఁబంచె జి
త్రం బగు సంతతోత్సవ ధురంధరమా పుర మన్న మూలై మో
దంబున మున్గిపోయి వసుధాపతి విస్మృతి గాంచి యుండెడిన్. 6'

ఆ. అడిగె హరి యనామ§యము చుట్టముల నాకు
మార మెఱుకఁ బేరు § పేరు పరుస
సిరుల వెన్ని యున్న§గరువింప కుత్తమ
చరితుఁ డెదియు నెపుడు § మఱువఁడె కద! 68

తే. మర్త్యలోకదుర్లభ మస§మాన రుచి న
మంచితమ్ము నొండొంటిని § మించి నూత్న
మైన యన్యోన్య బహు సంక§థామృతమ్ముఁ
ద్రావిరి యధిష్ఠిరుండును § శ్రీవరుండు. 69

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్యప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
హస్తిపురప్రవేశ మనెడు త్రయోదశాశ్వాసము
సమాప్తము.

—*—

శ్రీ ర స్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

చతుర్దశాశ్వాసము.

—* రాజసూయయాగవర్ణనము *—

చ. నిరుపమ రాజసూయవిధి నిశ్చితచిత్తుఁడు సద్వచోధురం
ధరుఁడు నృపాలమౌళి యనెదా నిటు వాక్యవిదగ్రగామి యౌ
హరికిఁ బ్రసాద మేదుర నిజాక్షిసరోజయుగంబుచేతఁ బ్రే
మరస లస న్మరందము నమందముగాఁ గురియించు వైఖరిన్. 1

మ. పరు లెంతో నుతియింపఁగాఁ బడియు గర్వగ్రస్తులై, సిగ్గు గాం
చరు; లజ్జింతురు స్తోత్రవాదులె కడున్ సత్యేతరావాప్తికిన్
గురుకల్యాణ గుణున్ నినున్ బొగడి సిగ్గున్ గాంచ రవ్వారు హ్రీ
భరమున్ బూజ్యుఁడ వౌట నీవ కనె దవ్వారల్ ప్రియం బాడఁగన్

ఉ. పొంగును నింగికిన్ బరుఁడు బొల్లిపొగడ్తల; నవ్వి విమ్చ వా
రుం గల రెందతెందతో నరుల్ నినుఁగూర్చి ప్రియంబు లాడుచో
టం గనరా దబద్ధ మొకటన్ స్తవనార్హ చరిత్ర! సుంతయే
విం గనఁబోవు సంతసము నీమదియందుఁ దలంపఁ జిత్ర మౌ. 3

తే. అఖిలహిత! పాపరహిత! నీయందు సకల
గణ్య గుణసంపదలు గల్గుఁగాన నిన్ను
నెంత నుతిసేసినను వీసమంత యైన
ననృతదోషంబు నాజనుండెనయఁ బోఁడు? 4

ఉ. భారతఖండ మిప్పు డనపాయతఁ గోట్లకొలంది యేఁడు లిం
పారఁగ నేలఁగాఁ గలుగు నంతటివాఁడుగ నౌట, నెంచ నా
సారత రైకవైభవ మొసంగినయట్టి యనంతమైన నీ
భూరి మహానుభావరమ పొల్చుటనే కద విశ్వధూర్వహా! 5

తే. యజ్ఞ మొనరింప నెంతు న నుజ్ఞ యిమ్ము
సదయ హృదయుండ వగుచు నో సరసిజాక్ష!
తొలుతఁ దరుమూలమై నీవు నిలుతు వేని
గాంచెదను ధర్మమయ వృక్ష తను మహాత్మ! 6

చ. వలయు పదార్థసంచయము భద్రము చేసితి వేచియుంటి ని
ర్మలముగ జన్నమున్ సలుప మాధవ! నీదగురాక కిమ్మెయిన్
బొలమున ధాన్యముల్ నుఱిచి ప్రోవిడినట్టి కృషీవలుండు దా
వలనుగఁ దూరుపెత్తుటకు వాయువుకై కనుపెట్టి యున్నటుల్. 7

తే. ఇపుడు నాజన్న మమరుత నింత దొసఁగు
విఘ్నమును లేక నీయండ వెలయుకతనఁ
బ్రొద్దు పొడిచినఁ బగలింటి భూరిశోభ
నణఁపఁగా శక్తి గలవార లయ్య యెవరు? 8

తే. ధర్మ వాక్కింత తప్పని దారి సంత
రించి పాలించి పెంచిన సంచితార్థ
మెల్ల సత్పాత్ర వినియోగ మేను జేయ
ననల ముఖమున హుతమట్లు యదియుఁ గొనుము. 9

తే. కాక తొలుదొల్తఁ జేయుమీ క్రతువు సోమ
పానమును జేసి యవబృథస్నాన మీవు
సేయు మామీఁద మచ్చిరేప్సిత నిరుపమ
రాజసూయాహ్వయాధ్వర యాజి నగుదు. 10

మ. అటుగా కున్నెడ నీప్రభావమున నే నార్జించియున్నట్టి మి
క్కుటపున్ లచ్చికిఁ బాత్రమౌ విధుల నీకున్ జెల్లు శాసింపఁగా
బటులోకత్రయ శీర్ష రాజిత మహాభాగ్య స్ఫుర చ్ఛాసనా
ఘటియింపంగదె నాకు నాన యను జౌఘం బేను నీవారమే. 11

తే. అనుచుఁ బల్కెఁడు ధర్మజు ననియె నచటి
నృపతు లెల్లరు వినుచుండఁ గృష్ణుఁ డంత
దంతరుచిమండలంబు నాఁదగెడు ముత్తి
యముల పేరులు పలురంగు లలమ మెయిని. 12

ఉ. నీనయలక్ష్మి శక్తి హావజిల్లిన నీపటుతేజమే మహీ
జానుల నెల్ల గెల్వ ననుసన్నుతి సేసెదు కర్త నన్నటుల్
పూనిన పథ్యభోజనమె భూరిగదార్తి నివారణ క్షమం
బౌనెడ వైద్యశక్తి యిదియం చితరంబు నుతించిన ట్లగున్.

ఉ. రాజుల మేలుబంతి వికరాజులలోనఁ దగం డొకండు రా
రాజు లొనర్చు నీసవనరాజము సల్పఁగ నీదు ముందటన్
రాజిత పర్వతాబ్ధి కుజరాజ ధరంబున నొప్పు నుర్వరన్
దేజున నాదిఘోణికిని ద్రిక్క మతొక్కని కెత్త శక్యమే.

ఆ. ఎంత దుష్కరంబ యేని నీశాసన
మునఁ జరించు నన్నుఁ బనుపు దెలుపు
కోర్కి యేమి? యెంచుకొనుము నీవానిఁగా
వేఱు లేదు నాకు విజయునకును.

శా. ఈయజ్ఞంబున ధారుణీపతులలో నెవ్వాండు నీభృత్యుఁడై
చేయెం దప్పునొ యెల్లకార్యములఁ దచ్ఛీర్షంబు ఖండింతుఁ ద
త్కాయం బుర్విని గూల్చివైచుఁ జుమి పంకక్షాళనోదార ధా
రాయుక్తంబు సుదర్శనం బిది మహారాజాగ్రణీ ధర్మజా!

క. అని పలుకు హరికి ధర్మజుఁ
డనె "నానేమమున కీవ యాదుకొనుటచే
తన నాసంపద సుస్థిర
తను గనె" నని పూనె గ్రతు విధానంబునకున్.

తే. మొగముపైఁ జంద్రకళ గల సొగసు గాంచి
కంటిచూపునఁ గామవిగ్రహము మాపి
విమల సలిలావగాహన విధిని మెఱసి
యష్టమూర్తి యష్టమమూర్తి యయ్యె నతఁడు.

తే. తాను క్రియ మాని యాజకతతి యొనర్చు
క్రియల నంతరంగమున నంగీకరించి
పొందెఁ గర్తృత్వమును పాండుపుత్రకుండు
బుద్ధిసాన్నిధ్యమున సాంఖ్య పురుషుఁ డట్లు.

తే. యాజ్ఞికులు వాక్యలక్షణాభిజ్ఞు లగుట
యాజ్యయుఁ బురోనువాక్యయు ననెడి ఋక్కు-
లనవశబ్దమ్ము నుచ్చైస్స్వరాంచితము గఁ
జెప్ప చమరులఁ బిల్చి వేల్చిరి మఖాగ్ని. 20

తే. సామవేదంబు కరమును జాఁచి స్వరము
లేడు విస్పష్టముగఁ దోఁపఁ బాడె సామ
విదుఁ డొకఁడు సత్యవచనులౌ విబుధవర్యు
లెలమి నధ్యయనించిరి ఋగ్యజుషము. 21

తే. దర్భమయ కాంచిదామంబు దాల్చి సోమి
దమ్మ వీక్షించు హోమంపు ద్రవ్య మెల్ల
ప్రణయనాది సంస్కృత మైన వహ్నికీల
లందు వేల్చిరి యాజ్ఞికు లధ్వరమున. 22

ఉ. ఉన్నది యున్నటుల్ నుడువ నొప్పెడి యాగమమంత్ర * మూహమం
దు న్నెఱవాదులౌ యజన ధుర్యులు ఋత్విజు లాక్రతుక్రియన్
గ్రన్న విభక్తి లింగ వచనంబుల శాస్త్రవిరోధ మొందకుం
డ న్నెఱి నన్నిటిన్ విపరిణామ మొనర్చి పఠింత్రు హేలగన్. 23

తే. సంశయము గలునటు రూపసామ్య మెనసి
యభిమతార్థ విరుద్ధార్థ మావహించు
నాసమాసాల విగ్రహం బనువుపడఁగ
శబ్దవిదు లుచ్చరించిరి స్వరము వలన. 24

తే. జ్వాల లను వేయినాల్కలు సంచలింప
వెలయు వెలుఁగులు నవ్వులు వలెను దోఁపఁ
బ్రజ్వరిలుచు వషట్కృతాపరిమితాజ్య
ధార మఱిమఱిఁ గ్రోలె వైతానికాగ్ని. 25

* "ఊహః ఖల్వపి న సర్వై ర్లింగై ర్న చ సర్వాభి ర్విభక్తిభి ర్వేదే మన్త్రా నిగదితాః, తే చావశ్యం యజ్ఞగతేన పురుషేణ యథాయథం విపరిణయితవ్యాః; త.న్నావైయాకరణః శక్నోతి యథాయథం విపరిణమయితుం. తస్మా దధ్యేయం వ్యాకరణమ్" ఇతి పాతంజల మహాభాష్యమ్.

తే. మంత్రపూత హవిర్భుక్తి మహిమ నొక్క
తనువె కాదు హవిర్భుజుండను సమాహ్వ
యమును స్ఫుటవర్ణ సంపద నంది, యుజ్జ్వ
లంబు నయ్యె నగ్నికి దన్ముఖంబునందు. 26

ఉ. అంటిన వెచ్చనై యపుడ యంటుకొనం గల నైజ మొప్ప పెన్
మంటలదంట హవ్య మతిమాత్రము నుగ్గొనరించు టబ్రమే
తొంటి యఘోర పాతకతతుల్ హుత హవ్యసముత్థ గంధమే
వెంటను నంటినన్ జదిపివేయు శరీరుల కెల్ల నన్నచోన్. 27

చ. రయి రయి మీఁదుమీఁ దెగసి గ్రక్కున దిక్కుల నల్లొనర్చి బల్
మొయిలు నధఃకరించి తమమొత్తము గుత్తముగాఁగఁ బర్వుచున్
బ్రియము దిలేకఆవళికి వేడ్క వచించెడిరీతి దోఁపఁగా
బయలి నలంకరించె నల వాయుసఖాయత కేతుజాతముల్. 28

ఉ. జలధి మథించుకాలమున సర్వమహౌషధులందునుండియున్
వెలువడు సారమౌ నమృత బిందువు నానిరి తొల్లి వేల్పు, లీ
యిల యమపుత్రయాగమున కెంతయు వాఁపిరిగొట్టుమోములన్
గలఁగుచు "నెప్పు డెడ్పు" డనికాచియ యుంద్రమృతాప్తికత్తఱిన్.

క. ఎడతెఱపి లేక పిల్వఁగఁ
బడి జన్నంబునకు మగలు వనివడి వోవన్
జడముడులఁ గల్పసుమముల
నొడఁగూర్చరు గోము నామరోత్పలగంధుల్. 30

* క. యమతనయ యాగ హవనీ
యము వెస గ్రసియించి చిరతరామరులై యో
జము పెరుఁగ వధించిరి దు
ర్దము లగు దైతేయులను సురల్ పలుగతులన్. 34

* క. భవ్య యుధిష్ఠిర మఖమున
హవ్యముల భుజించి యమరులై సంప్రాప్తౌ
జోఽవ్యాహతులై రణములఁ
గ్రవ్యాదులఁ జంపి జయము గైకొనిరి సురల్.

తే. సాధనములందు లోపలేశంబు లేద
కర్మముల నపచారమ్ము గలుగ దాయె
నొండొకటి మించి పోయె నయ్యుర్విధవుని
సంపదలు ఋత్విజుల బుద్ధి సంపదలును. 32

తే. క్రతు విటు సమాప్త మయ్యె భూపతియుఁ బంక్తి
పావనులు దక్షిణీయులౌ బ్రహ్మకులుల
కొసఁగెఁ దద్రాజసూయకాండోక్తరీతి
దక్షిణలఁ బంక్తిఁ దీర్చి తా దక్షుఁ డయి. 33

తే. వలయు సంస్కారముల నెల్లఁ బడసి శుద్ధి
నలరు భూమీసురక్షేత్రముల ధనమ్ము
బీజములఁబోలె విత్తె నుర్విధవుండు
వారిపూర్వంబుగా మహాఫలము లొదవ 34

తే. యజ్ఞవేదికపై నుండి యవనిసురల
దక్షిణలఁ దన్పి నరపతి దాఁ బవిత్రుఁ
డౌట చిత్రమె? యనఘుఁడౌ నధిపువలని
దానముల వారును బవిత్రతను వహింప. 35

శా. భూచక్రాన మహేంద్రశాసనుఁ డనన్ బొల్పారు ధర్మాత్మజుం
డాచంద్రార్క సముద్ర తారక మహీయఃస్థాయిగాఁ జెల్లఁగాఁ
బ్రాచుర్యంబున దానపత్త్రిముల ముద్రల్ నింపి యాత్మాంక సు
శ్రీచాతుర్యము మీఱ మాన్యముల నిచ్చెన్ దానె విప్రాళికిన్. 36

చ. శ్రుతి కవిరుద్ధ మౌచుఁ బరిశుద్ధము నుజ్జ్వల మైన శాస్త్రసం
హతి ధరియించినట్టి ద్విజమండలిచేతను వాచ్యమాన సం
గతులను నాలకించె మహికాంతుఁడు శ్రద్ధ నవర్ణ సంకరో
న్నతిఁ దనరారు పుస్తకగణంబు సమంబుగ లోఁ దలంచుచున్. 37

చ. క్షితి సకలాశ్రమంబులను క్షేమము లారసి నిల్పి రాజ్యప
ద్ధతిఁ జతురత్వమున్ నెఱపు ధర్మతనూభవుఁ డొయ్య స్వీయ మా
క్రతువును జూచి పుణ్యగతి గాంచుతలంపున వచ్చు బ్రాహ్మణ
ప్రతతికి నాతిధేయము లవారణఁ గూరిచె నశ్రమంబునన్. 38

ఉ. ఎంతప్రయత్నముల్ సలిపి ƒ యేనియుఁ బొందఁ దరంబు గాని దిం
తం తనరాని మూల్యము గƒలట్టిది నూత్నము రత్నరాశి భూ
కాంతకుమార సంఘములు ƒ కానుకగాఁ గొని తెచ్చి యజ్ఞశా
లాంతికమందు దర్శనముƒకై నిలుచుండిరి వేళఁ గోరుచున్. 39

తే. ఒక్కొకనృపాలుఁడే యిచ్చు ƒ రొక్క మొకటె
యాగసంపూర్తికిం జాలుƒనైన నేమి
శమనసుతుఁడు వదాన్యతాƒశాలి యగుట
నెల్లరాజుల ధనము వ్యƒయింపఁబడియె. 40

చ. నిజగృహసీమ నెల్లెడల ƒ నిండుటకంటెను శ్రేయమంచు ధ
ర్మజుప్రియ మాచరింప ధనƒరాశు లివేళలు కాన్క లిత్తుర
క్కజముగ, దానికిన్ మదినిƒ గాంచు యుధిష్ఠిరుఁ డెంతొ తృప్తి దా
న, జిత పయోధి సౌరతరుƒనాక, గవీశుఁడటంచు నెన్నఁగన్. 41

చ. జితరిపుఁడైనధర్మజుఁడు ƒ శిష్యసమంబుగ నేనృపాలు సం
తతమును నెంతయున్ లఘువిƒధంబగు కృత్యము చేయఁబూన్పినన్
క్షితిపులుఁ దక్కువా రతనిఁ ƒ జిన్నగఁ జూడఁగ నోడి గారవో
న్నతిఁ గనుచుండ్రు మానసముƒనన్ దమి హెచ్చఁగ నెల్లవేళలన్.

ఉ. తొంటి యుగంబునన్ బుడమి ƒ తొయ్యలి నాదివరాహమూర్తి దాఁ
బంటన యెత్తి నిల్పఁ బిదƒపన్ బృథివీసతి గాసిలన్ జగ
త్కంటకులైన దైత్యులకƒతంబున; ధర్మజుఁ డొక్కవాక్కుచేఁ
బంటవలంతి నాఁపియు నృƒపాళి కొసంగెను బంచి దేశముల్. 43

చ. వినమితవైరి యైన కురుƒవీరవరేణ్యు మహాహ వాంగణం
బున కరుదెంచుపట్టునఁ బ్రƒభూత దృఢీకృత చిత్తవృత్తిచే
నగువగు నర్థులందు నభిƒయాతులయందుఁబలెన్ బరాఙ్ముఖుం
డనఘుఁ డతండు కాఁడు మదిƒ నందఁడు సత్త్వముచే వికారముల్.

తే. చులకనగ నెన్నఁ ƒ డర్థిని జూడఁ, డెల్లి
నేఁడు ర మ్మంచు ƒ వేడిన నాడఁబోవఁ
డిచ్చు నేనుఁగుపాఁడిగా ƒ నిచ్చి పొగడి
కొనఁడు కోర్కు లొసంగి వ్యƒసనపడఁడు. 45

ఆ. దానశౌండుఁ డైన § ధర్మజు మ్రోల ని
ర్గుణుఁడునేనియు విము § ఖుండు గాఁడు
పరిహరించు నొక్కొ § వార్షుకోన్నతమైన
నీరదంబు చవుటి § నేలనేని. 46

చ. గొనములయందు నాదరము § గూర్పకపోవుటచేతఁ గాదు, మేల్
గొనములకున్ దదన్యమున § కున్ గనుపట్టెడి తారతమ్యమున్
గనకయుఁ గాదు; దానము ల § ఖండగతిన్ సలుపంగఁ గోర్కిచే
త నగుణికిన్ గుణాఢ్యున కు § దారుఁడు భేదము లెంచఁ డర్థులన్.

తే. కంటఁ బడినంత మాత్రానఁ § గనక మిచ్చు
కెచ్చుగా నర్థులకు లభి § యించు కతన
ప్రార్థనార్థమ్మనను గాక § ప్రభుని త్యాగ
మునసె "దీయతా" మను టర్థ § మును వహించె. 48

చ. ధనములఁ గోరువాఁడు పెను § ద్రవ్యము నొందక క్రమ్మఱండు, రో
గనిహతుఁ డైనవాఁడు తిరు § గండ యరోగుఁడుగాక; యాఁకటన్
గనగనలాడువాఁడు మఱి § గ్రమ్మఱఁ డాత్మను దృప్తి గాంచక
య్యనఘుని సత్సభాంతరపు § టంతికసీమకుఁ జేరునంతటన్. 49

తే. సంకరము గాని పాత్రసం § చయము లొప్పి
సంస్కృత ప్రాకృతానేక § సరణు లలర
భావశుద్ధుల మది రసా § స్వాద మెసఁగ
భోజనము నాటకము పోలె § ముదముఁ గూర్చె. 50

చ. చెడుగుల నందఱన్ వెదకి § శిక్ష యొనర్పఁగఁ జాలు శ్రీహరిన్
గడఁకను యాగరక్షకుని § గా వరియించి పృథాసుతుండు దం
డడిగొను దాన హోమ యజ § నంబుల కింతయు నంతరాయమున్
పొడ మనటుల్ మఖంబు పరి § పూర్తి యొనర్చెఁ బ్రమోదపూర్తితోన్.

క. "హరి యొకఁడె యాయజూకుల
కిర వగు సఖుఁ" డనుచు నభిన § యించుచు భూసుం
దరి యెత్తె యూపభుజ ముం
గరమట్లు చషాల మొప్పఁ § గాఁ జన్నమునన్. 52

మ. ఇటు నానావిధమైన పెంపెనయఁగా నింపొందు జన్నంబునన్
బటు ధర్మార్థ నిబద్ధబుద్ధి చతురత్వ స్ఫూర్తి పార్థుండు "ముం
దట నర్ఘ్యంబు గొనంగఁ దగ్గ సుజనోత్తంసున్ విచారించి యొ
క్కటియై మీరు వచింపుఁ" డంచనుడు, గంగానందనుం డిట్లనున్.

—* అర్ఘ్యమునకై భీష్మకృత కృష్ణమహిమ వర్ణనము *—

చ. "గొన మిది, దోస మిద్ది" యని గుర్తెఱుఁగందగు నేర్పు పుట్టుతో
డనె గడియించికోవాకొ? యెడందను గార్యవివేకసంపదల్
ఘనములు గాకయున్న వాకొ? కర్జము దీర్పవు పెద్దలైన వా
రిని మును పృచ్ఛసేయక యరిందమ! శిష్టపథానువర్తివై. 54

ఉ. "స్నాతకుఁ డొజ్జ, ఋత్విజుఁడు సఖ్యమునన్ దనరారు వ్యక్తియున్
బ్రాతిగ బాంధవుండు, నరపాలనదక్షుఁడు తోడిఱేఁడు వి
ఖ్యాతులు వీర లారువురు నర్ఘ్యము నిచ్చి భజింప నర్హు" లం
డ్రేతజీ, వార లందఱు నిదే సమకూరిరి త్వత్సభాస్థలిన్. 55

చ. అతిశయిత ప్రతాపు లయి యాపదలన్ ఘనమంత్రశక్తి న
ద్భుతముగ మాపువార లయి పూనికతోఁ బరలోక మెల్ల సం
తతము వశమ్ము కాఁగలవిధానము నేర్చినవారలై మహీ
పతులు మహీసురుల్ సమత భాసిలుచుండ్రి త్వదీయ సన్నిధిన్.

క. గుణులగు వీ రెల్ల సమ
ర్హణ కర్హులె వేఱు వేఱ యయినన్ వినుమా
గుణవత్తముఁ డొక్కఁడె య
ర్హణ కర్హతముం డటంచు నందురు పెద్దల్. 57

ఉ. ఇందఱు బ్రాహ్మణప్రవరు లిందఱు భూపకులావతంసులున్
గ్రందుగఁ జేరి యున్న సభఁ గాంచఁగ నియ్యెడఁ దోఁచినాఁడు నా
డెందమునందు నొక్కఁడు, కడింది గొనమ్ములవాఁడు దేవతా
బృందవిరోధి ఘస్మరుఁడు కృష్ణుఁడె పూజ్యుఁ" డటంచు ధర్మజా!

క. అనమిత దైత్య దానవుఁ
డౌ నితని మనుష్యమాత్రుఁ డనుకొన; కతిలో
కానూన శక్తి, జన సం
తా నాంతర్యామి తత్పదార్థ కళ సుమా. 59

తే. ధ్యేయుఁడే కాని కుజ్ఞాని దృష్టిఁ బడఁడు
స్తుత్యుఁడే కాని మాటల దొరకఁ డెపుడు
దూరగుఁడె కాని యోగి సందోహ విమల
చిత్తసాన్నిధ్యగతుఁ డయి చెలఁగు నితఁడు. 60

చ. ఇతఁడు రజోగుణంబును వహించి జగత్తు సృజించు బ్రహ్మ-సం
తతమును వాని సాత్త్వికగుణంబునఁ బోషణచేసి నిల్పున
చ్యుతుఁ-డిఁక వానిఁ దామసము నూని లయించు హరుండు-నై గుణ
త్రితయముచేత ముత్తెఱఁగుదీప్తుల వెల్గు నొకండె యయ్యుఁ దాన్.

చ. జనులు వచింతు రీఘనుని సర్వవిదుండు ననాది దేహులన్
మనుప నొడల్ ధరించు నసమాన దయామయుఁ డాత్తకర్మ సం
జనిత ఫలానుభోగమును సంగతదుఃఖముఁ గాంచ కొక్క విం
తను దనరారు పూరుషవతంసము నీశ్వరుఁ డంచు సారెకున్. 62

చ. అనిశము భక్తివత్సలుని నాత్మఁదలంచుచు సర్వపాప ము
క్తిని గని పావనైకఘన తేజము రాజిల భక్తితత్పరుల్
జననము చావునున్ మరల జన్మము చావును గల్గ దుఃఖ భా
జనము భవాఖ్య నాటకము చయ్యన నిర్వహణం బొనర్తుహా!

తే. పామరత్వము పోఁ గోరి వర ముముక్షు
జనము మనసును ఘనయోగమునను నిల్పి
చేరఁగా రాని యీతనిఁ జేరుచుండు
రొక్క పరి చేరి, తిరిగి రాకుండుకొఱకు. 64

తే. తా ననాది, శరీరి సంతతికి నాది
తా ననంతుఁడు, సర్వ భూతాంతకుండు
నెల్ల జగముల క్రిం దయ్యు నెత్తి సత్య
జగముపై నిల్చు వీని కంజలి ఘటింతు. 65

తే. సరగ సృజియించు శాసించు సంహరించు
నను క్రియల్ కర్తఁ జెప్పు ప్రత్యయము లొందు
నితనియెడఁ గర్మవాచుల నెపుడుఁ గనవు
గాని స్తోత్రియ వ్యత్యస్త మౌను జూడ. 66

క. మును దా సృజించి జలముల
ననివార్యము వీర్య ముంచె ఽనం దితఁ డదియున్
గనకవికారము గొనె; నం
దు నజుఁడు జనియించి చేసెఁ ఽ దొలి నీజగమున్. 67

తే. పాలవెల్లి నెజ్జఁ ఽ బవళించి యున్న యీ
విభుని సుఖసుషుప్తి ఽ విఘ్న మొక్క
క్షణము మత్కుణముల ఽ కైవడి మధుకైట
భులు పొనర్చమాత్ర ఽ మునకె యైరి. 68

తే. శ్రోత సుఖగాన కోవిద ఽ బ్రహ్మ భృంగ
గర్భ మైనట్టి యీగుణా ఽ కరుని నాభి
కా సర స్సరసిజము వి ఽ కాస మొందు
నౌర! లక్ష్మీముఖేందుఁ ఽ డయ్యుండ నున్న. 69

తే. ఋతచరిత్రుండ యయ్యు మా ఽ యికుఁ డటంచు
లోకవృద్ధయ్యుఁ గూర్కు బా ఽ లుండ టంచుఁ
జన్మి యయ్యు నజుం డంచు ఽ జగము లీ పు
రాణపురుషుని మివుల స్తో ఽ త్రం బొనర్చు. 70

చ. బలిసిన నాసతోఁ దనువు ఽ భాసిల నాది వరాహమూర్తియై
వెలయుచు నీవిభుండు మెడ ఽ వేగఁ గదల్చిన నిక్కు కేసరం
బుల నలసాగరాంబువులు ఽ పోవఁ గనంబడు భూమిదేవి యు
జ్జ్వల యయి తన్నుఁ గ్రుచ్చి సర ఽ సంబుగ నెత్తినజాడ తోఁచె మున్.

చ. బలితపు శస్త్రసంహతికి ఽ భంగము నొందక సంగరాంగణ
స్థలులఁ జరించియున్ గెడపఁ ఽ జాలని తీఁట గలట్టి మేటికం
డలు గల నా నిశాటుని వె ఽ డంద యురమ్మును గ్రుచ్చి వ్రచ్చు కో
మల నఖపంక్తిఁ జెన్నగు న ఽ మానుషమూర్తి హరింద్ర మీతఁడే!

తే జలధి తరఁగలఁ బోల్ నఖ ఽ సంచయంబు
దిగ్గజంబులతల గొట్టు ఽ తీరు మీఱు
ముత్యముల గర్భముల నొప్పి ఽ మొనయు నఖర
శుక్తి పుటముల వెలసి య ఽ సుర వధించె. 73

మ. తతమధ్యాహ్న విరోచన ప్రభలతో దైవాఱు వైరోచనిన్
క్షితిచక్రంబును వేఁడువేళ భువన శ్రేయంబు కాంక్షించి యం
చిత లోకంబుల కెల్లఁబెద్దయయి భాసిల్లన్ స్వయంభ్వాఖ్య స
మ్మతుఁడయ్యున్ ద్రిదశేశు తమ్ముఁడగు చీ మాన్యుండు దాఁబుట్టఁడే?

తే. పొట్టిబాపఁడు వీఁ డెంత భూమి నలము
ననుచు దైత్యులు గేలి సేయకయ మున్న
సూర్య శశిమండలంబుల చొప్పు గడచి
నింగి మ్రింగిన పాదంబు నెట్టె బైకి. 75

క. గిరివలె దుర్భరమై యం
బర మొఱయు పదంబుచేఁ జుమా నిబద్ధ గళుండౌ
పురుషుఁ డటు బలి యితనిచేఁ
బురుహూతున కయ్యె సులభముగ బంధింపన్. 76

తే. ఆకసము గ్రమ్మ నతినీల మైన వీని
యూరు వటు పైకిఁ బర్వెడు తీరు దూర
మందె కని యెంచిరి యమర్త్యు లభ్ర గంగ
కలిగి భువినుండి లేచిన యమున యనుచు. 77

క. తలకొట్టఁ బడిన యలుకన్
మలపంగా వెరవు లేక మాన కితని మో
మెలమిని బోలుట నా జా
బిలిని విధుంతుదుఁడు పట్టి పీడ నొనర్చున్. 78

తే. గురుపరంపర విచ్ఛిత్తి గూరి పతన
భంగ మొందు శ్రుతిస్మృతి పటలి నుడువ
నత్రిగోత్రంబు నందు దత్తాఖ్యఁ బుట్టె
నీతఁ డవ్యయుఁ డవిహత స్మృతి యుతుండు. 80

ఉ. ఇచ్ఛకు వచ్చినట్లు బహు వృద్ధి జెలంగెడు నర్జు నాటవిన్
రెచ్చిన పత్త్రిపాళిఁ బ్రహరించె మహోయత బాహుశాఖలన్
గ్రచ్చుఱఁ ద్రుంచె ఛాయ యెటు గానఁగ రానటు మచ్చరించెఁ దా
నొచ్చెము దీఱ రేణుకకు నుద్భవ మొందిన నాఁడు పుత్త్రుఁడై.

తే. పుడమిఁ గల బడుగుల నెల్లఁ§బ్రోవ నితఁడు
దశరథాత్మజుఁడై పది§తలల వానిఁ
బీఁచ మణఁగించి యధిక వి§భీషణముగ
రక్కసుల పట్టన మొనర్చె§ నక్క మీఱి. 81

తే. అవుల స్వాయముగ నా స్వయం§భవుఁడు వేద
నెల్ల పొలదిండులను సమ§యించుకొఱకు
వసుధ వసుదేవ రూపానఁ § బరఁగు చున్న
కశ్యపబ్రహ్మ కడుపునఁ § గలిగె నితఁడు. 82

83. కన మహోదధిఁ ద్రచ్చ నీ§కంచె మమ్ము
నరయు వానిని గన మంచు § సాద రాను
లాపముల గొల్లలును సురల్ § జగదధీశు
దైవరక్షా ధురీణు నీ§తని బొగడిరి. 83

తే. నాత్త గంధంబు ఛాయాప§నుత్త సుర వి
తాన సంతాప మైన సుర§త్రాముని యభి
మాన మటు పారిజాత ద్రు§మము దివమ్ము
నుండి యున్మూలితమ్ము నీ§తం డొనర్చె. 84

తే. అల్ల ముక్కంటి మేల్సొబ§ గావహిల్ల
మసలు చేదిధరాపాలు § నొసటి కన్ను
మాయమై పోయె నీతని § చాయ సోఁక
నోరుగాలికిఁ బెనుదివ్వె § యాఱినట్లు 85

క. కిటియై గోపాలకుఁడై
పటుదంష్ట్రా భుజ బలముల § వారించి పయో
ఘటి తాపద లీతఁడు మి
క్కుటమగు తమి నుద్ధరించె § గోమండలమున్. 86

ఉ. ఎవ్వడు దౌల నున్న యజి§యింతురొ యజ్వలు భక్తి నెమ్మదిన్
నివ్వటిలం బురఃస్థుఁగ గ§ణించుచు జన్నములం; దతండె తా
నివ్విధి గోచరుం డగుట§కీ విట ధన్యుఁడ వైతి వర్ఘ్య మీ
కవ్వడియంత కిచ్చి కల§కాలము గాంచుము సజ్జనస్తుతుల్. 87

చ. అని కురువృద్ధు భీష్ముఁ డమృతాయిత సూక్తులఁ నానతీయఁగా
మనమున స్వీకరించి యభిమానధనుల్ వసుధాతలాధిపుల్
గనుఁగొనఁ జక్రవర్తిసిరి గల్గు యుధిష్ఠిరుఁ డర్ఘ్య మీయ నొ
య్యనఁ గొని వాసుదేవుఁడు నభర్ఘత మించెను ముజ్జగంబునన్.

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
రాజసూయయాగ వర్ణనము, అర్ఘ్యమునకై భీష్మ
కృత కృష్ణమహిమ వర్ణనము ననెడు
చతుర్దశాశ్వాసము
సమాప్తము.

—*—

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

పంచదశాశ్వాసము.

—శిశుపాలుని యసూయ—

శా. శ్రీరమ్యం బగు నాసభాస్థలి ధరిత్రీభర్త దా భక్తి వి
స్ఫారుండై హరి కర్ఘ్య మిచ్చి కడు సంభావించుటన్, జేది భూ
దారుం డోర్వఁగ నేరఁ డయ్యెను బరోత్కర్షాన మాత్సర్య మే
పారుం గాదొకొ మానవంతుల మనంబందున్ దురాధర్షమై. 1

తే. మున్నె వెన్నునియెడఁ బగఁగొన్న చైద్యు
నలముకొనె నల్క హరికి నట్లర్ఘ్య మిడఁన
పథ్యసేవన కాలవిపాక సమత
జనితమైనట్టి జ్వరము దేహి నలముగతి. 2

మ. జగముల్ మూఁడు వడంకఁజేయు ఘనమౌ సామర్థ్య సంపత్తికిన్
దగు శీర్షంబు కిరీటసంగత లసన్మాణిక్య రుగ్జాల మె
చ్చఁగఁ గుప్పించుచు దిక్కులన్ గమియఁగాఁ జైద్యుండు పంకించె మె
ల్లగ నచ్చోఁ గల రాజకంబు మనముల్ గంపింపఁ జేయంగ నాన్

తే. కనుల నశ్రువుల్ గ్రక్కుచు గండ మండ
లమునఁ గాఱఁగ ఘర్మజలమ్ము, హస్త
యుగము చెమ్మగిలంగఁ జైద్యుండు దోఁచె
ద్రివిధ మదధార లొలికెడి ద్విరద మనఁగ. 4

తే. ధిక్కృతాఖిల రాజకుం డక్కుటిలుఁడు
చెమ్మటలు చిమ్మ మేనఁ దోఁచెను; జలకణ
రాజిఁ జిమ్మెడి మేనితోఁ బ్రలయవారి
రాశి వెల్వడ్డ యాదివరాహ మట్లు. 5

శా. జృంభ ద్రోషముతోడఁ జేదిపతి సం§క్షుబ్ధాత్ముఁడై తత్సభా
స్తంభం బల్లలనాడి పోవఁగ మహా§శైలోరు శృంగంబు వా
సిం భాసిల్లు వెడంద మూఁపునఁ బ్రవే§సెన్ దన్నిరాఘాట సం
రంభం బారసి తత్సభాసదులు సం§త్రస్తాత్ములై కీడ్వడన్. 7

మ. ఎదలో రాఁజుచుఁ బైకి లేచిన తదీ§యేర్ష్యాగ్ని కీలాచ్ఛటల్
విదితంబై తగు నొక్కరూప మమరన్§వెల్గొందె నా నద్భుత
ప్రదమై యాతని బాహుయుగ్మకముపై§భాసిల్లు కేయూరపున్
బదియా ర్వన్నె పసిండిడాలు మెఱసెన్§భాస్వత్తటిత్కోటియై. 8

ఉ. పుట్టువుతోడనే కుటిల§పుం గుణ మొందిన వాని కన్బొమల్
పట్టఁగరాని యల్కకును§బాల్పడుటన్ భ్రుకుటిన్ వహించి క
న్పట్టెను వానిమోము మను§పాసిన మూఁడవలోచనంబు న
పట్టునఁ దాల్చెనేమొ యను§భావము దోఁప భయంకరంబుగన్. 8

తే. సాహసము పూని యతిరక్త§సరణిఁ గాంచి
భయ మెఱుంగని యాశిశు§పాలు చూపు
చెంగటన యున్న కత్తిని§జెలిమికత్తెఁ
బోలె నవలంబముగఁ గని§పొంగి పోయె. 9

చ. కొలువున నున్నయట్టి నృప§కుంజరు లెల్లరు త్రుళ్లి యిట్టు న
ట్టుల పరువెత్తఁ జేసిన క§ఠోరనినాదము పుట్టి మేటిగు
బ్బలి బలితంపు బండవలె§భాసిలునట్టి నిజోరుపాళిఁ గు
ట్మలిత కరంబునన్ జఱచె§మానని కిన్కను జైద్యుఁ డొయ్యనన్.

తే. మేర మీఱెను శిశుపాల§మేదినీశు
కోప మటు లెంతశాంతుండు§గూడ నప్రి
యమ్ము నొందిన క్షుభితాత్ముఁ§డగున యనినఁ
బలుక నగునొక్కొ సహజకో§పనుల యలుక. 11

తే. మొదట మెయిఁ బుట్టు వికృతుల§మొగ్గదొడిగి
భావికలహంబు ఫల మౌచుఁ§బరిఢవిల్ల
జం. కెఱుంగని చైద్యు రోష§ప్రసూన
మెనసె వచనంబునన్ వికసనము పెలుచ. 12

తే. పట్టరానట్టి కినుక నిర్భయుఁ డతండు
సజలజలదంబు గర్జిల్లు చందమునను
గఠినతర విస్ఫుటాక్షర కలితముగను
బలికె సభ యెల్ల భయమునఁ గలఁకఁజెంద. 13

తే. సజ్జనులకు నపూజ్యుఁ డౌ శౌరి నిచటఁ
బార్థ! పూజింతు విది ప్రేమవశతనె చుమి
జనము తలపోయుఁగద గుణాఢ్యునిగ-నెవఁడు
తనకుఁ బ్రేమాస్పదుం డయి తనరు-నతని. 14

తే. అగ్నులటు వెల్గు బహు ధరాధ్యక్షు లుండ
రాజు కానట్టి వీఁ డెట్లు రాజ యోగ్య
మైన యర్ఘ్యంబు గొన నర్హుఁ డగును నేఁడు
శునకము హవిస్సు గొనఁగఁ దగునె తలంప. 15

క. కుంతీసుత! "దబ్బఱ యా
వం తాడ" వటంచు ఖ్యాతి నందితి జగమం
దెంతటి యసత్య కృతివో
యంతయు బయ లయ్యె నింద్యు హరిఁ బూజింపన్. 16

క. జనము నిను "ధర్మరా" జని
యనుట "యధర్మంపురాజ" వను నర్థమునం
దుననె యమంగళ వాసర
మును మంగళ వాసరాఖ్యముగఁ బలుకు గతిన్. 17

చ. గొనములతోఁ బ నేమిటికి గొల్లఁడె మా కిఁకఁ బూజ్యుఁడంచు మీ
మనమున నిశ్చయించుకొను మాటయె తథ్యమయేని యూర కీ
ఘనతర మాన భంగమునకా యిటకున్ నృపకోటిఁ బిల్చుటల్
పని యిఁక నేమి యున్నది సభాస్థలిఁ బాండవులార! వారికిన్? 18

తే. ఎఱుకయే సున్న యాచారమింత గనరు
మూర్ఖు లగు మీకు ధర్మవు బోధపడునె
యనవహితుఁ డాయె మతిహీనుఁ డౌట భీష్ముఁ
డరయ వృథ వీనికిం దల నఱయుటయును. 19

ఉ. ఆడితి నీవు కొందఱను నర్ఘ్యము చేకొన నర్హు, లంచు నీ
వాడిన వారిలో నొకరుఁ డౌనొకొ యీమురదానవాంతకుం?
దేడను నేర్చుకొంటి? స్తుతి యించెడు పట్లను బెద్ద బట్టవై
నాఁడవె? యాపగాతనయ! నాలితనంబున కెట్టు లోఁడితో. 20

క. ఉన్నతు లగు నీనృపగణ
మున్న విడిచి నీచు నొకని యోగ్యుఁగఁ బలుకం
గన్న నిను నిమ్నగాసుతుఁ
డన్నా రనఁ దగినవాఁడ వగుటనె గదరా. 21

క. కేవల రాజార్హము పూ
జావిధి నీ కెటు ఘటిల్లు శౌరీ!' యే నిం
దేవాఁడ' ననుచు నరయుము
తావల మాపదకుఁ దన్నుఁ దా నెఱుఁగమి సూ. 22

క. మధుదైత్యుని నీ వెన్నఁడొ
వధియించితి వనుట యెల్ల వట్టిది, గడచే
మధుమక్షికఁ గారించుచు
మధువును గాఱించి కంటి మధుసూదనతన్. 23

క. మును ముచుకుందుని తల్పం
బును శర ణొందితివి మగధ భూప హతౌజుం
డన నైతి వబల! రోహిణి
తనయునితోఁ గూడి సబల తన్ మురిసెదవే. 24

క. ప్రత్యేక కపట నట నాఽ
సత్యములను ముజ్జగమున జరిగెడు నీకున్
నిత్యము సాత్రాజితి సాం
గత్యంబున "నిష్టసత్య" ఘన విఖ్యాతుల్. 25

క. అరి భీత నైజచక్రము
పరిరక్షించుటను గాదు బవరంబున నా
క్కరథాంగము చేకొనుటన
స్థిర చక్రధర ప్రశస్తి చేకుఱె నీకున్. 26

క. నిన్ను సిరిలేని దీనుని
నెన్నఁగ "శ్రీపతి" యనంగ హేతువు-బంధుల్
మున్నీటి కూఁతు "శ్రీ" యని
పన్నుగఁ బిలుచుటయు, దానిపతి వగుటయు నౌ! 27

క. పగఱ నని విక్రమంబున
నెగిచితి వని కాదు సుమ్మి యెంతయు శ్రమమై
గగనమున నడుగుఁ బెట్టుట
జగతిని "విక్రమివి" యని ప్రశస్తి లభించెన్. 28

క. భూమి మును భరించినచో
'భూమిభృ' దంకంబు దగు రిపుక్రామితమై
భూమి యని లేని నీయెడ
'భూమిభృ' దంకంబు వట్టి బూటకమె కదా! 29

తే. అఖిల ధరణి * భృత్తులితుఁడ వయ్యు నెట్లొ
యొక్క-క్షణ మల్పశైలము నొక్కటి యఱ
చేత నిల్పిన మాత్రాన క్షితిని దులిత
భూమి భృత్ఖ్యాతి గంటి వీపుణ్య మేమొ. 30

క. నిరత పరిపాక దారుణ
నరక జయము గాంచలేక నరకాఖ్యా వసుం
ధరసుతుఁ జంపి "నరకజి
త్వరుఁ" డను పేరొందఁ గంటి పాపాహారాఁ!.. 31

క. గుణహీన సకల దోషా
పణమును, గుణశూన్య మగు భవద్దేహమ్మే
ఫణితిం ద్యజింపఁ గలవు త్రి
గుణములఁ శ్రమ మొందె దేలొకో వ్యర్థముగన్. 32

క. గొన మెఱుఁగని నీయెడఁ గూ
ర్చిన యర్చన-కురులు లేని శిరసును మేల్దు
వ్వెన దువ్వుట యగు, నగుబా
టున కగును ధ్రువంబుగాఁ గఠోర చరిత్రా. 33

* తులితః = అవధూతః, తిరస్కృత ఇత్యర్థః అని వ్యాఖ్య.

క. వినుఁడు నృపులు, సింహములకు
నెన యగు మీ రరయుచుండ § నీ వన శునకం
బును బోలు కృష్ణుఁ గుంతీ
తనయులు పూజింప మీకుఁ § దలవంపుగదే. 34

క. హతవృషుఁడు వీఁడు మాలని
గతి వృషవధ చేసినట్టి § కలుషాత్ముఁడ యె
ట్లితనికి నప్ప్రభ్యనకు నృ
పతి యోగ్య సపర్యఁ గూర్ప § వచ్చునొ చెపుఁడా. 35

క. నాతి యని వీని హృదయము
పూతనయెడఁ గరఁగకుండెఁ § బో పా లిడుటన్
మాత యను ధర్మ మైనను
జేతంబున నిడఁడు కఠిన § చిత్తుం డగుటన్. 36

క. బండిని జెఱచుటయును జిన
కొండ నొకటఁ దాల్చుటయును § గుజయుగ్మంబున్
ఖండించుట మున్నగున వ
ఖండ స్థిరమతులు వింత § గా నెంచునవే? 37

క. వీఁ డల కంసు పసులఁ గా
పాడుచు స్వామినె వధించెఁ § గాపురుషులలో
నీ డున్నె యీనృపశువున
కేడ నయిన? నింత వింత § యెందున్ గలదే. 38

సీ. గుణ మున్న నెవఁడేని § గొనుఁ బూజ్యతను హరి
నిర్గుణుఁ బూజింప § నీకు గుణమె?
మేటిగాఁ, డితరుల § సాటి గాఁడు గుణాలఁ
ద్వ్యక్తాభిమాని పృ § థగ్జనుండు,
రసభావములఁ గళా § విసరమ్ము లేక క్షే
త్రజ్ఞుఁడై పురబాహ్య § తను వహించు
భక్తులై శుచులైన § వారి కేనియు "దురు
పచరుఁ" డౌచుఁ గృతఘ్న § భావ మూను

తే. ననుచితుం డయ్యు బంధుత్వ మంటఁగట్టి
వినయమునఁ గొల్చు జను నైనఁ గనుఁ బగతుఁగ
నపరిచితచిత్తుఁ డౌట నిత్యము పరత్వ
మంది జగతి కసమ్మతుం డౌను వీఁడు. 39

సీ. కను సమంబుగ నపకార్యపకార్యప్రి
యప్రియాఽసాధు సాధ్వబుధ బుధుల
నుపకారియౌ గుణాఢ్యున కార్తి గల్గఁ గిం
చిత్తు మేల్సేయ నిచ్ఛింపఁడె కద
తృణము దా వంపలేఁ డితర కర్తృక కర్మ
ఫల మారగింప సిగ్గిలఁడు మదిని
సుఖ దుఃఖ యుగ తటస్థుని వీనిఁ గొల్వ వి
కరణత్వమె కాని కల్గ దుదయ,

తే. మెడయు గుణులను-జపలులు జడులు చుట్టు
కొనఁగఁ దా నొక్కఁ డయి మోదమునను దేలు
జగ మెఱుఁగఁ బెద్దతడవు క్లేశములఁ బొందు
నెవ్వనికో యెద్దో దర్శనం బిచ్చు వీఁడు. 40

క. అనుఁగులు బంధులు ప్రేమము
నను గొల్వఁగ నిక్కఠిన మనస్కుఁడు వారిన్
గనఁ డర్మిలి; నిరపేక్షుం
డన మసలు చపేక్షసేయు నాత్మ సుఖంబున్. 41

తే. క్షణము తా రాజసుం డయి జగ దుదయ ధు
రీణుఁ డయి సత్త్వ గుణహిత కృతమతి యయి
యంతలోపలనే తామ సాత్ముఁ డగుచు
సర్వమును నాశ మొనరించు జాల్ముఁ డితఁడు. 42

క. కొట్టఁబడుఁ గొట్టుఁ, దాపము
బుట్టించుఁ బెఱలకుఁ, దాను బొందు, ననెడి పెన్
రట్టితనికి దానం గల
దిట్టిద కద చంచల ప్రకృతి క్షితి నెందున్. 43

క. అతిసత్త్వ యుక్తుఁ డనుచున్
స్తుతియింతురు సూక్ష్మమతులు సుంతేనిన్ సం
భృతసత్త్వుఁ డైన నిలువఁడె
ధృతచాపుం డగుచు నెవఁ డెదిర్చిన వేళన్. 44

ఆ. ఇతరుఁ డెంత మేటి యేని దద్గుణములఁ
గూల్చు స్వరుచి; నిస్సుఖుండు వీఁడు
గుణముఁ గంటగించు కొను నీతనికి సదో
షముగఁ దోఁచు టరుదె సకల జగము. 45

సీ. నీట మున్గిన ధారుణీ చక్ర మెత్తిన
పరమాత్ముఁ డనిరి పామరులు వీని
నరసింహరూపుఁడై నఖముల రక్కసుఁ
జీల్చినాఁ డన విశ్వసించు నెవఁడు
స్వార్థసిద్ధికిఁ బరుఁడగు బలి యాచించె
మానంబు వీడి నైచ్యాన కొగ్గి
చద లాక్రమించె విశ్వస్వరూపత నందు
రైంద్రజాలికుఁడు చేయండె మాయ
తే. రావణారిగ మాత్ర మేలా వినుతులు?
జగదతీత సత్త్వుం డని చాట రాదొ?
పదయుగళిఁ బండిఁ దన్ను టబ్రమ్ము గాదొ?
దధిఘట విభేద నాదులు దైవికముల. 46

సీ. తల్లివైఖరి స్నువత్ స్తన యౌచుఁ జేరు పూ
తనఁ ద్రుంచె నదయుఁడై వనిత యనక
దోఁగాడు నపుడ మద్దులఁ గూల్చు టర్భక
కృత్యమ్మొ యది దైవకృతము గాని
మధుపటలము ద్రుంచి మధుసూదనుం డయ్యొ
విజనాటవుల గోప వేష మూని
గోవధాఘము లెక్క గొన కుపగవ మెద్దుఁ
ద్రుంచె "వీఁ డసురుఁ" డటంచుఁ జాటి

తే. వికట రద కేశవక్త్ర ప్రxవిష్టమైన
వీని బాహు పటుత్వాన x విడువఁ దక్క-
వాన పైఁబడనటు కొండఁ x బాణి నెత్త
ధేనువుల భాగ్య మది కాని x వీని దేమి? 47

సీ. తన జగత్కుక్షిత్వxమున నగోత్సవవేళఁ
గొండంత యన్నంబు x కుడుచు టరుదె?
కువలయాపీడంబు x కోఱఁ బెఱికి-చంపె
నద్దాన-వింతె బృxహద్బలునకుఁ
నది యదృష్టమ బాలుఁxడయ్యె నియుద్ధాన
హతు నొనర్చుట కర్కxశాంగు మల్లు
సురలోక భయదుఁ గంxసు నయుధ్యమానుఁ జం
పుట హృష్టులై జనుల్ x పొగడు టేలా

తే. యంచు హరి దూఱు నుడు లెల్లxనయ్యె నుతిగ
హరి పగఱకైన సంస్తుత్యుఁ x డగుటఁ జేసి,
కాని చేదిశు హృదయ వైxఖరిని బట్టి
హరికి నపరాధ గణ గణxనార్థ మయ్యె. 48

చ. పర బలదర్పమున్ గెడపు x బాహుబలాఢ్యుఁ డసూయపేరి పెన్
జ్వరమునఁ బీడితుండు నగు x చైద్యమహీపతి నిష్ఠురోక్తు లి
ట్లరయక యాడియాడి నరxకాత్మజు పాణితలంబుఁ బాణితోఁ
జఱచుచు నట్టహాసము వెxసన్ బొనరించె నహంకరించుచున్. 49

తే. వాఁడిమిని గ్రాలు శిశుపాలు x వాక్కులకును
గలఁత నొందఁడు మది రమా x కాంతుఁ డింత
సత్యసంధుఁ గలంపంగఁ x జాలునొక్కొ-
యెట్టి పరుసంపుఁగూళయు x నెన్నఁడైన. 50

తే. కాఱు లిటు ప్రేలుచున్నను x గనలకుండి
రతనిపై నింత యాదవ x క్షితి రమణులు
నగధరు ప్రతిజ్ఞ గౌరవింxపఁగ దలంచి
జనము ప్రభుచిత్తమును బట్టి x చనును గాదె! 51

తే. తొల్లి తన కొనర్చెను వీఁడు దొసఁగు లెన్నొ
యిదియ తొలుదొల్త నిన్నవయది యటంచు
మానసంబున గణియించె మాధవుండు
గట్టువడి తొంటిప్రతిన కప్పట్టు నందు. 52

తే. పగతుఁ డైనట్టి యాశిశుపాలు వలని
యపకృతులు శౌరి స్మృతి పథంబంట కునికి
నదియ మొదలిటి దయ్యోగుణాళి నెంచు
నుత్తములు స్మరింతురే యెన్నియున్నఁ గీళ్లు? 53

ఉ. శౌరిని నిట్లు దూఱు నతిసాహసు మాటల నాలకించి యా
సౌరనదీసుతుండు పెలుచన్ భువనంబుల నెల్లఁ బట్టి వే
మూఱు వడంకఁజేయు ఘనమారుత పద్ధతికిన్ గలంగి పొం
గారు పయోధి ఘోష కెనయైన యెలుంగునఁ బల్కె నీగతిన్.

క. తనయవమతి గణియింపక
మనమున హరి నింద కెరిసి మానితధైర్యం
బున జాహ్నవీతనూజుఁడు
గొనకొని వాకొనియె నిట్లు క్రోధోద్ధతుఁడై. 55

ఉ. ఈసభ నచ్యుతార్చనము నేను విధించుట కెవ్వఁ డోర్వ లేఁ
డాసభికుండు వింట గొనయమ్మును నెక్కిడి డాయ రావలెన్
రోసము వీస మున్న మదరుల్ తలఁ గాచికొనుండు నేలపై
వేసిన యీ మదంఘ్రి నిదె పెట్టెద నౌదల నిందఱారయన్. 56

చ. స్థిరమగునట్టి భీష్ముని ప్రతిజ్ఞ ఫలించినయట్ల చైద్య భూ
వరగత పక్షపాతి నరపాల సమూహము లొక్కమొత్తమై
యరత్రుటిలోపలన్ గలఁగి రాత్మహృదంతర కోపభారులై
కరమును బ్రజ్వలించిరి సెగల్ పొగ లీనెడు నిప్పు లొల్కుచున్.

చ. పటుతర రోషభావముల బాణుని నెమ్మొగ మెఱ్ఱవాఱె నం
తటఁ గను లెఱ్ఱవాఱె విశదప్రభ దక్కె. వెసన్ కనీనికల్
స్ఫుటమగు నైల్యసంపదలఁ జొప్పుల మాత్రము వీడ. వాస్య ము
త్కట భయదాయి కీలమును దాల్చిన భాస్కరబింబమో యనన్.

తే. పొడుచుతఱి నెఱ్ఱవాఱిన ప్రొద్దువోలి
ద్రుముఁ డనెడు ఱేఁడు తా విషద్రుమ మపరము
పుట్టె నన విప్పు మిగులఁ గెంపుగఁ దనర్చు
చటుల దృక్ప్రసూనములఁ బ్రచండుఁ డయ్యె. 59

క. అఱని వైరానలమున
నాఱఁగ నార్ద్రిత రుషానిలాహత మగుచున్
బోరున మండెకి తరు వటు
దారున జ్వలియించె వేణుదారి నృపుఁ డటన్. 60

చ. కసిగొని యెద్దియో పలుకఁగా గమకించెడునట్టి యుత్తమౌ
జసుఁ డను ఱేనిమోము రదసంతతి పాండిమ బైటఁగ్రక్కు నొ
ప్పెసఁగెను నిండుచంద్రు గ్రసియించెడి పూనిక విచ్చు రాహు వ
క్త్ర సమతఁ గాంచి చూపఱకు గాటపుభీతి జనింపఁ జేయుచున్.

తే. ప్రకృతిచేతనె యల్గిన వాఁడు వోలెఁ
బరభయంకరుఁడౌ దంతవక్త్ర నృపతి
వజ్ర దళితాద్రి సాను నిస్వన నిభాట్ట
హాస మెఱఁగించె నొగిఁ గ్రుద్ధుఁడయ్యె నంచు. 62

ఉ. ఎల్ల నరేంద్రమండలికి నిప్పుడ పైఁబడెఁ గాని కిన్క, మున్
చెల్లెలి రుక్మిణిన్ బలిమిచేఁ గొనిపోయిన నాఁటనుండి లో
నల్లన డాఁగియున్న కినుపంతయు నప్పటి భీష్మ పల్కులన్
బెల్లయి రుక్మిపట్లఁ గనుపించె బహిర్గతమౌ చవార్యమై. 63

ఉ. గట్టులకట్లు త్రుంగిపడఁగాఁ దటసీమల దాఁటి వార్ధి నీ
రట్టు నిటుల్ తొనంకఁగ; ఫణీంద్రుని వేదల లుక్కు దక్కి క్రిఁ
బట్టులకున్ దిగంబడఁగఁ బాదము మీఁదికి నెత్తి భూస్థలిన్
బిట్టుగఁ దన్నినాఁడు పృథివీపతి యౌ సుబలాఖ్యుఁ డత్తఱిన్. 64

మ. ఎదియో మాట వచింపఁగాఁ గడఁగి యెంతేనల్కకున్ దాను నా
స్పద మౌటన్ బలు కెద్దియున్ దెమల కప్పాటన్ విరుద్ధాత్మకం
ఠ దర ప్రోద్ధత మౌచు సర్వ జగదండంబున్ డిగన్ మ్రింగు నా
సఁ దగన్ దెర్వఁగఁబడ్డ కాలయవనాస్యంబొప్పె భీ హేతువై. 65

ఆ. ఇనుపకట్ల గుదెల కెనయగు బాహులఁ
జాచి యెల్లనృపులఁ జంప నడవ

ప్రేలుచున్న నుత్త§రీయ మంసమునుండి
వసుధ జాఱిపడియె § వసునృపతికి. 66

చ. ఇటు మదిలోఁ గలంగిరి క్షి§తీశ్వరు లెల్లరు నొక్కసారి యె
ప్పటివలె నుండె నేకలఁత§పాటు నెఱుంగక చిత్తమందు న
ప్పటుతర ధీరుఁ డచ్యుతుఁడు; § భావజుసేనలు బోధిసత్త్వు చెం
గటఁబలె జేండ్లు శౌరికడ § నాతురులై చెడకుండ నిల్తురే? 67

చ. బొమిడికలన్ వెలుంగు మణి§పుంజరుచిచ్ఛట రచ్చలోని కు
డ్యముల మెఱుంగు లీను స్పటి§కాశ్మరుచిన్ బ్రహరించి త్రోయఁగా
సమరములన్ బరాభవ వి§చార మెఱుంగని చైద్యపక్ష భూ
రమణులు డెందమందు సమ§రంబునె కోరుచు లేచి రుద్ధతిన్. 68

క. చల నేత్రను మోష్ఠదళం
బులు గంపిత చారు దీర్ఘ§భుజ వల్లరులున్
జలి తావనీప కుజములు
గలిగి కొలువు గాలి కొరగు§కానన మయ్యెన్. 69

తే. సరకుగొనరైరి హరిఁ గురు § సార్వభౌము
లెక్కగొనరైరి భీష్ముని § నొక్కలవము
భయము పడరైరి ప్రబలగ§ర్వమున ముజ్జ
గమును నిరసించు చైద్యప§క్ష క్షితిపులు. 70

తే. మిగుల రోఁజుచు నూఁగాడు § మేనితోడఁ
బైకిఁవెళ్వడు దంతశో§భాగ్నితోడ
నొప్పి పెనుసర్పముంబోలి § యుగ్రమైన
వాగ్విషము గ్రక్కె నాశిశు§పాలుఁ డిట్లు. 71

తే. ఏల చంపక విడుతు రి§లేశులార
వీని నొకప్రేష్యు వధ్యుని § విటులవలనఁ
గన్న నేవురతోడ నిం§దున్న ముసలి
రాచకన్నియతోడఁ బ§రాక్రమించి. 72

తే. పోర దివ్యుల గెల్చిన § భూరియశులు
మీర లటు చూచుచుండుఁడు § మిన్నకిపుడ
కదనరంగములం దే నొ§కఁడనె యున్న
బాపురే వీఁడు నాకంటఁ § బడఁగలండె? 73

ఉ. ఎల్లరు గల్గు నీసభను నీతని ధర్మజ భీష్ము లెన్నియో
పొల్ల లుపన్యసించి కడుఁ బూజ్యతముం డని రంతెకాని శౌ
ర్యోల్లస దాజిరంగముల నొక్కఁడ రాఁగఁ బరీక్ష కాఁగునే
కల్ల నిజంబు లాజి నెఱుఁగందగు మాటలతో బనే మగున్? 74

క. ఈ గర్విద్దగుఱుతువాని ర
ణాగ్రభువిని దాఁకి శరచయం బదసీయా
సృగ్గసముఁ గ్రోల శేష ము
దగ్గగతిన్ ద్రావు విహగతతియున్ క్షితియున్. 75

ఉ. ఈగతిఁ దీవ్రపక్కిఁ వచియించి, పృథాసుతు లంద ఱేకమై
“యేఁగకుమీ” యటం చనునయించుచుఁ బ్రార్థన సేయుచుండనే
యాఁగక, వారిపల్కుల ననాదరణం బొనరించి తత్క్షణం
బేఁగెను రచ్చ వీడి; యెలయింప నహంకృతి చాపలంబుఁ దన్.

తే. తల్లిచెల్లెలి కొడు కంచుఁ దాము పిలువ
నాగతుండైన యతిథి యంచలఘుశాంతి
పరులు ధర్మాధ్వచరులు నౌ పాండుపుత్ర
కులు దయాళువు లౌట మార్కొనర వాని. 77

తే. ఇచ్చ వచ్చినయటు చరియించునట్టి
చైద్యుఁ డల ధర్మజునిజన్నసాల వీడ
వెంటఁబడె నాప్త నృపసూను విసర మపుడ
యశ్వమేధీయ హయము వెంటాడినట్లు. 78

ఉ. వాయుజవంబులై చెలఁగు వాజుల నెక్కిన రౌతు లెంచతో
పాయక వెంట రాఁగ శిశుపాల నృపాలుఁడు రాజవీథులన్
బోయెడిపట్టులన్ దలిరుఁబోఁడులు వానిని జూచు కోర్కెచే
నాయతిఁ బర్వులెత్త విఫలాశలఁ జేసెనుఁ వాఁడు వారలన్. 79

తే. ఔర! యిపు డేమి మూఁడెనో యని జనంబు
లొకరి కొక రాడుకొం చధ్వమూవి నిమిష
మరయ రయమున శిబిరాన కరిగి జంకు
మాని సమకూర్చె సేన దుర్మాని వాఁడు. 80

చ. త్వరపడి శాంఖికుల్ వదన§వాయువు బిట్టుగఁ బూన్చి యూఁదఁగా
గిరుల నితంబసీమల నొ§గిన్ బ్రతిశబ్దము లీనఁ జైద్య భూ
వరు రణయాత్రలోఁ జెలఁగు § వారిజ భాంకృతు లొక్కపెట్టునన్
గరము నభంబు ముట్టె క్షణ§కాలములోపల దుర్నివారమై. 81

క. లోకాంతసమయ విషద
ప్రాకట గర్జనముఁ బోలి § బహు గురురవముల్
వీఁకఁ గొని లో నడంచెడు
జోకను, రణభేరు లొక్క§చొప్పున మొరసెన్. 82

క. శిబిరం బెల్లను మిగులఁ గ
జిబిజిమెయిన్ దిరుగునరులు § చెలఁగఁగ నెంతేఁ
బ్రబలి నడయాడు చుక్కల
సొబగగు నంబరముఁబోలి § చూడ్కికి నొప్పెన్. 83

క. జగములు గడగడ వడఁకఁగఁ
బగగొని శిశుపాలపక్ష § పార్థివవర్యుల్
పొగ గప్పిన నగములవలె
తగు కవచము లంగములను § దాల్చిరి వేగన్. 84

క. మందుఁ డయి లెంక కవచము
నందిచ్చుట కొక్కక్షణము § యాలస్యము కాన్
గ్రందుకొను రోసమున దా
నిం దా నుసినుగ్గు చేసె§ నృపుఁ డొకఁ డంతన్. 85

క. కయ్యంపువేడ్క నేనల
నొయ్యన దలయెత్తు మేటి§యులివున మద మ
క్షయ్యముగఁ గురియు కరిపై
నయ్యెడఁ జవుడోలు వైవ§ నలసిరి జనముల్. 86

తే. మేలిబంగారు మోము ప§ట్టాల వేవె
లుంగు బింబమ్ము ప్రతిఫలిం§పంగ లోని
తేజు వెలిఁగ్రక్కుచున్న రీ§తిని దనర్చె
నాయతాంగముల్ శ్రీపుత్రు§లగు హయములు. 87
(లక్ష్మీపుత్రో ఉశ్వ ఆఢ్యశ్చ 'ఇతి వైజయంతీ' అని వ్యాఖ్య).

చ. గిరగిర చక్రముల్ దిరుగఁ § గ్రిందికి మీఁదికి రేఁగునట్టి దు
మ్మరిది మొగిళ్లలై వెడల; § నందులఁ బుట్టు గభీర నిస్వనో

త్కరములు గుండియల్ ప్రిదులఁ÷గా మహిఁ బ్రాణులు సోలి వ్రాలున
ట్లలవఱసేయు పెన్పిడుగు÷లై పరఁగం బఱచెన్ రథావళుల్. 88

చ. కలుగును విప్రయోగ మని÷గాసిలి యాసవ మాన మానినీ
తిలకము మానివేసినఁ ద÷దీయగుణంబులె కల్గె; దుఃఖ మ
గ్గలమయి యప్డు చెక్కిళులఁ÷గారియుఁ, జూపుల సాముపిప్పు, ప
ల్కుల సగమాడుటల్, మెయిని÷గూడిన బల్ వసివాళ్లు మీఱఁగన్.

క. మృగలాంఛిత మృగధరు భా
తిగ విలస దురశ్ఛదములు÷దేహము లలరన్
మగువలఁ గూడి నృపులు త్రా
గఁ గడఁగి రయథార్థ సిద్ధి÷గా మధురసమున్. 90

ఉ. కల్లోకకంచుగిండి నిడి÷కమ్మని వాసన గూర్చ నాపయిన్
హల్లక మొండు నిల్పి పతి÷కాదట నీయఁగ వెత్తఁ బో నళుల్
మొల్లములై పయిన్ ముసరు÷భూరిభరంబున కోపలేక గా
సిల్లి కరంబునుండి యొక÷చేడియ వీడెను ధాత్రిపైఁ బడన్. 91

చ. తరుణవయస్కులౌ ప్రియులు÷తాము రణంబున కేఁగనుంటి మం
చురుతర ఘోరవార్తలను÷నొక్కెడఁ దెల్పినయంత వేగ బి
త్తరులకు నొక్కమాటయుఁ బ÷దంపడి చొప్పడదయ్యెఁ గన్నులన్
దొఱఁగెడి నశ్రు పూరముల÷తో బదులాడిరి వార లెట్టులో. 92

చ. బలసిన చన్నుఁదోయి బిగి÷పాటున నక్కున యుక్కుజోడు నొ
క్కులువడి తూంట్లుపోవనటు÷కోర్కులు మీఱఁగ గ్రొత్తజవ్వనం
బులు వెలయించు సైనికులు÷పోరికి బోవక ముందు డాసి యు
గ్మలులఁ గవుంగిటన్ గొనిరి÷గ్రావవిశాల కఠోరవక్షులై. 93

చ. ఒక యెలనాగ తన్ విడి ప్రి÷యుండు రణంబున కేఁగువేళ న
శ్రుకణ మమంగళం బ యను÷చున్ దడిపెట్టదు కంటఁ గాని పూ
నికమెయి చేయి చిక్కి యవ÷నిన్ బడు బంగరుగాజుమాట య
మ్ముకురకపోల గుర్తెఱుఁగఁ÷బో దశుభంబును మాన్పఁగల్గెనే? 94

ఉ. దవ్వు ప్రవాస మేఁగుట కె÷దన్ దలపెట్టిన నన్నుఁగాని, బల్
నెవ్వగ వల్దటంచుఁ దరు÷ణీమణి తాను నవోఢ యౌట వా

క్రువ్వఁగ లేక కట్టెనఁట § కోమల పాదయుగంబు నేర్పుమై
మవ్వపు నల్లకల్వ విరి § మాలికఁ బోలిన చూపుసంకెలన్. 95

ఉ. పోవఁగ సిద్ధమైన యొక § పూరుష ధైర్యము విచ్చెఁ "దండ్రి యి
ప్డీ పెట కేఁగుచుంటి" వని § యేకట వచ్చియు రాని మాటలన్
దా వచియించు బిడ్డఁ గని § తన్వి యదల్చిన నేని దానితో
బోవక బాలుఁ డగ్గి మును § ముందటివల్కులె మాన కాడుటన్. 96

ఉ. చివ్వకుఁ బోవు భర్తఁ గని § చెల్వ యొకర్తుక యింద్రలోకపున్
జవ్వని మిన్న కౌఁగిలి య § జస్రము నొందఁగ ధూర్త! చిత్తమం
దువ్విళు లూరుచుందు; విఁక § నొందెదులే ప్రమదంబు దానిచే
నెవ్విధి నైన నంచు గడు § నీసునఁ బల్కె వియోగభీతిచేన్. 97

చ. సమరము సేయు నుత్సుకతఁ § జయ్యన వల్లభుఁ డేఁగ నుండఁగన్
బొమలను వంచినట్టి విరి § బోణి కొకర్తుకు తెప్ప లెంత య
డ్డము నొదవించి యాఁపినఁ గ § టా! పరుషాశ్రులు పొంగి పొర్లెని
క్కము వల పున్న నిష్కపట § కాంతల కిట్టివి నైజమే కదా! 98

ఉ. కాటుకకంటి నీ ర్నయన § కంజములన్ విడి పాఱఁగా నిరా
ఘాటము గాఁగఁ జెక్కుల ది § గంబడి జాఱినరీతు లేమనన్
జోటికిఁ జిత్తమందుఁ గల § శోకము పేరిటి కృష్ణవర్త్మ పెన్
బాటల కీడుజో డయి క § నంబడె నైల్యము పెల్లు మీఱఁగన్. 99

చ. అడుగులు కొన్ని సాగినను నాన § తమై బొమదోయి రంజిలన్
బడఁతుక కేలనుండి భువి § పైని దటాలునఁ బడ్డ బంగరుం
గడెమునఁగల్గు మ్రోఁత యొక § కట్టఁడి తుమ్మునుబోలె సాహసం
బుడుగఁగఁజేసి యా పయిని § యోధవరున్ క్షణమాపె నయ్యెడన్.

చ. పుడమిని మింట నట్లు రయ § మున్ విడకుండఁగ సంచరించు నా
వడికిని సంగదట్టమును § బాసిన యట్టి వినిర్మలాంశుకం
బడరఁగఁ బూర్ణిమా హిమక § రాస్య పథంబున నాభిముఖ్యమున్
బడసి కనంబడన్ బ్రియుఁడు § భావనసేసె మహోల్క మేమొ నాన్.

చ. కలనికిఁ బోవ ఘేండ్లు కుతు § కాన మెలంగిన నైన బిక్కమో
ములఁ బరిచారికల్ తమకు § ముందట నశ్రులు పెట్టుచున్న భీ

తిలదు భటాంగనాజనము తెంపున నాజికి భర్త లేఁగున
వ్వల నసువుల్ త్యజించుటకు వారలు సుస్థిరచిత్తలౌటచేన్. 102

చ. మరలఁగ సీతనిం గనెడు మంగళ మబ్బ దటంచు ముందుగా
నెఱిఁగిన దానిఁబోలె నొకయించుక తృప్తియు లేక చూపు లే
వఱకును భర్త వోవు నలబాటను బర్వనొ యంతదాఁకఁ దో
నరనెను తెప్పవేయ కొకయంబుజలోచన యేఁగు వల్లభున్. 103

క. "అని కేఁగి సేమముగ ర"
మ్మని ప్రేమన్ బతికి నిచ్చు నాశీర్వాదం
బును వమ్మొనర్చెఁ గటా! యాఁ
పిన నాఁగక యింతి కనుల వెలువడు నశ్రుల్. 104

సీ. కీర్ణ రజఃపుంజకీలిత దివ మట్లు,
కొందఱు క్షేమ వక్త్రేందు లైరి
యుద్ఘ్రాంత సత్వులై యొకకొంద ఱంత ర్ది
శల వలె నైరి శ్రీల్ తొలఁగిపోవఁ
గొందఱు సకలదిక్కుల వాత్యలవిధానఁ
దిరుగుచుండిరి యొక్క తీరు లేక
సైన్యముల్ నతువంగఁ జాల వడంకెడి
ధరఁ బోలి వడఁకిరి మఱియు గొంద

తే. ఆఱివ లిటు చైద్యు జైత్రయాత్రావసరము
నందుఁ ముమ్మొంద దుర్నిమిత్తాళి భావి
జరుగఁ బోయెడి యశుభసంచయము నకట!
మాచవ మొనర్చు చెంతయుఁ జోద్య మయ్యె. 105

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
శిశుపాలుని యసూయా వర్ణనాదికము ననెడు
పంచదశాశ్వాసము
సమాప్తము.

—*—

శ్రీ ర స్తు.

శ్రీ మ దాం ధ్ర మా ఘ ము

[శి శు పా ల వ ధ మ హా కా వ్య ము.]

షో డ శా శ్వా స ము.

—* శి శు పా ల దూ త వా క్య ము లు *—

క. పిదప శిశుపాలుఁ డంపఁగ
సదమున కొకదూత వచ్చి నరసపరుష తా
స్పదముగ శౌరికిఁ జెప్పెను
విదితోక్తి విదగ్ధుఁ డగుట వెల్లడి గాఁగన్. 1

తే. అతుల యప్రియ మాడి యత్యంత మను
శయంబు గని రోషయుక్తుండ వైన నీకు
మానన మొనర్ప నభిమనుండై నితాంత
మభిలషించు చున్నాఁడు చైద్యావనిపతి. 2

తే. ఉన్మనుండైన చైద్య నృపోత్తముండు
విపుల విగ్రహ నిష్ఠుర పీడి తాంగు
నతిశ యాధిగ తాంగ నిర్వృతిని గాఁగ
ని న్నొనర్చి సంతోషింప నున్నవాఁడు. 3

క. నీదగు శాసన మొనరుచు
నౌదల నేదఁగను బ్రణతుఁ డఖిల నృపులచే
నాదృతుఁ డగు జనపతి దా
మోదర! పరవంతుఁ డగుట నొక నీయెడనే. 4

మ. నియతస్వాంత సమర్థకర్ముఁడవు వహ్ని స్ఫార దుర్వార రు
క్ప్రచయ సంక్రాంత పతంగతేజుఁడ వశేషాజ్ఞాక రోత్సాహ ని
శ్చయకృత్యుండవు గాన నీ కెపుడు రాజన్యాంకు లెవ్వారు నీ
నయముం గాంచి నమస్కరించెదరు కృష్ణా వేయు నేలా యిఁకన్.

చ. తవిలి పరాభిభూత జనతా పరిపోషణ మాచరించుచున్
భువిపయి పేరుమోసి వెఱపుం గన కింతయునేని కృష్ణ! భూ
ధవ! యెసలారు నీదుగుణతండ మగణ్యతఁ గాంచి మించెడిన్
సవతు వచింప నీకు సరిజంతువు కాఁనగరాద సృష్టిలో. 6

తే. అహితనామంబునకె భయంకరుండెద, వన
పత్త్రిపుండవు-నతిమాత్ర భగ్న సాధ్వ
సుఁడ వనాస్తికుఁడ వవిస్మయుఁడవు నౌదు
నిన్ను నౌరనెడి గుణవంతుఁడున్నె జగతి. 7

తే. గొల్లయిల్లాండ్ర రతికేళిఁ గూడిమాడి
వృషముఁ దెగటార్చి, పాప ధిక్కృతి నొనర్చి
వెలయు నీ చేసిన నరక విషయపుఁ బ్రతి
పత్తి యిత్తఱి జన తాభివర్ణ్య మయ్యె. 8

తే. నియతిఁ జేదీశుఁ డపచితి నిన్ బొనర్ప
రిపుబలంబు భయంబు గాటింప నరయు
చున్నత మహీభృ దౌ ఘోపరి న్నెలకొని
సానుచరుఁ డౌచు బ్రదుకంగ నౌను నీకు. 9

క. వనజ మృగాది వికీర్ణం
బును ఘనజాలాభ నాగపుంజంబులచే
తను నెందు దురాసదమై
తను పగు నీనగరవీథితతి విలసిలుతన్. 10

చ. అతులిత ధీ వికారముల నందని నిన్ విడకున్న వైరి సం
తతమును నీతిమంతుఁ డగుఁ దాల్చుత వ్యాధి సతంబు, వ్యాపద
న్వితుఁ డగుఁగాక, యెల్లయెడ నిచ్చలు వోవు నవర్ధితోదయ
స్థితి సకలాపినద్ధ నిజధీ బల పౌరుష యుక్తుఁ డయ్యెడున్. 11

చ. సుర లలమంగఁ బజ్జ నవసుందర నీల సరోజపత్త్రి నే
త్రరుచులు కందళింప బహుధా వృత గంధముతో నవాసవ
స్ఫురణము గల్గఁగా నయినముచ్చటలన్ బ్రదు కెల్లఁ బోవుటల్
జరుగును శౌరి! చైద్యుఁడు చెలంగి ఘటన్ నినుఁ జేర్చిపేర్చినన్.

క. చలి తానక దుందుభివి, స
బలుఁడవు, సగదుఁడవు నై రథసమున సమితి
స్థలి సహ సారణకేళీ
కలన నతని నభిగమింపఁగాఁ దగు నీకున్. 13

తే. ఆజియందు నమిత్రఘ్నుఁ డని ప్రసిద్ధి
గన్న శిశుపాలుతో నభిగమన మిపుడ
సలిపి యాదవనికురుంబ సహిత మీవు
చిరము విశ్వస్త యౌవతా శ్రితుఁడ వగుము. 14

క. జిత రోషగుణుని నసకృ
జ్జిత సంయతు సకల రాజశేఖరుల మహా
హితు సప్రమదుని నిను మా
క్షితిపతి కనుఁగాక సంతసించుచు భావిన్. 15

—* దూతకు సాత్యకి ప్రతివచనము *—

క. అని పగతు దూతుఁ డిటువలె
నని యూరక యుండఁ జక్రహస్తుని భ్రూసం
జ్ఞను జోదితుఁడై సాత్యకి
జనులు వొగడ మాఱుపల్కె సంరంభముతోన్. 16

చ. వెలికిఁ బ్రియంబు లోపలను విప్రియముం గదురంగ నీగతిన్
బలికినవాఁడ వైతి నిపుణత్వము నీదగు సొమ్మె యై ననున్
గలిగిన యర్థముల్ తెలియఁగా బహిరర్థము లప్రియంబులై
యలరెడి నంతరార్థమె ప్రియం బవు మా కెటు లెంచి చూచినన్.

క. కడుఁ గోమల మొక్కెడ నొ
క్కెడను సరస వారిజాతవృంత పరుషమై
కడుకొని శాకపలాశము
వడువున నీనుడువు గాన వచ్చె నరయఁగన్. 18

తే. పైకి సరసము లోపలఁ బరుస మగు త్వ
దుక్తి మార్గవర్తులకు మాకొప్ప దెనయఁ
బైకి రమ్యమౌ పింగళ ప్రభృతి పక్షి
కులము కూఁత లోగిన్ బధికునకుఁ బోలె. 19

శా. కౌంతేయాగ్రజుఁ డల్లనాఁడు హరికిన్ గావించె సత్కార మం
చెంతో యీసున గ్రుంగునే యెవఁడుఁ జేదీశుండు తక్కొక్కరుం
డంతస్తాపము నొందువాఁడు గలఁడా యౌ నన్న మేల్తావి పూ
బంతిన్ జక్క శిరంబునందు వెరవొప్పం జేర్చ నెప్పట్టునన్. 20

ఆ. అల్పుఁ డప్రియమ్ము నంతరంగంబున
నడఁచుకొనఁగలేక వెడలఁ గ్రక్కు
సజ్జనుండు దాని స్వాంతంబునంద జీ
ర్ణింపఁ జేసికొని స్మరింపఁ డెపుడు. 21

మ. అనిశం బేరికినైన లగ్గులను జేయంబూనుచే చాల స
జ్జనుఁడై వాసియు వన్నె గన్నతని నైజం బెంచి చూడంగ; నం
దున వాఁ డొందిన యున్నతిం గనుచు సంతోషింప కింతేని మూ
ల్గును దుర్మార్గరతుండు డెందమున గగ్గోలొందుచున్ దానికిన్.

ఆ. వెలల వృద్ధిఁ గని తపింపఁ డుత్తముఁడు, మ
ధ్యముఁడు మాటుకొనును దాని నాత్మ
నధముఁ డాహిత వ్యథాకులుఁడై బహి
ర్గత మొనర్చుఁ దన దురాశయమ్ము. 23

తే. తాపభరంబుఁ జోప దిఁకఁ దగ్గఫలంబు నొసంగ దెప్పుడున్
దోఁప దయించుకేని సుమనోరమణీయతతో నొకప్పుడున్
దేపకుఁ దేవఁ గాంచు నసతీత్వ మిసీ ఖలతా సమానమై
యేపఱఁ జేయుఁగా ఖలత? యేబుధుఁ డాస నొనర్చు దానికై. 24

క. బదులాడెనె హరి తను నా
సదమునఁ బడఁదిట్టుచున్న సాత్వతి సుతుతో
ముదిర ధ్వనికిం గర్జి
ల్లఁ దగుహరి సృగాలరుతములకు గర్జిలునే. 25

క. జిత రోషోద్గతులు మహా
మతు లనలఘుమతులు నా నమర్ష విజితులా
జితుచేత విజితుఁడగు దు
ర్మతికిం బగ చాటఁదగునె మతిమంతులతోన్? 26

ఆ. ఓగు లాడుపల్కు § లోకవేళ రేఁగిన
దొడ్డవానిగొప్ప § తొలఁగిపోదు
మున్నుధూళి గప్పు § మాత్రాన వెలలేని
మానికంపు విలువ § మాయ దెపుడు. 27

తే. పరుల సంతోసపఱుపంగ § వరగుణ మ్మొ
కండు తనయందుఁ గల్గని § మొండి పరుల
లేని తప్పులు వట్టుచుఁ § బూని తన్నుఁ
గొల్చువారికి మోదమ్ముఁ § గూర్పఁగోరు. 28

మ. తనదోసంబు గణించుపట్ల జనుషాం§ధత్వంబు వాటించు నా
య్యనఁ జూడన్ బరు సూక్ష్మదోషముల దీ§వ్యాషిన్ బ్రయోగించు వ
ర్ణనమున్ జేయును గొండగా స్వగుణమున్§స్వల్పంబునేన్, మానిరూ
పున నౌ నన్యగుణంబులన్ బలుకుచో § మూర్ఖుండు నిర్లజ్జుఁడై. 29

తే. పరుల దోషాలు కొండలై § ప్రకట మైనఁ
జిరము కప్పఁగా నేరిచి, § పరుల గలుగు
గుణలవంబుల నైనను § గోర్కు లలరఁ
బొగడతలఁ గూర్చి పేరొందు § సుగుణశాలి. 30

తే. తాన యొకరుండు నుడువఁడు § తనదు గుణము
సజ్జనుండు; జగ మ్మెల్లఁ § జాటుఁ గాని
తాన యొకరుండు నుడువును § దనదు గుణము
లల్పుఁ డది యెవ్వఁడును గొని§యాడ కునికి. 31

తే. మాటకారి కాని § పోటుమానిసి పగ
దీఱ విసపుఁబోటు § తీర్చి పొడుచు;
నట్లుకాక రజ్జు§లాడునాతఁడు డప్పు
మ్రోసినట్లు నోరు § చేసికొనును. 32

చ. అది యటులుండ నిమ్ము;. నర§కాసురభేదిని చేదిభూమిపుం
డెద నెటు చేరఁగోరు? నటు§లే రయమారఁగఁ జేరనిమ్ము; త
త్సదృశ విధాన మప్డు కొన§సాగనె దీర్పఁగలేక యున్నఁ జూ
చెద మిఁకఁ; దారతమ్యముల§చే నొకవానికిఁ దీసి పోదుమే. 33

శా. ఓయీ! నీ విటు చూడు మీప్రభువు మాయుర్వీశుతో సంధిలన్
జేయంగా మదిఁగోరునే నిటుల సంసిద్ధుండుగా నేల? శౌ
ర్యాయత్తం బగుపద్ధతిన్ విడిచి దైన్యంబొంది భీతాత్మువై
ధేయంబౌ గతిఁ జేకొనన్ హరి స్వబుద్ధిన్? నీవ వాక్రువ్వుమా.

ఉ. చాలని బుద్ధివాఁడు బలశాలులపైఁ గదియంగఁబోవు; దో
షాలఁ దనంతఁ దాను, దనచావును తెచ్చినవాఁడ యౌఁ జుమా
చాలఁగ వేఁడినాల్కల నెసంగెడి యింగలమో పతంగికా
జాలము గీడ్పడంగ సహజంబగు హేతువు స్వీయసంగమో. 35

ఉ. తొల్లి స్వయంబుగా సభను దుందుడు కొప్పఁగ నెన్ని యెన్నొ భూ
వల్లభుఁ డాడియాడి కొదువల్ పరిపూర్తిగఁ జేసి దూఱులన్
దెల్లము గాఁగ నూటిటిని నేఁటికి లెక్కకు నప్పగించె, సం
ఫుల్లసరోజ నేత్రునకుఁ బొందుగ దూతముఖాన నిత్తఱిన్. 36

చ. తలుపును ద్వారబంధమును దప్పిన గొప్పగు కోటగుమ్మమం
బలె వెలుపైన నోటను నవాచ్యము లెన్నొ వచించినాఁడ వి
ట్టుల నిఁకఁ బల్కెదేఁ గడుఁ గడున్ జతనంబునఁ బాఁపికొన్న మా
యలుకకు భాజనంబ వగుదౌర! యెఱుంగవె యింత పుట్టుటల్. 37

క. అని యర్థ నిబిడముగ న
య్యనఘుఁడు శినిమనుమఁ డాడినట్టి వచనముల్
విని, రిపుఁ డనిపిన దూతుఁడు
మనమున భయ మింత లేకమరల నిటు లనెన్. 38

క. తమకు హిత మేదొ యది మం
దమతులు తా మెఱుఁగలేరితరు లొగి నుపదే
శము నేసినయేని, విచి
త్రము గలదే యింతకంటె ధర నరయంగన్. 39

ఉ. పండితుఁ డైనవానికి స్వభావముచేతన యైనఁగాక యొ
క్కం డుపదేశముల్ సలుపఁగా నయినన్ దెలియున్ సతంబు రా
నుండు నపాయముల్! దయ నొకొండు వచించిననేనిఁ దాను ద
ఱండయియుండి గాంచఁ డెఱుఁగున్ మతిహీనుఁడు నెత్తిపైఁ బడన్.

క. నాపలుకు నర్థ మెల్లను
నీపట్లం గుశల మగుచు నెగడుం గృష్ణా!
యాపదలోఁ బడ నున్నెడఁ దా
మై పరునకునేని దెలుపరా హితము బుధుల్? 41

తే. సామముఁ దదన్యమును నొక్కసారి సమతఁ
బలికితిని దొందరగ. నీవు స్వగుణ మనుస
రించి విభజించి యొండు వరించి తెలివి
దేటలను నీవ జగతికిఁ జాటుమయ్య. 42

తే. వ్యర్థ మగును దురాగ్రహా వ్యక్తమతుల
పట్లను హితోపదేశంపు భాషితములు
తరణి కిరణాల కలరెడి తమ్మికొలని
పట్ల వితయగుఁగద హిమభానురుచులు? 43

ఉ. మంచియుఁ జెడ్డెఱుంగని ప్రమత్తుఁడు స్వేచ్ఛమెయిన్ జరించు; వాఁ
డెంచఁడుగా గుణాగుణము లెన్నఁడు బుద్ధివిలాస మొప్ప వ
ర్జించి సభాస్థలంబున నరేంద్రుని; ని న్నొకగొల్లవాని న
ర్చించెను భీమపూర్వజుఁడు చెప్పెడి దే మిఁక మూర్ఖచేష్టముల్.

తే. నీయెడల భక్తి గలుగు కౌంతేయుఁ డర్చ
సేయకున్నఁ జైద్యుఁడు పూజనీయుఁడె సుమ
సింగ మామిష మెల్ల గ్రసించి విడిచి
నంత గజకుంభభవ మణి యధమ మగునె. 45

ఉ. చారు వినిర్మలాకృతులు చక్కఁగ నిర్మలులన్ దలందు సిం
గారమొనర్చుకొందు రధికంబుగ నెంత్రు-మలీమసాత్ము లా
వార లధఃకరింత్రు; సురవాహిని శంభుఁడు మౌళిఁ దాల్పఁగా
శౌరి ధరించె దానినె విచారవిహీనతఁ బాదమందునన్. 46

తే. మూర్ఖ కుంతీసుతులచేతఁ బూజ లప్పు
డందుమాత్రాన యోగ్యత నొందఁగలవె
కోఁతి సీతునఁ జలి కాఁగఁ గూర్చుకొనిన
పెద్దగురిగింజలకు నౌనె వెచ్చఁదనము? 47

క. మావిభుని నూఱుతప్పుల
నీవు క్షమించితివటం చ।నెను సాత్యకి, ము
న్నావగ రుక్మిణి దొంగిల
మావిభుడు క్షమించుతప్పు । మలఁపదో వానిన్. 48

ఉ. ముద్దుమఱంది నీ కితఁడు, । భూమిపుఁ డాపయి; వాని కాలిఁగ్రా
ముద్దియ నీయరే గురులు? । ముచ్చిలి తెచ్చితి దాని, ద్రోహివై
సుద్దియు బద్ధముం గలదె; । శూన్యము నీయెడ ధర్మ మర్థమున్
దద్దయుఁ జిత్తజాతునకుఁ । దండ్రివి గాఁదగు దీ వాకండవే! 49

ఉ. కోకిలతెక్కఁ బిక్కటిలు । గొప్పగు నీలిమ కాలవాలమై
వాకొనరాని రూపముల । వావిరి సర్వజగంబు నిండు బ
ల్చీఁకటిగుంపుఁ బోలు నిను । జేదినృపాలకుఁ డంధమాలియ
లై కెడయించు, నాపలికి।నంతయు సత్యము; నమ్ముమీ హరీ. 50

ఉ. పట్టఁగరాని యల్క శిశు।పాలుఁడు నీయెడఁ బూని యుంట నే
నెట్టుల యట్టియల్క శమి।యింపఁగ వాకొన నేర్చువాఁడ? మి
న్ముట్టి యుగాంత కాలమునఁ । బొంగెడు సంద్రము నేమిచేయు బల్
గట్టులలోనఁ బాఱెడు ఝ।రజ్జలనిర్గమ మార్గసంహతుల్. 51

చ. అయిన ని వేల వచ్చి తని । యంటివయేని నిజమ్ము చెప్పెదన్
రయమున యాదవాళి సమ।రం బొనరింపఁగ రం డటంచుఁ జె
ప్పి యరుగుదెమ్మటంచు నని।పెన్ నను వాఁడు ప్రతాపదీపితా
శయులు మలిమ్లుచుల్వలె మి।షంబున వైరుల కెగ్గొనర్తురే? 52

ఉ. గుబ్బలిక్రొమ్మునుండి దిగు । ఘోరఝరీ సలిలప్రవాహము
ట్లుబ్బర మొందఁగాఁ బెను।రయంబున నాఁపఁగరాని రీతితో
నబ్బలియుండు నిన్నలము। నాయిత మయ్యె నయంబు నేర్చి బల్
ప్రబ్బలివోలె నుండుము చి।రంబుగ; నిల్వకుమా ద్రుమంబటుల్. 53

క. శిశులనె పాలించుటఁ గనె
శిశుపాలాఖ్యా నని విశ్వ।సింపకు, పాలిం
చు శరణని వచ్చు పగతురఁ
బ్రశమమున క్షమించి । పడుచువారల నైనన్. 54

క. స్వార్థపరు లరు లొవర్తు ర
నర్థముల నశంకముగ మ॥హాత్ములకేన్! ర
క్షార్థ మెవఁడేని మ్రొక్క, స
మర్థుఁ డతఁడు కుపితుఁ డయ్యు॥మనుచున్ గరుణన్. 55

ఉ. వీనుల కప్రియం బయిన॥ విన్నది నీకు హితం బగున్ వెసన్
దీని గ్రహించి చేయుము సు॥ధీమణి! సంధిని, గానినాఁడు నీ
కౌనుజుమీ వినాశము! ప్రి॥యంబున సత్యమునే గ్రహింతువా
మానక గల్గు గెల్పును, స॥మగ్రతరాయువు భూపతిత్వమున్. 56

క. పెక్కుర రక్కసితేండ్లను
జక్కాడిన నిన్నె గెల్చు॥ జన్యంబున దాఁ
జక్కన రాహ్వాఖ్యా తమము
దక్కఁగ మ్రింగదె తమోవి॥దాహకుఁ దపనున్. 57

ఉ. భండనతాండవంబుల న॥భంగురభంగి నటించి, సంగరో
గ్రుం డయి సూనసాయకహ॥రుం డయి సంగత భద్రుఁడై బలో
ద్దండ గణార్పిత ప్రణతి॥దామ పరుం డయి నిర్జితాంధకా
జుం డయి వేగ మావిభుఁడు॥ శోభిలుఁ గేవల శూలిలీలలన్. 58

తే. దుష్టకుంజర వధ సము॥ద్భూత భూరి
కీర్తి యగు * హరి వైన నీ॥కే భయంప
డండు మా శిశుపాలుండు॥ భండనమున
నన్న • వృష్ణిచయంబు మా॥కెన్న నేల? 59

మ. అరిరాజుల్ శిశుపాలు నానవము జ॥న్యంబందునన్ దద్ద ద
ద్దరిలన్ జూతు రటన్న మాట యొకచి॥త్రం బౌనె? యా భూమిభృ
ద్వరుఁ డీక్షించినమాత్ర భీతు లగుచున్॥ ధావించు వైరిక్షితీ
శ్వర పృష్టంబులె కాని వక్త్రములఁ గాం॥చం డంచు ఖ్యాతిన్ గనన్.

తే. ప్రతను లస దచిరద్యుతుల్॥ పటుతర శర
దాశ్రయ బలాప్తిచే ఖండి॥తాయుధ తతు
లగుచు నాసారభృత్తులై॥ యలరె నేని
జలదఘటలు తద్వైరుల॥ సామ్య మెనయు. 61

* హరి = (1) సింహము (2) కృష్ణుఁడు

• వృష్ణులు = (1) యాదవభేదము (2) మేఁకలు—అని శ్లేష.

తే. యుద్ధభూమిని రేఁగు దు§మ్మొలసి మలిన
మైన యానృపు చరణ§ద్వయంబు వైరి
కాంత లశ్రుప్రవాహాలఁ § గడిగివైవఁ
బూయుదురు మౌళిమణిరుచిన్ § భూమిపతులు. 62

తే. కదన మొనరింప నొకమాట § గాటముగను
వింటి నాతఁడు పంప_నా§వింటితోనె
పగఱౌల మెల్ల "భంగింపఁ§బడెద" మనుచు
నళికి, యానతిఁ గాంచెద § రద్భుతముగ. 63

తే. "మంచువెలుఁ" గంచు హితులును § "మంట మారి
వేలు" పంచును నహితు ల§వ్విభుఁ దలంత్రు
గారడీనిచే దృగ్భ్రమఁ § గన్నజనము
త్రాడు స్రజమంచుఁ, బా§మంచుఁ దలఁచునట్లు. 64

తే. అక్షయప్రాప్తి చేత నే§కాంతరతము
చే నమానుషకాయమ్ము§చేత వేల్పు
లౌట భువి నిల్వ స్థానంబు § లంద కతని
వైరితతి నాకమున స్థిరా§వాసు లైరి. 65

తే. అచ్చెరువు పుట్టఁగాఁ జేయు § నతనిపౌరు
షమ్మునేఁ గానరాఁ డొక్క_§ శత్రు వేని
నయవిదుం డైనయాతఁ డక్ష§య మగు రిపు
కులము నొందించు క్షయ మనా§విల మనీష. 66

తే. పైకిఁ దేలు కబంధ సం§పదలఁ బొదలి
యసులభ మకరవ్యూహ దు§ర్ధాధ్వము లగు
విపుల రణసాగరముల భూ§విభుఁడు పెక్కు_
మాఱు లీఁదెను తనభుజ§సార మహిమ. 67

క. ఉర్వీశుఁ డెవఁడు తనతల
గర్వంబునఁ జైద్యు కాళ్ల§కడఁ జేర్పఁడొ యా
దుర్వృత్తు నెత్తిమీఁద న
ఖర్వోద్ధతి నాతఁ డెడమ§కా లిడి త్రొక్కున్. 68

చతురంగబలములే, కా
యత భుజయుగ మాయుధముగ నైంద్రగజముతో
నతఁ డొనరిచెఁ బలుమఱు, ను
ద్ధతిని జతుర్దంతమైన యాహవ మహహా. 69

ఎసఁగును జారుచక్ర మది యిర్వురకున్, సిరి మెచ్చి కౌఁగిలి
చ్చి సవు రొసంగు నిర్వురకుఁ, జిత్ర మగున్ సమభావ మిట్లుగాఁ
బొసఁగిన మీకు నిర్వురకుఁ బొల్చెడి భేద మొకం; డుపేంద్రుఁడై
మసలుదు వీ వతీంద్రుఁ డయి మానరనాధుఁడు దాను బేర్వడెన్.

ఇరువు రహీన భోగపరు లిర్వురు భూతి భరించు వారు ద్వి
ట్పురము లనేక మిర్వురును బూవి యొనర్చిన వీరముద్రికా
ధరులు హరుండు మానృపతి తథ్యముగా నొకభేద ముండె భూ
వరుఁ డగుఁ బూర్ణచంద్రరుచి భర్గునకో రుచి చంద్రరేఖికన్. 71

(సర్వతఃప్రాస సీసము)

భంగంబు నొందించు రంగదుద్ధతి నుత్త
మాంగంబు లెత్త నభంగురగతి
వంగి భూమీతలంబుం గడు భుజశాఖ
లంగంబు లంట, నెత్తుం గడంగి
చంగున మండలంబుం గంటుచేసి మూ
లాంగంబులను ద్రవ్వి క్రుంగఁజేయుఁ
దుంగపత్త్రాగ్రతులం గొన్ని తనకు వెం
టం గూర్చుకొను బల్మి పొంగులెత్తఁ

తే. జెంగట దృఢప్రతిజ్ఞ నుపొంగుచున్న
ముంగలిగఁ బ్రాతికూల్య మడంగఁజేయు
సంగరంబుల నారాజపుంగవుం డె
సంగి రాజకముం జెట్లనం గలంచు. 72-75

సీ. అతులోపలశ్రేణి నలరారి సంరుద్ధ
సాంద్రాంబరాప్తి మించంగఁ గాంచి
యలఘు నితంబ పాళుల విరాజిలుచు మే
ఖలలఁ దీర్చి సతంబుగాఁ జరించు

రభినవ ముక్తాఫలాభరణమ్ములొ
భుజములఁ గటకముల్ పూనుచుండ్రు
స్నిగ్ధ గండస్థలీ చిత్రకంబుల నెడఁ
బాయ కెప్పుడు మురిపములఁ గండ్రు
తే. భూధరేంద్ర మూర్ధంబులఁ బొలుపుమీఱ
రేపులను మాపులను విహరించుచుండ్రు
నేఁడు విధవల యైన నానాఁడు సధవ
లైనతఱిఁబోలె శిశుపాలు నరుల యాండ్రు. 76_78

క. ఘన కుకు రాంధక తరువుల
వనశిఖివలెఁ గాల్చియు నవని నెల్లను గృ
ష్ణునిగా శిశుపాలుఁడు చే
యు ననుటకంటెను విచిత్రమొక్కటి గలదే. 79

ఆ. అతని యానతి ప్రమితాక్షరమయ్యు స
మస్త విషయములను వ్యాప్తిఁ గని ప్ర
తిష్ఠఁ జెంది యప్రతిహతమై పరిభాష
పగిది మెఱయుఁ జెప్పనగునె తలఁప. 80

చ. పుడమిపడంతి రక్కసులు ముష్కరులై వెనుకొఁగ నంబుధిన్
బడెను బురాణపూరుషుఁడు పాపము రూపఱఁ బందిరూపుతోఁ
గడుకొని యుద్వహించెఁ ద్రుటికాలమ యక్షతఁగా శతారి మా
యొడయఁ డెఱింగి యుద్వహనమూన ధరిత్రి సుఖించు నిప్పుడున్

ఉ. లెక్కకు మీఱి చారుతరలీలలఁ దేఱి మహోన్నతాభ పెం
పెక్కఁగ జాలువాఱి యుదయించు, నృపాల గుణోర్మిమాలికల్
చొక్కక పారమొంది నిలుచున్ జలరాశి మహోర్మిమాలలోఁ
గ్రక్కున శీర్ణమౌచు నడఁగారును దారముఁ జేర సారెకున్. 82

శా. లోకాలోక నిరుద్ధ రుక్చయ మహాలుంఠంబు లౌటన్ విశా
లాకాశైక మణీద్య తేజములు లోకానీకముల్ చూడ బల్
వీఁకం దాఁకవు సిగ్గునన్ బఱెను భూభృద్బృందమున్ జేదిరా
జైక ప్రాకట తేజమన్ననొ సదావ్యాపించు భూభృత్తతిన్. 83

సీ. ఒడలిపై గంద మేయెడఁ బొందు విచ్చిత్తి
 పెదవి లత్తుకరంగు భిన్న మగును
అచ్ఛంబు లయి పతితాంజనం బగు కనుల్
 పిఱుఁదుల మేఖలల్ పెరిఁగిపోవుఁ
గుంభి కుంభోన్నత దంభముల్ సవరించు
 మానిత వక్షోజ మండలమున
థాళధళ్యాత్త ముక్తాహారదర్శనం
 బగును నిచ్ఛలును నెందరుగుచున్న

తే. నిటుల నిత్యవిభూషలై యెసఁగుచంద్రు
సంప దాపదలన్ భిదాంశంబు లేక
శత్రువన దావవహ్ని యౌ చైద్యనృపతి
పగతు రైనట్టి భూతల పతుల సతులు. 84

మ. స్థిరుఁడౌ మాశిశుపాలుఁ డూర్జితబల శ్రీలుండు దండెత్తి ని
న్ను రణక్షోణి వధించు నీక్షణమునందున్, నీవు చావంగ నీ
తరుణుల్ పెల్లడలంగ నీదయిన బుత్రవ్రాతమున్ బుజ్జగిం
చి రహిన్ దా శిశుపాలనామము విభాసిల్లన్ జరించున్ జుమా! 85

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతం బైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
శిశుపాలదూత వాక్యములు, దూతకు సాత్యకి ప్రతి
వచనము, మరల దూత వాక్యము ననెడు
షోడశాశ్వాసము
సమాప్తము.

శ్రీ రస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

సప్తదశాశ్వాసము.

—* కృష్ణసభాసంక్షోభము *—

చ. విలయ సముద్భవోచ్చలిత భీకర వేగ సమీర ధీరమై
యలరెడి పల్కు వాక్చతురుఁ డౌ నలదూతుఁడు పల్కఁ దత్సభా
స్థలి కలగుండు నొందె నుదిత ప్రళయార్ణవ భంగ ఘుంఘుమో
జ్జ్వల మయి యాక్షణంబున దిశావలయం బనయంబు కంపిలన్.

సీ. అల రావి చివురుల చెలువంబు గా దనఁ
గల మించు లీను రాగంబుతోడ
నుడికిప నొడ లెల్లఁ దడుపఁ జాలుచుఁ జాలఁ
జొఱఁబాఱు చెమ్మట సోనతోడఁ
గరములఁ జఱచిన ఘననాద మొదవెడు
పృథు లోరుపీఠంబు పెంపుతోడ
మాటిమాటికిఁ బల్లునాటంగ నెఱుపెక్కి
పొదలుచున్నట్టి కెంబెదవితోడ

తే. రూపమును గాంచి విభ్రమారూఢ మైన
విందు లొనరించి మించెడి వెలఁదుకవలె
కోపదేవత సేవింపఁ గూర్కు విడిరి
సభ సుఖాసీను లైన రాజన్యవరులు. 2

చ. గదుఁ డనుశౌరి సోదరుఁడు కట్టలుకన్ దన జబ్బమీఁద న
య్యదనఁ గరంబునన్ జఱవ నక్కడ నొప్పులు గుల్కఁ దాల్చు నం
గదములు ప్రీలఁగా నదరు గగ్గెను దగ్గత శోణ రత్నముల్
చెదరఁగ ముక్కలై వడియెఁ జిందు రుషాగ్ని స్ఫులింగముల్ వలెన్.

ఉ. దారుణ కోపవహ్ని యెడఁదన్ జ్వలియింపఁగ నెఱ్ఱరంగు సిం
గారములన్ దనర్చు నిజకాయమునన్ బలరామదేవుఁ డ
య్యారె! యటంచు దంత జనితాంశు తతిన్ దిశలెల్లఁ గప్పి దే
హారుణిమంబు మాన్పి తెలుపావహిలన్ గయిసేసె నవ్వునన్. 4

చ. చకచకఁ జైద్యు దూతపయి సాగ మెడన్ గల తారహారముల్
గకపిక లౌచు సుళ్లుపడి గాసిలఁ జేయుచు మించునట్టి యు
ల్ముకుఁ డెఱిఁగించె ముందు జగముల్ శిలకంపెను గట్టిదైన వీ
ని కఠిన బాహు ఘట్టనము నెక్కొన నిట్లు భ్రమించు నం చౌగిన్.

తే. తత్తఱించు నల్కను యుధాజిత్తు మోము
వేఁడియూర్పుల నెగడి వత్తోడు చెమట
జిలుఁగుచలువ నెంత వీచినను సారె
కడఁగ కంతంత హెచ్చుగాఁ బొడమ నెగడె. 6

చ. కడుకొని వైరిఁ ద్రుంచు తమకంబునఁ బుట్టినయట్టి రోష మన్
జడధి మునింగి లేచి తనశక్తి యెఱుంగని యట్టి నైషధే
శుఁడు; మును దక్షయజ్ఞమును ద్రుక్కఁగఁజేయఁగ లేచినట్టి య
య్యుడుపఁగరాని రుద్రుజ్వరమో యనుచున్ జను లెంచఁగాఁదగెన్.

ఉ. మానుపరాని కోపమున మండుచు రెండు కరంబులన్ సుధ
న్వానుఁ దొకంట నొంట నలుపంగ నిజాంగుళులం దలిర్చుచున్
జానగు నుంగరాలు మణిజాలములున్ బొడి గాఁగఁ బంకిలం
బైన కరంబులన్ గడిగె నాతఁడు తద్గత ఘర్మవారితోన్. 8

చ. బగబగ లాడు మంటలను బర్వెడి యుల్ముకరేఖ లోక మే
ర్పఁగఁ దగఁ జుట్టుద్రిప్పు గతిఁ బావకకీలను బోలు గోటి పె
న్వగలఁ జెలంగు తర్జనికొనన్ బరివేషముఁ బోలి తేజ మె
చ్చఁగ నల యాహుకిప్రభుఁడు సారెకుఁ ద్రిప్పె భయానకంబుగన్.

మ. దురమున్ జేయఁగ వాఁడిముల్కులను బ్రద్యుమ్నుండు చేపట్టి ని
ష్ఠురమై యొప్పు తదీయరూపము నెవండున్ జూడ లేఁ డన్న ద
బ్బుఱగా దానుడి; తొల్లి యమ్మదనుఁ గాల్పన్ గన్న ముక్కంటియున్
బరుషంబైన తృతీయనేత్రమున సందర్శింప లేఁ డయ్యెడున్. 10

ఉ. ఎన్నఁడు వచ్చు సంగర మదెన్నఁడు సేయుదు నంచు నుర్వీశుల్
గ్రన్నన నూరుచుండు పృథురాజు వెసన్ నిమిరెన్ వధూజనా
త్యున్నత కర్కశ స్తన తటోద్ధుర మర్దన సంప్రముష్ట చం
చన్నవ చందనం బయి విశాలము నౌ నెదఁ బుట్టు గగ్గుఱున్. 11

మ. అతినీచంబగు చైద్యదూత పరుషవ్యాహారముల్ సోఁకఁగా
"నతిశాంతుండు గురుం"డనన్ జనెడు నయ్యక్రూరుఁ డాత్మీయమా
స్థితి లంఘించి క్రుధావశాత్ముఁ డగురీతిన్ గాంచి కల్పాంతమా
రుతముల్ పుట్టు గిరుల్ చలించు ననుచున్ రూపించినా రెల్లరున్.

తే. మద కలుషితాక్షి యుగముఁ బల్మొఱు ద్రిప్ప
చవనిఁ గరమున దారుణారవము పొడమ
నడఁచుచుఁ బ్రసేనజిత్తు కోపారు ణాకృ
తిని బొలిచె గైరికారుణ ద్విపము వోలె. 13

ఉ. కుంకుమ పంకిలంబు లయి గొబ్బున జాఱెడు స్వేదబిందువుల్
పొంకము మీఱు దాడిమలఁ బోల్చెడి యెఱ్ఱఁదనంబు చెంది క్రో
ధాంకుర ఖిన్నదేహ బహిరాగత శోణితబిందు రాజి నా
సంకలితంబు లయ్యె నునుఁజాయ గవేషణుఁడన్న తేనికిన్. 14

చ. శినినృపుఁ డట్టె కట్టలుకచే నఱకాలను దన్ని బీటవా
ఱిన క్షితి బల్పగుళ్ల రవిఘృష్టు లథోభువనంబు జొచ్చి యం
దనయము చల్లఁగా బ్రదుకునట్టి భుజంగమకోటి కెల్లముల్
గని వినకట్టి తాప మెసఁగన్ వెలుగొందఁగఁ జేసె నెల్లెడన్. 15

ఉ. సారణభూపపుంగవుఁడు సారెకు రోషముచే శిరంబు నే
షారఁగ నూఁపి యూఁపి తలయందు వెలుంగు కిరీటరత్నభా
పూరము లిట్టునట్టు నౌఱపుల్ గనఁ ద్రిప్పె నశంక మీనృపుల్
పోఁడికి నేగుచుండి రనిముందు నివాళిని బట్టెనో యనన్. 16

చ. ఎనసినయల్క బాహులత లిట్టటు లెత్తుచు నేమొ యేమొ బ
ల్కను మదిఁ గోరి కేవలచలంబగు నాల్కను నోటిలోనె దా
ల్చె, నల విదూరదాధిపుఁడు చిత్త భయంకర సర్ప మొక్క తో
ఱ్ఱను దిరుగాడఁ జూడ నయిరాజిలు భూరుహరాజుఁ బోలుచున్. 17

క. పగతుని దుర్వచనముల క
లిఁగి కలఁగిరి తక్కునృపులు ✤ లేశము హరి దా
బెగడఁడు; వానల నేళ్ల క
లఁగుఁ గానీ సాగరము క✤లంగునె యెపుడేన్. 18

క. పొగడికొనుఁ దన్నుఁ బెఱలన్
దెగడుఁ దులువ యనుచు నెంచి ✤ దేవకికొమరుం,
డు గనఁడు వికృతి నవిస్మితుఁ
డగుటను, నుద్ధవుఁడు సస్మి✤తాననుఁ డయ్యెన్. 19

క. కుపిత యదు ధిక్కృతిం గని
రిపుదూత చనన్ మురారి ✤ రిపుభయదంబై
న పటహమున్ మ్రోయించి, పి
దప, రణసన్నాహ కార్య✤తత్పరుఁ డయ్యెన్. 20

—* యాదవ సేనా సన్నాహ వర్ణనము *—

తే. పలురణంబులఁ బగఱయ✤మ్ముల వృథాక
రించి స్థిరములు శౌర్య పూ✤రితములు నగు
తనువులం దుక్కుకవచముల్ ✤ దాల్చి, రాజ
నీతి యని, మాత్ర యాదవ✤నృపతు లపుడు. 21

ఉ. పో రనుమాట విన్నపుడు ✤ పొంగిన యంగములోని భాగ మే
పారఁగ నిండి పై కుబికి ✤ యాపఁగరాక యెసంగి సంతసం
బూరక వెల్లివాఱు వెలి✤నొప్పెడి కంచుకముల్ క్షణంబునన్
జారుశరీరమం దమరు ✤ జాడయుఁ గా నఁగరాదు వారికిన్. 22

క. కరులఁ దురగముల రథములఁ
ద్వరతో సవరణలఁ దీర్చు✤తత్తత్పురుషో
త్కరము దరిఁ జేరుకొని తొం
దరపెట్టఁ దొడంగి రపుడు ✤ నరనాథవరుల్. 23

ఉ. బిట్టు కల ధ్వనుల్ నెగడ ✤ వీనుల విందొనరించు భృంగస
మ్రాట్టుల గానముల్ వినుచు ✤ మార్తుర డీకొన బద్ధకక్షమై
దిట్టతనాన హస్తవిత✤తిన్ నలిలంబుల ధార లొప్ప న
ష్టట్టున దంతిరాడ్ఘట ల✤పారముగా వెలలించె దానముల్. 24

చ. సితతర దంత చారురుచిఁ § జెల్వగు మేఖల మార్దవ స్ఫుర
న్నతతను విభ్రమైక పరి § ధానముతోఁ బులకప్రకాండ మ
ద్భుతముగఁ దాల్చి మేలి, యసి § పుత్త్రి రణోత్సుకుఁ డైనపూరుషున్
ద్రుతగతిఁ గౌఁగిలించె ధృతి § తోఁ గుతుకన్ బ్రియురాలిపై ఖరిన్.

చ. సురుచిర మూర్తినున్న యెడ § సుందరమూర్తులఁ దాల్చి యాజిభీ
కరుఁడగు వేళ భీకరము § గా నగుచున్ హరియందనపాయు లౌట నా
హరి దరిఁజేర వచ్చెను ని § జాయుధరత్నము లెల్ల నేకమై
యరయఁగ నవ్వి యన్నియును § నాతని మూర్తుల కావె షేమనన్.

క. అట నిరుదెస భూమీభృ
త్కటకంబులు నిగుడ నడుమ § గరువమున విశం
కట ధృతి హరి యెక్కె రథము
పటురాక్షస హృదయ రుధిర § పాయిప్రథిఁ దాన్. 27

క. సరిలేని పెద్దతెక్కెవి
సరునన్ బలుగాలి పుట్టి § స్తంభము గదలన్
మెఱసె ధ్వజాగ్రమునందున్
గరుడి స్వతనుకాంతి దిఙ్ము § ఖము లెఱుపెక్కన్. 29

—* సేనా ప్రస్థాన వర్ణనము *—

క. ఉలివున మద్దెలనాదము
గెలిచి, పగతుఁ డనెడి యంచఁ § గీడ్పఱచి ముదం
బలవఱిచి కేకిమూఁకకు
బలుమొయిలుం బలెను రథము § పయనం బయ్యెన్. 29

ఉ. ఎల్లెడ సాంద్రమై యరుగు § కృష్ణు విశాలబలంబులన్ జగం
బెల్లను గన్నులారఁ గని § యేత్తెఱ నింగిని భూమి ముంచు ద
ర్పోల్లసనంబుఁ గాంచు ప్రళ § యోదధి మేరలు మీఱునట్టి పెన్
వెల్లి యె టుండునో యనుచు § వేఱుగ నారయఁగోర రెవ్వరున్. 30

మ. కరిరా జొయ్యన ఘీంకరించెను, దురం § గస్వామి బల్ హేషలన్
ద్వర మోచం బలరంగఁ జేసెను, రథో § త్తంసంబుఁ గల్పించె సుం
దరమౌ మర్దల మంద్రనాదములఁ, ద § ద్రావంబులన్ శైలకం
ధరముల్ బిట్టు ప్రతిధ్వనించె ధ్వని కా § ధారంబు మిన్ బ్రీలఁగన్.

ఉ. శూరజనాగ్రయాన మయి శోభిలుచున్న మురారి సేనలోఁ
ఘోరముగాఁగ మ్రోయ జయదుందుభి; తద్ధ్వని గబ్బిగుబ్బలుల్
చారు గుహాముఖంబులను జయ్యన వెల్వడు సింహపఙ్క్తులన్
సౌరు జనింప సారె ప్రతిశబ్ద మిషంబున నవ్వెఁ బెల్చనన్. 32

చ. బలము లొనర్చు మేటిరొద పర్వి సుమేరుగిరీంద్ర కందర
స్థలులఁ దమిన్ విలాసములు సాగఁ జరించు దివౌకసాళికిన్
జలమునఁ గూర్పఁగాఁ జెవుడు సౌరవిలాసవతీ రతాంతరో
జ్జ్వల మణిత ధ్వనుల్ వృథగ సాగెఁ జెవుల్ వినలేమి నయ్యెడన్.

చ. మురరిపు జైత్రయాత్రలను మ్రోసెడి తూర్యరవంబు విన్న య
చ్చరపడుచుల్ జగా సొగసు జగ్గు వగన్ గయిసేసి పట్టు స
న్నరకపు వల్వ గట్టి బలు నాణెపు దీప్తులు దోఁప ముంగిటన్
వరలుచుఁ దొంగి చూచుచును వార్తురు వీరభటాళి రాకకై. 34

మ. 'యతయాతంబు' లటన్న మర్మముల వేదండాగమంబందు ధీ
యుతులౌ మావటివాండ్రెఱుంగుటను నేర్పొప్పారఁ బోలన్ గజ
ప్రతతుల్ పాణుల నొక్కమాఱు కదలింపన్ నాళికల్, మాన కు
న్నతి గంటల్ రవళించుచుండ నడచెన్ గంభీరయానంబులన్. 35

మ. కడుఁజోద్యంబుగఁ గూర్పఁ బడ్డ బలుసింగారంబుతో లీల చొ
ప్పడఁగా నజ్జల వేయు నేర్పునను నిట్టట్టుల్ జలింపం గడున్
బెడఁగుం గాంచు తురాయితో ఖురములన్ వే లేచు పెన్ధూళితో
బడబానీకము సాగఁగా నరయు నెవ్వం డన్య మింతేనియున్? 36

సీ. వ్రేలన్ మెదల్చి బల్ కేలన్ గదల్చి పిన్,
సొమ్ము లాడఁగను నృత్యమ్ము లాడు
మదపునిగ్గులు వాఱ మధుపవేణులు జాఱ
డంబు తీపులను గానంబు వాడు
ఘూరజంబులు తడియాఱగాఁ బూర్ణకుం
భముల మదాంబు పూరములు వీడు
చెవులపండువులుగా నివుడు రవము లుబ్బఁ
జెలి గుల్కు పల్కుల వలెనె నాఁడు

తే. నంబరము ముట్టి చెల్లాడు § నంచులు గల
కేత నాంబర సంపత్తి§చేత మెఱసి
యెదిరిపై నేఁగు కృష్ణుని § యెదుట మంగ
ళాచరణముల నొనరించు § హ స్తిఘటలు. 37

తే. ఘనతరం బగు సైన్య మె§క్కడకొ తరలి
పోవ విడిపట్టు శూన్యమై§పోవ దింత
ప్రలయమున నీరు భూమిపైఁ § బాటి పొంగ
రిత్తయై పోవునాక్కా సర§రిద్విభుండు. 38

క. హరి చనఁగోరు దిశన్ రిపు
ధరణీవరు సేన పర్వఁ§ దనరిన ధూళుల్
గరము పొగవలెను ముది కా
సరపున్ శృంగంబు వలె నె§సఁగె ధూమ్రంబై. 39

క. తనసేన మ్రోయు తూర్య
స్వనములు మార్మ్రోసి యయినఁ § బరరణభేరీ
ధ్వనివలె వీరునిమనమును
బెనగొని యాకర్షణంబు § పెనుపవ యింతేన్. 40

క. హరివరుని కుఱంగటఁ బటు
హరవమ్ము చెలంగఁ బొంగు § సంగముతోడన్
బరసేన సంతసము గనె
వరవర్ణిని వరునిచెంత§వలె డెందమునన్. 41

తే. పిదప గాలికిఁ జెలరేఁగి § పెడలు ధూళి
పర్వఁ మాలిన్య మొందిన § వైరిసైన్య
కేతుతతి నింగి నిండారి § కేవలమ్ము
ప్రలయకాళిక కెన యయి § ప్రబలె నపుడు. 42

తే. ప్రతిముఖం బగు రవితేజు § ప్రతిఫలింప
భీకరం బగు కరవాల § వితతి దుర్ని
రీక్ష్య మయ్యెను బరసేన § కృష్ణసైన్య
ముల కహా! దర్శనీయత్వ§మునఁ దనర్చె. 43

క. గగనమున జరుగు మొగిలున
నగు నీడటు భూమి నలమి యట పల్లంబున్
దగ మిఱ్ఱనక క్షణంబునఁ
దెగి కృష్ణ చమూపయోధి తేజము గాంచెన్. 44

ఉ. జేనెఁడు కుక్షిలో సకల సృష్టిని నిల్పఁగనేర్చు ప్రౌఢ సం
ధానకళా ధురంధరుఁడు దానవ యోధచమూసమూహమున్
జానుల మీఱుచున్ గడు విశాలము నాయితమైన కన్గవన్
మానుగఁ జూచె నన్న; గరిమంబున కచ్చెరు వంద నేటికిన్. 45

చ. కదనముఖంబునన్ "రతిముఖంబున లేజవరాండ్ర కట్టు" ల
య్యదువరసేనకున్ జెమటలావహిలున్, పులకాంకురావళుల్
గుదురుపడున్ శరీరములఁ, గోరిక లూరఁగ సాహసంబులున్
బొదలును, మానసంబునను బొల్పగుఁ దత్తఱపాటు మేటియై. 46

చ. చల దనుకూలవాయువు ప్రసారముచే ఘనకేతనాంబరం
బులు దయివాఱ బల్మి మెయిఁ బోరికి రమ్మని బిల్వఁ బోలు శ
త్రుల; నటుఁ గాకయున్నఁ గసితో రయ మారఁగ వార లేల య
మ్ములు విలు పూని యాదవ చమూనివహంబులపైకి నేఁగుటల్.

ఉ. చెచ్చెర నయ్యెడన్ బగఱ సేనపయిన్ హరిసేన తీవ్రకో
పోచ్చలి తాంగమై యుఱికి యొప్పు గనున్ మఱి యట్టు లేఁగఁ దా
మచ్చర మొప్పఁగా నరి నమందరణంబునఁ గూల్ప నెంచుఁ జం
చచ్చరితార్థ ధీరగుణ శాలులు సైఁపుదురే రిపున్ గనన్. 48

తే. ఒడలఁ దొడిగిన కవచాన నొప్పు మెఱయ
జిగి జగా రాల డాల్ గమిచేత వాఁడి
ములుకు లలమినయట్ల బల్ముచ్చు టెనయ
రాచబిడ్డలు మెఱసిరి రణధరిత్రి. 49

తే. సేనల పదాహతికి రేఁగు క్షితిరజంబు
ముసలి పారావతపు మెడమొనయు వెండ్రు
కలఁ గలుగు ధూమ్రవర్ణంబు గాంచి మేఘ
మండలం బెల్లఁ గ్రమ్మె నుద్దండలీల. 50

క. హయబల పదహతిచే నెం
తయు సారెకు సారె కుద్ధ§తం బయి ధూళీ
చయములు హయముల కెత్తుగ
పయనము సాగింపలేక § పడు నట క్రిందన్. 51

తే. గరిమయు బహుముఖత్వంబు § గల నలువకు
జగముల సృజింపఁ గారణం§బగు రజంబు_
గరిమయు బహుముఖత్వంబు § గల బలమున
కఖిల విలయకారణ మయ్యె § నారజంబె. 52

చ. బవరము సాగ నున్న దిఁక§వాఁడి యలుంగుల గంట్ల నెత్తురుల్
దివి కెగఁబాటి పెన్‌బురద§తీరుగ మే మగునట్లు ముంచు నం
చు వెఱపుఁ గాంచి మించుటనొ § స్రుక్కక చేరు సమీరుఁ గూడి యె
త్తువు వినువీథిఁ జేరె భువి§నయ్యెడ రేఁగిన దుమ్ము లిమ్ముగన్. 53

మ. ఒకచోటన్ గమనీయ నీరద విసీ§లోరు ప్రభల్, చింద వే
ఱొకచోటన్ దపనీయ వర్ణ సముదా§యోదారపీత ప్రభాం
శుక మింపొంద మఱొక్కచోటను శర§చ్చంద్రాంశు ఖం డావదా
తక రూపమ్మయుఁ బూన రేఁగె ఖురఘా§త ప్రోద్ధ భూరేణువుల్. 54

ఉ. ఆకసమున్ స్పృశించెడు దిగ§గంతము లన్న మహాగజాలకున్
బ్రాకటమైన మోముపయిఁ § బర్వఁగ సైన్యవిధూత ధూళి, బల్
కోకిలరాజి నల్పువలెఁ § గోమల నీలమునైన యంబుదా
నీకము పేరిటన్ మదము § నెక్కొనె నంచు వచింప నయ్యెడిన్.

ఉ. తోరపుఁగప్పుడా లొలయు§తుమ్మెదలట్టి శిరోరుహంబు లిం
పారఁగ గల్గువా రగుట§నాజిని డింకఁ గొనంగఁ గూడ దం
బారసి యేమొకాని కురు§లందునఁ దెల్పుల నిల్పి, సాంద్రపృ
థ్వీరజ మంతలో ముసలి§వేసము గూర్చు యువప్రజాళికిన్. 56

చ. అలసులె యైనఁ గాని యరు§లందఱు నొక్కటఁ జక్కఁగూడి మి
న్నలమిన వీరతేజముల § నందెడివానిని ధిక్కరింతు; ర
ట్టులకద! దుర్నిరీక్ష్యతఁ గ§డున్ వెలుగొందెడు వేవెలుంగునేన్
నలుసులు లేచి యొక్క టగు§నాఁడు తిరస్కృతుఁ జేయ కుండునే?

ఉ. సారరయంబుతో విపులసంగర రంగమునందుఁ బర్వు బల్
తేరుల చక్రధారలను దీరుగ లేచిన ధూళిలోపలన్
ధారుణి మున్గిపోయె వితతంబు యుగాంత సమీరణంబుచే
బోరున నుద్ధతం బగుచుఁ బొంగుపయోనిధిలోపలం బలెన్. 58

ఉ. తమ్ముల విందు నెమ్మొగము ధామచయంబుల మించి యంబరాం
తమ్ములయందుఁ జాల మలినమ్ములఁ నొంది రజస్వలావిలా
సమ్ముల కిమ్ములై నయనసంగతి కర్హము గాక శిష్టబృం
దమ్ములు దగ్గఱన్ వెఱవఁ దద్దయు నొప్పె దిగంగనాతతుల్. 59

ఉ. ఎట్టి మగంటి మెట్టి దిట మెట్టి యపూర్వపు సాహసంబు లీ
దిట్టలు సంగరంబునను దేజ మెటుల్ మెఱయించువారొ యీ
పట్టున నంచు నింగిని సుపర్వులు బారులు దీర్చి తెప్ప పా
టెట్టులు లేక చూడ నలయింపఁ బరాగము-పాఱి రత్తఱిన్. 60

తే. క్రమ్ముకొని మించుల హరించి ప్రతిపదమున
నీటి హరియించి ధూళులు నీరదములఁ
గలియ, వానలు మాని పంకంబుబరువు
కతన నామబ్బు లెల్లెట్లొ కదలఁ జదల, 61

క. మిన్నేటినీట విమలతఁ
గన్నదిశాకరుల యంగకముల కమరెఁ బ్ర
స్కన్నతురంగ ఖురాహతు
ల న్నెగసినధూళి మునుకలను బెనుసుఖముల్. 62

చ. కరితతి పాదఘాతముల గాసిలి భూమి రసాతలంబునన్
జొరఁబడె నోపలేక పలుచొప్పుల నేల నలంగిపోయి స
త్వరముగ రేణురూపమును దాల్చి నభోంగణ మెల్లఁ గప్పె, న
బ్బురముగ నిట్టు లేకమయి ముజ్జగమున్ దిలకింప నయ్యెడున్.

ఉ. ఏయెడఁ బల్లమున్న గణియింపక గప్పెడు మేటి ధూరజం
బాయెడ సర్వపర్వత గుహావళి వ్రేలెడి కర్బురాంబర
ప్రాయముగాఁ జెలంగుచుఁ బ్రపాయుత సౌర విలాసినీమణీ
గేయ రతంబు గోరు సురకిన్నరనాథుల కిచ్చె లగ్గులన్. 64

క. బలు ముఖపటములవలె ని
మ్ములఁ దఱచై రజము గప్పు మోహారమున దం
తులు తెలియుఁ బరస్పరమును
జల మదగంధములఁ జూత సమ గంధములన్. 65

క. కర కట మేహన నేత్ర
క్షర న్మదాంబువుల భూరజ మథఃస్థలిఁ గ్ర
చ్చఱఁ దడియ నేనుఁగులపై
వరలు రజము వస్త్రమండపమ్ములఁ బోలున్. 66

ఉ. ఉన్నతి విస్తృతుల్ సమత నొప్ప గ జాబ్దము లద్రిసామ్య సం
పన్నములై సువర్ణమయ భవ్యవిభూతుల బల్మెఱుంగు సొం
పు న్నవలీలఁ దాల్చి హరువుం గల యంగ విలేపనంబు లు
త్పన్న సురేంద్రచాపములుగఁ బాపును ధూళి మదాంబువృష్టులన్.

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతంబైన
శ్రీమదాంధ్రిమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
శ్రీకృష్ణ సభాక్షోభ వర్ణనము, యాదవసేనా సన్నాహ
వర్ణనము, సేనా ప్రస్థాన వర్ణనము లనెడి
ప ప్త ద శా శ్వా స ము
స మా ప్త ము.

—*—

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

అష్టాదశాశ్వాసము.

—* ఉభయసేనల సమావేశము *—

క. ఱెక్కలు తెగకుండిన నాఁ
డొక్కెడ వింధ్యాద్రి సహ్యమొగి నిలిచినటుల్
లెక్కింప కపాయముఁ బెం
పెక్కినరొదఁ గవిసె వేగ నిరుసేనాబ్ధుల్. 1

తే. కాల్బలము కాల్బలమ్మును, గజము గజము,
హయము హయమును, నరదంబు నరదము, నిటు
ముట్టె సేన యనూరాగమునను బ్రతిబ
లాంగ మందమ్మునను వల్లభాంగము నటు. 2

ఉ. స్యందనబృంద నిస్వనము హస్తిఘటా పృథు బృంహణంబు నా
నందక రాశ్వ హేషలు పెనంగొనఁ దోఁచు ప్రణాద మత్తఱిన్
దుందుభిన్నాదమున్ గలిసి తోరముగా నటఁ బర్వి నింగి జా
నొందెను బ్రహ్మఁబోలి కడునొప్పుచు వ్యక్తముగాక సుంతయున్.

శా. చాలం బంటొకరుండు బంటుపయి మాత్సర్యంబు హెచ్చంగఁ గం
బాలంబోలెడు బాహుదండములఁ బైపై దూరమం దుండి య
వ్వేళన్ వ్రేయఁగ దీర్ఘఖడ్గలత వేవే వైజయంతీ ప్రభా
జాలం బిట్టిదె యంచుఁజెప్పఁగఁ దగెన్ సామ్యం బసామాన్యమై.

చ. ద్రుతగతి గుఱ్ఱపుందళము త్రోవ సలీలఁ జరించునట్టి ధా
రితమున మీఁది మీఁదికిని గ్రేళ్లుఱుకన్ దిగి టంగువారు సం
గతమగు పైఁడి స్థాసక నికాయ మెసంగెను దేహమెల్ల వ్యా
ప్తతఁ గని పట్టరా కుబుకు దర్పపు మాఱటమూరులో యనన్. 5

చ. నలువది యేండ్ల యీడునకు నైజపుఁదేజును మేనఁ గాంచి బల్
దళమగు త్వక్కునన్ బెడఁగు దాలిచి తల్పల బద్ధ కక్ష్య మిం
పొలయఁ మదద్విపాళి ప్రళ యోద్గత దారుణ వాత ధూతమై
మలయు మహోపలావళి సమానములై తిరుగాడె నెల్లెడన్. 6

చ. రయమునఁ బర్వు తేరుల భరంబున గిఱ్ఱనునట్టి యక్షధూ
ళ్ళయము లెసంగ, గుఱ్ఱములఁ జయ్యనఁ ద్రోలెడి పట్టులందు మీఁ
దియొడలు పెంచి బ ల్చబుకు తేపకునెత్తి నియంత పల్కు "హై
హ"యను నుడుల్ వచింప నవునౌ నని మెచ్చుచు వచ్చినట్లుగన్.

క. అని కడ్డమౌ పరాగం
బును దుడువఁగ మృత్యు వెత్తఁ బొల్చెడు సమ్మా
ర్జను లనఁగఁ, గేతుపటములు
గన నయ్యెడి నున్నతులను గ్రాలుచు నింగిన్. 8

క. అతికఠినత, విరివియు, ను
న్నతి, మండలతన్ దనర్చు నాగ ఘనశిరః
ప్రతతి ధనుర్వితతి రవో
ద్ధతిఁ దట్టిరి హస్తిపకులు ధన్వికులములున్ 9

క. గంటల గింగురు, డిండిమ
టంటం శబ్దములు, కరిఘటా బృంహితముల్
కంటసరుల ధ్వని, మావటి
దంటల హెచ్చరిక కొప్పుదల సూచించెన్. 10

—* తు ము ల యు ద్ధ వ ర్ణ న ము *—

ఉ. ఆయుధజీవులైన భటులందఱు చుల్కఁదనంబు సౌష్ఠవం
బాయతిఁ జెంది, నత్తెఱఁగులై విలసిల్లు, నముక్త ముక్త భి
న్నాయుధ పాళితోడఁ దొలినాదృతి నేర్చిన నేర్పుఁ జూపి యా
ప్యాయము నొంద భీకర రణాంగణ ధీర విహారులై రటన్. 11

మ కరవాలంబులు మొక్కవోవ నటుపై ఖడంబులన్ వీడి దు
ర్భర రోషంబున యోధు లిద్దఱు మిథః ప్రాంతంబులన్ జేరి యొ
క్కరిచే యొక్కఁడు పట్టి జెట్టులవలెన్ గాటంపు బల్ముష్టి ఘా
త రయంబున్ గడు మించఁగాఁ బొడిచి యుద్ధంబున్ బ్రసాధిం
త్రాగిన్. 12

సీ. ఆదిత్య వహ్ని శోభాభిరామ జ్వల
త్సహజ నిర్మలిన తేజంబుతోడ
సర్వతోముఖ మహాసంచార దీక్ష వి
నోద విక్రాంతి మర్యాదతోడ
నతిదూర నిర్గతాయాత కీర్తిస్ఫూర్తి
ప్రాపిత లక్ష్య వైభవముతోడ
మాతరిశ్వ ఖగేంద్రమాన సాధికతర
రయ విలాసైకసంభ్రమముతోడ
తే. నెదిరిదండున బలిమి నెయ్యెడలఁ జొచ్చి
వాజితాఱవాప్తికిని దగునోజ మెఱసి
యుచితకృత్యంబు లన్నియు నొక్కపెట్ట
సాయకంబులు చక్కఁగా సలిపె నపుడు. 13

ఉ. పోరుల వెన్ను చూప మని మున్ ప్రతినల్ గయికొన్న శూరతా
కారులు సంగరాగ్రిమపుస్కంధము నెక్కి భయంబు దక్కి, వి
స్తారిత తచ్ఛిరఃస్థలిని దానకముల్ గొని పైని లీల లిం
పార నమాను షాధ్వగమనాదృతిఁ జేరిరి విష్ణుపాదమున్. 14

మ. లలి దేహమ్మున నొక్కచో నిముడు లోల ప్రాణసంఘాతమున్
గలి తానంత పరాక్రమాప్త మగు సంగ్రామాంగణం బన్న ను
జ్జ్వలమౌ నాపణమందు మూల్యముగఁ బెల్చన్ గూర్చుచున్ విల్తు రా
యలఘుల్ శాశ్వతకీర్తులన్ సకలదిగ్వ్యాప్తోన్నత స్ఫూర్తులన్. 15

మ. కలనన్ మున్ వినరానియట్టి గురు విక్రాంత్యుత్సుకత్వంబు సం
ధిలు కార్యంబు లొనర్చియున్ రిపులకేనిన్ వీనులన్ సోఁకన
ట్టి లసన్నామముఁ బేర్కొనన్ హృదయపీఠిన్ లజ్జలన్ బూను మా
నుల శ్రీనామము ముక్తకంఠముల వందుల్ విన్పి రుచ్చైర్గతిన్.

క. కినుకను గను గానక పరు
గున నెదురుగ వచ్చు వీరకుంజరములు తొ
మ్మున దింపికొనిరి పిడి దాఁ
కను జొరఁ బగవారి చేతికత్తులఁ దామై. 17

మ. ఇరువాగున్ గలయన్ రణాంగణమునం ✻ దేకాకృతిన్ దోఁచినన్
గుఱుతుల్ రెంటను స్వీయు నన్యుని నెఱుం ✻ గున్ జోద దెట్లన్నచో
దురమున్ వీడ్కొను వైరియేనియు నవ ✻ ధ్యుండే యగున్, దత్స్వామి
ద్ధరణిన్ సంముఖమైన స్వీయుఁ డయినన్ ✻ దథ్యంబు వధ్యుం డగున్.

క. (పుట్టెను వహ్ని విశుద్ధిని
బట్టెను జగదేకవీరు ✻ పాణి నయినఁ గ
న్పట్టిన పరుమెడ గట్టిగ
గట్టా! యసిపుత్రి దరిసి ✻ కౌఁగిటఁ బట్టున్).

తే. అమలవంశోద్భవ యటంచు ✻ నంగసంగ
తిని ఘటించి గౌరవమున ✻ దృఢనిబద్ధఁ
ద న్నొనర్చిన వానికే ✻ తలఁచె ఘాత
వంచనకు లోఁగి పరునిచేఁ ✻ బడి కృపాణి. 19

క. నూఱిన వాదఱ గలుగు క
టారుల నీలాంబుదంబు ✻ డంబగు గవచాల్
సారె దెగ నెత్తు రుబ్బిన
సారపువ్రేటులు చెలంగె ✻ సరిగ మెఱపులై. 20

ఉ. పెద్ద యలుం గొకండు సర ✻ విం జని చంకలదాఁక దూఱినన్
దద్దయు గాసి నొందియును ✻ ధైర్యము వీడియు, శక్తిఁ బాసియున్
బ్రోద్దది యెంతయైన దృఢ ✻ ముష్టిఁ జెలంగెడి చేతినుండి వి
ల్విద్దె వలంతియౌ భటుఁడు ✻ వీడఁ డహా! పలుకన్ విచిత్రమౌ.

క. రౌ తొకఁడు కుంతముం గొని
మాతంగము బొడువఁ బోవ ✻ మాతంగముచే
భీతిలదు హయము; సిగ్గునఁ
ద్రోతురె ఘనకార్యపరుల ✻ దొరలను లెంకల్. 22

ఉ. ఏనుఁగు నెక్కి జోదుగము ✻ లేఁగి జగంబు నథఃకరించి వి
ల్బూనుచు వేనవేలు శర ✻ ముల్ గురియించుచు శైలదుర్గముల్
జానుగ నాక్రమించు వరు ✻ సన్ దగి ఘూర్తుర కింతయేన్ జయ
శ్రీ నిడకుండురీతిగ జ ✻ రించి రరాతిదవాగ్ని మేఘులై. 23

శా. నానాంగాఖ్య తరంగ మాలిక లనం§తాశావళిన్ బర్వ బల్
సేనాంభోనిధి దవ్వ చొచ్చిన హితున్§స్వీయున్ గనంగోరి యా
జానూదారభుజుం డొకండు తన యి§చ్చన్ జొచ్చి పోసాగె భూ
మాని న్యుద్ధర ణార్థి యైన కిటి స§మ్రాట్టున్ విడంబించుచున్. 24

—* గజ యుద్ధము *—

తే. మదము గదియింప మావటీం§డ్రద నెఱింగి
యంజనము గూర్పకయ మున్న § యాచమూ ని
నాధములకె జనించె మ§దోదకుల్య
లమిత మౌచు గజేంద్ర బృం§దముల కందు. 25

చ. పసిగొని దవ్వునుండి పర§వాహినిఁ గల్గెడి దంతి దాన గం
ధసృతికి నల్కతోఁ బరిణ§త ద్విపరాజు నిషాది యాజ్ఞ మా
ట సరకుసేయకుండి నిక§టస్థ కుమారగజంబు నిర్వదేం
డ్లెసఁగెడిదానిఁ గొట్టె దెస§లెల్లఁ దదార్తరవంబు నిండఁగన్. 26

క. ప్రతికరి డగ్గఱి నిలువఁ గు
పితమై కరి కన్దెఱచియు § వీక్షింపదు వి
స్తృత ముఖపటమా లేదయ
మిత కోపాంధుండు క్రిందు § మీఁదు లెఱుఁగునే. 27

క. మావటి తన కరిముఖపట
మావంతయుఁ దీయ కుండు§నంతకు శితబా
ణావళిఁ బఱపుచుఁ గుట్టెను
వేవే ముఖపటము నెదిరి § ద్విపపాలుఁ డహో. 28

క. అరిగజముమీఁది కరిగెడు
కరి నయనపటంబు యంత§గ్రక్కున దీయన్
ద్విరద ముఖ లగ్నశంకు
స్ఫురిత విమలపింఛ మపుడె § చూపులఁ గప్పెన్. 29

క. పూనికతో సుస్థితమును
హానాపేతంబు ననుచు § నాసించి తుదిన్
జానగు నాపద్ధన మని
యేనుఁగు గజపాలుఁ డొకరుఁ § డేడ్తెఱ నోమున్. 30

క. ఒండొకటి వ్రేలికొన, మద
ముండెడితావులను దాఁకి యుచ్ఛ్రయముగఁ గూ
ర్చుండి కడు ముడిచి తోఁకల
దండిగఁ గోఱలు ధ్వనింప దంతులు పోరెన్. 31

చ. కడు పొడుగున్ స్థిరంబు దృఢ ఘట్టిత ముగ్రము నింపు నెన్నఁడే
నుడుగక వాఁడియై చెలఁగు చుండెడి కొమ్ములు శత్రుదంతి బెం
పడరెడి కొమ్ముపోటులకు నమ్మోయి వ మ్మయి పోయినన్ రణం
బుడుగదు భద్రదంతి త్రిదివౌకసు లచ్చెరు వంది చూడఁగన్. 32

క. కరిరద ఘర్షణ జనిత
స్ఫుర దగ్నులు కనక శకలములఁ బోలుటచే
వర మాంజిష్ఠాంచిత చా
మరములఁ దవులంగ జగము మఱి యెఱుఁగునొకో! 33

తే. రోసమే లయవాయువు, రూఢ దంత
రాజియే చెట్లు, కోరాట రాపు వలన
గలుగు మిఱుఁగుర్లె ప్రళయాగ్ని గాఁగఁ గాలెఁ
గరుల తల లను నింగి నక్షత్రమాల. 34

తే. మబ్బుగమి నల్పు లొందు సామజములందు
రక్తపాతాన నెఱుపెక్కె రదము లలరుఁ
గడలినీటను బొడముచు గడనకెక్కు
పగడపుందుంప లనుచు ముజ్జగము వొగడ. 35

క. జెండాకొన లల్లాడఁగ
దండిగ మ్రోయన్ బెకల్పఁ దవిలిన గాసిన్
వెండి ప రేఖా స్యాంత
శ్ఛందరదముఁ బెఱుకఁ గరికి శ్రమ మయ్యెఁ గడున్. 36

ఉ. నాగలికోలఁ బోలుచు ఘనంబగు కొమ్మునఁ గ్రుమ్మ, విద్విష
న్నాగము నొండు బట్టి, గగనంబున జీవము లూడ నిల్పి పే
రాగడముల్ బొనర్చెడి గజాధిపుఁ డొక్కఁడు తుంగశృంగమం
బాఁగిన మబ్బుతోడఁ బొలుపారెడి గుబ్బలిరీతి రంజిలెన్. 37

క. తనగజము నేలఁ గూలిన
వెనుదీయక జోదు బాణవితతిఁ బఱపి చ
య్యన యరి జయ దుర్గర్వం
బును గరి నరికట్టెఁ ద్రిజగమును నుతియింపన్. 38

చ. వెడలఁగఁ గష్టమై భువనవిస్తృతిఁ గాంచిన యుద్ధగర్భపుం
బుడమిని జొచ్చి యొక్క గజముఖ్యము మిక్కిలి భాసిలెన్-బయల్
వెడలఁగఁ గష్టమై భువనవిస్తృతిఁ గాంచిన పద్మనాభు పెన్
గడుపున సుప్రవేశమును గాంచిన బ్రహ్మకు సాటి గాంచుచున్.

క. ఎలదేంట్లనలుపు గలిగిన
యలుఁగుగములు కాయ మెల్లనలమిన భయవి
హ్వలత నెఱుంగని కరి ము
త్పులకలతో వెలసినట్లు పొలిచెన్ మిగులన్. 40

క. కటమదము గావిగొనె, ను
త్కట కోపావేశముననొ కాక నిఖాతో
చ్ఛటు లాగ్ర మార్గణోద్గత
పటురుధి రోదార ధార ప్రసరించుటనో. 41

క. జము మంచవుఁదొడుగఱ లన
నమరు గజముకోఱ లెక్క నతిసాహసు సై
న్యము దలఁచె దివికిఁ జను మా
ర్గము సగమున నున్నవానిఁ గాఁగఁ గలఁకతోన్. 42

క. మాటికి మాటికిఁ గత్తుల
వ్రేటుల కిభకుంభములను వెలువడు ముత్యాల్
పేటలు వెన్నెల యుండల
సాటి వగుచుఁ జదల రిక్కచాలై మెఱసెన్. 43

క. గుడుసుంగైదువు దవులనె
వడి నఱికిన భూమిఁ గూలఁబడి తనతొండ
మ్మొడఁ గొట్టుకొనన్-రుషఁ గరి
కడు నెత్తురుపదట నలిపెఁ గాలన్ దానిన్. 44

క. సమరమున ముందు జబ్బలు
సమూలముగఁ దెగిన సామజం బాధారం
బమరక తల వాలుచు నెడ
నిముసంబున నిల్చె రెండు నిడుద రదమ్ముల్. 45

మ. ఇరుకోఁ అల్ భువి గ్రుమ్మ, నావడుమ నెంతే క్షేమసంపత్తి సు
స్థిరుఁడై యొక్కఁ భటుండు దా నిలిచి బల్ చేవన్ శితార్ధాసిచే
గుతు దంష్ట్రి పృథుమండలంబు పొడిగాఁ గూలన్ గరీంద్రంబు న
చ్చెరువు వొప్పన్ వధియించి మించె జయలక్ష్మీ హస్తసంగ్రాహియై

చ. ఒకగజ మొక్కనిర్భయుని నొయ్యనఁ దొండముచేత నింగిమీఁ
దికిఁ గడు నెత్తి రివ్వనను తెంపడియై యెగురంగవేయ, దా
నికి ముదమంది, నింగిపయి నిల్చి తమిన్ గనుచున్న యప్సరో
వికచసరోజనేత్రలకు వేడుకకాఁ డయినాఁడు వాఁ డహో! 47

చ. విసువక ప్రాస మొండు గొని వేసిన ప్రేటుల. మొక్కవోయి బల్
పస చెడినట్టి తొండమున వారణ మొక్కఁడు చుట్టుపట్టు లా
వెసఁగఁగ లాఁగఁ జెంత వసియించుచు శోఁగిన బంటుఁ గూడ న
క్కసమునఁ బట్టఁజాలద వకావక లొటఁ సమస్తశక్తియున్. 48

క. కరి మీఁది కెగుర వైచిన
పురుషు నొడలనుండి దివ్యమూర్తి వెలువడన్
సుర లెంచిరి కంసుం డసి
నఱకఁగఁ జండిశగ వెలయు నందాత్మజఁగాన్. 59

చ. హృదయ మదెంత రాయియొకొ యేనుఁగుగున్నకు నొక్క జంఘపై
బద మిడి యొక్కజంఘఁ దనపాణిని గట్టిగఁ బట్టి నిల్వఁగా
విదళనమున్ బొనర్చె నొకవీరుని మే నిరుపాయతై చనన్
బిదబిదఁ నెమ్ము లెల్లఁ 'బెటపెట్ట'నుచున్ విఱుగంగ నయ్యెడన్.

చ. ఇరువురు పార్శ్వభృత్యు లొకచే త్రుటిఁ దాఁ గనుచుండఁ జావఁగా
"మరణము తప్ప దేరికి సమంజసమౌ బహుమాన మింత వీ
రిరుపుర ప్రాణ ముండఁగనె యే నొనరింపక పోతి"నంచు వం
దురె యజమానుఁ డామరణదుఃఖము క్రిందఁ దగునట్లు పెద్దగన్. 51

చ. అరతొగవిందు కైదువు రయంబున దాఁకి విలూనమౌచు నం
బరమున కెత్తఁగాఁబడి కబంధముపై మరలన్ గుదుర్పడెన్
బరు తల, రోష దష్ట దశనచ్ఛదమై మొగమొప్ప, మొండెమ
చ్చెరువుగ నృత్యమున్ సలిపెఁ జే నసిఁ ద్రిప్పుచు భీకరంబుగన్. 52

తే. తత ఘుభధ్వని కడుగులు తాళమీయఁ
గాహళార్భటుల్ గానంబు గాఁ జెలంగ
శూన్యదృష్టిని చెయి ద్రిప్పుచున్ నటించు
మొండెముల శంఖముల్ బిట్టు మొరసి నవ్వె. 53

క. తనవా రోడిన మగతన
మును వీడక కొంకం దెదుర్ప ముంచిరి విద్వి
డ్జనము శరంబుల, సిద్ధులు
ననసోనల, సాధువాదనముల నుభయులున్. 54

ఉ. సాది యొకండు బాణహతిఁ జచ్చి ధరం బడ దిక్కు లేమికిన్
ఖేదము నొందు నేన్గుఁ బరికించి యరాతులు చుట్టుముట్టి, యే
యేదెస తీవ్రకోపమున నేగఁగ నయ్యది సంభ్రమించు నా
యాదెస నడ్డగింపఁగ రణావని యయ్యెను గట్టుకంబమై. 55

క. నెత్తుటి వాసన లలమిన
మత్తిలి కోపించి కరి జమరి జనులను లో
తిత్తి తెగ లాగ నది కా
లత్తఁగఁ బదరజ్జువట్ల నయ్యెడ లాగున్. 56

ఉ. ఆజికి బ్రాణపంచకము నర్పణచేసిన ప్రాణనాథు ప్రే
మౌజ మెలర్పఁగాఁ గరిణి యందున నెక్కొని చూచి తోడనే
రాజవధూటి యొత్తసువులన్ విడనాడి సతీత్వ శక్తి చే
రాజిలు దివ్యమూర్తి యయి ప్రాణవిభున్ గదియించెఁ గౌఁగిటన్.

క. అమ్ముల గ్రుమ్ముల సొమ్ములు
గ్రమ్మిన భటుఁ డేన్గు శీకరములఁ దడిసి శ్వా
స మ్మెనయఁగఁ, దద్వరణా
ర్థ మ్మట కేతెంచు నప్సరస మూర్ఛిల్లెన్. 58

క. నునువాఁడి యలుఁగునన్ దెగి
వినువీథికి నెగయుచెంచు వీరుని తలఁ గ

నొని బెగడొందెను ఖేచర
జన వక్త్రేందువులు రాహుశంకను మిగులన్. 59

చ. పతి మరణించె నంచు నొకపత్ని వియోగము సైఁపలేక స్వీ
యతనువు నగ్ని వేలిచి తదంతికసీమకుఁ రాక ముందె బల్
చతురతఁ గౌఁగిలించి రతిసౌఖ్యము లొందెడుకోర్కి మీఱ దై
వతహరిణాక్షి యొక్కత జవంబునఁ జేరె సుమేరుకుంజమున్. 60

చ. నవనవ చారుతా ధృతు లనంతము గాఁగ నహర్దివంబు స్వ
ర విమలమందిరంబులఁ జిరంబు, సురాంగన గారవింప, ను
త్సవ సుఖజీవియైన యొకశౌర్యధనున్, భువిమీఁదఁ గూడ నా
ర్జవము దలిర్ప గీర్తి యను జవ్వని మెచ్చి భజించు నిచ్చలున్.

ఉ. ముమ్మరమౌ రణంబునను మూర్ఛిలి వీర కులాగ్రయాయి స్వ
ర్గమ్మునఁ గల్గు నిస్తుల సుఖంబు రుచిన్ గని యుద్ధభూమికిన్
గ్రమ్మఱఁ బోలు, నట్టు లది కా దనిరేని మ తేల యాతఁ డు
గ్రమ్మ రణమ్మకై వెడలి ప్రాణము గోల్పడు లబ్ధసంజ్ఞుఁడై. 62

తే. పగఱ ములుకుల మూర్ఛిల్లి పడిన వీరుఁ
దత్సఖుఁడు గొంచుఁబోయి సేదను దొలంచి
'వల' దనుచునుండఁగనె వాఁడు కలన నుఱికి
యీల్గె నప్పుడ లోకానువృత్తి యేమొ? 63

ఉ. దూరమునందు నిల్చి పగతుం డొకఁ డేసిన యొక్కకోలకే
దారిత వక్షులౌచు దరిదాపుల నిల్చిన వీరు లిద్దఱు
య్యారె! పరస్పరాశ్రయ బలాధికయుక్తిని నూర్ధ్వ కోటికిన్
జేరుటె కాద యొండొరుఁ ద్యజింపక చేరిరి నాకలోకమున్. 64

చ. ప్రదర కఠోర ఘాతములఁ గ్రచ్చఱ మూర్ఛితులైన శూరులన్
సదమలవంశ్యులన్ వధమొనర్పఁ దమిన్ గొను స్వీయులన్ దయా
స్పదుఁ డయి మానిపించి చెఱపట్టి సజీవముగాఁగఁ బట్టఁగా
మొదలిడె వీరుఁ డొక్కరుఁ డమోఘ యశోగ్రహణంబు చేఁదొకో.

—* రణరంగమందు బీభత్సము *—

చ. కర మరుదై పదార్కశలఁ గ్రాలెడు చందురు చంద మొందుచున్
గొఱఁతలు లేని వెల్లగొడుగుల్ రణభూమిని నెల్లతావులన్
విఱిగినకామ లొప్పఁగను బేర్మి యముండు భుజింపఁ బెట్టు సుం
దరమగు వెండిపళ్లెము లనన్ బడియుండె భయానకంబుగన్. 66

క. కోరిక తీఱన్ నెత్తురు
సారెకుఁ గొను మిత్తి కోఱసరణిని ముక్తా
హార మమరెఁ గుంకుమ సిం
గారముతో, గచ్చ దసు నికాయుల యెదలన్. 67

క. క్షితి పల్లంబుల నింపిన
క్షతజాసృ జ్నివహ మెల్లఁ గాలు నగరు గు
బ్బెత వలువ కావికై సం
భృతమౌ కౌసుంభజలము విధమునఁ బొదలెన్. 68

చ. ఇరువదియొక్కమాఱు పృథివీశ్వరులన్ వధియించి రాముఁ డ
బ్బురపు మడుంగు లైదిటిని బొల్పుగ నింపెను బెక్కునాళ్ల కే
డ్తైఱ మును రక్తనీరములఁ దెంపున నేఁడు రణాన రక్తశం
బరఝురు లెన్నొ యొక్కక్షణ మాత్రన పుట్టెను దొట్టి నద్దెసన్.

ఉ. ఏనుఁగుకాళ్ల శృంఖలము లెప్పుడు గట్టెడి తావు క్రిందుగా
జానగు నస్త్రనైపుణి లెసంగెడి ప్రోడలు వాఁడిముల్కులన్
బూని తెగంగ నేయఁ బదముల్ గన నొప్పెను, మేటి కూర్మముల్
గా, నట పాఱు తద్రుధిర కాండ నదీతట మధ్యభూమిలో. 70

ఉ. నెత్తుటియేఱలం జెలఁగు నీటి తరంగములందుఁ దమ్మిపూ
మొత్తములై వెలుంగు పరభూపతి యోధముఖంబు లెంతయున్
మత్త కరీంద్ర కర్ణయుగ మానిత చామరజాల మూడి హం
సోత్తమలీలలం దనరి యుజ్జ్వలమై కడుఁ దేలియాడెడిన్. 71

చ. అసువులు చన్నవారి పలలార్థము వచ్చిన పుల్గుగుంపు లా
కసమున మండలాకృతులుగా భ్రమియించుట దోఁచె నత్తఱిన్
బసగిల వాఁడికోలలను బల్మిని బాసిన ప్రాణపంచకం
బెసఁగుచు మూర్తి నొంది, మెయి నీక్షణ సేయుచుఁ గాచుచుండె నాన్

మ. రిపు రివ్వంచు నచేతనంబు లగు పత్త్రివ్యూహమున్ ఱెక్కలన్
దవుదవ్వందులనుండి వచ్చి నిశితోదంచన్ముఖాగ్రాళి ను
త్సవ మొప్పంగను ద్రావువీరుల యసృగ్జాలంబు ప్రాణాల్ మెయిన్
దవులన్ మున్నిపుడో తొఱంగ నసువుల్ ద్రావున్ సజీవంబులై.

ఉ. నిక్కపుసాహసంబు లవనిన్ బ్రకటించి గతించు జోదులన్
నక్కలు చేరి యాయపఘనంబులతోఁ దదనంత తేజముల్

గ్రక్కున(దిన్న హేతువున(గావలయున్ బెనుమంట మోములన్
నెక్కొన నార్చుచుండు నవి, నిచ్చలు భీకరమైన వైఖరిన్. 74

ఉ. పెక్కు లకోరు లంగముల వీడక నాటుట(బెద్దనిద్ర(గై
పెక్కిన వారి మాంసముల నెమ్మెయి(గ్రమింగ(గ పీలు లేమికిన్
నక్కలు పేర్చి యార్చి రసనం గల యింగలపుం గవోష్ణతన్
జక్క(గ(గాల్చి బాణముల(జయ్యన వెచ్చని మాంసముల్ దినున్

ఉ. లెక్కయ లేక పెల్చ(గబళించిన మాంసము జీర్ణమైన యా
నక్కలు. తద్రుజన్ గెడపనా; రుధిరంపుటరిష్ట మొం దొగిన్
గ్రుక్కలు వేసి యా(కటిని గోరుచు నెమ్ముల దుమ్ము పంచదా
రెక్కటి తెచ్చి జల్లుకొని యింపుగ ప్లీహము నంజి యార్చెడున్.

ఉ. దుందుభి మున్నుగా(గలుగు తోరపు వాద్యములందు నెత్తురుల్
బొం దగు నంచు నెంచి ముఖముల్ విదళించెను గృధ్రబృంద మా
చందము నేమి చెప్ప(హయసామజ యోధవ రాదిజీవులన్
విందుగ మ్రింగ(గా(దెలచు భీకర మృత్యుముఖంబులే యగున్.

ఉ. జీవులమేను లం దెస(గి ఛిన్నములైన తదంగ భాగముల్
ప్రోవులుప్రోవులై సమర భూమిపయిం బడ నద్ది యొప్పె రా
జీవభవుండు క్రమ్మఱ సృజింప(గ భిన్న విభిన్న దేహి రూ
పావయవంబు లుంచిన గృహంబును బోల్ప(గ(జాలి సారెకున్.

చ. ఉడుగని వేగసంపదల నొప్పుచు(బర్వెడు శత్రుసైన్యముల్
గడితపు శ్రీశు సైన్యము(గలంచెడి కోర్కుల(జేర, బల్నదుల్
కడలి మహోర్మి వేగము లలంప(గ వచ్చుట(బోలి యుద్ధ మి
వ్వడువున దోల యయ్యె నిరువైపు జయంబొ మఱొండొ దో(పమిన్.

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతంబైన
శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) ' మహాకావ్యంబున
ఉభయసేనల సమావేశము, తుములయుద్ధవర్ణనము,
గజ యుద్ధము, రణరంగమందు బీభత్సము ననెడు
అష్టాదశాశ్వాసము
సమాప్తము.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్రమాఘము

[శిశుపాలవధమహాకావ్యము.]

ఏకోనవింశాశ్వాసము.

—* ఉభయసేనల యుద్ధవర్ణనము *—

ఉ. ఏమ్మట, సంగరాటవిని భీకర శాత్రవ వేణుదారియై
పమ్మినతేజు రాజిలఁగ. బాణతనూజుఁడు వేణుదారి నా
మమ్ము గలాఁ డొకండు, నృపమండల భూజము లొండొకండు పై
రమ్మున రాయఁగా రవిలి రాలిన యగ్గివలెన్ బయల్పడెన్. 1

ఉ. మీఁదికిఁ బర్వు నయ్యలఘు మిక్కిలిదూరమునందు నుండి లో
కాద్భుత విక్ర మాంచితుఁ డటంచుఁ బ్రసిద్ధిని గాంచి మించి శో
భాదయి తాంగుఁడైన బలభద్రుఁడు చూచె మెఱుంగుఁజూపులన్
వే దరిఁ జేరు నేనుఁగును వేచి కనుంగొను సింగముంబలెన్. 2

ఉ. చూచినతోడనే బలుఁడు శూరరణంబుల గెల్చువాఁడు గం
డేచినవారి వంపఁగల యేపుగలాఁడు, గ జాజిపాండితీ
రోచిఁ జెలంగువాఁ డగుటఁ గ్రోధర సారుణనేత్ర దృష్టియై,
వే చనె వేణుదారిపయిఁ బెద్దరథం బొకఁ డెక్కి యుక్కునన్. 3

మ. కలుగున్ నామము తద్రథంబునకు నిర్ఘాతం బటంచున్ జగం
బుల; నద్దానికి యుక్తరీతిఁ బెలుచన్ మ్రోయున్ మహోగ్రాశనుల్
వలె, సర్వంసహ సర్వమున్ వడఁకిపోవన్ బిట్టుగా దోఁచు భీ
చలితం బౌనటు ప్రాణికోట్లు రథ మంచల్లిలఁ బర్వెత్తుచోన్. 4

ఉ. ఫో రొకపండు వంచుఁ దలపోసి యనేక జయాళి గొన్న యా
శూరుఁడు రాముఁ దీవ్రశర శూరత నొంచెను, రాముఁ డంత నా
గారి రయాన్వితంబు లసునట్టియలుంగులు బాణపుత్రుపై
సారెకు సారె కేసి బలుసంతస మొందుచు నార్చెఁ గెవ్వనన్. 5

చ. వెలుఁగులు మందగించు నెడ వేయివెలుంగులవాని తేరు దా
వలని నెఱింగి సూతుఁడు నభంబుపథంబున దక్షిణాశకున్
మలఁపెడురీతి పొమ్మసిలి మాసిన శౌర్యము తోడి వేణుదా
రి లఘుత సూతుఁ డొం డెడకు రేఁగెడి పోరుననుండి చేరిచెన్. 6

చ. అతులితమౌ ప్రభావము గలట్టి శినిప్రభు సేన సాల్వభూ
పతివరు సేనపైని బగపట్టి సమూలముగా వినాశ మం
చితగతి చేసి యందులకుఁ జెల్వుగ నిల్చిన తమ్మిపూవు సొం
పు తగుమొగంబులెత్తి ముదముల్ గని యార్చెను బేర్చి బిట్టుగన్.

ఉ. పేరికిఁ దగ్గయట్లు వెఱపించుచు నుల్మకుఁ దన్నుతేఁడు ది
గ్వారములన్ బ్రతాపము నఖండముగా వెలయించి భీకరా
కారత రేఁగుచున్ ద్రుముని గాఱియపెట్టు తదీయ పత్త్రిసం
ఘారము లెల్ల శౌర్య మనుమంటల బుగ్గిగఁ గాల్చెఁ జెచ్చెరన్. 8

ఉ. భూపతులందుఁ బెద్ద యని మ్రోసినపేర్గల యాపృథున్ "భవ
చ్చాపము కాల్పనే" యనుచు సాహస మొప్పఁగ రుక్మిభూపుఁ డా
క్షేపము సేయు నోటన "విగీతచరిత్రు ననున్ క్షమింపు మే
నోపను బోరికిన్ దొలఁగుచుంటి" నటంచును వేడెఁ గావఁగన్. 9

ఉ. ఆపగ లెన్నియేని రయమారఁగ నొక్కట నెత్తి రాఁగఁ దా
నాఁపగలేని వాఁడొకొ మహామహుఁడైన సముద్రుఁ డట్ల యెం
తో పగఁ బూని నల్దెసలనుండి యవాటుగఁ మీఁది కెత్తి రా
భూపతిసేన లెల్ల యదుపుంగవుఁడౌ స్మరుఁ డాఁపె నొక్కఁడే. 10

క. ఆప్రద్యుమ్నునిపై గుం,
పై ప్రథితాయస తనుత్రహారు లగుట న
బ్జప్రతిము లగుచు శూరులు
క్షిప్రగతి శరాశనులను జిమ్మిరి గిన్కన్. 11

క అధిగత నఖాంశు గుచ్ఛము
నధిరూఢ శిలీముఖంబు నయి దీర్ఘ కఠో
ర ధనుశ్శాఖము ప్రద్యు
మ్న ధరారుహ మిరవుకొనె రణక్షితియందున్. 12

చ. అరిజనకాలుఁ డాతఁడు భయంకర సంగరరంగభూమిలో
నరిది విహారముల్ సలుపు నప్పుడు, వంగి నమస్కరించు జో
దరిజనుఁ డైనఁ, జూచి, యభయం బిడి వాని బహూకరించు బ
ల్గరువము నొందువానిని నిలంబడఁ గూల్చును, జీల్చు గుండియల్.

ఉ. అంత నృపాలు రెల్లరు భయంపడి 'హా! జయలక్ష్మి వీఁ డిదే
బంతము పట్టి తీసికొని పాతెడి' నంచు దలంచి ముందు కా
లాంతకతుల్య బాణవిభు నాహవనాయకుఁ జేసి నిల్చినన్
గొంతుక నుత్తరించి ధరఁ గూలఁగఁ జేసెఁ గుమారుఁ డాతనిన్.

చ. పిదపఁ దదీయ సైన్యములు వేయువిధంబుల మాయ పన్ని పే
రదవద చేయఁగాఁ దొడఁగి యార్చుచు బిట్టుగ సంతసించి య
భ్యుదయముఁ జెందిన ట్లయిన ఘోరిరణక్షమ మైన విల్లు వాఁ
డదన ధరించి లాగి విశిఖావళి ముంచి గలంచె సేనలన్. 15

మ. అటు ప్రద్యుమ్నుఁడు విక్రమించి నిజబాహాటోపముం జూపి ప్ర
స్ఫుటమౌ నోజము నుత్తమౌజసుఁడు గోల్పోఁ జేసి, తన్నామ సం
ఘటితార్థమ్ము ననర్థవంతముగ వేగన్ సల్పి, నైజాంక సం
ఘటితార్థమ్ము యథార్థమై వెలయఁగా గావించి చేవల్ గనెన్. 16

క. ఆపిన్నవాని కోల్తల
నోపక దృప్తారిశూరు లొగిఁ దమవెన్నుల్
చూపి మఱి పోరుతావున
కేపగిదిని జేరఁ బో, రిఁకేలా పల్కుల్? 17

క. ఆపాపనిచేతం బర
భూపతులు నలంగి యెట్లొ ముక్తు లయి మదిన్
ప్రాపింత్రు విలక్షత్వ మిఁ
కేపట్ల విలక్షతను వహింపక శరముల్. 18

క. దేవర్షులు దేవతలున్
లేవన్ బులకాళి యొదల; లేఁ బ్రాయపుజో
దావడిఁ జూపు పరాక్రమ
షే వొగడిరి నింగినుండి యిలపైఁ గనుచున్. 19

క. దెస లెల్లం బరిమళముల్
బ్రసరింపఁగ వాడు లేని § బహుసుమమాలల్
బసివాడి కొసఁగె నాకస
మొసఁగె నతఁడు ప్రతిగ దాని § కురునిజ కీర్తుల్. 20

తే. గబ్బి ఛెబ్బుత్తిబొబ్బ లా§గుబ్బు కొనఁగ
నుబ్బునెడి వాఁడి గల జోదు§లబ్బలియుని
యుబ్బరపు దెబ్బలకు డింద§ మబ్బుగముల
గెబ్బి తత్కీర్తి దివిఁ గ్రమ్మ § నుబ్బుకొనుచు. 21

క. కేశాధికలోక మ్మయి ప్ర
కాశించెడి రణశిరము వి§కాసి, సుమాంకా
భ్యాశమ్మున సుమాంకం బగు
కేశాధికలోకు శిరముఁ § గ్రేణి యొనర్చెన్. 22

చ. విడువని యట్టి పట్టుదల § వింతగఁ బోరొనరించి యైన నా
బుడుతని విక్రమంబునకు § మొగ్గి నలంగిన సేనఁ జూచి యె
న్నఁడు నిటువంటి శౌర్యము క§నంగను లేదు వినంగ లే దటం
చుడిగిరి చేష్ట లెల్ల భయ§మొందుచు చూపఱమొత్త మత్తఱిన్.

ఉ. లావు గలాఁ డటంచు జయ§లక్ష్మి యిటుల్ గరిమంబు మీఱ నా
పూవిలుకానిఁ జేరఁగను § మున్ వరియించి వెలార్చు బల్‌రుషా
దేవియుఁ గావి యైన ముఖ§తీవ్రతఁ బూని త్యజించి వానిఁ జై
ద్యావనిజాని నానిముస§మంద కవుంగిటఁ జేర్చెఁ జేరువై. 24

చ. ఎగురఁగ నేర్చు నేర్పుగల § యేనుఁగుగున్న లనంగఁ జాలు నె
త్తు గలుగు గుఱ్ఱముల్ మొదలు § తోరపు నాల్గు రీతు లైన సే
న గరువ మొప్పఁగా నడువ § నవ్య జయంబు బొడఁగూర్చుకొంటకై
తగునటు రేఁగి, చేరి వసు§ధాపతి శూరత వైరిపైఁ బడెన్. 25

ఉ. కొండలవంటి విండులకుఁ § గూర్చి గుణంబుల లాఁగఁ బుట్టు ను
ద్దండపుఁ జండ టంకృతి వి§తానములే ఘన తూర్యరావమై
మెండుగ బోర్కొనంగ నుప§మింపఁగ నయ్యెను దండిదండు బ్ర
హ్మాండ లయ ప్రకాండ భుజి§తాంబుధి కాండపు గంతుతో[illegible]తన్.

సీ. ధనువు వీడుటకంటెఁ దనువు వీడుటె యను
వనుచుఁ బూనిక యోధు లలరుచుండఁ
గొండ పిండిగఁ గొట్టి యుండఁ జేసెప మంచు
దండు పరువడులం దవిలియుండ
నంగముల్ నఱుక వాఁడిం గందు మనుచుఁ గ
డంగి బిట్టురుకు కట్టారు లెసఁగ
హయహేషలను మించి యయలాభములఁ గూర్తు
రనుచుఁ దెల్పెడు శుభధ్వనులు నిగుడఁ
తే. గాలసర్పంబులను బోలు కత్తులాడ
నుక్కుజీరాల నలుపురం గొప్పు మీఱ
శమనునకుఁ దోడ్పడంగఁ బర్జను వెడలిన
తత్సహోదరి నాఁ దోఁచెఁ దవిలి సేన. 27

ఉ. బిట్టుగ సింహనాదముల పెంపు సెలంగుచునుండ గట్టురా
పట్టులఁ బోలు మత్తగజ వల్లభముల్ నడువంగ సేమముల్
దట్టములై యెసంగ రణతాండవ దీక్షలు మాటిమాటికిన్
దిట్టతనంబు గాంచిఁ గడు తీవ్రముగాఁ జనె సేన లయ్యెడన్. 28
క. నరపాలక వంశాగ్రే
సరులున్ గ్రొవ్వాఁడి ఖడ్గ జాలము ఝుళిపిం
చి రయమున రణాగ్రమునం
దరిగిరి ప్రభుభక్తి నికషమగు నావేళన్. 29
శా. శీతోష్ణాదుల లటన్న ద్వంద్వగణ మేసీమన్ లవంబైన సం
భూతిన్ బొందక యుండు, నెయ్యది సదామోదంబు సంధించి సం
ప్రీతిన్ గూరుచు నట్టి స్వర్గపురిహర్మ్య ద్వీధిన్ దగన్ గోర్కియే,
శాతాసిప్రభవుండు మెల్ల నిడఁ దర్జన్ యుద్ధరంగ స్థలిన్. 30
మ. ఉరువేగంబున శత్రుసంఘములపై నుద్రేకముం జూపి సం
గరరంగంబున జోదు లందఱును నుద్ఘాటించు రుద్దామ బా
హురయంబుల్ దయివాఱ; స్వీయజన మన్యోన్యంబు జన్యావనీ
స్ఫుదదాస్యంబున నిల్వ, జాను రయవిస్ఫూర్తిన్ జయింత్రయ్యెడన్

తే. పరులమానము సురుఁగ బంధుర మదేభ-
తత మయిన యారణాన సోత్సాహ సింహ-
నాదములు రేఁగ నిర్వహాణ ప్రభూత
భార మాసైనికులపయిఁ బడెను మీఁటి. 32

ఉ. కొండలవంటి యేనుఁగులు గూడి రయంబునఁ బర్వు వెట్టుచు
ద్దండరవంబు సేయ, భటతండము లొక్కట సింహనాదముల్
మెండుగ సేయు, చోజమున మించఁగ దండు చలంబు నూని బ్ర
హ్మాండము నిండు క్రోధరసమావహిలంగఁ జెలంగెఁ బొంగుచున్.

చ. పిడికిటఁ బట్టఁగా నిముడు విశ్రుత మధ్యము లొప్పి యెన్నఁడున్
జెడని సువృత్త సంపదలఁ జెల్వము గాంచు ధనుర్లతాళి, నె
క్కుడుబలిమిన్ రయం బొనరఁ గొప్ప దృఢంబుగఁ గట్టి యబ్బురం
పడఁ బడుచుం దనంపు గరువంబున జోదులు లాఁగ మ్రోఁగెడిన్.

క. కరుల చిఱుగంటలన్ గిం
గురు వుట్ట రణంపు గోలకున్ బలమిడెఁ, ద
త్కరముల తుంపురు లడఁచె స
మరంబులను రేఁగు దుమ్ము మబ్బుల నెల్లన్. 35

క. అభినవ శృంగార రస
ప్రభము లగు కరుల్ రణాగ్రభాగమున లసత్
ప్రభ గలుగ రోషసంభ్రమ
విభూషణము దనర రౌద్రవృత్తిఁ జరించున్. 36

—: చిత్ర యుద్ధ వర్ణనము :—

క. తొలిసత్కృతు లుపకారం
బుల నొందన కాల్బల మ్మపుడు విశ్వాసం
బుల సుంత యెదలఁ దలఁచి స్వ
విలయభయంబులను వీడి వెసఁబోరి రనిన్. 37

ఉ. గాటపు నారిదెబ్బలకుఁ గాంచెడు తొగ్గల చేతు లొను బల్
వాటపుఁగొమ్మ, లొదురు చలంటున విల్గొనువారు చెట్లుగాన్
నేటగు నమ్ములన్ బొదులు నిక్కము పాములు తొఱ్ఱ లొను ఘో
రాటవియే యగున్ గద రణాంగణ మెన్నిట నెన్ని చూచినన్. 38

మ. రయవిక్రాంతుల నెల్లరన్ గెలిచి చిత్రాయోధనంబందు, దు
ర్జయ శౌర్యాంచితు లెల్లరుం మిగుల సాంద్రంబై విరాజిల్ల, ని
ర్భయ చిత్తంబలరంగఁ జైద్య ధరణీపాలామితానీక సం
చయముల్, చేరఁగవచ్చె నచ్చట విపక్షప్రాజ్యసైన్యంబులన్. 39

మ. కుతలంబందునఁ బేరుగాంచినలసద్గోమూత్రికా చక్రబం
ధతతుల్ మున్నగు చిత్రబంధముల నందంబై మహాకావ్యసం
తతిబోలెన్ గడు బింకమై యలరె నానావ్యూహ సంపన్నమై
తత చైద్యావనినాధ సేనలు మహాదర్పోన్నతిన్ జూపుచున్. 40

—: శ్రీ యాదవసేనలు శిశుపాలునిసేనలతోఁ దలపడి పోరుట :—

ఉ. కోరిక మీఱఁ బోరు లొడఁగూడునొయెన్నఁ డటంచు సారెకున్
సారెకు నుమ్మలించు యదునాధులు లోకుల శ్లాఘ గన్నబల్
శూరులు గల్గుసేన, సొగసుల్ దయివారఁగ వెంట రాఁ బగల్
దీఱఁగఁ బోరు సల్పుటకు ధీరతఁ జేరిరి శత్రుసేనలన్. 41

సీ. అద్రిసన్నిభమైన యాకృతుల దురవ
గాహమై యొప్పెడు గజచయంబు
విక్రమోదయ వినిర్భీక సైనికపాళి
వెలయఁ గూర్చెడు పెద్దకలకలంబు
నేను బోరుదు వీనితో నని విరియించి
ప్రతివీరుతోఁ బోరు భటపటలము
నడ్డేమి లేక దిగంతరాళములందు
సరవిగా జరుగు సంచారములును

తే. గలిగి, తిరుగాడు జనముల నలరి పొడుపు
నొంద యదుసేన విస్తృతి నొప్పు పరబ
లమునఁ జొచ్చెను నరసమూహముల నెసఁగు
దీర్ఘ రథ్య నృపాలు విస్తృతపథమటు. 42

తే. వేగముల నొప్పి తోఁకల విప్పు దనరి
ఘోరశల్యాయుధాలు మయూరములను
బోలి నాగాలపైఁ బడి లీలఁ బ్రాణ
చయముల హరించెఁ జయ్యన సమరమందు. 43

ప్రమాణివృత్తము – గోమూత్రికాబంధము :

స్వనప్రభావ సారమై
దనర్చు దండు దారమై
జనస్సభాప్తి సారెమై
దనర్చు దంతి దానమై. 44

తే. ముందుగా సాగి నృత్య మింపొందఁజేసి
హృదయసంశుద్ధి నొప్పారి యెసఁగునటులఁ
దనర సంగర మాలాప తతులఁ జెలఁగు
గానమును బోలి మిగుల జగానమనును. 45

తే. మండలాగ్రంబుచే రిపు మండలంబు
ఖండనం బొనరించు నుద్దండ భండ
నుం డొకండు ఘటుండు భూమండలాగ్ర
మున యశము పర్వ ననవద్యతను వహించె. 46

చ. వలతితనంబుతోడఁ బరివారమునందు నణంగి యుండి య
వ్వల నరులన్ వధింపఁగఁ జివాలున నొక్కక్షణంబునందె యు
జ్వల వలమాన తేజము లెసంగఁగ రోషమునన్ గృపాణి యొం
డలఘుఁడు దాను ఖడ్గము బయల్పడి యాడుచు నాడఁజేసెడిన్. 47

చ. మఱి యొకవీరుఁ డంత లసమాన విలాస కళా విశేష సం
భరితము నొక్క వాఁడికరవాలము గైకొని భీకరాకృతిన్
వరలుచు వీరనృత్యము లొనర్చుచు ఘోర పయోధి విస్తృతి
స్ఫురిత విపక్ష సైన్యముల స్రుక్కఁగఁజేసెఁ గలంచి బిట్టుగన్.

ఉ. పాయనివాఁడి గల్గు కరవాలముఁ గేలను బూని త్రిప్పుచున్
స్వీయుల వేవురన్ మనిచి, వేవు రరాతుల మస్తకంబులన్
గోయఁగ వేయిలోపల నొకొండు కబంధము తద్ద నృత్యమున్
జేయఁగఁ జూచి హర్షమునఁ జేసెను దా నొకజోదు నృత్యమున్.

గాఢ శస్త్రప్రణాళ్యలంకరణ భూషి
తుం డగుచు యుద్ధభూమి యోధుం డొకండు
[illegible]టి నలంకరణ భూషితుండయి కని
పించెడి దశాననుని దలపించుచుండె. 50

క. వైరిని వధించుతఱి భి
న్నోరుయుగళుఁ డగుచు నెత్తురురలుచునుండన్
శూరుఁ డొకం "డరుణుండు" న
నూరుఁడు నను రెండుపేళ్ల కుక్తుం డయ్యెన్. 51

క. జలధివలెఁ బొంగు నప్పెను
కలన మహోమహుఁ డొకండు కడుభీమత్వం
బలవడ వెలువడె, దక్షుని
యలఘుమఖము గెడప వెడలు హరుకోప మటుల్. 52

క. వైరుల కత్తులఁ గాల్వారు
దారిత కరవాలు లగుట దరికొను కినుకన్
గోఱల గ్రుచ్చిరి పగతురఁ
దారిత కర వాలమగు మదద్విపము లటుల్. 53

క. హత్తిగముల నఱికిన వాల్
గత్తులు నలువంక మెఱయు కదనము జరుగన్
జిత్తమున భయము నొందఁడ
యొత్తిలఁడు రణోర్వినుండి యొక్కండేనిన్. 54

ఉ. "స్వామిఋణంబు తీర్పకయ చత్తుమె" యంచును సత్కృతుల్ భట
గ్రామణు లాజిఁ బ్రాణములు గాచుకొనన్ దలకో; నసత్కృతుల్
"స్వామి యుపేక్ష యేల సలుపన్వలె మ" మ్మని రోష మూని సం
గ్రామమునందు గడ్డిపరకన్వలె వీడిరి ప్రాణవాయువుల్. 55

ఉ. సంగరభూవిహార మరిఁజంపుట, కోపము దుర్దమౌజమున్
మంగళభూషలై తనరు మానిత శూరజనాళికిన్ యశో
భంగము గల్గ నట్టి సదుపాయము లెన్నిటి నెన్ని చూచినన్
సంగర భూమికిన్ దను వొసంగుటకంటె మఱొండు కల్గునే? 56

చ. పదను చెలంగుటన్ బరిభవం బొకనాఁడును బొందకుండి యా
స్పదమయి సత్ఫలంబునకుఁ బ్రౌఢిమఁ గాంచిన లోహశక్తి నో
యదనను శాక్తికుల్ విడచిరంతియు కాని యొకింతయున్ దురా
సదమగు నైజదేహ గతశక్తిని వీడ రరాతిభీకరుల్. 57

[illegible]

ఉ. శూరజనాగ్రయాయి యయి శోభిలు భూపవితాన ముక్కునన్
వైరివనీ దవాగ్ని నిజ బాహుపటుత్వము చూపి పోరుచో
భీరువులై యనిన్ విడిచి వీఁగిన శత్రుల వీడి యన్యులన్
జేరి వధింత్రు దివ్యజన చిత్తము లచ్చెరువొంద నత్తఱిన్. 58

తే. త్రిణత మైన విండ్లు గుణతతి నమ్ములన్
ఫలము నందుఁగాకఁ బట్టి లాఁగి
విడుచుచుండె విటుల వేశ్యలు గుణశక్తి
లాఁగి విడుచునటు ఫలంబు ముట్ట. 59

క. ఓజోర్థ్యములు మెఱయఁగఁ
దేజులు బాణముల్ వింత తెంపున ననిలో
రాజిలు చయ్యిరు దెఱఁగుల
వాజుల్ఁ జొఱఁబాఱె వైరి బల మధ్యమునన్. 60

చ. ఫలము పురస్కరించుకొని వారక లోకమునన్ బ్రశంసలన్
వెలసిన మేలిపక్షముల నేత్రము గాంచిన మార్గణౌఘ ము
జ్జ్వల కృత పుంఖతల్ దనర సర్వ ధరాధిప మౌళి సన్నిధిన్
వలగొని చేరి సంతసిలె వారము వారము లక్ష లబ్ధి చేన్. 61

చ. సమరతలంబుఁ జేరు పరసైన్యములందు నిశాతబాణ సం
ఘములు విహారముల్ సలుపఁగాఁ దనవింటను నేసి కార్ముకో
త్తముఁ దగుకాలుబం బొకఁ డుదారరణం బొనరించుచున్ జపా
సుమసమ శోణభాన మగు శోణితమున్ బఱవంగఁజేసెఁ దాన్. 62

—: గజ యుద్ధ వర్ణనము :—

క. పోరంగోరి కరిద్వయి
దూరంబుననుండి వచ్చి తొడరం బోవన్.
వారణకుణపము నడుమ న
యారె! వరండక విధాన నడ్డె నిలిచెన్. 63

చ. భయము జనింపఁ దిమ్మరుసు భారము మోయును భిత్తిఁ బోలు భీ
గయికొన, వింతయున్, భువికి గాటపుబర్వగు భూరిసీర వో
దయ ఘననీలకాంతులను దాల్చును భేరులఁ బోలి ఘీంకృతుల్
నియతి వొసఁగు నాగము లనిన్ వడిఁ బోరునొకం డొకంటితో. 64

చ. అసి న్నున్నవాయి గాయపడి హస్తములూడఁగ వాఁడికొమ్ములన్
గసిఁగొని పోరి మత్తగజకాండము వింత విహస్తతాభరం
బెసఁగఁగ దీప్తినొందు; మఱియెయ్యెడఁ గయ్యమునందు దంతముల్
బసచెడి యంత మొంది,ననుబర్వు విహస్తత వాని కెయ్యెడన్. 65

చ. కరముల రెంటఁ జాకి యుదకన్ వసనంబుననుండి నీరముల్
దొరలెడునట్లు లొండొకటి దొంతులు తొండము లెత్తి చాల ము
ష్కరమున, మొత్తఁగా మదనికాయము కాయములం దొఱంగి పె
న్వరదలుగా స్రవింపఁగ నవారత ముక్కున నిక్కె నేనుఁగుల్. 66

ఉ. అమ్మొయి ఘోర వారణరణాంగణమందు మడుంగు గట్టి చి
త్రమ్ముగ సారవ ద్వీప విరాజిత దానజలమ్ము నిల్వ, మ
ధ్యమ్మున నిల్చి కొండొక మదావళరాజ మొగిన్ గలంచె గ
ర్వమ్ములు ముమ్మరింప శతపత్త్రిములన్ జలపట్టు లాగుచున్.

ఉ. దానకళా నిదాన కరధన్య వదాన్యుఁడిభాన్వ యాబ్ధి సం
తానకుజాధిరాజు బహుదారుణ శాత శరాహతిన్ గటా!
పూనెను బెద్దనిద్ర రణభూమి నటం చళికాంత లేకమై
దీనరవాళి నేడ్చిరి, గతించెను సాది విషాదియై వెసన్. 68

చ. రదములు శూన్యమైనఁ గడురక్తము నోట ధరించు దంతు ల
భ్యుదయముఁ జెందు నంతకుని భూరి శుభాస్పద చారు శయ్య యౌ
కదనతలంబునందుఁ గనఁగాఁదగె నెత్తురు పొట్టనిండఁ గ్రో
లి దగలు దీర్చుకొంచు బవళించి చలింపని నల్లులో యనన్. 69

సీ. గెలుపొ? యచ్చరకన్నె వలపొ? గైకొందు నం
చును నూట లూఱు నాతనికి ముదము
ప్రాణమ్ము బెల్లంబు కంటెఁ దీఁ పని యెంచు
పిఱికిపందకును హృద్విదళనంబు
"జయము నాపా; లపజయము నీపా" లని
కోరు వీరున కిష్టపూరణంబు
చచ్చి చంపుట లొకమెచ్చె? యంచు నసహ్య
పడు జోదునకు మెడఁబట్టి త్రోపు

తే. నొసఁగి రవణిల్లు ఖండనక్షముపమ లేక
యతిభయంకరమై వితర్కితాసురత్వ
మూర్తి యగు నని జేరి, యక్షమోఘబలులు
పోరిధరఁగూలి సుర భూయక్షమును వహింత్రు. 70

మ. తిలమాత్రంబును సందులేని పగిదిన్ దేదీప్యమానంబుగా
నలఘు క్రూరత రాయుధాహతులఁ గాయం బెల్ల దీపింప బ
ల్విలు నమ్ముల్ కరవాలముల్ గొని మహావీరుం డొకం డంత ని
స్తుల పాండిత్యముఁ జూపి స్వర్గసుఖముల్ చూఱల్ గొనెన్ లోభియై.

తే. అనుపమంబైన యాసమరాంగణము ని
పాతిత స్వామి మాతుల భ్రాతృయుత సు
హృత్పితృవ్యం బగుట ధీరు లెంచినారు
పాణినిమహర్షి రచిత శబ్దభూతముగ. 72

ఉ. కన్నుల దూరవస్తువులు గన్గొనఁగాఁ బ్రతిరోధమై ధరన్
మిన్ను గ్రసించు ధూళిపతి మేదుర సాంధ్య పయోద మాలికా
సన్నిభ రక్తనిర్ఝరుల సంహతి మున్గి శమించి పోవఁగాఁ
గన్నన బోరొనర్పఁ గుతుకంబుదయించెను వీరకోటికిన్. 73

తే. కరము విదళితమైన పుష్కరచయంబు
చెవరిపడు శంఖములుఁ దేలి కదలుపత్త్రి
రథములుం దయివారఁగా రక్తనదులు
కొల్లలై పాఱె సంగర క్షోణియందు. 74

తే. వాఁడిములకుల పోటుల వరవ లగుచు
పాఱు నెత్తురు జీవజవంబు గొనఁగ
వీరతతి మజ్జ రక్త నవీన భోజ్య
సమితి విందిడె రక్షః పిశాచములకు. 75

క. జ్యారహితము లగువింట్ల ను
దారములగు రక్తబహుళశతహ్రదముల నా
ఏదాకసన మపు డొ
ప్పారెను ధారాధ రోచ్చయము చందమునన్. 76

ఉ. చుట్టము లయ్యెవిన్ వదియు ౹ చోటను బందుగు లల్లవారివిన్
జుట్టి, యనేకరీతులను ౹ శోకవర్ధంబులఁ జేయుగోల మిన్
ముట్టెను; దొల్లి గంటలను ౹ మ్రోసెడి యేనుఁగు పీనుగైన య
ప్పట్టున, నెట్టిసద్దు కను ౹ పట్టదు, భీతివిగూర్చె రెండునున్ 77
ఉ. లోకులప్రాణముల్ రణము ౹ లో నునుఁబిండిగఁ గొట్ట మిత్తి తాఁ
గైకొని, కార్యసిద్ధి పెసఁ ౹ గాఁగనె పీడిన యట్టి తోఁకలున్
రోఁకళు లివ్వియే యని ని౹రూఢిగఁ జెప్పఁగవచ్చు నాజిఁబెన్
బాఁకుల నేలఁ గూలినయి౹భంబుల దేహములున్ రథంబులున్ 78
క. తన్నొక్కవిఁ దక్కఁగఁ దన
కున్న వజీర్లను జయించి ౹ యుబ్బెడు పగఱన్
జిన్నతన మొంది యభిమా
నోన్నతి నోడించి [illegible] ౹ [illegible] 79

—: శ్రీకృష్ణుఁడు యుద్ధమున శత్రుసేనలఁ దునుమాడుట :—

సీ. వేల్పురా విలుపజ్జ ౹ వ్రేల్ మెఱుంగుంబోలె
నెదకెంపు వొరయు ప౹యిండిపటము
తూఁడు గల్గని తమ్మి ౹ దొరయు నెమ్మొగముపైఁ
గమ్మతావులకునై ౹ గ్రమ్ము తేంట్లు
తబిసితేఁడులను గ్రొం౹దలిరుఁబోఁడులు నర్దిఁ
జొక్కి కౌఁగిలి గోరు ౹ సోయగంబు
లెక్కఁ పెట్టఁగరావి ౹ చక్కఁదనంబుల
కిక్కయై వెలుఁగొంది ౹ యెసఁగు శీవి
తే. మున్నుగా నెన్నఁ దెలుఁగని ౹ వన్నెఁ గన్న
తన్నుఁ గామించి క్రేఁగంటి ౹ తళుకు లొలికి
విజయలక్ష్మి కెంగే లంటి ౹ వెంట రాఁగ
ర్తి విస్ఫూర్తి శ్రీకృష్ణ ౹ మూర్తి వెలసె. 80
సీ. నింగి చుక్కలకన్న ౹ నేడైన రతనాల
పలుదెఱంగుల సిరి ౹ పరిఢవిల్ల
ముజ్జగంబుఁ గరంబు ౹ బుజ్జగించెడు బొజ్జ
షలుచనయ్యును బ్రభా౹వమున మించ

ర్వ విశ్వాంత సంవిదిత తేజశ్ఛటా
వ్యాప్తి స్ఫురద్వైభవం బెలర్ప
వెలసి దా నన్నింట వెలయించు నునుమేలి
డాలు కాళిమ మిక్కుటమ్ము గాఁగ
తే. భవము భవదుఃఖమును నింత పాటి గనక
సర్వభవ పాత రక్షణ శక్తి దనరి
గరుడి నెక్కి వినిర్భీక ఘనత కెక్కి
ద్వారకానాయకుఁడు హరి దారసిల్లె. 81
తే. అతవి ప్రాంతంబు గోరి శుభాళ దవులు
పరులు, కృతయోగభరులు సంప్రాప్తి నిశ్చ
యాంతరులు త్యక్త నైజదేహాభిమాన
భరులుగాంచిరి వాని దిగ్భ్రమితు లగుచు. 82
సీ. అల సుధాంభోధి మహాన్వయంబునఁ బుట్టి
యాభిజాత్యైశ్వర్య మందు నెవతె ?
సీమంతినీ జన శ్రేణీ మణీమాల
యనఁగఁ గీరితిదావు లెనసె నెవతె ?
అలరులజోదుఁ గన్నమ్మ యంచుఁ బ్రసిద్ధ
సౌందర్యవతియై యెసంగు నెవతె ?
లాలితబహుగుణో ల్లసితానవద్య సీ
మాభిరామతఁ జెలువందె నెవతె?
తే. యట్టి సిరి గబ్బిగుబ్బబో టంటుప్రోడ
పాపములఁ బాపెఁ దనకలు వారి నరసి
మేలుమందు స్థిరారోగ్య మేల నీయ
కుండురోగికి వెగటైయె యుండుఁగాక. 83
చ. అనులను బెక్కుచేసి విజయంబులఁ గాంచిన మేటిశూరులున్
దనువుల వీడి కయ్యమునఁ దాము దివంబును జేరి యందు నీ
యన పెఱవారికిన్ బ్రణతుఁడౌట యెఱుంగఁ డటంచుఁ బల్కఁ, ధా
త్రిని నిఁక వానిఁ బోర నెదిరించెడి పాటి మగండు గల్గునే ? 84
చ. ఉరుతర కార్యదీక్షల నియోగముఁ జేయు ప్రభూత్తముండు ని
ర్భర బహుసార చారు గుణ భాసుర కార్ముకరత్నమున్ సదా

విరళ మహః ప్రభావ సమ § వేత కరంబున భూరి గౌర వో
త్కరము సెలంగఁజాల ప్రణ§తమ్ముగఁ గూర్పఁగ నేర్పు ప్రాణమై.

క. ములుకుల సుపరుష్కమ్ముల
నలరు గుణముతోడఁ గూర్చి § యాకర్షింపన్
వెలయు బలునాదు పగతుర
బలముల సుపరుషమ యగుచు § బలియన్ బలియున్. 86

క. పశ్చా త్కృత నరులం బలెఁ
బశ్చాత్కృత సార బాణ § పటలములోనన్
నిశ్చిత గుణమును గను నది
యాశ్చర్యమె కృష్ణ కర్ణ § మనిశము చేరన్. 87

మ. తొలి మత్స్యాధిక దేహముల్ వడసి తా§దుష్టారులం జంపి వే
ద లసన్మార్గ చరిష్ణు లోకులకు మం§దారంబయై కోర్కులన్
వెలయంగా నిడి వన్నెకెక్కు పరమున్ § నిష్పాపు లక్ష్మీపతిన్
ములుకుల్ గాఁడఁగ నేసి యేసి కడు బెం§పుం గాంత్రు వైరుల్ వెసన్.

గీ. పక్షమును జెంది, క్రొవ్వాఁడిఁ § బరఁగి, భీమ
వినదముల నొప్పి, మర్మభే§దన పటుత్వ
మలర నెల్లెడ వ్యాపించు § నహితగణము
నిశితవిశిఖంబులం బద్మ § నేత్రుఁ డేసె. 89

గీ. వర శరాసన కేతన § స్ఫురిత మగుచు
శరపరంపర లొక్కటఁ § గురిసి కురిసి
కృష్ణ కైతవ జలదంబు § వృద్ధి పొంది
నీలనీలాంచితం బయి § నెటు గనును. 90

గీ. తెఱపి లేకుండ నలుఁగులఁ § బఱపువేళ
వింటనే కాదు సుడిఁబెట్టు § దంట యగుచు
తమ్మికంటి విజృంభించి § దాయ లైన
యెల్లరను సుళ్ళనుంబెట్టు § యుల్లసిల్లు. 91

సీ. లోకత్రయాంతర § ప్రాకకపైక విహార
ధీరమౌ నేదేవు § దృగ్యుగంబు

నళిని ఫాలకమును x గలభాషణమ్మునై
యేవేల్పు నెమ్మొగ x మ్మింపు గనును
నిర్జితాంతఃకల x హార్జిత పాపాప
నోదనం బే పావ x నువిహృదయము
నీల నీరదబృంద x నిర్జరేశ్వరరత్న
నీలిమాంచిత మేకృ x పాళు మేను
తే. తొల్లి భూదేవి దుఃఖాబ్ధిఁ x దొరలి మునుఁగు
నట్టి దురవస్థఁ గనిపెట్టి x యిట్టెపట్టి
పంటికొన నిల్పి వెసఁ దన x పట్టమహిషిఁ
జేసె నేదక్షుఁ డాయశ x శ్శ్రీకుఁ డితఁడె. 92

క. దానవుల స్థూలలక్ష్యత
గాని, శరాసనమునందుఁ x గలుగని కతనన్
బూని పరిహరించు వైరిక
నివికలం దప్పు కతఁడు x నిడుకోలలచేన్. 93

క. వరదుఁడు వివరవిరహితుం
డరి బలవారకుఁడు వారి x దారావుండున్
వరవీరుఁ డుర్వారా గత
తరణియు నగుహరి యరాతి x తతిఁబరిహరించెన్. 94

గీ. వాసుదేవీయ మైన చా x పంబు తీసెఁ
బగఱప్రాణాలు శరపరం x పరలు నేసి,
యనిన నింతె? సజీవమ్మె x స్వాన్యధను లె
దేవి యొప్పార సహియింప x లేనిదకద. 95

సీ. పుట్టు వొందక స్వయం x భూప్రసిద్ధాఖ్య ము
జ్జగములం దెల్లెడ x జరుగువాఁడు
కాలంబునకు మీఁది x కాలంబును నెఱింగి
తుది యెఱుంగక యెప్డు x దోఁచువాఁడు
నఖిలమ్ము తా నయి x యలరుచుండుటఁజేసి
మనమున భయ మెప్డు x గననివాఁడు
సంవిదాకారుఁడై x స్వచ్ఛతావాప్తిర
జోగుణంపుఁ దలంపు x చొరనివాఁడు.

తే. నజుఁడు నరజుఁడు, నజరుం డు దారతేజు
లవు పగఱఁ ద్రుంచు బలము నార్జనమువాఁడు
స్థిరతరుఁడు నైన హరి రణా జిరమునందు
రాజరాజిని బరిమార్చి తేజరిల్లె. 96

గీ. గర్వితారాతి పాంత యౌ కమలనాభు
నంపలు విరోధిరుధిరమ్ము లాస్వదించి,
భువనములఁ గాచి "పా" ధాతు వునకుఁ గలుగు
నర్థములు రెంటి నొందె నాహవమునందు. 97

సీ. దుష్టశిక్షార్థమై శిష్టరక్షార్థమై
యవతారముల నందు నట్టిప్రోడ
దంతిఘటా దాన దక్ష కరామోఘ
పాండితీ మండన భాసురుండు
నాకకోటి సూర్యుల చకచ్చక ద్యుతులతోఁ
బదునాల్గు భువనాలఁ బరఁగు వెలుఁగు
బహు కర్కశావనీ పతులతోడి రణాల
నతికర్కశుం డయి యమరువాఁడు

తే. నైన హరి పద్మమృదుపాణి నమ్మువిల్లు
పట్టి రణభూమి విహరించి పగఱనెల్ల
యాతనలఁ బొందఁజేయుచు నడుగడుగున
వెఱఁగుపడఁ జేసి కలఁచుచు విక్రమించె. 98

ఉ. భూమిభరమ్ము దీర్పుటకుఁ బుట్టిన యాజగజెట్టి మెట్టి యు
ద్దామ రణోజ్జ్వలైక వసుధాస్థలిపైన యఖర్వ మంగళ
శ్రీమహి తాత్మపాదము, నశేష రిపూత్కరముల్ వధించి త
ద్భూమిభరమ్ముఁ దీర్చు నల పోటరి, మేటిశవాల కోటిపే. 99

సీ. పూతాష్టమహిషీ ప్రమోదసంధాత; యా
తత భీరుతా దరిద్రాణ భూమి
దాన నిర్జిత పయోద క్షపాకరవార్ధి
ధీరతా ధూత సుమేరుశిఖరి

సర్వదేశ ప్రతిష్ఠా కేతుభూతుండు
సాధుజ నాతిసౌ § జన్యసీమ
యహిత జనక్షయోద్యత కాలకూటంబు
భక్తజ నావన § వజ్రకవచ
తే. మగు మురారాతి దూరంబు § నందునుండి
శత్రువనునట్టి యెండుకా § ష్ఠముల నిట్టె
ముట్టకయె తున్కతున్కగాఁ § గొట్టఁ గలుగు
నట్టివాఁ; డాతని నెదుర్ప § నట్టిఁ డెవఁడు ? 100
గీ. మున్ను రామావతారాన § ములికి నొకట
సప్తతాళ ద్రుమముల నొక్క § సారి గూల్చెఁ
గృష్ణరూపాన నేఁడు దు § ర్వృత్సహస్ర
ములనె యొకపాటి దైన తూ § పునను గూల్చె 101
ఉ. శూరుఁడు వైరిఁ జక్కడఁచు § చొప్పులఁ గూర్మిరుఁడు వార్ధికన్యకా
చారు కరాంబుజ గ్రహణ § చాతురిధీరుఁడు యాదవాన్వయో
దారుఁడు శౌరి వైరి జన § తాఘనమస్తక కోటి నాశు గా
సారముచేత బోరున రణ § స్థలిఁ గూలఁగ వేసె హేలఁగాన్. 102
చ. అరయ మనోహరాఖ్య కగు § నట్టిది యెల్లమనోవిలగ్నమై
పరఁగును గాని యాదవనృ § పాలుని శాతశరమ్ము లాజిలో
గరువము నొందు శాత్రవ ని § కాయముపట్ల మనోహరంబులై
వఱలుచె కాక వక్షముల § వ్రస్సి చనున్ బగ ప్రస్ఫుటంబుగా 103
చ. శరములఁ జెక్కియున్న ముర § సంహరు నామలిపిన్ బవిత్రితల్
దఱుఁగునొ యంచుఁ దద్విశిఖ § తండము లెల్ల విరోధి కంఠముల్
దరుగుచుఁ గేవ లాసుతతిఁ § దాము హరించియు నెత్తు రింతయున్
బొరయక నిల్చి యవ్వలికిఁ § బోవు రయంబున నామహాజిలో. 104
ఉ. జీవనంబుతోడ రణ § సీమకుఁ బోయెడు యోధసార్ధులన్
జీవనంబు దోఁచికొని § చెచ్చెర నచ్చటఁ బర్వి మాయమౌ
గ్రావ కఠోరమైన యదు § రాడ్విశిఖ ప్రతతుల్ రణాటవిన్
ద్రోవలు గొటునట్టి గడి § దొంగలుగా యవి యెంచి చూచినన్ 105

క. కేతువులున్ శరములును బ్రి
ఘాతములై వెలయ ఘోర ఘుగఁబోరు తఱిన్
ఖ్యాతి గల పగఱ రుధిరా
పాతంబులఁదడిపె జినుఁడు ప్రధనాంగణముల్ 106

ఉ. శూన్యము నిష్క్రియంబును విశుద్ధమునౌ గగనంబు నందు రా
జన్య శిరో విరాజి పద సారసుఁ డౌ హరి యేయు పత్త్రులున్
శూన్యము నిష్క్రియంబును విశుద్ధమునౌ పరసైన్యమందుసా
మాన్యగతిన్ బతత్త్రిలును మాంసముఖంబులతోడఁ బర్వెడున్ 107

సీ. యజ్ఞదానాది క్రియాపుణ్యచరితుల
కోగి సత్ఫలం బిడు నొక్కకరము
సాధుసంతాన హింసాదుష్టకర్ముల
కురు దుఃఖఫల మిడు నొక్కకరము
ఎలఘు భక్తాగ్రేసరులకుఁ బవిత్రతల్
మక్కువతో నిచ్చు నొక్కకరము
వేద నిషిద్ధ క్రియా దోష నిరతుల
సుర్రిక్కించు నరకాన నొక్కకరము
గీ. నేకగతి దాతకు నదాత కిచ్చుకరము
నిఖిలము గ్రసించు ఖలుల ఖండించివైచు
నచ్యుతుం డట్టి బహువిధ మగుకరముల
దురమున వధించురిపుల నంపఱనుముంచు. 108

గీ. హృదయ విక్షతులన్ జనియించి, కుంభి
కుంభముల నురోజముల నొక్కొటను దడిపి;
పాఱునటు చేసె శౌరి సపత్నులయుఁద
దీయపత్నుల యశ్రునదీ శతంబు. 109

గీ. భవ్యమతి, సదా మదబల ప్రియగతి, స
ముద్ధృత రసుండు నురు విక్రమౌజసుండు
నైన యాహరి రెండవ హరిని బోలి
శ్రీయుతుం డౌచుఁ గడుఁ బ్రకాశించె నపుడు. 110

క. హరి నొక్కరునే కవి యి
ప్పరుగా ముప్పురుగ నల్వురుగ నెన్నుచు సం
గరమున భయవిభ్రాంతిన్
బరబలములు గాంచె నంతఁ బంచత్వంబున్. 111

క. నిరతాలంకృతుఁ డిటు దై
వ రచిత జయగాథ చెలఁగు బవరములందున్
బరతేజం బుడివోవఁగఁ
జరించెఁ దనతేజ మొప్ప జలధితటమునన్. 112

చ. అరివధ రూప మైన పతి యావతి నిర్వహణం బొనర్చి తా
చ్ఛరము లధోముఖంబు లయి చయ్యనఁ బృథ్వి నొచ్చి నట్లయోఁ
బరజన మధ్యమందుఁ దమ భర్తయ చిమ్మ నధోముఖమ్ముగా
కరయ మఱొక్కవృత్తి యెటు లబ్బు విశుద్ధిగలట్టి వారికేన్. 113

సీ. దురితంబు లిల్లను ధుమసూను మఱపిలు
తత శుభమ్ములకు ముత్యాలపేట
యలఘు పవిత్రత లలరఁగట్టిన మూట
మోహనాంగుల పాలి ముద్దుమూట
నిర్భయశ్రీకి మానితపువజ్రపుఁగోట
యురువగు శ్రీవత్స మొప్పుపేట
పరమృగంబులకుఁ బేర్పడ్డ తోరపువేఁట
నిండుసౌభాగ్యంబు నిల్పుతోఁట
తే. యైన హరి రణరాగ సక్తాప్తిఁ ధవర
ఘోరమగు సింహనాదంబు బోరుకొనఁగ
నాకసం బెల్ల బాణమయమంబుగానఁ
గోపుఁదూపుల వేయుచు వేపుచూపు. 114

ఇది శ్రీ బుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతంబైన శ్రీమదాంధ్ర
మాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున నుభయసేనలయుద్ధ
వర్ణనము, చిత్రయుద్ధవర్ణనము, శ్రీయాదవసేనలు శిశుపా
లునిసేనలతోఁ దలపడిపోరుట, గజయుద్ధవర్ణనము,
శ్రీకృష్ణుఁడు యుద్ధమున శత్రుసేనలఁ దును
మాడుటయను నేకోనవింశాశ్వాసము సమాప్తము

శ్రీ ర స్తు.

శ్రీ మ దాం ధ్ర మా ఘ ము

[శి శు పా ల వ ధ మ హా కా వ్య ము.]

విం శా శ్వా స ము.

—* శ్రీకృష్ణుని శిశుపాలుఁడు యుద్ధమునకుఁ బిలుచుట *—

క. సుడివడకఁ గన్బొమలు ము
గ్గడి నుదుటన్ గదుర నిలువఁగా రాని రుషన్
బడి, మెడ నిగుడించుచుఁ గడు
వడిఁ జైద్యుం డనికిఁ బిలిచె వారిజనాభున్. 1

క. నునువాఁడి గుడుసువాల్వా
యినిఁ బిల్చుచు మిత్త్రుబిజము లెక్కొ నటింపం
గ నియతి సారథియై చ
య్యన రథముం దోలఁ జైద్యుఁ డచ్యుతుఁ గదిసెన్. 2

ఉ. చక్రపుఁగమ్మి క్రిందఁబడి చచ్చినవారల యేని నెత్రు భూ
చక్రముఁ గ్రమ్మి కుంకుమర సంబటు లెఱ్ఱనిపూఁతపూయ ని
ర్వక్రపరాక్రమంబును గరాళగమాగ మనక్రియంబునౌ
చక్రిరథంబు చైద్యమహీజాని రథంబు నెదిర్చెఁ గ్రిచ్చఱన్. 3

ఉ. వీనిని జంపకుండ ముడి వేయ శిరోజము లంచు గట్టి యొ
ట్టూనిన కాలు మూర్తి యిదె యొక్కొ యనం దగి చైద్యుతరితో
జానుగ నాయతం బయి యెసంగెడి కేతు చల త్పటాంతమై
మానిత కింకిణీరవ సమగ్రము నౌ హరితేరు దార్కొనెన్. 4

గీ. నీటిమబ్బుల యుఱుముల నీటు గాంచి
దెసల మసలెడి కృష్ణుని తేరిరవము
నెమ్మిలేమలు కుత్తుకల్ నిగుడ నెత్తి
పెద్దగాఁ గేక లొనరింప విస్తరిల్లె. 5

గీ. ధాత్రేశకుచ కుంకుమా రోపితంబు
ముదరి గనుపట్టు వెడఁదయౌ మురజిదురము
నరసినంతన చైద్యుఁడు చిరపరిచిత
యైనను గ్రుథామహాదేవి కగ్గమయ్యె 6

—* శ్రీకృష్ణునిపై శిశుపాలుఁడు క్రుద్ధుఁడై బాణములు ప్రయోగించుట *—

శా. కోపోద్దీపిత మానసుం డగుచుబ ల్ఘోరాశని ధ్వాన సం
ఘోపమ్యమ్మును గాంచు క్రూరతర శ బ్దాటోపముల్ పుట్టిన
ట్లేపారన్ బ్రిశ యాని లేరిత మహా గ్నిద్యుచ్ఛిఖా సన్నిభం
బై పెంపొందిన నారిమీఁఋ విలు మోప్రి యంజేసెఁ జైద్యుండహో! 7

క. తొడగుటయు నారిలాగుట
విడచుటయును నెఱుఁగరాని విధమున నొక టౌ
యెడసన్ని గలుగఁ జేదివి
భుఁడు హరిఁ దత్సేనఁ గప్పె ములుకుల గములన్. 8

క. ఋజుతా ఫలసంసిద్ధుల
భజించి గురుపక్ష మొందు బాణాళికి సం
భజనీయము పొందగు వి
శ్వజనీన గుణాంక మైన చాపముతోడన్. ౯

చ. పరఁగ నృపాలుఁ డైన శిశు పాలుఁడు దారుణకర్మ నిష్కృతిన్
గరమును సంఘటింపఁగ నొ కానొక యాజ్ఞ నొసంగ దాని స
త్వరగతిఁ దీర్ప నొండు బల వంతముగా వితతార్తి కర్షణం
బరుదుగ సల్ప జీవ మసి యాడ శరాసన మార్చె బిట్టుగన్. 10

క. ఎడతెగక పరఁగి శుద్ధిం
బడసి పటుత్వంబు గాంచు పక్షము గొని నే
ర్పడరెడు వాదిమొగమ్మున
వెడలు పలుకులట్లు ధనువు వెడలును శరముల్. 11

గీ. మహిషశృంగ వినీలమౌ మహిపుబాహు
దండమే ముక్కు రీతి మ ధ్యమునఁ దనర
పెల్లు కుపితాంతకుఁడు ముడి వెట్టు కన్ను
బొమలఁ గూడిన దారుణ ముఖముఁబోలె. 12

గీ. మించు మించెడు బంగారు - మిసిమిఁ జెలఁగు
ములుకులు గల నల్లని యలుం-గులు నభమున
వేగముగఁ బర్వి సుంతైన - విడువ కెల్ల
యెడల మబ్బులగుంపు కై-వడిని గప్పె. 13

గీ. పసిఁడిములుకులు సర్వతశ్రీ - పర్వి మబ్బు
మర్మములఁ గాఁడఁ దాఁక ది-గ్మండలంబు
వేదనకుఁ బాలుపడి పెద్ద - రోదనంబు
సలిపి విడిచెడి కన్నీటి - సాటి యగును. 14

చ, వసుధఁ జెలంగు సొంపులు, ది-వౌకసులున్ గగనంబునందు నిం
పెసఁగెడు చిత్రముల్ భువి వ-సించెడువారును గాంచ కుండ, నా
కసమునకున్ వసుంధరకుఁ - గలినయంతరమందు సాంద్రమై
దెస లఖిలంబుఁ గ్రమ్మ ఖర - దీధితికాంతులఁ గప్పె బాణముల్ 15

ఉ. గ్రక్కునఁ బ్రొద్దుచాయ గల - గాటపువెట్ట నడంచి మించి నల్
దిక్కులయందుఁ బర్వ బహు - తీవ్రశరంబులఁ జైద్యుఁ డేసి, యే
చక్కిని జూడరాని యొక - చక్కని మేలుబవంతిఁ గూర్చె నా
రక్కసి గొంగయైన యదు-రాజసుధాంశుని సైన్యపాళికిన్. 16

ఉ. చేదినృపాలకుం డపుడు - చెచ్చెరఁ బైఁబడ వచ్చుచున్న యా
యాదవరాజసేనల వి-హంగతలిన్ బలెఁ జుట్టుముట్టి చే
ష్టోదయ హీన మౌచుఁ బడి-యుండునటుల్ సృజియించె నాసమి
న్మేదిని బాణపంజరము - మెచ్చి కనుంగొనఁగా వియచ్చరుల్. 17

—* కృష్ణుఁడు శరవృష్టిఁ గురియించి శత్రుసేనలపు జెల్లాచెద రొనర్చుట *—

ఉ. తూపుల జల్లువానలను - దోరముగాఁ గురియించి వైరు లా,
టోపము చూపఁ దా నొకరుఁ-డున్ హరి మాన్పెను వాని నన్నిటిన్
ధీపటు వౌచు వాది హవ-ణించు ప్రమాణము నన్యమౌ ప్రమా
ణోపచయంబుచే నడఁచి - యోర్చిన తత్ప్రతివాది వైఖరిన్. 18

క. మోఁకాలు వంచి చెవికిన్
దాఁకఁగ నల్లియను లాఁగి - దడయక విడువన్
శ్రీకాంతు ధనువు మ్రోసెను
బ్రాకట జలదాంత మత్త - బకరవ సఖమై. 19

ఆ. ఎడఁదఁ § వెడఁదఁ జేసి § మెడను నట్టువపుల్గు
వలెను నిగుడఁ జేసి § వనజనాభుఁ
డంసముల గుదించి § యల్లియన్ బిడికట్టుఁ
బిడికిలించి బొమ్మ § వడువు గాంచె. 20

గీ. టంకృతులు గర్జ లల్లె బె§డంగు మెఱపు
సింగిణీయ మబ్బు తూపు లె§చ్చిరులు వాన
గాఁగ శ్రీకృష్ణుఁ డనెడు వ§ర్షాగమంబు
వింతవర్షంబు కురిసి వి§ద్విషుల ముంచె. 21

గీ. ఎత్తురువుకొమ్ము లన మూఁపు § లెనసి పొడవు
లందములు చెంది దెసకొన § నలమి యొక్క
టైన హరి బాహుదండంబు § నతని సైని
కులు గనుంగొని తలఁచిరి § గుబ్బలిగను. 22

గీ. పట్టి పగవారు పఱపిన § వాఁడియలుఁగు
గముల నవ్యర్థ ముఖములు § గలుగు వేఁగు
వాండ్రచేఁ బరమంత్రిసం§పదల నెల్ల
చెఱచునట్టుల శరములఁ § జెఱచు నతఁడు. 23

చ. మెఱయు సువర్ణరేఖలను § మీఱు మురారిశరాళి యన్న ట
క్కరి యగునాథు కట్టెదుట § ఖండితమై యరిముక్త సాయకో
త్కర వరణీయ కామిని య§ఖండపరాభవ మొంది సత్ప లో
త్కరములు మొక్కవో భువిని § గాటపుగాసిని వ్రాలె నయ్యెడన్ 24

చ. మఱి యొకపట్టునందు యదు§మాన్యశరావళి దాఁకి నంతనే
యరిజన ముక్త బాణచయ § మానినసీమను సంగత క్షతిన్
మరలుచు నెంతదవ్వన క§మందగతిన్ జన శక్తిగల్గు ని
బ్బరముగ నంతదవ్వు చని §వావిరి గూలెను భీతిచే బలెన్. 25

గీ. అలుఁగు లన్యోన్యమును దాఁక § నగ్గి పుట్టి
కొనలు నొండొంటి దాఁక మి§ణ్గురులు పొదలి
మొగులుగమి నాకునందాఁక § మొలచునాల్క
లెనయ నొకకొంతతఱి జ్వలి§యించి మించె. 26

ఉ. ఇందుకులప్రభుండు హరి ♀ యేయుశరవ్రజ మాయరాతి గో
బృందతటిత్వదాభఁ గడు ♀ వేగ శరత్సమయంబునంబలెన్,
డిందఁగఁ జేయఁ బొల్చెను గ♀డిందిగ నందము నొంది యాదవా
నందభు వాహినుల్ వికచ ♀ నవ్యసరోజయుతాళలున్ బలెన్. 27

ఉ. ఏనుతశౌర్య చాపమున ♀నెక్కిన బాణము పర్వువెట్టునే
కాని తొడంగి లాఁగుటయు ♀ గాంచఁగరాక నిసమొందనో
యానళినాక్షు నయ్యెడ శ♀రావళి గుప్పిన నొక్కవేవెలుఁడి
గూనిన నాని గప్పెనను ♀ టొప్పదు, నింగి చెలంగి గప్పచో. 28

చ. సరసిజలోచనుండు రభ♀సంబున నేయునిశాతతోమరో
త్కరము సపక్షమయ్యు బలు♀గాసికి నౌ శిశుపాలు నేనకున్,
బరఁగ విపక్షుచేత విభ♀వమ్మును గాంచినయట్టివాఁడు తా
నరిది సపక్షతల్ గనిన ♀ యంతనె లగ్గుల కౌనె యేరికిన్. 29

ఉ. వేగిరపాటునన్ రొదలు ♀ విస్తృతి గాంచిన. పెద్దతెక్కలన్
బాగగు చక్రిపాణి శిత ♀ బాణపరంపర, హొన్నుబచ్చెనల్
సాగఁగ వైనతేయు బలు ♀ సాటువ లొప్పఁగ సర్పరాజముల్
భీ గొని పర్వ భోగవతిఁ ♀ బేర్మిని జొచ్చె నవార్యహూరతన్. 30

క. శిశుపాలభూపవర్యుని
నిశితాగ్రిశరంబు లరుల ♀ నెఱి మర్మములన్
వైశసింపఁ గలిగియును నవి
వశివంద్యు నలంప నతనిఁ ♀ చాపములువలెన్. 31

—*శ్రీకృష్ణునిపై శిశుపాలుఁడు స్వాపనాస్త్రముఁను బ్రయోగించుట*—

సీ. ఏదేవుమాయచే ♀ నీరేడు జగములు
సృష్టి స్థితులఁగని ♀ చెలఁగుచుండు
సర్వలోకావళి ♀ సమయువేళలఁ గాని
యేస్వామి కనుమోడ్పు ♀ లెఱుఁగ కుండు
యట్టి యఖర్వమా ♀ యాజాలముల కెల్లఁ
బుట్టిని ల్లయి పొల్చు ♀ పురుషునందు
నట్టిసంతతజాగ్రి ♀ దనిమేష చక్షుఃప్ర
భావసంపద నొప్పు ♀ భవ్యునందు

తే. నెంతసాహసవంతుఁడో § యింత చింత
లేక చైద్యుండు తనమాయ § లీల చెంత
గెలుపు నొందఁగఁ గాంక్షించి § వెలయు స్వాప
నాస్త్ర మరివోసి యేసె ర§యంబు మీఱ. 32

ఉ. నీటి మునుంగఁగాఁ దడిసి § నీలిమ దేలు వరాహదేహపున్
నేటుల నొప్పఁ భాస్కరుని § నెట్టన నర్థవిహీనుఁ జేసి బ
ల్మాటుకకొండవై యిరులు § కంజదళాక్షుని సేన కాంధ్యముల్
గాటముగాఁగఁ గూర్చి త్రిజ§గమ్ములఁ గ్రమ్మెను ముమ్మరమ్ముగన్ 33

—* స్వాపనాస్త్రముచే శ్రీకృష్ణుని సేనలు నిద్రించుట *—

ఉ. కన్నులు చీఁకటుల్ బలిసి § కప్పక మేల్కనియున్న వేళనే
సన్నుత చాపసంగతి నె§సంగుచుఁ గష్టముఁ బాపికొంద్రు శౌ
ర్యో§న్నతిమై యదూద్వహుని § యోధవరుల్ మును నట్టివింటనే
పన్నగ నంధకారములు § పైకొను వేళల వీడకుం ద్రొగిన్. 34

ఉ. యాదవసింహ పక్షపు ధ§రాధిపు లెంతటిశూరు లైన వి
క్లేదరు చీఁకటుల్ గనుల § నెంతయుఁ గ్రమ్మి యలంచు వేళలన్
పై దరికొన్న కష్టములఁ § బాయఁగఁజేతురు విల్లు చేతిలో
మోవ మెలర్వ నుంచుకొని § బో మును జాగ్రదవస్థనుండియున్. 35

శా. అయస్త్రం బొకదేహ విస్మృతి రయం § బారంగఁ గావింపఁగా
నేయత్నంబులు చేయకుండియు నిజా§హీనోల్లసద్ధారణ
శ్రీ యొప్పారెడు సక్తి గోల్పడిన బల్చే§పట్టులం దుండి కా
పేయంబౌ మతినుండి శాస్త్రముబలెన్ § వే జాఱె నారాచముల్. 36

శా. మున్నీటం బవళించువాఁడు స్వబలాం § భోరాశి మధ్యస్థలిన్
గన్నుల్ మూయక సర్వలోకచయ ర§క్షాదీక్ష పెంపొందఁగిం
చిన్మాత్రార్కమరీచిజాలము కడున్ § జెల్వొందివెల్గొందఁగన్
వెన్నుం డొక్కఁడు మాత్రమేకనఁబడెన్ § నిర్ణిద్రుఁడై యయ్యెడన్. 37

—*శ్రీకృష్ణుని దివ్యతేజస్సుచే స్వాపనాస్త్రము వమ్మగుట*—

చ. కలువల రాయనిన్ గలువ § కన్నెలదాయని గన్నుదోయిగా
వెలయఁగఁ జేసికొన్న యదు § వీరుని కన్నుల కెంపు ఱొమ్మపైఁ

జెలఁగెడి కౌస్తుభంబుపయిఁ జెచ్చెరఁ దాఁకి కఠోరసూర్యదీ
ప్తులు ముకురంబుపైఁ బడినపోల్కి బయల్పడె దుర్నిరీక్ష్యమై. 38

క. వసుదేవసుతుని యురమునఁ
బసగొను రతనంపుడాలు బలసి నలుదెసల్
పొసఁగించు నరయు వారికిఁ
బ్రసన్నతం; గురులదయలు ప్రణతులకుఁ బలెన్. 39

ఉ అంతటఁ గ్రమ్మఱ నళినీ
కాంతునిపాదములు నైజ కాంతుల నెనయన్
సంతమస ముడిగిపో మూ
ర్ఛాంతము గని బ్రతికె జీవరాశులు తెల్విన్. 40

క. ఇరు లటు విరియుటయును గ్ర
మ్మఱి యరులను యదుభటాళి మఱిమఱి గ్రాఁచెన్
నెఱిమబ్బు విడిన యెండలు
సురసుర నెరియింపవాకొ వసుంధర నెల్లన్. 41

— *శిశుపాలుఁడు నానాస్త్రములను బ్రయోగించుట* —

గీ. అవని మిథ్యాభియోగమ్ము న్యాయమునకు
నోడునటు లిర్లు కౌస్తుభోద్యోతమునకు
నోడుటయుఁ జైద్యుఁ డురుశరీరోగ్ర ఫణి వి
తాన మపుడ పుట్టించు మంత్రము జపించె. 42

గీ జల్లెడలఁ బోలఁ పడగలు
పెల్లుగ విసమును గలాఁపి విధముగఁ గోఱల్
జల్ల నిరునాలుకలు సెల
వుల్లోలము లగుచుఁ దోఁపఁ బొడమె నురగముల్. 43

చ. నిగనిగలాడు పెండ్రికల నీలిమలన్ ధరియించి మాయ ప
న్ని గెలువఁగోరి తత్క్షణము నింగిని వ్రేలుచు జాలఁ గప్పెఁబ
న్నగ నికురుంబముల్ దొలఁత నవ్యసుధాబ్ది జనించి మించి ము
జ్జగముల వన్నెకెక్క నల సైంధవరాజము తోఁకకైవడిన్. 44

గీ. ముఖమున విశాలములు నాను పూర్వి సన్న
మయిన ఫణులు ముఖమునం దధిక మాను
పూర్విఁ గృశ మౌచుఁ గ్రథితాంక ముగఁ దనర్చు
నాటకపరిపంచ ముపమా నముగఁ గొనియె. 45

చ. విసములఁ దూలి గాలిఁ బ్రభ వించి పొగల్ రయిగప్ప మేనిబల్
పసలు వెసన్ దొలంగి యల భానుఁడు రాహువు దన్ను మ్రింగు క
ష్టసమయమందుఁ బొందు కపిశద్యుతి దోఁచెను రాగి పళ్లెరం
బు సవతు గాంచఁ బాఁపతుటుముల్ వెసఁగ్రమ్మె దిశావకాశముల్. 46

గీ. నెమలికుచ్చుల జెండాల సీటు గాంచి
యొక్కట్రుటి బెగ్గిలి ముడింగి యురగచయము
తత్క్షణంబున యమపాశ తతులఁబోలె
గట్టివైచెను బగతుర గాటముగను. 47

క. తెల్లని కేతుపటంబులు
నల్లని పాముల యొడళ్ల నడుమను గుబుసం
బుల్లసిలునట్లు, సంద్రపు
వెల్లి తరఁగలందు నురువు విధమునఁ దోఁచెన్. 48

ఆ. వె. జనుల తలలఁ జుట్టుకొనియు తొమ్ముల వ్రేలు
చుండు నురగభోగ తండ మొప్పెఁ
బరువమెనసి నిండ విరిసిన నునునల్ల
కలువపూల నూలికల హసించి. 49

ఆ. వె. కాలు మొదలు శిరసు కడఁగా ఫణుల్ చుట్ట
జనుఁడు ఫణమణిచ్ఛ విని జెలంగె
బూచినట్టి తీఁగ మూలమ్ము మొద లగ్ర
మునకుఁ బ్రాఁక మెఱయు భూజమట్లు. 50

ఉ. హావిత కజ్జలాచల పమాహిత నీలరుచిన్ జెలంగుటన్
జీనులు జాఱకుండఁగ రచించిన యట్టు వరత్రరజ్జు నం
దానమువోలె నొప్పెఁ బెను నాగము లశ్వబలంపు విభ్రమా
న్యాసములైన వాలములనున్ మఱి ప్రక్కఱనున్ జరించుచో. 51

ఉ. ఉక్కువలెన్ వినీలతల§నొంది కడున్ బొడవైన దార్ఢ్యస
మ్యక్కలితాంగముల్ గల మ§హాహిచయంబు రయంబు మీఱఁగా
న్యక్కృత దిక్కరీంద్ర చల§నంబుగ మత్తకరీంద్ర సంఘ మే
చక్కిఁ జరింపకుండ బలు§ సంకెలలై తగిలెన్ బదంబులన్. 52

—* శ్రీకృష్ణుని భ్రూసంజ్ఞ చే ధ్వజస్థ గరుత్మంతునుండి గరుడసమూహము పుట్టుట *—

ఉ. చేదినృపుం డొనర్చు చెడు§చెయ్వులచే నగు సిగ్గుఁ జూచితో
లేదొ యటంచుఁ బల్కు నటు§ లేనగవున్ నగి యొక్కకన్బొమన్
మీఁదికి నెత్తి టెక్కియము§మీఁది ఖగేంద్రుని వెన్నుఁ డారయన్
వే దెస లెల్లఁ గప్పె నొక§ వేయి విహంగమరాజ రూపముల్. 53

ఉ. మండెడి యగ్గినుండి లస§మానవిభా యుత విస్ఫులింగపున్
దండముఁ బోలి గాఢపరి§తప్త సువర్ణ సవర్ణ పర్ణ భా
రాండజ యూధముల్ ఖగకు§లాధిపు కాయమునందునుండి యు
ద్దండరవంబుతో వెడల§ దండుజనంబులు చూచి రొయ్యనన్. 54

క. పెనుఱెక్కల గాడ్పుల దూ
లిన మబ్బులు చేఁపలున్ ఖ§లీల జలధియున్
వినతాసు తాయుతంబులు
ఘన మేరు కులాచలములు§గా నొప్పెసఁగెన్. 55

చ. గరుడుల పెద్దఱెక్కలను§ గగ్గెడు పచ్చఁదనాల మేలిడాల్
సిరితళుకుం జగాసొగస§శేష దిశాంతములందుఁ బర్వి భా
స్కర పృథుబింబమందు నెసఁ§గన్ మిఱుమి ట్లొలయంగ మీఱుత
త్కిరణతతిన్ వికర్తనుఁడు§ దీపిలు నద్దముఁ బోలి తేజుమై. 56

చ. అల విహగాధినాథ విపు§లామల కాంచన ధామపుంజ సం
ఫలితము లైన నాగములు§ మందర పర్వత మంబురాశినిన్
గలఁచెడిపట్ల వాసుకి ము§ఖంబుల వెల్వడు పైత్యసారమై
చెలఁగెడు రత్నసంచయపుఁ§ జెల్వులఁ బూనె, ననూనపద్ధతిన్. 57

—*గరుడ సమూహము భుజగ సందోహమును బాఱఁద్రోలుట*—

చ. చెలియలికట్ట దాఁటు ఘన§సింధుపునన్ గల హోరు మీఱుచున్
బలితపువేళ్లతోడ నురు§ పాదపముల్ పెకిలించి వైచుచున్

విలయ సమీరణంబులను ♦ వే స్మరియింపఁగఁజేసి వైనతే
య లసదనూన పక్షజని ♦ తానిలముల్ బ్రభవించె నెల్లెడన్. 58

శా. భీతుల్ మేరలు మీఱఁగాఁ నొడలు గం ♦ పింపన్ బరాయత్తమై
పాతాళంబును జేరఁగల్గె నెటులో ♦ పాృగ్జన్మ దేశంబు మా
కీతా వంచు నగేంద్రబృందములు ప ♦ క్షీ శస్ఫురత్పక్ష సం
జాతా ఖండ సమీర జోద్ధృత మహా ♦ శైలోరు మార్గంబులన్. 59

—శిశుపాలుఁ డాగ్నేయాస్త్రమును బ్రయోగించుట—

చ. ఎన్నఁటికిన్ నశింప దని ♦ యెంచిన పాపము పుణ్యకార్యసం
పన్నతచే నశించు నటు, పాములఁ ♦ బక్షులు ద్రోలఁ జేదిరా
జెన్నఁగరాని రోసమున ♦ నింగలమున్ వలె మండి పావకా
భ్యున్నత మైన యస్త్రమను ♦ వాక్కుక్షణంబు జపించె భక్తిమై. 60

ఉ. వైళము చూడ నయ్యె జన ♦ వారము భీతిల ఘోరనిస్వనా
భీలత రాట్టహాసములఁ ♦ బెంపు వహించుచు మిన్నుముట్టు పెన్
జ్వాలలు బాహులై తనర ♦ సంగరరంగమునందుఁ బెద్ద బే
తాళుఁడొ నాఁగ రూపమును ♦ దాల్చినయట్టు ధనంజయుం డొగిన్ 61

ఉ. చెంగున నింగిపై దుముకఁ ♦ జేవగు రోహిత సైంధవంబుతో
డం గగనంబుదాఁకఁ బ్రిక ♦ టంబుగ నెత్తిన ధూమకేతనా
భంగురలీలతోడ రయ ♦ భాసుర వాయునియంతతోడ బల్
బంగరుతేరు సొరు లొగి ♦ భాసిలఁగా శిఖి పర్వె నెల్లెడల్. 62

తే గీ. పొగలు గప్పిన మబ్బులు ♦ చిగురుటాకు
లాకసము కోటరంబుగా ♦ నఖిల దిశలు
శాఖలుగఁ గ్రాలు విశ్వవృ ♦ క్షంబు నెల్ల
నేర్చఁగాఁగల్గె నటఁ గల్గు ♦ నింగలంబు. 63

గీ. వెట్టలకుఁ గ్రాఁగి నీరముల్ ♦ వట్టిపోయి
మంట లలమిన నేలపురం ♦ గంటి క్షణము

సార ముడివోయి, బొగ్గయి ॽ జలదపటలి
నల్లనయి తొంటిరంగు గ ॽ నంగ నయ్యె. 64

క. బంగరుకమ్మల వలువల
చుంగులపై మంట లెగసి ॽ చురచురమని చూఁ
డంగాఁ గాలుచు జెండా
లింగమ్ములఁ ద్రుటిని బానె ॽ నిరవగు పొడవుల్. 65

—*శ్రీకృష్ణుఁడు మేఘాస్త్రమును బ్రయోగించి యాగ్నేయాస్త్రమును జల్లార్చుట*—

క. అనలంబు కొంత సేపున
కును నిటు పచ్చందనమ్ము ॽ గూర్పఁగ నింగిన్
గని తన్నివారకంబగు
ఘనకర మస్త్రంబుఁ దమ్మి ॽ కంటి తలంచెన్. 66

సీ. ముల్లోకములు రూప ॽ మున్ దాల్చు టబ్బె నే
ఘనుని మాయాశక్తి ॽ కలనవలన
సంద్రముల్ నాల్గు వి ॽ శాలమై యిరవొంది
గ్రాలు నే గంభీరు ॽ గర్భగుహను
వినువాక మొదలుగా ॽ నెనయు నేర్లెవ్వాని
తనుసంధుల నణంగి ॽ మణఁగియుండు
యలరి "రసోవైస" ॽ యంచు రసాత్ముఁగా
శ్రుతు లేమహాత్ము సం ॽ స్తుతు లొనర్చు

తే. నట్టివసుదేవపట్టి కే ॽ శాళి వెడలి
కడలు గప్పుచు, గర్జించి ॽ కమలమిత్రు
కరనికరముల నోడించి ॽ గగన మెల్ల
నలువులం గూర్చి పేర్చె ఘ ॽ నంబు లోలి. 67

సీ. శూన్య తానంత్య వి ॽ స్ఫుట సింధుజకు లీల
పుట్టినిల్లని పేరు ॽ మోసె నెద్ది
బంగారురంగులఁ ॽ బరిఢవిల్లుచు నెల్ల
యెడ పచ్చఁదన మూని ॽ యెసఁగు నెద్ది

మెఱుఁగు మెఱపు గముల్ - మిఱుమిట్లు గొల్పుచు
నట్టహాసస్ఫూర్తి - నలరు నెద్ది
పటపటధ్వనులు మి - క్కుట మౌచు వీనుల
కచ్చెరువుంగూర్చి - హెచ్చె నెద్ది
తే. యట్టినింగిని బ్రొద్దు చా - యల మఱుంగు
పఱచి స్నాతగజౌపమ్య - పటుతఁ దనరి
గ్రక్కునను దిక్కులను బర్వి - గబ్బి మబ్బు
లగ్గివేలుపుజెండాల - కయ్యె సాటి. 68
గీ. కలుగువాఁతల నిండి పె - నగ్గల్ల పైకిఁ
బొరలునట్టుల వర్షించి - భూరిజలము
మొగిలు మొత్తంబు లయ్యెడ - మొనసి తన్మ
హానలం బార్పె విలయజ - లాబ్ధిఁబోలి. 69
ఉ. స్వాదు హితప్రియుక్త సర - సంపుఁబ్రసంగముచేత భామినీ
మేదుర దీప్తిమత్ప్రణయ - మేళన కోప హుతాశన ప్రభా
వాదులఁ బోలె నొక్కపరి - బగ్గన మండి ప్రశాంతమయ్యె నం
భోదపుఁదివ్యనైనజల - పూరమునన్ హుతభు క్ప్రభావముల్. 70
మ. ఘనసంతానము లిట్టు నిష్ఠురగతిన్ - గాటంబుగా నెల్లెడన్
బెనుపొంచన్ శరవర్షముల్ గురిసి ని - ర్వీర్యత్వమున్బల్మిమై
గనఁగాఁజేసిన నగ్గి యోడి చపలా - కారంబులన్ బూని యా
ఘనసంతానము నాశ్రయించె నని బ - ల్కన్వచ్చు వేషంగులన్. 71
గీ. కన్నతల్లికి దాస్యంపుఁ - గష్టములను
బాప సమకట్టి యమృతమ్ముఁ - బక్షిరాజు
గొనెడుతఱి వజ్రి వజ్రానఁ - దునిమిన గరు
దంశ మట్టుల శమియించె - నగ్నిశిఖలు. 72
ఉ. కారుమొగిళ్లు దిక్కుల ము - ఖంబుల వ్రేలెడు నగ్ని నార్చి యెం
తే రయమార యాక్షణమ - యేఁగెను వేఱొకచోటి కట్టు లా

సార పరోపకార గుణ శాలురు ల గ్గొనరించి సుంత నె
వ్వారికి నడ్డులేని ఘన వర్తనమున్ భజియింతు రెప్పుడున్. 73

ఉ. క్రూరతరాగ్ని సంజనిత రూక్షశిఖావళిఁ గ్రాఁగి నీరదో
దార జలాభిషేకమునఁ దాపము వీడి నిరబ్దదోష శృం
గారమునన్ నభోఽంగణము కాల్చి తటుక్కున నీట ముంచి నే
ర్పారఁగ మీఁది కెత్తిన ఖరాసిలతన్ బురుణించె నత్తఱిన్. 74

ఉ. ముమ్మరమైన రోగమునఁ బుట్టు వికారములట్లు తీవ్రకో
పమ్మున మండుచుండు శిశు పాలుఁడు సూటిగ నేయుతూపుమొ
త్తమ్ము నుపాయశాలియగు ధైర్యవిరోధి మహౌషధీప్రభా
వమ్మునఁజేసి ప్రోడ యగు వైద్యుఁడువోలె నడంచె హేలగన్. 75

గీ. నిర్మలము లెంత యైనను మర్మఘాత
మొనరుపఁగ లేవు హరి కంచు మనసునందు
నెంచి వాల్తూపు లెల్ల వర్జించి చైద్యుఁ
డలిగి కశ్మలవా క్స్రాయ కాళి గుప్పె. 76


—*శ్రీకృష్ణప్రయుక్తమగు సుదర్శనము శిశుపాలుని శిరమును ద్రుంచుట*—

చ. తనువు నశింపఁజేసి తల ధ్వంసమొనర్చుట మాని రాహు నే
ఘనశర మార్తిఁగూర్చి ప్రియకాంతకుచద్వయి త్రుళ్లటన్ వృథా
మును పొనరించ నట్టిది యమోఘ సుదర్శన చక్ర ముగ్రమై
సునిశితకీల లొప్ప రిపు సుస్థిర మస్తము నేలఁ గూలిచెన్. 77

—*శిశుపాలుని తేజస్సు శ్రీకృష్ణునిలోఁ గలియుట*—

మ. హరి మేనత్తకుమారు భౌతిక శరీరాభ్యంతరమ్మందు ని
ర్భరతేజోఽంశ మొకండు వెల్వడి వడిం బద్మాక్షుమైఁ జొచ్చె భూ
వరులీక్షించుచు నబ్బురంపడ నభ స్వద్భా వితానమ్ము చి
మ్మ ఋషుల్ "జే" యన గ్రొవ్విరుల్ గురియఁగన్
మార్మ్రోయఁగన్ దుందుభుల్. 78

చక్రబంధచిత్రము:



—*చక్రబంధము*—

శా: రక్షోమణ్డల శిక్షణా! శుభద! భక్తద్రాలగ్న! శ్రీవర్షుకా!
వక్షోహారిత శుభ్రకౌస్తుభ! మునీశధ్యావస్థ! లోకత్రయీ
రక్షా! దేవ! కృపారసాబ్ధి! భవమిత్రా! ధన్య! సంవిద్ధకా
కా! క్షోణీరమణీవరా! మురహరా! శ్రీకాలత్రయీపాలకా!


ఇది "కవితావిశారద" శ్రీబుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతం
బైన శ్రీమదాంధ్రమాఘ (శిశుపాలవధ) మహాకావ్యంబున
శ్రీకృష్ణునిశిశుపాలుఁడు యుద్ధంబునకుఁ బిలుచుట.

శ్రీకృష్ణునిపై శిశుపాలుఁడు క్రుద్ధుఁడై బాణములు ప్రయో
గించుట, శ్రీకృష్ణుఁడు శరవృష్టిఁ గురియించి శత్రుసేన
లనుజెల్లాచెదరొనర్చుట, పరస్పరదివ్యాస్త్రప్రయోగ
ములు, శ్రీకృష్ణప్రయుక్తమగు సుదర్శనము శిశు
పాలుని శిరంబును ద్రుంచుట, శిశుపాలుని
తేజస్సు శ్రీకృష్ణునిలోఁ గలియుటయు ననెడు
వింశాశ్వాసంబు సర్వంబును సమాప్తము.

260పుట : గోమూత్రికాబంధచిత్రము:

ప్రమాణివృత్తము

స్వనపరిభావసారమై। దనర్చు దండుదారమై,
చనన్మృథాప్తిసారెమై। దనర్చుదంతిదానమై।



(ఈకావ్య ముద్రణానంతరమున మహాదేవకవి వ్రాఁత ప్రతిలో
నీపద్యములుదొరకుటచేఁ గ్రింద నీయఁబడినవి).

మాఘ ప్రశంస.

క. మాఘుఁడు సురుచిరకవితా
మేఘుఁడు నిజదానతోయ మేదురసరయా
ఘౌఘుఁడు సల్లపవార్ద్రా
మోఘుఁడు శమితాంతరంగ మోహౌఘుఁ డిలన్. 1

ఉ. భారవి కర్థగౌరవము వావిరి నొప్పును; దండి కన్ననో
సారమధూరులాలితప్రసంగము సాజము; కాళిదాసు కిం
పౌ రుపమా రమా ఘటిత మైన వచోరచనప్రభావ మీ
తీరులు మూఁడునుం గలిసి తీరుగ నిల్చును మాఘు పట్టునన్. 2

క. తొమ్మిది సర్గమ్ముల మా
ఘమ్మును బఠియించు నట్టి ఘనునకు నిఁక నూ
త్నమ్మగు శబ్దమ్మొకఁడును
నిమ్మహిఁ గనరా దటంచు నెంతురు తజ్జ్ఞుల్. 3

సీ. ఒకచోట హావభావ కలాపములఁ జూపి
సొక్కి తా రసికులఁ జొక్కఁ జేయు
లలితతరానూన లావణ్యసంపద
లోకట గుప్పించి తలూపఁ జేయుఁ
జారుగంభీరధీ సారంబు లోకసీమ
నొలికించి యచ్చెరు వొందఁ జేయు
లసమానవృత్త శీలాభిరామత లోక
పరి ప్రకటించి కైవసము చేయుఁ
తే. గష్టనిష్ఠురతర బంధ గరిమ మొక్క
వడిఁ బ్రదర్శించి గరిడీల వరవిచిత్ర

చిత్ర మైనట్టి పల్లటీల్ చేసి మాఘ
కవిత గడసానిఁ బోలి యక్కజముఁ గూర్చు. 4

తే. ఎట్టి యమృతంబు మాఘుండు పట్టి తెచ్చి
యుగ్గుపాలుగఁ బోసి పెం పొప్పఁ గైతఁ
బెంచెనో గాని వయసునఁ బెద్ద యయ్యుఁ
బదియునాఱేండ్ల జవ్వని వలె రుచించు. 5

తే. పువ్వులను మాఘ్యకుసుమంబుఁ బోలు నెద్ది?
చదువులం దాత్మవిద్యకు సాటి యెద్ది?
సురలయందు మహాదేవు సరి యెవండు?
కవుల లోపల మాఘుఁ బోల్ కవి యెవండు? 6

క. తెలియని శాస్త్రము గల్గదు
తెలియని రుచి యొకటి లేదు తెలియని రచనా
వలి యెవ్వలనను బుట్టదు
తెలివికిఁ బుట్టిండ్లు మాఘు ధీరుని కైతల్. 7

మ. రససాంకర్యముచేత బల్ రసము లూరంజేసి ధీవల్లరీ
కుసుమోదార సువాసనా ప్రకటనా కుంతప్రభావంబు పెం
పెసలారన్ రచియించు మాఘకవి కీ డెవ్వారలున్ గల్గరీ
వసుధన్ దక్కినలోకవాసులన నెవ్వారైన నీక్షించిరే? 8

సీ. సర్వాంగ లాలిత్య సంపూర్ణయై జిలి
బిలి పల్కులను జంటి బిడ్డ మురువు
గంభీరభావ సంకలనాకఠోరయై
కొమరుఁబ్రాయపు లేమ గుబ్బ హరువు
పాదవిన్యాస సంభావ్య చాతుర్యయై
హుందా నడక నేర్చు నువిద పరువు
హృదయంగమార్థ సంవిదితలక్ష్మీకయై
యక్కునఁ జేరు నిల్లాలి యురవు

తే. చాలఁ గైసేయ లోకవిశ్శాలకీర్తి
సన్నుతులఁ గాంచి ప్రవిమల శ్సంస్కృతోక్తి
మహిమలను వెలయించి యీ శ్మహిఁజరించు
మాఘకవిరాజ కావ్య రశ్మావధూటి. 9

తే. వీరబీభత్సరసము లిం శ్పాదునట్లు
చెలఁగి యద్భుతశృంగార శ్ములను నచ్చ
టచ్చటం జిలికించి నేశ్ర్పచ్చుబడఁగ
సలిపి మాఘుండు లోకప్రశ్శస్తుఁడయ్యె. 10

క. కృతు లొనరిచి కృతులం గొను
చతురుఁడు భోజుండు దాన శ్శౌండుఁడు లక్ష
త్రితయము మాఘకవీశ ర
చితమగు నొక శ్లోకమునకుఁ శ్జెల్లించె వెసన్. 11

తే. మేఘ మాఘంబుల వయస్సు శ్మేము గడపి
నార మందున ధన్యులై శ్నార మనుచు
నలరి శ్రీపెద్దిభట్టు వ్యాశ్ఖ్యానకర్త
తనివితీఱఁగ ననుకొనెఁ శ్దనకుఁ దానె. 12

ఇది "కవితావిశారద" శ్రీబుద్ధవరపు మహాదేవామాత్య ప్రణీతంబైన "మాఘప్రశంస" సంపూర్ణము.

మా ఘ క వి వం శ వ ర్ణ న ము.

చ. ప్రకటమృదుస్వభావగుణ శ్భాసురుఁ డొర్పున కాటపట్టు ద
త్తకుఁ డను నాత్మజుం డతని శ్ధన్యుని జేయు నుదారచిత్తుఁడై
సుకృతిని నాతనిన్ జనులు శ్చూచి గదా! మును బాదరాయణుం
డొకయెడ ధర్మజుం గుఱిచిశ్యొప్పుగఁ బల్కిన పల్కు నమ్మటల్

"తస్యాభవద్దత్తక ఇత్యుదాత్తః" మూలము.

తే. అద్వితీయుఁడు సజ్జను లందు ముఖ్యుఁ
డై ద్వితీయంబు గౌణంబు నై యెసంగు
నట్టి సర్వాశ్రయాభిఖ్య నలరి సర్వ
జనము లొసఁగఁగ గ్రహియించె స్వయ మతండు.

'సర్వేణ సర్వాశ్రయ ఇత్యనిన్ద్యమ్' మూలము.

మ. ప్రతిసర్గాంతమునందు శ్రీపద మొగిన్ రమ్యంపు మేల్చిన్నె సు
స్థితి నొందన్ సిరియెమ్మెకాని గురుకీర్తి స్ఫూర్తిచే నందమై
క్షితిలోనన్ శిశుపాలరాడ్వధముగాఁ జెల్వొందు నీకావ్య మా
మతిమత్పుత్త్రిఁడ నేరచింతుఁ గవిసత్క్రమాత్కీర్తిదుర్లోభినై.

'శ్రీశబ్దరమ్యకృత సర్గసమాప్తిలక్ష్మ' మూలము.

—***—

తే. తంత్ర మావాప మెఱిఁగి యుద్దండ యోగ
ములను మండలాధిష్ఠానములను బొనర్చి
యెసఁగు చున్న నరేంద్రున కెపుడు శత్రు
లెల్లరును వశ్యులగుదు రహీంద్రు లట్లు.

ఈ పద్యమును 'స్థాయిభావంబునకు' (ఆ. మా. 2-79) అను పద్యము తరువాతఁ బఠింపవలయును.

శ్రీ కొప్పులింగేశ్వర దండకము.

శ్రీ కూచిమంచి సోమసుందరకవి విరచితము.

శ్రీమన్మహాఖండ గోదావరీ ప్రాక్తట ప్రోల్లసద్రాజమాహేంద్ర విఖ్యాత పూర్వమ్మదిజ్మండల ద్వాదశ క్రోశ దూరస్థిత క్ష్మాలస త్కౌశికీ దివ్య తీరోజ్జ్వలత్పల్వల క్షేత్రవాసా! జగద్వాస! నీదివ్య చారిత్రముల్ గూర్చి పూదండగా దండకం బొక్కడర్పింతు నీకేను గైకొమ్ము! మేలిమ్ము! శ్రీలిమ్ము! వే కొప్పులింగాహ్వయ శ్రీమహాదేవ! దివ్య ప్రభావా! విశుద్ధస్వభావా! కృపాపూర్ణభావా! సజాతీయభేదాద్యభావా! నిజాధీనజీవా! భవారణ్యదావా! భవద్దివ్య చారిత్రముల్ బూని వర్ణింప నేనెంతవాఁడన్? సహస్రాస్యముల్ గల్గు శేషాహి కింతైన శక్యంబు గాదన్నచో నజ్ఞులైనట్టి మాబోఁటి మూఢాత్ములం జెప్పఁగానేల? దిక్చేల! దృక్ఫాల!

మున్ గుంభసంభూత మౌని ప్రకాండుండు కైలాస శైలాంచితాధిత్యకా భూమి శీతాద్రిరాట్కన్యకా భవ్య కల్యాణ దివ్యోత్సవారంభ వేళన్ ద్వదీయాజ్ఞచే లోకబాధాపనోదార్థమై దక్షిణాశాతటీ భూమికిన్ వచ్చుచో నిచ్చటన్ ముచ్చటం జేరి మీరచ్చటం దత్పకాలంబు నందుత్సవం బొప్ప నెట్లుండిరో యంచు నౌత్సుక్యముం జెంది మీమూర్తి దర్శింప నేకాగ్ర చిత్తంబునం బూని ధ్యానింపఁగా మీరు సద్యస్స్ఫురత్తోద్య ద్విలాసంబుతో నిందుఁ బ్రత్యక్షమై నిల్చినం జూచి వేభంగులన్ మిమ్ముఁ గైవారముల్ సేసి తన్మంగళాకార రేఖావిశేషంబుతో నిందునిల్వంగఁ గాంక్షించినన్ దత్స్వరూపంబుతో నెమ్మిఁ బ్రత్యక్షమై మీ రగస్త్యేశ నామంబుతో నిల్చి యోగీంద్ర సంసేవితైకాంత భావంబుతో నుండఁగాఁ బెద్దకాలం బతిక్రాంతమై యేఁగె నావెన్క నుద్యత్కలివ్యాప్తి వర్తించె.

ఇట్లుండఁగా నొక్క కాలంబునన్ నీదు పూజాకరుం డైన పూజారి యొక్కండు వారాంగనా నిత్య సాంగత్య శీలుండు నీపూజనార్థంబుగాఁ గూర్చి యున్నట్టి చొక్కంపు మేల్తావి పూదండ లావేశ్య కైశ్యము

నందుంచి యాకల్కితోఁ గుల్కి పూముల్కి విల్కాని మేల్కోలి గావించి తద్గణ్య లావణ్య పణ్యాంగనా భుక్త శేషంబులై నాంతమూల్యంబులైనట్టి మాల్యంబులం దెచ్చి నీపీఠ భాగంబు నందుంచి నీదివ్య సందర్శనార్థంబుగా వచ్చి యున్నట్టి భూమండలస్వామి కర్పింపఁగా నాతఁడాపూలదం డాత్మహస్తాబ్జ మందుంచి వీక్షింపఁగా నందు నీలంపుటాసొంపు డాలింపుగా నింపు మేలౌ శిరోజం బొకండుండినం జూచి యాతం డుదగ్రాగ్రహవ్యగ్రుఁడై 'స్వామినిర్మాల్యమౌ మాల్యమందిప్పుడీ గంధతైలార్ద్ర చంచచ్ఛిరోజంబు రాఁ గారణంబేమి? యోభ్రష్ట దుష్టార్చకా!' యన్న భీతాత్ముఁడై వాఁడు సర్వాంగముల్ కంప మొందంగ 'నోచండ కోదండ దోర్దండ! భూమండ లాఖండలా! సావధానంబుగాఁ జిత్తగింపం దగున్ భూమిదేవా! మదీయాపరాధంబు లేదీ శిరోజోత్తమం బెంత మాత్రంబునున్ వేఱుగా దీసుధాంశూజ్జ్వలన్మౌళిదేగాని' యంచున్ దిటం బొప్పఁగాఁ బల్కనన్ విస్మయం బంది యామానవాధీశ్వరుం 'డిట్టిదృష్టాంతమున్ మాకుఁ జూపింతువా? చూపలేకున్న నీకున్ శిరశ్ఛేద రూపంబుగా శిక్ష సేయింతు, మన్నన్ 'సరే! చూడుఁడీ! క్ష్మాతలాధీశ!' యంచుం బ్రకాశంబుగాఁ బల్కి తా నంతరంగంబులో 'నీశ! మాంరక్ష! రక్షే'తి వాక్పూర్తనైకాగ్ర నిష్ఠా పరాయత్తుఁడై యుండఁగా నప్పుడీ వొప్పుగా మెప్పుగాఁ దప్పులేకుండఁగా ముప్పురాకుండఁగా రప్పులేకుండఁగాఁ గొప్పుపోకుండఁగాఁ దాల్చి మీభక్త సంత్రాణ దీక్షా మహోదార విస్ఫూర్తి లోకంబునం దేటతెల్లంబుగాఁ జూపి యున్నట్టి ప్రత్యక్ష దైవంబ వోస్వామి! నీదివ్య లీలాచరిత్రంబు లెన్నెన్నియో సన్నుతింపంగ నెవ్వారి శక్యంబు? సర్వామర గ్రామణీ! దీనచింతామణీ! యార్తరక్షామణీ! హృత్తమోద్యోమణీ! సోమ! నీదాసుఁడం బ్రేమ నన్నేలి రక్షింపుమీశా! నమస్తే! నమస్తే! నమః.

శ్రీ శ్రీ శ్రీ

ఇది శ్రీ కూచిమంచి సోమసుందరకవి ప్రణీతంబగు

శ్రీ కొప్పులింగేశ్వర దండకము సంపూర్ణము.

తప్పొప్పుల పట్టిక.

సమీక్ష.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	18	మాఘని	మాఘుని
3	14	ఘూర్జర	ఘూర్జర
3	16	ద_కుని	దత్తకుని
6	15	సుఃవిజంత	దీనినివిడువవలెను
6	18	వాచ్య	తిజ్వాచ్య
6	30	మతస్కంద	మవస్కంద
14	25	అసుపముఁడు	అసుసముఁడు
21	29	బబృహింరే	బబృంహిరే
23	22	నేతాస్మి	నేతాస్మిన్
23	33	జూచ్చుటలో	జొచ్చుటతో
24	28	హర్మ్యాంతర	హర్మ్యాంతర
29	10	నెత్తైన	నెత్తైన
29	15	వర్ణనాతీరము	వర్ణనాతీతము
31	2	నేంచ	నెంచి
34	20	ల్లలితము	ల్లలితము
36	12	రాతోత్సవైః	రతోత్సవైః
38	31	కాలంకారాః	కాలంకారికాః

భూమిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
40	10, 12	మహాత్మ్యము	మాహాత్మ్యము
44	24	24-9-1889	26-4-1889
45	1, 2,	తెలుసుకొను	తెలిసికొను
54	29	కపమో	కపయో
60	30	న_ప్తృనేప్తృ...	న_ప్తృనేప్తృలో భ్రాతృశబ్దము
64	13	శ్లోకః	శ్లోకః
64	23	ధౌరేయస్యా	ధౌరేయస్యా
65	17	త్వేవేమాని	త్యేవేమాని
68	6	మంఠల	మండల
68	22	తురజ్గపక్త్రి	తురజ్గవక్త్రి
68	30	బ్రియను	బిబ్రియను
69	2	వర్ణించిఖాఁడు	వర్ణించినాఁడు
69	5	బర్వ	బర్వ
69	35	కిస్నరీణామ్	కిన్నరీణామ్
70	8	బింబముఖి	బింబముఖి
71	16	వక్షఃస్థలము	వక్షఃస్థలము

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
71	18	ధర్యరా	ధర్మరా
72	2	దపళనున	దపళకున
72	16	కాబిద్	కాచిద్
74	16	చోటటకెలుకలు	చోటకెలుకలు
75	33	సతతము వీణెతంతి	మఱిమఱి గాలిసోఁకి
76	19	శ్చతశ్చైవ	శ్చతుశ్చైవ
78	28	ప్రాకృత్తై	ప్రాకృతై
80	6	మొరలగు	మొదలగు
83	11	ద్వావురప్యా	ద్వావురస్యా
83	35	గుర్రము	గుఱ్ఱము (ఇట్లే తక్కినచోట్ల నెఱుంగవలెను)
85	13	వల్లాగ్రహణ	వల్గాగ్రహణ
85	27	విక్షిప్తైక	విక్షిప్తైక
86	5, 10	పార్షి	పార్ష్ణి
86	12	గుఱము	గుఱ్ఱము
86	18	రేవతోత్తలము	రేవతోత్తరము
87	20	విర్దిషాట	విర్దిష్టా
88	22	రెండునీత్రములు	రెండునేత్రములు
88	27	స్త్రల్పెలాశ్లిష	స్త్రల్పెలాశ్లిష్ట
89	18	విచిచిపెట్టిన	విడిచిపెట్టిన
90	28	గాంధర	గాంధర్వ
92	32	సువర్ణమర్ణః	సవర్ణమర్ణః
93	3	సాగరపూణీ	సాగరపూరణీ
93	11	సమ్మకతము	సమ్మతము
96	35	ఋత్విలిజు	ఋత్విజులు
96	36	గర్భక్వారోపణము	గర్భత్వారోపణము
98	6	యావ్యాపురో౽మ	యాజ్యాపురో౽ను
98	15	స్నానాయ్య	సాన్నాయ్య
98	22	ఋత్పిజు	ఋత్విజు
98	31	పురో౽మవాంౘ్య	పురో౽నువాక్యా
99	16	మౌఞ్జాన	మౌఞ్జేన
101	29	నచ్త్రైనంక్లేదయత్యాపో	నచైనంక్లేదయన్త్యాపో
102	7	విజాసీతొ	విజాసీతో
104	34	నమకాలంకారిక	నసునాలంకారిక
106	5	శమ్యో	శమ్యో

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
106	14	శ్లొక	శ్లోక
106	19	యషమూర్తి	యష్టమూర్తి
107	4	ముజ్ఞం	ముణ్ణం
107	25	తీమ్రప్రతి	తామ్రప్రతి
108	35	గుణమున్న నెవఁడేని (5-18) అను పద్యమువఱకు	'గుణమున్న నెవఁడేని (15-39)' అను పద్యము మొదలుకొని 'హరికినపరాధగణగణనార్థమయ్యె' (15-48) అను పద్యమువఱకు
110	12	బనిచె నతని నవఁడు నతడ	బనిచె నతని నతఁడు నపుడ
110	17	రిఅవధము	అరివధము
112	21	ప్రలోమయమకము	ప్రతిలోమయమకము

శ్రీమదాంధ్రమాఘ మహాకావ్యము.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
24	4	స్తంభమున	స్తంభముగ
24	7	సంస్కృతి	సంసృతి
24	11	త్రిజంగంబును	త్రిజగంబును
27	9	విన్నావె?	పిన్నావె?
31	3	చైద్య	చైద్య
32	6	అట్టె	అట్టి
34	1	పుక్కిట	పుక్కిటి
38	23	శితకిరణుని	శీతకిరణుని
39	17	స్వాంతమే	సాంత్వమే
39	19	లోనఁజెచ్చుట	లోనఁగ్రిచ్చుట
45	14	నేకార్థ	నేకార్థ
46	4	రాజయక్ష్మను	రాజయక్ష్మము
47	5	భజింయించు	భజియించు
52	26	యొసురుటఁగొన	యొసురుంగొన
53	10	పుష్పమను	పుష్యమను
53	21	తార్చి	తాల్చి
53	25	తనములే	తములే
54	11	గడచి	గడిచె
54	23	అసమాచాంచిత	అసమానాంచిత
55	14	తొలుకాడెడు	తొలఁకాడెడు
55	16	దోఁచున్	దోఁపన్
55	27	గోర్కె	గోర్కి
57	9	బృధులకులంబు	బృధులతులంబు
58	3	నమద్వశీక	నమద్వలీక
58	12	వసించుటమ	వచించుటను
58	22	సంపన్నీరేజ	సంపన్నీరేజ

61	7	గ్రిక్కున	గ్రిక్కొను
66	2	నర్క్షశకులు	చర్క్షశకులు
70	14	నిర్ఘర	నిర్ఝర
70	18	బోలునట్టి	బోలునట్టు
70	27	హెచ్చుగ	హెచ్చగు
73	7	ఖేలానవత	ఖేలానుగత
74	13	మౌటదిరి	మౌటవిరి
77	12	దిరన్య భూపతుల్	దిగిరన్య భూపతుల్
78	25	వణికుల్	వణిజుల్
83	26	సాంద్రజలార్ద	సాంద్రజలార్ద్రి
84	24	బర్వి	బర్వఁ
87	22	బగునట్టు	బగునట్టి
88	10	బ్రితిమాల	బతిమాల
89	1	కాంతాసనిశ్వ	కాంతానిశ్వ
89	8	దరవశు	దరవశు
90	26	బ్రియులట్టు	బ్రియులట్టి
91	4	లోనలితరింపకుండు	తోఁగొవరింపకుండు
93	4	బతేః బలేః యన్	శత్రేః బలేః యనన్
93	22	మొన్నపు	మోపాప్పెరు
93	23	పిప్రియుండైన	ప్రియుండైన
96	6	దోఁవఁగ	ద్యోఁపక
100	5	ఘూర్తులన్	ఘూర్తులన్
105	16	చన్న	చన్న
105	21	తరుబా	తరుశాఖ
107	3	మధుసాళి	మధుపాళి
107	7	యెఱుఁగనియదుట్టు	నెఱుఁగనియటులటు
109	28	తీనున	వీనున
110	3	అటులేఁడొంటి	అటులొఁదొంటి
110	26	—	భ్రష్టమైనను గ్రన్మర*లక్కరంగు
110	11	వెల్గుఁగులగోర	వెలుఁగులదొర
111	20	మాటికినినే	మాటికినిన్
113	21	లూలినలాఁకులే	లూనినలాఁతులే
114	22	గానకుండ	గానకుండ
116	27	పవ్వుచునిద	నవ్వుచువిద
116	7	విర్భయమున	నిర్భయమున
116	10	హస్తములు	హస్తములు
116	22	యాకృష్ట	యాకృష్ట
117	24	గదిపి	గదిసి
117	25	బొడ్డుచున్	బొడ్డుచున్
118	21	అపర	అపరి

120	14	పాండువై ప	పాండువైన
121	25	లేఁగిపోయెను	లేఁగేఁబోయెను
121	28	స్మరుఁడుస్త్రీల	స్మరుఁడుస్త్రీల.
122	24	కాంద	కాంచ
125	13	చందనమున	చందమున
128	25	గాంచెసు	గాంచె
133	2	బ్రౌడమతి	బ్రౌఢమతి
125	27	సొంపెక్కె	సొంపొందె
126	11	జక్కవవులుఁగులు	జక్కవపులుఁగులు
128	5	కొప్పుయొప్పులన్	కొప్పునొప్పులన్
130	5	దిఙ్ముఖుండు	దిఙ్ముఖుండు
148	4	నొడ్డాడ	వొడ్డాణ
148	26	జంకెప	జంకెన
154	12	యొనర్చుడు	యొనర్చెడు
158	9	నిజముగానీరవి	నిజముగారవియా
159	4	దెనల్	దెసల్
160	1	పాంతురము	పాండురము
160	27	చిట్టిలె	చిట్టలె
161	15	వేత	చేత
165	3	ద్వ్యమున	ద్వ్యయమున
169	11	నస్యము	పస్యము
176	26	వామ్రినుఁడై	వామనుఁడై
176	27	సౌరతుసుమ	సౌరకుసుమ
182	11	ఘూవ	ధూవ
183	8	భోగున్	భోగుల్
188	14	చేయెందప్పునొ	చేయందప్పునొ
189	13	నొప్పెజియాగమ	నొప్పెడియాగమ
189	14	క్రిడుక్రియన్	క్రితుక్రియన్
189	15	శాస్త్రవిలోధ	శాస్త్రవిరోధ
190	11	దిలేకఆవళి	దివౌకఆవళి
191	16	బ్రివిత్రిత	బవిత్రిత
192	10	లిపేళులు	లిలేళులు
197	10	పదంబుచేఁజూమానిబద్ధగళుండౌ	పదంబుచేనిబద్ధగళుండౌ
198	16	దొనర్పె	దొనర్చె
201	1	తత్ప్రభా	తత్ప్రభా
266	12	కరణత్వమెకావి	కరణత్వమేకాని
209	8	స్మరింతురే	స్మరింతురె
213	20	మసినుగ్లు	మసినుగ్గు
219	11	నవ్రిమదుని	సప్రిమదుని
219	20	గరిగిన... ప్రియాంబులై	గలిగిన... ప్రియంబులై
219	25	నీనుదువు	నీనుడువు

220	18	రమణియత	రమణీయత
221	3	మున్నుధూళి	మన్నుధూళి
223	23	శంభుఁడు	శంభుఁడు
225	24	పృష్ణంబులె	పృష్ఠంబులె
233	23	ద్వరతో	ద్వారతో
234	6	భీకరముగానగుచున్ హరి	భీకరముగాహరి
248	8	చ్చెరువువొప్పన్	చ్చెరువొప్పన్
256	21	శీతోష్ణాదులలటన్న	శీతోష్ణాదులటన్న
257	28	స్ఫుదద్యాస్య	స్ఫురదాస్య
258	26	గాంచెడు	గాచెడు
261	4	వేళ్ళకుత్తుండయ్యెన్	వేళ్ళకు త్తుండయ్యెన్
262	6	ఫలమునందుఁగాక	ఫలమునందుదాఁక
264	14	ధూళిపతి	ధూళితతి
265	25	ర్తివిస్ఫూర్తి	కీర్తివిస్ఫూర్తి
267	26	విజృంచి	విజృంభించి
268	14	కనినికలన్	కనీనికలన్
268	21	యనినవింతె?...ధనులె	యనినవింతె?....ధనువె
269	5	పాంతయా	పాంతమా
270	27	రాడ్వీశిఖ	గ్రావకఠోరమైనయదురాడ్వీశిఖ
271	6	పత్తులున్	పత్త్రిలున్
272	23	బాణమయమంబుగాన	బాణమయంబుగాఁగ
272	24	వేయుచువేపుచూపు	నేయుచునేపుచూపు
273	15	చైద్యుతెరితో	చైద్యుతేరితో
274	1	రుక్మిణికుచ	రుక్మిణీకుచ
274	6	బల్ఘోరాళ	బల్ఘోరాళ
274	14	బుజాతాఫల	ముజుతాఫల
275	18	విహంగతలిన్	విహంగతతిన్
276	15	మంత్రి	మంత్ర
277	6	విసమొందునో	వికాసమొందునో
277	7	నయ్యెడ...వేవెలుడిగూనిననాని	(డయ్యెడ...వేవెలుంగూనినవాని
277	19	శసింప	విశసింప
277	20	నతవిఁచాపము	వతనిపాపము
278	7	కొండవై	కొండలై
278	12	శార్వ్య*న్నతి	శార్వ్యోన్నతి
278	14	శూరులై	శూరులైనవి
280	20	నూలికల	మాలికల
280	28	ప్రవక్కణమున్	ప్రపక్కణమున్
281	11	సవర	సవర్ణ
283	6	లింగమ్ముల	లింగలముల
284	2	హాసస్ఫూర్తి	హాసస్ఫూర్తి
285	5	పీటముంచి	పీటముంచితూ

విజ్ఞాన ప్రచార నిలయము,
కొత్తపేట, తూర్పుగోదావరి జిల్లా.

VIGNANA PRACHAR NILAYAM,
Kothapeta, East Godavari Dist. [A. P.]

మాచే ప్రచురింపబడిన గ్రంథముల నూతన ఖరీదుల జాబితా.

This Price-List Cancels all the Previous Price-Lists
Prices are Subject to Fluctuation.

1.	ఆంధ్ర హోమియోపతి ఔషధవిజ్ఞానము 1వ భాగము	38-00
2.	ఆంధ్ర హోమియోపతి ఔషధవిజ్ఞానము 2వ భాగము	20-00
3.	సంపూర్ణ హోమియోపతి మెటీరియా మెడికా	40-00
4.	హోమియోపతి తత్వశాస్త్రము	12-50
5.	డా॥ హానెమాన్ "ఆర్గనాన్" (హోమియో సిద్ధాంతము)	14-50
6.	డా॥ హానెమాన్ "దీర్ఘవ్యాధులు" (క్రానిక్ డిసీజెస్) (సిద్ధాంతభాగము)	14-50
7.	డా॥ హానెమాన్ "మెటీరియా మెడికా ప్యూరా" (సంగ్రహ సంపుటి)	30-00
8.	డా॥ కెంటు "హోమియోపతి మెటీరియా మెడికా ఉపన్యాసములు"	45-00
9.	డా॥ నేష్ "హోమియో ముఖ్యౌషధములు"	20-00
10.	డా॥ ఏలెన్ "హోమియో ఔషధ కీలక లక్షణములు" (కీ-నోట్సు)	16-00
11.	డా॥ బోరిక్ & డ్యూయీ "12 టిస్యూ ఔషధములు" 1, 2, 3 భాగములు	17-00
12.	డిటో 4వ భాగము	13-00
13.	హిందూదేశ మూలికల హోమియోపతి ఉపయోగము	8-00
14.	డా॥ బోనింగుహాసెన్ "లక్షణసూచిక (రిపెర్టరీ)"	30-00
15.	డా॥ లిప్పీ "లక్షణసూచిక (రిపెర్టరీ)"	37-00
16.	లక్షణసూచిక (రిపెర్టరీ) నుపయోగించు విధానము	4-00
17.	డా॥ రాబెర్ట్సు "ఉన్నట్లున్నదని రోగిచెప్పు బాధలు" Sensations as if	...
18.	డా॥ డ్యూయీ "హోమియో చికిత్స ముఖ్యవిషయములు" (130 వ్యాధులకు హోమియో చికిత్సలు-ప్రశ్నోత్తరములు)	12-50
19.	డా॥ ఘోషాల్ "అచరిత హోమియో చికిత్సలు"	5-50
20.	హోమియోపతి విచిత్రగుణమంజరి	20-00
21.	సమస్తవ్యాధులకు అద్భుత హోమియోపతి చికిత్సలు	...
22.	మానసిక వ్యాధులు : హోమియో చికిత్సలు	10-00
23.	కేన్సరు : హోమియో చికిత్సలు	8-00
24.	కొన్ని ప్రాణాపాయకర వ్యాధులు (టెటానస్, ఎక్లాంప్సియ, పిచ్చికుక్కకాటు, పాముకాటు) : హోమియోచికిత్సలు	4-50
25.	టైఫాయిడ్ ; హోమియోపతి చికిత్సలు	4-50
26.	కలరా : హోమియోపతి చికిత్సలు	1-00
27.	పశు-పక్షి వ్యాధులు : హోమియో చికిత్సలు	14-00

28. డైబెటిస్ (మధుమూత్రము) : హోమియో చికిత్సలు 6-00
29. "స్త్రీలవ్యాధులు : హోమియో గృహవైద్యము" –డా॥ హెర్రింగు 2-50
30. "శిశుచికిత్స, మసూచికము మొదలగువ్యాధులు : హోమియో గృహ
వైద్యము" –డా॥ హెర్రింగు 2-50
31. యుక్తవయస్సు వచ్చిన యువతీయువకులు తెలిసికొనవలసిన
"శరీర ముఖ్యవిషయములు : వ్యాధులు" (80 బొమ్మలతో) 12-50
32. స్త్రీ పురుష జననేంద్రియ వాంఛలు, అనుభవములు : ప్రేమకళారాధన
(అనేక బొమ్మలతో) 12-50
33. స్త్రీ పురుష జననేంద్రియ వాంఛలు, అనుభవములు : హోమియోపతిచికిత్సలు 9-00
34. "గర్భధారణ, ప్రసవము : శిశు సంరక్షణ" (212 బొమ్మలతో) 15-00
35. గర్భధారణ, ప్రసవము : హోమియో చికిత్సలు 8-00
36. "గర్భిణి : శిశుజననము" (అనేకబొమ్మలతో) డా॥ ఎలాన్ ఫ్రాంక్ గట్మాకెర్ 12-00
37. డా॥ ఇంగ్లింగ్ "ప్రసూతివైద్య అత్యవసర గ్రంథము" (హోమియోచికిత్సలు) 8-00
38. కుటుంబనియంత్రణము : స్త్రీ పురుష ఆధునిక గర్భనిరోధ విధానములు
(105 బొమ్మలతో) రచన: లేడీడాక్టరు సుభద్రాదేవి, L.M.P. & వి.వి.శర్మ 8-00
39. "ఆహారము : ఆరోగ్యము" డా॥ రాబెర్టు బెల్ 1-50
40. ఆంగ్ల-ఆంధ్ర వైద్య నిఘంటువు
English - Telugu Medical Dictionary 17-00
41. స్త్రీ రోగి వైద్యునకు తెలుపవలసిన విషయములు
Female Case–Taking Form 2-00
42. పురుషరోగి వైద్యునకు తెలుపవలసిన విషయములు
Male Case–Taking Form 2-00
43. హోమియోత్రిశతి (పద్యములలో మెటెరియామెడికా) డా॥ బి. సుబ్రహ్మణ్యం 1-50

మాప్రచురణలు మావద్దగాని, ఆంధ్రదేశమందలి హోమియోపతి స్టోర్సు లందుగాని, పుస్తకముల షాపులందుగాని దొరకగలవు. మీఆర్డరుతో కొంతసొమ్ము ఎడ్వాన్సుగా పంపవలయును. పుస్తకములను పంపుటకయ్యేడి పోస్టలుఛార్జి అదనము.

ఎట్టి అసాధ్యవ్యాధులకైనను హోమియో చికిత్స ప్రజ్ఞావంతముగ చేయబడును.

వేమవరపు వేంకటరమణశర్మ,
హోమియోపతి డాక్టరు,
విజ్ఞాన ప్రచార నిలయము,
[illegible] (Pin No. 533223) తూర్పుగోదావరి జిల్లా.